"ఇంకానా—ఇకపై సాగవు"

ఊరంతా చిన్నబోయి వుంది.

పొద్దు బారెడెక్కింది.

బావులన్నీ పూజలు లేని దేవాలయాల్లా వున్నాయి.

దొడ్లలోని పశువులు తలలు పైకెత్తి పనుగడ వైపు చూస్తున్నవి. తల్లులతో వేరైన దూడలు కొడారులలో మేస్తున్నవి. నీళ్ళకోసం కాబోలు ఆవులు అంబా అని అరుస్తున్నవి.

కాలువల్లో నీరు ఇంకిపోవడం వల్ల కప్పలన్నీ కాస్త తేమ వున్న చోట గుమిగూడి అరుస్తున్నాయి.

కాలి చల్లారిన కుంపట్లలో కుక్కలు దగ్గరికి ముడుచుకొని పడుకున్నాయి.

కోసిన పొలాల కొయ్య కాళ్ళలో చిక్కిన వడ్లగింజల్ని, హరిజన స్త్రీలు ఊడ్చుకుంటున్నారు.

ఊరి చివర చింతచెట్టు నీడన కూడిన కూలీ నాలీ జనంతో, రంగన్న మాట్లాడుతున్నాడు. నాలుగవ తరగతి వరకు చదివిన ఆరడుగుల మనిషి ఆయన. తమ బ్రతుకు దెరువు కోసం అప్పు డప్పుడు ప్రభుత్వ అధికారులకు దరఖాస్తులు కూడా వ్రాస్తుంటాడు.

భూమిని నమ్మాలంటాడు.

ప్రతివాడూ కష్టించి పని చేయాలంటాడు.

కష్టానికి తగ్గ ఫలితం పొందాలంటాడు.

అలా జరగడం లేదు కాబట్టే ఐదురోజుల నుండి జరిగే రైతు కూలీల సమ్మె సరియైనది, తప్పనిసరి యయిందంటాడు.

*　　　*

దొరవారి గడి ఎత్తుగా, తెల్లగా వుంది — దానిముందే వేపచెట్టు రాక్షసిలా విశాలంగా విస్తరించి వుంది.

దాని మొదట్లో చుట్టూరా సిమెంటు అరుగు పరుచుకొని వుంది.

ఆ అరుగుపై దొర "చంద్రారెడ్డి" పొరచుట్టను పీలుస్తూ, వది లిన పొగలోకి చూస్తూ ఆలోచిస్తున్నాడు. చుట్టూ కూచున్న రైతులు, భూస్వాములు, దొరవారి ఆలోచనాతీరును ఊహిస్తూ, వారి నోటనుండి ఏమొస్తుందోనని, తమ ఆలోచనల్ని ఆపి దొర వైపు చూస్తున్నారు.

ప్రక్కనే వున్న కరణం—

"సీళ్లా - మేతా లేక పశువులు చచ్చేకాల మొచ్చింది" అంటూ దొర వైపు చూశాడు.

తుప్పున ఉమ్మేసి–

"అయినా, ఈ వెదవలకి ఇంత ధైర్యం ఎక్కడిదాంట" అవి చుట్టను దులుపుతూ, చంద్రారెడ్డి దొర కరణం వైపు చూశాడు.

"అదే నేను ఆలోచించేది. మా చిన్న తనంలో ఒక్కపూట చద్దన్నంవేస్తే, దినమంతా పనిచేసేది, ఈ వెధవులు...ఇప్పుడూ... అమ్మో...అమ్మో..."

అంటూ అగ్నికి ఆజ్యం పోస్తున్నాడు కరణం

చంద్రారెడ్డి బుర్రలో సెగలు లేస్తున్నాయి.

కూర్చున్నవారి మనసుల్లో మంటలు లేస్తున్నాయి.

"అనలింతవరకు రావడం ఆలోచించారూ? నేనైతే మొదటి నుండి చెపుతూనే ఉన్నా! రేడియో అంటూ వుంటే ఊళ్లో అది దొరవారి గడీలోనే వుండాలి. దొరవారేమో పంచాయతీ ఆఫీసులో పెట్టించారా! రోజు అదేమో" కరణంగారు మాటలు ముగించక ముందే–

"నీ రేడియో లేకుంటే వాళ్ళకు వ్యవహారం తెలియదంటావా పంతులూ! అ రంగడు లేడూ వాడు, రోజు ప్రక్కూరికెళ్లి పత్రిక తెచ్చుకుంటాడు. రేడియోలు జనాన్ని చెడగొడ్తున్నాయి.

అదీగాక! రోజుకో మీటింగు పెట్టి ఆ నాయకులు ఇచ్చే ఉపన్యాసాలు, హామీలు ఇవ్వన్నీ ఏమైనా తక్కువా!

"ఇక ఈ జనం గొఱ్ఱెలంటె గొఱ్ఱెలుగదా. ఎటుబడి మనకే వస్తుంది తిప్పలు"

"మనకేం తిప్పలు పంతులు!"

"నాలుగైదు ట్రాక్టర్లుతెస్తే అవ్వే అన్ని పనులు చేస్తయి"

ఇక ఉపన్యాసాలిచ్చిన నాయకులే వచ్చి ఈ వెధవలకు తిండి పెట్టమను!

అయినా "ఉపన్యాసాలకు కడుపునిండితే ఇన్ని కష్టాలు ఎందుకంటా"

వేపచెట్టు ఒక్కసారి ఎండుటాకుల్ని రాల్చింది.

"అయ్యయో! మొన్న రంగడి మాటలు తమరినలేదా! సీలింగొస్తుందని, మన భూములన్నీ పోతాయని, అంతేకాదు ఇకనుండి మీ దొరతనం అసలే వుండదట!"

"దున్నే వాడిదే భూమట!"

ఇంకా ఏమేమో అనబోయిన కరణం వైపు చూసి "ఆపవయ్యా, ఆపు! ఏడిశారు! వాడూ నీవూ ఈ దొరతనం ఎవరన్నా ఇచ్చిందా! వద్దన్నప్పుడు పోవడానికి"

దొరతనం పోతుందన్న మాట దొరవారి వంట్లో కంపరం పుట్టించింది. కళ్ళల్లో నెత్తురు చిమ్మింది.

ఇక దొరవారికి వారి మధ్యలో కూర్చోబుద్ధి కాలేదు.

"చూద్దాం! లే! ఇంకా ఎన్ని రోజులు చేస్తారట ఈ సమ్మె!"

"ఈ రోజు తప్పకుండా కాళ్ళబేరానికి రాకమానరు" అంటూ దొరవారు లేచి గదిలోకి నడిచారు.

"అన్నట్లు తమరికో విషయం మనవి చేయాలి – వీళ్ళకు బుద్ధి చెప్పే విధానం నాకు బాగా తెలుసు" అంటూ దొరవారిని అనుసరించాడు కరణం.

* *

అయిదు రోజుల నుండి ఎలోగో పూట గడుపుకొస్తున్న ఆడ

వాళ్ళు ఈ రోజు చేటల్ని జారగిలవేసి, చంటిపిల్లలన్ని కొడ్తున్నారు భర్తల్ని తిడుతున్నారు. ఎవరింట్లో కూడ పొగ రావడంలేదు.

చింతల కింద రంగన్న మాటలు ఎవ్వరూ వినడం లేదు.

"కూలీల సంఘం – వర్ధిల్లాలి"

"రంగన్నకు జై"

అన్నవాళ్ళంతా, ఈ రోజు రంగన్నకు ఎదురుతిరుగుతున్నారు. అయినా రంగన్నలోని ఓపిక మాత్రం నశించలేదు.

అతనికి తెలుసు. దీనికంతా కారణం "ఆకలి" అని

అంతలోనే కరణంగారి వద్దనుండి కబురొచ్చింది.

కాకుల్లా లేచిపోయారు అందరూ– రంగన్న, మరో నలుగురు తప్ప.

పోయినవారి కోసం దొరవారి గరిసే తెర్చుకుంది. కూలీల గుడిసెల్లో ఆ పూట కూడు ఉడికింది.

రకరకాల ఆలోచనల్తో రాత్రి గడిచింది.

* *

మరునాడు ఊళ్ళోకి పోలీసు వ్యానొచ్చింది.

కళ్ళల్లో దుమ్ము చిమ్ముతున్నా, దానివెనకాలే పరుగెత్తుతున్నారు బస్ పిల్లలు.

వ్యాను గడిముందు ఆగింది.

పోలీసులు కూలీల ఇండ్లు సోదా చేశారు.

వాళ్ళ ఇళ్ళల్లో జొన్నలు చూశారు. ఎస్.ఐ. గారు గరిసెను చూశారు. వగిలిన తాళాల్ని, విరిగిన తలుపుల్ని పరిశీలించారు. క్రిందపడ్డ జొన్నల్ని చేతిలోకి తీసుకున్నారు.

గుడిసెల్లోని జొన్నలు – పోలీసుల చేతుల్లో
గరిసెల్లోని జొన్నలు – యస్ ఐ. గారి చేతుల్లో
రెండిటినీ పోల్చి చూశారు.
మచ్చు కలిసింది.
కూల్లోళ్ళకి ఉచ్చు వచ్చింది.
ఊళ్లో చిచ్చులేచింది.

రాత్రి రంగన్న గరిసెను దోచాడు అతని అనుచరులు గుడిసెల్లోకి జొన్నలు మోశారు.

దొరగారి కుక్కలు మొరిగినవి.
గడిముందు గాడిదలు పరుసెత్తినవి.
ఇంకా...ఎన్నో...ఎన్నో...
సాక్ష్యాలూ......సంతకాలు.

అన్నీ చకాచకా జరిగిపోయినవి. పంచనామా ముగిసింది. రంగన్నను, అతని అనుచరుల్ని పోలీసులు వ్యానులోకి ఎక్కించుకోని పోయారు. వాళ్ళ, వాళ్ళ ఆడవాళ్లు ఏడుస్తూ పెట్టే శాపనార్థాలు, తిట్లూ వినలేక దొరవారు, పంతులుగారు గడిలోకి నడిచారు.

బస్తా బియ్యాన్ని, బండిమీద వేసుకుని, ఖాళీస్థలంలో కట్టెలు నింపుకొని, ఓ మేకపోతుని బండికి కట్టుకొని మస్కూరి, పోలీసు వ్యాను పోయిన తోవను అనుసరించాడు. వెనుక నడుస్తున్న మేకపోతు బెదిరి అరుస్తుంది.

పోలీసులు ఊళ్లోకి వచ్చి, ఇంత మందిని పట్టుకుపోవడానికి కారకులు, కరణం – దొరవారన్న సంగతి, బడిపిల్లలు గ్రహించే

సరికి వాళ్ళ ముఖాలలో ఏవేవో ఆలోచన తరంగాలు కదిలినవి. ఒకరికి వొక ఏమేమో చెప్పుకున్నారు చూపుల్లో ఆవేశం కదలికల్లో ఆందోళన కనిపించింది.

ఈ లోపల బండిగంట మ్రోగింది.

కాని వాళ్లు బడి వైపు పోక–

పిడికిళ్లు బిగిస్తూ గడి వైపు నడిచారు.

ఎచ్చరిక

బావి దగ్గర నుండి ఎత్తుకొచ్చిన నాగలిని కొట్టంలో దించి తలపాగను సర్దుకుంటూ వస్తున్న పెంటయ్యకు ఏబదేండ్లు. మడత వేసి కట్టిన దొడ్డుధోతి మోకాలును దాటలేదు. రుమాలులో చెక్కిన మర్రాకు చుట్ట పుట్టకొక్కులా కనిపిస్తూ వుంది.

కొట్టందాటి యింటిముందున్న పందిరికింద నిలుచొన్న నర్సిరెడ్డి పటేలు పెంటయ్యనుద్దేశిస్తూ "నీ కొడుకు జీతం వుండను అన్నా డంట, నా బాకీ తీర్చి నీ ఇష్టం ఉన్నతాడికి పొంద్ర" అంటూ తాను కప్పుకున్న దుప్పటిని మలిచి, గోడకు ఆనిచ్చి వుంచిన మంచం పట్టె మీద పెట్టాడు.

"తీర్చుకుంటే తప్పుద్దా పటేల" అంటూ నిక్కి పందిరి మీది పగ్గాన్ని అందుకుని, చుట్టచుట్టి చేతపట్టుకున్నాడు.

"యిది తప్పించుకునే ఎత్తేరా" పెంటయ్య వైపు తిరుగుతూ.

"అట్ల తప్పించుకునే జల్మ కాదు. ఎవరి రుణం ల ఎందుకు పడాలె? దేవుడిచ్చిన రెక్కలున్నయి. తినో తినకో, కడుపు కట్టు కొని అప్పు తీర్చుకుంట" ఎదో బాధ ముక్కుల్లో నుండి బయటికి రాగా కళ్ళల్లో నీళ్ళు తిరిగినవి.

"నీవు తీర్చెంత తీర్చితివి మిగిలింది నీనించి కాదు"

"అదు నేను చెప్పంగ యింటలేదాయె! పోతా, పోతా అని ఒక్కటే పాట! యిగ నేను ఎంజెయ్యాలె చెప్పండ్రి"

"యాడికిరా పొయ్యేది! యిక్కడ చేసినా చెయ్యకున్న నడు సుద్ది. కూరుపట్ల బద్దా, నీడ పట్టుకాసినా దినబత్తెం ఎక్కడబోదు. వుర్కి వుర్కి పాలు తాగిందానికంటే, నిలబడి నీళ్ళు తాగింది మంచిదిర" ఎన్నికల్లో ఓటరుకు, కార్యకర్త తన అభ్యర్థి గూర్చి నచ్చచెప్పినట్టుగ నర్సిరెడ్డి పటేలు తన జీతగాడైన పెంటయ్యకు చెపుతున్నాడు.

మూడు తరాల ముందునుండె పెంటయ్య, వాళ్ళ తాత, తండ్రి నర్సిరెడ్డి పటేలు తాత, తండ్రి దగ్గర వ్యవసాయపు పనులు చేసే వాళ్లు. పెంటయ్యగూడ తన బాల్యంనుండే మొదట పశువుల కాపరిగ వుంటూ తాను ఎదుగుతూ, పొలం పనులన్నీ నేర్చుకున్నాడు. ఆ తర్వాత యిప్పుడు మొత్తం వ్యవసాయాన్నే చేస్తూ, మిగతా తనతోటి వాళ్ళతో పనులు చేయిస్తున్నాడు. పెంటయ్య కొడుకు రాములు చిన్న ప్పటి నుండి తండ్రి, తాతల్లాగే పసుల దగ్గర, ఆ తర్వాత పొలం

పనులు చేస్తూ వస్తూ ఒక్కసారే యికనేను ఈ పనులు చేయను అన్నాడు అంతే యిక పటేలుకు పట్టరానికోపం వచ్చినా, దాన్ని తమాయించుకొని తన అప్పు చెల్లించమంటున్నాడు. అయినా తాత నాడు, తండ్రినాడు లేని ఈ ధైర్యం, యింతటి ఆలోచన వీడికెట్ల వొచ్చిందా అని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

"ఆడిగాదురా! మీ తాత, తండ్రీ దేశాలమీద పోయి బతికిండ్రా? చెప్పెంరా? సప్పుడు చెయ్యక్?"

"నేనేమి సెప్పను పటేల. మా తాత సెప్పితే మా అయ్య యిన్నడు. మా అయ్య సెప్పితే నేవిన్న. ఈనాటి వరకు మీకాళ్ళ దగ్గరే పడున్న"

"అట్టేనె మరి వానికిగూడ జెర సెప్పర"

"సెప్పి సెప్పె ప్రాణం ముక్కులకొచ్చె, ఏమన్నంటే కయ్యేన లేస్తుండె"

"సరే మీ ఇష్టం అప్పు సెల్లగట్టి పొమ్మను" అంటూ పటేలు యింట్లోకి విసురుగ పెళ్ళాడు.

పెంటయ్య అక్కడి నుండి కదిలి తన గూడెం పోతున్నాడు. మువ్వల చప్పుడుతో కచ్చడం ఎదురొచ్చి ఆగింది. కచ్చడంలో నుండి తొంగిచూస్తూ "ఏంర పెంట బాగున్నావా?" అంటూ అడిగాడు. పట్నంలో చదువుతున్న పటేలు కొడుకు శీన్‌రెడ్డి;

"అ-అ బాగానేవున్న" ఎంతో తృప్తిగ ఏదో పొందిన వాడిలా అన్నాడు పెంటయ్య. కచ్చడం కదిలింది.

తన యింటి వైపు నడుస్తున్న పెంటయ్య తలనిండా ఆలోచనలే. పోరడు అనాడు చెపితే వినడాయే–

మనస్సు ఒక్కసారే యిరవై ఏండ్ల ఎనకకుపోయింది. అప్పుడు తాను బలంగా బందెద్దులాగ వుండేవాడు. ఆ రోజు పటేలు ఈలాగే మాట్లాడిండు.

తన కొడుకును బడికి పంపిద్దామనుకుంటే "ఎందుకురా చదివి ఏమెలగబెడతడు? అరె ఈ భూమి, ఈ యవసాయం ఎవరికిర, చేసుకొని మంచిగ బతక్కు" అన్నాడు.

పెంటయ్య దొర కళ్ళలోకి చూశాడు. అది గ్రహించిన దొర "నీవు నాకల్ల ఎందుకు చూస్తున్నావో అర్థమైందిర! నా కొడుకుని వద్దంటున్నావు. మరి నీ కొడుకును బడికెందుకు పంపుతున్నావని గదా? వానికి వాడితాత సంపాదించింది వుంది. కాబట్టి సదువుతాడు. వద్దనుకున్ననాడు వచ్చి ఇంట్లో కుకోని తింటడు. యింకా కావాలనుకుంటే ఊయాల్ల రేపు ఓటి వుంది, అందర్కి పనికొచ్చేది, అదే రాజకీయాలు. మరి నీ కొడుకు? మీకు రెక్కాడితేనే గదరా డొక్కాడేది."

పెంటయ్యకు తన పరిస్థితి ఏమిటో అర్థం అయ్యింది. ఆ రోజు అన్నం తినేటప్పుడు భార్యతో చెప్పాడు. ఆమె ఏం మాట్లాడలేదు. ఆమె తొడమీద అప్పటి ఆరేండ్ల రాములు నిద్రపోతున్నాడు వాడి చేతిలో కాల్చిన చింతపాలకాయ అలాగే వున్నది. పెంటయ్య చిప్పలోకి గంజివొంచి, ఓ పచ్చిమిరపకాయ అందించింది.

"అయ్యాల్ల అదన్న పిలగాన్ని తప్పక బడికి తోల్తాఅంటే పంపుదునో ఏమో! అప్పటినుంచి సదువుకుంటే యిప్పుడు పెద్ద ఆమీన్‌సాబో, సదువు పంతులో అయ్యేటోడే"

భోజనం ముగించుకొని, పళ్ళల్లో పుల్లను గుచుకుంటూ పందిట్లో

అటు, ఇటు తిరుగుతు వీడికి ఈ బుద్ధి ఎలా పుట్టిందా అని ఆలో చిస్తున్నాడు నర్సిరెడ్డి పటేలు. తన ఏబదేండ్ల కాలంలో ఈలాంటి పరిస్థితిని ఎన్నడు చూడలేదు. మూతికి ముండ్లగోరు కట్టినదూడ, సంకలో పచ్చిగడ్డి మోపుతో రాములు కొట్టుకొచ్చిన బర్రెను చూడగానే తోకాడిస్తూ పరిగెత్తి తన తల్లి పొదుగు దగ్గల మూతి పెట్టింది. మూతికున్న ముళ్ళు గుచ్చుకోగానే దూడను కొమ్ములతో నెట్టేసి గుంజదగ్గరికి వెళ్ళి నిలుచుంది. మోపును బర్రెగాడిలో విప్పేసి దోతికొంగులో కుక్కుకొని తెచ్చిన లేతగడ్డిపోసల్ని దూడముందేసి దాని మూతికున్న ముల్లబుట్టిని విప్పాడు. అది తోకాడిస్తూ గడ్డిపరకల్ని మేస్తూవుంది. దాన్నే చూస్తున్న రాములు కళ్ళలో కొత్తమెరుపు, మనస్సులో కొత్త ఆలోచనలు.

యింతకు ముందు బర్రె, దూడను ఎందుకు తన్నింది? దాన్ని పాలు ఎందుకు తాగనీయలేదు? దూడ మూతికి ముల్లగోరు వుంది. ముల్లగోరు ఎవరు కట్టారు? పటేలు.

దూడకు ముల్లగోరు! మా నెత్తిన అప్పుల బరువా!

తప్పించుకుపోయే కోడిపిల్లను గద్ద పొంచిచూసినట్టు రాములునే చూస్తున్న పటేలు "ఏంర జీతం వుండనన్నవట!"

కొట్టంలో నుండి బయటకొస్తున్న రాములు చప్పుడు చెయ్యలేదు.

"నిన్నే, సప్పుడు సెయ్యవ్! పోతేపో. సంచిల దుగ్గాని సల్ల గుంటె సవాలక్షమంది. కాని అప్పుంది సూసినావు! అది సెల్లగట్టి నీవు, నీ అయ్య యిద్దరూ పొండ్రి. అక్కడ అదే ఆ దుబాయిల ఆ మియ్యగాడు కూకోబెట్టి, కట్టలకు కట్టలే ఖజాన పంచి పెడతడు".

రాములు చప్పుడు చెయ్యలేదు. దోతికి అంటుకున్న గడ్డిపోసల్ని ఏరేసుకుంటూ నిలుచున్నాడు. పటేలుతో ఎన్నడూ మాట్లాడలేదు రాములు. ఏమైన ఉంటే తన తండ్రికే చెపుతూవుంటాడు.

రాములుకు ఇరవై సంవత్సరాలు దాటినై. సన్నగ, నల్లగ వుంటాడు. పటేలు దోతి కట్టుకుంటే కొంచెం పైకి, తండ్రి దోతి కట్టుకుంటే కొంచెం క్రిందికి అతనికట్టు. తండ్రిలా తలపాగకట్టక పటేలు కొడుకులా క్రాప్ చేయించుకున్నాడు. ఈ మధ్యనే జేబులో ఓ పాత పెన్ను పెట్టుకున్నాడు. ఆ వూరి చదువు పంతులు యింట్లో ఎండుకట్టె పుల్లల మోపును ఏస్తు, రాత్రిపూటల్లా అమ్మ–ఆవు, ఒకటి, రెండు. రెండింటిలో ఒకటి తీస్తే ఒకటి అంటున్నాడట!

అప్పుడే జజాన ఆనపకాయతో వచ్చిన పెంటయ్య దగ్గరనుండి దాన్ని తీసుకొని "అరె నీవు పోయి ఆ సాదాని పంతులును తీసుక రాపో ఎనకటి కాగితాలు అల్లకుతప్ప 'యింకొకరికి పల్కావు" అంటూ తాను యింట్లోకి, పెంటయ్య వీధిలోకి నడిచారు.

కొంత సేపయ్యాక పటేలు కాగితాలతోను, పెంటయ్య సాతాని పంతులుతోను తిరిగొచ్చారు.

"రండి పంతులు రండీ" అంటూ పిల్చి, పీటవేసి కూర్చోబెట్టి కాగితాలను ముందేశాడు.

"అంతా క్షేమమేగద, ఏమిటి సంగతి పత్రాలు మీ వాడికి అర్థం కావులెండి, వాళ్ళవి ఇంగ్లీసు చదువులుగదా"

"అందుకే మిమ్ములను పిల్పింది– కాస్త సూడండి పంతులు! వీళ్ల లెక్కకు తొందర పెడుతుండ్రు"

"పెంద్రపెంటా! ఎందుకు అంత తొందర! లెక్కదగ్గర తొందర

పదొద్దు బిడ్డా!" అంటూ నక్యాన్ని పీలుస్తూ, రాములు వైపు చూస్తు! "ఏంరా వీడు నీ కొడుకా!" ముక్కు తుడుచుకుంటూ అన్నాడు.

అవునన్నట్లు తలవూపాడు పెంటయ్య

పంతులు కాగితాల మడతను విప్పుతున్నాడు. మొదటి రంగు మారి, రాసినరంగు వెలిసి, కదిలిస్తే చినిగేటట్టుందా కాగితం. అది పెంటయ్య తాత, పటేలు తాతగారిక్కి, తన తండ్రి పెండ్లికి అప్పు తీసుకున్నప్పుడు రాయించిన పత్రం. దాని వయస్సు పెంటయ్య కంటే ఐదేళ్ళెక్కువ. దాన్ని పటేలుకు, పెంటయ్యకు చూపిస్తూ—

"చూసింద్రా అప్పటి కాగితం, అప్పటి సిరా, అంటే అప్పుడు ఈ ఇంకు ఎక్కడిది. ఈ వూల్లల్లో కొసిన్ని బియ్యాన్ని నల్లగ మాడ్చి, పొడిచేసి, నీళ్ళలో కలిపి రాసేది" అంటూ పక్కకు పెట్టాడు.

మరో కాగితం దానికంటే తక్కువ వయస్సుది. అదీ రంగు మారిపోయింది.

యిది పెంటయ్య తండ్రి, పెంటయ్య పెండ్లప్పుడు పటేలు తండ్రి దగ్గర అప్పుతీసుకున్నప్పటి కాగితం. దానిమీద పెంటయ్య వేలి ముద్ర కూడ వుంది.

ఇక మూడవ కాగితం, యిది మాత్రం ఐదేళ్ళకిందటి దిదే! అది పెంటయ్య పెద్దబిడ్డ పెండ్లికి అప్పు తీసుకున్నప్పటిది. అన్ని టిని పూర్తిగ చదివి యినిపించాడు సాతాని పంతులు. ఆ కాగితాలు పెండ్లిలప్పుడు రాసిచ్చినవె అయినా, వాటి వెనకాల చావుకు, నోముకు, పుట్టకలకు, పురుల్లకు తీసుకున్న చిల్లర అప్పులుగూడ

రాసివున్న వి.

అన్ని విన్న పెంటయ్య "మొత్తం ఎంత బాకంటరు?" అతని శరీరంలో ఏదో కంపరం వొచ్చింది. గొంతులో మార్పు వొచ్చింది

"చెయ్యి పంతులు, మిత్తి, అసలు ఎంతో లెక్కచెయ్యండ్రి"

పంతులు కాగితాలను మరోసారిచూసి, ఓ కాగితాన్ని తీసి, "ఈ కాగితంలో అప్పు రూ॥ ఇరవై ఐదు హోలి, మిత్తి రెండు కుచ్చాలు నెలకు" అంటూ అరవై ఏండ్ల నుండి లెక్క కట్టాడు.

"యిది రెండవ కాగితం తీసుకున్న రూపాయలు ఏభై, వాటి మిత్తి పదింటికి పావలా చొప్పున", అంటూ ముప్పై ఏండ్ల నుండి లెక్కకట్టాడు.

"ఈ కాగితం 1977 లోనిది. అప్పు రొండొందలు. మిత్తి నూటికి నెలకు మూడు రూపాయలు", అంటూ మొత్తం లెక్కచేశాడు.

యిగ అన్నీ గుండు గుత్త సేసి సెప్పండ్రీ పంతులు" పటేలు

పంతులు ఒక్కసారి మళ్ళీ నశ్యం పీల్చాడు. పటేలు చుట్ట ముట్టించాడు. పంతులు అన్ని కలిపి కూడి, కనుబొమ్మలు ముడేసి, కాగితాన్ని చూసి, పటేలునుచూసి, పెంటయ్య వైపు మళ్ళ "రెండు వందలు తక్కువ, రెండువేల రూపాయలు రా" అంటూ కాగితాలను ఒకదానిపై ఒకటిపెట్టి వాటిపై పెన్నుంచాడు. పెంటయ్య నోరు తెరిచాడు. రాములు రెప్పవాల్చకుండ కాగితాలవైపు చూస్తున్నాడు. రాములు మదిలో రకరకాల భావాలు కదులుతున్నయ్! కాగితాలు ఇన్నేండ్లు ఎందుకున్నట్టు! ఈ యింటిమీద ఆనకురవలేదా? ఈ యిల్లు ఎప్పుడు కాలిపోలేదా? షట్టపెరిగినట్టు పెరిగిన ఈ అప్పును ఎంసక్క యిన్నాల్లు దాసిపెట్టింది. సరే చేసిన అప్పు తీర్చుతం.

మరి మేం చేసిన కష్టం ఎటుపోయినట్టు? పట ఇచ్చే మడిగింపలను అప్పుకిందనే మల్లేసి ఎప్పుడు తీసుకోలేదని అయ్య సెప్పిందే! మరి బాకీ ఏం తగ్గలేదూ?

అయ్య పెండ్లప్పుడు అమ్మమ్మోల్లు యిచ్చిన ఆవుకట్టి, కోడెనుపెట్టి, పూటకు సర్వేడు పాలిస్తుంటే, "నీకు ఆవెందుకురా! మాకు అమ్మెయ్యి" అని తీసుకున్నడట మరి! దాని బాపతు రూపాయలు ఎటు పోయినట్టు?

నేను యిత్తు పాలకు మేకను సాదితే, నా పాలుకు ఒక మేక పోతు పిల్లొస్తే, ఆయాకు, ఈయాకు దానికి మేపి ఏడాదిన్నర సాదితే, దాన్నీ కోసుకునె. దాని పైసలు అప్పుల తగ్గించలేదా?

యిట్ల అన్నిటిని లెక్కకడితే యింకా అప్పు ఎక్కడుంటది? అనుకొంచి ఓ శ్వాస వదలి మళ్ళీ పీల్చి కాస్త ధైర్యం తెచ్చుకొని "పంతులుగారు? మేము తీసుకున్న అప్పునే లెక్క సేసింద్రు, మరి మేం తీర్చిన రకం గురించి ఏం చెప్పరు?"

"చూదుర కాగితంమీద వున్నది చదివి మీరు విన్నాక లెక్క చేసి చెప్పాను, నేను నా స్వతంగ చెప్పలేదుర" మరొకసారి నశ్యాన్ని పీల్చాడు.

"కాదు పంతులు! మేము మల్లేసుకున్న మడిగానం ఎటుపోయి నట్టు? ఆవునమ్మినయి, మేకిపోతును అమ్మినయి, మా తాతచేసిన కష్టం, మయ్యచేసిన కష్టం, నేనుచేసిన కష్టం, యిప్పటికి మూడు తరాల రెక్కల కష్టం అంతా ఎటుపోయినట్టు? జెర సూడుండ్రి పంతులు! ఏమన్న హాజాత్ పెట్టిండెమో"

పంతులు మళ్ళీ కాగితాల వెనుక చూశాడు. కొంత ధాన్యం

యిచ్చినట్టు, వాళ్ళు మళ్ళీ తీసుకున్నట్టు రాసివుంది. అదేచెప్పాడు.

"గల్లమల్లేసినా ఏ షురుడుకో, ఏ పండక్కో, మళ్ళా తీసుకుంటనే వుండిరి. వాజాల్‌దాకా వచ్చినాదీ?" అవు మా దొడ్లెనే షేసే ఖూ కోదెకే కట్టె, దాన్ని అలాగ సాదితిర?

తన తండ్రి యిస్తారి చెప్పిన మాటలు గుర్తొచ్చినవి, పెంటయ్యకు ఈ పటేలు తండ్రి పెద్ద పటేలు, పెండ్లప్పుడు రెండు దున్నలు, ఒక బఱ్ఱె వున్న సంసారం. తనకు గుర్తుతెలిసే వరకే రెండుదొడ్ల పసులు అయి యిప్పుడు మూడుదొడ్ల పసులు, ఇరువై ఎకరాల తరి, ఏబై ఎకరాల చెలకాయె. తాను ముల్లుగర్ర పట్టినాకనె రెండు కొత్తబావులను తవ్వించి కరెంటు పెట్టించె. కరంటు రాక ముందు మోటకొట్టి, కొట్టి నిద్ర అన్నమాట ఎరగమైతిమి.

తండ్రి, తల్లి, తాను, తన భార్యా పిల్లలు అందరూ రాత్రింపగలు కష్టించి పనిచేసి గంతవున్న ఆస్తిని యింతసేస్తే, యీనాటికి తన తండ్రి పెండ్లిబాకీ తీరదాయె! అల్లకు ఆస్తి పెరిగితే మాకు అప్పు పెరుగుద్దా? అని నాలుగుసార్లు అనుకున్నా, ఈ మాట ఒక్కసారే బయటికొచ్చింది. "అల్లకు ఆస్తి పెరిగితే మాకు అప్పు పెరుగుద్దా? నేను, రేపు నాకు పుట్టబోయే పిల్లలు, కష్టం చేసిన ఈ అప్పు పెరుగుతూనే వుంటది" అన్నాడు రాములు నేలనుచూస్తూ పటేలుకు, పంతులుకు, వినబడేటట్టే!

అదివిన్న పటేలుకు ఒక్కసారె ఎదరొమ్మున చెయ్యేసి కదిపినట్టనిపించింది.

"అయితే రెక్కల కష్టం వల్లనే మా ఆస్తి పెరిగిందంటరు"

మరి కాకపోతే అన్నట్టు చూశాడు రాములు.

వానికెరుక లేదులే పటేల, అన్నట్టు చూశాడు పెంటయ్య.

"సూస్తున్నవా పంతులు! యీల్ల తమాషా"

"ఏంరా పిల్లగ ఏదైనా పార్టీల జేరినావుర?"

"పూటకు లేనోల్లకు మాకు పార్టీలెందుకు పంతులు" పెంటయ్య

"పార్టీ లేదు- గీర్టీ లేదు. వీని బిడ్డ మొగుడు దుబాయ్‌కి పోయిండు. యింతో అంతో సంపాయించుకొచ్చిండు, గోసిపోయి పైంటొచ్చింది. సేతికి గడియారం, సంకల రేడియో, అన్నిసూసి ఈడు గోసి సదురుకుంటుండు. దుబ్బను సగిగ. దున్ననాయన దుబాయ్‌కి పోతాడట!"

"పోతే పోయె! మనకేమన్న సాదిపెట్టినమా? బాకీ కట్టిపోతే సరి"- పంతులు.

"అదేంమాట పంతులు! మనం సాదందే బతికింద్రా! పంటైనా, పాడి అయినా వాళ్ళు తినంకనే గదా మసిల్లు చేరేది!"

"మరింకేంది! బాకీ తీర్చిపో కాని అక్కడ మనదేశంలో లాగ కాదురా! యిక్కడ యిష్టమున్నది మాట్లాడొచ్చు. యిష్టమున్న చోటికి వెళ్ళి బ్రతకొచ్చు యిష్టమున్న మతం పట్టొచ్చు అక్కడ అంతా తుర్కోల్లేనట" పంతులు.

"ఏ మతమైతే మాకేంది? కష్టం సేస్తేనే కదా కడుపు నిండేది?"

"అంటే యిక్కడ ఆకలితో చస్తున్నాంర!"

"నోటితో. సెప్పాలన పంతులు" రాములు.

"సూసింద్రా పంతులు! యిగ మీరే సెప్పుండ్రి న్యాయం!"

"సెప్పేది ఏంది ఆకలటుంచి పెరిగిన అప్పుకనిపిస్త లేదా?"

కొంతసేపు అందరి మధ్య నిశ్శబ్దం.

ఇంట్లోకి తొంగిచూసి "అరె సీన్‌రెడ్డి దొడ్డికాడికి పోయి మన ముసలి పయ్యెద్దును చెలకకు కొట్టుక పోక, నడవదని వదిలిపెట్టి పోయిండ్రట. జెరన్ని నీళ్ళు తాపి, యిన్ని గడ్డివోసలేసి రాపో" జీతగాళ్ళకు చెప్పలేక తన కొడుకుతో అన్నాడు.

"దాన్నమ్మక యింకెన్నాళ్లు వుంచుతరె" అంటూ చేతిలో పుస్తకంతో వచ్చి, పుస్తకాన్ని మంచంమీద పడేసి దొడ్డివైపు నడిచాడు.

"రామ రామ! నీకేమెరకరా నాయనా! అది ఎంత కష్టం చేసింది!" అంటూ పంతులువైపు మళ్ళి, "ఆ ఎద్దును ఏడేండ్లకింద తొమ్మిదొందలకు కొన్న. పొలాలన్ని దున్నడమే కాకుండా బడిం లాగింది. బంతి తొక్కింది. దానికష్టం వల్ల ఎంతో కలొచ్చిదంటే నమ్మ? అందుకే సచ్చిందాక సాది అవెంక బొందపెడతాం, దాన్నిమాత్రం కోతకమ్మను".

"అంతేమరి" పంతులు.

పటేలు మాటలు రాములు తలలోని ఆలోచనలకు కొత్త రూప మిచ్చినవి, పెంటయ్యగూడ ఆలోచనలో పడ్డాడు.

"అయ్య చెపితే యినవు. మన బతుకులు గొడ్డుకన్నా అధ్వా న్నం అన్న సంగతి తెల్సుకున్నవా! తొమ్మిదొందలు పెట్టి ఏడేండ్ల కింద కొన్న ఎద్దు ఎంతో కష్టం సేసింది. పంతులువైపు మళ్ళి పంతులుగారు! మీరు గూడ నాయం సెప్పండి! ఎద్దు కష్టం వల్ల ఎంతో కలిసొచ్చింది! కాబట్టి దాన్ని సచ్చేవరకు సాదాలి. మూడుతరాల నుండి మనుషులు కష్టం సేస్తానే వుంటేనేమో అసా మికి కలిసిరాలేదు. మాకు అప్పు పెరుగుతానేవుంది. రే పొద్దు"

సచ్చినాఁడు గూడ మల్ల! అప్పెసెయ్యాలే. అంటే ఎద్దుకంటే ఈనమైన బతకన్నమాట మాది"

పంతులు ఆలోచనలో పడ్డారు.

పెంటయ్య చీకటి బ్రతుకులో ఈ రోజు ప్రొద్దుపొడిచి నట్లయింది. అంతేకాదు తన కొడుకు రాములే ఓ సూర్యుడిలా కనిపించాడు తన కళ్ళకు! ఒక్కసారే శక్తినంతా కూడదీసుకుని-

"మా లెక్క సరిగ తేలిందా సరేసరి"-

"అప్పటి వరకూ పనిలోకి రానేరాం!" అంటూ రాములు, పెంటయ్య అక్కడి నుండి వెళ్ళిపోయారు.

భూకంపమొచ్చి తన ఇల్లు, తన భూములు, తన పశువులు అన్నీ అందులో కొట్టుకపోయినట్టు అనిపించిన పటేలుకు, నోట మాట రాక వాళ్ళు పోయినవైపే చూస్తూ బొమ్మలా నిలుచున్నాడు.

○

గత్తర

''ఊరును తమరేకాపాడాలి పంతులుగారు'' అంటూ రెండుచేతులు జోడిస్తూ అన్న ముసలి పాపన్నను అనుసరించారు ఘడిముందు గుమి గూడిన జనం. అప్పుడే లోపలినుండి వస్తున్న కరణంగారితో -

"అవును దొరా! నిన్న ముగ్గురు, రాత్రి ఐదుగురు. పది మంది దాకా సుడి బడిన్నారింకా'' -యింకొకరు.

''అసలు సంగతేమిట్రా''— తనకేమి తెలియనట్లు అడిగాడు గ్రామ కరణం రంగారావు.

ఎత్తైన విగ్రహం. మత్తెక్కిన కళ్ళు నల్పును కోల్పోతున్న తల వెంట్రుకలు నలుబై దాటినవని సాక్ష్యం.

"తమరికి తెలియందేముంది, పంతులుగారూ. ఊర్కి గత్ర రొచ్చింది. ఈ గండాన్ని తమరే తప్పియ్యాలి."

"గత్తర! అదెట్లొచ్చె మనూర్కి"— చూపుల్లో తెచ్చిపెట్టుకున్న ఆత్రుత. మాటల్లో అదోరకమైన అమాయకపు శబ్దం,

"ఎట్లొచ్చిందేముంది దొర. మొన్న లచ్చిగాడు పట్నం నుంచొచ్చాడు. వచ్చిరాడంతోనే కక్కుడు మొదలైంది. తెల్లారేవరకు వాడు, మల్ల పొద్దుగూకే వరకు అని పెండ్లాం - యిద్దర్నీ గద్ద తన్నుక పోయి నట్టే..."

"మరి నా దగ్గరికొచ్చారేమిరా? సర్పంచ్ దగ్గరి కెళ్ళండి."— కరణంగారి ముఖంలో ఏవో ఎత్తిపొడుపు ముద్రలు కనిపించాయి.

"సర్పంచు డాక్టరిని తీసుకొస్తందుకు సమితికి పోయిండట. ఊర్లో లేడు."

కరణంగారి పెదవుల మధ్య చిరునవ్వు నల్గింది. అతని గుండెలో గూడు కట్టుకున్న విషం కళ్ళలోకి ప్రాకింది. దాన్ని దాయడానికి కాబోలు కళ్ళనొక్కసారి మూసి తెరిచాడు. వీళ్ళందరు గ్రామ పంచాయతీ ఎన్నికలలో తన మాట వినందికూడా గుర్తొచ్చింది.

"మనుష్యులు చచ్చాక డాక్టర్లెందుకురా? అయినా, డాక్టర్లు గత్తరను కట్టినట్లు ఏ పూర్లనైనా విన్నారా?"

"లేద్దొరా—లేదు" సగానికి పైగా.

"ఎక్కడయిన లేదు" కొన్ని ముసలిగొంతులు కలసికట్టుగా సాక్ష్యమిచ్చాయి.

"అయినా మన తాత తండ్రులు ఏ డాక్టరిచేత చేయించారు. యివన్నీ నడమంత్రపు చేతలు-" అన్నాడు కరణం గారి నమ్మిన బంటు.

"గత్తరకు డాక్టరేమి చేస్తాడు. కడితే, మంత్రగాళ్లు కట్టాలిగాని"-పెద్దవాళ్ళ సలహా.

అంతవరకు ధోతి అంచును పరిశీలిస్తూ వింటున్న కరణం గారు-"అద్గది. మంత్రగాళ్లు కట్టవలసిందే."

గ్రామ తగాదాలలో తనను ఎదరించి, తన పశువులు చస్తున్నా పట్టించుకోని మంత్రాల మారయ్య మనసులో మెదిలాడు.

"మరి, మన మారయ్య నడగలేక పోయారా!"

"ఆడా। అనికేమి తెలియదన్నాడు పంతులుగారు."

"తెలియదు! ఎందుకు తెలియదట? ఆ సంగతేదో నేను చూస్త గద."

మస్కూరి వైపు చూస్తూ-"అరే! నీవె పోయి వాన్ని పట్రా - పంతులు తొందరగా రమ్మంటున్నారని చెప్పు."

గుంపులో గుసగుసలు.

"అపుసు. వానిపనే-"

"పుల్ల బెట్టిండు. మెల్లగ గూసుండు."

"లేకుంటే యిట్లైన్నడన్నా జర్గిందా ?"

నుదుట విభూతి, చేతిలో వెండి అంచులు వేసిన గండ్రగొడ్డలి, భుజాన నల్లగొంగళి. ముంజేతులకు వెండి కడియాలు, చెవులకు బంగారు పోగులు, బుఱ్ఱ మీసాలు, తట్టంత తలపాగాతో గుంపును దాటి కరణం గారి ఎదుటికొచ్చి-

"దండాలు పంతులుగారు" గొడ్డలితోనే చేతులు జోడించి దండం పెట్టాడు.

"దండం దండం." అంటూ నిలవెల్లచూశాడు మారయ్యను.

"మారయ్యగారు...."

"అయ్యా! అయ్యా! దొరలు దొరలు ఎందుకు అంతా నిష్ఠూరం."

"నిష్ఠూరం ఏముందిందులో, నిజం అడగడానికే పిలిపించాం."

"అడగండయ్యా......"

"నీ అంతటి మంత్రగాళ్లుండగా వూరంతా పీనుగుల పెంటైపోతుం దేందని..."

"దానికి నేనేం చేయను దొరా ..."

"నీవు చెయ్యకపోతే మరెవ్వరు చేస్తారేమి! కావలసిన కార్యాలుచేసి ముందు గత్తరను కట్టు."

"నాకేమి తెలియదు దొరా. ఏదో పసుల కంటే..."

"పసులకంటే-మనుష్యులకంటవు: మనుషులకంటే పసులకంటవు. అసలు నీ సంగతేమిటాంట."

''యింటున్నావా? నీ యిష్టం. వాళ్ళను శాంతపరచాలంటే నీవీ గ త్తరను కట్టాలి. కావలసినంత ఖర్చు తీసుకొని అమ్మవారి పండుగ చేయించు, బలులు యిప్పించు. లేదా నీవే బలైపోతావు. నీ యిష్టం. చూస్తు నిల్చుంటే పనికాదు. చేస్తువుంటే అవుద్ది.''

''అరే మస్కూరి! పూళ్ళోని కుల పెద్దలందరికీ చెప్పు, రాత్రికి అమ్మోరి పండుగని,''

మారయ్య మాట్లాడలేదు.

''పండగైతే కానీ...''అంటూ కరణంగారు ఘడిలోకి పోయాడు.

అమ్మవారి పండగ జోరుగా జరుగుతోంది. నడిపూళ్ళో వున్న అమ్మవారి గుడిముందు పందిళ్ళువేసి తోరణాలు కట్టారు. డప్పుల చప్పుళ్ళు మారుమ్రోగుతున్నాయి. కులాల వారిగా కూర్చున్నారందరు త్రాగడం తెలిసిన ప్రతివాడు బాగా త్రాగున్నాడు.

పందిరి క్రింద పసుపు, పిండి, బొగ్గు పొడితో వేసిన పటాలమీద (ముగ్గుల్లాంటివి) అన్నంవండి కుంభం పోశారు. ప్రక్కనే కల్లుకుండలు పొంగుతున్నాయి.

మంత్రాల మారయ్య మూగల నిక్కరు తొడక్కొని, చేతిలో నిమ్మకాయలను గ్రుచ్చివుంచిన నిలువు కత్తి పట్టుకొని అమ్మోరి దండకం చదువుతోన్నాడు. ఉన్నట్టుండి డప్పుల చప్పుడు ఎక్కువైంది. మైశాచ్చి పొగ గప్పున లేచింది. పోతును నరికారు. మేకలను, గొర్రెలను, కోడి పుంజులను ఒక్కొక్క వేటున నరుకుతోన్నారు. మరికొందరు తలలను ఇరపోసుకొని, వేపకొమ్మలను పట్టుకొని ''హుస్...హుస్...'' అంటూ సిగం వూగుతున్నారు.

రాత్రంతా పండగ పేరుమీద జరగవలసినవన్నీ జరిగాయి తాగడం, తినడం, తందనాలాడడం.

తెల్లవారింది.

పొరచుట్టను పీలుస్తూ గడి ఎదుటకొస్తున్న కరణంగారి కెదురుగా కొందరు పెద్దలెల్లగా-

''సర్పంచ్ గారింకా రాలేదా?''
''లేదండీ...''
''ఎందుకొస్తాడు. వూరు ఏమైపోతే ఆయనకేం?''

''ప్రజల బాగోగుల చూడడానికి గదండీ ఆయన్ని ఎన్నుకుందీ...'' అన్నాడొక యువకుడు.

''సమితాఫీసు సల్లగుంటే చాలు. వాళ్ళకి ఊరు, ఊర్లోని వాళ్ళ సంగతెందుకు...''

''అయ్నా డాక్టరిని తీసుకురావటానికని వెళ్ళి యింకా రాలేదేమి?''
''ఆయన వస్తడు - డాక్టరును తీసుకొస్తడు, మారయ్యను పిలు...''

''ఆడు మంత్రాలు చదువుతునే వున్నడు. ఒక్కొక్కరు చస్తూనే వున్నారు.''

''ఇక వాడిచేత కాదు. వేరే మంత్రగాన్ని పొరుగూరి నుండైన పిలిపించాలి.''

''తొందర పడకండి.'' అక్కడికే వస్తున్న మారయ్యా నుద్దేశిస్తూ-

''ఏం మారయ్య ఎక్కువైందట-''

''నేనేమి చెయ్యను దొర, చెయ్యవలసిన పనులన్నీ చేశాను.''

వేరేవాడెవ్వడో ఎగనూకినట్లుంది.

''ఆ యింకెవ్వడున్నాడు ఎగనూకడానికి.''

''ఏ-యిదంత యీడి పనే''-మందిలో నుండి ఒకడు.

''నా కొడుకు చచ్చాడు''-ఓ తండ్రి.

''నా అయ్య చచ్చాడు''-ఓ కొడుకు.

''నా భర్త-'' ఓ భార్య.

''వింటున్నావా మారయ్యా-యిందరు చస్తుంటే చూస్తు కూర్చు న్నావేం.

ఐదొందలు పెట్టి పండగ చేయించావు. అయినా గత్తర నాపలేక పోయావు. నీ యిష్టం, వీళ్ళంత కోపంలో వున్నారు. ఏం జవాబు చెప్పు తావో చెప్పుకో.

మారయ్య నోటినుండి మాట రావడంలేదు.

''వాడేమి చెప్పుతాడండీ, బొక్కలిరగ తంతేగాని చెప్పడు.''

''వూర్కె, పండ్లూడగొడితే పోద్దసలు.''

''చెప్పరసె చెప్పు. గత్తర కడతానంటవా, లేదా?''

—అంటూ ఓ వ్యక్తి అతన్ని రెక్కపట్టుకొని ఊపాడు.

''తన్ను తన్నురా. సంగీతానికి సింతాకాయలు రాల్తాయా? దెబ్బ పెడితేగాని-''అంటు మరొకడు లేశాడు.

సమయాన్ని గమనించిన కర్ణంగారి కనుబొమ్మలు సైగ చేశాయి. చెంప ఛెల్లుమంది.

వీపున గుద్దాడొకడు.
డొక్కలో తన్నాడింకొకడు.
"అమ్మో" అంటూ నేల కొరిగాడు మారయ్య.
తల రక్తం చిమ్మింది.
గుండె ప్రాణం వదిలింది.

యింతకు ముందే నరికి పడివున్న బలి జీవులలో మారయ్య ఒకడైనాడు.

కరణం పగ తీరింది. కాలి చల్లారిన పొగచుట్టను నేల కొట్టి అందర్ని పిలిచి-

"ఎంతపని చేశార్రా, పోలీసుల కెరుకైతే యిప్పుడేం కావాలి ?"

అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. కళ్ళలో భయం కడుపులో బుగులు. త్రాగిన కైపు దిగింది. చమటపట్టి కాళ్లు చేతులు వణక సాగాయి.

కరణం మరొక చుట్టను వెలిగించి -

"భయపడకండి, నేను చెప్పినట్లు చేయండి. వెంటనే వీన్ని పూడ్చేసి, వీడుకూడా గత్తరలోనే చచ్చాడని చెప్పండి. విషయం బయటకు పొక్కిందో మీరందరూ బోనెక్కాల్సిందే. అంతేకాదు జైలు పాలవుతారు."

అందరూ సరేనన్నారు. కట్టు కట్టేశారు. కట్టు తప్పితే కాలం కూడుద్దన్నారు.

మారయ్యను పూడ్చడం ముగిసింది. గంట గడిచింది.

గుడి దగ్గర నుండి ఘడి వైపు నడుస్తున్న కరణం హఠాత్తుగా ఆగిపోయాడు. కడుపులో తిప్పుతోందని కళ్ళు మూసాడు.

ఆర్. యం. పి. ని పిలవమన్నాడు. వళ్ళు తిరుగుతోంది. కళ్ల బైర్లు కమ్ముతున్నాయి. పట్టణంలో చదువుకుంటున్న తన కొడుకు జ్ఞప్తికి వచ్చాడు. పెళ్ళికాని పెద్దకూతురు గుర్తుకొచ్చింది. పట్టాలు కాకుండా వుండిపోయిన భూములు కళ్ళముందు కదిలాయి. అంతలో జనం వూళ్ళో వస్తున్న అంబులెన్స్ వైపు పరిగెత్తారు.

గద్దలు

కనుచూపుమేరంతా పచ్చని పంట పొలాలు. పాలుతాగుతున్న సద్ద, జొన్నకంకులు. వాటిమీద వాలుతున్న సీతాకోక చిలుకలు, చిన్న చిన్న పిట్టలు. అక్కడక్కడ విరగపూసిన సీతా ఫలాలచెట్లు, ఓమాదిరి మత్తు వాసన వెదజల్లుతుఉన్నాయి. ఆపూల మీద గుంపులు గుంపులుగా వాలుతున్న తేనెటీగలు. నలువైపుల పిల్ల బాటలు. ఒంపు ఉన్న చోట ఈదుల

గుంపులు. బాగా కాసిన పెసరచేను కాయలను వంగి ఏరుతున్న జనం అప్పుడప్పుడు లేచి నడుంకు చేతులు ఆనించుకుని నిలుచుని పలుకరించు కుంటున్నారు. వాళ్ల ముఖాలన్ని ఓ మాదిరి లావెక్కినయి కొందరి నుదిటి బొట్టు చెమటకు తడిసి ముక్కులెమ్మటి , కనుబొమ్మలెమ్మటి కారి ఆరినవి. చేను మధ్యలో ఉన్న బండ మీద కూర్చొని తాటినారను ముందేసుకుని పగ్గాలను పేనుకుంటూ చేను ఏరే వాళ్లకు కాపలాగా ఓజీతగాడు.

''పిల్లతల్లులారా సన్నీయాల్లయింది, పొయ్యి పాలిచ్చిరాండ్రి'' అంటు అందరివైపు చూసింది, ముసలమ్మ.

''అవునమ్మ పొద్దునొస్తే, నా బిడ్డ ఏడుస్తుండొచ్చు.'' గెట్టువైపు నడుస్తూ, పాలు సేపుతున్న రొమ్ములను అరచేతులతో అదుముకుంది ఓ తల్లి.

''తొందరగా పోదాం పదవమ్మ నా రొమ్ములు బిర్రుగ అయిపోయినయి.'' బిడ్డ గుర్తు రాగానే నడకలో వేగాన్ని పెంచింది.

''మా పిల్లకు ఇప్పుడే పండ్లొస్తున్నాయి. పొద్దున పాలిస్తుంటే రొమ్ము కొరిగింది. నొప్పి పెట్టింది.'' ఓసారి తన ఎదను తానే చూసుకుంటూ అన్నదో తల్లి తనకంటె ముందు నడిచేటామెతో.

ఎదురుగ చెరువు కట్ట పక్కమ్మటే ఊరు. ఊళ్లోకి వెళ్లాలంటే కట్టెక్కి కొంత దూరం నడిచితే అవతల ఆ చివరెమ్మటే ఇండ్లు.

తమ తమ పిల్లలను తలుచుకుంటూ కట్టెక్కుతున్న ఆడవాళ్లు ఏదో భయంకర గొంతు విని అట్లానే నిల్చుండిపోయారు.

''సెప్పేది మీకేనే, ఎవ్వరు పాలియ్యపోవద్దు అన్నడు దొర.'' తోవ కడ్డంగ నిలుచొని. రెండు చేతుల మద్యన బరిసెను అటూ ఇటూ

తిప్పుతు అన్నాడు మస్కూరి.

దొర పెసరి చేను ఏరడానికి వచ్చిన ఇరువై మందిలో సగం పిల్లతల్లులే. కొందరు ఎడపిల్లల తల్లులైతే మరికొందరు పసిపిల్లల తల్లులు. బిడ్డలు గుర్తురాగానే ఉబికొచ్చే పాల ధారలు పిల్లలకు కుడిపితేనే కాని వాళ్లకు ఉపశమనం ఉండదు. మస్కూరి మాటలకు బిత్తర పోయి గోడ మీది బొమ్మల్లా ఉండిపోయారు. కొంతసేపు తరువాత తేరుకుని కదులుతూ.

''మేము పోకపోతే మా బిడ్డలు పాలగుండెలవిసి సస్తరు. రొమ్ములు గడ్డకట్టి మేం సస్తం'' కాస్త ధైర్యం చేసుకుని ఓ తల్లి తల్లడిల్లే చూపులతో అంది ఓ చేతిలో మరో చేతి నుంచి నలుపుకుంటు.

''గయ్యన్ని నాకు తెల్వవు. ఒక్కలు గూడ పోవద్దంతే దొర సెప్పిండు ఆఁ''. ఎవరి నోట మాట రాలేదు. అందరి కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి. చలనం లేకుండా గాలి లేనప్పటి చెట్లలా నిలుచున్నారు.

''అగో సేర్‌దార్ వస్తున్నడు అడుగుండ్రి మరి'' అంటూ ఊర్లో నుండి కట్ట మీదికొస్తున్న సేర్‌దార్‌ను చూపించాడు.

''ఏందిరా సంగతి అందరేమో గీడ నిలబడ్డరు'' అడిగాడు.

''అయ్యా ఈల్లు పాలీయపోతారట'' బరిసె తోటే చేతులు జోడిస్తు.

''ఎందుకాపీనవు.''

''దొర తోలియ్యద్దు అన్నడు.''

భుజం మీద ఉత్తరీయాన్ని ఏళ్ల మధ్య పెట్టి ఉంచి రెప్ప వాల్చకుండ అందరివైపు ఒక్కసారి చూశాడు. కొందరు ఏడుస్తు నిలుచుంటే మరికొందరు చేతులు పిసుకుంటు నిలుచున్నారు.

''దొరా ..... పిల్లలు పాలగుండెలవిసి సచ్చి పోతరు. నీ కాళ్లు మొక్కుతం దొర పాలిచ్చి ఎమ్మటే ఉర్కొస్తం.'' అన్నారొక్కసారే

''మమ్ములను పోనీయండి దొర ఎమ్మటే వొస్తం.''

వాళ్లని ... మస్కూరీని మార్చి మార్చి చూసి - ''దొర సంగతి మీకు తెలుసు వద్దంటే వద్దు అంతే'' అంటూ ముందుకు నడువపోయాడు.

అందరు చేతులు జోడించి కళ్లనీళ్లు నింపుకుంటు - ''దొర మా పిల్లలు బతకరు. అక్కడ పాలు లేక నోరెండి ఆల్లు సస్తరు. ఇక్కడ రొమ్ములు బిర్రుగై మేం సస్తం'' అన్నారొక్కసారే మళ్లీ అందరు.

''ఎన్నన్న సేసి ఇడిసి పెట్టుండ్రి. తవరికి తెలవదా. ఇయ్యాల కొత్తా.''

''కొత్తేమీ కాదులేగాని దొర కాదంటె పిట్టలు నీళ్లు తాగవు తెల్వదా.''

''ఇంగెట్ల మరి అక్కడ ఆల్లు ఇక్కడ మేము సావాల్సిందేనా?

''దొర ఊఁ అనుండ్రి, ఉర్కి ఉర్కొస్తం.''

''దండం పెడ్తం దొర జర కనికరం సూపిండ్రి.''

''ఇంత నెనరు లేకుంటే ఎట్లా ఇగ రేపటి నుండి కూలన్నా-''

''మానేంటరు, రాకుండ్రి ఎండి సస్తరు'' మస్కూరి మాటలు.

''అట్ల సచ్చినా అందరు ఒక్కసారె సస్తం''

''సావుండ్రి, దొర ఆజ్ఞ ఆజ్ఞే''

''సూడు నీకు పెండ్లం, పిల్లలున్నరు, నీవు కూడ పాలిస్తే బతికినోనివే.'' అన్నది ఓ స్త్రీ ఉక్రోషంగా.

చెరువులో నీళ్లు తాగుతున్న పశువుల వైపు చూపు మల్లగ అక్కడ ఓలేగ దూడ తన తల్లావు పొదుగును సుతారంగా కుమ్ముతూ పాలు కుడుస్తూ ఉంటే, ఆవు అరమోడ్చిన కళ్లతో నెమరేస్తూ నిలుచుంది. పశువులు కట్టెక్కుతున్న అది కదలడం లేదు. ఆ దృశ్యాన్ని చూసిన శేర్‌దార్ మనస్సు కరగగ మనిషి కదిలిపోయి మస్కూరివైపు మల్లి, ''ఒరే ఇయ్యాల

ఒక్కరోజు పోనిద్దాంర.'' అన్నాడు.

''దండం పెడ్త దొర ఇయ్యాల్టైతే ఇడువుంర్డి.''

''అరేయ్ అక్కడ వుము ఉంచు, ఇగ వాళ్లను పొమ్మను అది ఆరే లోపల రమ్మను. రానోల్ల పిర్రల మీద సింతబరిగెలు ఆడియ్యి.''

''ఆఁ ఇగ పోంర్డి ఇయ్యాల ఒక్కనాడు'' అంటూ అందరు సూడంగ కట్టమీద ఉమ్మిచ్చి, అక్కడ మస్కూరి నిలుచోగ సేర్దార్ కట్టమీద నడుస్తూ మరోసారి మంది వైపు మల్లి - ''చూడంర్డే దొర కంట్లె పడకుంట పోయిరాంర్డి సుమా లేకుంటే మీకు, నాకు అందర్కి దోసిత్తుల గాషరమే'' అని మరి చెప్పి తన తోవన తాను నడిచాడు.

అందరి ముఖాల్లోను బాధాపూరిత నవ్వు కదలగ ముక్కులను చీదుకుంటు ఊరివైపు నడిచారు.

మస్కూరి తాను వుమ్మిచ్చిన పక్కన బరిసెను దిగేసి నిలుచున్నాడు. పక్కమ్మటే తూర్పువైపు అతని కంటె పొడవుగ అతని నీడ.

••••

నిన్నటి లాగానే చేను ఏరుతూ ఉన్నారు. నిన్న పొలియ్యపోయి, ఆలస్యంగా వచ్చిన నలుగురైదుగురిని చింత బరిగెలతో కొట్టగ పడుకో రాకుంట, కూర్చో రాకుంట అయ్యింది. వంగి చేను ఏరుతూ ఉంటె బరిగెలెమ్మటే చర్మం లేచిపోయిన ఆ వాతల్లో నొప్పిని, ఆ బాధను, భరించడానికి మెల్లమెల్లగా అడుగులేస్తూ ఊపిరి బిగపడుతు ముఖాన్ని విరుచుకుంటువున్నారు. మధ్య మధ్యన ఒకరి దెబ్బలను ఒకరు చూసుకుంటు కన్నీరు కార్చుకుంటు ఉండగా మిగిలిన వాళ్లు ఓదార్చుతున్నారు.. ఈ ఊరికి ఇచ్చినందుకు తల్లితండ్రులను తిట్టుకున్నారు. తమను ఆడవాళ్లుగా పుట్టిచ్చినందుకు దేవున్ని తిట్టారు.

పేదవాళ్ల ఇంట పుట్టినందుకు తమను తాము తిట్టుకున్నారు.

అప్పుడే నిన్న వచ్చి ఈ రోజు రాని ఇద్దరు ఆడవాళ్లు ఊళ్లో నుండి పరిగెత్తుకొని వచ్చి, గెట్టుపీద పడిపోయారు. భయంతో వణికిపోతువున్నారు. బాధగ మూలుగుతున్నారు. అందరు చేను ఏరడం ఆపేసి వాళ్ల చుట్టు మూగారు.

ఒకామె వంటి మీది గుడ్డలు చినిగి ఉన్నాయి. కళ్లలో కన్నీరు ఇంకిపోయి చూపులు తేలగిలపడ్డాయి. కుడిచేతికున్న అయిదు వేళ్లను చూపిస్తూ, ఎడమ చేత్తో నలిగి పోయిన తన శరీరాన్ని చూపిస్తూ ఎక్కి ఎక్కి ఏడవసాగింది. అప్పుడామె గింజలు వల్చిన కంకి లాగుంది. రెండవ ఆమె ఏం జరిగింది చెప్పలేకపోతుంది. కన్నీళ్లు తప్ప నోట మాటలు లేవు. ఎర్ర సిరాతో తడిసిన గుడ్డలా ఆమె చీర, చుట్టూ ఉన్న జనం కళ్లతో అడిగారు. చేతులతో సైగ చేశారు. వరదకు నిండుతున్న గుంటల్లా ఆమె కళ్లు, బాధతో వణుకుతున్న ఆమె పెదాలు ఏదో చెప్పాలని, చెప్పలేని పరిస్థితి. అతి కష్టంగ ఆమె చూపుతో తన సింగులవైపు సైగ చేసింది. అది గమనించిన మరో స్త్రీ ఆమె చింగులను తొలగించగానే అందరూ నోళ్లు తెరిచి, ఒక చేత్తో ఎదను సర్సుకుంటు మరొక చేత్తో నోరు మూసుకున్నారు. బాకు దిగేసి లాగిన గాయంలా ఆమె మర్మావయవం. శరీరంలో రక్తంబొట్టు లేకుండా పోయింది. ఆమె శ్వాస అతి కష్టంగా తీస్తువుంది. ఆమె కళ్లు మెల్లి మెల్లిగా మూసుకోసాగాయి. ఇంకా ఏమో చెప్పాలని ప్రయత్నిస్తుంది నోట మాట రావడంలేదు. అది కష్టంగా కదిలి తల పైకెత్తి - ''ఆయనను ... నేను... నేను...'' అంటూ అందరివైపు చూసింది. అతి కష్టంగా చేతులు జోడించి ''నా బిడ్డను - జర - '' అంటున్నప్పుడు చేతులు పడిపోయినయి. తలపక్కకు వాలింది.

ఏడుపులు, పెడబొబ్బలు కొందరు చేతులు నలిపారు. మరికొందరు అరికాళ్ళను రుద్దారు. అయినా ఆమె ప్రాణం గాలిలో కలిసింది.

••••

పొద్దు బారెడెక్కింది. ఇంకాస్త అయితే పొలం పనుల కెల్లవలె ఊల్లో డప్పు వాయిస్తు వీధి వీధి తిరుగుతు.

''దొర పొలంలకు కూలికి రావంని ఎవరన్న అంటె ఆల్లని ఊరెల్లగొట్టవల్సొస్తది. అందుకని మనపటోలనే కూలికి రావల్సిందని దొర ఆజ్ఞ్రో.''

మల్లి డప్పు సప్పుడు.

మల్లీ అవే మాటలు.

పెద్దలు ఎక్కడోల్లు అక్కడే నిలుచోని వింటున్నారు. పిల్లలు డప్పువానెమ్మటి తిరుగుతున్నారు. కోళ్ల తలలు పైకెత్తి వింటున్నాయి. పందులు పరుగెత్తుతున్నాయి. ఇంటి పనులు, వంట పనులు చేసుకుంటున్న ఆడవాళ్లల్లో గుబులు మొదలైంది. మొన్న చింత బరిగెలు, నిన్న గడిల ఒక్కదాన్ని ఐదుగురితోటే... అంతేకాదు అటు కూలికి రాను ఇటు పండను అన్నందుకు గొడ్డలి కామను ఊడతీసి ఆడమనిషికి దిగేస్తే ఆ బాధ బరించలేక ఆమె దిక్కులేని సావు గుర్తుకు రాగ గడగడ వణుకుతున్నారు.

ఆగి- ''పిల్ల తల్లులను తమ పిల్లలకు పాలు ఇచ్చేట్టు గూడ సూస్త అని దొర ఆజ్ఞ్రో'' అనగానే వణుకుతున్న దడ తగ్గగ కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్కమాట. నలుగురు నాలుగు మాటలు. ఎవరు ఏం మాట్లాడిన దొర మాట దాటలేరు కదా.

నిన్నటి పీనుగను నిన్న పూడిచేశారు. ఎవ్వరు ఏడ్చేది లేదు. ఎక్కడ

చెప్పేదు లేదు. చావుబతుకుల మద్యన కొట్టుకాడుతున్న మరొకరికి మంగలి యాధయ్య దగ్గర మందు ఇప్పిచారు ఆడవాళ్లందరు. కాని వాళ్ల ముందు కళ్లు మూసుకోకపోవడం తప్పడం లేదు. హైదరాబాదు వచ్చిన సాయెబులు, గూండాలు, దాదాలు చుట్టు పట్టు జాగీర్లు ఇంకా సర్కారు ఆఫీసరులు మరెందరో ఆ గడిలోనే ఉంటుంటారు. వాళ్లకు తిండికావాలి, తాగుడు కావాలి, తాగినంక కోరిక తీర్చే ఆడది కావాలి. ఊరంత బాధల బతుకైపోయింది. గడి ఓ జైల ఆయిపోయింది.

రోజులాగె అందరు దొరగారి పొలం పనికి వెళ్లారు. రోజులాగె పాలివ్వ వెళ్లే పిల్లతల్లులు గెట్టు మీదికొస్తున్నారు. పడుతూ లేస్తూ పరుగెత్తుకొస్తున్నాడు మస్కూరి. చేతిలో బరిసె, బుజాన గోనె సంచి గెట్టు మీదకొచ్చి నిలుచున్న వాళ్ల ముందు తాను గోనె సంచిలో తెచ్చిన మర్రాకు డొల్లలను గుమ్మరించగ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఎవ్వరికి ఏమీ అర్థం కాలేదు.

మస్కూరి మౌనపు చూపులు.

ఆడవాళ్ల అర్థంకాని అమాయకపు చూపులు.

''హొః పిల్లతల్లులు తలా ఒక డొల్లి తీసుకోండ్రి.''

అందరు బిత్తరబోయి చూస్తువున్నారు.

''మీకేసెప్పేది'' కాస్త కోపంగా, వీడు గడిలో ఎంగిలి తిని బలిసినోడు. వంగి తీసుకున్నారందరు.

''రవికల ముడులు ఇప్పుర్రి దొరొస్తుండు'' బరిసెని తలకిందులుగా దిగేస్తు అక్కడి నుండి కాస్త కదులుతూ అన్నాడు.

కొమ్మ గొడ్డలికామై చెట్టును నర్కుతున్న దృశ్యం! ఎటు అర్థంకాని ఆడవాళ్లు చేతుల్లోకి డొల్లలు తీసుకుని రవిక ముడి వేసిన చోట మరో

చేయిని ఉంచి భయం భయంగా నిలుచున్నారు.

''మీకే సెపుతున్న రయికెలు ఇడువుర్రి ఈ డొల్లల్లో -''

''ఆ డొల్లల్లో - ''

''పాలు పిండుర్రి.''

అయితే అన్నట్టు చూశారు అందరు ఒక్కసారె.

''ఆటిని తీసుకుపోయి మీ పిల్లలకు తాపిస్తం గంతె - ఇగ పాలియ్యపొయ్యేది లేదు. మీరు పిల్ల తల్లులో కాదోగూడ, దొర సాయంగ సూస్తడు''.

కాలం కాసేపు ఆగినంత నిశ్శబ్దం.

అందరి ఎదల్లో దుఃఖపు అలలు. చెవుల్లో పిల్లల ఏడుపులు, తమ కళ్లముందే తమ పిల్లలను గొంతు పిసుకుతున్న దృశ్యం. ఇద్దరు కళ్లు తిరిగి పడిపోయారు. మరికొందరు ఒకరి నొకరు పట్టుకొని ఏడుస్తున్నారు.

అప్పుడే ఊళ్లో నుండి ఓకోడి పిల్లను తన్ను కొస్తున్న గద్ద కళ్లల్లో పొడుస్తూ ఉంటే, కోడిపిల్ల 'కియాం కియాం' అని అరుస్తూ వుంది.

•1994

ఆంధ్రప్రభ

ఆగస్టు '95

గొరిల్లు

ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి తమ తమ పార్టీ గుర్తులతో ముమ్మరంగా ప్రచారాన్ని చేసుకుంటున్నారు. ఆ నియోజక వర్గంలో ముఖ్యంగా పోటీ యిద్దరి మధ్యన వుంది. ఒకరు రెడ్డి, ఇంకొకరు చౌదరి. ఇరువురు రాజకీయాలలో అరితేరినవారే. ఒకరిని ఓడించాలని మరొకరు.

వీధుల్లో ఊరేగింపులు, వాడల్లో బుర్రకథలు. ఎన్నికల కార్యాలయాలలో ప్రచార రచనలు పుంజుకున్నవి.

పార్టీ జండాలతో, ఎన్నికల గుర్తులతో కార్లు, జీపులు ముఖ్య వీధులగుండా తిరుగుతున్నవి. ఒక పార్టీ జీపు మరో పార్టీ జీపుకు సైడ్ ఇచ్చుకోవడం మానేశారు. ఎప్పుడైన ఒక పార్టీ జీపు మరో పార్టీ జీపు ఎదురొస్తే విడిపోవడానికి ఎంతో శ్రమ పడుతోంది. నిన్న మొన్నటి వరకు కలిసి తిరిగిన కార్యకర్తలు యిపుడు కళ్లెర్ర చేసుకొని కత్తులు దూసుకుంటున్నారు.

ఎంకులు రెడ్డి మనిషి, ఆజానుబాహుడు, బుద్ధి బలంకంటె భుజబలం ఎక్కువఅని అతనికివున్న వళ్లు, అతను పెంచిన మీసాలే చెబుతున్నాయి. ఎపుడు పదిమంది అతని వెంట ఉంటారు. అతనే మోరెడ్డిగారి వెంట ఉంటాడు. అందుకని రెడ్డిగారి ఎన్నికల భారాన్ని తన భుజాలమీద వేసుకున్నాడు.

రంగయ్య చౌదరి మనిషి. బక్కపలుచని మనిషేగాని భలే తెలివైనవాడు. అందరు చౌదరిని నమ్మితే చౌదరి ఒక్క రంగయ్యను మాత్రమే నమ్ముతాడు. కార్యకర్తలతో ఎలా పని తీసుకోవాలో, ఏ గండాన్ని ఎలా గట్టెక్కించాలో అతనికి బాగా తెలుసు.

రెండు వైపుల నుండి యిద్దరు తమ తమ నాయకుల గెలుపుకోసం కృషి చేస్తున్నారు.

ప్రచారపు పద్ధతులు ఆకర్షణీయంగా, ప్రచారపు పాటలు ఆధునికంగా, ఒకరిని మించి మరొకరివి.

పట్టణమంతా అలజడిగా వుంది. సారా డిపోలోని సారా తరిగి సీళ్ల శాతం పెరుగుతోంది. బ్రాంది షాపులలో పాతసరుకంత అయిపోగా

కొత్త సరుకు ధర పెంచుతున్నారు. బార్ల యజమానులు గుమస్తాలకు కౌంటర్స్ అప్పగించి తాము కనపడకుండా తిరుగుతున్నారు. ఉంటె ఉద్దెర యివ్వాలి, కనబడితే కనీసం ఎన్నికల చందా అయినా యివ్వాలి. అందుకే వాళ్ల తప్పకొని రాబోవు నష్టాన్ని తప్పించుకొంటున్నారు. హోటల్స్ పరిస్థితి అంతేవుంది. రుచి తగ్గింది, శుచి తగ్గింది. అయినా ధరలు మాత్రం పెరుగుతూనే వున్నవి.

ఊర్లన్ని తిరిగొచ్చిన రెడ్డి తన కార్యకర్తలతో యిన్ని రోజులు చేసిన ప్రచార కార్యక్రమాల్ని రివ్యూ చేస్తూ కూర్చున్నాడు.

"నా ఏరియా సాలిడ్ సార్!" ఎస్. ఎస్. సి. వరకు చదివి, వ్యవసాయాన్ని పార్టు టైమ్‌గా, రాజకీయాలను పుల్‌టైమ్‌గా వెలగబెడుతున్న ఓ యువకుడు

"నా బెల్టుగూడ అంతే సార్!" ఇంతకుముందు కమూనిష్టు ఇపుడు కాంగ్రెసుగా మారిన మరో వ్యక్తి

"మా గ్రామానికి మాత్రం మరోసారి తమరు రావాలి సార్" క్రితంలో మాలి పటేల్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో వున్న వ్యక్తి.

"మా పల్లెకు ఆ కరెంటు కాస్త యిప్పిస్తె - ఒక్క ఓటు పొల్లు పోదనుకొండి" మరొక కార్యకర్త. అందరు అయన్ని పై రవీకార్ అంటారు.

రెడ్డి అందరి మాటలు వింటున్నాడు.

"చౌదరి మనుషులతో మనకు పెద్ద తగదా వచ్చింది" అన్నాడు ఒక వ్యక్తి. అయన అంతకు ముందు జరిగిన మున్సిపల్ ఎన్నికలో

చౌదరి మనిషి. ఈ ఎన్నికల్లో రెడ్డి వైపొచ్చాడు. చౌదరి మంచి నాయకుడే కాని అయన చుట్టు అంతా వినాయకులే అని అప్పుడప్పుడు అంటూ రెడ్డి కార్యకర్తలకు దగ్గర అవుతున్నాడు. చౌదరిని, చౌదరి మనుషులను ఎదురుకొనడానికి నీవే గదటయా బాబూ తగిన వాడివి. నీవంటే వాళ్ళకు హడల్'' నవ్వుతూ అన్నాడు రెడ్డి.

''అది నిజమే అనుకొండి, వాడి కీలు కీలు నాకు తెలుసు–''

''అందుకే వాత పెట్ట మంటున్నా - ఇదే అదను -'' కురుక్షేత్ర యుద్ధంలో కృష్ణుడు అర్జునుని చూచిన చూపు. అదెంత పని అన్న చూపు కార్యకర్తది.

''కొయ్యర కొయ్యి'' అన్నారెవరో చిన్నగ గుంపులో

''జరిగే వన్నీ జరుగుతూనే వుంటాయి. మనకు సమయం ఎక్కువ లేదు. చివరి రెండ్రోజులలో మనం జనాన్ని ఒక తాటిపై వుంచాలి''

''సార్ చీటీలు పంచేటప్పుడు మిగతావాటిని గూడ ఊరూర పంచాలి.'' ముఖ్య సలహాదారు సలహ.

''అందుకు అన్ని ఏర్పాట్లు చేశాను'' రెడ్డి.

"వాళ్ళది అధికార పార్టీ కాబట్టి డబ్బు బాగా వెదజల్లుతుండ్రు-'' ఓ కార్యకర్త. అందరు అయన్ను ఓట్ల కమీషన్ వ్యాపారి అంటారు.

''చూడు నాయనా అధికారం ఒక్కరి అబ్బసొత్తుకాదు. ఈ రోజు వాడిదైతే రేపు మనది.'' రెడ్డి ఈ మాటలనగానే అందరు ఏదో కొత్త వుత్సాహాన్ని నింపుకున్నారు.

రెడ్డి కళ్లు ఒక సారి మూసి మళ్ళీ తెరుచుకున్నాయి. ఆయన చెస్ట్ భాగం కాస్త పెరిగి యధాస్థానంలోకి వచ్చింది. బహుశ ఆయన గెలచి ఊరేగింపుల్లో పాల్గొన్నట్లు ఫీల్ అయినట్టు వుంది.

ఆ తరువాత కొంత నిశ్శబ్దం. బ్రాంది సీసాలు వూరిపేరు, నోట్ల కట్టలు చోటా నాయకుల పేర, పోల్ చిట్టీలు కార్యకర్తల పేర, వాల్ పోస్టర్స్ పేడ్ కార్యకర్తల పేర పంచబడ్డవి. ఎవ్వరు ఏది తీసుకోవాలో అవి తీసుకున్నారు.

కులాల వారిగా మతాలవారిగా వున్న ప్రతి వీధి వీధిని తాను తన కార్యకర్తలతో తిరుగుతున్నాడు చౌదరి. తాను ప్రజలకు చేసిన మేలును, తన పార్టీ దేశానికి చేసిన సేవలను, మరి గుర్తు చేస్తూ చేతులు జోడించి నడుస్తున్నాడు. చౌదరి గారి బొమ్మ, పార్టీ నినాదాలున్న డోర్ పోస్టర్స్ ప్రతి తలుపుకు అతికిస్తున్నారు కార్యకర్తలు. బడిపిల్లలు, వీధులలో ఆడుకునే చిన్నపిల్లలు బ్యాడ్జీలు ఇవ్వాలన్న ఉద్దేశంతో గుంపులు గుంపులుగా చేరి చౌదరి గారికి సంతోషం, కార్యకర్తలకు ఉత్సాహం కలిగించే నినాదాలు చేస్తున్నారు. వాళ్ళ చేతుల్లోకి కూడ బ్యాడ్జీలు చేరుతున్నవి.

వీధుల్లో బారులుగా నిల్చున్న జనం చౌదరిగారికి ప్రతి నమస్కారం చెపుతూ "తప్పకుండా మా ఓటు మీకే" అంటున్నారు.

"చౌదరిగార్కి" ఓ కార్యకర్త.
"జై" జనం

చౌదరిగారు ముసి ముసిగా నవ్వుతూ నడుస్తూవుంటే ఒక్కొక్క వ్యక్తి ఆయన్ని సమీపించి కరచాలనం చేస్తూ, గెలుపు ఖాయం అంటూ

హామీ యిస్తున్నారు. అలా అన్నవారిని చౌదరిగారు కౌగిలించుకొని ఆప్యాయతగా నిమురుతున్నాడు.

జనం మీద నాయకునికి వున్న ప్రేమ. నాయకుని మీద జనానికి వున్న నమ్మకం, భక్తి, అర్థం కాని బడిపిల్లలు కేకలు వేస్తు గంతు లేస్తున్నారు.

ఆ వీధి దాటిన తరువాత వచ్చిన మరో వీధిలో, విశాలమైన ప్రహారి గోడలున్న ఓ యింట్లో, ఓ చిన్న మీటింగు ఏర్పాటైంది.

వీధిలోని ముఖ్యులు చౌదిరిగార్కి పూలమాలలు వేయగా మరి కొందరు ఆడవాళ్ళు హారతిపట్టి, నుదుట కుంకుమ దిద్దారు. కార్యకర్తలు గూడ నుదుట కుంకుమ ధరించి చౌదరిగార్ని పైకి లేపి తమ తమ మద్ధతును ప్రకటించారు. ఆ తరువాత ఎదురుగా వున్న యింట్లో జరుగుచున్న కార్యకర్తల మీటింగుకు ముఖ్యులు మాత్రమే వెళ్ళారు. చౌదరిగారి ఉపన్యాసం ముగిశాక, ఆ వీధి పెద్దలు మాట్లాడుతూ రెడ్డిగారు చేయించే దౌర్జన్యాన్ని, ఆయన కార్యకర్తలు చేసే గుండాయిజాన్ని గుర్తుకు తెచ్చారు.

‘‘మనం మగాళ్ళమేగా’’ చౌదరి

‘‘అవును మనకు గాజుల్లేవు’’ ఓ యువ కార్యకర్త.

‘‘దెబ్బకు దెబ్బ-’’ మరికొన్ని గొంతులు.

రాజకీయ రహస్యాలు మాట్లాడక రెండు నిండు సారా జాడీలు ప్రక్క గదిలోకి రాగా, చౌదరిగారు మరో మీటింగ్‌లో పాల్గొనడానికి వెళ్లారు.

అందరు చౌదరిగారి గూర్చే మాట్లాడుకుంటున్నారు. అక్కడే వున్న ఒక విద్యార్థికి ఇదంతా అర్థంకాలేదు. నిన్న జరిగిన ఇలాంటి మీటింగ్‌లో రెడ్డిగార్ని గూర్చి ఇలాగే మాట్లాడారు. మొన్న జరిగిన ఇండిపెండెంట్ అభ్యర్థిని తప్పక గెలిపిస్తామన్నది వీళ్లే - అందరికి దండ లేసి, అందరికీ జై కొట్టి, అందరిదగ్గర పుచ్చుకొని, తమకున్న ఒక్క ఓటు ఎవరికిచ్చుకుంటారో. అనుకుంటూ తాను వెళ్లిపోయాడు.

పాతికేండ్ల క్రితము నేను పోటీచేసినప్పుడు ఇన్ని గందరగోళాలు లేవు అంటు వాపోతున్నాడు ఓ మాజీ యం. యల్. ఏ.

◆ ◆

రేపటినుండి అన్నిరకాల ప్రచార విధానాలను నిలుపుదల చేయవలసిందిగా అజ్ఞలు జారీ అయినందున ఈ రోజు ప్రచారము ముమ్మరంగా వుంది. బుర్రకథలు, బతకమ్మపాటలు, గోల్లకథలపార్టీ; వాళ్లను మోస్తున్న జీపులు పట్టణమంతా తిరుగుతున్నాయి.

అన్ని పార్టీలవారు తమ తమ అభ్యర్థులతో ఊరేగింపు నడుపుతున్నారు. వెనక ముందు పోలీసు వ్యానుల మధ్యన పార్టీ ఊరేగింపు.

ఓ రోడ్డు మలుపులో రెడ్డిగారి ఊరేగింపు జీపుకు చౌదరిగారి జీపు ఎదురైంది. ఇక అంతే. జీపులు ఎదురు ఎదురుగా ఆగినవి. నినాదాలు మారు మ్రోగుతున్నవి. అందరు గొంతు చించుకుంటున్నారు. జీపులు కదలడంలేదు. జీపులను కదలించే ప్రయత్నము చేయబోగా కార్యకర్తలు కదలనివ్వడం లేదు. ఎదుటివాడే రివర్సు వెళ్లాలి, మనం కాదు అంటున్నారు.

నినాదాలు పోయి కేకలుగా మారినవి.

''రెడ్డి'' ఓ గొంతు

''డౌన్ డౌన్'' మరికొన్ని గొంతులు
''చౌదరి'' ఎదుటివారిలో ఓ గొంతు
''డౌన్ డౌన్'' ఎన్నో గొంతులు

కేకలు పోయి తిట్లుగా మారినవి. అంతటితో ఆగక చేతులు కలసినవి. చొక్కాలు చినిగినవి.

పోలీసువాళ్లు నిలుచోని చూస్తున్నారు.

గొడవ ముదిరింది. జండా కర్రలు విరుగుతున్నవి. సైకిలు చైన్సు గిరగిరా తిరుగుతున్నవి. సోడాబుడ్లు పగులుతున్నవి.

అప్పటివరకు నిలుచోని చూస్తున్న పోలీసు వాళ్లు హారన్ మోతతో అప్పుడే వచ్చి ఆగిన జీప్ దిగుతు చేసిన ఎస్. పి. గారి సైగను గ్రహించి, గాలిలోకి తుపాకుల్ని పేలిచారు. జనం చెదిరిపోయారు.

అక్కడి నేలంతా రక్తపు మరకలతో తడిసింది.
తల పగిలి ఒకరు-
చేతులు విరిగి ఇంకొకరు-
స్పృహ తప్పి ఓ యిద్దరు -
ఎన్నాళ్ళ పగలో, ఎన్నేళ్ళ ఈర్ష్యలో అక్కడ నెత్తురు చిమ్మినవి.
కసి తీర్చుకున్నవి.

◆ ◆ ◆

గెలచిన అభ్యర్థిని ఊరేగించడం కోసం అలంకరించిన జీప్ సిద్ధంగావుంది కౌంటింగ్ హాల్ ముందు, దాని చుట్టూర జనం మూగారు.

నుదుట పట్టిన చెమటను భుజంపైవున్న కండువాతో తుడుచ్చ కుంటు '' గ్రామాల్లోని ఓటర్సు పర్వాలేదు, టౌన్ ఓటర్సే ముంచారు ''

అంటూ కౌంటింగ్ హాలు ఎదురుగా నిల్చున్న చౌదరిని చేరాడు రెడ్డిగారు. అతని రాకను గమనించిన చౌదరి జేబులో నుండి సిగరెట్ ప్యాకట్‌ను తీసి రెడ్డికోటిచ్చి తాను వెలిగించాడు.

సిగరెట్ దమ్ములాగి వదలి, చౌదరి బుజం మీద చేయివేసి కాస్త ప్రక్కకు నడిచి -

" ఈ నాయుడి సంగతి తెలుసా మీకు? ఈయనగారు చిన్నప్పుడు ఇంటింటా న్యూస్‌పేపర్ వేసేవాడట. అందుకని ప్రతివాడికి తెల్సు - పెద్దయ్యాక కొన్నాళ్ళు పూలు అమ్మేవాడట. అందుకని స్త్రీ ఓటర్స్ కూడ తెల్సు. "

" అదేమి అతని గెలుపుకు కారణం కాదు రెడ్డి - అసలు ఓటర్స్ సరియైన తీర్పు యివ్వలేదు ఈసారి "

" అయినా ఈ సన్నాసిగాళ్ళకు రాజకీయాలు తెలిస్తేగదా, పట్టి గొర్రెలమంద ఎటుమొగ్గితే అటే"

గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి నాయుడుగారు వచ్చి అలంకరించిన టాప్‌లేని జీపులో నిలుచున్నారు. అభిమానులు పూలమాలలు వేసి జై జై నినాదం చేసి, జీప్ కో టెంకాయ కొట్టారు. జీపు కదిలింది. జనం కదిలారు.

రెడ్డి, చౌదరి చూస్తూ నిలుచున్నారు.

నా మనసు మాత్రం హాస్పటల్లో పడివున్న కార్యకర్తల గూర్చి ఆలోచిస్తుంది. వాళ్లు మాత్రం నిజంగా గొర్రె పొట్టేళ్ళే.

చీమలు

డొరుకు ఫర్లాంగు దూరములో ఓ చెరువు.

ఆ చెరువు ఆ ఊరికి కన్నతల్లి లాంటిది. తల్లి తన బిడ్డకు రెండు రొమ్ములు కుడిపి పెంచినట్టు, చెరువు పూర్తిగ నిండితే రెండు కార్లు ఆ వూరి పొలాల్ని పారించి పండిస్తుంది. వర్షాల్లేక కుంటలు ఇంకిపోయి చెరువులు దగ్గరికయినయి. అందువల్ల ఉన్న నీటిని జాగ్రత్తగా పారించుకోవాల్సి వుంది. కట్టెమ్మటి ఉన్నోళ్ళ పొలాలు, పోను పోను పేదోళ్ళ పొలాలు. భూస్వాములకు తప్ప ఎవరికి పదెకరాలు లేవు. ఈ కారు ఆఖరి వరకు పారటం కష్టం.

పెద్ద భూస్వామి సీతయ్య దగ్గరి కెళ్ళి, "దొర! పేదోల్ల మీద ఓ కన్నుంచాలె" అన్నారు పేద జనం.

పారినంత వరకు పారించడం తప్ప మరో మార్గం లేదన్నాడు సీతయ్య.

రోజు తప్పించి రోజైనా సరె అందరి పొలాలకి నీరందాలని మిగతావాళ్ళ వాదన.

అందరు అలుగు దగ్గరున్న మర్రి చెట్టు కింద మైసమ్మ గుడి ప్రక్కన నిలుచోని చెర్లో నీళ్ళను, ఛెర్వు కింది పొలాలను చూస్తున్నారు.

"ఈ వున్న నీళ్ళను అందరి పొలాలకు పంట చేతికొచ్చే వరకు పారించడం కష్టం" అన్నాడు భూస్వామి సీతయ్య. అందరికంటె అన్ని వున్నవాడు వయసులో అర్వై దాటినవాడు. అప్పులు యిస్తుంటాడు. అందుకని అందరు ఆయన్ను దొర అంటారు. అంతేకాదు ఆయన పుట్టుకతో కూడ వెలమ దొర.

"అట్లెట్లా దొరవారు" అన్నాడు షావుకారు రంగయ్య తన పొలం పారకుండా పోద్దేమోనని.

"ఎట్టేంది స్టాకు లేకున్న పందార ఇస్తవా నీవు" సీతయ్య. రంగయ్య జీవంలేని నవ్వు నవ్వి వూరుకున్నాడు.

'వున్న ఎకరం పారకపోతే యిగ ఎండిల్లే' అన్నాడు వడ్లెరి పెంటయ్య.

"నాకు ఇర్వై గుంటలు. అది ఎండి పోతే మా పని వుత్తదే" సంకలోని సంచిని సర్దుకుంటు అన్నాడు మంగలి మల్లయ్య.

"ఇప్పుడు వొక్క ఆన బడితేనా" అంటూ పెదవులను అదిమి వొదిలాడు నీరుడుకాడు శివయ్య. (నీరుడుకాడు

చెరువు నీటిని పొలాలకు పారించే వ్యక్తి)

"సూడండి మొత్తం సెరువు కింద పారుగడి ఆరొందల ఎకరాలు. కట్ట దగ్గర వున్న భూస్వాముల మూడొందల ఎకరాలు పారితే మా ఎక్కువ. యిగ మిగిలిన వాళ్ళు ఆశవొదులుకోవాల్సిందే" అంటూ శివయ్య చిట్టా విప్పుతు అందరి వైపు చూశాడు. అంతేకాదు నేను సెప్పేది నిజం అన్నట్టు కదిలాడు.

"అంటె ఆల్లకె కడుపుంది. ఆల్లె అన్నం తింటరు, మాకన్న మొద్దు" గొండ్ల సిద్దగొని పాపయ్య.

"అట్లని కాదు. ఉన్న నీళ్ళు మొత్తం పొలమైతె పారదు" - ఈసారి శివయ్య గొంతు తగ్గి చూపులు తడబడ్డాయి.

"అంటె" బంటోల్ల పిట్టెల రాములు

"దినం తప్పించి దినం పెట్టినా మీది పొలం పారి కింది పొలం సగం గూడ పారదు. నేను వున్నది వున్నట్టు చెపుతున్నా" అన్నట్టు చూశాడు శివయ్య.

"అట్లెందుకు మీది పొలం వదిలి కింది పొలమే పారిస్తే" కురుమ బీరప్ప సలహా.

సీతయ్య బీరప్ప వైపు అదో మాదిరిగా చూశాడు.

"బీరప్ప అంత అలకగ మాట్లాడకు. కింది పొలం వాళ్ళు కిరాయికి దున్నిచ్చి మొలక చల్లినోల్లే. ఒగందుకు వాళ్ళు వోర్చుకోవాల్సిందే గాని, మీది పొలం వాళ్ళందరు గొడ్డు, గోద వున్నోళ్ళు. ఆ పొలం పారితే గింజలొదిలి పెట్టు, గడ్డన్న

దక్కాలి గద, లేకపోతే ఆ నోరులేని పసులు బతికేది ఎట్లా'' అని మట్టారెడ్డి అనగానే -

''అవునవును మేము పసులకంటె ఈనమాయె'' చింతకింది అయిలయ్య అందుకున్నాడు.

''మనం మనం తగాద పడేదెందుకు అందరం కల్సి ఎమ్మార్వోకి దరఖాస్తు పెడదాం. వాళ్ళు ఎట్లా సెప్పితే అట్లా'' సీతయ్య.

''సర్కారోళ్ళు పేదల నోళ్ళు గొట్టి పెద్దోల్లకు పెట్టేటోల్లాయె. ఆల్లేమి సెపుతరు, మన ఊరు సంగతి మనమే తేల్చుకోవాలె'' బీరప్ప.

''అదిగో సర్‌పంచ్ గూడ వొస్తున్నాడు. ఆయన ఏమంటాడో యిందాం'' మట్టారెడ్డి. సీతయ్య తరువాత ఆ వూర్లో మంచి ఆస్తిపరుడు రెడ్డియే. అంతేకాదు ఆయన రాజకీయాల్లో గూడ తిరుగుతువుంటాడు.

''సర్‌పంజి మాట మీరింటారా. ఆయన మావోలెనె పూటకు లేనోడాయె'' అయిలయ్య.

మోకాలి వరకు ముతకదోతి, అంగట్లో కొన్న తెల్ల అంగి. సగం నెరసిన జుత్తు. బుజం మీద ఎరుపు తెలుపు గీతల కండవ. చదువు చాయల్లేని అమాయకపు చూపులు.

''వున్నా లేకున్నా మీరంతా ఎన్నుకున్న సర్‌పంచ్ గదా!'' మట్టారెడ్డి.

ఆ వూరి సర్‌పంచ్ స్థానం ఎస్.టి.ది. అతను వుండే

విధానం, మాట తీరుని బట్టి 'ఎరుకలి సాయన్నె' అంటారు గాని 'సర్పంచ్'గారని ఎవరు పిలవరు. కులవృత్తి తప్ప ఆయన మరోపని గూడ చేయలేడు. ఈ మధ్యనే సంతకం చేయనేర్చుకున్నాడు. సర్పంచ్ అందరి మధ్యకొచ్చి సీతయ్యకు, మట్టారెడ్డికి నమస్కరించి నిలుచున్నాడు.

చెరువులోని నీరు గూర్చి, పారవల్సిన పొలం గూర్చి తలా ఓ మాట అంటువుంటె అన్ని వింటు నిలుచున్నాడు.

"మట్టి తవ్వినోడు. కట్ట పోసినోడు కనపడకుంటాయె" అంటు శివయ్య వచ్చి సాయన్న పక్కన నిలుచోని ఏమి చెపుతాడో వినాలని చూస్తున్నాడు. సీతయ్యను, మట్టారెడ్డిని, చెరువును, చెరువు కింది పొలాలను అక్కడ నిల్చున్న పెద్ద-చిన్న రైతులందరిని చూస్తూవున్నాడు సర్పంచ్ సాయన్నగారు.

"సర్పంచ్ చెపితే మాకు సమ్మతమే" అన్నాడు మట్టారెడ్డి. సర్పంచ్‌గ సాయన్న పేరును సూచించింది తానె కనుక తన మనిషి అన్న నమ్మకం.

"అంతే గద" అన్నాడు సీతయ్య. తన పొలం తరువాతె మట్టారెడ్డిది. ఆయన తన పొలం పారె పతకం ఎలాగో వేస్తాడన్న నమ్మకం.

"యిక యినందెవరు మేమేనా" అన్నారు అయిలయ్య, బీరయ్య, పాపయ్య ఒక్కసారె!

"నేను సెప్పేది ఏమున్నది అందరం ఎట్లా అనుకుంటె అట్లనె" సర్పంచ్.

"ఊరు సర్‌పంచ్‌వి, నీవు ఏది సెప్పినా దానికి విలువ వుంటుంది" మట్టారెడ్డి.

"అందునా నీకా చెర్వు కింద పొలం లేదు తన మన అనుకోవడానికి. కాబట్టి నీ మాట సెల్లుతుంది" సీతయ్య.

"నా వొక్కని మాట ఎందుకు? నలుగురు ఎట్లా అంటె అట్లానె" సర్‌పంచ్.

"గందుకె నీకు తోసింది నలుగురికి నచ్చేది సెప్పు" వీరప్ప.

"నచ్చుతదో నచ్చదో నీకు తోసింది నీవు సెప్పు" శివయ్య.

అందరివైపు మరోసారి చూసి, ఎందుకో చివరి పొలం వైపు చూశాడు. ఆ తరువాత తూము దగ్గరి పొలాల వైపు చూశాడు. ముదురు పచ్చగ తలలూపుతున్నవి. సరిగా నీరందని చివరి పొలాలు కొసలు మాడి బెల్లం రంగులో వున్నవి. మొత్తం చెరువు కింద పొలాన్నంత చూస్తున్నాడు.

"ఈ వున్న కొన్ని నీళ్ళు అంతట పారవన్న సంగతి గూడ ఆలోచించు" సీతయ్య.

"ఏదో ఓటి చెప్పు" మట్టారెడ్డి.

"ఎలచ్చన్ల ఎక్కువ ఓట్లు వస్తే గెలిచినట్టు, ఎక్కువ మంది ఏదంటె అదె" అన్నాడు. అప్పుడు ఆయన ఎవరి వైపు చూడలేదు.

ఆ మాట అనగానె సీతయ్య ముఖం చిన్నపోయింది. మట్టారెడ్డికి మాట రాలేదు.

చెర్లో నీళ్ళున్ని మీది పొలం పోకుండా కాలువగుండా పోయి కింది పొలం పారుతున్నట్టు, పై పొలాలు ఎండిపోతున్నట్టు అనిపించగానె వెంటనే మాట మారుస్తూ "ఇదంత ఎందుకు, సర్కారోల్లు ఎట్ల సెప్పితె అట్టనె. పాపం సాయన్నను ఎందుకు ఇరకాటంలో పెట్టాలె" మట్టారెడ్డి.

సర్‌పంచ్‌ని చెప్పమని, ఆయన చెప్పింది వినకుండా మాట మారుస్తున్నందుకు, "ఊరు, ఊరికి ఓ పంచాయితి బోర్డు ఉన్నంక సర్కారు దగ్గర్కెందుకు? యిక్కన్నె తెంపుకోవాలె" అన్నాడు అయిలయ్య.

"అంతే మరి" బీరప్ప గొంగడిని ఎగేస్తు, గొడ్డలిని నేలకు పొడుస్తూ అన్నాడు.

"ఆ సంగతి వొదిలేయి. యిప్పుడు కింది పొలం వొదిలేసినంక రేపో మాపో అనొచ్చి చెరువు నిండితే, ఎండిన పొలం మల్ల సేతికొస్తద?" అని సర్‌పంచ్‌గారు అనగానే అంతె అన్నట్టు కింది పొలాల వాళ్ళు తలలూపారు!

పై పొలాల వాళ్ళు మౌనంగా అక్కడి నుండి కదిలారు. వాళ్ళ వెనకాల అందరు.

* * *

ప్రభుత్వం సారా వద్దన్నా గడీలల్లో సారా కాగుతూనే వుంది. మట్టారెడ్డి పటేలు గడిలో అందరూ కూడి కాపుసార తాగుతూ కూర్చున్నారు. సేవకపు రాములు అందరికి

సారాయి పంచుతు చిట్టుల్యాలను, కారపు శనిగలను ఆకులలో అందిస్తున్నాడు.

మట్టారెడ్డి తల నిండా ఆలోచనలే! సీతయ్య మట్టారెడ్డి మనస్సులో మంటను రాజేస్తున్నాడు.

"సాయిలును నమ్మితే లాభం లేదు. ఏదో ఒకటి అనేసినంక దాన్నే నలుగురు సయి అన్నంక తొలగటానికి వీలుండదు" దూరంగ దర్వాజ దగ్గర గోడ నీడన కూర్చున్న శివయ్యను దగ్గర్కి రమ్మని సైగ చేస్తు తాను బంకుల్ల నుండి బయటి దర్వాజ వైపు నడిచాడు. మిగతా వాళ్ళు సారాను మింగుతు పొంకనాలు కొడుతున్నారు.

"దొరల పొలాలు పండితె నాలుగు రోజుల కూలైన దొరుకుతుంది" అన్న మట్టారెడ్డి మాటలు మరి మరి గుర్తుచేసుకుంటు -

"కూలోని దగ్గర్కి కూలికి పోకూడదట, పాలోని దగ్గర్కి పనికి పోకూడదట. ఆకరి పొలాలు పారినా మనకే మొరుగుతుంది" అంటు నవ్వుకుంటున్నారు.

సీతయ్య, మట్టారెడ్డి మాట్లాడుకున్నారు.

సాయన్న కోసం కబురుపంపి, ఆయన ఊళ్ళో లేడు, పట్నం వెళ్ళాడని, రెండు మూడు రోజుల దాకా రాడని కూడ తెలుసుకున్నారు.

కూలి చేసుకునే అందరికి ఆ రాత్రి కూలి దొరికింది. గొడ్డల్లు నూరుకుని ఊరు చుట్టు నాలుగు వైపుల నడిచారు.

మరునాడు సర్పంచ్ భార్య ఎంకమ్మ, సీతయ్య దొర ఇంటి ముందు నెత్తి కొట్టుకుంటూ నిలుచోంది. దొర ఊళ్ళో లేడని, తిరపతికి పోయిండని సేవకపు రాములు చెప్పాడు. మట్టారెడ్డి ఇంటి ముందు రొమ్ము బాదుకుని మొత్తుకుంది. ఆయన ఏదో పార్టీ సభని పట్టణంలో ఉన్నాడన్నారు. దిక్కు తోచని స్థితిలో ఊరంతా తిరుగుతు ఏడుస్తూ వుంది.

సాయిలుకున్న సర్పంచ్‌గిరి పద్దని చెపుతు వాడ వాడ తిరిగింది, మనిషి మనిషికి చెప్పింది.

ఆమె స్థితిని చూసి సాటి ఆడవాళ్ళు అంగలార్పుతు ఆ రోజు చెట్లు నరకడానికి వెళ్ళిన తమ తమ మొగలను, ఎనక ముందు ఎరగని ఎర్రోల్లని, తమ చేతులని తామే నరుక్కునే మూర్ఖులని తిట్టిపోసారు. ఆ రోజు తెల్లవార్లు గొడ్డళ్ళ చప్పుడు చెట్లు కూలుతున్న శబ్దం గుర్తొచ్చి, అన్యాయం అంటె అన్యాయం అన్నారు.

అడవిలో అర్ధనగ్నంగా తిరుగుతున్న సాయిలు నర్కివేయబడ్డ ఈతచెట్లను చూస్తువున్నాడు. చేతిలో కొడవలి. చెదలు పట్టిన ఈత మట్టలను చూస్తూ మూగగా ఏడ్చాడు.

మళ్ళీ ఓ చెట్టు పుట్టి మట్ట పెరగడానికి ఎన్నేండ్లు కావాలి? అప్పటి వరకు తాను ఏంచేసి బతకాలి? మరోపని ఏదీ రాదు. మడి మాన్యాలు లేవు. తాత, తండ్రి ఇదే పని చేస్తు వచ్చారు. తాను ఇదె పని. ఈత చెట్లె తమ ధనం, ధాన్యం. ఈత చెట్లె బతుకు! తన బతుకులో ఎందుకు నిప్పులు పోసిండ్రో

సాయిలుకు అర్థం కాలేదు. సర్‌పంచ్ కావటమే నేరమైపోయి నట్టుంది. యింతకు ముందు సీతయ్యదొర సర్‌పంచ్ సేస్తే సర్‌పంచ్ దొరన్నారు. సర్కారుగాలికి తనను సర్‌పంచ్ చేసి అతి కష్టంగా సాయన్న అన్నారేగాని, సర్‌పంచ్ సాయిలు అని గూడ ఎవరు పిలవరైరి. పిలవకుంటె పిలవకపోయిరి, తన నోట్లో మన్ను ఎందుకు పోసినట్టు?

"కాపు సార మత్తులో ఈత చెట్లన్ని నర్కేసిండ్రు కాని ఈ వూరోల్లకు కల్లు కరువొద్దని మర్సింౘ్రు" అని తెల్లారి ఓ పండు ముదుసలి గుర్తు చేసేసరికి అందరు నోరు తెరిచారు.

"తట్టలు - తడికెలు, గంపలు - గుమ్ములు ఏం బెట్టి అల్లుతరు, పరాయి ఊరే గతి. అయినా ఏం పోయే కాలమిది? కూలికి యిసం తాగటం అంటె గిదేనేమో?" అంటూ ఆడవాళ్ళు నోళ్ళ మీద చేతులేసుకున్నారు. అంతేగాదు "తాగిన నోరు ఆముదాలు బుక్కిందట" అంటు మగవాళ్ళకు చురకలు వేసారు. చేసిన పనికి లెంపలేసుకున్నారు. పటేలోని పన్నాగానికి పళ్ళు కొరికారు. దొరోని మోసానికి బుసలు కొట్టారు. సాయిలు, సాయిలు భార్య ఎంకమ్మ ప్రాతం ఊరొదిలిపోయారు.

* * *

నాలుగు రోజుల తరువాత -

ఓ గుంపు ఆవేశంలో రక రకాలుగ మాట్లాడుతు వొచ్చారు.

క్రితంలో వాళ్ళు -

"అయ్యా నీ బాంచలం"

"తండ్రీ నీ కాల్ మొక్కుతం"

"మహాతండ్రీ నీ గులాపోల్లం"

"కల్లాలు చల్లగుండాలె, తమ రాసులు పెరగాలె, సాలెడు గింజలు సెప్పుండ్రి" అంటు కాళ్ళ వేళ్ళ పడె అర్ధనగ్నపు మగవాళ్ళు గుంపుగ మట్టారెడ్డి గడి ముందు నిల్చున్నారు. వాళ్ళ, వాళ్ళ చేతుల్లో వాళ్ళ వాళ్ళ పనిముట్లున్నాయి. వాళ్ళ వెంటవున్న వాళ్ళ కుక్కలు తమ తమ యజమానుల ఆందోళనను పసిగట్టి గడి వైపు చూస్తు మొరుగుతున్నాయి. గడి లోపల అరిచే కుక్క చప్పుడు ఊరంతా వినిపిస్తుంది. ఆ చప్పుడు మన ఊరకుక్క చప్పుడున్నట్లు లేదు.

అడవి జెంతువు గాండ్రించినట్టుంది.

"పటేలు బయటికి రావాలి "...... ఒకడు

"ఈత చెట్లను ఎందుకు నరికేసిన్రో సెప్పాలి ...." మరొకడు.

"భూమాత యిచ్చిన చెట్టును గీసుకొని కల్లో, నీల్లో అమ్ముకొని బతికేటోల్లం. ఇగ ఇప్పుడెట్ల బతకాలె" అంటు గీత పనివాళ్ళ అందోళన.

అన్ని వింటూ అనుకోని ఈ తిరుగుబాటుకు ఖంగుతిన్న మట్టారెడ్డి ఎటూ తోయక దిడ్డి దర్వాజ గుండా తన మనిషిని సీతయ్య ఇంటికి పంపించాడు.

కొంత సేపటి తర్వాత అతను తిరిగొచ్చి వణుకుతున్న గొంతుతో

"అక్కడి పరిస్థితి ఇంకా గందరగోళంగా వుంది. అక్కడంత ఆడోల్ల గుంపు'

"అమ్మా బుక్కెడు సలి బువ్వ"

"తల్లీ ఓ పాత చీర"

"ఈ సాపలో ఏ సాప కావాలో సూడుం(డి తల్లి" అంటూ, అందరి వాకిల్లలో, అల్లుకొచ్చిన ఈత సాపలను పరిచి, వాళ్ళిచ్చింది తీసుకొనేటోల్లు - ఈయల్ల వాళ్ళ మాటలే మారిపోయినయి.

"అదె మేం బతుకొద్దా. దొరలు, పటేండ్లే బతుకుతర" ఒకరు.

"ఆల్లకు ఎకరాల కొద్ది పొలాలు, సెలుకలున్నయి" మరొకరు.

"మాకేముంది, రెక్కాడితే డొక్కాడె" ఈతాకుతో చాపను అల్లుతు ఓ స్త్రీ.

"ఈతాకు మా బువ్వ, ఈతాకు మా బట్ట" మరో స్త్రీ.

ఆమె చేతిలో ఈతాకులు, అంతకు ముందు అల్లిన చాప చుట్ట చేతికి వేలాడుతుంది.

వాళ్ళ మధ్యన నడుం కట్టుకుని వాళ్ళు అనే మాటలను బలపరుచుతు, అనవల్సిన మాటల నందిస్తు నిలుచుంది ఎంకమ్మ. ఇల్లు ఎల్లని దొరసానులు జరుగుతున్నదేందో

"పురుడునాడు పెట్టిన పేరు నారాయణ.
పెరుగుతువుంటె పిలుస్తున్న పేరు నారిగ
ఇపుడు ఆ రెండు పేర్లు ఆరిపోయినయి"

"వూరి దొర ఏమంటుండో" గుంపులోని ఓ పెద్దమనిషి ప్రశ్న

"చిన్నపుడు తల్లి ఆకిలి ఊకుతుంటె, ఆకిలి చివర్న పేడను కూడేసేది. కాస్త పెరిగినంక రేల ఆకును నోట్లో పెట్టుకుని ఈల వేస్తు మా గొర్రెలను, మేకలను మలుపుతు వాటి పిల్లలకు పాలు కుడుపేది. పెద్దయినంక తండ్రి అరక ఎనక వాని అరకను నడిపేది. బండి కడితే కోడెలను దౌడు తీయించేది. వాడు మా దగ్గర పెరిగినోడే, ఈయల్ల పాము కరిసిందని బయట పెడితిమా పోలీసు కేసయితదని అంటున్నాడు దొర" అప్పుడే అక్కడికొచ్చిన సర్పంచ్ సమాధానం. సర్పంచ్ దొర పంజరంలోని చిలుక.

అదే మాట వాకిళ్ళు దాటింది. వాడలు దాటింది. పొద్దు బారెడెక్కే వరకు ఊరంతా పాకింది.

నారాయణకు పేళ్ళీడు వచ్చినా దొర అప్పు ఇవ్వ లేదు. ఇచ్చినా యియ్యకున్నా ఈ ఏడు కొడుకు పెళ్ళి ఎట్లనన్న సెయ్యాల్సిందే అని ఈ మధ్య తండ్రి రాజయ్య అంటువుండె

"పోలీసుకేసయితే పీనుగను పగలజీరవల్సి వస్తది" గ్రామాధికారి ప్రకటన.

"సచ్చినోడైతే రాడు గదా, నవిసే సచ్చిండు నా కొడుకు"

అడిగిన వాళ్ళతో అన్నాడు రాజయ్య.

మాల వాడంతా నోరుమూసుకున్నా, కళ్ళు మాత్రం కన్నీటిని కారుస్తునే వున్నాయి. రాజయ్య కొడుకును తలచుకొని తలచుకొని ఏడుస్తున్నాడు. తల్లి చచ్చినంక తను కంటికి రెప్పలగా కాపాడుకొన్నది చెప్పుకొని చెప్పుకొని ఏడుస్తున్నాడు "సెయ్యేత్తు కొడుకు సాటంత సాతీ" అంటు రొమ్ము కొట్టుకుంటు వున్నెక్కడు పోగ అన్ని శక్తులు ఉడిగిపోయి కుప్పకూలి పోయిండు రాజయ్య.

* * *

అది దొర భవంతిలోని మధ్యహాలు. అందులో అంతకంటె ముందు తరం వాళ్ళు చేయించిన నగిసీలు చెక్కిన కుర్చీలు వేసి వున్నాయి. వాటికి ఎదురుగ టీ పాయ్ వున్నది. ఆ హాల్లోని గోడలకు వాళ్ళ వంశస్థుల ఫోటోలు వున్నాయి.

సాయంత్రం వేళ....

భవంతి చుట్టువున్న రకరకాల చెట్లు, పూలు, అవి వెదజల్లే పరిమళాలు. పెద్ద దొరసాని మల్లెలను మాలగ అల్లుతు ఓ కుర్చీలో కూర్చున్నది. పని మనిషి ఓ పల్లెంలో మామిడి పండ్లు తెచ్చి టీ పాయ్ మీద పెట్టి దొరసాని మాట కోసం చెవులుంచి, సైగ కోసం కళ్ళుంచి నిలుచుంది.

"రామి, పంతులు వస్తున్నాడేమో చూడు" అల్లుతున్న పూలవైపు చూస్తు అన్నది. పని మనిషి అక్కడి నుండి కదిలి

భాష కందని శబ్దం చేస్తూ అందిన చోటును అందుకున్నాయి. క్షణంలో టైగర్ ఊర కుక్క నోళ్ళల్ల రక్తం వొడుస్తున్న మాంసం ముద్దలుగ మారిపోయింది.

మట్టారెడ్డి నోరు తెరిచి చూస్తుండిపోయాడు.

ఏప్రిల్ 1995 రచన

*

ఆవూరు రోడ్డుమీద లేదు. అయినా అక్కడ బస్సు స్టేజి వుంది. బస్సు ఆగింది.

ఆ రోజుకాక మరునాడు దీపావళి పండుగ. ఆ వూరి ఆడపడుచులందరూ తమతమ పిల్లలతోటి, భర్తలతో బస్సు దిగుతున్నారు.

ఊరు రోడ్డుకు ఆరేడు కిలోమీటర్ల దూరంలో వుంది. అక్కడినుండి ఊళ్ళోకి గుర్రపు బండ్లు నడుస్తాయి. అప్పుడే బస్సుదిగి యశోద తన పాపను ఓ చేతిలో పట్టుకొని బస్సుదిగింది. వెనకాల ఆమె భర్త రెండు చేతుల్లో లగేజీతో దిగాడు. బస్సు కదిలింది.

గుర్రపు బండివాడు "రండమ్మగారు రండి. పోయిన దీపావళికొచ్చిపోతే మళ్ళీ ఈ రోజు గుర్తొచ్చిందా మా ఊరు" అంటూ యశోద భర్త చేతిలోని లగేజీ తాను తీసుకొని తన బండివైపు నడిచాడు.

భార్యాభర్తలిద్దరు నవ్వుతూ అతన్ని అనుసరించి బండెక్కి కూర్చున్నారు. గుర్రం కదిలి పరుగులాంటి నడక సాగించింది.

పాప తల్లి ఒళ్ళో నుండి లేచి వెళ్ళి తండ్రి తొడమీద కూర్చొని నడుస్తున్న, కదులుతున్న గుర్రపు తోకను చూస్తూవుంది. మధ్యమధ్యన ఎడమచేత్తో తన జుట్టును దువ్వుకుంటూ తనలాంటి తోకే గుర్రానికి వుందే అనుకుంటుంది.



"ఇప్పుడే వూళ్ళో వుంటుండ్రమ్మగారు."

"గుంటూరులో."

"చాలా దూరమే."

"దూరమే" అంటూ భర్తవైపు చూసింది. అతను ఏం చేస్తాం మన రాత అన్నట్లు చూశాడు.

తల్లి తండ్రి యిద్దరు వొకరినొకరు సూసుకోవడం, చూసి పాప తన నాలుకను బయటకు చాచి కళ్ళను మూస్తూ, తెరుస్తూ వెక్కిరించింది.

"అసలు మనిషి పుట్టి పెరిగిన వూరొదిలితేనే బాగుపడతరు"- రాజయ్య.

"నిజమా?" యశోద.

"అవును యశోదమ్మగారు! ఈ వూరొదిలి యింకే వూరు పోయిన ఈ కష్టానికి కడుపునిండా బువ్వ వుండేది, కంటికి నిద్రుండేది. ఈ వూళ్ళో కరువైనవి." యశోద వింటోంది.

వున్నట్టుండి పాప "అగ్గో-అగ్గో" అంటూ తన చూపుడు వేలుతో తాడిచెట్టు ఎక్కుతున్న వ్యక్తిని చూపెస్తుంది. పాప మాటలు ఎవరూపట్టించుకున్నట్టు లేదు. పాప అటువైపే చూస్తోంది.

రాజయ్య చెపుతూనే వున్నాడు.

"నీ పెండ్లికి ఈ బండి మీదే మట్టాంను తోలుకొచ్చిన గుర్తుందా? అంతకు ముందే పదేండ్లనుండి ఈ బండిని తోలుతున్న."

"రోజు ఓ పది యిరవై దొరకవా?" యశోద.

"అమ్మో యిరవై! ఏదో పండగల పబ్బాలకు తప్ప మిగతా రోజుల్లో పది పన్నెండే. వాటిల్లోనే గుర్రంగడ్డి, మాతిండి, ఈ పనె ఇంత, యిండ్ల మోసం లేదు, కల్తీలేని పని కష్టమే తప్ప-"

"అవును. రోడ్డుమీద చిన్న పాకలో మిరపకాయ బజ్జీలు, పకోడీలు అమ్మిన వెంకయ్య తాత ఈ రోజు భోజన హోటల్ పెట్టాడు, భవంతి కట్టాడు" యశోద.

"అంతెందుకు కల్లు మండవాల పొంటి కారపు శనగలు, చుట్లు అమ్మిన జబ్బార్ ఈయాల్ల లారీలకొద్ది దోసకాయల బేరం చేస్తున్నాడు."

"అక్కడవున్న రాసులు అతనివేనా?" యశోద.

"ఆ రైతుల దగ్గరకొని రాసులు పోసి వుంచుతాడు. బెజవాడ నుండి హైద్రాబాద్ నుండి వొచ్చి లారీలకు లారీలే కొనుక్కు పోతారు. రైతులకు పైసలు గూడ వాళ్ళిచ్చినాకనే యిస్తాడు. మధ్యన మంచి గిట్టుబాటే వుంటది."

"నీవు ఏదైనా వ్యాపారం చూడకపోయావా?" అన్నాడు యశోద భర్త కాస్త కదిలి కూర్చుంటు.

వెంటనే యశోద తన భర్త మూతి దగ్గర దోసిలి పట్టింది ఓరగా చూస్తు. ఏమిటన్నట్టు చూశాడు.

"ఏం లేదు. మీరు నోరు విప్పారుకదా ముత్యాలేమన్నా రాలుతాయేమో అని-" అంటూ నవ్వింది.

"ఛల్" అంటూ భార్య నెత్తిమీద సుతారంగా కొట్టాడు. అది చూసిన పాప లేచి మూతి బిగిస్తూ తండ్రిని కొట్టి తల్లి ఒళ్ళోకెళ్ళి కూర్చుంది.

"వరే మళ్ళీ నాదగ్గరకి రావొద్దు. అమ్మదగ్గరే వుండాలి" అంటూ బిడ్డను బెదిరించాడు. తల్లి మెడ చుట్టూ చేతులు వేసి తన ముఖం మీదికి తల్లి ముఖాన్ని వొంచుకొంది పాప.

"నేను బేరం చేద్దామనే చూసిన సారు"

"ఏం బేరం?"

"పొయిల కట్టెలు. ఈ కనిపించే కంప చెట్లను కొట్టిచ్చి, చెలిగిచ్చి లారీలు నింపాలి. కాస్త కూస్త గిట్టుబాటు అయితదిగానీ మొదలు కొట్టేటోల్లకు కూల్లు కావాలే. వాళ్ళు ఒక్కరోజు ఆగరు. కట్టెలేమో ఎంటనే అమ్ముడుపోవు. ఊరూరా యివేనాయే-"

"అవునుగానీ రాజయ్యా రాధ వొచ్చిందా?"

"ఏ రాధమ్మగారు...రామయ్య పటేలు బిడ్డా-"

"ఆ!"

"వొచ్చింది. నిన్ననే వొచ్చింది. నేనే నా బండి మీదనే తీసుకపోయిన."

"వొక్కటే వొచ్చిందా?"

"ఆ! ఆ! పిల్లలేదు, జెల్లలేదు. ఒక్కటే వొచ్చింది. పెనిమిటి గూడ రాలేదు."

మా ఆయన చూడు. నవ్వొదలడు అన్నట్టు తన భర్తవైపు చూసింది. ఆయనేమో బాటకిరువైపులకున్న చెట్లను చూస్తున్నాడు. పాప మాత్రం గుర్రంపు తోకనే చూస్తుంది.

యశోదకు చిన్నప్పటి జీవితం కళ్ళముందు కొచ్చింది.

** ** **

ఆ రోజుల్లో వాళ్ళ వూళ్ళో నాలుగవ తరగతి వరకే వుండేది. అంతవరకే చదివి వూర్కొంది రాధ. తాను పట్టణంలో వున్న తన మేనమామ దగ్గరికి పోవటంవల్ల కాస్త ఎక్కువ చదవగలిగింది. ఎక్కువగా

కలిసి తిరిగే వాళ్ళు, తెలవు రోజున రేగుపళ్ళు ఏరుకోవ డానికి, బావి దగ్గర బంతిపూలు తెచ్చుకోవటానికి కలిసి వెళ్ళేవాళ్ళు. బతుకమ్మలను తీర్చుకోవటం అంటే భలే సరదాగా వుండేది.

ఈలోపున గుర్రం బండి యశోద వాళ్ళ తల్లిగారింటి ముందాగింది. యశోద వెల్లెలొచ్చి పాపనందుకొంది. బండి దిగి యిద్దరూ యింట్లోకి నడిచారు.

"ఆ రాజయ్య ఎంతివ్వమంటావు" యశోద తండ్రి.

రాజయ్య బండిదిగి ఎదురుపోయి "ఎన్నడైనా నేను అడిగిన్నా సాహుకారె తమరెంతిస్తే అంతే" అంటూ చేయి చాపాడు. ఓ రెండు రూపాయిల కాగితం రాజయ్య చేతిలో వాలింది. బండి కదిలింది.

** ** **

సాయంత్రం సూర్యుడు పడమట మునిగిపోతున్నాడు. యశోద తన పాపను నడిపిచ్చుకుంటూ తన వూరి గూర్చి, ఆ వూరి వీథుల్లో కనిపించే బండ్ల గూర్చి, అటు ఇటు తిరిగే మేకల గూర్చి చెప్పుతూ నడిపిస్తుంది. అక్కడక్కడ ముడుచుకొని పడుకున్న కుక్కల చూసినపుడు మాత్రం పాప తల్లి చేయిని వొదిలి కాళ్ళ నడుమ నక్కిపోతుంది.

రాధ వాళ్లది పెద్ద భవంతి. చుట్టూ ప్రహరీ గోడ, దానికో పెద్ద దర్వాజ, దాన్ని దాటి లోపలికి పోయింది యశోద, చుట్టూ చూస్తు" అమ్మా! యిది ఎవరిల్లు?" వచ్చీరాని మాటలతో.

"ఇదా...నా ఫ్రెండ్ ఇల్లు."

"ఆ! ఈ వూళ్లగూడ నీ ఫ్రెండున్నదా?"

"ఆ! వున్నది. అదిగో ఆ వరండాలో ఆ బంతిపూల రాసి ముందు కూర్చొని పూలు కుడుతుంది చూడు ఆమె."

బంతిపూలను తోరణాల కోసం దారానికి గుచ్చుతూ ఆ పనిలో మునిగిన రాధ అనుకోకుండా బయటి దర్వాజ వైపు చూసింది. అంతే-చేతిలో దారం వున్న సూది,



రచయిత: బోయ జంగయ్య

దానికి ఎదురుగా మరో చేతిలో బంతిపూవు, ఒక్క క్షణం అలాగే వుండిపోయి, వాటిని కిందేసి "యశు" అంటూ లేచి ఎదురెళ్ళి కౌగిలించుకుంది, బుగ్గను గిల్లింది రాధ. నుదుటిమీద మునివేళ్ళతో కొట్టింది యశోద. జడబట్టి లాగింది రాధ. కొంగుపట్టి గుంజింది యశోద. చిత్తరపోయి చూస్తుంది పాప. సుతారంగా కొట్టుకున్నారు.

మనసారా నవ్వుకున్నారు.

చెదరిన వెంట్రుకలను సవరించుకుంటూ, జారిన కొంగులను సర్దుకుంటు-

"ఎప్పుడొచ్చావే రాధా!"

"నిన్న."

"నీవు?"

"ఈరోజు ఉదయం."

"మరి మీ..."

"వొచ్చారు...మరి..."

'వొస్తారు."

"ఈ జన్మలో చూపిస్తావా?"

"రాధ చూపులు ఎదురుగా చిత్తరపోయి చూస్తున్న పాపమీద నిలిచినవి.

"మమ్మి" అర్థంకాని చూపు.

"ఆ! ఆంటీకి నమస్తే చెప్పు"

"అదేంటే అత్తయ్య అనలేవూ?"

"ఆంటీ అంటే గూడ అత్తయ్యే!"

"ఏదీ అనను అన్నట్టుగా ఓ బెట్టుసరిని ప్రదర్శిస్తూ తల్లిని అతుక్కుపోయింది పాప.

"రావే రా!" అంటూ లాగింది రాధ పాపను.

"హు" అంటూ గునిసింది పాప.

"అమ్మ బుద్ధులా."

"కాదు తండ్రివే."

"అంటే మా అన్నయ్య అంత."

"అని నేననటం లేదు తల్లి."

"వొచ్చారుగా!"

"రాకుండా ..... వుంటాడా-
మనం లేకుంటే మనోని పని"

రాధ నవ్వి పాప చేయి పట్టుకొని పూల రాసి వైపు తీసుకెళ్ళి బుల్లి పీటమీద కూర్చోబెట్టింది.

"అత్తయ్య లేదా?"

"వుంది. గారెలు, బూరెలు చేస్తోంది."

"ఏ యింట్లో చూడు అవే! తినలేక చస్తున్నామె."

"ఏదో వూరోళ్ళం, అవి తప్ప మేం ఇంకేం చేసుకోగలం. మీరంటే రకరకాలు తయారు చేసుకుంటారు."

"మామయ్యలేడే? మీ వదిన వాళ్ళ తల్లిగారింటికి వెళ్ళిందా?"

"వొదిన, బిడ్డ వెళ్ళిపోయారు. వాళ్ళ వెనకాలే అన్నయ్య వెళ్ళాడు."

"మరి నీ వెనకాల-"

"వొస్తున్నారు."

"సంక్రాంతికా?"

"కాదు- దీపావళికే."



"ఏమో అమ్మా!"

"ఆయనకి ఎన్నిపనులు...వ్యవసాయం, వ్యాపారం."

"కోళ్ళఫారం లేదా?"

"అదేమిటి?"

"అది ఓ వ్యాపారమే. ఒక్కరోజు వాటిని చూడ కుంటే వంద. మరునాడు రెండొందలు-ఫినిష్."

"అదేం లేదులే. వాస్తారు."

పాప బంతిపూల రాసిమీద పడి పువ్వులన్నింటిని పట్టి చూస్తు మధ్య మధ్యన ఓ పూవును తీసుకొని తలలో తురుముకుంటుంది. కానీ అవి నిలువలేక రాలిపోతున్నవి.

"నీ బిడ్డ ఎంత అందంగుందే. చిన్నప్పుడు దీని చెంపలు లావుగా వుండేవి యిప్పుడు కొంచెం తగ్గి ముద్దొస్తూవుంది."

"పాల బుగ్గలు అంటే, పెరుగుతువుంటే అ... యింతకు నీకు..." అంటూ యశోద రాధ కళ్ళల్లోకి చూసింది.

రాధ నవ్వింది.

యశోద నవ్వలేదు, ఆలోచిస్తోంది. పాప పువ్వులను ఏరుతూనే వుంది.

"ఏమిటే అలా చూస్తున్నావు" రాధ.

అయినా యశోద చూస్తూనే వుంది. రాధ చిన్నప్పటి నుండి చాలా హుషారుగా. ఎంతో ఆరోగ్యంగా, కిలకిల నవ్వుతూ వుండేది. ఇప్పుడు ఆరోగ్యంగా వున్నా! ఆ నవ్వు లేదు, ఆ హుషారు లేదు. తనకు పిల్లలు లేరని బాధ ఆమె ముఖంనిండా. ఐదున్నర అడుగుల పైవే ఎత్తు రాధది. రాగి, బంగారం కలపోసిన రంగు. అజంతా సుందర్ని అచ్చుపోసి తీసిన విగ్రహం. కాటుక పెట్టక పోయినా కనుగుడ్ల చుట్టూ నల్లని కనురెప్పలు, పై పెదవిపైన, కుడి బుగ్గకింది భాగాన పెట్టినట్టే నల్లని పుట్టుమచ్చ.

"చూడు రాధ. ఆలస్యమైనా ఫర్వాలేదు. నీకు నీలాంటి బిడ్డ పుట్టాలి."

"అంటే?"

"ఏం లేదు. ఈసారి మనకు కొడుకు తప్పదు. ఆ తర్వాత నీకు బిడ్డ పుడితే వానికి చేసుకుంటా" సీరియస్ గానే అన్నట్టు అనిపించింధి.

రాధ యశోద కడుపువైపు చూస్తూ "మళ్ళీ అప్పుడే" అంటూ నవ్వే రాధ నవ్వుతో యశోద తన నవ్వు కలిపింది.

ఎందుకు నవ్వుతున్నారో తెలుసుకోలేని పాప యిద్దర్ని పూలతో కొడుతోంది. అప్పుడు పాప ముఖంలో ఎంత నిష్టూరం?

"ఏీ ఆయన్ని తీసుకురాలేదే?"

"అబ్బా! వొచ్చినోళ్ళకు పెద్ద మర్యాద చేసినట్టు" దెప్పి పొడిచేటప్పటి కదరికతో "అరె, అవునే అమ్మా... ఓ అమ్మా-యసు వొచ్చిందే" అంటూ లోనికి పోబోయే రాధతో-

"మాడే ఈ చిన్ని కడుపులో యింకేమీ పట్టవు. నీవు ఏం ప్రయత్నం చేయకు. నిన్ను చూస్తే అన్నీ తిన్నట్టేనే."

"అ" అంటూ కుడిచేతి వేళ్ళతో నోటిని మూసుకుని ఎడమ చేత్తో కుడిచేయి మోచేతిని పెట్టుకుని వింతగా కనుగుడ్లను తిప్పుతూ చూసింది.

"అమ్మగారు ఈ మామిడాకులు యిక్కడ పెట్టనా?" అంటూ తాను మోసుకొచ్చిన మామిడాకు గోనె సంచిని దించాడు పసులకాసే జీతగాడు.

"రావే యసు వంటింట్లోకి పోదాం. అమ్మ యిప్పట్లో బయటికి రాదు" అంటూ అక్కడినుండి కదిలారు.

"వాళ్ళు తనను రమ్మనకుండానే పోవడం గ్రహించిన పాప మూతిని గుండ్రంగా చేసి "హా నేను స్తాను" అంటు పువ్వులను ఎందర వందరచేసి విసురుతుంది. అది గమనించిన రాధ వెనక్కు మళ్ళి "ఓ తల్లీ రావే, నీకు బూరెలు తినిపిస్తా" అంటూ ఎత్తుకుని బుగ్గపై ముద్దాడి కడుపుపై వేళ్ళతో రాస్తు "కడుపు ఖాళీగా వున్నట్టుందే అమ్మమ్మ ఏం తినిపివ్వలేదా?"

"ఎందుకు తినిపించలేదు? పొద్దుటినుండి ఒకటే తిండి" అంటూ లోనికి నడిచారు.

దీపావళీ! వేగ రా!



చీకటి రాత్రి రక్కసుని చిందు పసందులు సందు గొందులన్
ప్రాకటమై చెలంగి చెలువారగ జూచిన నిస్సహాయులౌ
లోకులు, వేగ వెల్గుల విరోధి వధింతు వటంచు యెంచి నీ
రాకకు వేచినార లవురా! పటు తేజము జూప వేగ రా!

***　　***　　***

మాసిన నల్ల మబ్బు తెర మాదిరి భూమికి, నాకసానికిన్
నేసిన చీకటిన్ తొలగ నేర్చిన జాణ, జనాళి మానసా
కాసపు వీధిలోన తొలు కాడెడు బాధల వోలు చీకటిన్
దోసిట దూసి దోహలపు దొంతర కూర్తువు గాని వేగ రా!

***　　***　　***

సంతత మంతరంగమును శాంతిని కూర్చెదు మేటి వెల్గు! అ
శ్రాంతము గుండెకోన మనజాలెదు మాయని మంచి వెల్గు! మా
కింత యొసంగు చాలు! ఫలమేమిటి కల్గిన కాంతిపుంజ మ
త్యంత మనంత మంతకము! తాకిన కాల్చు గుణమ్ము కల్గినన్!

—జోస్యము విద్యాసాగర్



②

రాధ అత్తగారి వూరు పెద్ద వూరే. ఆ వూళ్లో రకరకాల వృత్తుల వాళ్లు నివసిస్తున్నారు. వాళ్లలో సీతయ్య పటేలు ఒకడు. ఆయన భూమి ఊరికే ఆనుకొని ఉంది. ఊరికి దూరాన రేగడి కొంత వుంది. మొత్తానికి ఆ ఊరికి ఆయనే పెద్ద భూస్వామి. ఊరు ప్రక్కనే వున్న ఊరబావి ఆయనదే. అది చాలా పెద్ద బావి. దానికి ఆనుకుని ఓ పెద్ద రావి చెట్టు. చెట్టు మొదట మైసమ్మ గుడి. ఆ బావి పదెకరాలను పారిస్తువుంది. వేసవిలో ఆ వూరు జనం త్రాగడానికి ఆ బావినీరే తీసుకెళ్లతారు. ఆ బావి ఎండిపోయినట్టు దాఖలాలు ఏమి లేవు. బావికి పడమర పొలం, తూర్పున దొడ్లు, దొడ్లను ఆనుకొని గడ్డి వాములు, చొప్పకొటార్లు. ఆ తరువాత పశువుల కొట్టాలు ఉన్నాయి. మొదట ఆవూళ్లో బావికి ఆయిల్ ఇంజన్ తెచ్చింది సీతయ్య పటేలే. ఆ తరువాత బావికి ముందుగ కరెంటు మోటారు పెట్టించింది గూడ ఆయనే. పుల్లు పండించేది ఆయనే. ఆ కాలంలో ఎంత వరకు చదువుకున్నాడో తెలియదు. కానీ జీవితాన్ని కాలాన్నీ బాగా చదివిన వ్యక్తి. అంతేకాదు అవసరాన్ని బట్టి భారత భాగవతాల్లో నుండి తగు రీతిన ఉదాహరణలిస్తూ ఎంతటి జటిల సమస్యనైనా ఇట్టే తేల్చేస్తాడు. ఊళ్లో వాళ్ళందర్కి ఆయనంటే ఓ సదభిప్రాయం వుంది. దాదాపు ఎనభై ఏండ్లు పై బడ్డప్పటికీ ఆయనలో అంత వయస్సు కన్పించదు. మనిషి సన్నగా గట్టిగా ఉంటాడు. రోజూ ఇంటినుండి బావి దగ్గరికి నడిచే వస్తూ పోతూ ఉంటాడు.

ఒక రోజు సాయంత్రము బావి దగ్గరి కుప్ప ముందు సులక మంచం మీద కూర్చొని వున్న సీతయ్య పటేలుకు ఆయన కుమారుడు పాండయ్య పొగ చుట్ట చుట్టి తంద్రిడికిస్తూ నిలుచున్నాడు.

మూడు పదులు నిండిన పాండయ్య మంచి ఆజాను బాహు. ఆరోగ్యవంతుడు. అప్పటి ఏడవ తరగతి వరకు చదువుకున్న ఆయనకు కాస్త ఇంగ్లీషు కూడా తెలుసు కానీ మాట్లాడలేదు.

"రేపు -పొగాకు లారీ నింపుకొని గుంటూర్కు పొయ్యొస్త"

"ధర ఉందంటనా?" సీతయ్య

ఉండకపోద్దా — రోజులు గడిస్తే ఇంకా తగ్గొచ్చు"

"గట్టు జాతర అయినంక పోతే బాగుంటదేమో"

పాండయ్య చప్పుడు చేయలేదు.

"ఏం లేదు— కోడలి పిల్లను దేవుని దగ్గరకు తీసుకెళ్లి ఇంటి దీపారాధన చేయించి, ఓ రోజు నిద్ర సేయిస్తే దాని కడుపున ఓ కాయ కాస్తే సూడాలని వుంది. నా కాలము కావొస్తుంది. ఊరు పొమ్మంటుంది కాదు రమ్మంటుంది."

"దానికి పిల్లలు పుడతారన్న నమ్మకం నాకు లేదు. గట్టుకుపోవాలంటే దాన్నే వెళ్లి రమ్మను"

"ఇద్దరుపోతేనే పుణ్యముంటుందని"

'ఏం పుణ్యమో ఏం పాపమో — పిల్లలు అయ్యేది వుంటే ఒక్కరు పోయిన అవుతారు. యిద్దరు పోయిన అవుతారు. పనిడిచిపెట్టి నేను పోలేను. ఆమెనే పొయ్యి

చిత్రం: యస్. పావన్

రమ్మను" అంతలోనే గట్టి కొటారులనుండి అంబో తును తరుముకొస్తూ సీతయ్య జీతగాడు. ముందు అంబోతు ఆ వెనక జీతగాడు. అది చూసిన సీతయ్య పటేలు "ఎందుకురా దాన్ని అట్లా తరిమి తరిమి కొడుతున్నవ్, మేయనీయరాదు".

"మేయడమా ఇంకేమన్నవా, మేసేది మేసిపోతే బాగనేవుండు, పొద్దున లేస్తే ఆవుల్లనే ఉంటది"

"కోడే ఆవులల్ల ఉండకపోతే యింకెక్కడ వుంటుం దిరా చిత్రంగా చెపుతవ్"

"ఉండేదేదో మంచి గుంటే బాగుండు. అన్నిటిని పొడుస్తూ దేన్ని మేయనియ్యదు"

"ఆవుల కేసిన గడ్డంత మేస్తది. కొట్టు దాన్ని అవతలకి కొట్టు" పాండయ్య

"మాదగ్గర దేవుడిచ్చిన గడ్డి దేవుని కోడె మేస్తే మేయనీ. గడ్డి మేసిందే చూస్తిరిగానీ, దాని వల్ల మన దొడ్లల్లో ఎన్ని కోడెలు కలిగినవో చూసింద్రా!"

"నిజమే పొద్దున ఈన్న పుల్లావుకు అచ్చం దీన సుంటి కోడె దూడ పుట్టింది. ఆ వూపిరం ఆ చెవులు అచ్చం యిదే అనుకో."

"నేను పేటకెళ్ళి లారీ మాట్లాడుకొస్త" అంటు పాండయ్యతన సైకిల్ మోటారును స్టార్ట్ చేసుకొని పోయాడు.

ఈ రోపున జీతగాడు దొడ్లోకి వెళ్లి పుల్లావు పెట్టిన కోడె దూడెను ఎత్తుకొచ్చి సీతయ్య ముందుంచాడు.

"అవునేమిర అచ్చం అట్లనే వుందిరా! అందుకేర్రా నేను అనేది, దాని వల్ల మనకు లాభమేర" అంటూ దూడను నిమిరాడు. అది సరిగ్గా నిలుచోలేక పోతూంది.

"పెద్దగయితే బండికక్కరొస్తది. రేపో మాపో క్రరావు ఈనుతది. అది కోడెను పెట్టినా రెండు ఒక్క జోడి!"

"తీసుకెళ్ళు తల్లి దగ్గర ఒదులు. ఆవు పాలు పిండుకెళ్లి పటేలమ్మకివ్వు. జున్ను కాసుద్ది"

రంగయ్య దూడను ఎత్తుకొని దొడ్ల వైపునడిచాడు. సీతయ్య లేచి ఇంటి వైపు నడిచాడు.

చీకటి పడింది.

సీతయ్య గారిల్లు పెద్ద భవంతి. ముందు పెద్ద వరండా. దాని పక్కనే వెనక వున్న వంటగది వరకు పోయే మరో దిడ్డి దర్వాజా. దిడ్డి దర్వాజా దాటగానే పెద్ద ఖాళీ స్థలం. అందులో పిడకల గూడు. పొయ్యిల కట్టెలు పేర్చి వున్నాయి.

"పటేలమ్మా"

"ఎవరు" ఇంట్లో నుండి ఆ యింటికోడలు రాధమ్మ.

"రంగన్ని"

"వొస్తున్నా" వరుసగా వున్న దర్వాజాలను దాటు తూ వస్తూ వుంటే సన్నగ మొదలైన మెట్టెల చప్పుడు రాను రాను మరింతై వాకిట్లో ఆగినవి. తడిచేతులను కొంగుకు తుడుచుకుంటు రావడం వల్ల గాజులు కాస్త సందడి చేస్తున్నవి.

"పల్లావు ఈన్నది" అంటూ పాలచెంబును ఆమెకు అందించడానికి ప్రయత్నిస్తూ.

"ఎప్పుడ్రా" కొంగును రొంటికి చెక్కుతూ

"ఈయాల్ల అమ్మటాలప్పుడు"

"ఏం దూడ"

"తమరు ఈ యింట్ల అడుగు పెట్టిన్నుండి కోడెలే కోడెలు"

"తమరి తల్లిగారిచ్చిన క్రరావు గూడ రేపోమాపో యీనుద్ది. అది గూడ కోడెను పెట్టినా యిగనూడు రెండింటిని బండి కట్టొచ్చు" అంటూ రంగడు బావి వైపు, రాధమ్మ యింట్లోకి నడిచారు.

మరువాడు పుదయం బయటి నుండి యింట్లోకి వస్తూనే—

"అమ్మాయి రాధ కచ్చడం సిద్ధమౌతుంది". సీతయ్య పటేలు కోడల్ని పిలిచి చెప్పాడు.

"ఆయన పొద్దున్నే గుంటూరు పోయిండ్రు"

"నాకు తెలుసు లేవమ్మా, వాడు రాడు. నీవేపోయి ఆ దేవునికి దీపారాధన చేసిరా"

"అట్లాగే ఓ ఆవు—దూడను తీసుకుపోయి ఆ దేవుని మెట్లదగ్గర కట్టేసిరా. రంగనికి చెప్పిన. వాటిని కూడ కచ్చడం వెనుక కట్టుకొస్తాడు."

రాధమ్మ మాట్లాడలేదు. ఆమె ఆలోచనలు చాలా లోతుల్లోకి వెళ్లాయి. తన కడుపు పండనందుకు చూప

గారికి ఎంతో ఖుదిగా వున్న సంగతి గ్రహించింది. తన భర్త తనను ఎందుకు గుర్తించడో మాత్రం ఊహించ లేకపోతూంది. పెళ్ళయిన కొత్తలో చాలా మంచిగ మాసేవాడు. రాను రాను తన గూర్చిన ఆలోచనే మర్చిపోయాడు. అనుకుంటూ మౌనంగా నిలిచి వున్న రాధ కళ్లలోని నీళ్ల రెప్పలను తన్నుకొని బుగ్గలను దాటి పడుతున్నాయి. ఆమె చేతిలో దీరకొంగు దారాలు వేరు వేరై పోతున్నాయి.

"ఎన్నో దేవుళ్లకు మొక్కగా మొక్కగా వాడు పుట్టింది, వాడికేమి తెలుసు. వాడు నిన్న మరో పెళ్లి చేసుకుంటా నంటేనే నాగుండె లవిసిపోయినవి. ధాన్యం, ధనము, దొడ్లు, పశులు ఎన్ని వుంటే అంత మంచిదే. వాటి వల్ల ధైర్యం పెరుగుద్ది. గౌరవ మరియా దలు పెరుగుతవి. కానీ ఒక్క పెళ్లం కంటే ఎక్కువ వుంటే మనిషి విలువ తరుగుద్దని మరీ మరీ చెప్పాను."

రాధ ఏడుస్తూనే నిల్చుంది. పాతికేళ్ల వయసు ఆమె ప్రతి అణువులో కనిపిస్తు వుంది. ఏడుస్తువున్న కోడలిని మాస్తు వున్న సీతయ్య కనులు చెమర్చాయి.

"నీ అత్త వుంటే బాగుండేదమ్మా. నేను ఎన్నడు చేసిన పాపమో ఆమె నాకు దూరమై ఈ ఆస్తి అంతా ఆమె పెంచిందే" తన భార్య గుర్తుకు రాగానే సీతయ్య ముఖంలో మార్పువొచ్చింది.

"దొర కచ్చడం తయ్యార్" రంగడు వాకిట్లోనుండి కేకేసాడు.

"అన్ని సర్దుకుని వెళ్ళ, ఓ పూట నిద్రచేసి వస్తే బాగుంటుంది" అంటూ తాను వాకిట్లోకి నడిచాడు.

③

కచ్చడం బండ్ల బాటన నడుస్తు వుంది. బాటకిరు ప్రక్కల బాగా పెరిగిన కామంచగడ్డి, చెల్లమీద పక్షుల చప్పుడు, నీలి ఆకాశాన ఎగిరిపోతున్న తెల్లని కొంగల గుంపు, దోవకు అడ్డంగ పరుగెడుతున్న ఉడుతలు.

కచ్చడంలో పరచిన పరుపుమీద రాధ కూర్చొని వుంది. రంగడు కచ్చడాన్ని ఒకే మేరలో నడుపు తున్నాడు. కచ్చడం వెనక తాడుతో కట్టిన తెల్లని ఆవు కచ్చడంతోపాటే నడిచి వస్తోంది. దాని మూడు నెలల కోడెదూడ తల్లివెంబడి నడుస్తు మధ్య మధ్యన గంతులు వేస్తూ నడుస్తోంది.

"రంగడూ! ఆ కోడె దూడను కచ్చడంలో వేసు కుంటే? చిన్న ప్రాణం నడవలేకపోతుంది."

"ఆ అది అంతే దాన్ని పట్టుకున్నా ఆగదు."

రాధ దూడవైపు మాస్తూ వుంది. కాటుక పెట్టిన కళ్ళు చిన్న పూపేరం. కుంచెలాంటి తోక ఎంత బావుం దని!" అని అనుకుంది.

"ఈ లేగదూడ కూడా ఆ ఆంబోతుకే పుట్టిం దట్రా."

"ఆ, కానీ దీని తల్లి కొంచెం పొట్టిరకం. ఇది కూడా పొట్టిరకమే అయ్యేటట్టుంది."

కమిశ కర్రను గదమకింద పెట్టుకుని వెనుక వస్తున్న ఆవు దూడను మాస్తూ అన్నాడు. రంగడు తన మాపు లను అనుకోకుండా రాధ మీద నిలిపినాడు. పల్లికిలో పెళ్ళి కూతురులా కూర్చుంది. బంగారు బొమ్మకు పట్టుబట్టలు కట్టించినట్టుంది. పటేలమ్మకు కొడుకో, బిడ్డో పుడితే ఎంతబాగుండు అనుకున్నాడు.

బాటలో రాళ్ళు రప్పలు వుండడంవల్ల కచ్చడం కాస్త

కుదించినట్టు కదులుతూ నడుస్తోంది. రాధ దృష్టి రంగని వైపు మళ్ళింది.

రంగడు బలంగా వున్నాడు. కోరమీసాలు, తెల్లని పలువరస, వాడు తొడుకున్న బనియన్ వదలిన దండ రెక్కల కండలు. రాధకు వున్నట్టుండి నవ్వొచ్చింది. వాడు అలా వున్నందుకు కాదు. వాడిని చూడగానే వూళ్ళోని ఆంబోతు గుర్తొచ్చినందుకు.

"రంగ"

"అ"

"పెండ్లెప్పుడు చేసుకుంటావుర!"

రంగడు మౌనంగా నవ్వాడు.

"ఇరువై ఐదేండ్లు లేవు నీకు"

"మా అమ్మ అంటుంది మన వూరి పెద్ద చెరువు తెగిపోయినప్పుడు పుట్టినట. ఉండొచ్చు ఇరువైమూడు, ఇరవై నాలుగు" అంటూ కోడెలను అదిలించాడు.

"అసలు విషయం చెప్పలే".

"చెప్పా! పటేలు ఎప్పుడు చేస్తే అప్పుడేచేసుకుంటా"

"అంటే పిల్ల తయారుందన్న మాట" పెదాల



మీద చిరునవ్వుతో రంగన్నే చూస్తూ.

"చేసుకోవాలే కాని పిల్లలు కరువా—"

రాధ దృష్టి వాని దండరెక్కకున్న తాయిత మీద ఆగింది.

"ఆ తాయిత దేనికిర"

"ఇదా...ఇది...ఇది......" అంటూ తాను దానినె చూసుకుంటున్నాడు.

"అ...అదే దేనికి"

"కలలు పడకుంట"

"తాయిత కట్టుకుంటే కలలు పడవా?"

"పడవు"

"కలలు పడితే ఏమౌద్దిర"

"కలలు పడితే మనిషి బక్కపడిపోతాడట"

"మరి నేను బక్క పడడం లేదు గదర"

"మీకు కలలు పడతాయా అమ్మగారు" దొరసాని వైపు ఓ మాదిరి సిగ్గుతో చూస్తూ.

"నేను మనిషిని కానా? నాకు మనస్సు లేదా? అసలు కలలు పడడం చాలా మంచిదిర. తీరని కోరికలు అన్నీ కలల్లో కన్పిస్తవి. నాకు రోజు కలలు పడతవి" ముఖంలో తెరలా ఒస్తున్న సిగ్గును కప్పిపుచ్చుకోవడానికి తన గాజులవైపు చూసుకుంటోంది.

"మీకొచ్చే కలలు కాదమకో" ఈ సారి రంగడు ఆమె వైపు చూడక కచ్చడం లాగుతున్న కోడెలవైపు చూస్తున్నాడు.

"అంటే"

"అదే కలల్లో ఆడమనిషి రావద్దట అట్లా వస్తే మొగోడు........"

"ఎవరు చెప్పారా" అంటూ రాధ కిలకిలా నవ్వింది. నవ్వువల్ల వచ్చిన కదలికను ఆపుకోవడానికి కాబోలు కచ్చడంలో అమర్చిన మెత్తకు వొర్లి కూర్చుంది. ఆమె నవ్వు వచ్చుదుకు లేగదూడ ఆగి అదో మాదిరి చూసి గంతులేస్తూ నడవసాగింది.

"నిజంగా ఆ కోయదొర చెప్పాడు. ఈ తాయిత ఒట్టిగియ్యలే ఓ కోడి పుంజును, శేరు బియ్యం"

"ఐదు రూపాయిలు తీసుకొనిచ్చాడు"

"ఆ తవరికెట్ల తెలుసు"

"ఎందుకు తెలువదు. బియ్యం కోడెవున్నాక తాగ డానికి కావద్దు"

"కావచ్చు కానీ దీన్ని కట్టుకుని ఆడోళ్ళను ముట్టు కుంటే చెట్టెక్కుదని గూడ చెప్పిండు"

ఈ సారి చాలాసేపు నవ్వుతూనే వుంది. మూతి కడ్డం పెట్టుకున్న చేతివేళ్ళ సందుల్లో నుండి నవ్వు వరదలా వస్తూ వుంది.

రంగడు కచ్చడాన్నించి లేచి నిలుచుని వెనుక వైపు చూస్తున్నాడు. రాధ నవ్వును ఆపుకుని ఎడమ చేతితో కళ్ళు తుడుచుకుని "ఏంటీ చూస్తున్నావు" కొంగును భుజంనిండా కప్పకుంటూ.

"లేగదూడ కనిపించడం లేదు"

అప్పటివరకు ముందుకే చూస్తూ నడుస్తున్న ఆవు వెనక్కి తిరిగి చూసి తన దూడ లేదని గ్రహించింది కాబోలు ఒక్కసారే "అంబో" అని అరిసింది. ఆ అరుపు విన్న దూడ గంతులేస్తూ పరుగెత్తుకొస్తుంది. ఆ దృశ్యాన్ని చూస్తున్న రాధ మనస్సు ఏదేదో అనుభూతు ల్లోకి వెళ్ళింది.

నిజంగా తోటలోని పూలు గాలికి ఊగేటప్పుడు, చేప నీటిలో ఈదేటప్పుడు, దూడ గంతులేస్తూ నడిచే టప్పుడు. పసిపాప బోసినోరు విప్పి నవ్వుతు కేరింతలు కొడుతుంటే ఎంతో అందమైన దృశ్యాలు.

రాధకు ఏటిల్లోని దృశ్యం ఏదో గుర్తువచ్చినట్టుంది. కళ్ళు మూసుకుని దిండుకు వంగింది.

విప్పకుని మొగ్గల్లో ఏవేవో అందాలు దాగున్నట్టు మూసుకున్న కళ్ళల్లో ఏవేవో తీరని కోరికలు.

రంగడు కూర్చుంటు కమిశ కర్రను విదిలించాడు. కచ్చడం కదిలింది దాని వెంట ఆవు దూడ.

రాధ కదలి కూర్చుంటు టిఫెన్ డబ్బా, మర చెంబును దగ్గరికి తీసుకుని డబ్బా మూత తీసి అందు లోని జున్నును కొంచెం నోట్లో పెట్టుకుని మిగిలిన జున్ను డబ్బాను రంగనికిస్తూ......

"రంగడు జున్ను తినర"

"నాకెందుకు తమరే తినాలట"

"ఎవరన్నారు! మా చిన్న పటేలా?"

"కాదు పెద్ద పటేలు"

"ఎందుకో ఆమాట చిన్న పటేలు అంటే బాగుం డును అనిపించింది. కాని ఆ మనిషి అనడు. తన విషయంలో ఆయన కెందుకో ఓ మాదిరి పట్టింపు లేదు. పెళ్ళైన కొత్తలో ఎంతో ప్రేమగా వుండేవారు. రాను రాను ఎందుకిలా తయారౌతున్నాడో అర్థంకాదు. మావయ్య చెప్పినా వినడు. ఈ పొగాకు పండించకున్న పోయేది. ఆయన పట్టణం పోయేది తగ్గేది. పొగాకు పండించే వాళ్ళందరూ, పట్టణాలకెళ్ళే వాళ్ళందరూ భార్యలను సరిగా చూడడంలేదా? అసలు మనిషికి తాగుడు అలవాటు కావొద్దు తాగిన మనిషి ఏదైనా చేస్తాడు. ఈ మనిషికి తాగుడు అలవాటైనాకనే తనకు దూరంగా వుంటున్నాడు. పోనీ తాగి కూడా భార్యలతో హాయిగా వుండేవాళ్ళు లేరా? ఎప్పుడు వరసగా నెల రోజులు ఇంట్లో వుండక నీకు పిల్లలు కారు, గొడ్రాలివి అంటే నేనేమి చేసేది. ఈ బాధ ఎవరికి చెప్పేది. ఎలా చెప్పేది. పాపం మావయ్యా చాలా మంచివాడు. అన్నీ తెలిసిన మహానుభావుడు మామయ్యే లేకపోతే ఆ ఇల్లు ఇల్లా వుండేదా?"

కచ్చడం నడుస్తూనే వుంది. రంగడు ఏదో ఈల పాట పాడుకుంటున్నాడు. ఈలపాట వింటున్న దూడ కచ్చడం ముందుకొచ్చి చెవులు నిక్కపొడిచి వింటూ పరిగెడుతోంది. రాధ తలనిండా ఆలోచనలే! "పిల్లలు పుట్టనంతమాత్రాన ఆడవాళ్ళదే తప్పని ఇట్టే అనేస్తారు.

వాళ్ళది కూడా తప్పుంటుందని ఎందుకనుకోరు? మొగ వాడి అన్ని లోపాలను ఆడది కప్పిపెట్టాలి. ఏ లోపము లేకున్నా ఆడదాన్నే వేలెత్తిచూపుతారు వింతమనుషులు'' అనుకుంటూ ఆలోచనల వలయంలో నుండి తేరు కుంటూ చేతిలోని జొన్న గిన్నెను గుర్తుతెచ్చుకుని.

''ఇంకేమన్నాదుర పెద్ద దొర''

''నిన్న ఈనిన ఆవుపాలు పిండేటప్పుడు పాలు ఇంట్లో ఇచ్చి జొన్న కాపి మిమ్మలను తినమను అన్న ప్పుడే అనుకున్న''

''ఏమని?''

''జొన్న తింటే......''

మాట పూర్తయ్యేలోగా రాధకు సిగ్గు ముంచు కొచ్చింది. జేవురించిన ముఖంతో ఉక్కిరిబిక్కిరై గిన్నె లోని జొన్నను తీసి రంగని ఛాతిమీద కొట్టింది.

''అమ్మగోరు'' చేతులను అడ్డంగ పెట్టుకుంటు అరిచాడు.

''లేకపోతేంది అందరూ అదేమాట నేను నేను'' అంటూ మోకాళ్ల మధ్యన తలవానించి మౌనంగా ఏడవ సాగింది.

కవ్వడం నడుస్తూనే వుంది.

4

గుడికి కొంచెం దూరంలో కోనేరు, దాని పక్కనే ఓ ధ్వజస్తంభం. పిల్లలు కావలసినవాళ్ళందరు కోనేటిలో మునిగి అక్కడ వున్న చుట్టూర పొర్లుతూ దండాలు పెడుతుంటారు. వాళ్ళకు తప్పక పిల్లలు పుడతారని ఎన్నో ఏండ్ల నుండి వొస్తున్న ఓ నమ్మకం అది.

ఆ నమ్మకాన్నే ఆ వూరి పెద్దలు, అక్కడి పూజార్లు కాపాడుతూ వొస్తున్నారు.

ఆ రోజు మిట్ట మధ్యాహ్నం జనం చాలామందొ చ్చారు. కోనేరు నిండా జనమే. ఆడా మగా అందరూ అదే కోనేరులోనే మునుగుతున్నారు.

పిల్లలు కావలసిన ఆడవాళ్ళందరు తెల్లని ఒంటిపొర కోకను ధరించి, కోక రెండవ కొంగుతో పొలభాగాన్ని కప్పుకొని కోనేరులో మునిగి వచ్చి అక్కడ వున్న స్తంభం చుట్టూర పడుకొని పొర్లుతూ, బోర్లపడుకొని సాష్టాంగ నమస్కారం చేస్తూ రెండు చేతులు జోడించి తమతమ కోరికలను దేవునికి విన్నవించుకుంటున్నారు.

తెల్లని తడి చీరలో నుండి కనిపించే ఆ స్త్రీల వంపు సొంపులను ఒక్క పూజార్లే కాదు ఎవరైనా చూడొచ్చు. అందుకోసం చాలామంది మగవాళ్ళు కూడా స్తంభానికి నమస్కరిస్తున్నట్లు చేతులు జోడించి నిలుచున్నారు. వాళ్ళ చూపులు మాత్రం స్తంభం మీదలేవు.

ఆ తరువాత పక్కనే వున్న శివుని గుడిలోనికి వెళ్ళి అక్కడ లింగపూజ జరపాలి. అక్కడ కూర్చున్న పూజారి ఒక్కొక్క స్త్రీ రాగానే ఆ నూనె దీపం వెలుతురులో ఆమె నుదుట అడ్డంగా విభూతి రుద్ది శివలింగం దగ్గరి మల్లెపూవులను తీసుకొని ఒకటి నోట్లోపెట్టి, ఓ చేత్తో నోరు మూసి మరో చేత్తో బొడ్డు దగ్గరి చీరెను కిందికి నెట్టి, బొడ్లో ఓ పూవుంచి ''తప్పక నీ కడుపున ఈ పూవు కాయ కాస్తది'' అంటూ తల నుండి మొల వరకు నిమురుతున్నాడు.

గుడిలోకి తొంగి చూస్తున్న రంగడి జబ్బపై చరిచి ఓ పూజారి ''అక్కడున్నది మీ దొరసానేనా'' అన్నాడు.

''ఆ '' అన్నాడు రంగడు పూజారి వైపు చూస్తూ.

''నా సామిరంగ మీా'' దొరసానీ-

''ఆ బంగారంలాంటి కొడుకే పుట్టాలి''

మేలిమి బంగారమైన రవ్వంతైనా రాగి కలిస్తేనే ఒక అందం'' మరగున పడ్డ సత్యాన్ని శాసనం ద్వారా చాటిచెప్పినట్టు చెప్పాడు. ఇంకేదీ వినపడకుండా అంటూ కనుసైగ చేశాడు. అది అర్థం కాని రంగడు మళ్ళీ గుడిలోకి తొంగి చూశాడు. పూజారి ఏమేమో అడుగుతున్నాడు. రంగడు మాత్రం చేతులు జోడించి రించింది. బరువైన శ్వాసను వొదులుతూ తల పైకెత్తి చూసింది. ఎదురుగా వున్న రాతి గోడకు స్పష్టంగా చెక్కిన శృంగార భంగిమ పడకటింటి దృశ్యం. కోవెల కెందుకు చేరిందా అన్న ఆలోచనలు చుట్టుకున్నాయి రాధకు.

కోనేటికి కొంచెం దూరంలో వున్న వేప చెట్టుకింద కచ్చడాన్ని విడిచి, కోడెలను వేప చెట్టు మొదలకు కట్టేసి కచ్చడంలోని పరుపు క్రింద వున్న గడ్డిని తీసి కోడెల కేశాడు. అవి మేస్తూనే వున్నవి.

''రంగా నీవెళ్ళి ఏమన్నా తినిరార'' అంటూ ఐదు రూపాయిల నోటు రంగనికిచ్చింది.

''మరి తమరు''

''నాకు ఆకలిగా లేదురా.''

గడ్డి మోపులతో పల్లె పడుచులు:

రాజస్థానీ శైలి చిత్రం: భరద్వాజ శాస్త్రి: గిద్దలూరు

నిలుచున్నాడు. పూజారి రాధవైపే చూస్తూ చేయి చాపాడు. రాధ అతని చేతిలో కొన్ని రూపాయిలు వుంచుతోంది. ఇది తరతరాల నుండి వొస్తున్న తంతట. భక్తి వున్నన్నేళ్ళు ఇది బతికి వుండక తప్పదు. గుడిలో నుండి రాధ వొచ్చి ''రంగా నీ వెళ్ళి గోదానం చేయించిరా'' ఇదిగో వాళ్ళకిచ్చే కట్నం అంటూ రంగని చేతిలో కొంత డబ్బుంచింది.

''మంచిది'' అంటూ అక్కడి నుంచి వెళ్ళి పోయాడు.

పూజార్ల చూపులను తప్పించుకొని కొంచెం పక్క నున్న రాతి గోడ కానుకొని నిలుచొని తనను తాను పరిశీలనగా చూసుకుంది. తడిసిన వొంటిపొర చీరెలో తాను నగ్నంగా వున్నట్టు కనిపించగానే వొళ్ళు జలద

''అయితే తమరు కచ్చడంలో కూర్చోండి నేను తినొస్త'' నంటూ దుకాణాల వైపు నడిచాడు.

రాధ తన భర్తను తలుచుకుంటూ ఆయన కూడా వొస్తే ఎంత బాగుండు అనుకుంటూ కచ్చడంలో కూర్చుంది.

ఎవరో చదువుకునే కుర్రాళ్ళుట్టుంది రెండు మూడు సార్లు ఎంతో పని వున్నట్లు వచ్చి చూసి వెళ్ళారు.

రాధకు నవ్వొచ్చింది. నవ్వుతూనే చుట్టూ చూసింది. చెట్టుకింద జనం వంటలు చేసుకుంటు న్నారు. చిన్నప్పుడు తన తల్లిగారి వూర్లో చెట్ల కిందికి వెళ్ళి ఇలాగే వొండుకునేవాళ్ళు.

పొద్దు పడమరకు వాలింది. వాతావరణం కాస్త చల్లబడింది.

"రంగా అలా వెళ్ళి ఆ దుకాణాలను చూసి వద్దామా"

"పదండి."

రాధ ముందు నడుస్తూ వుంటే రంగడు వెనుక ఆమెను అనుసరిస్తున్నాడు. ఇద్దరూ ఒక్కొక్క దుకాణాన్ని చూస్తూ నడుస్తున్నారు. తిరుబండారపు దుకాణాలు, వాటి ఎదురుగా కొంటున్న జనం, వాటి పక్కన గాజుల, మట్టెల దుకాణాలు, కొనిస్తున్న బావలు, తొడిగిచ్చుకుంటున్న మరదళ్ళు, మట్టెలు పెడుతున్నకంచరి, డబ్బులు కడుతున్న భర్తలు, ఇంకా ముందుకు నడువగా రెండవ వైపు కుంకుమ రాసులు, చేతులకు కట్టుకునే రంగు రంగుల దారాల గుత్తులు, దాని పక్కనే వున్న ఖాళీ స్థలంలో కిర్‌కిర్ మనిపిస్తూ గాలి వూదిన రబ్బరు బుగ్గలతో ఒకరు. అతని చుట్టూర అందరూ పిల్లలే! కొనిచ్చే తల్లితండ్రుల విసుగు ముఖాలు, ఇంకొంచెం దూరంలో నిలబెట్టిన డబ్బాలో వైకుంఠాన్ని చూపిస్తూ "బొంబాయి నమునా బి దేఖో" అంటున్నాడు. అక్కడ చాలా జనం మూగి వున్నారు. ఒకరి భుజాన్ని ఒకరు రాసుకుంటున్నారు. ఇదే సందని స్టూడెంట్ కుర్రాళ్ళు నడుచు పిల్లల కాళ్ళు తొక్కుతూ, రాసుకపూసుక తిరుగుతూ, పోలీసోళ్ళు చూసినప్పుడు మాత్రం ఏమి తెలియని బుద్ధిమంతుల్లా తిరుగుతున్నారు. ఆడ పిల్లలూ తిరుగుతున్నారు. కానీ, చాలా జాగ్రత్తగా నడుస్తున్నారు. అక్కడక్కడ కొందరు తప్ప.

నడుస్తున్న రాధ వెనక్కి చూసింది. రంగడు లేడు. వాడింకా వైకుంఠం దగ్గరే నిలుచున్నాడు. ఇంతలో ఎవరో ఒకడు రాధ కాలు తొక్కాడు. అంతే కాదు వెంట ఎవరూ లేరని గమనించి భుజాన్ని కూడా తాకాడు. సరిగ్గా అతనివైపు రాధ చూసేసరికి తప్పుకొని మందిలో కలిశాడు.

ఆమె ముందుకు నడుస్తూ వుంది. ఎదురుగా గుట్ట మీద కెక్కే మెట్లు, అక్కడ అందరూ కుంటి, గుడ్డి, బిచ్చగాళ్ళు అడుక్కుతినే అందరు వరసగా కూర్చొని అడుక్కుంటున్నారు. వచ్చే పోయే జనం తమకు తోచినంత వేస్తున్నారు. వాళ్ళందరికి తలా ఓ పావల ఇస్తూ నిలుచుంది రాధ.

అంతలో రంగడొచ్చాడు. ఇద్దరు కలసి వెనక్కి మళ్ళి కవ్వడం వైపు నడిచారు. వున్నట్టుండి రంగడు ఆగి జేబులో నుండి ఓ రూపాయి తీసి మూడు ఆకులను చూసి ఓ ఆకు మీదుంచాడు. అంతే ఆకులేసేవాడు వెంటనే ఆకును తిప్పి చూపించి "బొమ్మ మీద పెడితే మీకు, లేకుంటే మాకు" అంటూ రూపాయి తాను తీసుకొని ఆకుల కింద పరచిన బస్త సంచి మడతలో పెట్టేసుకున్నాడు. "హు" అంటూ రంగడు అక్కడి నుంచి కదిలి కొంచెం పక్కనే పది పైసలిచ్చి తూకం చూసుకుంటున్న రాధమ్మను చేరాడు. రాధ అక్కడి నుండి కదులుతూ

"పోయినాయా - వచ్చినాయా" అంటూ నడవ సాగింది.

రంగడు "అంతా మోసం."

"శేం దెక్కడ" అదో మాదిరిగా నవ్వుతూ అంది.

శ్రమ జెండా లెగరేస్తూ

నేనొక చెమట చుక్కనే కావచ్చు
కానీ నా రక్తపు పొదుగులు పితికి
నీకు రెండు రెక్కలు తెచ్చిన దాన్ని
కష్టాల అగ్నుల్లో నడిచి
భీకర తుపానుల్లో నిలిచి
ఉదయాస్తమయాల రంగుల నీడల్లో
నా నరాల పొత్తుల్లో నాగరికతా
దీపాల తోరణాలు కట్టినదాన్ని
జయాపజయాల పడవల్లో ప్రయాణంచేస్తూ
అవమానాల రాస్తాలో
గుండె విడిచిన కాలం విసిరిన
కల్లోలపు అలల్ని దాటుకుంటూ
శ్రమ జెండా లెగరేస్తూ
ఆధునిక యంత్ర యుగపు రేవుకు చేరినదాన్ని
నీ మేధస్సు పరిమళాల్ని మేల్కొల్పి
రోదసీ దిశల్లో విదిలించిన దాన్ని
బాధల్తో మూల్గుతున్నదాన్ని
ఆకల్తో మరణిస్తున్నదాన్ని
నీ కోసం
సంతోషంగా మళ్లీ మళ్లీ ఉదయిస్తున్నదాన్ని
ఆకాశం వోదార్పు విడిచి
భూగోళం కన్నీరు తుడిచి
మానవతా పత్రాల్లో
నగ్నంగా నర్తిస్తున్నదాన్ని
నా శ్వాసను
నీ సౌఖ్యం కోసం దానంచేసిన దాన్ని
నాకోసం ఏమీ మిగుల్చుకోనిదాన్ని
నీకు మాత్రం
పైత్యం పెరిగి తల తిరిగి
సామాన్యుల బ్రతుకు పీల్చుకుతింటున్నావ్
కానీ ఇది నిజం
నేడు చేసిన కష్టం
వాడి కడుపు నింపకపోతే
రేపు నెత్తుటార్పుల ఒరల్నుంచి
నీ శిరస్సును భక్షించే
మానవతా ఖడ్గాలు పుట్టుకొస్తాయ్.
ఈ మహోన్నత మానవ మేధస్సుకి
సృష్టి సంఘర్షణకి, సంచలనానికి
నేను ఏకైక ప్రతినిధిని
కాలం గుండె చిటిలి చిందిన కాంతిలో
శ్రమ జెండా లెగరేస్తూ
సౌఖ్యాల పూదోటకు చేరుకునేదాన్ని

—ముత్యాల ప్రసాద్

గుట్టకు కొంచెం దూరంలో సమంగా వున్న ప్రదేశంలో ఈ తిరునాలకు వొచ్చే బస్సులు ఆగడం, జనాన్ని ఎక్కించుకొని అక్కడి నుండి బయలుదేరడం జరుగుతుంది. ఆ తిరునాలు జరిగినన్ని రోజులు అదో ఆర్.టి.సి. వాళ్ళ తాత్కాలిక బస్‌స్టేజ్ అన్నమాట. దాని పక్కనే ఓ రావి చెట్టు ఓ చింత చెట్టు వున్నవి. వాటి నీడే అక్కడికొచ్చే కొంత జనానికి ఓ ఊరట. కొంచెం దూరం వెలితే ఓ దిగుడు బావి, దాని చుట్టూరా మామిడి చెట్లు వాటి కింద జనం వంటలు చేసుకుంటూ వుంటారు.

ఉన్నట్టుండి ఓ పెద్ద ఏడుపు వినిపించింది. రాధమ్మ ఒక్కసారే అటు వైపు చూసి అనుకోకుండా అటు వైపు నడిచింది. రంగడు ఆమెగారి వెనకాలే నడుస్తున్నాడు.

ఆ రావి చెట్టుకింద ఓ బాలుని శవం. శవం పక్కన అతని తండ్రి, నాయనమ్మ నెత్తి, నోరు కొట్టుకుంటూ కూర్చున్నారు.

దేవుని గుడి వైపు మళ్ళి తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతుంది తల్లి.

"ఓరి దేవుడా — నీ గుడి గుండం కాను."

"వున్నొక్క కొడుకును తీసుకు పోతివేందరో!"

"నీ గుళ్ళో మన్నుపొయ్యా, నా కడుపునే కొడితి వేరో"

"నీ కేమి తక్కువ చేస్తిరా, దీపారాధన సేయిస్తి గదరో"

"జోడు కొబ్బరి కాయలు కొట్టిస్తి గదరో"

"ఏటేటా ఒక్క పొద్దు పొల్లుపోకుండా వుంటి గదరో"

"ముడుపు కట్టుకొచ్చిన ముల్లె - నీ గల్లలో ఏస్తి గదరో"

"నీ గుళ్ళో దీపం ఆరిపోను. నా బతుకు చీక టాయరో"

నా కన్నకడుపు వంత బొందల గడ్డపాలు చేస్తివి గదరో" అంటూ ఆమె కడుపంతా కొట్టుకుంటుంది. ఆమె కడుపులో పేగులున్నట్టు కనపడడం లేదు. ఆమె కళ్ళల్లో ఊపిరి కొట్టుమిట్టాడుతున్నట్టు అనిపిస్తుంది. ఆమె బతుకంతా బాధలతోనే గడిచినట్టు ఆమె నలభై ఏండ్లు దాటిన ముఖం చెపుతుంది. ఆమె కన్నీ రెప్పుడో యింకిపోయినట్టుంది. ముక్కులో నుండి వొచ్చే తడిని మాత్రం మధ్య మధ్యన వేళ్ళతో తొలగిస్తుంది.

ఎండ వానల్లో రేయింపగలు కష్టించినట్టు అయినా వాళ్ళ పేదరికం పోనట్టు వాళ్ళు ధరించిన వెలిసిన మితక గుడ్డలు, రక్తం సరిగా లేక నరాలు తేలి నలుపుపారిన శరీరాలే చెపుతున్నాయి. అయినా, ఆమె ఏడుస్తూనే వుంది. మధ్యమధ్యన కొడుకు శవం మీదపడి కుమిలి కుమిలి ఏడుస్తోంది. చిన్నప్పుడు తన కొడుకు ఆట పాటల్ని గుర్తుచేసుకొని ఏడుస్తోంది. వీడు బతకాలని పడ్డ బాధల్ని గుర్తుచేసుకుని మరీ మరీ ఏడుస్తోంది.

జబ్బుచేసిన తన కొడుకుని ఎంతో మంది నాటు వైద్యులకు చూపించింది. మందులిప్పించింది. సర్కారు దవాఖానాకు తీసుకెళ్ళింది. అయినా రోగం కుదరలేదు. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అని అందరూ అనగా, ఈ దేవుని దగ్గరకొచ్చి గుడి ముందు మూడు వారాల నుండి చేయించిన పూజలను గుర్తుచేసుకొని ఏడుస్తోంది.

డబ్బు అడగలేదు, ధాన్యమడగలేదు ఈ దేవుణ్ని. వున్న ఒక్క కొడుకును బతికిచ్చమని కోరిందంటే తలవైపు కూర్చున్న తండ్రి కొడుకు ముఖం వైపు చూస్తూ మూగగా ఏడుస్తున్నాడు.

ఈ దేవుడు సంతానం ఇవ్వకున్నాపాయె, ఇచ్చి ఎందుకు తీసుకపోయే అంటూ ఆలోచిస్తున్నాడు. రేపు ఛస్తే ముందల ఎవ్వడు సదుస్తాడు అంటు కుమిలికుమిలి ఏడుస్తున్నాడు.

"ఆ దేవుని గుళ్ళో మన్నుపొయ్య, కాటికి కాళ్ళు సాపిన నన్ను చంపుక పోవద్దా, ఏ పాపం ఎరుగని పసి కూన నెందుకు తీసుకపోయె!" అంటూ తెల్లగా నెరసిన తలను బాదుకుంటూ ఏడుస్తున్నప్పుడు పలచగ కారే కన్నీరు ముడతలు పడ్డ చెంపలు దాటి, పళ్ళులేని నోటిలోకి జారుతున్నవి.

మధ్య మధ్యన శవం మీద వాలే ఈగల్ని చేయితో లేవగొడుతోంది.

జనం ఏడుపును విని చుట్టూ చేరారు. ఎవరి నోట మాట రావడం లేదు. వాళ్ళు దేవుణ్ని తిట్టినా, ఎవరూ ఏంమాట్లాడడం లేదు. కళ్ళల్లో తిరిగిన నీరును కొంగుతో అద్దుకుంటూ ఏడిచే తల్లి వైపు చూస్తూ నిలుచుంది రాధమ్మ. ఆమె తల నిండా ఆలోచనలే! ఈ దేవుడు, ఈ దేవుని పేరు మీద జరిగే తంతు అంతా అయోమయం అనిపించింది.

"జరగండి, జరగండి ఏం జరిగింది" అంటూ ఓ పూజారి భుజం మీది సిల్కు వుత్తరీయాన్ని కదిలిస్తూ వొచ్చి నిలుచున్నాడు.

అతన్ని చూసిన తల్లి మళ్ళీ దేవుణ్ని తిట్టడం మొదలు పెట్టింది. ఆ తిట్లు వినలేక ఆ పూజారి "శివ శివ" అంటూ చెవులు, కళ్ళు మూసుకున్నాడు. తల్లి తిడు తూనే వుంది.

"ఇది కర్మ. పూర్వ జన్మ ఫలం భరించ వల్సిందే" ఎవ్వరు మాట్లాడలేదు.

"రోగమొచ్చి ఛస్తే ఎవరేం చేస్తారు. దేవుణ్ని తిడితే ఏమొస్తది" పూజారి.

"మరే దయ్యాన్ని తిట్టమంటారా, దయ్యం చంపుక పోద్దనే దేవుని దగ్గరకొస్తే — "ఎవరో అనే లోపునే

"రోగమొస్తే దేవుడేం చేస్తడు-"

"అయ్యా బాపనయ్య వాళ్ళు మొదలే కడుపు కాలి వుండు - నీవు ఇక్కన్నించి ఎల్లిపో అంటూ అన్నాడో పెద్దమనిషి. పూజారి నోరు మూసుకుని అక్కడి నుండి పోయాడు.

"పద రంగా" అంటూ కచ్చడం వున్న వైపు నడిచారు.

జనం గుంపులు గుంపులుగా కొబ్బరి కాయలతో, అగరొత్తులతో, కుంకుమ పొట్లాలతో గుట్టెక్కుతూనే వున్నారు. పై నుండి గంటల చప్పుడు వినిపిస్తూనే వుంది.

5

గుట్ట పక్కనున్న ఓ వేపచెట్టు, దాని పక్కన ఓ డేరా వేసి అందులో పోలీసువాళ్ళు వుంటున్నారు. చెట్టు క్రింద ఓ టేబుల్, కుర్చీ, రెండు బెంచీలు వేసుకుని దాన్నే ఆఫీసులా వాడుకుంటూ ఓ ఎస్.ఐ., ఓ నలుగురు కానిస్టేబుల్స్ వుంటున్నారు.

తిరునాలలో ఏ గొడవ, ఏ దొంగతనం జరక్కుండా చూస్తూ ఆ వారం రోజులు అక్కడే వాళ్ళ క్యాంప్.

హెడ్ రశీద్ ఓ బెంచి మూలన కూర్చొని ఆ రోజు దినపత్రిక చదువుతున్నాడు. ఎస్.ఐ. ఏదో పని మీద టౌన్ కెళ్ళాడు. ఓ కానిస్టేబుల్ వంట దగ్గర వంటచేసే వానికేదో చెబుతూ కోడిని ముక్కలుగా తరుగు తున్నాడు.



మరో కానిస్టేబుల్ ఓ పడుచుదాన్ని, ఓ ప్రౌఢను తీసుకొచ్చి హెడ్ గారి ముందు నిలుచోబెట్టి వాళ్ళను గూర్చి ఉరుదులో ఏదో చెప్పాడు.

"అచ్చా" అంటూ హెడ్ దినపత్రికను టేబుల్ మీద వుంచాడు. కాగితం, కలం తీసుకొని "నీ పేరేందే?"

"బాయి"

బాయి అంటే

"బాయో చెరువో పూర్తి పేరు చెప్పు" కానిస్టేబుల్ తన చేతిలోని లాఠీని బెంచి మీద ఆడిస్తూ

"ఎల్లు బాయి"

"గట్ల చెప్పు" హెడ్డు.

"మొగని పేరు"

ఆమె నవ్వింది. ఆమె వెంట వున్నావిడ నవ్వింది.

అప్పుడే వచ్చిన కల్లుకుండను దించడానికి కానిస్టేబుల్ వేపచెట్టు మొదలు వైపు నడిచాడు. పొంగులు పొంగుతున్న కల్లుకుండను చెట్టు మొదట దించాడు. కుండను దించి తల మీద చుట్టగా చుట్టి వున్న కొంగును దులిపి భుజం మీద వేసుకుంది.

కానిస్టేబుల్ వంగి పొంగుతున్న పొంగును వేలితో తీసుకొని ముక్కు దగ్గర పెట్టుకొని వాసన పీల్చి—

"మంచి గుందా, గట్టి కల్లేనా?"

"వాసన చూస్తే ఎట్ల తెలుసుద్ది. ఇంత పై చూడు తెలుసుద్ది" అంటూ నవ్వును పెదాల మీద కదిలిస్తూ వంగి కానిస్టేబుల్ చారలోకి కల్లును వంపింది. మరుగును తొలగించడానికి వూది కానిస్టేబుల్ చారలోని కల్లును ఓ గుటక మింగి మిగతది కింద పోస్తు "బాగుంది" అంటూ కన్ను ఓసారి మూసి తెరిచాడు.

"మేము కల్తీ కల్లు అమ్మనే అమ్మం" అంటూ చేతికి అంటిన మరుగును చెట్టు మొదలకు రాసింది.

"కల్లు బాగానే వుంది గానీ మరి పిల్ల" అంటూ మధ్యలోనే ఆపి ఆమె వైపు చూశాడు.

"పిల్లలు కరువు బోయినారు. తిరువాలేవాయే! అయినా మీ కెరుక లేదా నన్నడుగుతున్నారు గానీ"

"ఎరుకే గానీ మమ్ముల చూసి భయపడతారు"

"భయంలేదు, గియం లేదు. మీరు పైసలియ్యరని ఎవరు రారు?"

"అంతేనా"

"అంతోగింతో గానీ నాకు పైసలిప్పియండి? నేను పోత. ఈయల్లటికి ఐదు రోజులు. ఐదు కుండలు పొద్దటి జాము, మాపటి జామో ఐదు పటవలు. అన్నింటివి యియ్యాల యియ్యండి?"

"యిస్తం సాయంత్రం వొచ్చి లెక్క చూసుకొని పో! ఇప్పుడు హెడ్‌గారు పనిమీదున్రు."

చెట్టు దగ్గరి నుండి కదలి "ఆయన్నే తోలుత. అదేంది ఆల్లను తీసుకొచ్చిండ్రుగా ఇంకేంది" అంది హెడ్ ముందు నిల్చున్న యిద్దరాడవాళ్ళను చూపిస్తూ.

"ఆల్ల మీద కేసు బుక్ చేసినం"

"అందుకే రారు"

"అందరి మీద పెడతామా"

"అరే క్యారే వీరయ్య వీళ్ళు మొగని పేరుచెప్ప మంటే నసుగుతున్నారు. బంచోత్" హెడ్.

"ఆల్లకు మొగలుంటర" అంటూ గౌండ్ల స్త్రీ ఆగింది నవ్వుతూ.

"ఆల్లకు లేరు. నీకు లేరు. మొగడు లేంది ఎట్ల వుంటరు. గాజులు, మెట్టెలు వున్నాయి గదా!"

"నా కెందుకు లేడుగానీ" అంటూ తన దృష్టిని వాళ్ళ వైపు మరిపి -

"అల్లకు ఎందుకుంటరు! వాళ్ళు జన్నేకేడిసి నోళ్ళాయే"

"అంటే"

"చెప్పమ్మా గౌండ్లామె. మా సార్ గారికి తెలు వదు"

"అదే ఎందుకు తెలువదు. ఆయనకు తెలువకపోతే మరి నీకు తెలువదా, నీవు చెప్పరాదు"

"నాకూ్కడా తెలువదు" వీరయ్య.

"ఏమని రాయించెంద్రే ఎల్లుబాయి" అంటూ వాళ్ళవైపు చూస్తూ అడిగింది.

"వున్నదున్నట్టే రాయించినం" అంది బాయి.

"ఏమి రాయించిండ్రు సారు"

"మొగని పేరు చెప్పమంటే దేవుడు అని చెబు తున్నారు. దేవుడు అంటే అల్లా! అరే బద్మాష్ లంజల్ దేవుని పెండ్లాలా మీరు? వీళ్ళ ప్రేలు పగులకొట్టు బంచోత్" వీరయ్య నవ్వు నావుకుంటూ-

"మొగని పేరు చెప్పమంటే దేవుని, పేరు చెప్పినరే" వాళ్ళను సమీపించుతూ, "అంతేగద మరి. వీళ్ళకు మొగలెక్కడ వుంటరు. పెండ్లీడు రాగానే దేవుని పేర వొదిలి పెడతరు. కత్తికి బాసి కట్టి పెండ్లి కూడా చేస్తరు. అందుకనే వాళ్ళు సచ్చేంత వరకు ముత్తైదువగానే వుంటరు. గిట్టనే వూరూరా తిరిగి కాలం గడుపు తుంటరు. తిరునాలగదా ఇక్కడి కొచ్చిండ్రు. ప్రతి ఏడు ఒస్తరు మా దగ్గరే కల్లు కూడా తాగుతరు.

"ఏం కల్లు తాగుతరో పోరగాళ్ళను రెచ్చగొట్టి పాడు చేస్తుండ్రు. ఏ వాగుల చూసిన, ఏ చెట్టు సాటున చూసిన యుల్లే. చూసి చూసి తంగై పట్టుకొచ్చిన"

"పట్టుకొస్తే ఏం లాభం. వాళ్ళ దగ్గర ఏముంది. ఎట్ల బతికేటోళ్ళు అట్ల బతుకుతారు." అంటూ గౌండ్ల స్త్రీ తాను చెప్పిన లోప పట్టింది.

"క్యారే వీరయ్యా, గౌండ్లది బాగుందిరే గజ్జం గుర్రం."

"పైసండిగితే పొద్దాకి రమ్మన్న"

"అన్నవా అయితే ఓ-"

"కానీ మొగుణ్ణి తోల్తే అన్నది సార్."

"ఆ మా సంగతి చెప్పండి" హెడ్ ఆడవాళ్ల వైపు మళ్ళుతూ, మా సంగతే ముంది కొత్తగా చెప్పడానికి. మా సంగతి లోకాని కంతా ఎరుకే."

"కుచ్ నా కుచ్ దేఖే చెలే జావో బోలోరే వీరయ్యా కాంసే లాయేరే కంత్రి--" వీరయ్య నవ్వు నాపుకుంటూ "నేనేం చెయ్యను సార్, వీళ్ళంతా న్యూసెన్స్ చేస్తుంటే పట్టుకొచ్చిన వాళ్ళవైపు మళ్లీ-

"ఏమన్న ఇచ్చుకొని ఎల్లిపోండ్రి ముండలార"

"మా దగ్గరేముంది యిస్తందుకు"

ఈసారి తిరునాలు ఒట్టి దండగే. ఏ బాడ్కావ్ దగ్గర పది రూపాలే లేవు. మల్ల అందరూ చూసి పండ్లిగిలిస్తోల్లే. పోతూ పోతూ భుజాలు రాసుకునో కాననట్టు కాలు తొక్కో ఏటో చూస్తున్నట్టో చూస్తూ మందిలో నిలబడి ప్రేరలకు తాకో, గాజులు, మట్టెలు పెట్టుకునే దగ్గర మా పక్కమ్మటే ఒంగి చెంపలకు చెంపలు ఆనించి, మా పెల్లెలు పామునో ఏనో,

దీపావళి శుభాకాంక్షలు

వివాహాది శుభకార్యములకు కావలసిన

కంచి, ధర్మవరం, బనారస్,

చందేరి, పట్టు ఇంకా ఫ్యాన్సీ చీరలకు

కంచి కామాక్షి శారీహౌస్

8వ లైను అరండల్‌పేట గుంటూరు-2

Phone: 31824

రూపాయి చిలకల పేరు కొని మెడల ఏసి "బాగుందే బాయి" అని రొమ్ములను తాకో, కల్లు పోసిచ్చి, కారాపుట్నాలు పెట్టి కౌగిలించుకొని రాత్రికి వొస్త ఆడ వుంటరనో తప్పించుకు పోత్రు.

ఈ ఏడు మొగళ్ళంతా, ఇంత యిదిగ ఏ తిరువాలు ఎక్కడ జరగలేదు. రోజు వందో, ఏభయో కండ్ల మాసేవాళ్ళం.

ఇదైతే కొత్త పోరి. పోయినేడే కన్నీర్కం పెట్టింద్రు. ఎవ్వడొస్తడు ఓ రూపాయి చేతుల పెట్టి గిచ్చి పోతున్నాడే తప్ప పడుకో పదిస్త అంటుండా!

ఎవడో ఒకడు కొత్తపోరడు ఓ పూటంతా మమ్ములనే మాస్కుంట, మా యెంటే తిరిగి ఎవరు లేనిది చూసి, గడ గడ వణుకుతు "ఒస్తవా" అంటే సరే రానోడు రాకపోయే ఒచ్చినోడే సయి అని పోతే ఆడు అటు ఇటు చూసి రెండు రూపాలే చేతుల బెట్టే! నిలబడే! ఇంక రెండు రూపాలియ్యి నేరిపిస్త అంటే, ఆడు నా దగ్గర గయ్యే వున్నయనే!

గుక్క తిప్పకోకుండా ఎల్లుబాయి మాట్లాడు తుంటే, వీరయ్య గుడ్లప్పగించి మాస్తున్నాడు. తెలుగు సరిగా మాట్లాడ రాకున్నా మాట్లాడుతుంటే తెలుసు కునే హెడ్ రషీద్ సాబ్ గూడా ఆమె మాటలను ఇంట్రెస్టుగా వింటున్నాడు. ఆమె మళ్ళీ మొదలు పెట్టింది.

"ఇక మమ్ముల మామూలు ఎక్కమంచి తెమ్మం టరో చెప్పండ్రి"

మీరు ఒట్టి దండగ మంచులు బంచోత్ అదే బొంబాయిలయితే ఒక్కొక్కటి రోజుకు వేయి కమాయిస్తది"

"అల్ల కొస్తవి. మాకు రావు."

"అల్లు చేసేది అదే పని, మీరు చేసేది అదే—" వీరయ్య

ఎల్లుబాయి ఏడవలేక నవ్వుతూ "దొరారింట్లో కుక్క మనుషుల్లాగే బతుకుద్ది. మరి ఊర్లో తిరిగే కుక్క? గా బతుకే మాది కూడ. పుట్టుకతో రెండు కుక్కలైనా పుట్టిన స్థలాన్ని బట్టి కదా బతుకు బతికేది."

పోలీసులు ఆలోచనలో బడ్డారు.

"ఒకప్పుడు ఈ పని చేయడం మా హక్కను కున్నాం. మా వాళ్లే మా ఆస్తనుకున్నాం. రోజులు మారినయి. పూట గడవకుంటొచ్చినది. రాను రాను మమ్ముల పురుగుల మాసినట్టు మాస్తున్నరు. మేము గూడా ఈ పనిని మానాలనుకుంటున్నం. మా పిల్లలను ఇప్పట్నుంచి ఇల్లు బతకనీయ. ఏ కూలి నాలయినా చేసి పూట గడుపుకోలేమా" అంటూ ముగించిన ఎల్లుబాయి కళ్ళనిండా కన్నీరు!?

మోటారు సైకిల్ శబ్దం వినిపించగానే.

"ఎస్.ఐ. గారొస్తున్నారు. అటుపక్కకు జరు గుండ్రి" అంటూ బెంచి మీది లాఠిని చేతిలోకి తీసుకున్నాడు ఎడ్గారు. లేచి నిలుచొని బెల్ట్ సరిచేసు కొని క్యాప్‌ను సవరించుకున్నాడు.

వాళ్ళిద్దర్ని టెంట్ పక్కకు తప్పకోమని సైగ చేశాడు వీరయ్య.

కళింగం

అందరి దృష్టి కళింగంమీదే వుంది
అశోకు డొక్కడే తిరోగమించాడు;
అందరూ విజయగర్వంతో ఉన్నత శిరస్కులై
కవాతు చేస్తున్నారు
అశోకు డొక్కడే అవనత శిరస్కుడై మౌనంగా
అనుసరిస్తున్నాడు;
అందరూ హాయిగా నవ్వుతూ తృళ్ళింత
లాడుతున్నారు
అశోకు డొక్కడి చెవుల్లోనే రణిస్తోంది
మరణమృదంగం;
అశోకు డొక్కడే కత్తిదింపాడు
అశోకు డొక్కడే పోరాడుతున్నాడు.

హిందీమూలం: శ్రీకాంతవర్మ

తెలుగుసేత: డాక్టర్ గంటి శ్రీరామమూర్తి

డేరా ఎదురుగ మోటారు సైకిల్‌ను ఆపి స్టాండ్ వేసి డేరాలోకి వొస్తూనే -

"ఆ.. ఏమన్నా కేసులు బుక్ అయ్యాయా" ఎస్.ఐ." పి క్యాప్‌ను తీసి టేబుల్ మీద వుంచుతూ తన కోసం వున్న కుర్చీలో కూర్చున్నాడు.

"జాతర్లో ఏం తప్పలు జరగడం లేదన్నమాట!" ఎస్.ఐ. టేబిల్ మీద వున్న లాఠీని రెండు చేతుల్లో ఆడిస్తూ—

"అ జరక్కోట్ల నద్సుద్ది గానీ అందరూ—" అంటూ తన టోపిని వెనకవైపు నుండి లేపి మళ్ళీ తలకు సర్దుకున్నాడు.

"మరి అన్నీ" అంటూ రెండు చేతుల్లో వున్న లాఠీని కుడి చేతిలోకి తీసుకొని ఓ కొనను పట్టుకొని రెండవ కొనతో టేబుల్ మీద కొడుతూ అడిగాడు ఎస్.ఐ.

"మన 555 పి.సి.ని పంపాను సార్, కొన్నే వసూల్ అయ్యాయి సార్" ఎడమ చేయిని తొడ కానించి కుడిచేతిని కదిలిస్తూ చెప్పాడు హెడ్!

"అంటే-" అంటూ లాఠీని టేబుల్ మీద వొదిలి కుర్చీలో రిలాక్స్ అయినట్టు వెనక్కు వొరిగి కూర్చు న్నాడు.

"మూడు ముక్కలోడు వొచ్చి ఇచ్చి పోతనన్నాడట సార్. శ్రాప్ షాపోడు తమర్నే కలుస్తానన్నాడు సార్! సరకస్పోడు సాయంత్రం కలెక్షన్ల తర్వాత ఇస్తానన్నా డట సార్, రంగుల రాట్నపోడు గుమాస్తా నుంచి వొనరు టౌన్ కెళ్లాడట సార్, కొంచె మాగి నేనే వెళ్ళొస్త సార్, పోతే చిల్లర దుకాణపోళ్ళు దాదాపు అందరూ ఇచ్చినట్టే సార్" మరొక సారి బెల్ట్‌ను సరిచేసుకుంటూ అన్నాడు.

"ఎవరిచ్చారో ఎవరియ్యలేదో కానీ సాయంత్రం సి.ఐ. గారొస్తున్నారు. ఆయనెంట ఆయన దోస్తులు అదే ట్రెజరీ వాళ్ళొస్తారట. ఇంత జావ్ం, పైన దర్శనం అయన్ని చూడాలి"

"అదేంది సార్! ఆ ట్రెజరోల్లు మన సి.ఐ.గా రెమ్మటి తిరుగుతారు. వాళ్ళకు పని పాట వుండ నట్టుంది:"

"వాళ్ళకు పనీ పాట లేక గాదు, స్వంతంగా శిఖారు చెయ్యడం రాక. అందుకని వాళ్ళు మనెమ్మటే వుంటరు" అంటూ ముసిముసిగా నవ్వాడు.

6

పొగాకు అమ్మిన తర్వాత లెక్కలు సరిమాసుకొని దాని తాలూకు డబ్బు తీసుకుని అబిడ్స్‌లోని బార్ అండ్ రెస్టారెంట్‌కు చేరేసరికి తొమ్మిదైంది. చేతిలోని క్యాష్ వంకలో సర్దుకుని, బార్‌లోకి వెళ్ళే మెట్లు ఎక్కపోతూ కాసేపు ఆగి అక్కడి బోర్డు మీద అంటించిన ఆనాటి కేబరే బొమ్మలను మాసి అందరూ కొత్తవాళ్ళే అను కుంటూ స్ప్రింగ్ డోర్‌ను నెట్టుకుంటూ లోపలికి నడిచాడు పాండయ్య. ఈయనగారి రాకను గుర్తుపట్టిన స్టివర్డు ఒకడు ఎదురుగా వచ్చి ఏరునవ్వు నవ్వి తను సర్వ్ చేసే టేబుల్ దగ్గర కూర్చోబెట్టాడు.

సన్నగా ఇంగ్లీష్ మ్యూజిక్ వినిపిస్తోంది. డాన్స్ చేసే స్టేజీ వెనక వైపు వాయిద్య బృందం కూర్చొని వున్నారు. హాలంతా మంచి గంధపు వాసనే కాదు, నిండివున్న కస్టమర్స్ రాసుకొని వచ్చిన రకరకాల సెంట్ల వాసన కూడా వస్తూనే వుంది.

స్టివర్డు 'మెను' ముందుంచాడు. పాండయ్య సర్దుకుని కూర్చొని తాను ఎప్పుడు తాగే విస్కీ పేరు చెప్పి అంతేకాదు నాకు ఇంగ్లీషు అంతగా రాదు. మెను మాస్తూ కూర్చోలేను. చికెన్‌లో ఈరోజు స్పెషల్ తీసుకురా.

"ప్రాన్స్ ఐటమ్స్ ఏ మొద్దాసార్"

"తర్వాత మాద్దాం"

"సరే సర్" అంటు స్టివర్డు అక్కడినుండి కదిలాడు.

ఈలోపున మ్యూజిక్ మారింది. డప్పు ఒక్కసారే మ్రోగినవి. ఎక్కడనుండో ఓ సీతాకోకచిలు కొచ్చి మ్యూజిక్‌ను అనుసరించి కదలసాగింది. రెప్పవాల్చ కుండా మాస్తూ పాండయ్య బేరర్ తెచ్చిన బాటిల్ గ్లాస్‌ను మాసేటట్టులేదు. గ్లాసులో పెగ్గుపోసి, సోడా కలిపి "ఐస్ వేయమంటారా సార్" అన్నప్పుడుగానీ అతని మాపు టేబుల్‌వైపు మళ్ళలేదు.

"వేయండి" అంటూ తాను గ్లాసు అడుగుభాగాన్ని

మనిషి విలువ సున్న

మనిషి కన్న పక్షి మిన్న
తన రెక్కల బలంతోడ
వినువీథుల తిరిగి తిరిగి
తన గూటిని కట్టుకొనును
తన మేతను తెచ్చుకొనును
మనిషి కన్న మృగం మిన్న
ఆకలి అయినప్పుడె
ఆహారం తీసుకొనును
అధికంగా మెక్కి మెక్కి
అజీర్తితో బాధపడదు
మనిషి కన్న పాము మిన్న
తన రక్షణ కోసమ్మె
తరిమి తరిమి బుసకొట్టును
కసితో తను చంపువాని
విసపు కోర కెరసేయును

—కనమలూరు వెంకటశివయ్య

పట్టుకున్నాడు. బేరర్ టేబుల్ మీదున్న ఐస్‌కిట్‌లో ఖుండీ ఐస్ తీసి గ్లాసుల్లో వేసి తాను అక్కడినుండి తప్పుకున్నాడు. పాండయ్య విస్కీని సిప్ చేసి నాప్‌కిన్‌ను తొడమీద వేసుకొని మళ్ళీ కేబరేట్ వైపే చూడ సాగాడు.

మ్యూజిక్ మోగిపోతూంది. ఆమె మెలికలు తిరిగిపోతూంది. ఉన్నట్టుండి మళ్ళీ డ్రమ్స్ మోగాయి. మరొక కేబరేట్ స్టేజీ మీదకొచ్చి వాలింది. అంతకు ముందున్నావిడ స్టేజీ దిగి కస్టమర్స్ టేబుల్ దగ్గరికి వెళ్ళి పలకరిస్తూ పరాచికాలు ఆడుతోంది. నృత్యం చేసే కేబరేట్ చాలా అందంగా వుంది. వెడల్పయిన కళ్ళతో అందర్నీ అలరిస్తూంది. బిగువైన వక్షస్థలాన్ని కదిలిస్తూ కస్టమర్స్‌కు కన్నుకొడుతూ కనిపిస్తూంది.

మొదటి పెగ్గు అయిపోయింది.

మొదటి క్యాబరేట్ వచ్చి రెండవ పెగ్గు నింపి తన పెదాలకు ఆనించి తీసి పాండయ్య కందించింది. నవ్వుతూ అందుకుని తన ఎడమ చేతితో ఆమెను తాకాడు. ఆమె సుతారంగా అతని చేతిని తొలగించుకుని "యూ సిల్లీ" అంటూ మరో టేబుల్‌ను సమీపించింది.

ఈలోపున మ్యూజిక్ మారింది. రెండవ క్యాబరేట్ గూడ కస్టమర్స్‌ను ఒక్కొక్కర్నే కలుస్తూంది. మ్యూజిక్ బృందం ప్రక్కన ఇంతవరకు కూర్చున్న పాతికేళ్ల పడుచువొచ్చి సినిమా పాటలు పాడుతోంది. ఆమె ఒంటినిండా మాత్రం గుడ్డలున్నవి. అలా ఓ అరగంట గడిచింది. ఈలోపున రెండవ క్యాబరేట్ పాండయ్య దగ్గరకొచ్చి పక్క కుర్చీలో కూర్చుంటూ కన్నుకొట్టింది. అతను నవ్వాడు. ఆమె నవ్వింది. యిద్దరూ చేయి చేయి కల్పుకున్నారు. ఆమె అతని గ్లాసు నింపింది. తన చేతితోనే తాపించింది. గ్లాస్ ఖాళైంది "ఒకే" అంటూ గ్లాస్ టేబుల్ మీద పెట్టి అతని వైపు, గ్లాస్‌వైపు, బాటిల్ వైపు చూపింది. అది గమనించిన బేరర్ మరో గ్లాసును తెచ్చి టేబుల్ మీద పెడుతూ పాండయ్యవైపు నవ్వుతూ చూసి తప్పుకున్నాడు. హాలులో చాలామంది వీళ్ళిద్దరివైపు చూస్తున్నారు.

ఈసారి గ్లాస్ పాండయ్య నింపజూస్తే తన మూతిని గుండ్రంగా చేస్తూ "నో-నో అయామ్ హియర్" అంటూ తానే రెండు గ్లాసులు నింపి ఓటి అతని కందించి, మరో గ్లాస్‌ను తాను తీసుకుని "ఛీర్స్" అంటూ గ్లాసులు కలిపి తన పెదవులు తడుపుకుంది. అటు చూస్తున్న చాలామంది తన టేబుల్ మీదికొస్తే బాగుండు అనుకుంటున్నారు. "డార్లింగ్" అంటూ అతని చెవిదగ్గర పెదాలు పెట్టి ఏదో గుసగుస-బేరర్ చూస్తూనే వున్నాడు.

మరింత దగ్గరగా జరిగి అతని భుజాలకు తన భుజాలను తాకించింది.

పాండయ్య తన చేయిని ఆమె మొలచుట్టు చుట్టాడు.

అది గమనించిన ఆమె తనకాలితో అతని కాలిని తొక్కిపట్టి పెదవిని కొర్కిపట్టి అతని చేయిని వదిలించుకుంది.

"డార్లింగ్" మళ్ళీ చెవి దగ్గర.

Gold Spot Limca Thums Up

రూ. 2,500 మావద్ద డిపాజిట్ చేయండి· సంవత్సరం పొడుగునా మా డ్రింక్సు ఉచితంగాపొందండి

ఫ్రీ డ్రింక్ డిపాజిట్ పథకం

మా ఫ్రీ డ్రింక్ డిపాజిట్ పథకంలో చేరి మా గోల్డుస్పాట్, థమ్స్‌అప్, లిమ్కా, కిస్మత్ పానీయములు ఉచితముగా పొందండి.

మా వద్ద రూ. 3000 లు డిపాజిట్ చేసిన వారికి ప్రతినెల ఒక క్రేట్ (24 బాటిల్సు) పానీయములు ఉచితముగా లభించును. ఈ డిపాజిట్ ఒకటి లేక రెండు లేక మూడు సంవత్సరములకు మా వద్ద డిపాజిట్ చేయవచ్చు. ఆ తరువాత మీ డిపాజిట్ మొత్తమును వాపసు తీసుకొనవచ్చును.

ఈ పథకం నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు అనంతపురం జిల్లాలకు మాత్రమే పరిమితము

వివరములకు ఈ క్రింది అడ్రసుకు సంప్రదించండి

పినాకిని బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్

గుడిపల్లిపాడు-524 314 నెల్లూరు జిల్లా

ఫోన్: 43, 63, 64 చిన్నచెరుకూరు.

"హు" వెప్ప అన్నట్టు చూశాడు.

"నా గదిలో మా అమ్మ వుంది. ఆవిడకు బీరంటే యిష్టం. రెండు బీర్లు, ఓ జింజర్ ఫ్రాన్స్ పంపవూ?" అతని గడ్డాన్ని పట్టి వూపుతోంది. అది గమనించిన బేరర్ ఎదుటికొచ్చి నిలిచాడు. "రెండు బీర్లు ఓ ఫుల్ ఫ్రాన్స్-పీళ్ళ మదర్" అనేలోపలే "యస్ సర్" అంటూ కదిలిపోయాడు.

ఆవిడ అటు ఇటు చూసి అతని బుగ్గను సుతారంగా గిల్లి లేచిపోయింది. లైట్లు వెలిగాయి. అందరూ తిండి వైపు మళ్ళారు.

రకరకాల జోక్స్ వేసుకుంటూ తింటున్నారు టేబుల్ ఫ్రెండ్స్. అరగంట గడిచింది. మళ్ళీ వాయిద్యాలు మోగాయి. లైట్స్ డిమ్ అయ్యాయి. మొదటొచ్చిన కేబరేట్ ఈసారి చాలీ చాలని తక్కువ బట్టలతో వొచ్చింది. లైట్లు వెలుగుతూ ఆరుతూ వున్నవి. డ్రమ్ మ్రోగినప్పుడల్లా ఆమె తన ఒంటిమీద బట్టల్ని ఒక్కటొక్కటే విప్పేస్తూవుంది. జనం ఊపిరి బిగపట్టి ఆమె వైపే చూస్తున్నారు.

ఆమె స్టేజి మీద నగ్నంగా పడి పొర్లింది. ఉడతలా వూగిపోయింది. పాములా మెలికలు తిరిగింది. డ్రమ్ మోత ఒక్కసారే ఆగింది. ఆమె గ్రీన్ రూంలోకి పరిగెత్తింది. రెండవసారి డ్రమ్ మ్రోగింది. మరో కేబరేట్ నోటిలో సిగరెట్‌తో, మత్తెక్కిన కళ్ళతో స్టేజి మీదకొచ్చింది. అదో మాదిరిగా సిగరెట్‌ను పీల్చి పొగను వలయాకారాలుగా వొదులుతూ నిలుచుంది.

ఆమె ఈసారి పొడవైన గౌన్ ధరించివుంది. అందరి వైపు చూస్తూ సిగరెట్ ఎవర్కి కావాలి అంటూ అడుగుతోంది. చాలామంది చేతులు చాపారు. కానీ ఆమె మాత్రం ఓ బోడుగుండు తాత కందించింది. అతని ఆనందానికి అవధులు లేవు. మ్యూజిక్‌కు అనుగుణంగా కదులుతూ తాను తొడుక్కున్న గౌన్ జిప్‌ను చూపిస్తూ లాగమని సైగ చేసింది. ఓ గడ్డం సాహెబ్ వొచ్చి జిప్ లాగాడు. అటు తిరిగి గౌను కిందికి జారవిడిచింది. ఆవిడ

చిత్రం : యస్. కాత్యాయిని

పల్లంతా కనిపిస్తు వుంటే ఎగురుతూనే వుంది.

ఒక బ్రా సన్నని కట్ డ్రాయర్ మాత్రమే ఆమె ఒంటిమీదున్నవి. వాటి రంగు ఆమె వొంటి రంగులాగే వున్నవి.

ఆమె స్టేజీ నలుమూలలా తిరుగుతూ కేకలేస్తునే బ్రాను తొలగించుకొని తన రెండు చేతులు కప్పకుంది. అందరూ ఆమెవైపు చూస్తున్నారు. ఆమె పాండయ్య వైపు మళ్ళి చేతులు తొలగించింది. లైట్లు మరీ డిమ్ అయినవి. అంటే ఆమె ఒంటిమీద నూలుపోగు లేదు. అందరు చెప్పలు కొట్టడం ఆపేశారు.

అక్కడ కోర్కెలు కొట్లాడుతున్నయ్. చూపులు పెనవేసుకుంటున్నయ్. మత్తెక్కిన సరసాలు మనుషుల సంస్కారాన్ని మంత్రించి వేస్తున్నవి. ఒక్కసారే డ్రమ్ మ్రోగింది. అంతే వంగి తన గౌనును అందుకొని తన వంటిపై కప్పకుని గ్రీన్ రూంవైపు పరుగులాంటి నడకలో వెళ్ళింది.

లైట్లు వెలిగినాయి.

స్టివర్డ్సు బిల్స్ టేబుల్స్ మీద వుంచుతున్నారు.

జేబుల్లో వున్న నోట్సు కౌంటర్ చేరుతున్నవి.

చిల్లర నోట్లను వొదులుతూ అందులోని సొంపును తీసుకుంటూ ఒక్కొక్కరే కదిలిపోతున్నారు.

పాండయ్యా కదిలాడు తన బ్యాగ్‌ను చంకన పెట్టుకొని.

7

తారురోడ్డుమీద బస్ మెత్తగా నడుస్తోంది. కండక్టర్ టికెట్స్ నెంబర్స్‌తో ఎస్సార్‌ను నింపుకుంటు న్నాడు.

టూ సీటర్ మొదటి సీటులో కూర్చున్న పాండయ్య ఏదో వారపత్రికను తిరగేస్తూవున్నాడు. పత్రిక చివరలో వున్న సినిమా అనుబంధం పేజీలలో రకరకాల సినిమాల గూర్చిన ఫోటోలున్నాయి. వాటిలో జయమాలిని ఫోటో ఒటి అర్ధనగ్నంగా రంగుల్లో వుంది. దాన్ని చూసేసరికి పాండయ్యకు రాత్రి క్యాబరేట్స్ కళ్ళల్లో కదిలారు. పత్రికను మూసి పట్టుకొని సీటుకు తల ఆనించి కళ్ళు మూసుకొని రాత్రి దృశ్యాలను మరీ మరీ గుర్తుకు తెచ్చుకున్నాడు. స్త్రీ నగ్నంగా వుంటే ఎలా వుంటుందో, ఆ ఆకారం పురుషున్ని ఎంత రెచ్చగొడుతుందో మరీ మరీ గుర్తుచేసుకున్నాడు.

అసలు ఊహ చాలా తీయనిది. నిజ జీవితంలో పొందలేనివన్నీ మనిషి ఊహల్లో పొందుతాడు. ఆకాశం విశాలంగా వున్నట్లే ఊహ చాలా విశాలంగా వుంటుంది. మందులో మత్తున్నట్టే ఊహల్లో మత్తుంటుంది. నిజ జీవితంకంటే ఊహల్లోనే తృప్తి వున్నట్టు ప్రతి మనిషికి





కొన్ని గుర్తులు.

ప్రతి సీటర్స్‌రోలో లోపలివైపు కూర్చున్న స్త్రీ తనవైపు చూసినట్టనిపిస్తే తాను ఆమెవైపు చూశాడు. కానీ ఆమె బస్సు పరిగెత్తేటప్పుడు కదిలే చెట్లవైపు చూస్తోంది. తాను ఆమెవైపు చూసినట్టు తన పక్కన వున్నవాళ్ళు చూశారా ఏమి అన్నట్టు, తాను అందరివైపు చూసి ఏమితెలియనట్టు మళ్ళీ వారపత్రికను తెరచి పేజీలను తిప్పసాగాడు. డాక్టర్ సలహాలు అన్నచోట ఆగి చదవసాగాడు.

ప్రశ్న: నాకు పెళ్ళయి రెండేళ్ళు. ఇద్దరం అన్యోన్యంగా వుంటున్నాము. రతి జరిగే టప్పుడు గుడ్డల అడ్డు వుండొద్దు అని నేనంటే ఆమె ఒప్పుకోదు. అప్పుడప్పుడు బార్లలో స్త్రీలను నగ్నంగా చూసిన నాకు ఇంట్లోకూడా అలాగే చూడాలి అని మనస్సు కోరుతుంది. కానీ ఆమె అంగీకరించదు. ఈ విషయంలో మీ సలహా ఏమిటి? నా కోరిక తప్పా? లేక ఆమె ఒప్పుకోవడం తప్పా?

నాకు సరియైన సలహా ఇస్తారని - ఆర్.యస్.ఆర్. ఏలూరు.

ఈ ప్రశ్న చదివేసరికి పాండయ్యకు ఎంతో హుషార్ అనిపించింది. ఈ ప్రశ్న సరిగ్గా తన మనస్సులో వున్నదే. అసలు ఈ ప్రశ్న తానే వేసిందా అన్నట్టు ఫీలై అటు ఇటు చూశాడు. పక్క సీటులో కూర్చున్న ఆ స్త్రీ తన చేతిలోని పత్రిక పూర్తికాగానే తాను అడుక్కొని చదవాలి అన్నట్టు చూస్తోంది. ఆమె ఎక్కడ అడిగితే యివ్వవలసి వస్తుందో అనుకుంటూ ముందు యిందాకటి ప్రశ్నకు జవాబు ఏం రాసివుందో చదవాలని మళ్ళీ పత్రికను తెరచి చదవసాగాడు.

జవాబు: మీ ప్రశ్నకు యింతకు ముందు వీక్లీలో జవాబు దొరుకుద్ది. అయినా ఈ విషయంలో నేను చెప్పేది భర్త భార్యను ఆవిధంగా కోరటం నేరం కాదు. భార్య అందుకు సహకరించక తప్పదు. పడకగదిలో వున్నప్పుడు భర్త భార్యను ఎలాంటి భంగిమనైనా కోరవచ్చు. అంతేగాకుండా భర్తేకాదు భార్యకూడా తనకు తృప్తికలిగే పద్ధతిలో భర్త వుండాలి అని కోరడమూ నేరం కాదు. ఈ విషయంలో ఒకరి సహకారం మరొకరికి

R.M.P. డాక్టరు కండి!

హోమియోపతి పోస్టల్ కోచింగ్ ద్వారా చదివి 6 నెలల్లో R.M.P. డాక్టరు కండి.

10వ తరగతి చదివినవారు అర్హులు

ఇండియాలో ఎక్కడైననూ ప్రాక్టీసు చేసుకొనవచ్చును.

రూ. 10/-లు M.O. ద్వారా పంపిన వారికి ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారం పంపగలము.

డాక్టర్ ఎస్. ప్రభాకరరావు

పూలబావి వీధి, విజయవాడ - 1

SHAH ADS

అవసరం. ఒకప్పుడు దీపం ఆర్పి సెక్స్ చేసుకునేవారట. ఈరోజుల్లో అందుకు భిన్నంగా వుంది. ఏది ఏమైనా ఈ రతికార్యక్రమం యిద్దరికి తృప్తినిచ్చేదిగా వుండాలి. గుడ్డలు విప్పేయడానికి యిష్టపడని భార్యకు తన కోరికలను తెలియజేసి అందుకు సహకరించవల్సిందిగా వార్ని నచ్చచెప్పాలి. అక్కడికి వినకప్పుడు భర్తే ఆమెను వివస్త్రగా చేసి ఆమెను ఈలోకాన్ని మరచేలట్టు చేయాలి. పురుషునికున్నటువంటి కోరికలే స్త్రీకి వుంటవి.

కానీ ఆమె బయట పెట్టదు. కానీ ఆమె ముఖంలో, చూపులో, కదలికల్లో కనిపెట్టవచ్చు. అలా కనిపెట్టినడు చుకునేవారి సంసారం ఒక పూవు రెండు కాయలు. జవాబును రెండుమూడుసార్లు చదివాడు పాండయ్య. తన భార్య రాధ కళ్ళల్లో కదిలింది. తనూ తన భార్యతో యిదే కోరిక కోరాలి. తనతో సహకరించవల్సిందిగా నచ్చచెప్పాలి. ఎప్పుడు అంతగా తాను ఆమెతో మాట్లాడ లేదు. ఏదో యాంత్రికంగా నడుస్తుంది సంసారం. కానీ ఈరోజునుండి అలా కాదు. కొంత మార్పు రావాలి.

అసలు ఈ విషయాన్ని తాను మొదలుపెడితే తనను అవహేళన చేయదు గదా? అలా చేస్తే వొళ్ళు శుద్ధికాదు. మళ్ళీ ఈ అహంకారం ఆగదు. ఇలాంటి అహంకారంతోనే ఇన్నాళ్ళా తన భార్యతో మనసు విప్పి మాట్లాడలేక పోతున్నాడు. ఆమెతో సన్నిహితంగా వుండలేక పోతున్నాడు. రాత్రి అడక్కముందే ముద్దాడిన కాబరేట్ గుర్తొచ్చింది. ఆ ముద్దులో ఎంత ఆనందం! మరి ఇంట్లో భార్య ముద్దు పెట్టుకోదేం? అంతేకాదు తాను ముద్దు పెట్టుకున్నట్టు గుర్తులేదు. పెండ్లైన కొత్తలో ఓసారి యింట్లో ఎవరు లేనిది చూసి తాను తన భార్య బుగ్గను కొరికినప్పుడు "ఛీ ఎంత మొరటోడివి" అన్నమాటలు యింకా గుర్తున్నవి.

ఆనాటి నుండి ఆమెను మరెప్పుడు అలా వెయ్య లేదు. మరి ఈరోజు గుడ్డలిప్పుతుంటే ఏమంటుందో పోగానే ముందు ముద్దు పెట్టుకోవాలి, ఆ తర్వాత...కండ క్టర్ బెల్ కొట్టాడు.

బస్సు ఆగింది. పాండయ్య దిగి ఊరితోవ నడిచి యిల్లు చేరేసరికి మిట్ట మధ్యాహ్నం అయింది. నాయన గారు బాయిదగ్గరున్నట్టుంది. అందుకే ముందున్న పెద్ద దర్వాజ తలుపులు దగ్గరకేసి వున్నవి. తలుపులను నెట్టు కొని యింట్లోకెళ్ళి చూస్తే చడీ చప్పుడు లేదు. క్యాష్ బ్యాగ్‌ను అలమారలో పెట్టి తాళం వేసుకుని వంటగది వైపు చూశాడు. పాలదాడిలో పాలు కాగుతున్న ట్టున్నవి.

మెల్లగా యింటి వెనక పెరట్లోకెళ్ళి చూశాడు. మూలకున్న జాలరిలో తడికల చాటున గుమ్మరించుకుం టున్న చప్పుడు. ఆమె వొళ్ళు రాసుకుంటున్నట్లుంది. గాజుల చప్పుడు వినిపిస్తుంది. అందువల్ల తన రాకను గమనించినట్టు లేదు. బావి మీదున్న గంగాళంలోని నీళ్ళతో తాను కాళ్ళు కడుక్కున్నప్పుడు అయిన శబ్దానికి "ఎవరు" అంటూ తడిక మీదున్న చీరెను లాక్కొని తన ఒంటిమీద కప్పుకుంది. "ఆ! నేనే" అన్నాడు పాండయ్య.

భర్త వొచ్చినది గమనించిన రాధ గబగబ పొడి బట్టను చుట్టుకొని యింట్లోకి వొస్తూ భర్తను చూసి మరీ బిగపట్టుకుని నడుస్తూ "ఎప్పుడొచ్చారు"

"ఇప్పుడే నాయన బావి దగ్గరున్నాడా" అంటూ అడుగుతూ ఆమె పాదాల ముద్రల తడి గుర్తుల్లో అడుగేస్తూ నడుస్తున్నాడు.

"ఆ!" తలవెంట్రుకల తడి నార పెట్టుకుంటూ.

పాండయ్యకు భార్య ఈరోజు చాలా అందంగా కనిపిస్తూవుంది. ఇంతకు ముందు లేని ఆకర్షణ ఆమె నిలువెత్తున కదలాడుతూంది. ఇన్ని రోజులు తాను నిర్లక్ష్యం చేసినందుకు తాను ఎంతో బాధపడ్డాడు.

"గోదానం చేయించావా?"

"ఆ" వెంట్రుకల చివర ముడేస్తూ తన భర్తవైపు చూస్తూ అంది.

తన భర్త అంత తీరికగా తనతో మాట్లాడుతున్నం దులకు ఓ నవ్వుతెర పెదాలమీద కదిలింది.

"వెనక దిడ్డి దర్వాజ గొళ్ళెం పెట్టివుంది కదూ?"

"పెట్టేవుంది ఎందుకు" చీరె సింగులు పోసు కుంటూ జాకెట్ వేసుకోవడానికి తన గదిలోకి వెళుతూ అంది.

"పెద్ద దర్వాజ గొళ్ళెం నేను లోపలికి వొచ్చేటప్పుడే పెట్టొచ్చిన" ఆమెను వెంబడిస్తూ

ఏదో కొత్తదనం చోటుచేసుకున్నట్టనిపిస్తే వెనక్కు చూసింది రాధ. ఆయన తన వెంటనే వస్తున్నది చూసి తనలో తానే తియ్యగా నవ్వుకుంది.

8

"రాధమ్మగారు-ఓ రాధమ్మగారు" అంటూ తల్పును తోసుకుంటు, భుజానికి తగిలించుకున్న మూటను సర్దుకుంటూ వరండాలోకి వచ్చి నిల్చుంది చాకలి మంగమ్మ. ఎంకంత ఇంట్లో ఒక్కటే. ఎట్లుం టదో ఏమో అనుకుంటూ మూటను పక్కనే వున్న బల్లపీట మీదుంచుతూ మళ్ళీ పిలిచింది.

"ఆ వొస్తున్న-" అంటూ కొంగుకు చేతులను తుడుచుకుంటు వొంటింటిలో నుంచి వరండాలోకి వచ్చింది రాధమ్మ.

"బట్టలు తెచ్చానమ్మా జెర సూసుకుంటే నేను పోత యియ్యాల పొయ్యిగూడ రాజెయ్యలేదు. తమరే మన్న పెడితే తిండి లేకుంటే ఎండిల్లా" అంటూ మూట విప్పి శాల్తీల సరిగ పేర్చి చూపిస్తుంది.

"ఎవకట పొదు పెట్టే వుతికేది. ఇప్పుడు పబ్బు లాయే నెరి మీ ఇంటి బట్టలంటే మాకు మా భయం. తమరు ఇస్త్రీ కిచ్చిన చీర చూసిండ్రా. నన్ను ఆనేరుతల్లీ మీ దగ్గర అయినట్టుంది అంటు పట్టు చీరను విప్పి చూపించింది.

"ఏమైందే"

"ఏం కాలేదు జెర పోగులు లేసినయి"

"నిజంగానా" అంటూ పరిశీలనగా చూసింది. అవును పయిట కొంగుకు కొంచం పక్క అన్ని పోగులు లేసి వున్నవి.

రాధకు ఒక్కసారే ఏదో జ్ఞాపక మొచ్చింది. చిరు చెమటలు చిమ్మినవి. అతి కష్టంగా జ్ఞాపకాల్ని అణుచు కుంది.

"ఇలా ఇవ్వు. నేను జాతరకు పోయినప్పుడు స్నానం చేసి ఏనుగు మీద ఆరేసిన. తీసేటప్పుడు కంపకు తగిలినట్టుంది" అంటూ మడత చేసి మిగతా బట్టల్లో కలిపేసింది.

చాకలి మంగమ్మకు ఎందుకో నవ్వు వొస్తుంది. పట్టు చీరెతో స్నానం చేయడం ఏమిటి! దాన్ని ఏనుగు మీద ఆరెయ్యడం ఏమిటి? ఎటు అర్థం గాక, ఏదో అర్థం అయినట్టు చూస్తు ముసి ముసిగ నవ్వింది.

"ఏమే మంగి నవ్వుతున్నావ్"

"ఆ ఏం లేదు దొరసాని వాకేదో మతికొచ్చి నవ్వుతున్న"

"ఏం మతికొచ్చింది"

"ఆ నేను గూడ పిల్లల కోసం అని దేవుని దగ్గర్కి, అదీ మీరు పోయిన కాడికి పోయి వుంటి" ఏవో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు.

"మరి నీకు పోతేనే అయిండ్రా?"

అవును అన్నట్టు తల వూపుతూ పెదవులను బిగపట్టి వొదిలింది.

"అంటే"

"అంటేందా దొరసాని. ఇగ అక్కడికి పోతే అయినట్టే లెక్కా?"

"ఇంకెక్కడికన్నా పోయినవా?"

"మంగమ్మ కెందుకో సిగ్గు ముంచుకొచ్చినట్టై దొరసాని కళ్ళలోకి చూడలేక తన చేతి గాజులను కదిలిస్తూ పదేండ్ల కింద తాను జాతరకు పోయింది గుర్తుకు తెచ్చుకోసాగింది.

"ఏమోనే మామగారు వెళ్ళి దీపారాధన చేసి రమ్మంటే చేసొచ్చిన కానీ, కాకపోతే మన చేతిలో ఏముందే"

మంగమ్మ మళ్ళీ నవ్వి "అంతా దేవుని చేతిలోనే. వుందంటారా"

"కాకపోతే"

"మనుషుల చేతిలో ఏమి లేదా?"

ఈసారి రాధమ్మ మౌనంగా చూస్తు నిలుచుంది.

"గాలికి దీపం పెట్టి దేవుడో అంటే ఏం లాభం దొరసాని మనిషికి పిల్లలు అయ్యే పాలు వుండాలే గానీ. మొగోని లోపల యిత్తనం వుండాలే గానీ దేవుని దగ్గరకి పోవాలనా"

"మరి నీ వెందుకు పోయిననే"

"మా వోనికి కారని నాకు తెల్సు"

"ఆ రోజుల్లో నీ కెట్ల తెలిసిందే"

"ఎందుకు తెలవదు ఐదేండ్లు కాపురం చేసినా పూవు లేదు పిందే లేదు"

"అయితే మరి ఇప్పుడెట్లా అయిరి"

"అయిండ్రు అంటే!"

రాధమ్మ ఎటు అర్థం కానట్టు అనిపిస్తే దాన్నే ఆలోచిస్తు వెళ్ళి బట్టల మూట పక్కమ్మట్టే కూర్చుంటు-

"దేవుని దగ్గరకు పోతే పిల్లలైతరా మనిషికి యిత్తనం వుండాలంటివి మా వోనికి లేదంటివి మరెట్ల కంటివి"

ఈసారి మంగమ్మ పడి పడి నవ్వింది. నవ్వి నవ్వి కళ్ళల్లో తిరిగిన నీరును చేతి వేళ్ళతో తుడ్చుకుంటూ "అంతా మాయ దొరసాని. మనిషి బతుకే మాయ, ఈ సంసారం మాయ, ఈ పిల్లలు మాయ"

అర్థం కానట్టు చూసింది రాధమ్మ.

"అవును దొరసాని ఆడదాని బతుకు అరటి ఆకు లాంటిది. అందుకే కొన్ని చెప్పేయి వుంటయి కొన్ని చెప్పనివి వుంటయి" అంటు పక్కనే వున్న మొగరానికి ఆనుకుంటు రాధమ్మ కళ్ళల్లోకి చూసింది. రాధమ్మ ఎంతో ఆసక్తిగా వింటూ మంగమ్మనే చూస్తుంది.

"మీరెవరికి చెప్పనంటే చెపుతా" అంటు బయటి దర్వాజా వైపు ఓసారి చూసి మళ్ళీ రాధ వైపు చూస్తు నిలుచుంది.

"చీ, నేనెందుకు చెపుతానే, అయినా నేను ఎవరి దగ్గర్కి పోతనని"

"నా మొగనికి తెలిస్తే యిగ నా సంసారం-"

"నాకు సంసారానికొచ్చిన ఐదారేండ్ల దాక పిల్లలు కాలేదు. ఒకనాడు మా మేనత్త ఒచ్చి ఒరే పెంటయ్య పిల్లను నా ఎంట తోలియ్యరా! తిరునాళ్ళకు తీసుకెళ్ళి దేవునికి దీపారాధన చేయించి తోలుకొస్త అట్టనన్న దానికి ఓ కాయ కాస్తదేమో" అంది.

"ఆయన సరేనన్నడు. కానీ తను రాలేదు. తిరువాలకు పోయి పూజ చేయించి, కొబ్బరి కాయలు కొట్టిచ్చి, అంత చేసినంక పొద్దుగూకే యాళ్లకు మా అత్త కొడుకు, మా బావ గూడ తిరువాలకు వచ్చిండు. నాకు గాజులు, మట్టేలు ఆయనే పెట్టిచ్చిండు. ఆ రాత్రి అక్కడే గుట్ట మీదనే బండల మీద పండుకున్నాము.

మా అత్త బాగా గుర్రు కొడుతూ నిద్ర పోయింది. ఇక ఏం చెప్పను. మజ్య రాతిరి కాడ మా బావ "చెప్పడం ఆపి-సిగ్గు ముంచుక రాగ బొటన వేలితో నేలను రాస్తు, ఆ రాస్తున్నప్పుడు పడుతున్న గీతలనే చూస్తు వుంది. ఎంతో శ్రద్ధగా వింటన్న రాధమ్మ

"ఆ మీ బావ" అంటు కదిలించింది.

"మా బావ నన్ను" అంటు ఆమె కళ్ళల్లోకి చూసింది. ఆ చూపులో తనను ఏమనుకుంటుందో అన్న భావం కదిలింది.

"ఏమ్న"

"నన్ను, నన్ను-ఏమో చేసిండు"

"అట్ల చేస్తుంటే నీవేమనలేదా?"

"ఏమంట ఏమనాలని పియ్యలేదు. మీద ఒరిగినోన్ని నూకేద్దామనుకుంటుండగానే పూర్తిగా నన్ను కదలకుండా చేసిండు. ఆ తర్వాత నూకేసినా ఏం లాభం" అంటు చెప్పడం ఆగింది.

రాధ మాత్రం కదలకుండా కూర్చుంది. కానీ ఆమె మనస్సు ఆ తిరువాళ్ళలో బండల మీద తిరుగుతోంది. ఫలానా బండ మీద కావొచ్చు. ఫలానా మాదిరిగా వాళ్ళు- అన్న దృశ్యాలు ఆమెలో మెదలుతున్నవి. ఆ తిరువాళ్ళు ఆ వాతావరణం గుర్తుకు రాగానే ఆమెలో ఏదో ఏదో ఓ అలలా ఓ దృశ్యం కదిలింది.

"ఇక అప్పడే నెల తప్పిన. మా పెద్దోడు పుట్టిండు. ఆ తిరువాలకు పోతే పుట్టిండు కాబట్టే ఆ దేవుని పేరే పెట్టిండు మా ఆయన"

ఈసారి రాధ నవ్వింది.

"ఏటేటా ఆ తిరువాలకు పొయ్యేదాన్ని ఈ ఏడే పోలేదు"

"పోయినప్పుడల్లా మీ బావ-"

ఈసారి మంగమ్మ చప్పుడు చెయ్యలేదు నవ్విందంతే.

"అంటే తిరువాళ్ళలో యిట్ల జరుగుద్దన్నమాట. అందుకేనా నా చీర కొంగు సోగులు లేసినయి అన్నవ్. నీకున్నట్టు నాకో బావుండనుకున్నావా ఏంది ముండా?" అంటూ లేసి ఇంట్లోకి నడుస్తు వుంటే "అంత మాట అంటవా దొరసాని అదే మా దొరకేమయింది ఆయనకు పిల్ల లెందుకు కారు-అయితరు"

"ఏమైతరో ఏమో"

"ఇప్పుడు డాక్టర్లు చెపుతారట కదమ్మా పిల్లలైతందుకు మందులు యిస్తరట"

"చూద్దాంచూద్దాం యింకో ఏడు పోనీ-"

"తెండమ్మగారు యింత అన్నం యింత పచ్చడ" అంటూ తాను వెంట తెచ్చుకున్న గుల్లలో సద్ది గుడ్డను సరి చేసుకుంది.



రాధమ్మ వంటింట్లోకి వెళ్ళి అన్నం పచ్చడ తెచ్చి మంగమ్మ గుల్లలోని గుడ్డలో వేసింది.

ఖాలీ గిన్నెలను చేత పట్టుకొని ఎందుకో మంగమ్మను చూస్తు నవ్వసాగింది.

"ఏం దొరసాని అట్ల నవ్వుతవు చెప్పకుంటేనేమో చెప్పే చెప్పే అంటిరి. చెప్పినంక నేమో నవ్వితిరి. ఎట్ల?"

"నీ సంగతి చెప్పినందుకు కాదే నేను నవ్వేది. మనిషి ఇత్తనం లేక పూకనే ఎట్ల పుడతారన్నందుకు" అంటూ ఇంట్లోకి నడిచింది.

తామా నవ్వుకుంటూ మంగమ్మ బయటకి నడిచింది.

9

బావిగడ్డ మీద రావి చెట్టు కింద నులక మంచం మీద కూర్చున్నాడు సీతయ్య పటేలు. అప్పటి వరకు పీల్చిన చుట్టను మంచం కాలుకు నత్తి చల్లారుపుతూ "మీరే చెప్పండి ఎంతి న్యమంటరో" అంటు ఎదురుగా నిలుచున్న గుంపు వైపు చూసాడు. దాదాపు పాతిక మంది ఆడవాళ్ళు కొడవళ్ళను చేత పట్టుకొని నిలుచున్నారు.

"ఇయ్యాల ఒక్కనాడే కోస్తున్నామా ఏట మీ పొలం మండే మొదలైద్ది కూలీ తమరే-" మారెమ్మ కొడవలి పదును వేలితో తాకి చూస్తు. మారెమ్మ అటు ముసలిది కాదు, ఇటు వయస్సుది కాదు తన కంటే పెద్ద వయస్సు వాళ్ళు తమకు మాట్లాడరాదని కూళ్ళ దగ్గర గుత్త పెట్టుకునే దగ్గర మారెమ్మనే మాట్లాడమంటూ వుంటారు. ఆమె ఎంతకు మాట్లాడితే అంతకు చప్పుడు చేయకుండా అందరూ పనికి వంగవల్సిందే. ఆమె కుదిరిచ్చే ఒప్పందంలో నిజాయితి వుంటుం దని తన వాళ్ళకే కాదు వూళ్ళో వాళ్ళకూ తెలుసు.

మారెమ్మ కూడా చాలా తెలివిగా మాట్లాడుతుద్దీ. ఆమె ఆ వూరు ఆడ పడుచు కాదు. కన్యగ వొచ్చిన ఏ యింటి కోడలూ కాదు. మధ్యన వచ్చిన మారు మనువు. అయినా ఎవ్వరు ఆమెను అలా చూడరు. కారణం ఆమెకున్న సహజ తెలివి తేటలే!

"తలా ఎనిమిది శేర్లు ఏస్తపాండ్రి" అన్నాడు సీతయ్య పటేలు.

ఎనిమిది శేర్లు ఎండ పోస్తే ఎన్నైతవి. వాటిని దంచితే ఎన్నైతవి" అంది మారెమ్మ.

"పోయినేడు అంతే ఇచ్చినట్టు గుర్తు"

"పోయినేడు కూళ్లేందుకాయే గుత్తకు కొస్తిమి"

"అయితే ఇప్పుడు గుత్తకే తీసుకొండ్రే"

"ఏదో ఓటి తొందరగా తేల్చండి కోతకు వొంగొచ్చు పొద్దెక్కి పోతనే వుంది. అన్నట్లు మిగతా ఆడవాళ్ళందరూ పటేలు వైపు మారెమ్మ వైపు చూస్తున్నారు.

"మూడు పటేలు-కోసి, కట్టి, పట్టి యిస్తం. ఎకరమొకంటికి పుట్టడొడ్లు యియ్యండ్రి" మారెమ్మ అనగానే అంటే అన్నట్టు అందరూ వొకరిని వొకరు చూసుకున్నారు.

"ఎకరానికి నాకెన్ని పుట్లు అవుతాయని మీకు పుట్టెడియ్యాలి. అంటే మొత్తం పదెకరాల పొలానికి పది పుట్లు కావాలి ఒహ్"

"కూళ్లే అయితే ఇంకా ఎక్కువ అవుతవి లెక్క చేసుకొండ్రి" అంది మారెమ్మ. సీతయ్య పటేలు ఆలోచనలో పడ్డాడు. వ్యవసాయం ఎంత నష్టాకొచ్చిందో కళ్ళ ముందు తిరగసాగింది.

"పదడు పటేలా"

"ఏం పదడు వెనకట ఈ కూళ్ళున్నయా రాజమ్మ" అంటూ ముసలి రాజమ్మ వైపు చూశాడు.

"అప్పుడు పావుశేరు అమ్మితే యింట్లోకి కావలసిన నన్ని ఎచ్చాలు వొచ్చేది మరి యిప్పుడు? మూడు సేర్లు వడ్లకు వోసేరొచ్చేది యిప్పుడు!

సెరొడ్లు అమ్మితే రూపాయి. రూపాయికేమొస్తదో చెప్పండ్రి. తమరికి తెలియనిది ఏముంది. మరో ముసలి స్త్రీ.

"అయినా అప్పుడు ఇంత పంటెక్కడిది. ఎకరానికి పుట్టి పండుం అయితే మహా ఎక్కువ" మరో స్త్రీ.

"కూలి గింజల కోసం కొసిజ్ చేయకండ్రి. రాళ్ళ వానొచ్చేటట్టుంది. కోసి పాతం చేసి యిల్లు చేరుస్తం" మారెమ్మ.

వాళ్ళు వాన అనేసరికి సీతయ్యకు అంతకు ముందేడు జరిగిన సంఘటన గుర్తొచ్చింది. పుత్తగ నోటి కాడి కొచ్చిన పంట రాళ్ళ వర్షం కురిసి సర్వనాశనమై పోయి చివరికి గడ్డి గూడ మురిగి పోయి ఏదీ చేతికి రాకుండా పోయింది. అది గుర్తొచ్చేసరికి ఒక్కసారి ఒళ్ళు జలదరించింది.

"మంచిది పొండ్రే తొందరగా కానీయండ్రి నాలుగైదు రోజుల్లో పూర్తి పోగై యిల్లు చేరాలి"

"గుత్తకు తీసుకున్నంక కూసుంటాం దొర. నూస్తనే

వుంటరు గద-" అంటూ తన వాళ్ళ వైపు మళ్ళీ యింటుం(డా పటేలు ఏమంటున్నడో జ(రా రెక్కలా డిచ్చి పని చెయ్యాలే అంటూ అందర్ని లెక్క పెట్టుకొం టూనే అందర్ని పొలంలోకి నడవ మంటూ సైగ చేసింది. అందరూ ఆమె సైగను పాటిస్తు' గోసులు పోసుకుంటు మళ్ళల్లోకెళ్ళి కోతకు వంగారు.

పొలం కోస్తున్న ఆడవాళ్ళను చూస్తున్న సీతయ్య పటేలుకు గత కాలం కళ్ళ ముందు తిరగసాగింది. తన వయస్సులో వరి కోతలప్పుడు వొరం మీద నిలుచొని వరికోసే జనంతో పరాచికాలు ఆడుకుంటూ వరి కోయించేది.

అప్పుడు ఓ మూడెకరాలు పెడితే మహా ఎక్కువ. మానెడు కూలీ అప్పుడు ఆడవాళ్ళతో పాటే మగవాళ్ళు కూడా వరి కోసేది. మగవాళ్ళకు మూడు తువ్వలు- ఇప్పుడు మగవాళ్ళేరి? అందరూ బొంబాయికో, దుబాయ్‌కో పోయి చేరిం(డు. ఆడవాళ్ళేమో మొగుళ్ళు పంపే డబ్బును తినుకుంటు కూలీ నాలీని మానేస్తున్నారు. 'ఇలా అయితే ఒహ్!'- ఆ రోజుల్లో జనం ఊరు ఊరంతా తరిలొస్తే ఆపేది కష్టం వుండే ఎంత మార్పు? కాలం యిక మునుముందు ఏం కానుందో అనుకుంటూ కోసే జనం వైపు చూస్తూ కూర్చున్నాడు.

మంచెంబులో మజ్జిగ తీసుకొని కోడలు రాధ



అక్కడికి వొచ్చి నిలుచుంది.

"ఎమ్మా నీ వొచ్చానవు, వాడు ఒచ్చేటప్పుడు పట్టుక రాలేకపోయిండా?"

"ఆయనగారు భా సంచులను సరి చేయిస్తున్నాడు మామయ్య"

"అట్లనే ఆ గరిసెని, గుమ్మాలను దులిపించవ ల్సింది"

"వాటిని నిన్ననే చేయించాం" అంటూ నిలుచున్న కోడలి వైపు చూశాడు. ఆమె వరి కోస్తున్న ఆడవాళ్ళ వైపు చూస్తోంది. బంతి పూవులాంటి తన కోడలుకు ఇంతవరకు పిల్లా జెల్లా కానందుకు ఎంతో బాధ పడి పోతూ, తన వంశం ఇంతటితో ఆగుతుందా! లేదు లేదు భగవంతుడు తప్పక తనింట్లో పసిపాపల బోసినవ్వులు వినిపిస్తాడు- -అంటూ ఓ దీర్ఘమైన శ్వాస వదిలాడు. వరి కోస్తున్న జనం ఒక్కసారే నిలుచొని బావిగడ్డ వైపు చూస్తున్నారు. మారెమ్మ మా(తం రాధను రమ్మని సైగ చేస్తూ చేయి వూపుతోంది. అందరూ రమ్మన్న ట్లుగా యిటువైపే చూస్తున్నారు.

అది గమనించిన మామగారు "పోయిరా పో-అల్లం' దరూ చూడటానికి పిలుస్తున్నారు."

బావి గడ్డ దిగి, కాలువ దాటి, వొరి కోస్తున్న మడి వొరం మీద నిలుచుంది.

"ఏం రాధమ్మగారు. అక్కన్నించే పోతున్నావు. ఇందాక వొచ్చేది లేదా?"

"నేనూ వొద్దాం అనుకుంటునే వున్నా. ఇంతలోనే పిలిచారు" పంటచేను వున్నంత లెక్కన తన దృష్టిని పోనిస్తూ అంది.

అందరూ కోతనాపి రాధను, ఆమె పట్టుకున్న



వీరను, పెట్టుకున్న గాజుల్ని చూస్తున్నారు. ఆమె ఒంటి రాయి ముక్కు పుడక మీద పడ్డ సూర్య కిరణాలు తళుక్కుమని వెలుతురులో కలిసిపోతున్నవి.

"దేవునికి దీపారాధన చేసి వొచ్చినవట కద. తప్పక కొడుకు పుడతాడు" అంటూ ఓ చేతిలో కొడవలి, మరొక చేత వొరికర్రలను పట్టుకొని నిల్చున్న మారెమ్మ రాధమ్మ ముఖంలోకి చూస్తూ అంది.

రాధమ్మ మారెమ్మ వైపు చూస్తు, సిగ్గు పడి నవ్వుతోంది. మారెమ్మను చూడగానే తాను దేవాలయం గోడకు చూసిన శిల్పం గుర్తొచ్చింది. ఆ శిల్పం అచ్చం ఈమె లాగుంది. బలిష్టమైన శరీరం, సన్నని నడుముకు గుండ్రని పిరుదలు, ఎత్తైన రొమ్ములు, వాటి లావును కొలుస్తున్నట్టుగా ఆమెను కౌగలించుకున్న మొగవాడి చెయ్యి, మరొక చెయ్యి ఆమె లోతైన బొడ్డు కింద భాగాన్ని, ఆరమోడ్పు కనులతో ఆమె అతని కౌగిలిలో ఒదిగి, అతని విశాలమైన ఎదపై తలవుంచి, అతని పెదాలకు తన పెదాలనుఆనించి, వొకరి తొడలకు మరొకరి తొడలు అతుక్కుపోయి- అబ్బా అసలు ఆ శిల్పాన్ని ఆ దేవాలయం గోడకు ఎందుకు చెక్కారో అనుకుంటూ నిలుచున్న రాధమ్మ మారెమ్మ మాటలతో ఈ లోకంలో కొచ్చింది.

"కొయ్యండి, కొయ్యండి ఎండెక్కిపోతుంది!" అంటూ వొంగినప్పుడు జ్ఞాపకాలు చెదిరిపోయినవి.

10

ఆ రాత్రి ఆ వూరు నిద్రపోలేదు. ఆ రాత్రేకాదు అంతకు ముందు మూడు రోజుల నుంచి గూడా సరిగా ఎవరికి నిద్రలు లేవు. జనం అంతా ఒకటే తాగుడు. ఆ ఊరిలో వొడిసినకల్లంతా తాగారు. ఊరికొచ్చిన సారంతా తాగారు. ఆడవాళ్ళు తాగారు. పిల్లలకు తాగించారు. తాగి అందరూభయాన్ని మరిచే ప్రయత్నంచేస్తున్నారు. తాగినప్పటి మత్తుకునుకు తప్ప ఎవ్వర్కి నిద్రరావడం లేదు. పెద్దల ముఖంలో భయం, పిల్లల కళ్లల్లో భయం.

తెల్లవారంగ ఆ ఊరు, వాడల్లోని కాస్త విశాలంగా వున్న స్థలాల్లో గుమిగూడి, ఒకే ఆలోచన, ఒకటే చర్చ అదే భయం గూర్చి.

నడివయస్సు దాటిన వాళ్లు చుట్టలు ముట్టించుకొని ఒక్కొక్కరు సీతయ్యపటేలు ఇంటి వాకిట్లో గుమిగూడుతున్నారు. అంతకుముందే సీతయ్య పటేలు తెల్లవారు జామున మరికొంత మంది ఇంటి చుట్టుప్రక్కల వాళ్లనులేపి తన పందిట్లో ఓ కుంపటి వెలిగించి కూర్చున్నారు, అందరి తలల్లో అదే ఆలోచన అందరి గుండెల్లోను దాని గూర్చిన గుబులే!

ఇంతకు ముందు రోజులలో ఇలాంటి దెప్పుడైనా పడి వుండొచ్చునా అంటూ అడుగుతూ సీతయ్య పటేలు వైపు చూశాడు గొండ్ల మల్లయ్య.

"ఏదోమే, నా ఎరుకల ఇదే - నేను చూడలేదు. వినలేదు"

"అంటే ఈ పడేది ఎందన్నట్టుసుక్కజారిపడతదా! మొగులు ఇరిగి పడతదా!! లేకుంటే సూర్యుడు నిమన్న నిప్పులు రాల్చతడా? ఆఖర్కి ఏది పడదన్నట్టు? అది పడంగానే ఆమెడల కొర్దీ మసి అయిపోద్దిలే?" అంటూ అడిగాడు గ్రామ మస్కూరి శివలింగం. శివలింగం రాత్రనకా, పగలనకా ఊళ్లో తిరుగుతూనే వుంటాడు. అతని చేతికర్రకు బరిసె బిగిచ్చి వుంటుంది. అది వున్నందుకు అతన్నిఎవరు ఏమీఅనరు. అది వున్నందుకు అతను తన చేతిలో ఆయుధం వుంది అని తృప్తిగా నిర్భయంగా తిరుగుతాడు.

అందరు ఆలోచనల్లో మునిగివున్నారు. ఎవ్వరు వినిపించుకునేటట్టులేరు. అప్పుడే ఇంట్లో నుంచి వొస్తున్న పాండయ్య తండ్రికి కొంచెం దూరంగా అర్గుమీద కూర్చుంటు శివలింగం మాటలు విన్నట్టుంది జవాబుగ "అది సుక్క పడడంకాదు. అది భూమి మీదినుంచి మన మనుషులు పంపిన ఓ ప్రయోగశాల, దాన్ని స్కైలాబ్ అంటారు. అనుకున్న పనులు అయినాక అది అసలు సముద్రంలోనే దిగేటట్టు ఏర్పాటు చేశారట. కాని మరి ఏం జరిగిందో ఏమో అది సముద్రం మీద దిగక వూర్లమీద పడతదని అంటున్నారు" అన్నాడు.

"ఏదో బిసతప్పినట్టుంది. మన ప్రాణాలు తీస్తుంది" అంటూ ఓ బరువైన శ్వాస తీశాడు మల్లయ్య.

"ఈ నాలుగైదు రోజుల నుంచి ఊరంతా తిరిగి చూస్తున్నా ఎవరి మొఖాల మీదగింత కళలేదు. నెరీ నిన్నటి నుంచి అందరి మొఖాల మీద సావుకళ కనిపిస్తుంది" అంటు తలను మొకాళ్ల మీద ఆనించి భయంగా బాధగా శ్వాస ఒదిలాడు మస్కూరిశివలింగం. ఈ రోజెందుకో శివలింగం మీసాలు వాడిపోయిన కొతిమీరలా వున్నాయి. వాటిని మెలేసి ఏడిచే చంటిపిల్లల నోరు మూయించే వాడు. బడికి పోనని ఏడిచే వాళ్లను క్లాసుల్లోకి వెళ్ళే వరకు వురికిచ్చేవాడు. దానికి ఫలితం వాళ్ల తల్లి తండ్రుల నుంచి ఇంత పొగాకు లేదా బీడి.

"ఎన్నడైనా చావుతప్పదు. అదిగాక ఒకరు చస్తె ఒకరు బతికుంటే వున్నోళ్లకు బాధ. అందరం చస్తునే వున్నాం. కాబట్టిఎవరికి ఏబాధ వుండొద్దుభయపడొద్దు" అన్నాడు సీతయ్య పటేలు.

"భయపడి చేసేదేముంది" మల్లయ్య.

"అందుకే నిన్నటి నుంచే జనం ఒకటే తిండి! ఒకటే తాగుడు? ఈయాల్ల పొద్దూకే వరకు వూళ్ళో ఒక్క కోడిమిగలదు" శివలింగం.

"కోళ్లేంది - యాటలు! ఎన్ని తెగుతున్నాయి అనుకుంటుండ్రు" మల్లయ్య

"కల్లు, సారా, చాలకబీరు, బ్రాంది, విస్కీ తెచ్చుకుని తాగుతున్నారు" అంటూ పాండయ్య తండ్రి వైపు చూశాడు. తాను ఇప్పుడు కూడ తాగే వున్నాడు. అందుకే ఎవరుపసిగట్టకుండా దూరంగా కూర్చున్నాడు.

ఏదో కాస్త తీసుకుంటే ధైర్యంగా వుండొచ్చు అని, ఈ బతికిన రెండ్రోజులైన తిని తాగాలని అందరూ "సీతయ్య పటేలు మాట పూర్తికాకముందే - ఆ చావు పండగ చేసుకుంటుండ్రు అంటు శివలింగం తన జేబులోని సారా సీసాను తడిమిచూసుకున్నాడు. సీతయ్య పటేలు కూర్చున్న అరుగు పక్కనే వాళ్ల పెంపుడు కుక్క ముందరి కాళ్లను చాచి వాటిమీద తలను ఆనించి అప్పుడప్పుడు అదోమాదిరిగా కలతగా కుదులుతూ ఆయాసంగా గొనుగుతూ అందరి మొఖాలను చదువు



తున్నట్టుగ పడుకుని మూస్తుంది. దాని మూపులో మాత్రం ఏదో బెదురు వుంది. అదీ మనుషుల భయాన్ని పసిగట్టినట్టుంది. అది ఆందోళన పడుతుంది అక్కడికి కొర్ది దూరాన వున్న కంప చెట్టు మొదట మరొక బక్క చిక్కిన కుక్క పడుకుని వుంది. మధ్య మధ్య అవి ఒక దానిని మరొకటి మాసుకుంటు కుయ్, [illegible]య్, మని మూల్గినట్టుగ శబ్దం చేస్తున్నవి.

పూర్తిగా తెల్లవారి తూర్పున సూర్యుడు భూమి మీద నుంచి ఆకాశానికి ఎక్కి వొస్తున్నాడు. రంగడు చిన్న బిందెనిండా పాలు [illegible]సుని రాధమ్మ గార్ని పిలుస్తు ఇంట్లోకి వెళ్లాడు. అంత వరకు అక్కడ కూర్చున్న వాళ్ళు లేచి చావిడి వైపు నడిచారు.

ఊకి పల్లడంఆపి ఆడవాళ్ల గుసగుసలుగా మాట్లాడు కుంటున్నారు. "అది నాశనం కాను సరిగా మన ఊర్లమీదవేపడతదట. అది పడ్డ చుట్టు పక్కల ఎన్నో ఆమడల దూరం మసి అయి గడ్డికూడ మొలవదట" అంది ఓ నడివయస్కురాలు. కుడిచేతిని కడుపుచుట్టూరా పెట్టి ఎడమ చెయ్యిని గదమకింద ఆనించి కళ్లల్లో, ముఖ కవలికల్లో భయాన్ని, ఆశ్చర్యాన్ని ప్రదర్శిస్తూ.

పశువులను అడవి వైపు ఒదిలి పసులకాడి పిల్లలు బజార్లో బీడీలు కాలుస్తు ఆనాడు రాబోయే చావు గురించే మాట్లాడుకుంటున్నారు. పసుల వెంట పేడ కోసం వెళ్లి తిరిగొస్తున్న ముదుసలి ఆడవాళ్లలో చేతుల్ల పేడతట్టలతో తిరిగొస్తున్న తొమ్మిది, పదేళ్ల ఆడపిల్లలు అవ్వల్ని అడుగుతున్నారు. అందరం ఈయాల్ల రాత్రి సస్తాంకదూ అంటూ కాలాన్ని మూపి చావుకు దగ్గరైన ముసలివాళ్లు సస్తే ఏంది అంటున్నారే కానీ అడిగే పిల్లల బంగారు బతుకుల గూర్చి ఆలోచించినట్టు కనిపించడం లేదు.

కొందరు ఆరోజు పశువులను, మేకలను అడవికి ఒదలడం మానేశారు. కోళ్లను గూటినుంచి వొదలడం లేదు. స్కైలాబ్ పడుద్దా లేదో మనుషులు చస్తారో లేదో కానీ ఆ రోజు మాత్రం తప్పకుండా ఆ కోళ్ల తలలు తెగడం ఖాయం. అందుకే వాటిని ఒదలకుండా గూళ్లల్లోనే కమ్మి వుంచారు. అక్కడెక్కడో వూరవతల కాలువ పక్కన ఓ పంది చావు అరుపు. బజార్లలో గాడిదలు మాత్రం ఒకదాన్ని మరొకటి తరుముకుంటు సరిగెత్తుతూ ఓండ్రు పెడుతూనే వున్నాయి. ఊరి మొదటి ఇంటి వెనుక రోడ్డు పక్కన వున్నపెంట కుప్పలో అప్పుడప్పుడే వస్తున్న తన కొమ్ములతో కుమ్మి పెంట దిబ్బను చిమ్మితే మన్నంటిన ముఖాన్ని లేత ఎండను పరచుతున్న సూర్యుని వైపువుంచి వాలిక చాచి నోరు తెరచి మునకొడుతుంది ఓ దున్న. ఆరోజంతా పూజలు చెయ్యాలి. సాకలు పెట్టాలి అని డప్పు చాటింపు చేశారు. కులాల వారిగా ఆ వూరి వాడలో వాళ్ల వాళ్ల దేవుళ్లకు పూజలు మొదలైనాయి. గొల్లలు మల్లన్న దేవునికి, కురుమలు బీరప్పదేవునికి, గౌండ్ల వాండ్లు కాటమయ్యకు, అరిజనులు ఎల్లమ్మ దేవతకు ఏటలను, కోళ్ళను కోస్తున్నారు. కల్లుకుండలను ఆర పోస్తున్నారు. ఊరంతా డప్పు చప్పుళ్లతో భాజా భజంత్రీలతో మారు మ్రోగిపోతుంది. ఒక్క ఆ వూరే కాదు. చుట్టు పక్క

పసి వెన్నెల

నఖచిత్రం: కాళీపట్నపు కృష్ణారావు, మురపాక

వూర్లలో కూడా అంతే భయం పండగ జరుగుతుంది. మనకున్న దేవతలందర్కి సీతయ్య పటేలు రామాలయం దగ్గర అర్చన చేయిస్తున్నాడు. పాండయ్య పూజారులకు కావలసిన పూజా సామాను సమకూర్చడంలో నిమగ్నమై వున్నాడు.

రాధమ్మ, పూజారి భార్య సావిత్రమ్మ ఇద్దరు గంధం తీస్తు కూర్చున్నారు. మైకులో పూజారి చదివే శ్లోకాలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

"మా వారు శ్లోకాలు చదివితే దేవుడు ప్రసన్నుడై వూరిని సుభిక్షంగా వుంచుతాడు" అంది రాధవైపు చూస్తు.

రాధమ్మ మాట్లాడలేదు. రాసిన గంధాన్ని గిన్నెలోకి ఎత్తుతూ వుంది. అసలు పూజారులంటేనే రాధమ్మకు వంటి మీద జెర్రులు పాకినట్టైతవి. పూజలు, వాళ్ళునడిపే తంతులు అన్నీ ఆమెకు ఓ వికారాన్ని పుట్టిస్తవి.

"ఈ వూరుఅంతో ఇంతో ఓ మాదిరిగాసురక్షితంగా వుందంటే మావారి పూజా ఫలమే" అంది సావిత్రమ్మ మూపుల్లో ఓ మాదిరి గర్వాన్ని విసురుతు.

రాధమ్మ ఓ మాదిరిగా మౌనంగా నవ్వింది.

"ఈ అరిష్టం రానున్నదన్ని మావారు ముందే కని పెట్టారు. వారం రోజుల క్రితమే మా మేనమామగారు కూడా వచ్చి పంచాంగం అవన్నీ చూసి అవుమ్మ్రర మీ వూర్ల మీదికి పెద్ద అరిష్టం రాబోతుంది అన్నారు మా వారితో. నేను అప్పుడే అనుకున్నా-"

"పంచాంగంలో ఈ స్కైలాబ్ పడనున్నదని వుందం టారా?" అంత వరకు మౌనంగా వున్న రాధమ్మ అంది.

"ఆ వుండదు. వుంటుంది. మా మావగారు ఈ వూరికి శాంతి చేకూర్చుటకు ఏదో మా వారికి మరి మరి చెప్పి వెళ్ళారు. ఆ రోజుపూజలు జరుగుతున్నాయి. మనిషి తాను బతకడంకోసం రాయిని పూజిస్తున్నాడు. పామును పూజిస్తున్నాడు. పందిని పూజిస్తున్నాడు. గాలిని పూజిస్తున్నాడు. నిప్పును పూజిస్తున్నాడు. నీటిని పూజి స్తున్నాడు. ఈ పూజలకు కారణం భయం. మనిషిలో భయం వున్నంత వరకు ఈ పూజలు తప్పవు.

"మీ తల్లిగారిదే వూరన్నారు" ఆ విషయంలో ఎక్కువగా మాట్లాడం ఇష్టంలే రాధ మాట మార్చింది.

"రాజమండ్రి" అంటు రాధ ముఖంలోకి చూస్తూ గంధపు చెక్కను సానకు రాయడం ఆపి అంది.

"పిల్లలెందరు"

ఆమె చప్పుడు చేయలేదు.



ముప్పై ఐదేళ్ల ప్రౌఢకి ఇంతవరకు పిల్లలు కానందుకు రాధకు కొంచెం ఆశ్చర్యం కలిగించింది. పెద్ద పెద్ద కనుగుడ్లు చుట్టూర కాటుకదిద్దిన కళ్లు ఇత్తడి కరిగించి పోత పోసిన బొమ్మలాంటి విగ్రహం. వొదులుగ ముడి వేసిన తలవెంట్రుకల కొనలు. రవికకు, చీరకట్టిన మధ్యన ఖాళీ స్థలాన్ని కానరాకుండా పరచుకున్నాయి.

"పంతులు గారు అదృష్టవంతులే" అంది రాధమ్మ ముసి ముసిగానవ్వుతు.

"ఎందుకు" అంటురాధకళ్లల్లోకి చూసింది పూజారి భార్య.

రాధమ్మ మళ్లీ చిలిపిగ నవ్వింది. సావిత్రమ్మలో అనుకోని సిగ్గు ఆవరించగ వక్షస్థలం మీది కొంగును సరిచేసుకుంది.

"మీది ఈ వూరేగదా! మీ వూరి పూజారి గారి మొదటి భార్యకు కూడా పిల్లలు కాలేదటగ" రాధ మాట్లాడలేదు.

"పిల్లలు కావడం గూడ స్త్రీకి ఓ వరం" అంది సావిత్రమ్మ.

"మీ పంతులు గారు రాబోయే అరిష్టాన్ని ఆపుతారు అన్నారు, మరి తనకు పిల్లలు..." అంటు మధ్యనే ఆపేసింది.

పూజారి భార్య మౌనంగానుదుటికి పట్టిన చెమటను ఎడమ భుజంమీదికొంగుతో అద్దుకుంది. అప్పుడెందుకో



ఆమె కళ్లల్లో కాంతి తగ్గి కనురెప్పలు కాస్తవాలినట్టు కనిపించాయి.

"చెట్టు వల్ల మరో చెట్టు పుట్టినట్టే, జంతువువల్ల మరో జంతువు పుట్టినట్టే, మనిషి వల్ల మరో మనిషి పుడతాడు గాని - మంత్రాలకు, పూజలకు పుట్టరను కుంట" అంది రాధ గంధం తీయడం ఆపి పూజారి భార్యవైపు చూస్తూ గంభీరంగా.

అంతవరకు తన భర్తను గూర్చి, భర్త చదివే శ్లోకాల గూర్చి, చేసే పూజల గూర్చి గొప్పగ చెప్పిన తాను ఏం మాట్లాడాలో తోచక "మీకూ పిల్లలు కాలేదటగ" తలవంచుకొని అంది.

అవును అన్నట్టు తలవూపింది రాధమ్మ.

"నేనుభారత భాగవతాలు చదివాను"

"నేను విన్నాను"

"ఈ పిల్లలు కాకపోవడం ఈనాటిసమస్యే మాత్రం కాదు. ఏనాటినుండో వొస్తుంది."

"అవును"

"పాండవుల పుట్టుక"

రాధ మాట్లాడలేదు.

"కుంతి కూడ కర్ణుణ్ణి - "

రాధ నవ్వింది.

"వున్న మాట అంటే నవ్వుతావెందుకే పిల్లా" అంటు రాధ బుగ్గను గంధం చేతితోనే గిల్లింది.

"వాళ్లందరు పూజలందుకుంటున్నారీ నాడు"

"ఎందుకందుకోరు. ఏండ్లు గడిస్తే దయ్యం దేవుడౌతాడీలోకంలో"

"రాధమ్మగారూ! పటేలు రమ్మంటున్నారు" అంటు దర్వాజకు కొంచెం దూరంలో నిలుచుని అన్నాడు



రంగడు.

రంగనివైపు చూసినసావిత్రమ్మ మనస్సులో "దున్న పోతులాగున్నాడు" అనుకొంటూ" మీ పాలేరా" అంది.

అవునన్నట్టు తలవూపి లేచినిల్చుంది రాధమ్మ.

"పొదువుగానీ ఈ రాత్రి ఎట్లాగడుస్తుందో ఏమో పాడై. ఇద్దరం ముద్దుల్లా చావాలి. మా ఆయన గుర్రు పెట్టుకుంటు పడుకుంటాడు. నాకేమో నిద్రపట్టదు.

రాధమ్మ మౌనంగానే చూస్తూ నిల్చుంది.

సావిత్రమ్మ రాధమ్మ చెవి దగ్గరకొచ్చి "చూడు రాధమ్మ మీమామగారికి చెప్పి ఈ మీ పాలేరును రాత్రికి మా ఇంటికి పంపేయి. కాస్త తోడుంటాడు ఎక్కడైనా వచ్చేదే కదా వస్తే అందరం కలిసి చస్తాం బతికితే అందరం కలిసి" అంటు మధ్యలోనే ఆపి రంగని వైపు చూసింది.

"మా మామగార్ని మీ పంతులుగారితో అడిగించి పిలిపించుకోండి" అంటు నవ్వుతూ కదిలింది రాధమ్మ.

"కొంటే పిల్లా నవ్వుతా వెందుకు బతికితే రేపు ఈ వూరికి పూజారి వుండొద్దా?" అనేలోపే అక్కడినుంచి రాధమ్మ పోయింది.

గుడిలో మంగళ వాయిద్యాల చప్పుడెక్కువైంది. "అమ్మగారూ! అయ్యగారు గంధం తెమ్మంటున్నారు" అంటు ఓ కుర్రాడొచ్చి గంధపు గిన్నెను అందుకుని వొచ్చినంత వేగంగా వెళ్లాడు.

సావిత్రమ్మ గర్భగుడివైపు నడిచింది. ఆమెకళ్లనిండా కోరిక కాంతులు, వంటినిండా శృంగారపు తరంగాలు. రోజంతా పూజలు జరిగాయి. సాకలు పెట్టారు బలులు ఇచ్చారు, తాగారు, తిన్నారు, ఆడారు, పాడారు ఏదో మొండి ధైర్యం అందరి భయాన్నిన అణిచి పెడుతోంది. చీకటి పడుతోంది.

భయంతో ఆందోళనతో, అతిభయంకరంగా రాత్రి అతికష్టంగా గడిచి తెల్లారింది. సూర్యుడు ఎప్పటిలాగే ఉదయించాడు. ఊరు ఎప్పటిలాగే బాగానే వుంది. కాని ఏ ఇల్లు తలుపు తెరచుకోలేదు. కనీసం తెల్లారుతుంది అని తెలియ పరచడానికి ఆ వూళ్లో ఒక్క కోడిపుంజైనా బతికి వుంటేగదా!

స్కైలాబ్ పడింది. కానీ ఆ వూళ్ల మీద కాదు. ఏ వూరికి హాని జరగని చోట సముద్రంలోనే పడింది. స్కైలాబ్ పడడానికి ఆ వూళ్లలో జరిగిన పూజలకు ఏ సంబంధం లేదు. తెల్లారినాక మా పూజ వల్లనే మన వూర్ల మీద పడకుండా పోయిందని అన్నా అనవచ్చు. వాళ్ల పూజలందుకోవచ్చు. పచ్చి అజ్ఞానం వున్నన్నేళ్ళు మోసం బతుకునే వుంటుంది. మొత్తంమీద అది పడుతుందన్న భయంతోఆ నాలుగురోజులు వాళ్లు చేసిన కార్యక్రమాల వల్ల ఆ చుట్టు పట్ల వూళ్ల పదేండ్ల అభివృద్ధి పట్టు తప్పింది.

మొత్తం మీద ఆలస్యంగ ఆ వూరు నిద్రలేచింది.

(11)

ఓనాడు తెల్లవారు జామున బాలసంత వాని చప్పుడు. తెంపులేస్తుండా వొస్తుంది. మధ్యమధ్యన శంఖు ఊదిన శబ్దం. శంఖు ఊదినప్పుడల్లా కుక్కలు అరుస్తున్నాయి.

బుజ్జగింపు

నఖచిత్రం: కాళీపట్నపు కృష్ణారావు, మురపాక

శంఖు శబ్దానికో కుక్కల అరుపులకో గానీ సీతయ్య పటేలుకు మెలుకువొచ్చింది. లేచి మంచం మీద కూర్చొని చుట్టను వెలిగించాడు. అతని తలనిండా గడచిన తన జీవిత గాథలుకదిలాయి. రాబోవు బాధలు మెదిలాయి. తన తరువాత ఈ ఆస్తి తన కొడుక్కి, ఆ తరువాత నో ? -

ఎందుకో సీతయ్య పటేలుకు కళ్లల్లో నీళ్లు నిండినవి. గుండెలో చేయి ఏసి కదిపినట్టనిపించింది. తనకొడుకు కూడ అనుకున్నంత ప్రయోజకుడు కానట్టుంది. ఇంకా నయం ఈ మధ్యకోడలి పిల్లతో కాస్త మంచిగ మసలుతూ ఇంటి పట్టున వుంటున్నాడు అదే మహాభాగ్యం. అదో ధర్మతల్లి ఈ ఇంటి లక్ష్మి. సంసారంలో అత్తను మించినదని పిచ్చుకుంటది. దాన్ని కన్నతల్లి కడుపు సల్లగుండ! అది ఇంట్లో తిరగుతుంటే దీపం నడిచినట్టుంది. లక్ష్మి దేవి కదలినట్టుంది.

ఈలోపున బాలసంతవాడు ఇంటి ముందుకొచ్చి తన వంశాన్ని ఆ వంశానికి వున్న ధర్మగుణాన్ని పొగుడుతున్నాడు. ఇంటి వెనక వరండా పక్క మల్లెపందిరి కింద పడుకున్న రాధమ్మను బాలసంతవాని గంట చప్పుడు లేపింది.

ఆమె కళ్లు తెరచి పక్కకు చూసింది. గుర్రు పెడుతూ గాఢనిద్రలో ఆమె భర్త. మంచం మీద నుంచి లేవబోయి మళ్ళీ ఒంగి భజంపట్టి గుంజిన భర్తవైపు చూసింది. అతను గుర్రు పెడుతూనే వున్నాడు. ఆమె కొంగు మాత్రం అతని భుజం కింద వుంది. మెల్లగ అతన్ని జరిపి తన కొంగును లాక్కొని లేచి ఇంట్లోకి నడిచి దూలానికి వేలాడుతున్న కందిలి బత్తిని పెంచింది. ఇల్లంత వెలుతురు పులుముకుంది.

బాలసంతవాడు పొగడుతూనే వున్నాడు. రాధమ్మ తల్లితండ్రిని గుర్తు చేస్తున్నాడు. వాళ్లమ్మ ఎంతటి ధర్మతల్లో చెపుతున్నాడు. ఆమె చాటతో చాటెడు పెట్టే భిక్షాన్ని గుర్తుచేస్తున్నాడు.

రాధమ్మ చాట తీసుకుంది. అందులో వడ్లను తీసుకుంది. బయటి దర్వాజ దగ్గరకు నడిచివెళ్ళి తలుపు తెరచి ఎదురుగ నిలుచున్న బాలసంతవాడి జోలెలోపోసింది.

గంట చప్పుడు ఆగింది.

"నల్లని తల్లి కలకాలం బ్రతకాలి. కడుపు నిండా కనుక్కొని కోటికి పడగెత్తాలి. మీ అత్తదేవకమ్మ సచ్చి స్వర్గాన వుంది గాని ఆమెది మహా దొడ్డచెయ్యి" అంటూ మళ్ళీ గంటను కదిలించాడు. శంఖును ఊదుతూ కదిలిపోయాడు. తలుపు గడియవేసుకుని లోనికి నడుస్తూ పక్క వరండాలో మంచంమీద కూర్చున్న మామగార్ని చూసి ఆగి "ఏమిటి మామయ్యా ఏదో ఆలోచిస్తున్నారు" అంటూ కొంగును కప్పుకొని నిలుచుంది.

"ఏం లేదమ్మా ఏదో వాడు మీ అత్తయ్యను గుర్తుచేస్తే..." అన్నాడు కాలుతున్న చుట్టను మంచం కాలుకు వొత్తి ఆర్పేస్తూ.

నేను దురదృష్టవంతురాలిని. కనీసం ఆమెను చూసే భాగ్యం కూడా లేదాయే. ఆమె వుంటే ఈ ఇల్లు కళే వేరుగా వుంటూ వుండేది."

"ఏదీ మనం అనుకున్నట్టు కాదమ్మా అంతా వాడిలీల" అన్నప్పుడు రాధమ్మ చాటతో నేలను తాకుతూ నిలుచుంది.

"వెళ్ళి పడుకోమ్మా"

మౌనంగా నిలుచుంది.

ఎక్కడో కోడిపుంజు కూసిన శబ్దం.

"మామయ్య ఓ వారం రోజులు మా అమ్మ వాళ్ల ఇంటికి పోయి రావాలనివుంది"

"మీ అమ్మనే పిలిపించుకుంటేపోలే"

రాధ మాట్లాడలేదు.

"వాన్ని అడిగావా"

"ఇంకా ఆయన్ని అడగలేదు"

"వానికి గూడ చెప్పి పోయిరా"

"పని మనిషి వచ్చి పాచిపనులు చేసి పోద్ది... ఇక వొంట కొచ్చింది- "

"ఆ అదేం లేదు. మన పక్కింటి జానకమ్మ వుందిగ, వాళ్లు వండి పంపిస్తారులే. పచ్చళ్ళు అవీ వున్నాయిగా ఏదో సర్దుకుంటాంలే"

"అయితే నేను రెండు రోజుల్లోనే తిరిగొస్త" అంటూ లోనికి నడిచింది.

(12)

పెద్ద దర్వాజను దాటి లోపలికొస్తున్న రాధను చూసిన ఐదేళ్ళ జ్యోతి "అత్తయ్యొచ్చే అత్తయ్యొచ్చే" అంటూ లోపలికి పరిగెత్తి యింట్లో తల్లికి నాయనమ్మకు చెప్పి వెళ్ళినంత వేగంగ వొచ్చి మళ్ళి అత్తయ్యను కలుసుకొని వేలు పట్టుకుని యింట్లోకి నడిపించుకొస్తువుంది.



వెనకాల లగేజీతో
గుర్రపు బండి రాజయ్య.

రాధ తల్లి అనసూయమ్మ ఎదురొచ్చి బిడ్డ తలను ముఖాన్ని రెండు చేతులతో నిమిరి "నా తల్లె రా" అంటూ యింటి వెనక్కు తీసుకెడుతు "జ్యోతి అత్తయ్య కాళ్ళు కడిగించుకురా" అని చిన్నదానికి చెప్పి వంటింట్లోకి తొంగిచూసి అన్నం వార్చుతున్న కోడలి నుద్దేశించి "సావిత్రి, రాధమ్మ వొచ్చిందే"

"వొచ్చిందా వస్తున్నా" అంటూ అన్ని సర్ది బయటికొచ్చింది.

కాళ్ళు చేతులు కడుక్కొని వొస్తున్న అత్త కోడళ్ళను చూసి " యిప్పటినుండే అత్తగారికి సేవలా" సావిత్రి బిడ్డవైపు చూస్తు.

"ఎవరికోసం" అంది అనసూయమ్మ మనవరాలి వైపు తృప్తిగా చూస్తు.

"ముందు ముందు ఎలాగో చేయడం కుదరదు. ఇప్పుడు చేసిందే దక్కేది"

జ్యోతికే అర్థం కాలేదు.

రాధ జ్యోతి తలను నిమురుతు నిలుచుంది.

"అత్తయ్య నీ బిడ్డ ఈసారి కాస్త వొళ్ళు చేసినట్లుంది. కాస్త బుగ్గలు గూడా లావెక్కినయి" అంటూ కవ్వింపుగ రాధ కళ్ళల్లోకి చూసింది సావిత్రి. ముందు అమ్మాయికి యిన్ని పాలో, చాయో యిచ్చి తీరిగ్గా మాట్లాడుకోండి" అంటూ అక్కడినుండి వెళ్ళిపోతుంటే "నేనొత్త" జ్యోతి పరుగెత్తింది. రాధ సావిత్రి యిద్దరు వంటింట్లోకి పోయి, పీట వాల్చి రాధమ్మను కూర్చోమంటూ సైగచేసి తాను చాయ్ చెయ్యడం మొదలు పెట్టింది.

"ఆ చెప్పమ్మా ఏమన్నుందా లేదా" అంటూ కాగే పాలల్లోనే టీ పొడి వేస్తూ అడిగింది.

రాధ మాట్లాడలేదు. కానీ కళ్ళల్లో ఏదో కొత్తకాంతి.

అది గమనించిన సావిత్రి పొయ్యిలో కట్టెలను కదిలిస్తు" ఎన్నేళ్లాయే కాక"

మూడు వేళ్ళను చూపించింది మౌనంగానే.

"మరి మాకు ఉత్తరమన్నా రాయలేదు"

"నేనే రావాలనుకున్న కాబట్టి"

" మామయ్య అత్తయ్యతో అంటూవుంటే విన్న"

"ఏమని"

కాగిన చాయ్‌ని స్టీల్ గ్లాసుల్లో వడపోస్తు "అమ్మాయి దీపారాధన చేయడానికి దేవుని దగ్గర్కి పోయింద"ని ఓ గ్లాసును రాధకు అందిస్తూ తానూ ఓగ్లాసును తీసుకుంటు అంది.

రాధ మౌనంగా టీ వైపు చూస్తుంది.

సావిత్రి ఖాళీ గ్లాసు వేడిని తప్పించుకోవడానికి తన కొంగును గ్లాసు కింద వుంచింది.

"తాగవు"

"ఎందుకో వదినా, ఏది యిష్టం వుండదు"

"మొదట్లో అలాగే వుంటుందిలే కానీ ఐదారు నెలలప్పుడు టీ తప్పక తాగాలి"

"అలాగే అన్నట్టు చూసింది రాధమ్మ"

సావిత్రి దేవుని దగ్గరకి పోయినపట గద, అనే సరికి వొళ్ళు జలదరించినట్లైంది.

"ఏమిటాలోచిస్తున్నావ్" రాధ దగ్గరినుండి ఖాళీ గ్లాసును అందుకుంటు ఏమి లేదన్నట్టు మౌనంగా పెదవివి కదిపి తలను అడ్డంగా తిప్పింది.

"అయ్యో యిట్లయితే ఎట్లా చాలా ఉషారుగవుండాలి. ఆడదానికి తల్లి కావడమంటే ఎంత యిదనుకున్నావ్ బతుకు పండినట్టేసుమా!" అంటూ లేచి యిద్దరు

వసారాలోకి వొచ్చారు.

"నాయినా, అన్నయ్యలు లేరు?"

"కొత్త బావి దగ్గర కరంటు మోటారు పెడుతున్నారట. అక్కడే వున్నారు"

"అవును- సీతయ్య పెదనాయిన బాగుండా- చాలా మంచోడు" అవునన్నట్టు చూసింది.

"మరి మా పాండన్నయ్య"

మౌనంగా నవ్వినా, పెదాలు సాగి, బుగ్గలు కదిలి కళ్ళు మెరిసాయి.

"పోయిన సారొచ్చినపుడు మంచోడు కాదని గోల చేస్తివే"

మాట్లాడలేదు.

"మా అన్నయ్య ఓహో మొన్నది చేస్త, యిది చేస్త అని మీసాలు దువ్వె"

"అప్పడాయన ప్రవర్తన అట్ల వుండె".

"చూడు రాధ- సంసారంలో సమస్యలు ఎన్నో వస్తా పోతుంటవి. మనం ఎన్నిటినో మరచిపోవాలి. అంతేగానీ, ప్రతి దాన్ని పట్టింపుగా తీసుకుంటే కుదరదు. నీకు పిల్లలు కావటం లేదు. వొదిలిపెడతం అన్నట్టుగా కూడ మాకు తెలిసింది. అయినా మామయ్యగానీ, అత్తమ్మగానీ మీ అత్తగార్ని పల్లెత్తు మాట అనలేదు."

ఇలాగే రకరకాల ముచ్చట్లతో రెండు రోజులు గడిచినాయి. మూడవ రోజు అందరూ ఏవేవో పనుల్లో మునిగిపోయారు. ఇల్లంతా శుభ్రంగా అలికి ముగ్గులు పెట్టారు.

"వొదినా"

"వంటింట్లో వుంది" అనసూయమ్మ.

"ఏం చేస్తుంది?"

"పెండొంటలు. ఏం కావాలమ్మా" అంటూ వసారాలోని బల్లపీట దగ్గర కొచ్చి, చేతిలోని బెల్లపు ముద్దను పరిశీలనగా చూసి, ఆ చీమలు పట్టిన బెల్లపు ముద్దను ఎండలో పెట్టింది. ఎండ వేడికి చీమలు వచ్చిపోయి, బెల్లం నుండి వేరై కింద పడిపోయినవి.

"అ ఏం లేదు. బయటి నుండి వొచ్చేసరికి ఎవ్వరి జాడ కనిపించకపోయె" రాధ కూర్చున్న బల్లపీట వైపు మళ్ళి-

"మా చిన్నాయనోళ్ళింటికి, మా మేనత్తోళ్ళింటికి పోతివా?"

"అందరింటికి పోయిన. ఎక్కడికి పోయినా వొక్కటే గోల."

"ఏం గోల?"

"కాకి గోల. అత్తమ్మోతే మరీనూ" అంటూ పీట పక్క గోడకు జరిగి కూర్చుంది.

"ఏమందే" బెల్లపు ముద్దను చేతిలోకి తీసుకుంటు.

"అప్పుడే ఆమెకెవరు చెప్పిండే?"

"ఎన్నో నెల, ఎన్నాళ్ళకు నీళ్ళు పోసుకుంటివే." కడుపును దువ్వి చూస్తుంది నా క్కోపమొచ్చింది."

"నిన్న నేనే చెప్పిన."

"కోపమెందుకు? ఏదో పెద్దావిడాయె. మీ నాయన గార్కి అక్కాయె. మేనకోడలయితవి, సంబరపడి

గంప కూలి

నఖచిత్రం: కాశీపట్నపు కృష్ణారావు, మురపాక

వుంటుంది."

"అదట్ల పోని. నీ కొడుకులు అందరూ పెద్దోళ్లైరి, నీయీడు సరిపోను కొడుకుంటే, నిన్ను వేరే పోనిద్దునా! నాయింటి ముందే వుండేదానివి" అంది.

"అట్లనా" అంటూ చిన్నగా నవ్వింది తల్లి.

"గ్లాసుడు పాలు యిచ్చి ఒక్కటే సోదంటే సోది, దెబ్బకే లేసొచ్చిన."

"కోడండ్లు లేరు?"

"ఉన్నారు, పోగానే కాస్త మాట్లాడి వాళ్ళ పనులు వాళ్ళు చేసుకుంటున్నారు. ఈవిడ నన్ను దొంటం లేదు."

"గంట తర్వాత అందరు వొస్తరట."

"రానీ, రమ్మని నిన్ననే చెప్పొస్తిగద."

"జ్యోతి ఏదే?"

"నిద్ర పోతుంది."

"అమ్మా!"

"అ!"

"నేను అత్తయ్యావాళ్ళ యింటినుండి వొస్తుంటే మైసమ్మ గుడి వుందిగద, ఆ గుడి ముందట చెట్టుకింద చాలామంది కూర్చున్నారు. ఎవరో ఒకామె చేసిందట ఎర్రగా కాల్చిన గడ్డ పారను రెండు చేతులతో దుయ్యమంటున్నారు."

"వుండొచ్చు. రెండు మూడు రోజులైంది. ఆ పంచాయతి మసలపట్టి మీ నాయన గూడ అక్కడే వుండొచ్చు."

"వుండొచ్చు ఏంది. ఉన్నడు- ఆయనేమీ మాట్లాడటం లేదు. వేరేవాళ్ళే ఒకరి మీద ఒకరు పడి మాట్లాడుతున్నారు."

"నాకు తెలియక అడుగుతున్న- వాళ్ళ పిచ్చిగానీ, కాలే గడ్డపారను ఎవరు పట్టుకున్నా కాలుద్దే అమ్మా."

"తప్పు చేస్తేనే కాలుతది. తప్పు చేయకుంటే ఎందుకు కాలుతది?"

"నాయన చెప్పిండా?"

"నాయన చెప్పేదేంది. ఎప్పటి నుండో వొస్తున్న పద్ధతి యిది. లేకుంటే మరి ఆమె, అదే తప్పు చేసినామే, పక్కింటోనెమ్మటి పోయిందట. అది మొగనికి తెలిసింది. అదేమో 'కాదు నాకు, ఆనికి ఏం సంబంధం లేదు' అంటుందట. 'వుంది' అని మొగ డంటు న్నడు."

"అయితే ఏంది?"

"ఏం లేదు. ఏదో ఒటి తేండానికి ఆ గడ్డపార దుయ్యడం."

"ఇదైతే తప్పు. కాలే గడ్డపారను ఎవ్వరు తాకినా కాలుతుంది. తప్పుకు, దానికి ఏం సంబంధం లేదు."

"మరి ఆనాడు సీత అగ్నిలో దూకి తాను తప్పు చేయలేదని రుజువు చేయలే."

"చేసింది. ఆమె నిప్పుల్లో దూకగానే భూమి బద్దలై, భూదేవి ప్రత్యక్షమై- 'బిడ్డా నీకు ఎన్ని కష్టాలొచ్చే' అని గూడ అనలే."

అంతలోనె తండ్రి రామయ్య కండవాను సవరించుకుంటు లోనికొస్తూ "ఏంద్రా తల్లి బిడ్డలు ఏమో తర్కించుకుంటున్నారు."

"అదే యియ్యాల్ల మీరు జరిపే పంచాయతి గూర్చి తప్పు చేసినా, చేయకున్నా కాలే గడ్డపారను తాకితే కాలుతుందటున్న నాన్నా" తల్లివైపు చూస్తూ రాధ.

"నిప్పు కాలకుంటే ఎలా వుంటుందమ్మా. చెపితే ఏంటేనా! దాని మామ అయితే మరీ! పోలీసుల కెళ్లి తెస్తిండో- వొచ్చి దాన్ని, వాన్ని, వాని తండ్రిని- అందర్ని తిసుకపోయిండ్రు."

వాళ్ళు కేసు పెడితే కోర్టు చుట్టు తిరిగితే అప్పుడు బుద్ధొస్తది."

"తిరగని మస్తి అనుగుద్ది. అవును, అన్నయ్య యింకా రాలేదా?"

"రాలేదు. ఆయన వున్నారో లేదో, సాయంత్రం యిద్దరం కలిసి పోదాం అంటే వున్నాడో, మామయ్య. రారు: మామయ్య రావాలంటే ఈయన ఇంటి దగ్గరుండాలి."

"ఆ దొర గూడ వొస్తడో రాడో- ఎన్నడు పిలిస్తే సక్కంగ వచ్చిండని" అంటూ అనసూయమ్మ లోపలికి నడిచింది.

"ఆ చీర నీకు నచ్చింది గదమ్మా. మిగతావి వాపసు ఇచ్చి అలాగే ఆ దర్జీవాని దగ్గర కెళ్ళొస్త" అంటూ రామయ్య పటేలు బయటికి నడిచాడు.

"రామయ్య రాధమ్మొచ్చిందట- వుందా లోపల" అంటూ రామయ్య.

చిన్నాయన భార్య ఎదురుగా వొచ్చింది, కర్ర సహాయంతో మెల్ల మెల్లగ అడుగులేస్తూ.

"ఆ వొచ్చింది- మాట్లాడు ఫో" అంటూ వెళ్ళి పోయాడు. ముసలమ్మ లోపలికొచ్చి రాధ పక్కనే కూర్చుంటు "అమ్మా రాధి" అంది క్రరను గోడ కానిస్తూ.

"చెప్పు తల్లి! యిందాక నీ బిడ్డతోటి వొర్లొచ్చినా యిక తమరు" అని చిన్నగా గొనిగి-

"ఆ! ఏంది నాయనమ్మా, బాగున్నావా?"

"బాగానే వున్నా" ఆవిడకు చెవులు వినపడని సంగతి తెలుసుకాబట్టి గట్టిగా అంది.

"నువ్వే చెడిపోయినవట గద, అవ్వ!"

రాధకు ఒక్కసారే పాములు, జెర్రులు పాకినట్లనిపించింది. నా ప్రాణం మీదికొచ్చింది. ఎక్కడినుండొచ్చినవే తల్లి అని అనుకుంటూ లేవబోయింది.

"కూకో-కూకో" అంటూ రెక్కపట్టి లాగి కూర్చోపెట్టి-

"తప్పకుండా నాలాంటి బిడ్డ పుడతది లే" అంటూ తన్మయత్వాన్ని ప్రదర్శించింది.

"ఏందే అమ్మమ్మ, ఏమో అంటున్నావ్" తాంబాళంలో తెచ్చిన పిండినీళ్ళను కుడితి తొట్టిలో పోస్తూ అడిగింది.

"ఏందో వొదిన ఏమో చెడిపోయినవ్. అది యిది అంటుంది ముసలమ్మ."

"మరి నీళ్ళు పోసుకున్నంక చెడిపోకుంటే అట్లనే బొమ్మలాగుంటదా! సండ్లు జారవు రేపు."

"అమ్మా నీకో దండం- యిగ ఆపు" అంటూ లోపలికి వెడుతున్న వొదినను సమీపించి, ఆమె కొంగును ముడివేస్తూ వెట వెంట నడుస్తూ-

"నీవు, అమ్మా కలిసి వూరంతా చెప్పకపోయిండ్రా" అంది.

"కొంచెం ఆగు. ఈ కాస్తపని తీరినంక చెప్తాస్తం. ఎట్టున్న పేరంటానికి పిలిచేటప్పటికి అందర్కి చేప్పేదే కద. అయినా యిదేం సిగ్గమ్మా, తల్లివైనందుకు సంతోష పడాలిగానీ" ఆమె వంటింట్లోకి పోయింది.

రాధ మెట్లెక్కి మిద్దె మీదికి వెళ్ళి నిలుచుని, వూరునంతా కలియ చూసింది. తను చదువుకున్న బడి, ఆడుకునే చింతచెట్లు, యశోద వాళ్ళ యిల్లు అన్నిటిని వరసగా చూస్తూ తన బాల్యాన్ని గుర్తుకు తెచ్చుకొని కొన్ని గడియలు ఆనందంతో మునిగి తేలింది. కనుకొలుకులు తడైనవి.

"ఛీ! ఆడపిల్ల జీవితం ఏంది. యిష్టమున్నంత చదవనీయరు. ఇష్టమున్నవాన్ని చేసుకోనివ్వరు. భర్త వాళ్ల కుటుంబం వాళ్ళతో తప్ప వేరేవాళ్ళతో మాట్లా డొద్దు. పోగా భార్యని పెట్టుకొని గూడా మరో స్త్రీ కోసం తిరగటం, వొళ్ళు తూలే వరకు తాగి వొచ్చినా సేవలు చేసి పడుకోబెట్టాలి,

పిల్లల కనాలి, పెంచాలి, పెద్ద చేయాలి, పిల్లలు కాకుంటే ఆడదాని లోపమే" అనుకుంటూనే రాధ కళ్ళు తిరిగేసరికి, కూర్చొని కళ్ళు మూసుకుంది.

ఒక్కసారే చెమటలు పోసి మనిషి కుప్పకూలినట్లై కొన్ని క్షణాల తర్వాత తేరుకుంది.

తనకు పిల్లలు కాలేరు.

దీపారాధన చేసి రమ్మన్నారు మామయ్య. ఆయన గారు రాలేదు. రంగడు గోదానం చేయించి వొచ్చాడు.

తాను గుండంలో మునిగింది. స్తంభం ముందు పొర్లుతూ దండాలు పెట్టింది.

"అందుకే గర్భవతి అయ్యింది" అంటాడు మామయ్య.

"దీపారాధన చేస్తే తప్పక పిల్లలు పుడతారు" వూరి జనం, మరి చాకలి మంగి!?

సైకిల్ మోటారు శబ్దం అయ్యి, ఆగినట్లనిపిస్తే, కిందికి దిగి వొచ్చి బయటి దర్వాజ వైపు నడిచింది.

13

బస్సు దిగి రాధ తనకోసం సిద్ధంగా వున్న కచ్చడంలో కూర్చుంది. కచ్చడం వూరి తోవ పట్టింది. రంగడు ఈలపాట పాడుతున్నాడు.

"ఏంరా చాలా వుశారుగా వున్నావు ఈ రోజు" గాలికి చెదిరే వెంట్రుకలను సవరించుకుంటూ అంది.

"నేను చెప్పలేదమ్మగారు తిరునాలకు పోతే తప్పక—" అంటూ మళ్ళీ ఈలపాటలో పడ్డాడు.

వున్నాడో, లేకపోతే వూరేగపోయాడో" అంటూ మెట్ల వైపు నడిచాడు. తానూ అతన్ని అనుసరించింది. కొన్ని మెట్లు దిగినాక పూజారి ఆగి —

"ఈ పూలు తల్లో పెట్టుకో" అంటూ యిచ్చాడు. అతను తెచ్చిన దండ తాను తీసుకొని తల్లో పెట్టుకుంది.

ఒక్కసారే పూజారి తనను ఎగాదిగా చూసి— "నీకు తప్పక కొడుకు పుడతాడు" అన్నప్పుడు తాను నవ్వింది. అతనూ నవ్వాడు.

మళ్ళీ నడక సాగిస్తూ అప్పటి వరకు తన నడుముకు ఉన్న ఉత్తరీయాన్ని విప్పి భుజాన వేసుకున్నాడు. అప్పటి వరకు అర్ధనగ్నంగా వున్న అతని ఒంటిపై ఉత్తరీయం హుందాగానే వుంది. పూజార్లు ఒక్క పట్టుధోతి మాత్రమే కట్టుకొని, మిగతా ఎద భాగాన్ని వొదిలేస్తారు. అప్పుడు వాళ్ల వయస్సు, అందం, ఆరోగ్యాన్ని అన్నీ తెలుసుకోవచ్చు.

చేతిలో కొబ్బరికాయ అలాగే వుంది. నడుస్తూ నడుస్తూ ఆగి, మసక మసక వెన్నెల్లో కనిపించే గుడిని, గుట్టని, గుట్ట చుట్టు బండల మీద పడుకున్న జనాన్ని



రాధ జాలిగా నవ్వి కళ్ళు మూసుకుని మెత్తకు వొరిగింది.

జాతర్లో జరిగిన సంఘటనలు గుర్తుకు రాసాగినవి.

ఆ రోజు గుట్టమీద అన్ని కార్యక్రమాలు అయినాక అందరితోపాటు దిగడానికి ప్రయత్నిస్తున్న రాధను ఆగమని సైగచేసాడు పూజారి.

"హరికథ అయిపోయిందిగద, యిక నేను వెడతా వండి పూజారిగారు."

"వెలుదువు గానీ ఉండమ్మా! నేనూ కిందికి వొస్తగా. గుళ్లోకెళ్లి కొబ్బరకాయ పట్టుకొస్త" అంటూ గుళ్లో కెళ్ళాడు. అందరూ సద్దుమణిగారు. కొద్ది సేపట్లో పూజారి పూలదండతో, కొబ్బరికాయతో వొచ్చాడు.

"పద గుట్ట దిగుదాం. మా జీతగాడు బండి దగ్గర

చూపించాడు. గుట్ట చుట్టూరా ఎన్నో చూడలేని దృశ్యాలు. ఎందరో జంటలు సరసాలు ఆడుతుం న్నారు. తన భర్త గుర్తొచ్చి మనస్సు చివుక్కుమంది. సరిగ్గా అప్పుడే చూశాడు పూజారి తన ముఖంలోకి.

"ఏమీ మీవారు గుర్తొచ్చారా?" అని అన్నప్పుడు ఎంత సిగ్గు అనిపించింది. పూజారి చూపించిన మరో దృశ్యం—ఒహ్! ఎంత బైరంగంగా— "యిది పూర్వం నుండి వొస్తున్నదే" అంటూ, యిందాక హరికథలో చెప్పిన శ్రీకృష్ణుని చేష్టలు గుర్తుచేశాడు.

ఇలా ఈ బండ మీద కుర్చుందామా, కాళ్లు లాగుతున్నాయి అన్నప్పుడే అనుకున్నా కాని, పూజారి కదా అని నమ్మాను.

కూర్చున్నాం. అతని చేతిలో కొబ్బరికాయ అలాగే వుంది. గుడిలో దేవుని దగ్గర పూజకు కూర్చున్నట్టునా

ఎదురుగా పూజారి.

"మీ కిష్టమైతే మన్మధపూజ చేస్తాను. అందుకే ఓ కొబ్బెరకాయ తెచ్చాను."

"అంటే" కొంచెం తికమక పెందుతూ అంది.

"ఏం లేదు. మంత్రాలు చదివి మన్మధుడ్ని రప్పిస్తాను. అప్పుడు మన్మధునితో నీవు మాట్లాడొచ్చు"

"అదెట్లా సాధ్యం?"

"సాధ్యమే. ముప్పై ఏళ్ల నుండి నేనే పూజారి పని చేస్తున్నాను. ఇరవై ఏళ్ల వయసులో ఈ గుట్ట మీద కొచ్చాను. ఎంతోమందికి మన్మధ పూజ చేసాను" అంటూ ధీమాగా చెప్పాడు.

నమ్మాలా, వద్దా అని ఆలోచిస్తున్నాను.

"చూడు—దేవుని దగ్గర కొచ్చాక దేవుని మీద భారమెయ్యాలి" అంటూ అతను తెచ్చిన కొబ్బెరికాయను తన దోసెటిలో వుంచాడు.

"కళ్ళు మూసుకొండి. నేను చెప్పినట్టు చెయ్యండి, అడిగిన ప్రశ్నలకు జవాబు యివ్వండి, కళ్ళు తెరిచావో ప్రతభంగమౌద్ది—పిల్లలు కారు"

సరేనని కళ్ళుమూసుకున్నాను. దోసిట్లో కొబ్బెరి కాయ.

"మన్మధుడు చాలా అందగాడు, ఎత్తైన విగ్రహం. అందమైన ముఖ వర్చస్సు, కోరికలను రేకెత్తించే చూపులు. వస్తున్నాడు! నీ దగ్గరికి వస్తున్నాడు!! వచ్చి నీ ముందు నిలిచి నవ్వుతున్నాడు, కవ్విస్తున్నాడు. ఆ కళ్ల నిండా అతని రూపమే— అవునా?" అతని ప్రశ్న.

"అవును" అనుకోకుండా జవాబు.

"నీ పక్కనే కూర్చున్నాడు"

" ——"

"నీ వక్షస్థలాన్ని తాకుతున్నాడు"

"——తున్నాడు "

"నిన్ను, నిన్ను కౌగలించు——"

"హు"

అపుడు నాలో నేను లేను. నా పెదాలు వణక సాగాయి. శబ్దం మాయమైంది. నేను పూర్తిగా అతని స్వాధీనంలో వున్నాను.

నన్ను— నన్ను— ఓహ్! ఎంత సేపు అలా— నాకు గుర్తు లేదు— కళ్లు తెరిచ్చే సరికి పూజారి—

నా చేతిలోని కొబ్బెరికాయ ఎప్పుడు జారిపోయిందో అది కొద్ది దూరంలో వుంది. దాన్ని తీసుకొని చుట్టూ తిరిగి దండం పెట్టి నేలమీద కొట్టాడు. అది రెండుగా పగిలిపోగా, అందులోనుండి నీళ్లు చల్లాడు. నా ముఖం మీద ఆ నీరు పడగానే ఈలోకంలోకి వొచ్చి, చెదిరిన చీరను సరిచేసు కొని, దబాదబా మెట్లు దిగి వచ్చాను. నా వెంటనే వస్తున్న పూజారి నేను కచ్చడాన్ని చేరగానే తాను వెనక్కి మళ్లిపోయాడు.

ఒక మనిషి అవసరం మీద మరో మనిషి ఎప్పుడు వల విసురుతూనే వున్నాడు.

రంగడు కచ్చడం దగ్గర లేడు.

"అవును. నేను కచ్చడం దగ్గర కొచ్చేసరికి నీవు కచ్చడం దగ్గర లేవేమి రంగ" గతంలో నుండి తేరుకొని సరిగా కూర్చుంటూ.



"నేను బాగోతులు ఆడుతుంటే అక్కడ కూర్చున్న. ఆ ఆట తెల్లారిందాక నడిపింది. గుట్టమీద కూడా తెల్లారిందాక చెపుతారేమో అప్పటి వరకు వొచ్చి మిమ్ములను తీసుకురావచ్చు అనుకున్న."

"అనుకుని"

"గోరుకొల్లు పాడవంగ వొచ్చి సూద్దునుగదా తను రొచ్చి నిద్రపోతుండు. నేను అట్ట గడ్డ అడ్డం వొరిగిన"

ఆ తర్వాత నాకు మెలకువ వొచ్చింది. లేచి చూస్తే నీవు బాగా నిద్రలో వున్నావు. నీ చేతికి తాయిత వుంది.

రంగడు దండ రెక్క వైపు చూసుకుని

"ఏదీ లేదుగ" అంటూ ఎడమ చేయితో అది లేచిపోయినాక చెదిరిన హద్దును రుద్దుతూ తనలో తను నవ్వుకొంటూ.

కాపరి

నఖచిత్రం: కాళీపట్నపు కృష్ణారావు, మురపాక

"కొయ్యదొర చెప్పింది"

"నిజమైందిర"

"ఆ.. మంత్రిచ్చి యిచ్చిందాయే!"

"అదే లేసిపోయిందంటవు"

రంగడు రాత్రి తాను తిరిగిన తిరుగుడు, ఆడిన సరసాలు గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. అందుకే రాధ మాటలు విన్నట్టు లేదు.

అయితే రాత్రి నీ కలలో ఆడది వొచ్చిందా లేక పోతే—"

వాడు కోడెం తోకలను కదిలించాడు. కచ్చడం పరుగు పెరిగింది.

"చెప్పేంరా"

"ఏం చెప్పనమ్మగారు. మంత్రాల్లో ఎంత మాయ వుంది చూడు. అన్నట్టే ఆడదాన్ని ముట్టుకుంటే లేసిపోద్దన్నడు. అట్టనే అయింది. లేకుంటే ఎన్నేండ్ల నుండి నా వొంటి మీదుండే అది..."

రాధకు నవ్వొచ్చింది.

మూఢ నమ్మకాలు మనిషిని గుడ్డివాడ్ని, ఎడ్డివాడ్ని చేస్తున్నందుకు వాటిని ప్రచారం చేసేవాళ్ల మీద కోపం వచ్చింది. రంగని వైపు జాలిగా చూస్తూ—

"రంగ! నీ చేతి తాయితను ఆరోజు తెల్లారేటప్పుడు నీకు మెలకువ వొచ్చిందన్న చూడు అప్పుడు నేనే రెక్క నుండి యిడిచిండ్ర"

"నేను నమ్మను"

"నమ్మవా — యిటు ఈ కచ్చడం కప్పువైపు చూడు. అదిగో ఆ వెదురు తడిక కింద ఆ వొంచిన వెదురుకర్ర మధ్యన చెక్కిన తీసి చూసుకో" అంటూ.

రంగడు లేచి తాయితును తీసి చూస్తు ఏం మాట్లాడ లేక కుప్ప కూలినట్టు కూర్చున్నాడు.

కచ్చడం నడుస్తూనే వుంది.

రాధకు వున్నట్టుండి చాకలి మంగి గుర్తొచ్చింది. ఆమె అన్నమాటలు గుర్తొచ్చినవి. తన పోగులు లేసిన పట్టు చీర గుర్తొచ్చింది. మంగి మాటలు జీవిత సత్యాలు! మామయ్య మాటలు మూఢనమ్మకాలు! ఒక్క మామయ్య మాటలే కాదు యింకా చుట్టూర వున్న ఎంతోమందివిగూడ—!?

కచ్చడం ఉళ్లో కొచ్చి సీతయ్య పటేలు యింటివైపు మళ్లింది.

రాధమ్మ ఆలోచనల నుండి తేరుకొని, తలనిండా కొంగును కప్పుకొని సర్దుకొని కూర్చుంది.

— సమాప్తం —



తుపాకులు

భువనగిరి వెళ్ళే బస్సు నార్కట్‌పల్లిలో స్టార్ట్ అయి రోడ్డెక్కింది. కండక్టర్ వెనుక సీట్ల దగ్గరికి వెళ్ళి టికెట్స్ యిస్తు వస్తు ముందు సీటు దగ్గర ఆగి -

''అవ్మా ఎక్కడికి పోవాలె, టికెట్'' అన్నాడు ఏదో ఆలోచిస్తూ కూర్చున్న ఓ నడివయస్సు స్త్రీని వుద్దేశిస్తు.

''ఏట్లోకి'' అంటు కండక్టర్‌ను ఎగాదిగా చూసింది. ఆమె ముఖం

గుంజాకపోయి వుంది. కాని చురుకైన చూపులు, పుల్లవిరుపు మాటలు.

''అయితే ఇంకో బస్సు ఎక్కు'' అన్నాడు తనలో తాను నవ్వుకుంటు. పొద్దున్నే ఎవరి ముఖంరా నాయన చూసింది. రోజు ఏదో ఓ వాదన, మరేదో గొడవ. ఈ కండక్టర్ నౌకరంత పరేషాన్ నౌకరి మరోటి వుండదనుకుంట, ఎంత మంచిగ ఎంత నిదానంగా వుందామన్నా ఏదో ఓ రాద్ధాంతం.

''టికెట్ తీసుకో'' ఈసారి మాటలో కాఠిన్యం ధ్వనించింది. చూపులో తీవ్రత కదలాడింది. తీసుకోకుంటే ఏం జేస్తవు అన్నట్లు చూసింది. కోపం, వ్యతిరేకత ఎండవాన కల్సి వొచ్చినట్టు వొచ్చాయి ఆమె ముఖంలో.

''టికెట్ తీసుకుంటవా దింపెయ్యమంటావా?'' అన్నాడు చేసేది లేక తను తీసుకోబోయే ఆఖరు చర్యను ప్రకటిస్తు.

''ఏది దింపేయి సూస్త'' గుడ్లురిమి, ముక్కు పుటలను కదిలిస్తు అంది. అప్పుడు బస్సులోని సగానికి పైగ ఆమె వైపు అదోమాదిరిగ చూస్తు విషయం ఏమిటా అని ఆసక్తిగ వింటు వున్నారు.

కండక్టర్ బెల్ కొట్టాడు బస్సు పక్కకు ఆగింది.

''దిగమ్మ'' అంటు కండక్టర్ ఎడమ చేత్తో బస్సు డోర్ తెరిచి, కుడిచేతిలో వున్న టికెట్ పంచ్ ప్లెయర్‌తో దిగమని సైగ చేశాడు.

''నేను దిగను'' అంటు ముందు సీటు వైపును గట్టిగ పట్టుకొని, తన మొండితనాన్ని ప్రదర్శించింది.

అందరు ఆమె వైపు చూస్తు ఎందుకట్ల అని ఆలోచిస్తువున్నారు. ఆమె తీక్షణంగా బస్సు కిటికిలో నుండి బయటికి చూస్తూవుంది. ఎన్ని రోజులకింది తలంటుకుందో నెత్తంతా దుమ్ము పట్టివుంది.

కాని ఏదో పరేశానిలో పడి సరిగ తినకనేమో ముఖం గుంజాక పోయినట్టుంది. ఆమె నుదురు భాగంలో ఏదో బాధ గూడుకట్టుకున్న గుర్తులు.

''చూడమ్మా నీవు టికెట్ అన్నా తీసుకో లేదా దిగనన్న దిగు'' ఈ సారి కండక్టర్ ఓపిగ్గానే అన్నాడు. ఈమెతో గట్టిగ మాట్లాడితే బెడుస్తుందని.

''దిగనంటె దిగను'' అన్నది ఆమె.

''బస్సు యిక్కడ ఆపేస్త'' అన్నాడు.

''అమ్మా టికెట్ తీసుకో'' అన్నారెవరో వెనుకనుండి బస్సు ఆగితే మళ్ళి ఎపుడు స్టార్ట్ అవుద్దోనన్న అనుమానంతో.

''సర్కారు బస్సు టికెట్ తీసుకోకపోతే ఎట్లా'' అన్నాడు మరొక ప్రయాణికుడు.

''సర్కారు బస్సు కనుకనే టికెట్ తీసుకోను'' అంది తాపిగ కిటికీలోనుండి బయటకు చూస్తు.

''చెకింగ్ అయితే కండక్టర్ నౌకరు పోద్ది'' మరో ప్రయాణికుడు.

''పోని'' అంది.

''పిచ్చా, చాదస్తామా'' అన్నాడో ప్రయాణికుడు

''ఏంది పిచ్చా? నీకు పిచ్చి, నీ అమ్మకు పిచ్చి, నీఅయ్యకు పిచ్చి, మీ అందర్కి పిచ్చి, పిచ్చి'' అని ఎగపోస్తు అంది. ముందు పిచ్చా అన్న వ్యక్తి వైపు చూస్తు నిజంగా పిచ్చి పట్టినట్టే అరిచింది. అది విన్న ఆ వ్యక్తి చేసేది లేక నోరు మూసుకున్నాడు.

ఆమె వెనుక సీటులో కూర్చున్న సత్యం ''ఆమె వాదనను బట్టి ఏదో బాధలో వున్నట్టుంది'' పక్కన్నే కూర్చున్న మూర్తితో అన్నాడు.

వాళ్ల యిద్దరి వయసు దాదాపు వొకటె. వాళ్లిద్దరిలో సత్యం టీచర్, మూర్తి రెవిన్యూలో క్లర్క్. కళారూపాలను అభిమానిస్తు, సాహిత్యాన్ని ఉపాసిస్తు. అలాంటి అంశలు ఎవరిలోనైన కనిపిస్తే ప్రోత్సాహిస్తు వుంటారు. అందువల్ల ఎదుటివ్యక్తి మాటల్లోని ధ్వనిని బట్టి, చూపులను బట్టి అసలు విషయాన్ని యిట్టే గ్రహిస్తారు సత్యం, మూర్తి గూడ.

''ఆమెకు వలిగొండ టికెట్ యివ్వండి'' అంటు డబ్బులిచ్చాడు సత్యం. కండక్టర్ టికెట్ పంచ్‌చేసి ఆయనకే యిచ్చి బెల్ కొట్టాడు. బస్సు కదిలింది. అందులో కూర్చున్న జనం అంతా ఒక్కసారి గాలి పీల్చుకున్నారు.

కండక్టర్ వైపు గుడ్లురిమి చూస్తూ ''ఇపుడు నీవు బస్సును అట్లనే ఆపితె, ఇక్కన్నే బస్సుకు అగ్గిపెడుదును'' అంది .

'' తగల బెట్టన్ మరీ నీ తాత సొమ్మాయే'' అన్నాడు కండక్టర్ యస్సార్ నింపుతూ కాస్త గట్టిగానే .

''యిప్పటి వరకు తగుల బెట్టిన బస్సులన్ని వాళ్ల తాత సొమ్మనే తగుల బెట్టింండ్రా'' గొంతు తీవ్రతను పెంచుతు అంది.

''ఇగ చెప్పు '' అన్నారెవరో వెనక.

''అమెను రెచ్చగొట్టకండి '' అన్నాడు సత్యం చుట్టు చూస్తు

''బస్సు కాలినా మీ జీతాలైతే పిట్టలు మెయ్యవుగ, కాలె బస్సుల కాలుతువున్నా మీ జీతాలు పెరుగుతూనే వుండె అంది.

'' ఆ నీయింట్ల కెల్లి యిస్తుంటివి'' అన్నాడు కండక్టర్ రాసుకుంటునే.

అది విని ఆమె పెద్దగా నవ్వింది.

అందరు ఆమె వైపే చూస్తువున్నారు.

''అయ్యల్లార యిప్పుడు బస్సులో కూర్చున్న వాల్లందరు యిచ్చిన

పైసలు వాళ్ల వాళ్లయి కావా'' అంది.

''నీవైతె యివ్వలేదు గద'' అన్నాడు కండక్టర్ కాస్త వ్యంగ్యంగా ఆమె వైపు చూస్తు.

''కండక్టర్ సాబ్ ఎవర్స్తె ఏమి అమె టికెట్ పైసలు వొచ్చినయి గద అన్నాడు మూర్తి.

''ఏం సారు మీరు ఆమెని సపోర్ట్ చేస్తరు. ఆమె ఎట్లా మాట్లాడుతుంది''.

అంటు వెనక్కు మల్లి చూసాడు. మంటలో పొగ కలిసొచ్చినట్లు ఆయన చూపుల్లో ఈసడింపు - కోసం.

''కాస్త నిదానం'' ఆమె మాటలకు పట్టిచ్చుకోకు అన్నట్టు సైగ చేశాడు సత్యం టీచర్.

ఏమోనండి అన్నట్టు పెదాలను బిగపట్టి వదులుతు తదనుగునంగా, కళ్లను కదలిస్తు చూసి, చూపులను క్యాష్‌బ్యాగ్ వైపు తిప్పుకుని టికెట్ పంచ్‌చేసే ప్లైమర్‌ను క్యాష్‌బ్యాగులో వేసుకున్నాడు.

ఆమె మాత్రం తనలో తానె గులుగుతూనే వుంది. ఆమె ఎదలో ఏబాధకదులుతుందో.

''చూడడానికి మంచి ఆరోగ్యంగానే కనిపిస్తువుంది. ఎందుకు అట్ల మాట్లాడుతుందో'' అన్నాడు సత్యం వాళ్ల వెనక సీట్లో కూర్చున్న ఓపెద్దమనిషి. అది విన్నమూర్తి వెనక్కు మల్లి-

''మనిషి ఆరోగ్యంగా వున్నా మనస్సు వుండొద్దా'' అన్నాడు మూర్తి. అయన మనుషుల గూర్చి తెలుసుకోవడానికే పుస్తకాలు చదువుతాడు. చదివి మనుషుల గూర్చి ఆలోచిస్తాడు.

''అంతె అంటారా'' అన్నాడు ఆపెద్ద మనిషి.

''ఆమె ఏదో భాధలో వుంది. లేకపోతే అట్లా మాట్లాడదు'' అన్నాడు సత్యం.

ఈ లోపు బస్సు చిట్యాలలో ఆగింది. అక్కడ ఓ ఖద్దరు బట్టల రాజకీయ నాయకుడు బస్సెక్కాడు. బస్సు ఫుల్ అయి ఒక్క సీటు కూడా ఖాళీ లేదు.

కండక్టర్ లేచి తన సీటిచ్చాడాయనకు . అది చూసి ఆమె మళ్లీ మొదలు పెట్టింది, దొంగను చూసినట్టు చూస్తు -

''ఈ దేశంలో బతకాలంటే ఏషం మంచిదేసుకోవాలె'' అంది.

ఖద్దరు వాలా ఆమె వైపు చూసి, జేబులో నుండి డబ్బు తీసి కండక్టర్‌కిస్తూ

''రామన్న పేట'' అన్నాడు. కండక్టర్ టికెట్ మిగతా చిల్లర తిరిగిచ్చాడు.

''పోరాటమపుడు ఆయుదాలు పట్టుకున్నోల్ల మంట్ల గలిసిండ్రు. స్వరాజ్యంవొచ్చినంక మాయ మాటలు జెప్పి పదవులను పంచుకొని ప్రజానాయకులం అని బతుకుతుండ్రు'' అంది కిటికీలో నుండి బయటికి చూస్తు ఆ మాటల్లో వెటకారం, నిష్టూరం కదిలాడింది.

''ఏమిటి సంగతి'' అన్నట్టు చూశాడు ఖద్దర్ వాలా కండక్టర్ వైపు.

ఏమో సార్ అన్నట్టు పెదవిని విరిచి భుజాలను కదిలించాడు. అప్పుడు చెవిలో వున్నపెన్సిల్ కింద పడగ దాన్ని అందుకోవడానికి వంగి, ''బస్సెక్కినప్పటినుండి వొకటే గోల'' అన్నాడు మెల్లగా.

అట్టనా అన్నట్టు చూశాడు ఖద్దరువాలా.

''ఈమెను ఎక్కడో చూసినట్టుంది'' అన్నాడు ఖద్దర్‌వాలా.

''ఎక్కడ చూసింద్రో ఏమో మెదడు తినేస్తుంది'' అన్నాడు కండక్టర్

అమెకు వినపడకుండా. ఉన్నట్టుండి అమె మౌనంగా ఏడుస్తూవుంది. బస్సంతా నిట్టూరుస్తూ ఆమె వైపు చూస్తు వున్నారు. కండక్టర్ మాత్రం అమె వైపు చూడకుండ బస్సులోని జనాన్ని లెక్క పెట్టి, ఇచ్చిన టికెట్లను లెక్క చూసుకుంటు ''అందరు టికెట్స్ తీసుకున్నట్టె కద'', అని జనాన్ని మళ్లి లెక్క పెట్టి ఎవరో టికెట్ తీసుకోలేదు'' అంటు చికాకుగ చూసి, ఓ పిల్ల తల్లిని ఉద్దేశించి ''అమ్మా అ పిల్లకి టికెట్ తీసుకున్నావా ?'' అంటు వెనుక సీటు వైపు నడుస్తు అడిగాడు.

''గీమెకు టికెటెందుకు మూడేండ్లు కూడ లేవు'' అంది తన బిడ్డను పొదివి పట్టుకుంటు.

''ఆరేండ్ల పిల్లను పట్టుకుని మూడేండ్లంటవు ఎట్టనమ్మ, తే, తియి తియి పైసలు తియ్యి'' అంటు అమె దగ్గరే నిలుచున్నాడు.

అ సంభాషణ విన్నపాప, ''అవును నాకు ఆరేండ్లు ఒకటో తరగతి చదువుతున్న'' అంది కండక్టర్‌వైపు నిక్కి చూస్తు.

''మంచి పాపవు. తీయమ్మ పైసలు తీయి'' అంటు ఆఫ్ టికెట్ ఇష్యూ చేసాడు. తల్లి పైసలు యివ్వక తప్పలేదు. ''దీన్ని చదవిస్తే వున్న మతి పోతుంది'' అంది బిడ్డ వైపు కోపంగ చూస్తు.

ఖద్దర్‌వాలా దుఃఖిస్తున్నామెవైపు పరిశీలగా చూస్తువున్నాడు. ఆమె చేతులకు గోట్లున్నాయి. నుదుట బొట్టు లేదు. అమె పోరాటపు రోజులు గుర్తు చేసినందుకు ఒక్కసారె అతని మనస్సు పాతకేండ్ల వెనక్కు పరుగెత్తింది.

••••

నిజాం గద్దె దిగాలని ప్రతి వ్యక్తి ఆయుధం అందుకొని పోరాడుతున్న రోజులు. పోరాట యోధులు గెరిల్లా దళాలుగా ఏర్పడి

రజాకార్ల మీద మెరుపు దాడి చేస్తూవున్నారు. వలిగొండ నుండి మోత్కూర్‌వైపు వెళ్లె ఏరియా దళ నాయకుడు వలిగొండ బ్రిడ్జిని ఓకంట కనిపెడుతు వున్నాడు. రజాకార్లు గెరిల్లాల గాలింపు చర్యను ముమ్మరం చేశారు. దళ నాయకుల చిరునామాలు తెలుసుకొని, వాళ్ల కుటుంబ సభ్యులను నానా హింసకు గురిచేస్తు, ఎవరెవరు ఎక్కడున్నది చెప్పమని బాధించేవారు. అ రోజులు తలుచుకుంటె గుండె చెరువవుతుంది. మౌనంగా ఏడుస్తున్న ఆమెకు సరిగ్గా అపుడె చూపులకు అడ్డంగా కన్నీటి తెరలు. ఓ రోజు పొయ్యి మీద ఎసరుపెట్టి తన ఆరునెలల కొడుకుకు పాలిస్తు, ఎన్నో నెలల నుండి యింటికి రాని భర్తను తలుచుకుంటు చాటలో బియ్యంలోని రాల్లు ఏరుతువుంది ఓ స్త్రి. మధ్య మధ్య పాప పాలు తాగడం ఆపి, కాళ్లు చేతులు అడిస్తు బోసినవ్వులతో తల్లి వైపు చూస్తున్నాడు. పాల ధార అగిపోయి కన్నీటి చుక్కలు చాటలో రాలగానే ఉలిక్కిపడి, బాబు ముఖంలోకి సూసింది. ఒక్కసారె దుఖం మాయ మైంది. అచ్చం తన భర్త నాగన్న ముఖమే. ఎపుడన్న తీరిగ్గా పరాచికాలాడినపుడు ఆయన నవ్వు ఇట్లనే వుండేది. మరొకసారి కొడుకును తనివి తీరా ముద్దాడింది. అప్పటి వరకు తన మనస్సులో వున్న తన భర్త ఎడబాటు జ్ఞాపకాలు అ ముద్దుతో కాసేపు కనుమరుగు అయినయి.

అంతలోనే ఎవరో వస్తున్న చప్పుడైంది. అది విని బిడ్డను గుండెల కదుముకుంది లేచి నిలుచుంది.

''నిమ్మకాయలు'' అన్నాడు ఓవ్యక్తి దర్వాజా దగ్గర నిలుచోని. ఆయన ఓ భుజాన నిమ్మకాయలున్న గోనెసంచి, మరో భుజాన వేలాడుతున్న కండువలో ఒకవైపు సజ్జలు వున్నాయి. తన భర్త వెళ్లేటప్పుడు

చెప్పిన గుర్తులకు ఈ వచ్చిన మనిషి పోలికలు కలిశాయి. అంతెకాదు ''నిమ్మకాయలు'' అనే రహస్యపు సంకేతపదం గుర్తు గుర్తొచ్చింది.

''అక్కా నిమ్మకాయలు కావాల్న'' అన్నాడు.

ఏదో ఉత్సాహం వంటి నిండా నిండుకోగ లోపలకి రమ్మని సైగ చేసింది.

''నీవే రా అక్క దరువాజ దాటలేను'' అన్నాడు. బాబును రొండిన ఏసుకోని తానె వచ్చింది. తన భుజాని కున్న మూటను దించుకుని చుట్టు ఓసారి చూసి, వంగుతు ''ఏరుకో అక్క నీ యిష్టమెచ్చినవి ఏరుకో'' అని ''నాగన్న రేప్పొద్దున వేములకొండ జాతరకు వస్తుండు. జాతరల కుంకుమను కుప్పలు పోసుకొని అమ్ముకుంట కూర్చుంటడు. నీవు బాబును ఎత్తుకుని వచ్చి కూర్చోని ఏంమాట్లాడకు, కుంకుమను కొనుక్కుని పైసలచ్చిరా. అప్పుడు మాత్రం నాగన్నకు బాబు కనపడేట్టు ఎత్తుకో'' అంటు అక్కడికి ఎవరో వచ్చేది చూసి ''ఎన్నని ఏరువతమ్మ కానియ్యి, కానియ్యి యింకా ఊరంతా తిరగాలి ''అన్నాడు ఆవచ్చినవాడు తనదారిన తాను పోయాడు.

''అక్క అకలైతుంది అన్నవుందా'' అన్నాడు. ఆమె అతని అంటుకపోయిన డొక్కవైపు చూసింది. అప్పుడు ఆమెగుండె తరుక్కుపోయింది.

''ఇంక వండలేదు. ఎసరు కాగుతుంది కాసేపు ఆగితె– అంది భాధగ బయట తిరిగే ఈయనె యిట్లా వుంటె తన భర్త అని తలుసుకోగానే కన్నీళ్లు తన్నుకొచ్చాయి. కుక్కలు మొరిగిన చప్పుడు. ఎవరో వస్తున్నట్టు మూటలు సర్దుకుని లేస్తు–

''అన్నం ఉడికిందాక వుండలేను'' అని మూటలను భుజాన వేసుకుని

నిమ్మకాయలు'' అంటులేచి అక్కడినుండి కదలినాడు. అతను సందు మల్లే వరకు చూసి, బాబును ముద్దాడుతు, నిమ్మకాయలను వడిలోవేసి, రొండికి చెక్కుకుని బాబును రెండు చేతుల్లో ఎత్తుకుని ఉయ్యాల ఊపినట్టు ఊపుతు మురిసింది. ఎసరు కాగిపొంగి పొయ్యి చల్లారుతున్న చప్పుడు.

ఇక రాత్రంత కంటికి నిద్రే లేదు. మంచం మీద ముదుసలి మామ గర్రుపెడుతు పడుకున్నాడు. పందిట్లో కుక్క పడుకొని మధ్య మధ్య గునుసుతు వుంది. రెండు మూడు సార్లు తలుపు చప్పుడైనట్టు అనిపిస్తే లేచి కూర్చొని కాసేపు చెవులటుంచి ఎవరు రాలేదని నిట్టూర్చి బాబుని పొట్టలోకి చేర్చుకుంటు ''ఓరె నా తండ్రి రేపు మీనాన్న నిన్ను సూస్తారు. సూసి ముద్దులతో ముంచెత్తుతాడుర. అచ్చం నాలాగే వుండని మురిసి పోతాడుర కన్న'' అంటు పసి వాని ముఖంలోకి చూసింది. నిద్రలో ఆనవ్వు ముఖాన్ని చూసి ఓ సారి నిద్రాభంగం కాకుండా ముద్దు పెట్టుకుంది.

తెల్లారి వేములకోండ జాతరలో కుంకుమ కుప్పలను వెతుకుతు వుంది. అమె భుజాన పసివాడు. వాని తలకు కుచ్చుల కుల్ల. చేతులకు తెల్లనిరాల్లు పొదిగిన నల్లని పూసలు కుచ్చి కట్టింది. నుదుట, బుగ్గమీద నల్లని కాటుక బొట్టు పెట్టింది. కాళ్లకు రాగి వెండి కలిపి చేసిన కడియాలు తొడిగింది. మెడలో వెండికత్తి. బిల్లను వేసింది. మొలకు నల్లని దారం కట్టింది.

జాతరంతా తిరిగి చూసింది. అక్కడక్కడ కుంకుమ కుప్పలున్నా ఆయనలేడు. కళ్ల దివిటీలై వెతుకుతున్నాయి. మనస్సు వేయికళ్లే చేసుకొని వెతుకుతు వుంది. ఆయన మాత్రం కనబడలేదు. కాసేపైనాక

వస్తుండొచ్చు). ఈ లోపల గాజులన్న వేయించుకుందాం అని గాజుల దుకాణం ముందు కూర్చుంది. గాజులను చూస్తు ఆయనకు ఏరంగు గాజులైతే యిష్టమొ ఎన్నడు చెప్పలేదు. ఏనాడైన తీరిగ్గా యింటిపట్టు వుంటేకదా అనుకొని ''ఆ ఎర్ర గాజులు తొడుగు'' అని గాజు మలారం ముందు కూర్చుంది. భుజం మీద కొడుకు వాని నోట్లో బొటిమన వేలు. ఆదుకాణం వాడు గాజులను చూపిస్తు ధర చెప్పాడు. ఆమె సరే అంది. ''పాత గాజులు తీసియ్యమంటావా అన్నాడు ''అమ్మో వద్దు వాటిని అట్టనే వుంచి కొత్తయి తొడుగు'' అంటు గాజులు ఎక్కియ్యడానికి చేయి యిచ్చింది. అతను సరె అని గాజులను జత జతగ గలపి ఎక్కిస్తువుంటె అవి చిట్లిపోతువున్నాయి. అతనూ ముఖం చిట్లించుకుంటూ వున్నాడు.

చంకలోని బాబు ముందుకు మళ్లి రంగురంగుల గాజుల వైపు చూస్తు హు కొడుతు వున్నాడు. అప్పుడప్పుడు వంగి గాజులను అందుకోవాలని ప్రయత్నం చేస్తువున్నాడు. ''అమ్మా అట్ట బిగపట్టినట్టు రెక్క పెడితె గాజులెక్కపు'' అన్నాడు తన పళ్లు బిగుస్తు చికాకుగ గాజులవాడు.

ఆమె కదిలి కూర్చుంటు ఓసారి కుంకుమ కుప్పల వైపు చూసింది. ఆయన రాలేదు. కాని ఆయన గురించి పక్క దుకాణంలో అనుకుంటున్న మాటలు చెవిలో పడగానె భూమిగిర్రున తిరిగినట్టు అనిపించింది. కళ్లు మూతలు పడ్డాయి. వేములకొండ మీది దేవుడు గుట్ట మీదినుండి కిందజారి పడ్డట్టు అనిపించింది. గుట్టమీది గుండం అంత ఎర్రగై మనిషి రక్తంలా మారినట్టు అనిపించింది. సంకలోని బాబుజారి ఏడుస్తువున్నాడు ఆ ఏడుపువిని ఈ లోకంలోకి వస్తు బాబును ఎదమీదికి ఎగేసుకుంటు లేస్తు, ''నాకు గాజులొద్ద అన్న'' అంది అప్పుడామె గొంతు పూడకపోయినట్టు పలికింది. కళ్ల నిండా నీళ్లు, గుండె నిండా దుఃఖం.

ఆమె అక్కడినుండి కదిలి వచ్చిన దారివైపు నడుస్తు వుంటె జనం ఆరోజుతెల్లవారుజామున వలిగొండ దగ్గర రజాకార్ల కుంకువు సంచులతో వస్తున్న 'నాగన్న'ను తుపాకితో కాల్చి చంపింగ్రు'' అని అనుకుంటున్నది విని శోకమూర్తిగా మారింది.

••••

రామన్నపేటలో బస్సు ఆగింది. ఖద్దరువాలా దిగిపోయాడు.

ఇద్దరు పోలీసులు బస్సెక్కారు. చేతుల్లో తుపాకులు. కండక్టర్ టికెట్ అడగలేదు వాళ్ళేదో కాగితాన్ని చూపించారు. అది చూసి మళ్లీ ఆమె మాట్లాడసాగింది. ఈ సారి ఆమె ముఖ కదలికలు మారిపోయినాయి. దుఃఖం పోయి రోషం చోటుచేసుకుంది. తుపాకుల వైపు వాటిని పట్టుకుని కూర్చున్న పోలీసులవైపు తీక్షణంగా చూస్తువుంది. అపుడామె కళ్ళు ఎరుపు ఎక్కుతూ వున్నాయి. గుండెలో నుండి గతం తన్నుకొస్తువుంది.

''ముందు ఉద్యోగుల జీతాలు పెరగాలని సమ్మె సేసింగ్రా?

పెరగలేదు.

ఈ ప్రభుత్వాన్ని పడగొడదాం అన్నారా?

ఉద్యోగులంతా ఏకమై ఊరేగింపు తీసి, సభలు చేసి, ధర్నాలు సేసింగ్రా?

ప్రభుత్వం పడిపోయిందా? కాకపోతె నడిపేవాళ్ళు మారింగ్రు.

విద్యార్థులను రెచ్చగొట్టింగ్రా? స్కూల్స్, కాలేజీలను మూయించింగ్రా? ప్రభుత్వ ఆస్తులకు నిప్పు బెట్టింగ్రా? బస్సులను తగులబెట్టింగ్రా? టెలిఫోన్ తీగెలను తెంపించింగ్రా? చివరికి మాతెలంగాణాకు అన్యాయం జరుగుతుంది. ఏరే రాష్ట్రం కావాలన్నరా?

అవును ఆ మాటలతో నాయకులు మర్రి వృక్షమంత ఎదిగారు. విద్యార్థి లోకం జూలు విదిలించి మళ్ళీ గర్జించారు. ఊళ్ళకు ఊళ్ళు కదిలొచ్చాయి. పట్టణాలన్ని ఉరుకులు పరుగులు. విద్యుత్ శక్తికి అంతరాయం, హైద్రాబాద్ నగరం అంతా చిమ్మ చీకటైపోయింది. రాత్రికి రాత్రి భారత ప్రధాని నగరానికొచ్చి పరిస్థితులు సమీక్షించి వెళ్లినా, పరిస్థితులు యధాతథం, అల్లకల్లోలం.

రైళ్లను ఆపేశారు. రాష్ట్రాన్నంతా అతలాకుతలం చేశారు. జైళ్లన్ని ప్రత్యేక తెలంగాణ పోరాట కార్యకర్తలతో నిండి పోయాయి.

రాజకీయనాయకులు విద్యార్థి నాయకులు కలసి పోరాటాన్ని మరి ఉధృతం చేశారు.

ఊరేగింపులు హద్దులు దాటాయి. నినాదాలు ఆకాశాన్ని అంటాయి. అంతా అల్లకల్లోలం. ఎన్నో కుటుంబాలను కంటికి నిద్రలేదు. నిన్నటివరకు కలసి తిరిగినవాళ్ళు యిక తప్పుక తిరుగసాగారు. మాట్లాడకూడనంత మౌనం మనిషి మనిషి మధ్య పెరిగిపోయి అలజడి హద్దులు దాటింది. లూటీలు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం స్తంభించి పోయింది. అయినా తెలంగాణా నాయకుని చేతికర్ర కదిలి కదలి జనాన్ని కదిలిస్తూనేవుంది.

ప్రభుత్వం ప్రజల మధ్య పోరు పెచ్చరిల్లిపోయింది! అది చూసిన ప్రభుత్వం తుపాకులను ఎక్కు పెట్టింది! ఎన్ని చోట్ల లాఠీ చార్జీలు! టియర్ గ్యాసులు, మరెన్నో చోట్ల ఫైరింగులు-

ఎందరు నేలకొరిగారు-

సరిగ్గా అప్పుడే ''అమ్మా'' అని అరిచినపుడు పేగు గదిలింది. గుర్తొచ్చిందేమో ఆమె పెదవులు అదిరినయి. అప్పటివరకు మౌనంగ

ఆలోచిస్తున్న ఆమె ఒక్కసారె గట్టిగ అరిచి ఏడవసాగింది. పక్కనున్న ఆడవాళ్ళు ఆమె భుజాలమీద చేతులేసి ఓదార్చి కూర్చోబెట్టారు. అయినా ఆమె తలెత్తి - ''అగో అదే పోలీసు! అయే తుపాకులు నాఒక్కగానొక్క కొడుకును నిలువున కాల్చేసిరి. నావొక్క కొడుకే కాదు ఎందరి కొడుకులనో పొట్టన పెట్టుకుంద్రు. మాశోకం వూకేపోదు. తప్పక తగులతది''.

బస్సంత కలియజూసి ''మరి తెలంగాణ వచ్చిందా? మనిషిమనిషి మధ్య పరాయతనం పెరిగింది కదా. యింత జరిగినా అంతా మరిచిపోయి మల్ల వాళ్ళకే ఓటేసి గెలిపిస్తుంద్రా? ఇప్పుడు వాళ్ళు మంత్రులు! ముఖ్యమంత్రులు!''

బస్సు వలిగొండ బ్రిడ్జిమీదనుండి పోతువుంది. బ్రిడ్జ్ దాటగానే వేములకొండకు వెళ్ళే రోడ్డు కనపడింది. ''బస్సాపు'' అని అరిచింది సీటునుండి లేస్తు ఆమె.

ఇంత విని గూడ కండక్టర్ బెల్ కొట్టలేదు.

డ్రైవర్ గేర్ మార్చి బస్సు ఆపి, ఆ తరువాత వెనక్కు మళ్ళి, ఆ దిగుతున్న ఆమె వైపు చూశాడు.

ఆమె దిగుతూ దిగుతు పోలీసుల వైపు, తుపాకుల వైపు చూస్తు తనలొ తానె ఏదో గునుగుతునే దిగింది. మూర్తి లేచి వెళ్ళి ఆమె దిగేవరకు మెట్ల వరకు వెళ్ళి నిలుచున్నాడు.

''ఏంది సార్, మీరట్లనే'' కండక్టర్

కండక్టర్ వైపు చూస్తు

''ఆమె పిచ్చిదానిలాగ కనిపిస్తుంది కదా నీకు'' అన్నాడు మూర్తి కండక్టర్ పక్కన ఆగి.

''అయ్యొ ఆమె గూర్చి నాకెరుకే. ఆమె ఎన్నోసార్లు ఇక్కడ దిగడం చూశాను. బ్రిడ్జ్ దగ్గరికి రాగానే శోకమూర్తిగ మారిపోతుంది'' అన్నాడు డ్రైవర్.

''ఆమెకు మిగిలింది అదే కదా'' అన్నాడు మూర్తి డ్రైవర్ వైపు చూస్తు.

''గతం తెలుసుకోక గుర్రుమండుండు పిల్లడు'' అన్నాడు సత్యం తన సహజదోరణిలో. బస్సు కదిలి పరుగందుకుంది.

మూర్తి కండక్టర్‌నుద్దేశిస్తూ-

''క్లాసు పుస్తకాలు చదివితివి, పాసై ఉద్యోగం కొట్టేస్తివి. ఇంకా వేరే పుస్తకాలు గూడ చదువు, లోకం సంగతి తెలుస్తది'' అన్నాడు మూర్తి.

కండక్టర్ నోట్లను పేర్చుకుంటు విన్నాడే కాని మాట్లాడలేదు.

''గోర్కి రాసిన 'అమ్మా' అని ఓ పుస్తకం వుంది, చదువు. అది చదువితె యిప్పుడు పోయినామె పిచ్చిదో, మంచిదో తెలుస్తుంది.'' అంటు వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు.

ఆమె పిచ్చి ఈనకొచ్చినట్లుంది అని అనుకున్నాడే కాని బయటకు అనలేకపోయాడు కండక్టర్.

వలిగొండ వచ్చింది. బస్సు ఆగింది.

• 1998

దున్న

ఊళ్ళోని జనం అటూ ఇటూ పరిగెడుతున్నారు. కొందరు ఇళ్ళల్లో చేరి తలుపులు వేసుకుంటున్నారు, కుర్రకారు వేపచెట్లను, చింతచెట్లను ఎక్కి, మిద్దెలున్న వాళ్ళు మిద్దెలెక్కి చూస్తున్నారు కొన్ని తాటాకు దడులు పడిపోతున్నవి మరికొన్ని ఈతాకు పందిళ్ళు కూలిపోతున్నవి, కుక్కలు వెనక్కు వెనక్కు పరిగెడుతూనే మొరుగుతున్నవి. పందులు కంప చెట్లలో నక్కుతున్నవి. దున్న పోతు మాత్రం తోక పైకెత్తి మూతినివిరిచి పట్టి బుస కొడుతూ ఇష్టం వచ్చినట్టు పరుగులు పెడుతున్నది దాని వెనకాల కొందరు యువకులు కర్రలతో చింతల తోపువైపు గెదిమే ప్రయత్నం చేస్తునారు.

అప్పుడప్పుడు ఆ దున్నపోతు చెవులు నిక్కబొడిచి వాళ్ళ అలికిడినే వింటూ కనుగుడ్లను ఓరగ పెట్టి వాళ్ళ కదలికలనే చూస్తోంది. బాగా బలిసి నున్నగా నల్లగా నిగనిగలాడుతూ దృఢమైన కొమ్ములతో భయంకరంగా ఉంది. ఆ దున్నపోతు వట్టి దున్నపోతు కాదు అది అమ్మోరి దున్నపోతు. ఊళ్ళో వాళ్లకు ఏ రోగాలు రావద్దని, పంటలు బాగా పండాలని, రెండేళ్ళ క్రితం రెండేళ్ళ దూడను వదిలితే, అది ఆ చేను ఈ చేను మేసి బాగా బలిసి తిన్నది అరగక అప్పుడప్పుడు పరుగులు పెడుతూ ఉంటుంది. దాన్ని ఎవరైనా ఏమైనా అంటే పగబట్టి వాళ్ళ

పని పడుతుందట. ఓ సారి ఓ పశువులకాపరి కర్రచూపి విదిలించునందుకు వాడిని తన కొమ్ములతో లేపి ఎనుగులో ఎత్తేసిందట. మరోసారి మంచె మీది నుండి పిట్టలు రాకుండా వడిసెలతో రాళ్ళు రువ్వితే ఓ రాయి దానికి తగిలితె, మంచె దిగిందాక మాటుకాచి అతని పక్క టెముకలు విరిగే వరకు పొడిచిందట. ఇలాంటివే ఇంకా ఎన్నెన్నో—

అది పచ్చని చేను మేసినా, పండిన చేను తొక్కినా దాన్ని కొట్టొద్దు! ఎవరూ కొట్టరు!! ఎనుగు, విరగదొక్కినా దొడ్డిని పాడు చేసినా, ఎవరూ ఏమీ అనవద్దు! అనరు!! ఏమన్నా అంటె అమ్మవారికి కోపమొస్తుంది. "అమ్మవారికి కోపమొస్తె ఊరికి అపద వస్తుందని'' కరణంగారు మరీ మరీ చెబుతుంటారు. అలా చెప్పింది వినకుంటే కరణంగారికే కోపం వస్తుందట. కరణానికి కోపమొస్తె ఇక చెప్పేదేముంది? కానీ ఈ రోజు దాన్ని కర్రలతో తరుముతున్నారు. అంటే కరణం ఊళ్ళో లేడన్నమాట. కరణం ఊళ్ళో లేక పదిరోజులు కావస్తుంది. ఆయన ఊరుని ఇన్నిరోజులు వదిలి ఉండడం ఇదే మొదటిసారి. కరణీకాలను రద్దుచేసినట్లు రేడియో వార్తల్లో విని జిల్లా కెళ్లి మరునాడు అదే వార్త వివరంగా ఉన్న దినపత్రికను చంకలో పెట్టుకొని వచ్చి మళ్లీ అదే సాయంత్రం వెళ్ళాడంతే తిరిగి ఊరి మొహం చూడలేదు.

ఊళ్ళోకి జీపు వస్తున్న శబ్దం వినగానే దున్నపోతు

బెదరి ఊరవతలికి పరుగుతీసింది. జీపు ఊళ్ళొకొచ్చి ఊరి మధ్యన ఉన్న గుడివైపు దూసుకుపోయింది. అది చూసిన మస్కూరి దాని వెనకాల పరిగెత్తాడు.

"అవునూ! కర్ణపోడు ఇంకా దస్త్రరం ఒప్పజెప్పలేదట కద!" ఊళ్ళోకి వెళుతున్న జీపు వైపు చూస్తూ ఓ ముదుసలి అన్నాడు.

"అవునట" ఆ రోజు దినపత్రికను చదవడంలో మునిగివున్న నడీవయస్కుడు.

"దేశమంత ఇయ్యంగలేనిది ఊనికేమొచ్చిందో. ఇంకెన్నేళ్ళు ఏలుదామనకుంటుండో ఊరిని" నిష్ఠూరాన్ని వ్యక్తపరుస్తూ మరో వ్యక్తి.

"ఉన్నదంత దోసుకునే! ఏ మున్నదింక ఏలటానికి''-

అందరుకలిసి హైకోర్టుకు పోయింౖడట. ఏమైద్దో ఏమో యాడాలె'' పత్రిక చదువుతున్న వ్యక్తి.

"ఏమయ్యేది లేదు. వాల్ల పని తీరినట్టే. మాలిపటేల్, పోలీస్ పటేల్ ఇచ్చినట్టుగ, ఈయన కూడా కాయితాలొప్పజెప్పి నలుగురితో నారాయణ అనాలె అంతే!" ఇంతకు ముందు నిష్ఠూరాన్ని వ్యక్తపరిచిన వ్యక్తి తన నిర్ణయాన్ని తెలిపాడు.

"ఈనిది అనికి అనిది ఈనికి పెట్టి, నడుమ కైలాటకం పెట్టె. ఆబట్టేబాజీ చేతలు ఇగసాగవు"

పేపరు చదివే వ్యక్తికి టీ గ్లాసు అందిస్తూ అన్నాడు తన కడుపులోని కసిని కక్కుతూ టీకొట్టు సాహెబ్. అక్కడ జరిగే చర్చల నిర్ణయాన్ని ప్రకటించే అధ్యక్షుని లాంటి పాత్ర ఆతనిది. అయినా ఈడు, కాయితాలను ఎందుకిస్తలేడో" చదివిన పేపర్‌ను మరో వ్యక్తికిస్తూ.

"దాంట్లోనే ఉంది కిటుకు ఇంతకు ముందు సూడలే ఆ దున్నపోతుని బాగ తినమరిగి'' అన్నాడు హోటల్ సాహెబ్.

ఊరి మొదట్లో ఉన్న టీకొట్లో ఇలా జరుగుతోం. సంభాషణ.

పటేలు పట్వారి వ్యవస్థను రద్దు చేసిన తర్వాత చాలా మంది తమ తమ రికార్డులను ప్రభుత్వానికి సమర్పించారు. ఇవ్వని వాళ్ళల్లో ఈ ఊరి కరణం ఒకరు. ఈయన పేరు రంగా రావు. రాంగ్‌రావ్' అని కొంటె పేరుతో పిలుస్తారు కొద్ది ఇంగ్లీషు నేర్చిన పదో తరగతి ఫేలయిన కుర్రకారు. ఈయన తహసీల్ ఆఫీసులో పిల్లి, ఊళ్ళో పులి.

ఆ ఊరికి రెండు పెద్ద చెరువులున్నాయి. అందుకని వరి పంట ఎక్కువే చేపలూ పుష్కలం. ఆ ఊరి చుట్టూరా పెద్ద తాటి వనం ఉంది. కాబట్టి కల్లు కావడం ఎక్కువే కాపులకు. కర్నాలకు వచ్చే వారికి పొయ్యే వారికి పోను నాలుగైదు పట్టణాలకు ఇక్కడ నుండే లారీలతో సరాఫరా కూడా జరుగుతుంది. ఇక ఊరి రాబడి మనం ఊహించవచ్చు. అందుకని రంగారావు ప్రభుత్వానికి కాయితాలు అప్పజెప్పకుండా తిరుగుతున్నాడు. అందుకే అతనికి పెట్టిన రాంగ్‌రావు పేరు సరిపోతుందని పిస్తుంది.

ఆ రోజు మాత్రం కొత్తగా నియమించబడ్డ విలేజి అసిస్టెంట్ గారిక్కి చార్జి విప్పించడానికి ఆర్ ఐ గారు వచ్చారు. మస్కూరి ముందు నడవగా గుడిని అనుకొని ఉన్న కార్యాలయపు గదిని చేరారు. తాళం విరగొట్టి చూశారు. అందులో ఏమీ లేవు, రెండు ఖాళీ ఆయిల్ పీపాలు, మరో రెండు గడ్డ కట్టిన సిమెంటు బస్తాలు తప్ప.

రంగారావు ఇంటిని సోదా చేయడానికి వెళ్ళారన్న వార్త ఊరంతా పాకింది జనం గుంపులు గుంపులుగా రంగారావు ఇంటి చుట్టూ మూగారు. రెండు ఎకరాల ఖాళీ స్థలంలో నిర్మించిన ఆ భవనం నగిషీలు చెక్కిన పెద్ద పెద్ద దర్వాజాలతో నవాబు గారి దేవిడీలా ఉంది. రంగారావుగారికి వచ్చే జీతం పందల్లో ఐనా వేలు సంపాదించే వ్యక్తి ఇల్లులా ఉంది. ఆ ఇల్లుచూసి ఆయన ఆదాయాన్ని అంచనా వెయ్యొచ్చు.

గుమిగూడిన జనంలో రకరకాల మాటలు. ఆ ఇల్లు నిర్మాణం మూడేళ్ళ జరిగిందట. ఈ వూరి రైతులు కొట్టిచ్చిన బండ్ల కొద్దీ తుమ్మచెట్లతో ఇటుకల బట్టీలను కాల్చారట. అంతే కాదు జాగీరు భూములను హరిజనులకు పంచగా వాళ్ళ తోటల్లో ఉన్న పెద్ద పెద్ద చింత, మామిడి, చెట్లను నరికి సున్నం కాల్పించారట కూలి లేకుండానే కులాల వారీగా పనిచేసి ఆ భవనాన్ని నిర్మించారట. ఈ పనులు జరిగినన్ని రోజులు గౌండ్ల వాళ్ళు వంతులువారీగా కుండలకొద్దీ కల్లు పంపేవారట. ఎందరో అధికారులు విస్కీని తలదన్నే ఈ ఊరి గట్టి కల్లుని తాగి ఈ భవనంలోనే విశ్రాంతి తీసుకునేవారట. ఆటువంటి ఇంటినిసోదా చేస్తామంటే ఆ ఇంటి ఆడవాళ్ళు, పిల్లలు అందరు ఒక్కసారే బిత్తరపోయి చూస్తునిలుచున్నారు.

మగవాళ్ళు ఊళ్ళో లేరు కాబట్టి ఇంటినిసోదా జరపడానికి వీల్లేదని కరణం భార్య అడ్డు చెప్పింది. అంతేకాదు తాళాలు తియ్యొద్దని అడ్డంకూడ నిలుచుంది. అయినా సోదజరగడం ఆగలేదు. చుట్టూరా ఉన్న జనం రంగారావు ఇల్లు సోదా జరుగుతుంటే చిరునవ్వుతో చూస్తున్నారు. ఎంతోమంది మగ వాళ్ళను బానిసల కంటే హీనంగా భావించి వాళ్ళ వాళ్ళ ఆడవాళ్ళ ముందే బూతులుతిడుతుంటే తలొంచుకొని నిలుచున్న వాళ్ళందరూ కరణం పరువు బజారులో మురికి కాలువలై పారుతూ ఉంటే కసిగా చూస్తున్నారు. ఇల్లంతా వెదికినా ఎలాంటి కాయితాలు బయటపడలేదు. ఆర్ ఐ కి అర్ధంకాక మస్కూరి వైపు చూశాడు. మస్కూరి వెంటయ్య తన ఉద్యోగ రీత్యా కరణం అడుగులకి

మడుగులొ త్తినాలోలోపల అతనంటే ఎంతో కోపం పగఉన్నాయి. అతనికి అలా పగ ఉండటానికి కారణం అతనికి ఇస్తానన్న పోరంబోకు భూమిని మరొకరికి పట్టా చేయించడమే!

ఆ రోజు పెంటయ్య కళ్ళ ముందు తిరిగింది....

"పంతులుగారు పోరంబోకు చెల్కగుడ్డం నాకిస్తనంటిరి. మరిగ పట్ట జేయిస్తే తమరి పేరు చెప్పకొని ఒతుకుత"

"చూద్దాం చూద్దాం" కరణం

"సూద్దాం అనకుండ్రి! మొదటి సంది తమరి కాళదగ్గరే పడివుంటున్న–గులాపోన్ని కాస్త నా పేర్న జేయిస్తే"

"చేయిస్తరా"

"గట్ల అనుండ్రి కాల్మొక్త" అంటూ చేతికర్రను ఎదమీద వొదిలి రెండు చేతులు జోడించి నమస్కారించాడు.

కరణం ఓ చిరునవ్వు నవిలేసి–

"ఎవర్రా! యింతకు ముందు కర్రలు పట్టుకొని ఉరుకుతూ వుండ్రూ?"

"అల్లా? పండిని కొడుతుండ్రు పంతులు"

''ఎవన్నడిగి కొడుతుంంద్రు''!

"ఆల్లపందే అది''

"అవ్వనా! ఆల్ల పందే కనీసం నిన్నన్న అడిగింద్రా?"

"యింగ అడిగినట్టే అనుకోంండి. ఏదో నాగ్గాడ యింత'' మాటలను మింగుతూ అన్నాడు.

"గింత కాదు, మరింత కావాలను. అది కూడా మంచి వార్లే కావాలను. అర్ధమైందా?" పెంటయ్య కదిలాడు.

"అవేయ్" కరణం

'ఆ' అంటూ ఆగాడు

"అట్లనే పెద్దగౌడ్ కాడికి పోయి, ఆ వాగుదగ్గర వంక తాడు లేదు? దానికి ఎల్లిందంత పంపమను. నీల్ల సుక్క కల్వొద్దు సుమా!'

'అయ్య'

,,ఆల్లు చింతలకిందనే దిగినట్టున్నరు'' గొంతు చిన్నగ జేసి అడుగుతు, పెంటయ్య దగ్గరికి వచ్చి ఏదో చెప్పబోయాడు.

''తమరు చెప్పాలా్న-''

"అవును వాల్లు ఎన్నాళ్లుంటరట ఇక్కడ"

"నేను అడగలేదయ్యా"

"గుడిసెలు మూడున్నయి. మందిఎదందరు"

"ఒక గుడిసెలో ముసలోల్లుంటరు. ఇంకోదాంట్ల అనిబిడ్డ వుంటది"

"ఆ వయసుది అనిబిడ్డేనా?"

"ఆ"

"దూరంగ జూసిన"

"అమ్మో పసుగ్గొమ్మ'

"మొగడు లేడా?"

'యిడిసి పెట్టిండంట. పడుసుపోరగాల్లందరు వూరికే దానినే సూసుకుంట తిరుగుతుండ్రు. అదేమో పొద్దుకూకులు పందుల మేపుకొచ్చి రాతిపేల్ల గుడిసెల పడతది"

'అంతే'

మసూర్కారి నవ్వాడు. నవ్వుతూనే అక్కణ్నుంచి కదిలాడు

రాత్రి బాగా చీకటయ్యింది. అపుడపుడూ వాన చినుకులు రాలు తున్నవి. చింతచెట్టు మొదట మొదటి గుడిసె దగ్గర, ఓ మండుతున్న కుంపటి, దాని చుట్టురా కూర్చుని కల్లు తాగు తున్న వాళ్ళతోనే పెంటయ్యా ఉన్నాడు.

గొడుగుపట్టుకొని, ధోవతిని పూర్తి మోకాళ్ళ వరకు మడిచి పట్టుకొని, మూడవ గుడిసె ముందుకొచ్చి ఒకసారి అటూ ఇటూ చూసి లోపలికివెళ్ళి తెచ్చిన గొడుగును విప్పిగుడిసె ద్వారానికి అడ్డంగ పెట్టాడు కరణం.

అంతవరకు పడుకొని ఉన్న స్త్రీ లేచి కూర్చున్నటుకంది పిరుపుల చప్పుడు, గాజుల గలగలల శబ్దం ఒకేసారి విని పించాయి. అప్పుడు ఆమె కొంగు బుజంపై నుండి ఒడిలోకి జారి ఆగింది ఆమె పంగి నిండు కల్లు పటుకను వంచి గ్లాసులను నింపగ, అంచులనుదాటి పొరలి నేలన ఇంకిపోతున్నట్లు ఓ మాదిరిబుసబుస శబ్దం.

బాగా కాలిన పంది వార్ల మీద మిరియాలపొడి చల్లి గిన్నె నిండ తెచ్చి గుడిసెకు అడ్డంగ ఉన్న గొడుగును జరిపి, గిన్నెను లోపలికి నెట్టి మళ్లీ గొడుగు సరిచేసి పోతూ "గిన్నె లోపలికి తీస్కోని, ముక్కలను తినుపించుకుంట దొరను కుసీచేసి, యింత సినగని వస్త్రం అడుక్కో" అంటూ వచ్చినంత వేగంగా చింత చెట్టు మొదలు వైపు నడిచింది. గుడిసెలోపలున్న యువతి తల్లి.

కరణం ఎంతో ఇష్టంగా ఆమె అందిస్తున్న మాంసపు ముక్కలను తినసాగడు. ఆమె తినిపిస్తూ, తాపిస్తూ, నవ్వుతూ నవ్విస్తూంది.

"పంది కూర మీరు కూడా తింటర పంతులూ!" విస్తుపోతూ అడిగింది ఆమె.

"పంది పరమాత్ముని స్వరూపం ఇష్టంగా భోంచేస్తాం''

కల్లు పటువ ఖాళీ అవుతుంది, మాంసం ముక్కలు మాయం ఎవుతున్నవి.

"నా యేలు కొరికేవు" అంది మాంసముక్క నోట్ల పెడుతూ కవ్వింపుగా.

కొరికితే ఏమవద్ది అన్నట్టు చూసి, తినిపిస్తున్న ఆమెచేతిని తనచేతితో ఓసారి వొక్కి వదిలి' రవిక ముడి విప్పాడు. ఆ తర్వాత ఒకరి వీపున మరొకరి చేతులు. పాతికేళ్ళ పరువం కరణం కళ్ళల్లో ఇమిడి పోయింది,

కోడి కూసింది. మసూ్కరి మైకంకాస్త దిగింది. తెల్లారితే అందరూ చూస్తారు. అందుకని కరణాన్ని లేవడానికి మూడవగుడిసె ముందుకొచ్చాడు. మత్తుగ నవ్వులు వినిపిస్తున్నాయి లోపల నుంచి.

"నీ సిగ తరగ! ఎంత జాణవే నువ్వు. ఎంతటి సుఖాన్ని ఇచ్చావు. దొమ్మరింట్ల పుట్టినా దొరసాన్ని మించినవు"

"హు" అంటూ ఆతని ఎదమీద తనముఖాన్ని అనించి-

"అయితే నేను ఈ ఊర్లనే ఉండిపోనా!"

"వుండిపో కానీ ఈ విషయం...."

"ఎవ్వరికి తెల్వకుంట వుంచుతకానీ...." అంటూ ఎద మీద నుండి లేచి అతని కళ్ళల్లోకి చూసింది. అప్పుడు ఆమె కళ్ళ చుట్టుకరిగిన కాటుక మరీ వెడల్పు అయి, రాత్రంతా నిదుర కరువైనట్లు ఓ మాదరి అలసటను సూచిస్తుంది.

"కానీ"

"నాకింత సినగని వస్త్రిం ఇప్పిస్తే" అంటూ అతని ధోతిని సరిచేసింది.

"అంటే" అంటూ ఆమె ఎత్తైన రొమ్ముల మధ్య చూపును నిలిపాడు.

అది గమనించిన ఆమె ఓసారి గట్టిగా కౌగిలించుకొని వదిలి కరణం కళ్ళల్లోకి చూస్తూ-

'తెలవదా' అంటూ అతని చెవి దగ్గరికి ముఖాన్ని పోనిచ్చి

నపుడు రాత్రి తలలోనలిగిన పూలు రాలికిందపడ్డాయి.

తెలవదు అన్నట్టు తలూపాడు

ఆమె నవ్వుతూ చెవిలో ఏదో చెప్పింది.

అంతే! తనకిస్తనన్న పోరంబోకు భూమి ఆమె పేర్న పట్టా చేయించాడు కరణం. అది గుర్తొచ్చేసరికి మస్కూరి పగకు పదునొచ్చింది. కసిగ పళ్లుకొరికి తుపుక్కున ఉమ్మి, లోలోపల తిడుతూ ఆర్ ఐ వైపు చూశాడు. కాయితాలు ఎక్కడ దాచింది చూపిస్తరండని సైగ చేశాడు. తను ముందు, ఆర్ ఐ వెనక నడవగా ఇద్దరూ పిడకల గూడు వరకూ వచ్చారు. పెంటయ్య తన చేతిలోని కర్రతో పిడుకల గూడుని కూలదోసాడు గూడు మధ్య తెల్లనిగుడ్డలమూట బయటపడింది. పెంటయ్య విప్పి చూసి అర్ ఐకి చూపించాడు. ఆర్ ఐ అన్నీ తిరగేసి చూశాడు. ఒకరి భూమి మరొకరు కొన్నట్టు కొన్ని దస్తావేజులు, చిట్టాను పట్టి చూస్తే వసూలు చేసిన రకం అంతా ఖజానాలో జమ చేసినట్లు చాలనుల నమోదు దాఖలాలు ఏమీలేవు. మాఫి అయిన కార్లకు రకము వసూల్ చేసినటు కచ్చాచిట్టాలు కనిపించాయి. చౌఫస్ల, ఫహణీలను చూడగ అన్ని మార్పులు జమాబందీలో అమలులేవు. రజాకార్ల తర్వాత పాకిస్తాను పెళ్ళిన వాళ్ళ భూములు మరొకరు కొన్నట్టు దస్తావేజులు ఉన్నాయి. కరువు కాలంలో ప్రభుత్వం మంజూరు చేసిన గడ్డిని ఎప్పుడూ పంచ లేదు. అసలు అలాంటి గడ్డి ఊళ్ళో కెప్పుడూ రానేలేదట. కానీ

ఒచ్చినట్టుగ, రైతులకు పంచినట్టుగ కాగితాలపై వేలిముద్రలు!

అతనికున్న చెలుకలు, బావులు, సీలింగ్‌లో పోకుండా చుట్టాల పేర్నకొంత, తోటలు పెంచి కొంత కాపాడుకుంటూ వచ్చాడు ఎంతో మంది రైతుల పట్టా కాయితాలు కరణం దగ్గరే ఉన్నాయి

ఆర్ ఐ కాగితాలను వివరంగా చదివి వాటిని వేరుచేసి, వాటిల్లోని పట్టాలు ఎవరెవరి పేరుమీద ఉన్నవో వాళ్ళకుఇచ్చాడు తరతరాల ఊరి గుట్టు పట్వారీ పందిరి దాటి ప్రజల్లో కొచ్చింది. మందిని వరసలో నిలిపి "పటేల్ ఒప్పజెప్పినట్టు ఈ కర్నపోడు ఊకే కాయిలతాను వొప్పజెప్పక ఏందన్న! ఈ బాగోతం అంటూ మళ్ళీవున్న చోటికే వచ్చి తనచేతి కర్రను సంక కింద ఆస రాగ పెట్టుకుని నిలుచున్నాడు పెంటయ్య.

"ఏం మస్కూరన్నా రాంగ్‌రావు ఈ ఊరికి రానేరాడ" అక్కడున్న కుర్రాళ్ళల్లో ఒకడడిగాడు.

"వస్తడో సస్తడో ఎట్లసెప్పుతం" ఎడమచేతిని ఓమాది రిగా తిప్పుతూ ఏసారినట్టుగా చెప్పాడు పెంటయ్య.

"మీ మీ శిస్తులు సకాలంలో చెల్లించి వీటిల్లో నమోదు చేయుంచుకోవాలి, మీ భూమి హద్దుల మీద మీకేమైనా అనూమానాలుంటే తిరిగి కొలత వేయించుకోండి" అని చెప్పాడు

విలేజి అసిస్టెంట్.

అపుడేకాలేజీ నుండి వచ్చిన ఉడుకురక్తం కాబట్టి జరిగిన అన్యాయాల్ని చూస్తూఉంటే అతని వళ్ళు మండిపోయి కళ్ళు ఎర్రపడ్డవి. అందువల్ల అతను ఉద్రేకంతో కరణం పన్నిన కుట్రలన్నీ విప్పి చెపుతూవుంటే ఆఊరి ఆడ జనం ముక్కుమీద వేలేసుకుంటున్నారు. మగవాళ్ళు కళ్ళెర్ర జేస్తున్నారు. కాగితాల మీదున్న విషయాలకు జనం చెబుతున్న విషయాలకు ఎక్కడా పొంతన లేకుండాపోయింది. కసితో కోపంతో అక్కడవున్న జనం పిడికిళ్ళు బిగుస్తూవున్నవి. వేడిశ్వాసలను వదులుతూ అందరూ ఒక్కసారే కరణం ఇంటి వైపు చూస్తున్నారు. ఏదో ప్రళయం రానున్నది గ్రహించిన ఆర్ ఐ వాళ్ళని వారించే ప్రయత్నంచేశాడు. అయినా జనం వినలేదు. పోలీసుకు రిపోర్టిస్తానన్నాడు. ఎవ్వరూ పట్టించు కోలేదు. కరణానికి ఇంతవరకు నీడలా ఉన్న మస్కూరి ఈ రోజు విలేజి అసిస్టెంట్ వెంట ఉన్నాడు. అందరూ కరణం ఇంటిని చుట్టు ముట్టారు. జనం నానారకాలుగా తిట్టారు "ఈ ఊరిని తన జాగిరుఅనుకునే, అందిన కాడిల్ల అందరినీ దోసుకునె! ఎదురుతిరిగి నోల్లవి ఏదో కేసులో ఇరికించి పోలీసోల చుట్టు కోర్టులచుట్టు తిప్పిచ్చె, కట్టెకమ్మగిట్ల తెచ్చుకుంటే కట్టేసి కొట్టిచ్చె. ఎవ్వలన్న ఆకలిగాని దూపగాని కల్లుగట్ట దొంగత నంగ తాగితే గుండు కొట్టిచ్చి గాడిద మీద ఊరేగిచ్చె. మరి ఈడు ఇన్ని తప్పులుచేస్తే మరి ఈన్నెందుకు వొదలాలె? ఈ దస్త్రాలను మార్చడం, జనాన్ని మోకచేయడం, కల్లా కట్టెల దొంగతనం

కంటే ఎక్కువ గద! ఊరికి తగిన సిగిచ్చి సెయ్యాలె. ఎన్నాళ్లు దాసుకొని తిరుగుతడు" అన్నాడు ఆవేశంగా మస్కూరి పెంటయ్య. కరణం నౌకరి ఊడి, తన నౌకరి ఉన్నందుకు మురిసిపోతూ కనిపించిన వాళ్ళందరనీ పలుకరిస్తున్నాడు. రకరకాల వ్యక్తుల రకరకాల మాటలు. ఒక్కొక్కని కళ్ళనుండి ఎప్పటి కోపమో నిప్పులై దూకుతున్నవి.

వీళ్ళరాకను గమనించిన కరణం భార్య పిల్లలు వరండాక పరకు వచ్చి భయంభయంగా చూస్తున్నారు.

మీరంతా కరణం వచ్చేవరకు ఆగాలి. అంతే కాదు మీకు జరిగిన అన్యాయాలను ప్రభుత్వానికి తెలియపరుచుకొని న్యాయం జరిగేటట్టు చూసుకోవాలి. లేదా కోర్టుకు వెళ్ళాలి. ఏదిచేసినా చట్టప్రకారంగా చేయాలి కానీ ఇతని ఇంటిమీదపడి ఏవో పాత పగలను తీర్చుకుందామనుకునే మీ దోరని సరైనది కాదు" అని అన్నాడు ఆర్ ఐ.

"ఆయన వొచ్చినాక ఓ మీటింగ్ పెట్టి అన్ని విషయాలు అడుగుదాం వదలొద్దు. అన్యాయాన్ని ఎదిరించవలసిందే కాబట్టి మీరందరూ దయచేసి వెళ్ళవలసిందిగా కోరుతున్నాను'' అని పిడి అసిస్టెంట్ అనగానే తమలో తామే గొణుక్కుంటూ అందరూ అతికష్టంగా అక్కడించి కదిలారు. వినగూడని మాటలను వొదిలారు.

♦ ♦ ♦

ఊళ్ళోకి బస్ వచ్చి పోతుంది కాబట్టి అన్ని డిపార్టుమెంటల వాళ్లు వస్తూవున్నారు. వ్యవసాయ శాఖవాళ్లు, ఆరోగ్యశాఖవాళ్ళు సినిమా చూపించే వాళ్ళు రోజు ఎవరో ఒకరు వచ్చి పోతూనే ఉన్నారు. అన్ని శాఖల వాళ్ళు వచ్చినట్లుగానే ఆరోజు పశు వైద్యశాఖవాల్లు వచ్చారు. ఊళ్ళో దున్నపోతు సృష్టిస్తున్న దుస్థితిని విన్నారు. గ్రామంలో కొంత మంది బాధితులు దాని ఆగడాలనూ, అరాచకాలను అరికట్టాలన్నారు. ఊరికి మేలు జరిగే మాట అటుంచి దానివల్ల జరిగే కీడుని భరించడం కష్టమైందన్నారు, ప్రజలు ఫిర్యాదుల మేరకు పశువైద్యశాఖాధికారులు పగ్గాలను విసిరారు. కాళ్ళుకదలకుండాకట్టేసి కొమ్ములను నేలకు అనగపట్టి సంభందిత పరికరంతో విత్తు కొట్టారు కొన్ని రోజులు ఆ చెట్టు నీడన ఈ చెట్టునీడన పడుకొని ఆ తర్వాత అది పుట్టిన దొడ్డివైపు పోయిందా దున్న అంతే కాదు అది మళ్ళీ ఎన్నడూ పరుగులు పెట్టలేదు. ఊరి జనం అది ఇదని గాని గివా తర్వాత ఎవరూ పట్టించుకోలేదు.

వారం తర్వాత ఓ రోజు సాయంత్రం మాజీ కరణంగారు బస్సు దిగి తన ఇంటివైపు వెలుతూవుంటే ఎవరూ పలుకరించ లేదు. నడిబజార్లో పడుకొని ఉన్నఅమ్మవారి దున్న కరణాన్ని చూడగానే లేచి ఓ మాదిరి దీనమైన శబ్దం చేసింది. దున్న పోతుని ఆ ఆకారంలో చూడగానే కరణానికి కళ్ళు తిరిగినట్లైముసిరిన ఆలోచనలతో ఇంటివైపు నడిచాడు.

ఆరేడువందల వరకు గడపలు వున్న ఆ వూళ్ళో ఎక్కువ మంది కూలి నాలి మీద ఆధారపడి బ్రతుకుతున్నవారే. నిజాము పాలన ఎన్నో ఏండ్ల క్రితం అంతమైనా వాళ్ళ ప్రతినిధులు, రామిరెడ్డి పటేలు, రంగారావు దొర ఇంకా బ్రతికే వున్నారు.

దేవుని భూమి

ఎంతో పెద్ద గుడిని కట్టించగలిగిన ఆ పెద్దమనుషులు బడిని గురించి పట్టించుకోకపోవడం వల్ల ఆ వూరికి హైస్కూలు కూడ రాలేకపోయింది. అందుకనే ఆ వూరి బాలురు ఏడవ తరగతి కంటే ఎక్కువ చదవలేక పోతున్నారు. రావుగారి పిల్లలు, పటేలు పిల్లలు మాత్రమే పట్టణంలో చదువుతున్నారు.

రహదారి నుంచి వూళ్ళోకి రోడ్డులేదు. బస్సు రాదు. వున్న బండ్లబాట కూడ సరిగ లేని కారణాన ప్రభుత్వ అధికారు లెవ్వరు ఆ వూరికి రానేరారు.

ప్రభుత్వం మిగులు భూములను హరిజనులకు పంచాలంటుంది. ఆ వూళ్ళో ముప్పది ఎకరాల బంచరాయి రోడ్డు ప్రక్కమ్మటే ఉంది. దాని మరో ప్రక్కన పాడుపడ్డ దేవాలయము. చుట్టూర తాడి చెట్లు. "ఆ భూమి దున్నుకుంటాము" అంటున్నారు ఆ గ్రామ హరిజనులు. "అబ్బె-వీలులేదు అంటున్నారు" దొర, పటేలు, ఇతర భూస్వాములు.

"ఏదో ఓట్లకోసం కాని లేకపోతే వాళ్ళకెందు కివ్వాలంట" పటేలు.

"భూమినిస్తే ఓట్లు వేస్తారా! ఎవరు ఆరోజు కల్లు,సారకిస్తే వానికే" దొర.

"అయినా బంగారంలాంటి ఈ భూమిని వాళ్లకు ఇవ్వడం ఏమిటి. ఏ సావుళ్ళో చూపిస్తే పోలే" పటేలు.

"సొల్లు లేవు, వల్లకాడు లేదు. అసలు వాళ్ళకు భూమెందుకంటా. గొడ్డుగోదా లేని సన్నాసులూ, వాళ్ళేమి పండించి చస్తారూ? ఒక వేళ ప్రభుత్వం ఇచ్చినా, ఎన్నాళ్లు! మళ్ళీ ఏ నొప్పికో, ఏ రోగానికో లేదా పెళ్ళికో-కాకుంటే తాగుడుకో కుదువ పెట్టరూ. ఆ తర్వాత తీసుకున్న డబ్బు కట్టలేక మళ్ళీ మనకు అనటగట్ట మానరు "

బంచరాయి చెలకలో హరిజనులు చెట్లు కొడుతున్నారని తెలిసి ఆపడానికి వెళుతున్నారీ మహానుభావులు. వారి వెనక వూళ్ళో జనాన్ని కులాలవారిగా లేపుకొస్తున్నాడు మస్కూరి మాదన్న.

"భూమిలేని పేదవాళ్ళకు మిగులుభూమిని పంచాలి అనే కదా ప్రభుత్వము ప్రకటించింది. పేదవాళ్ళు అన్ని కులాలలోనూ ఉన్నారు. మరి వాళ్ళ మాటేమటి. వీళ్ళకూ భూమి కావాలి". రామిరెడ్డి చెపుతూ పోతున్నాడు. రంగారావు హఠాత్తుగ ఆగి. రామిరెడ్డిని రెక్కపట్టి దగ్గరకి లాక్కొని "ఈ మాట అక్కడ

"నీ ఓటు పాడుగాను. నీకు ఎన్ని ఓట్లు కావాలో నా మీద వదిలిపెట్టు నేను చూసుకుంటా. ముందు ఈ భూమిని ఎవ్వరి పాలు కాకుండా చూడు. రోడ్డుప్రక్కల భూమి ముందు ముందు

వాళ్ళు ముందు అనేవుగట్టి. వాళ్ళు మాకూ కావాలని కూర్చొంటారు."

"అందర్కి కాస్త కాస్త యిప్పిస్తే రేపు పంచాయతీ ఎన్నికల్లో నాకు తప్పక ఓటు వేస్తారూ అని-" రామిరెడ్డి.

ధర పలుకుద్ది. రేపు మన పిల్లలకు ఏ ఉద్యోగము దొరక్కపోతే ఏదైనా ఇండస్ట్రీ. ఆఖరికి కోళ్ళఫారమైనా పెట్టొచ్చు. లేదా కొన్నాళ్ళాగి ప్లాట్స్ చేసి అమ్మితే పైసలే పైసలు" కర్ణం తన ప్లాను బయటపెట్టక తప్పలేదు.

"ఇదిగో రామిరెడ్డీ. ఎన్నికల్లో నిన్ను గెలిపించే భారం నాది ఈ విషయంలో నా మాట ఔనను. నేను అన్నీ చూసుకుంటా." "సరేసరే" అంటూ ఇద్దరూ బంచరాయి చెలకవైపు నడిచారు.

అప్పటివరకే ఇంటికో మనిషి చొప్పున దాదాపు అరవై మందిదాక హరిజనులు చెట్లు కొడుతున్నారు. వాళ్ళ పిల్లలు.ముసలి వాండ్లు ఆ చెత్తనంత ఒక్కచోటికి చేస్తున్నారు. వాళ్ళ ఆడ వాళ్ళు సద్ది గంపలతో వచ్చి, వాటిని గెట్లుమీద పెట్టి చెత్త కుప్ప లకు నిప్పంటిస్తున్నారు.

కరణం. రామిరెడ్డి ఇద్దరు గెట్టు చేరేసరికి మస్కూరి వూరందరిని లేపుకొచ్చాడు. అందరు గెట్టుమీద నిలుచున్నారు. అంతవరకు చెత్తను కూడేస్తున్న ముసలివాళ్ళు కరణానికి.రామి రెడ్డికి నెత్తి రుమాళ్ళుతీసి దోసిలి పట్టుకొని వంగి దండంపెట్టారు.

"ఏం పాపిగ. ఎవరిని అడిగి ఈ భూమిలో చెట్లు గొడుతుండ్రు" దొర.

"అదేంది దొర. అందరి కెరుకనాయె. రామిరెడ్డి పటేలు గూడ దున్నుకొమ్మనే."

"మా గోపాల్-అదే రాజిగాని కొడుకు పట్నంలో హాస్టల్లో చదువుకుంటాడు. ఆడు తహశీలు దొరను అడిగి వచ్చిండట" అంటూ అందరిలోకెల్ల పెద్దవాడు మల్లయ్య నసిగాడు.

"పటేలు దున్నుకొమ్మనడం. మీరు దున్నటం. మరి ఆ తహశీలు దొరేమన్న పట్టా యిచ్చిండ. ముందు అందర్ని పని ఆపి ఇక్కడకు రమ్మను."

"మంచిది దొర. అరే ఓరి లింగయ్య. రంగయ్య. లచ్చయ్య. ఆ పూర్రి వాని పని ఆ పుర్రి. అందరు యిటు రాన్రి. దొర ఏదో చెపుతాడట" అని అందరినిపిలిచాడు మల్లయ్య.

అందరు వచ్చాక "ఏడి ఆ రాజుగాడి కొడుకెక్కడ" కరణం.

"ఆడు సమితి ప్రెసిడెంటును కలిసొస్తానని పోయిండు. యింకా రాలేదు" మల్లయ్య.

"ఆ ప్రెసిడెంటు మిమ్మల్ని. ఈ వూర్ని అమ్మే బాపతు. ఆయన మీకేమి ఒరగ పెడతాండ్రా సన్నాసుల్లార. రేపు ఎల క్షన్స్ వస్తున్నాయని ఓ ఎత్తు వేశాడంతే" దొర.



మూలం

ప్రమదను

ప్రమిదంటే ఏం పోయింది?
వత్తివేసి వెలిగిస్తే
దీపమౌతుంది గనక!



దాన్నుండి ఎన్నెన్నో దీపాల తరాలు
పుట్టుకొస్తాయి గనక!!
దీపమేకదా మూలం
దీపం ముట్టించేందుకైనా
వెలుగిచ్చేందుకైనా
వేడి పుట్టించేందుకైనా
ప్రతి యింటి భారతంలో
చిచ్చు పెట్టేందుకైనా.

—దేవరాజు కృష్ణ

"అయినా తరతరాలనుండి ఈ గడ్డంతా ఎవ్వరు సాలు పెట్టలేదు. కొండ్ర ఎయ్యనూలేదు. ఇయ్యాల్లా మీరు గొసిపెట్టి నార్రి దీన్ని దున్నడానికి".

కుడిచేత్తో కొంగుపట్టుకుని ఎడమచేతితో వాళ్ళను. భూమిని చూపిస్తూ వెటకారం నిండిన గొంతుతో అంటున్నాడు దొర.

"మంత్రులొచ్చినప్పుడు ఏదో మాట్లాడుతుంటారు. మన వాళ్ళు వాళ్ళ తోక పట్టుకుని గోదావరి ఈదుతాం అంటారు" రామిరెడ్డి.

"చెప్పరేమిరా-మీ వూరందరికీ ఇష్టమేనా వీళ్ళు దీనిని దున్నుకోవడానికి" కరణం అందరిని గద్దిస్తూ ప్రశ్నించాడు. నెత్తిన వున్న గొంగళిని వంకలోకి మార్చుకొని పొడుగాటి కర్రను ఆసరాగ పెట్టుకొని" గొర్రె జీవాలు అటుఇటు తిరి గొచ్చి కాస్త నిలబడకుండా ఊరి పక్కన వున్న ఈ కాసింత భూమిని మీరు దున్నుకుంటే ఎట్లైది మరి మేమెటు పోవాలి" అంటూ అడిగాడు వూరి పెద్దగొల్ల బీరప్ప.

"అవును – అవును ఈ మాట నిజం. పొలం తిరిగొచ్చి పశువులు పొద్దుగూకంగ కాసింత సేపు నిలబడడానికి జాగ లేక పోతే ఎట్లా" అన్నారు రైతులు.

చాకలి చౌడు కోసం. కుమ్మరి మన్ను కోసం ఊరన్న

వ్పుడు కొంత భూమన్న ఖాళీగా ఉండాలన్నారు.

అప్పుడెవొచ్చిన ఆ ఊరి పూజారి.

"ఇక దేవాలయం ఎన్నాళ్ళు అలా పాడుపడి వుంటుంది. దానికి మోక్షంలేదా! ఏదో ఆ దేవుడి పేర ఈ భూమిని పటా చేయిసే ఎవ్వరన్న మహానుభావులు సేవియ్యం చేసిపెడితే. గ్రామ ప్రజల తరపున ఇంత దీపారాధన చెయ్యెచ్చు. ఈవిషయం కూడ కాస్త ఆలోచించండి" అని ఓ దమ్ము సళ్యం పీల్చి. సళ్యం అంటిన వేళ్ళను తువ్వాలుకి తుడుచుకొన్నాడు.

అన్నీ విన్న కరణం. పటేలు గున గున మాట్లాడుకొని

"ఏది ఏమైనా పూజారి చెప్పినది వినదగ్గది. మనమందరం తగు ఏర్పాట్లు చెయ్యవలిసింది గూడ. ఏమంటారు" అందరి వైపు చూస్తూ.

"మేము మాత్రం ఎలా కాదంటాము. దేవుడికి దీపారాధన వద్దంటామా" అన్నారు అందరు.

హరిజనులు తప్ప మిగతా కులాలవాళ్ళు అందరు సరేనని. ఆ భూమిని దున్నవద్దని హరిజనులకు మరి మరి చెప్పి వెళ్ళిపోయారు.

ఏంచేయాలో తట్టక కాలుతున్న కుప్పలను. వాటిని ఎగదోస్తున్న పిల్లలను చూస్తూ నిలుచున్నారు.

* * *

హరిజనులు భూమిని దున్నారు.

హరిజనులు దున్నిన నాగలి చాలులో ఓ దేవుడి విగ్రహం బయటపడింది.

ఆ విగ్రహం దగ్గర పూనకం వచ్చిన స్త్రీ కొలుపు చెప్పుతోంది. ఆమె చుట్టూరా జనం.

"ఈ భూమి దేవుడిదని. అందుకని తరతరాల నుండి దీన్ని ఎవ్వర్రూ ఆక్రమించలేకపోయారని. ఒకవేళ ఎవ్వరైనా అలాంటి ప్రయత్నం చేస్తే దానిఫలితం తీవ్రంగావుంటుంది" అని పూనకం వచ్చిన అమ్మవారు చెప్పింది. ఆ మాటలనే దొరగారు వూరంత చాటింపు చేయించాడు.

రకరకాల మాటలమధ్య అంతుపట్టని అనుమానాల మధ్య ఆ దినం గడిచింది.

అర్ధరాత్రి దాటాక హరిజనవాడ తగలబడుతున్న మంటలు. తట్ట. బుట్ట చంటి పిల్లల్ని చంకనెత్తుకొని. ముదుసలి వాళ్ల రెక్కలు పట్టుకుని గుడిసెల్లో నుండి బయటపడి తమ సర్వస్వం మంటల పాలై పోతుంటే చూస్తూ ఏడుస్తున్నారు.

అన్నీ పూరి గుడిసెలే. అందరు నిద్ర నుంచి లేచి. తాడు. బొక్కెన అనేలోపలనే మంటలు అంటుకున్నవి.

ఎన్ని ప్రయత్నాలు చేసినా మంటలు అదుపులోకి రావటం లేదు.

కోడి పిల్లలు. మేక పిల్లలు మొదలైన వాళ్ళ ఆస్తి అంతా క్షణంలో బూడిద అయింది. వూళ్ళో వాళ్ళందరు మంటల్ని ఆపే ప్రయత్నం ఎంతో చేశారు కాని ఆపలేకపోయారు.

హరిజనవాడ పూర్తిగా తగలబడిపోయింది! దొర పటేలు కర్మ సిద్ధాంతాన్ని విప్పి చెప్పుతున్నారు. దేవుడు భూమిని. దేవతా విగ్రహాన్ని కదల దున్నినందుకే హరిజనవాడ తగలబడ్డదని పూజారి అన్నప్పుడు "ఔను" అన్నాడు దొర "నిన్న కొలుపులో చెప్పినది నిజమైనది" అన్నాడు పటేలు.

"కాదు అంతా అబద్ధం" గోపాలం అరిచినప్పుడు జనం అంతా అతనివైపు. అతని చూపుడువేలు వైపు చూస్తున్నారు.

కేశవర్ధిని...
పొడవయిన, ఒత్తయిన శిరోజాలకి తరతరాల రహస్యం

పోషణ నిచ్చే కేశవర్ధిని తలనూనే

అందగత్తెలందరూ తమ ఆకర్షణీయమైన శిరోజాల సౌందర్య రహస్యం తరతరాలకి అందచేశారు.

కొద్దిచుక్కల కేశవర్ధినిని ఒక చెంచాడు కొబ్బరినూనెలో కలిపి శిరోజాలకి రోజూ రెండుసార్లు బాగా రాస్తే అవి ఎంతో అందంగా, ఒత్తుగా, పొడవుగా, నల్లగా, నిగనిగలాడుతూ ఆరోగ్యంగా పెరుగుతాయి.

ఈ రోజునే కేశవర్ధిని కొనండి.

ఆరునెలలలోనే అందమైన శిరోజాలు పొందండి.

కేశవర్ధిని
తలనూనె

కేశవర్ధిని ప్రోడక్స్ (మద్రాసు)
మద్రాసు-600 092

OBM 8473 TG

దొరసాని

ఆ వూరు పక్కమ్మటి పాడుబడ్డ దేవాలయం. దానికి కొంత దూరంలో వరుసగా మూడు గదులున్న పెంకుటిల్లు. మధ్య గదినే ముందుకు పెంకులతో పొడిగించబడ్డ వరండా వాకిట్లో ఓ వేప చెట్టు. మూడు వైపుల కాంపౌండ్ గోడ.

వరండాలో వాలుకుర్చీలో రామయ్య పంతులు, పక్కన్న భార్య సీతమ్మ. భర్త ఉత్తరాన్ని చదువుతూ వుంటే, వింటూ మధ్య మధ్యన బరువుగ నిట్టూరుస్తువుంది.

"మమ్మలిని యింతవరకు చదివించారు చాలు, మా పెళ్ళిల్ల గురించి బాధ పడకండి" ఈ వాక్యంతో, చదువుతున్న రామయ్య కళ్ళల్లోను, వింటున్న సీతమ్మ కళ్ళల్లోను నీళ్ళు తిరిగాయి.

"ఓ ప్రైవేట్ స్కూల్లో చిన్న ఉద్యోగం దొరికింది. మరో మంచి ఉద్యోగం గురించి ప్రయత్నం చేస్తువున్న"

- మీ కూతురు,

మానస.

ఉత్తరం మడిచి పక్కన పెట్టి రెండు చేతులను తలకింద పెట్టుకొని వాసాల వైపు చూస్తూ వున్నాడు.

"ఉన్న కాస్త ఆస్తి చదువులకే ఊడ్చుకుపాయె పై చదువులు వద్దంటే వినరైతిరి" అంటు బాగా అరిగిపోయిన కాలి మట్టెలను అటు యిటు తిప్పుతూ వేళ్ళకు పడ్డ గంట్లను రాస్తూ అన్నది.

"జరగాల్సినదాన్ని గూర్చి చెప్పు".

"పంతులమ్మ గారు, ఓ పంతులమ్మ గారు" అంటు దర్వాజా దాటి లోనికి వొచ్చి ఓ ఆనపకాయను మొగరానికి ఆనించి -

"మా పందిరి మీద కాసింది" రైతు కూలీ వెంకన్న.

"నీ పేరు ఎంకడు కదా ! చూడు పటేలును అడిగి కొబ్బరి కాయలు కోసుకొచ్చి యిచ్చిపో. రేపు శనివారం కదా" అంటూ కుర్చీలో వొర్గుతున్నప్పుడు ఎంతో వాత్సల్యం లాంటి కదలిక, వెంకన్న" సరేఅన్నట్టు తల వూపుతూ బయటికి నడిచాడు.

"చూశావా ఈ పంతులు గారిని ఎవరూ పస్తులు పండనివ్వరు" బుజం మీది జంద్యాన్ని చేతులతో జరుపుకుంటు అన్నాడు.

"యిదేమన్న కొత్తా" అంటూ సొరకాయతో యింట్లోకి

నడిచింది. "రామచంద్రా" అంటు కుర్చీలో వొరిగి కాసేపు కళ్ళు మూసుకున్నాడు. అరవై ఏళ్ళ జీవితాన్ని అద్దంలో చూసుకున్నట్టు గతం కళ్ళ ముందుకొచ్చింది.

వెనకట ఏ ఊరి బ్రహ్మలు ఆ వూరిలో పంచాంగాన్ని అనుసరించి తిథి - నక్షత్రాలను చూసి, పెళ్ళిళ్ళు, తద్దినాలు, భూమి పూజలు నిర్ణయించే వాళ్ళు, రోజుకు ఒకటి వచ్చేటట్టు సర్దుబాటు చేసుకోవడం వల్ల తిండి బట్టకు లోటుండేది కాదు. యిండ్లల్లో పెండ్లిండ్లు అయితే ఏది అడిగినా తెచ్చిపెట్టేవాళ్ళు.... యిప్పుడు పట్టణాలకు పెండ్లి సామాన్లకు వెళ్ళినపుడు అక్కడే లగ్న నిర్ణయం. అన్ని లగ్గాలు ఒక్కరోజే ఫంక్షన్ హాళ్లల్లో! ఒకటడిగితే ఒకటుండదు. ఆ పూటే పెళ్ళి, ఆ పూటే విందు మరో గంటకు హాలు ఖాళీ. యిక తద్దినాల మాట దాదాపు మర్చిపోయినట్టే, పోతే భూమి పూజలు మేస్త్రీ ఒక కొబ్బరి కాయ కొట్టేస్తె చాలు. ఏం కాలమొచ్చెరా నాయనా ! యింకా ఎలాంటి కాలం రానున్నదో" ! !

* * *

రామయ్య పంతులు భోజనం ముందు కూర్చుంటూ "చూడు మన కష్టాలు గట్టెక్కినట్టే, చిన్నోనికి స్టేట్ ఎక్సైజ్ ఉద్యోగం. చిన్నదానికి కమర్షియల్ టాక్స్‌లో ఉద్యోగం. తాను ఎం.ఏ చేస్తుందట. అమ్మాయి ఉత్తరంలో రాసింది." అని ముద్దను నోట్లో పెట్టుకున్నాడు. ఉత్తరంతో పాటు పంపిన ఫోటోనే చూస్తూ కూర్చున్న తల్లి "చాల లావైంది బిడ్డ. ఆ పెద్ద

పెద్ద కళ్ళు, పొడవైన జడ, తెల్లని పలువరుస అచ్చం నేను వయస్సులో వున్నప్పుడున్నట్టే వుంది కదండి"} అంటు ఫొటోను ముద్దు పెట్టుకుంది.

* * *

ఆ తరువాత రామయ్య పంతులు యింటికి పోస్టమెన్ రాకపోకలు పెరిగాయి. ఇంట్లో టివి, బయట లూనా, డెకోలం మంచాలు, వెండి కంచాలు. ఊరంతా రామయ్య పంతులుగారి కుటుంబానికి పట్టిన అదృష్టం గురించి చెప్పుకోవడం మొదలు పెట్టారు. యిల్లు కళే మారింది. యింతకుముందు ఓ బాప నాయనా అని పిలిచిన వాళ్ళే నాలిక కర్చుకొని "పంతులు గారూ" అని పిలుస్తున్నారు.

ఉద్యోగం చేసే అమ్మాయికి పెళ్ళిచూపులొస్తే పెద్దమ్మాయికి పెళ్ళి అవ్వాలంటున్నారు. పెద్దమ్మాయి సిటీకెళ్ళి నాలుగేండ్లు కావస్తున్నది. ఒక్కసారి కూడ ఆమె యింటికి రాలేదు. ఎవ్వరిని సిటికి రమ్మనలేదు. అక్కడే కూర్చుని అన్ని నడిపిస్తువుంది.

* * *

నగరంలో -

"ఈరోజు మనం డా॥ బి.ఆర్. అంబేద్కర్‌గారి జయంతోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సభకు అధ్యక్షత వహించవలసినదిగ మన జిల్లా కలెక్టర్ బి.యన్.కె. రావు

గారిని కోరుతు, వారు అధ్యక్షస్థానాన్ని అలంకరించవలసినదిగా మనవి కరతాళధ్వనుల మధ్య కలెక్టర్‌గారు వేదిక నధిష్టించగా, వారి మెడలో పూలమాల.

"ఈనాటి ఈ సభకు ముఖ్య అతిధిగా శ్రీమతి కలెక్టర్ గారిని తమ ప్రత్యేక స్థానంపై ఆసీనులు కావలసిందిగ ప్రార్థన". శ్రీమతి కలెక్టరు గారు వేదికను అలంకరించగ ఆమెకు పుష్ప గుచ్ఛాన్ని అందించారు.

మొదట కలెక్టరు గారి తొలిపలుకులు -

"పేదవాడు పైకి రావాలంటే అంబేద్కర్‌ను అనుసరించాలి. ఆయనలాగ కష్టపడి చదవాలి. చదువు బతుకును మారుస్తుంది. ఈరోజు ఈ స్థాయిలో నేనున్నానంటే - దానికి కారణం చదువు! చదవు!! చదువుకొని పైకొచ్చినాక మీ ఊరిని మీరొచ్చిన పేదవాడలను మరిచిపోకండి" కొందరు చప్పట్లు కొట్టారు. మరికొందరు ఏదో గుసగుసలు, అది గమనించిన కలెక్టరుగారు ఉపన్యాసం ముగించి కూర్చున్నారు. "తమరు మార్చినట్లే వుంది" జనంలో ఓ గొంతు "యిప్పుడు శ్రీమతి కలెక్టర్‌గారు పేదలకు నూతన వస్త్రాలను పంచిపెడతారు" అంటూ మరో అధికారి లిస్ట్ చదువుతువున్నాడు.

బట్టలు తీసుకోవడానికి తీసుకురాబడిన కుంటి, గుడ్డి, ముదుసలి వాళ్ళంతా ఆ పట్టణానికి చెందిన వాళ్ళే, అధికారి పేర్లు చదువుతుండగ ఒక్కొక్కరే వచ్చి ఆడవాళ్ళు చీరెలను మొగవాళ్ళు దోతులను తీసుకున్నారు.

ఆ తరువాత "యిప్పుడు శ్రీమతి కలెక్టర్‌గారు తమ సందేశమిస్తారు"అని ప్రకటించాడు అధికారి.

జనంగోల ఎక్కువైంది, ఎవరూ దేనిని వినిపించుకుంన్నట్టు లేదు.

"మన కలెక్టర్‌గారు చదువు బ్రతుకును మార్చేస్తుంది. అన్నాడు. అది నిజం, వారి స్వాఅనుభవం కూడ, వారు అంబేద్కర్‌లాగ ఎన్నో అవమానాలకు గురి అయ్యారు. పట్టుదలతో చదివి పేదరికాన్ని వదిలించుకున్నారు. ఆయన అంబేద్కర్‌కు అక్షరాల వారసుడు. ఒక్కరిద్దరు బాగుపడగానే పేదరికం పోయిందనలేము. అంతేకాదు ఎవ్వరు కూర్చొని తినకూడదు".

"కూర్చొని తినేది ఎవరంటా" జనంలో నుండి ఓ కేక "అదే ఆలోచించవలసి వుంది అలాంటి వాళ్ళకు శ్రమించడం నేర్పవలసి వుంది అందుకోసం అందరం కృషి చేస్తేనే ఈ మార్పు జరుగుతుంది. జై భీమ్" అంటు సభకు నమస్కరిస్తూ కూర్చుంది.

ఆ తరువాత జనగణమన-

కలెక్టర్ కారు వైపు నడిచాడు వెనకాల అమ్మగారు "అలంకరించిన బ్యూటీ పార్లర్ చెప్పుకోదగ్గదే! ఆ విగ్రహానికి తగ్గట్టు ఆమె వేషధారణ" అంటు వెనకనే నడుస్తున్న మరొకడు "కాదు" అంటు గుంపులో నుండి ఓ అజ్ఞాత గొంతు

యిద్దరు కారులో కూర్చోగానే కారు కదిలి రోడ్డెక్కింది.

కథా నిలయం
694
శ్రీకాకుళం

విన్నారుకదా సూటిపోటి మాటలు" అంటూ కలెక్టర్ ముఖంలోకి చూసింది మానస.

"కొత్తేం కాదు కదా"

"వీళ్ళెన్నడు బాగుపడుతారో" మానస

"అందరు చదువుకున్ననాడు"

" ఏం చదువో ఏంటో కాని నేను కలెక్టర్ భార్యను కానట"

"విని ఊరుకున్నారే"

మౌనంగా మానస వైపు చూశాడు. అపపడు ఆమె ముఖం ఎరుపెక్కి అవమానంతో అతలాంకుతలాంగ కనిపించింది.

కాసేపు మౌనం తరువాత ఓ బరువైన శ్వాస వదిలి కర్చీఫ్‌తో నుదురును అద్దుకుంది.

"ఒకసారి సొంత విషయాన్ని మరొకరు నలుగురిలో నవ్వులాటగా మాట్లాడొద్దన్న విషయం వీళ్ళింకెప్పుడు తెలుసుకుంటారో"

"మనం చెప్పగా చెప్పగా"

"మరి కాలేజీల్లో ఏమి నేర్చుకుంటునట్టు"

"రొట్టె, బట్టా ఎలా సంపాదించుకోవాలనే విషయం"

వీళ్ళ సంభాషణ వింటూ డ్రైవర్ కారు నెమ్మదిగా నడుపుతున్నాడు.

"మీరు వాళ్ళనే సపోర్టు చేస్తున్నట్టు వుంది" అంటూ కలెక్టర్ కళ్ళలోకి చూసింది. అప్పుడామె కళ్ళలో నిష్టూరం కదిలికలో జాణతనం కనిపించగానే రావు గారి చూపులు

మానస మీద ఆగాయి.

కారు కలెక్టర్ బంగళాముందు ఆపి డ్రైవర్ డోరు తెరవగానే దిగి యింట్లోకి నడిచారు; పనివాళ్ళు బయటికి నడిచారు. అప్పటి వరకు లైట్స్ మాత్రమే వెలుగుతున్న యింట్లో ఫ్యాన్లు కూడ తిరగసాగాయి. గదిలో నిలువుటద్దం ముందు నిలుచోని రావుగారు కోటు బటన్ తీయగానే, వెనకనుండి వచ్చిన మానస కోటు నందుకొని హాంగర్‌కు వేసి, ముదు కొచ్చి నిలుచోని టై ముడి విప్పిసాగింది. అప్పుడు రావుగారు రెప్పవాల్చకుండ అద్దంవైపే చూస్తున్నాడు. "ఏమిటలా చూస్తున్నారు" అంటూ షర్ట్ బటన్స్ విప్పుతూ. ఆఫీసు గదిలో టెలిఫోన్ మోగింది, రావుగారు ఫోన్ వైపు నడిచారు. మానస అల్మారా వైపు నడిచి నైటీని తీసుకుంది.

* * *

తిరుమలేశునికి దర్శనానికి వేలమంది క్యూలో నిలుచున్నారు. అధికారులెదురొచ్చి రామయ్య పంతులును, సీతమ్మను ప్రత్యేక మార్గం గుండా గర్భగుడిలోకి తీసుకెళ్ళి దర్శనంగావించి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదాలను యిప్పించి, ఓ కాటేజిలో బస ఏర్పాటు చేశారు.

"యిది కలా నిజమా!"

"కొంచమాగండి" అంటూ భర్తను సమీపించి అతని భుజాన్ని గిల్లింది.

"వుండవే నిజమేను" అంటూ గిచ్చిన చోట చేత్తో రుద్దుకుంటు తమను దిగబెట్టి కదిలిపోయె కారువైపు చూస్తు నిలుచున్నాడు.

"ఇది ఎవరి పని అంటారు. చిన్నోడు చేయించాచ్చా, లేక చిన్నదా?

"పెద్దదాని పనే, ఎం.ఏ సంస్కృతం పాసైంది కదా యిక్కడే దేవస్థానంలో ఏదో పెద్ద వుద్యోగం దొరికిందేమో!" అంటు అప్పుడే వచ్చిన దేవస్థానం ఉద్యోగి వైపు మళ్ళి -

"నాయనా ఈ దేవస్థానం అధికారి ఎవరు" అంటు జంద్యాన్ని ఓ సారి బయటికి లాగి మళ్ళీ లోపలికి నెట్టుతూ అడిగాడు. ట్రేలోని పాల గ్లాసులను టేబుల్ మీదుంచుతు ఎందుకు అన్నట్టు చూశాడు.

"ఆఁ ఏ కులంవాడు అని" జంకుతునే అడిగాడు.

"యస్.సి"

"అలాగ" అంటు విస్తుబోతుండగ

"ఏం- ఎస్సీ వుండకూడదా"? చూపుల్లో ఓ మాదిరి కసిని కలబోస్తూ అడిగాడు.

"ఆఁ దానికేం యిప్పుడు వాళ్ళుకూడ అర్చకులుగా వున్నారు కదా"

"తమరెవరండి"

"ఎవరైతే ఏముంది, బ్రహ్మంగారుఅన్నట్టువర్ణసంకరణ జరిగి పోతూనే వుంది "నీ వెవరు నాయనా"

"నేను యస్సీనే" అంటు వెళ్ళిపోయాడు.

"ఏమండి ఆ పాలను పారపోయండి"

రెండు గ్లాసులను తీసికెళ్ళి వాష్ బేసిన్లో పోస్తూ "కృష్ణార్పణం" అన్నాడు.

"అవి అంటుబడ్డ పాలు, కృష్ణార్పణం అంటున్నారేమిటి?"

"పాపం క్షమించుగాక, సర్వార్పితం" అన్నాడు చెంపలు వేసుకుంటు.

మరునాడు ఉదయం దేవస్థాన ఉన్నత ఉద్యోగి వొచ్చి - "తమరు రామయ్య గారే కధా?"

"చిత్తం" అంటూ చేతులు జోడించి నిలుచున్నాడు.

"యిదిగో మీ ఊరి దేవాలయానికి మూడు లక్షల రూపాయలను దేవస్థానం వారు మంజూరి చేశారు. మీరు మీ ఊరెళ్ళి ఓ కమిటీని వేసి ఆ కమిటి ద్వారా ఈ గ్రాంటును ఖర్చు చేయించండి". అన్నాడు ఆ ఉద్యోగి

ఏమిటో అర్థంకాని చూపులతో వినయంగా ఆ కాగితాన్ని అందుకున్నాడు.

"పోతే మీ దంపతులెకు నూతన వస్త్రాలు", అంటు రెండు అట్టపెట్టెలను అందించాడు. ఈ సారి నోరు తెరచి కళ్ళప్పగించి చూస్తు "అమ్మా ఇదంతా ఎవరి దయ" అని అడిగాడు.

"అంతా వెంకన్న దయ, యిక మాకు శెలవు యిప్పించండి, కారు సిద్ధంగా వుంది వెళ్ళిరండి, ఉంటాం" అంటూ వెళ్ళిపోయాడు.

దంపతులు గుడివైపు చేతులు జోడించి కాసేపు నిలుచోని ఆ తరువాత కారులో కూర్చున్నారు.

కారు కదిలింది.

★ ★ ★

అది మరో ఊరు. వచ్చేపోయే బస్సులు, ఆగే చావడి అది. ఆ పక్కనే వున్న పేటకు వెళ్లడానికి నలుగురైదుగురు నిలుచున్నారు. వాళ్ళల్లో ఊరి మోతుబరి రైతు చంద్రారెడ్డి, పెద్ద గౌడ్ బాలయ్య, ఊళ్ళోని హరిజన వాడ వైపు నుండి వస్తున్న జీపును ఆపాలని చేయి ఊపాడు చంద్రారెడ్డి. అది ఆగకుండా దుమ్ము లేపుతూ వెళ్ళిపోయింది.

"ఎక్కడిదీ జీపు" రెడ్డి

"చదువు వెలుగని రాసి వుంది" గౌడ్

"అట్లనా హరిజనవాడ నుండి వస్తుంటే మన నాగయ్య కొడుకు పోతుండేమో అనుకున్న" రెడ్డి

"ఎవరు కొండయ్య, ఆయనెందుకొస్తడు, రాక ఎన్నేండ్లాయె"

"ఆయన కలెక్టరైండని ఎంత మురిసినం, ఈ ఊరును బాగుచేస్తాడని తల్లితండ్రులను సుఖపెడతాడని" రెడ్డి

"ఊరు బాగు సేయకుంటమాయె తల్లి తండ్రులకు కష్టం తప్పదాయె యింకా కూలి బతుకే! అదేపూరిల్లు, తాటాకుల పందిరి!!

అవును మొదట ఏమిలేనపుడు మేన పిల్లను చేసుకునే యిన్నే అన్నే యిస్తే ఆటిని ఖర్చుపెట్టే నౌకరి సంపాయించె.

యిప్పుడేమో దానికి చదువురాదు, నల్లగుంది మోటుముండ అంటున్నాడట.

"స్వంత చెల్లె పిల్లలతో పాటుపోతే మాట్లాడనేలేదట, ఓ సారి అన్నపోతే బర్లను యిప్పిస్తే అమ్ముకుంటివి, కోళ్ళనిప్పిస్తే చావగొడితివి. ఏం చేసి బతుకుతవు అన్నాడట, తమ్ముణ్నేమో కాలేజీలో చేర్పించి హాస్టల్లో వుండమన్నాడట" రెడ్డి.

"యింకా ఈ సంగతి తెలవదేమో. తల్లి తండ్రి వెళ్ళి కోడలిని నీ వెంట వుంచుకొని, మా కింత పంపితే పూట గడుసుద్దని అంటే అసలు మీరెందుకొచ్చింండ్రని ఆ రాత్రి ఎక్కన్నే వుంచి మరునాడు పంపిచ్చిండట" అప్పటి వరకు వాళ్ళ సంభాషణ వింటున్న మరో పెద్ద మనిషి.

"నాగయ్య కొడుకు సంగతా మాట్లాడేది" దారంతో కట్టిన కళ్ళద్దాలనుండి చూస్తూ అడిగాడు.

అవునన్నటు ఇద్దరు తలాడించారు.

"పేరు గూడ మార్చుకుండట, మొన్న మామను పిలిపించి ఎ బిడ్డకు విడాకులివ్వాలి అనుకుంటున్న ఎంత కావాలి అన్నాడట. భోరున ఏడుస్తూ వద్దు తండ్రీ, సచ్చినా బతికినా నీ దగ్గరే పడివుంటది. ముద్ద పెట్టు చాలు అంటు కాళ్ళు పట్టుకున్నా కాదంటే కాదన్నాడట" పెద్ద మనిషి.

"కుటుంబమంతా కూలిచేసి పండగలు మాని పస్తులుండి సదివిస్తే ఆఫీసర్ అయినంక ఆడు చేసే పనియిదా?" రెడ్డి

"నీకు యింత పెద్ద నౌకరొచ్చింది యిగ మా పేదరికం

పోతుందనుకున్నం అని అంటె-
ఒక్కసారే ఎవ్వరి పేదరికం పోదన్నాడట"

"నా బిడ్డను కాదని మరొకరితో సంసారం చేయడం అన్యాయం, అంటే - నీ బిడ్డకు డబ్బు పంపుతునే వున్న కదా, ఏ మాత్రం గోల చేసినా అదీ బందు అవుద్ది" అని పంపించిండట.

* * *

"ఎక్కువ చదివించడం నాదే బుద్ధి తక్కువ"

"మీరేమకుంటున్నారు"

"మరి నీవు చేసిన పనేమిటి"

"మరో మార్గం కనిపించలేదు"

"అంటే"-

"మన పస్తులు పోవాలి, తమ్మునికి చెల్లెకు ఉద్యోగం రావాలి"

"ఉద్యోగమే వచ్చింది చూశావు. కాని యిపుడు దాన్ని ఎవరు చేసుకుంటరు"

"మరో ఆఫీసర్"

"ఆఫీసర్‌కు ఎంతకట్నం కావాలనుకుంటున్నవ్"

"నేను చూసుకుంటాను కదా"

"అంటె దాన్ని నీలాగే"

"కాదు తగిన వరుణ్ణి చూసి పెళ్ళి చేస్తాను"

"చేస్తావు, చేస్తావు, యస్సీ కలెక్టర్ బంధువులుగా వీళ్ళు యస్సీలని సర్టిఫికెట్ కూడ తీస్తావు"

ఈ సంభాషణ జరిగినంతసేపు వొకరి ముఖం ఒకరు చూసుకోకుండ వెనుతిరిగి నిలుచున్నారు.

"మన ఆర్థిక నేపథ్యం గురించి కూడ ఆలోచించవల్సి వుంది"

"అయితే ముందు మా చావు చేయించు"

"నాన్నా-" ఒకేసారి ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. కలెక్టర్ బంగళాముందు లాన్స్‌లో ఈ సంభాషణ.

"లోనికి పదండి-" అంటు అనుకోకుండ తన్నుకొచ్చిన కన్నీరును తుడుచుకుంటు తండ్రి చేతులు పట్టుకుంది. రామయ్య మౌనంగా కదలకుండా నాటిన విగ్రహంలా నిలుచున్నాడు. ముక్కు పుటలు రోషంగా కదులుతున్నాయి. నుదుటి విభూది తడిసిపోతుంది.

"కాలాన్ని బట్టి పట్టు విడుపులుండాలి నాన్న"

"నా కడుపున పుట్టి నాకు పాఠాలు నేర్పుతున్నావు" కోపంతో పెదాలు వొనుకుతున్నాయి.

"అంతమాట అనకునాన్నా. మనస్సు మార్చుకుంటే బాగుంటది అంటున్న".

"వేదపారాయణుడు, నిష్టాగరిష్ఠుడైన ఈ రామయ్య పంతులు రేపు ఛండాలునికి పుట్టే సంతానాన్ని తన ఎదమీద ఎత్తుకొని తిరగాలి, వేలుబట్టి నడక నేర్పాలి, అంతేకదా" అన్నపుడు ఆయన కళ్ళు మరి ఎరుపెక్కాయి.

"మరో జన్మ అంటూవుంటే కడజాతిలోనే జన్మిస్తాను అన్న

మహాత్ముని మాటలు మీరు చదవలేదా"

"అవన్నీ రాజకీయ ఉపన్యాసాలు. వశిష్ఠ వంశానికి చెందిన ఈ. సీతారామయ్య పంచములతో బతుకు పంచుకోవడమా!"

"మరి వశిష్ఠుడు - అరుంధతీ సంబంధం"

"అవి కట్టు కథలు"

"భారతం కట్టు కథేనా"

"సంస్కృతం చదవడం వల్ల నీకు తెలివి ఎక్కువైంది"

"మీరే అనేది కదా నాన్న, మానస నన్ను మించిన పండితురాలు అవుతుందని, చిన్నపుడు నా తర్కం విని"

"అదే యిప్పుడు నా కొంపకు చేటు తెచ్చింది"

"యింతకి అమ్మ బాగుందా నాన్నా"

"ఏడుస్తుంది, ఈ కులం కాని కూడుకన్న, వస్తులే మేలంటుంది ఊరుకోడై కూస్తుంటే ఎలా తలెత్తుకు తిరగాలి"

యిద్దరి మధ్య కొన్ని క్షణాలు మౌనం.

"ప్రస్తుతానికి ఊరొదిలి అమ్మ చెల్లె దగ్గర, మీరు తమ్ముని దగ్గర ఉండుండి. మిగతా విషయాలు తరువాత ఆలోచిద్దాం".

"ఆలోచించింది చాలు" అంటు వెనుదిరిగి గేటువైపు నడుస్తు జారిన భుజంమీది జరీ అంచు శాలువను సరి చేసుకున్నాడు.

"నాన్నగారు, నాన్నగారు"

తిరిగి చూడలేదు, ఆగి మాట్లాడలేదు.

లాన్స్‌లో నీళ్ళు పట్టిస్తున్న మాలి వెళ్ళి ఆపుదామని అనుకున్నాడు. ఎందుకో ఆపలేకపోయాడు. పెండ్లికాని పిల్ల పెండ్లి అయిన వాడితో తిరుగుతుంటే యిన్నాళ్ళు ఏంచేసిండో? అని తనలోతాను అనుకున్నాడు. కనపడకుండా పోయేంతవరకు తండ్రి వైపే చూస్తున్న మానస చూపులు ఎదురుగ వున్న పూల చెట్ల మీద ఆగినయి.

మొన్నటి వరకు చెట్లనిండా కనిపించిన పూలు ఈ రోజు లేవు! తనలో కలిగిన సంచలనాన్ని అణుచుకోడానికి మానస లాన్సునుండి గేటువైపు నడుస్తువుంది. గేటు దగ్గర గ్రామీణులిద్దరు కలెక్టరు గారి కోసమని నిలుచున్నట్టుంది. మానస గేటును సమీపించి మూసివున్న గేటు మీద చేతులుంచి, వాళ్ళను పరిశీలనగా చూడ సాగింది.

ఆ దుమ్ము బారిన పాదాలు ఏఏ కోరికలను గమ్యాన్ని చేర్చాలని మెసుకొస్తున్నాయో! ఆ బిక్కు బిక్కుమనే చూపులు ఏ ఆశల్ని దాచుకొస్తున్నాయో! కలెక్టర్ గారుంటే బాగుండు.

అరవై ఏండ్ల పల్లెవాసి, బుర్రమీసాలు, తలపాగ, చెవికి వేలాడుతున్న పోగు, సరిగ్గా ఆయన వయస్సులో సగం వున్న స్త్రీ మెడల పసుపుతాడు, చేతులకు మామూలు గాజులు, రంగువెలసిన నూలుచీర. ముఖాన పైసంత కుంకుమ బొట్టు, తెల్లని పలువరుస, ఎండవానల్లో రంగుమారిన ఓ మాదిరి శరీర ఛాయ.

"ఏం కావాలి"

"కలెక్టరయ్య గార్ని కలవాలి"

"దరఖాస్తు ఏమన్నా తెచ్చారా, దొర వూర్లో లేరు"

"ఎప్పుడొస్తాడు"

"రొండు రోజుల తరువాత"

"తమరు"

"యిక్కడే పని చేస్తుంటాను, చెప్పండి"

అయితే యిది అది కాదన్నమాట అనుకుంటూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

"ఏమీ లేదు ఒక మాట అడుగుదామని వచ్చినం. నేను ఆయన మేనమామను,

ఆమాట విన్న మానస మనస్సు కలుక్కుమంది.

బహుశ ఈవిడే ఆమె అయివుంటుంది. విన్న పోలికలు కలుస్తున్నాయి.

"లోపలికి రండి మాట్లాడుదాం"

"లోపలికి వస్తే ఏముంది - అసలోల్లు లేంది-"

"నా సమితి కనబడితే జుట్టు బట్టి కొట్టిపోదు" అంటూ కోపంతో ఊగింది.

ఈ సారి మానసకు ఒళ్ళు జల్లుమంది. ఆయన లేందే మంచిదైంది. ఆనుకుంది.

"ఆమె కూడ ఎమ్మెల్యే పోద్దా అమ్మా" అని అడిగాడు.

"ఉంచుకున్నదే ఊరేగేటందుకాయె!" కళ్ళలో కసి, మాట పలకడంలో ఏవగింపు కొట్టొచ్చినట్టు కనిపించాయి.

మానస మౌనంగా చూస్తూ నిలుచుంది. ఎడమ చేతికి కాల చక్రం, కుడి చేతికి బంగారు గాజులు, ఎదలో ఏముందో కనపడకుండ మెడనిండా కప్పుకున్న కొంగు!

ఆ తరువాత వాళ్ళు రోడ్డువైపు, మానస బంగ్లాలోకి నడిచారు. బి.యన్.కే రావు I.A.S. గేటు పిల్లరుకు వేలాడుతున్నాడు.

తరతరాల తర్వాత వొచ్చిన అవకాశం అందవల్సిన వాళ్లకు అందకుండా పోతుంది, చెందవల్సిన వాళ్లకు చెందకుండా పోతుంది" అనుకుంటూ, మాలి, ఎండుటాకులను ఏరుతువున్నాడు.

జూన్ 1993

బంచరాయి

ఆరేడొందల వరకు కడపలు వున్న ఆ వూళ్లో ఎక్కువ మంది కూలి నాలి మీద ఆధారపడి బ్రతుకుతున్న వారే. నిజాముల పాలన ఎన్నో ఏండ్ల క్రితం అంతమైనా వాళ్ల ప్రతినిధులు రామిరెడ్డి పటేలు రంగారావు దొర ఇంకా బ్రతికేవున్నారు.

ఎంతో పెద్ద గుడిని కట్టించగలిగిన ఆ పెద్ద మనుషులు బడిని గురించి పట్టించుకోకపోవడం వల్ల ఆ వూరికి హైస్కూలు కూడ రాలేక పోయింది. అందుకనే ఆ వూరి బాలురు ఏడవ తరగతి కంటే ఎక్కువ

చదవలేకపోతున్నారు. రావు గారి పిల్లలు, పటేలు పిల్లలు మాత్రమే పట్టణంలో చదువుతున్నారు.

రహదారి నుండి వూళ్ళోకి రోడ్డులేదు. బస్సు రాదు. ఉన్న బండ్ల బాట కూడ సరిగలేని కారణాన ప్రభుత్వ అధికారులెవ్వరు ఆ వూరికి రానేరారు.

ప్రభుత్వం మిగులు భూములను హరిజనులకు పంచాలంటుంది. ఆ ఊళ్ళో ముప్పది ఎకరాల బంచరాయి రోడ్డు ప్రక్కమ్మటే ఉంది. దాని మరో ప్రక్కన పడావు పడ్డ దేవాలయము, చుట్టూర తాటిచెట్లు. ''ఆ భూమి దున్నుకుంటాము'' అంటున్నారు ఆ గ్రామ హరిజనులు. ''అబ్బె వీలులేదు'' అంటున్నారు దొర, పటేలు, మరి ఇతర భూస్వాములు.

''ఏదో ఓట్ల కోసం కాని, లేకపోతే వాళ్ల కెందుకివ్వాలంట?'' పటేలు.

''భూమినిస్తే ఓట్లు వేస్తారా ? ఎవడు ఆ రోజు కల్లు సారకిస్తే వానికే!'' దొర.

''అయినా బంగారంలాంటి ఈ భూమిని వాళ్లకు ఇవ్వటం ఏమిటి, ఏ సవుళ్ళో చూపిస్తే పోవ'' పటేలు.

''సౌళ్లలేవు, వల్లకాడు లేదు అసలు వాళ్లకు భూ మెందుకంటా? గొడ్డు గోదా లేని సన్నాసులు, వాళ్లేమి పండించి చస్తారు? ఒక వేళ ప్రభుత్వం ఇచ్చినా ఎన్నాళ్లు ! మళ్లీ ఏ నొప్పికో, ఏ రోగానికో లేదా పెళ్లికో కాకుంటే తాగుడుకో కుదువ పెట్టరూ? ఆ తర్వాత తీసుకున్న డబ్బు కట్టలేక మనకు అంటకట్టక మానరు''.

బంచరాయి చెలకలో హరిజనులు చెట్టుకొడుతున్నారని తెలిసి ఆప డానికి వెళ్ళుతున్నారా మహానుభావులు. వారి వెనక ఊళ్ళో జనాన్ని కులాల వారిగా లేపు కొస్తున్నాడు మస్కూరి మాదన్న.

''భూమిలేని పేదవాళ్లకు మిగులు భూమిని పంచాలి అన్నే కథా ప్రభుత్వం ప్రకటించింది. పేద వాళ్ల అన్ని కులాలలోనూ ఉన్నారు. మరి వాళ్ల మాటేమిటి, వీళ్లకు భూమి కావాలి-'' రామిరెడ్డి చెపుతూ పోతున్నాడు. కరణం హఠాత్తుగ ఆగి, రామిరెడ్డిని రెక్క పట్టి దగ్గర లాక్కొని ''ఈ మాట అక్కడ వాళ్ల ముందు అనేవుగట్ట. వాళ్లూ మాకు కావాలని కూర్చొంటారు.''

''అందరికి కాస్త కాస్త యిప్పిస్తే రేపు పంచాయతీ ఎన్నికల్లో నాకు తప్పక ఓటు వేస్తారు అని-'' రామిరెడ్డి.

''నీ ఓటు పాడుగాను, నీకు ఎన్ని ఓట్లు కావాలో నా మీద వదలి పెట్టు. నేను చూసుకుంటా. ముందు ఈ భూమిని ఎవ్వరిపాలు కాకుండా చూడు. రోడ్డు ప్రక్కల భూమి. ముందు ముందు ధర పలుకుద్ది. రేపు మన పిల్లలకు ఏ ఉద్యోగము దొరకక్పోతే, ఏదైనా ఇండస్ట్రీ, ఆఖరికి ఓ కోళ్ల ఫారమైనా పెట్టొచ్చు. లేదా కొన్నాళ్లాగి ప్లాట్స్ చేసి అమ్మితే పైసలే పైసలు.'' కర్ణం తన ప్లాను బయట పెట్టక తప్పలేదు.

''ఇదిగో రామిరెడ్డి, ఎన్నికల్లో నిన్ను గెలిపించే భారం నాది. ఈ విషయంలో మాత్రం నా మాట ఔనను, నేను అన్ని చూసుకుంటా'' ''సరే పదా'' అంటూ ఇద్దరూ బంచరాయి చెలుక వైపు నడిచారు.

అప్పటివరకే ఇంటికో మనిషి చొప్పున దాదాపు అరవై మంది దాక హరిజనులు చెట్టు కొడుతున్నారు. వాళ్ల పిల్లలు, ముసలివాండ్లు

ఆ చెత్త నంతా ఒక్క చోటికి చేరుస్తున్నారు. వాళ్ళ ఆడవాళ్లు సద్ది గంపలతో వచ్చి, వాటిని గెట్లు మీద పెట్టి చెత్త కుప్పలకు నిప్పంటిస్తు న్నారు.

కరణం, రామిరెడ్డి ఇద్దరు గెట్టు చేరేసరికి మస్కూరి వూరందరిని లేపుకొచ్చాడు. అందరు గెట్టు మీద నిలుచున్నారు. అంతవరకు చెత్తను కూడేస్తున్న ముసలి వాళ్ల కరణానికి, రామిరెడ్డికి నెత్తి రుమాళ్లు తీసి దోసిలి పట్టుకొని వంగి దండం పెట్టారు.

''ఏం పాపిగా, ఎవరిని అడిగి ఈ భూమిలో చెట్టుగొడుతుండ్రురా''

''అదేంది దొరా అందరి కెరుకనాయె, రామిరెడ్డి పటేలు గూడ దున్నుకొమ్మనే.''

''మా గోపాల్-అదే రాజిగాని కొడుకు పట్నంలో హాస్టల్లో చదువు కుంటుండు. అడు తహశీలు దొరను అడిగి వచ్చిండట'' అందరిలోకెల్ల పెద్దవాడు మల్లయ్య నసిగాడు.

''పటేలు దున్నుకొమ్మనడం, మీరు దున్నటం, మరి తహశీలు దొరేమన్న పట్టా యిచ్చిండ ? ముందు అందర్ని పని ఆపి ఇక్కడకు రమ్మను''

''మంచిది దొర! అరే ఓరి లింగయ్య, రంగయ్య, లచ్చయ్య. ఆ పుర్రి వాని పని ఆ పుర్రి. అందరు యిటు రార్రి. దొర ఏదో చెపు తాడట'' అని అందరిని పిలిచాడు మల్లయ్య.

అందరు వచ్చాక ''ఏడి ఆ రాజిగాని కొడుకెక్కడ ?'' కరణం.

''అడు సమితి ప్రసిడెంటును కలిసొస్తానని పోయిండు, యింకా రాలేదు.'' మల్లయ్య.

''ఆ ప్రసిడెంటు మిమ్ముల్ని ఈ వూర్ని అమ్మేబాపతు. ఆయన మీకేమి ఒరగ పెడతాడ్రా సన్నాసుల్లార. రేపు ఎలక్షన్స్ వస్తున్నయని ఓ ఎత్తు వేశాడంతే.'' దొర.

''అయినా తరతరాల నుండి ఈ గూడెంలో ఎప్పుడు సాలు పెట్ట లేదు. కొండ్ర ఎయ్యను లేదు. ఇయ్యాల్ల మీరుగొసి పెట్టినార్ర దీన్ని దున్నడానికి.''

కుడిచేత్తో దోతి కొంగు పట్టుకుని ఎడమ చేతితో వాళ్ళను, భూమిని చూపిస్తూ, వెటకారం నిండిన గొంతుతో అంటున్నాడు దొర.

''మంత్రులొచ్చినప్పుడు ఏదో మాట్లాడుతుంటారు. మన వాళ్లు వాళ్ళ తోక పట్టుకుని గోదావరి ఈదుతాం అంటారు'' రామిరెడ్డి.

''చెప్పరేమిరా- మీ వూరందరికి యిష్టమేనా వీళ్ల దీనిని దున్ను కోవడానికి?'' కరణం అందరిని గద్దిస్తూ ప్రశ్నించారు. నెత్తి నవున్న గొంగళిని సంకలోకి కూర్చుకొని, పొడగాటి కర్రను అసరాగ పెట్టుకొని గొర్లు జివాలు, అటు ఇటు తిరిగొచ్చి కాస్త నిలబడకుండ ఊరి ప్రక్కన వున్న ఈ కాసింత భూమిని మీరు దున్నుకుంటే ఎట్టెద్ది - మరి మేమెటు పోవాలె'' అంటు అడిగాడు వూరి పెద్ద గొల్ల బీరప్ప.

''అవును, అవును. ఈ మాట నిజం. పొలం తిరిగొచ్చి పశువులు పొద్దుగూకంగ కాసింత సేపు నిలబడడానికి జాగలెకపోతే ఎట్లా?'' అన్నారు రైతులు.

చాకలి చౌడుకోసం, కుమ్మరి మన్ను కోసం, ఊరన్నప్పుడు కొంత భూమన్న కాలిగా ఉండాలన్నారు.

అప్పుడేవచ్చినఆవూరిపూజారి-

''ఇక దేవాలయం ఎన్నాళ్లు అలా పాడుపడి వుంటుంది, దానికి మోక్షం లేదా ? ఏదో ఆ దేవుడి పేర ఈ భూమిని పట్టా చేయిస్తే ఎవరన్న మహానుభావులు సేద్యం చేసి పెడితే, గ్రామప్రజల తరఫున ఇంత దీపారాధన చెయ్యొచ్చు. ఈ విషయంగూడ కాస్త ఆలోచించండి'' అని ఓ దమ్ము నశ్యం పీల్చి నశ్యం అంటిన వేళ్ళనుత్తరీయానికి తుడుచు కొన్నాడు.

అన్ని విన్న కరణం, పటేలు గుస గుస మాట్లాడుకొని "ఏది ఏమైనా పూజారి చెప్పినది వినదగ్గది. మనమందరం తగు ఏర్పాట్లు చెయ్య వల్సింది గూడ. ఏ మంటారు?'' అందరివైపు చూస్తు.

''మేము మాత్రం ఎలా కాదంటాము? దేవుడికి దీపారాధన వద్దంటామా?'' అన్నారు అందరు.

హరిజనులు తప్ప మిగతా కులాలవాళ్లు అందరు సరేనని, ఆ భూమిని దున్న వద్దని హరిజనులకు మరిమరి చెప్పి వెళ్లిపోయారు.

ఏం చేయాలా తట్టక కాలుతున్న కుప్పలను వాటిని ఎగేస్తున్న పిల్లలను చూస్తు నిలుచున్నారు.

• • •

హరిజనులు భూమిని దున్నారు.

హరిజనులు దున్నిన నాగలి చాలులో ఓ దేవుడి విగ్రహం బయట పడింది. ఆ విగ్రహం దగ్గర పూనకం వచ్చిన స్త్రీ కొల్లు చెప్పతోంది. ఆమె చుట్టూరా జనం.

''ఈ భూమి దేవుడిది, అందుకని తరతరాల నుండి దీన్ని ఎవ్వరు ఆక్రమించలేక పోయారు. ఒకవేళ ఎవ్వరైనా అలాంటి ప్రయత్నంచేస్తే దాని ఫలితం తీవ్రంగా వుంటుంది'' అని పూనకం వచ్చిన అమ్మవారు చెప్పింది. ఆ మాటలనే దొరగారు పూరంత చాటింపు చేయించాడు.

రకరకాల మాటల మధ్య అంతు పట్టని అనుమానాల మధ్య ఆ దినం గడిచింది.

అర్ధరాత్రి దాటినాక హరిజన వాడ తగులబడుతున్న మంటలు. తట్ట, బుట్ట, చంటి పిల్లల్ని చంకనెత్తుకొని, ముదుసలి వాళ్ళ రెక్క పట్టుకుని గుడిసెల్లో నుండి బయట పడి, తమ సర్వస్వం మంటల పాలై పోతుంటే చూస్తు ఏడుస్తున్నారు.

అన్ని పూరి గుడిసెలే. అందరు నిద్రనుండి లేసి, తాడు, బొక్కెన అనే లోపలనే మంటలు అంటుకున్నవి.

ఎన్ని ప్రయత్నాలు చేసిన మంటలేమి అదుపులోకి రావటంలేదు.

కోడిపిల్లలు, మేక పిల్లలు మొదలగు వాళ్ళ ఆస్తి అంత క్షణంలో బూడిద అయింది. వూళ్ళో వాళ్ళందరు మంటల్ని ఆపే ప్రయత్నం ఎంతో చేశారు. కాని ఆపలేక పోయారు.

హరిజనవాడ పూర్తిగా తగలబడి పోయిలది.

దొర, పటేలు కర్మ సిద్ధాంతాన్ని విప్పి చెప్పుతున్నారు. దేవుడి భూమిని, దేవతా విగ్రహాన్ని కదుల మన్నినందుకే హరిజన వాడ తగల బడ్డదని పూజారి అన్నప్పుడు "ఔను" అన్నాడు. దొర "నిన్న కొలు పులో చెప్పినది నిజమైనది!" అన్నాడు పటేలు

"కాదు - అంతా అబద్ధం" అని గోపాలం అరిచినప్పుడు జనం అంతా అతని చూపులవైపు, చూపుడువేలు వైపు చూస్తున్నారు.

బొందలగడ్డ

ఆ ఊరు రోడ్డు పక్కమ్మటె వుంది. ఊరెమ్మటి ఓ పూడిపోయిన చెరువు. అందువల్లా ఈ మధ్య ఊరు చెరువువైపు పెరుగుతు వుంది. దట్టంగా పెరిగిన సర్కారు కంప చెట్ల మధ్య ఇండ్ల పై కప్పులు మాత్రమే కనిపిస్తూ వున్నాయి. కాస్త పైకి వున్న దేవుని గుడి శిఖరం, దాని రథశాల బాగానే కనిపిస్తున్నాయి. ఊరి చివరి ఇళ్ళ నుండి కింది బాగానా రోడ్డు వైపు పాతిక ఎకరాల ఖాళీ స్థలం వుంది. ఆ స్థలం చెరువు శిఖం. దానిని ఆలయానికి చెందెటట్టుగ ఆ మధ్య ఊరు తీర్మానించింది. అందువల్లా ఆలయాన్ని అంటి పెట్టుకుని వున్న పూజారులు ఆ భూమిలో కాలం అయితె శెనగలు, పెసళ్ళు పండించుకుంటు వస్తువున్నారు పశువులు, పక్షులు తినగా మిగిలిన వాటిని పూజారులు పోగుచేసుకుంటువున్నారు. ఎప్పటి నుండో నెయ్యి, ముద్దపప్పు తింటు వస్తున్నవాళ్ళకు రాను రాను నెయ్యి కరిగి పోయినా శిఖం వల్ల పప్పు గింజలకు పరవాలేదు.

ప్రభుత్వం దళితులకు ఇతర బలహీన వర్గాలకు ఇల్లు కట్టించడం భూములు కొని ఇవ్వడం చేస్తువున్న సంగతి అందర్కి తెలిసిందే. ఆ ఊరి దళితులకు కూడ పక్కా ఇళ్ళు కట్టించడానికి ఊరిచుట్టూరవున్న ఖాళి స్థల సేకరణ చేయవల్సి వుంది. ఒక వైపు రోడ్డే తరువాత దాన్ని దాటడం కష్టమౌతుంది. ఇంకో వైపు వరిపొలాలు, వెనకవైపు పెద్దవాగు, వర్షాకాలంలో ఆ వాగు ఓ సమస్య అయిపోతుంది. ఇక మిగిలింది చెరువు అడుగె ఊరి అంచున వుంది, దానిని ప్రతిపాదించడానికి గ్రామ కార్యదర్శిని కాలు ముందుకు కదపనివ్వటం లేదు. ఆ గ్రామ దళిత యువకుల ప్రయత్నం మీద యం.ఆర్.ఓ. వచ్చి చూసి వెళ్ళాడు. యం.ఆర్.ఓ. రాక గొర్రెల మందలో కర్ర విసిరినట్టయింది. గ్రామ కార్యదర్శి ఎప్పటికప్పుడు ఊళ్లో జరిగే సంగతులను ప్రభుత్వానికి చేరవేస్తూనేవున్నాడు

ఒక రోజు సాయంత్రం గుడిలో గంట 'గణగణ' మోగింది.

వర్షాకాలంలో ఉసిళ్ళు చేరినట్లు దళితులు మినహా ఊరి జనమంతా రామాలయం చేరారు. అందరు భక్తిగా కూర్చొని భజనచేసారు. హారతి పళ్లెంలోని కర్పూరపు మంటను చేతులతో తాకి కళ్ళకద్దుకోవడం ముగిసినంకా, ఆలయ పూజారి గర్భగుడివైపు దండం పెట్టి, ఎదురుగ కూర్చున్న జనంవైపు

మళ్ళీ -

"భక్తులారా ఈ కలికాలంలో కని విని సంఘటనలు తలెత్తుతున్నాయి. మనం జాగరూకతో గమనించి వాటిని ఎదురుకొనవలసివుంది. రామచంద్రప్రభు రాతిరి నా స్వప్నంలోకొచ్చి, ' ఊరికి అరిష్టం వచ్చింది తనను తన ఆస్తులను కాపాడమని కోరాడు'. అందుకే ఈ సభ ఏర్పాటు ఎవరిమటుకు వారు దేవుని గురించి ఆలోచించవల్సిందిగా కోరుతున్నాను". పూజారి అన్నాడు.

వొకరి ముఖాలు మరొకరు చూసుకుంటు కొందరు మధ్య మధ్య చెంపలేసుకుంటూ, అందరు ఆసక్తిగా వింటువున్నారు. మరొకవైపు స్త్రీలు బాల బాలికలు గర్భ గుడి ముందు నిలుచోని దండం పెట్టుకుని పోతువున్నారు.

"విశ్వకర్మలు, విజ్ఞతతో వ్యవరించవల్సివుంది. దైవసేవ చేసే చాకలి-మంగలి అందరు తమ వంతు పనులు తాను నిర్వహించవల్సివుంది". అనగానే సంబంధిత వ్యక్తుల్లో కొత్త శక్తి ఆవరించినట్టు అనిపించగ, మనదేవున్ని మనం కాపాడుకోవాలన్నట్టు చూస్తువున్నారు. గౌడ్లు, యాదవులు పూజారికంటె ముందె పూనకం వచ్చినట్లు ఊగిపోతువున్నారు. అది గమనించిన సర్పంచ్, 'అంత పైసల మహిమ' అనుకున్నాడు.

"మీరు భూములను అమ్ముకుంటువుంటె వాళ్లు కొంటున్నారు. బోరులు వేపయిస్తున్నారు. రెండు కారులు పండిస్తున్నారు. కొన్నాళ్ల తరువాత చూడండి ఉరికాముందు వాళ్లల్లోనుండె అవుతారు. ఎవరి దగ్గర పైసలుంటె వారి దగ్గరికే పదవి చేరుతుంది సుమా" అన్నాడు పూజారి సర్పంచ్ ముఖకవలికలను గమనిస్తు.

పూజారి ఎంతో నిగూఢంగా, మరెంతో లౌకికంగా గీతోపదేశం చేస్తుంటే అక్కడ చేరిన వారి నరాలలో ఏదో మత్తు ఎక్కుతువుంది.

"మనలను మన ఊరిని కాపాడుతున్న ఈ గుడిని, గుడి చుట్టు భూమిని మనం కాపాడుకోవాలి. గవర్నమెంటువాళ్లు ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలనుంటువున్నారట. దానిని ఊరంతా కలసి కట్టుగ ఎదిరించవల్సి వుంది. అందుకు సిద్ధం కావాల్సిందిగ దైవాజ్ఞ" అంటు ముగించాడు. అరవై ఏళ్ల అర్థ నగ్నపు పూజారి బుజం నుండి జారుతున్న ఉత్తరీయాన్ని యదాస్థానంలోకి సర్దుకుంటూ.

"అట్లా జరగడానికి వీలులేదు" అన్నాడు మల్లన్న గౌడు.

"అది జరిగే పనే కాదు" అన్నాడు బీరప్ప యాదవ్.

వాళ్లిద్దరి వైపు పూజారి అభినందనీయముగా చూస్తూ 'అసలు వ్యక్తులకు చురుకంటుకుంది చాలు ఇంక లంకాదహనం కావల్సిందె' అని లోలోన అనుకుంటు వాళ్ళ వైపు ఆశీర్వదించినట్టు చూసాడు.

'అందరు శ్రమించి సంపాదిస్తె వీళ్ళు నీళ్లతో సంపాదిస్తున్నారు. ఏదైనా జరగకూడనిది జరిగితె ఎదురు తిరిగి శక్తే వీళ్లకే వుంది మరి'. అని అనుకుంటూ కుడి చేతివేలితో కింది పెదిమను రాసుకున్నాడు.

'ఊరి మీది ఉట్టి పుణ్యానికి సంపాదించేది ఎంతైనా ఖర్చు పెట్టగలరు. హుకానీయండి దైవం మీ వైపె వుంటుంది'. అంటు చెయ్యెత్తి ఆశీర్వదించాడు పూజారి. రొమ్ము విరుచుకుంటు అక్కడి నుండి కదిలారు భీరప్ప యాదవ్, మల్లన్న గౌడు. వాళ్లను చూసి మిగతావాళ్లు కూడ తమ నడకలో కొంత మార్పు తెచ్చుకున్నారు. "మన దేవున్ని మనం కాపాడుకోకపోతె ఎట్టా" అనుకున్నారు తమలో తాము

000

కందిరీగ తెట్టెను కదిలించినట్టయింది. ఆ రోజు నుండి దళిత వాడవైపు కన్నెర్ర చేసి చూస్తు వున్నారు ఇతర కులాలవాళ్లు. దళితులంతా ఆఫీసులు తిరుగుతునే వున్నారు. 'తమకు ఇండ్ల స్థలం ఇప్పించమని' అర్జీలు పెడుతునె వున్నారు. యం.ఆర్.ఓ. చెరువు పక్క భూమి తప్ప దగ్గరలో మరో ఖాళి భూమి లేదని నివేదిక పంపాడు. మిగతా రెవిన్యూ ఉన్నతాధికారులంతా వచ్చి 'అవును' అంటు వెళుతువున్నారు. 'ఆ భూమిని సేకరించక తప్పదు' అని కూడ అనిపోతున్నారు.

మాకు ఇండ్ల స్థలాలు తప్పక కావాలని దళితులు కోరుతు, 'ఒకప్పుడు గుడిసెకిద్దరం, మొగుడు పెళ్లాం ఉండేటోల్లం. ఇప్పుడు పిల్లా పాపలతో కొడుకు కోడండ్లతో ఇంటికి పది మందిమై, పందులకు మాకు తేడా లేకుంద వుంటున్నం, అందుకే మాకు ఇండ్లు కావాలి. కనుక తమరు ఓ నిర్ణయం తీసుకోండి. ఇండ్ల భూమిని పంచండి'. అని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఆ భూమిని 'ఇవ్వడానికి వీలులేదని' ఊరి జనం, అది తప్ప వేరే భూమి లేదని దళితులు ఎవరి వాదన వారు చేస్తూనే వున్నారు.

ఈ సారి వినాయకచవితి పండుగకు పెద్ద విగ్రహాన్ని టాక్టర్లో తెచ్చి నడి ఊళ్ళో ప్రతిష్టించారు. రోజు అర్థరాత్రి వరకు భక్తి పాటలతో ఊరంతా

అదరకొడుతువున్నారు. మిగతా కులాలందరు భక్తితో భజనలు చేస్తూనే వున్నారు. వారం రోజులు దళితులు మాత్రం ఆ దరిదాపుల్లోకి రాలేదు. గ్రామ పెద్దలు ఏదో ఓ కారణంగా దళితులను బెదిరిస్తె తమ ప్రయత్నాలను మానుకుంటారన్న ఉద్దేశంతో ఎదిరి చూస్తువున్నారు.

వాళ్ళు పసిరికా పాముల్లాంటి వాళ్లు తమ వాడల్లో తాము మామూలుగా వుంటు వస్తున్నారు. వాళ్ళకు తెలుసు ఊరొక్కటైతే తాము నిలవలేమని నిలవాలంటె ఘర్షణకు దిగాలని, ఘర్షణకు దిగితే చాకిరి కులాలు, బహుజనులు నినాదాల వరకే కాని తమవైపు నిలవరని, పోగ వాళ్ళే తమపై ముందుగ దాడి చేస్తారని ఘర్షణ ఎవరికి క్షేమం కాదనుకుంటు వస్తువున్నారు.

ప్రభుత్వం ఊరి ప్రక్కమ్మటి భూమిని స్వాదీనం చేసుకుని దళితులకు పంచాలని నిర్ణయించింది. ఆ మేరకు ఓ పత్రికలో ఓ ప్రకటన కూడ వచ్చింది. ఆ వార్త చూసిన ఊరి అగ్రవర్ణం వాళ్లు చిర్రెత్తి పోతున్నారు. శూద్ర కులాల వాళ్ళను దళితులపై ఉసిగొలిపి తగాదాలు పెడుతువున్నారు. చేను దగ్గర, గెట్టు దగ్గర 'అమీ-తుమీ' అనుకుంటూనే వున్నారు. మీకే కావాలనా ఇండ్లు అని మంగలి అంటున్నాడు. వున్న ఇండ్లు చాలవా అని చాకలి అంటున్నాడు.

మరునాడు వినాయకుని నిమజ్జనం. తమకు ఇళ్ల భూమిని ఇవ్వనివ్వటంలేదని తెలుసుకున్న దళితులు, నిమజ్జనం ఊరేగింపుకు డప్పులు కొట్టడానికి రాలేదు. అది గ్రహించిన గ్రామ పెద్దలు పక్క ఊరినుండి సన్నాయి మేళాన్ని తెప్పించుకొని ఊరేగింపు మొదలు పెట్టారు. మొదట సజావుగానే సాగింది. తలలకు కాషాయపు రంగు గడ్డలు కట్టుకొని యువకులు ఊగిపోతు గంతులేస్తు వున్నారు. మెల్లగా సాగుతుంది ఊరేగింపు. ఊరి చివరి దళితవాడకు వచ్చేసరికి కలకలం మొదలైంది.

"డప్పు ఎందుకు కొడతలేరని" అని నిలదీస్తె.

"అది మా యిష్టం" అన్నారు అంతే స్థాయిలో దళితులు.

"ఊరన్నప్పుడు ఎవరు చేసే పనులు వాళ్లు చేయాలికద" అన్నాడు సరపంచ్. దళితులు ఎన్నికలపుడు ఏడు చెర్ల నీళ్ళు తాగింది గుర్తుకొచ్చింది సర్పంచ్‌కు.

"మరి ఊరన్నాక అందర్కి ఇండ్లూ ఉండాలికద" అని అడిగారు దళితులు.

"సరె వాటికోసం అందరం ప్రయత్నం చేస్తాం గద అన్నాడు పై మాటకు సర్పంచ్.

ఇరు పక్షాలలో ద్వేషం రగులుకుంది. అంతే మనుషులు గోర్రె పొట్టేళ్లైనారు. రక్తం చిందింది. పోలీసులు వచ్చి దళితులను తరిమి తరిమి కొట్టారు. యాదవ్‌కు నచ్చ చెప్పారు. గౌడ్‌ను కాకపట్టి మొత్తం మీద వినాయకుడున్న ట్రాక్టరును రోడ్డెక్కించారు. అది రాచకాలువ వైపు మళ్లింది. బాగా తాగి వున్న ఓ యువకుడు పట్టు తప్పి జారికింద పడగ పక్కటెముకలు విరిగి కుప్పకూలిపోయాడు. ఆ తరువాత ఆయన్ను అదే ట్రాక్టర్లో దవాఖానకు తీసుకెళ్లారు. మైకం మనిషిని నిర్వీర్యం చేస్తుంది.

0 0 0

'ఆ రాత్రి గుడిలో రామాయణగాథ పఠనం జరుగుతూ వుంది. రాముడు చాటుగ వాలిని వధించాడు. ఆ తరువాత హనుమాన్‌ను రామునికి తోడుగ పంపాడు సుగ్రీవుడు. హనుమాన్ లంక చేరుతాడు! లంకేయులు తోకకు నిప్పంటిస్తారు. మండే తోకతో లంకంతా గంతులు వేస్తాడు. లంకకు నిప్పంటుకుంటుంది'. సరిగ్గా అదే సమయాన దళితవాడలో మంటలు లేచాయి. నిద్రలో వున్న జనం తేరుకుని కుండలందుకుని చల్లార్చుకున్నారు. "ఎవరు పెట్టారు ఈ నిప్పు?" అని రాత్రంతా ఆలోచిస్తు కూర్చున్నారు. ఆ రాత్రి ఆ వాడకు నిద్రలేదు.

గ్రామ కార్యదర్శి రిపోర్టును అందుకుని–

"ఎట్లా తగులబడ్డయి" పోలీసులు ఆరా.

" రాత్రి అందరం రామాయణం వింటు గుళ్లోనే వున్నాం". అన్నారు ఊరివాళ్ళు.

"సరిగ్గా లంకాదహనం జరిగెటపుడే అక్కడ మంటలు లేచాయట"!

"అవునట" అన్నారు గ్రామస్తులు.

"లంకలో హనుమంతుడు నిప్పు పెట్టాడు, మరి ఇక్కడా"? అడిగారు పోలీసులు.

"ఇక్కడ ఆయనే పెట్టి వుండవచ్చు" అన్నాడు పూజారి.

"ఏం మాట్లాడుతున్నావయ్యా" పోలీసు దబాయించాడు.

"ఎక్కడ పాపం పెరిగితే అక్కడ" అంటూ ఆగిపోయాడు.

ఇంతలోనే "నాకు తెలుసు" అన్నాడో వ్యక్తి, తన పేరు దాసని, నిజంగా మధ్యానికి దాసుడైనాడు. అతను తాగిన మైకంలో వున్నాడు. ముఖం ఉడికిన

వంకాయ లాగుంది. కాళ్లు భూమ్మీద నిలవడం లేదు. కనురెప్పలను అతి కష్టంగా కదిలిస్తున్నాడు.

"చెప్పు చూస్తె చెప్పు" గద్దించాడు ఎడ్‌కానిస్టేబుల్ ఓ చేతిలోని లాఠిని మరోచేతిలోకి తీసుకుంటు

"చెప్పుత చెప్పుత" అంటూ ఓ సారి చుట్టు చూసి, ముందుకు తూలి నేలను చూస్తు మునివేళ్ళతో భూమిని తొక్కిపడుతు.

"దానికోసమే" అంటు చేతులు జోడించాడు. అప్పుడతని మూతి మూడు వంకర్లు పోతు వుంది.

"దేనికోసం" అంటు తీక్షణంగా చూశాడు. ఎడ్.

చుట్టు వున్నవాళ్ళంతా ఊపిరి బిగపట్టి చూస్తున్నారు. 'ఏం చెపుతాడో, ఎవరిమీద చెపుతాడో' పిచ్చివాని చేతిలో రాయి తాగిన వాని నోటిలోని మాట ఎవరిమీద పడుతుందో వూహించడం కష్టం అనుకుంటు

ఎడ్‌కు వచ్చే కోపాన్ని ఆపుకుంటు "చెప్పర బాబు చెప్పు" కాస్త బతిమిలాడినట్టు అన్నాడు.

"చెబుతనన్నవ్ చెప్పు లేకపోతె బొక్కలోకి పోతావ్" అన్నాడు పక్కన్నే నిలుచున్నపోలీసు.

ఒక్కసారె తల ఇటు ఇటు తిప్పి "అదె సారకోసం" అన్నాడు.

"అక్కడ సారా?" అని ఎడ్ ఆశ్చర్యంగా చూశాడు.

"తెలియదా. అక్కడ సార అమ్ముతరు. నేను రాతిరినుండి అక్కడే తాగుతువున్న" అన్నాడు దాసు.

"ఎవరి కాచిన సారా" అన్నాడు ఎడ్ ఈసారి ప్రాదేయపడ్డట్టు.

"అదెసార్ మీకు తెలియంది నాకు తెల్సింది. వాళ్లు దొంగసార కాస్తున్నరు సార్" పడబోయి నిలతొక్కుకుంటు అన్నాడు దాసు.

చుట్టు వున్న వాళ్లు అప్పటివరకు బిగపట్టిన ఊపిరిని ఒక్కసారె వదిలారు.

"చూపిద్దువు పద" అంటు అతన్ని లాఠితో నెట్టాడు. అతను కదిలి ఎడ్ వైపు బిత్తరగ చూసాడు. "ఏం బుర్రర నీది పోలీసును మించిన బుర్ర. ఎవర్రనీకీ ఐడియా ఇచ్చింది". అని అడిగాడు నవ్వుతు.

"ముందు ఈ ఫిర్యాదు రాసుకోండి" అంటు ఆగాడు.

"అతను చెపుతున్నాడుగ రాసుకుండి" అని జనం అనగానె పోలీసులు

అన్న వాళ్ళ వైపు చూసారు.

"తాగిన వాడు ఎపుడు తప్పు చెప్పడు సార్" అన్నాడు ఇంకో వ్యక్తి.

"అట్లనా సరె" అంటు ఓ ఇంటి అరుగుమీద కూర్చోని రాసుకోసాగాడు ఎడ్ చుట్టూర జనం.

దళితవాడలో దొంగసార కాస్తున్నప్పుడు అదుపు తప్పిన మంటలు గుడిసెను అంటుకున్నట్టు, అట్లాగె ఆ పక్క ఇండ్లకు అంటుకున్నట్టు సార కాయడానికి వాడె కుండలు, గురుగులు మైసమ్మ గుడి దగ్గర దొరికినట్టు పోలీసులు కేసు రాసుకున్నారు. అంతేకాదు అనుమానం వచ్చినవాళ్లను పట్టుకెళ్లారు. 'సార తాగేది వాస్తవమే కాని సార కాచేది తాము కాదన్న విషయం ఆ దేవునికి మాత్రం తెలియదా అంటు గుడివైపు అమాయకంగా చూసారు. గుడిలోని దేవుడు నమ్మాడో లేదో తెలియదు కాని పోలీసులు నమ్మడానికి సాక్ష్యం వుందికదా!

దాసు చెప్పనైతె చెప్పాడు కాని ఆ తరువాత కడుపులో బుగులు మొదలయింది. దాసు పటేలు ఇంటికి వెళ్ళి "పటేలా నేను నిజమె చెప్పిన గద" అన్నాడు రెండు చేతులు జోడించి.

గుడి దగ్గర పూజారికి ఎదురుపోయి "నేను నిజమె చెప్పినగద అయ్యగారు" అన్నాడు తూలుతు చెంపలేసుకుంటు.

భీరప్ప యాదవ్ బావి దగ్గరికి పోయి నేను ఉన్నది ఉన్నట్టు చెప్పితిగ" అన్నాడు.

మల్లన్న గౌడ్ వాకిట్లో నిలుచొని లోపలికి తొంగి చూస్తూ" సార కాసేది నీవె కదా. అగో ఆ పాడు బడ్డ ఇంట్లనె కదా నీవు బట్టీలు పెట్టేది వాళ్ళు కాస్తున్నారని అబద్దాలు చెప్పిస్తివి, నీవు, యాదవ్ చెప్పినట్టే నేను చెపితి" అన్నాడు మళ్ళీ తానే.

"అవన్నీ నీకెందుకుర నీకు పావు కావాలంతేగ" అంటు లోపలికి చూస్తు ఏదో సైగ చేసాడు. ఓ వ్యక్తి గ్లాసులో సార తెచ్చి దాసుకిచ్చాడు. దాసు ఒక్క గుటుకలో దానిని మింగేసి ముఖాన్ని చిట్లిస్తు మూతిని తుడ్చుకున్నాడు.

"అయితె నేను ఆయల్ల పోలీసులతో నిజమె చెప్పిన" అనగానె నిజమే చెప్పినవో అబద్దమే చెప్పినవో ఆయె-పాయె ఆసంగతులు ఇప్పుడెందుకు? నీవు ఇట్లనే వర్లుతు వుంటె అసలు సంగతి అల్లకు తెలిసేనా నీ పని అయితది. నోరు మూస్కోని పో" అని గద్దించాడు గౌడ్.

"ఛీ నోరంతా కంపువాసన. నా కొడుకు కల్తి చేసినట్టుంది" అనుకుంటు దాసు నోరు మూసుకుని అక్కడి నుండి కదిలాడు.

చాలా రోజుల వరకు దళితులు పోలీసు స్టేషన్ చుట్టు తిరిగారు. కోళ్లను మేకలను అమ్ముకోక తప్పలేదు. వట్టిగ వచ్చిన జబ్బు డబ్బు ఖర్చు పెట్టించిపోయినట్టు తప్పుడు కేసైనా ఖర్చులు తప్పలేదు. కేసుకుపోతే కూలిపోయి అప్పులాయె అంటు అంగలార్చారు" 'పేదోల్లకో దేవుడు పెద్దల్లోకో దేవుడా'? అనుకుంటు తమకు కలిగిన బాదను దిగమింగారు.

0 0 0

ఊళ్లో ఈ ఇండ్ల భూమి సమస్య పెద్ద చిచ్చేలేపింది. దళితులను చూసి మిగతా కులాల వాళ్లు మిగతా కులాల వాళ్ళను చూసి దళితులు ముఖాలు తిప్పుకోవడం, కోపతాపాలు ప్రదర్శించుకోవడం జరుగుతూ వుంది. ప్రభుత్వ అధికారులు ఆ భూమిని ఎలాగైన ఇళ్ల స్థలాలకింద తీసుకోవాలన్న నిర్ణయం జరిగింది. అది ఊరివాళ్లకు మింగుడు పడడంలేదు. ఎత్తుకు పై ఎత్తు ఆలోచిస్తున్నారు.

ఆ రోజు రాత్రి గుడిలో రామాయణం కథ ముగిసింది అని ప్రకటించారు. భక్తులలోనుండి ఒకరు లేచి "దేవుడైన రాముడు మామూలు మనిషి అయిన శంభూకుని శిరస్సు ఖండించకూడదు కదా?" అని అడిగాడు.

"అది'అంతె వాడు గత జన్మలో చేసుకున్న కర్మవల్లా" అంటూ కూర్చొమ్మని చేత్తో సైగ చేశాడు కథకుడు.

ఊరి చావట్లో గొడవ మొదలైంది. చావడి దగ్గరి నుండి వెలుతున్న ఓ దళిత యువకున్ని ఆపి కొట్టారట. అతను తమ వాడకు వెళ్లి అందర్కి తన తలకు అయిన గాయాన్ని కారుతున్న రక్తాన్ని చూపించాడు. అది చూసిన జనం కత్తులు, 'గొడ్డండ్లు' కర్రలందుకుని చావడికి చేరుకున్నారు. ఇరు పక్షాలు ఒకరికొకరు ఎదురై అమి తుమి అనుకున్నారట శర్మా గారు" అంటు గుడిలోకి వస్తు అన్నాడు సరపంచ్.

"మన యాదవ్‌కు ఇశార చేస్తే చాలు" అన్నాడు మళ్ళీ తానె.

"మన వాళ్ళెవరు జైల్ పాలుకాకుంట కార్యక్రమం నడపాలి". అన్నాడు శర్మ.

"అంటె"

"చూస్తారు కద" అన్నాడు శర్మ. కాని పరిస్థితి ఎవరి చేతుల్లో లేకుండా

మారిపోయింది.

జనం ఉరుకు-పరుగులకు వీధుల్లోని కుక్కలు భయం భయంగా అరుస్తూ సందుల్లోకి పరుగెత్తుతున్నాయి.

పరిస్థితిని గమనించిన కొందరు ఇళ్లల్లో జొరబడి తలుపులు బిగించుకున్నారు. ఇంట్లో జొరపడడానికి పరుగెత్తె ఓ వ్యక్తిమీద గొడ్డలి వేటుపడింది. అతను మొదలు నరికిన చెట్టులాగ నేలకొరిగాడు. అది చూసిన జనం పరుగెపరుగు. ఒక మనిషి నేలకొరిగినట్టు గుడి దగ్గరికి వార్త చేరింది. భజన బందుచేసి సందుల్లో నుండి గొందుల్లో నుండి అందరు తమ తమ ఇండ్లకు చేరుతు ఉన్నారు. చావట్లో పడి ఉన్నది ఎవరైంది చూసే దిక్కులేదు. ఎవరి భయం వారిది. తెలిసిన వాళ్ళు ఎదురైనా తేరిపార చూస్తు తప్పుకొని వెళుతూ వున్నారు.

రామాయణంలో శంభూకున్ని రాముడు చంపిన విషయ ప్రస్తావన చెపుతున్నప్పుడే వూళ్లో మరో తల తెగిపడిందే! ఎవరు చంపినట్టు?

"చచ్చిపడి ఉన్నది శూద్రుడే!"

దళితులు చంపారా?

"కాదు"

"మరీ"

"వాని గత జన్మకర్మ ఫలం"

"చంపిందెవరు"

"వాళ్లె చంపుకున్నరు. వాళ్లె చంపి ఆ కేసు దళితుల మీద మోపి, వాళ్లను నానా బాదలు పెడదామని వాళ్ల వ్యక్తిని వాళ్లె చంపుకున్నారని ఎందుకు అనుకోకూడదు" అన్నాడు గ్రామ కార్యదర్శి" గ్రామ రాజకీయాలు ఎట్లా వుంటాయో? ఎవర్ని ఎవరు ఎట్లా ఇరికిస్తారో ఆయనకు బాగా తెలుసు! "కాదు వాళ్లకు వ్యతిరేక సాక్ష్యం చెప్పాడుగా వాళ్లె చంపొచ్చు" అన్నాడు గ్రామ పెద్ద. "మొత్తం మీద ఎవరో ఒకరు చంపారు. ఈ ఊళ్లో హత్య జరిగిందని ముందు పోలీసులకు తెలియపరచాలి" అంటు కదిలాడు గ్రామకార్యదర్శి.

'మొన్న రామాయణం కథ గుడిలో చెప్పిన్నాడు లంకాదహనం జరిగిన గట్టమప్పుడు దళితవాడ తగలబడ్డది. రాత్రి శంభూకుని తల నర్కిన సంఘటన వివరణపుడు చావట్లో ఓ మనిషి తల తెగింది. ఏంటబ్బా అంటు' ఆలోచిస్తూ

గ్రామకార్యదర్శి అదే విషయాన్ని పోలీసులకు తెలియపరచాడు.

తెల్లవారంగా పోలీసు జీపు రానేవచ్చింది. వెంట కుక్కను తెచ్చారు. చావట్లో చచ్చిపడి వున్నది మొన్న సాక్ష్యమిచ్చిన దాసు. ఊరంతా ఉడికిపోతుంది. పరిస్థితిని గమనించిన పోలీసులు 144 సెక్షన్ విధించారు. మనుషుల కదలికల మీద నిఘా వుంచారు. కుక్క దాని పని అది చేస్తూనే వుంది.

"మొన్న వాళ్ళకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు ఈ పని వాళ్లే చేశారు." అని గ్రామ పెద్దలు చెప్పారు.

"మేమెవరిని చంపలేదని" దళితులన్నారు.

కుక్క దళితవాడ వైపు పోనేలేదు. అది చావడినుండి చక్కగ గుడివైపు నడిచింది. వెంట పోలీసులు, ఆ వెనకా జనం ఆసక్తి కనపరుస్తు నడుస్తు వున్నారు.

కుక్క గుడి ఆవరణలోకి వెళ్లింది.

"ఆ నరికి చంపిన ఆయుదాన్ని గుడిలోకి విసిరేసి ఆ కేసు గుడి వాళ్ల వైపు పడాలని ఇట్లా చేసి వుంటరు"అని పూజారి పోలీసు ఆఫీసర్‌తో అన్నాడు. అది విన్న పోలీసు ఆఫీసర్ నొదురు చిట్లిస్తూ చూసాడు.

గ్రామ పెద్దలు "అంతెకదా, వుండొచ్చు లేకపోతె మా మనిషిని మేమే చంపుకుంటమా!?" అన్నారు.

కుక్క ఆవరణ దాటి, ధ్వజస్థంభాన్ని దాటి గర్భగుడిలోకి వెలుతుంది.

పూజారి నోట్లో తడి ఆరిపోయింది.

గ్రామపెద్దలలో వనుకు పుట్టింది.

పోలీసు ఆఫీసర్ వెనక్కు మళ్లి "గుడి గేటును మూసేయండి. ఎవరు బయటికి వెళ్లొద్దు" అన్నాడు.

పూజారికి మాత్రం మనస్సులో భశ్మాసురుడు మెదలగ ఓ సారి ఎదను అదిముకుని వదిలాడు. కళ్లు మూసి రామున్ని తలచుకుని చెంపలేసుకున్నాడు. వెంటనే పోలీసులు గేటు మూసేసి, కాపలవున్నారు.

కుక్క గర్భగుడిలోకి వెళ్లింది.

అందరు అవాక్కై చూస్తు వున్నారు.

సీతారాముల విగ్రహాల వెనక వున్న ఎండిన రక్తపు మరకలతో వుత్తరీయంలో చుట్టి వున్న గండ్ర గొడ్డలిని నోటితో పట్టుకొచ్చి పోలీసు ఆఫీసర్

ముందుంచుంది. జనంలోని ఎవరో ఒకరు గుడిగంట కొట్టారు. జనం పూజారి వైపు చూస్తు వున్నారు. జనంలోనుండి ఎవరో "అంత కర్మఫలం" అన్నారు. అందరు అతని వైపు ఎవరా అని చూసారు. అతను ఎవరో కాదు రాత్రి 'రాముడు శంభూకుని ఎందుకు చంపినట్టు?' అని ప్రశ్నించిన వ్యక్తే!

"రామచంద్ర ప్రభో ఇంతటి పాపం నేను చేయగలనా" అని అరిచాడు పూజారి జనం ఒక్కసారె అటు చూసారు.

కుక్క బయటికి నడిచింది. జనం దాని వెనకాలె నడుస్తూ వున్నారు. అది నడి వీధిలో నుండి పరుగెత్తి ఓ ఇంటి ముందాగింది.

"ఆ ఇల్లు ఎవరిది" అని అడిగాడు పోలీస్ ఆఫీసర్.

"మల్లన్నయాదవ్‌ది" అన్నాడు గ్రామ కార్యదర్శి.

"పిలవండి" అన్నాడు పోలీసు ఆఫీసర్.

"లేదు బాయికాడికి బోయిండు" అంది ఆయన భార్య

పోలీసు కుక్క మల్లన్న యాదవ్ బావి వైపు నడిచింది. దాని వెనకాల పోలీసులు, వాళ్ళ వెనకాల గుంపులు గుంపులుగా జనం.

000

పోస్టుమార్టం తరువాత శవాన్ని తిరిగి ఊరికి తీసుకొచ్చారు. రాత్రి పొద్దుపోయినంకా బొందపెట్టారు.

తెల్లారి చూస్తె ఎక్కడ పెట్టారు బొంద?

అదే ఇళ్ల స్థలం కోసం కేటాయించిన భూమి మధ్య!

ఆ భూమి ఇప్పుడు బొందలగడ్డ!

సెప్టెంబరు, 2003.

"ఇంకానా–ఇకపై సాగవు"

ఊరంతా చిన్నబోయి వుంది.

పొద్దు బారెడెక్కింది.

బావులన్నీ పూజలు లేని దేవాలయాల్లా వున్నాయి.

దొడ్లలోని పశువులు తలలు పైకెత్తి పసుగడ వైపు చూస్తున్నవి. తల్లులతో వేరైన దూడలు కొడారులలో మేస్తున్నవి. నీళ్ళకోసం కాబోలు ఆవులు అంబా అని అరుస్తున్నవి.

కాలువల్లో నీరు ఇంకిపోవడం వల్ల కప్పలన్నీ కాస్త తేమ వున్న చోట గుమిగూడి అరుస్తున్నాయి.

కాలి చల్లారిన కుంపట్లలో కుక్కలు దగ్గరికి ముడుచుకొని పడుకున్నాయి.

కోసిన పొలాల కొయ్య కాళ్ళలో చిక్కిన వడ్లగింజల్ని, హరిజన స్త్రీలు ఊడ్చుకుంటున్నారు.

ఊరి చివర చింతచెట్టు నీడన కూడిన కూలీ నాలీ జనంతో, రంగన్న మాట్లాడుతున్నాడు. నాలుగవ తరగతి వరకు చదివిన ఆరడుగుల మనిషి ఆయన. తమ బ్రతుకు దెరువు కోసం అప్పు డప్పుడు ప్రభుత్వ అధికారులకు దరఖాస్తులు కూడా వ్రాస్తుంటాడు.

భూమిని నమ్మాలంటాడు.

ప్రతివాడూ కష్టించి పని చేయాలంటాడు.

కష్టానికి తగ్గ ఫలితం చెందాలంటాడు.

అలా జరగడం లేదు కాబట్టే ఐదురోజుల నుండి జరిగే రైతు కూలీల సమ్మె సరియైనది, తప్పనిసరి యయిందంటాడు.

* *

దొరవారి గడి ఎత్తుగా, తెల్లగా వుంది – దానిముందే వేపచెట్టు రాక్షసిలా విశాలంగా విస్తరించి వుంది.

దాని మొదట్లో చుట్టూరా సిమెంటు అరుగు పరుచుకొని వుంది.

ఆ అరుగుపై దొర "చంద్రారెడ్డి" పొరచుట్టను పీలుస్తూ, వది లిన పొగలోకి చూస్తూ ఆలోచిస్తున్నాడు. చుట్టూ కూచున్న రైతులు, భూస్వాములు, దొరవారి ఆలోచనాతీరును ఊహిస్తూ, వారి నోటనుండి ఏమొస్తుందోనని, తమ ఆలోచనల్ని ఆపి దొర వైపు చూస్తున్నారు.

ప్రక్కనే వున్న కరణం–

"సీళ్లా - మేతా లేక పశువులు చచ్చేకాల మొచ్చింది" అంటూ దొర వైపు చూశాడు.

తుప్పున ఉమ్మేసి-

"అయినా, ఈ వెదవలకి ఇంత ధైర్యం ఎక్కడిదాంట" అవి చుట్టను దులుపుతూ, చంద్రారెడ్డి దొర కరణం వైపు చూశారు.

"అదే నేను ఆలోచించేది. మా చిన్న తనంలో ఒక్కపూట చద్దన్నంవేస్తే, దినమంతా పనిచేసేది, ఈ వెధవులు...ఇప్పుడూ... అమ్మో...అమ్మో..."

అంటూ అగ్నికి ఆజ్యం పోస్తున్నాడు కరణం

చంద్రారెడ్డి బుర్రలో సెగలు లేస్తున్నాయి.

కూర్చున్నవారి మనసుల్లో మంటలు లేస్తున్నాయి.

"అసలింతవరకు రావడం ఆలోచించారూ? నేనైతే మొదటి నుండి చెపుతూనే ఉన్నా! రేడియో అంటూ వుంటే ఊళ్లో అది దొరవారి గడీలోనే వుండాలి. దొరవారేమో పంచాయతీ ఆఫీసులో పెట్టించారా! రోజు ఆదేమో" కరణంగారు మాటలు ముగించక ముందే-

"నీ రేడియో లేకుంటే వాళ్ళకు వ్యవహారం తెలియదంటావా పంతులూ! ఆ రంగడు లేడూ వాడు, రోజు ప్రక్కూరికెళ్లి పత్రిక తెచ్చుకుంటాడు. రేడియోలు జనాన్ని చెడగొడ్తున్నాయి.

అదీగాక! రోజుకో మీటింగు పెట్టి ఈ నాయకులు ఇచ్చే ఉపన్యాసాలు, హామీలు ఇవ్వన్నీ ఏమైనా తక్కువా!

"ఇక ఈ జనం గొఱ్ఱెలంటె గొఱ్ఱెలుగదా. ఎటుబడి మనకే వస్తుంది తిప్పలు"

"మనకేం తిప్పలు పంతులు!"

"నాలుగైదు ట్రాక్టర్లుతెస్తే అవ్వే అన్ని పనులు చేస్తయి"

ఇక ఉపన్యాసాలిచ్చిన నాయకులే వచ్చి ఈ వెధవలకు తిండి పెట్టమను!

అయినా "ఉపన్యాసాలకు కడుపునిండితే ఇన్ని కష్టాలు ఎందు కంటా"

వేపచెట్టు ఒక్కసారి ఎండుటాకుల్ని రాల్చింది.

"అయ్యయో! మొన్న రంగడి మాటలు తమరినలేదా! సీలిం గొస్తుందని, మన భూములన్నీ పోతాయని, అంతేకాదు ఇకనుండి మీ దొరతనం అసలే వుండదట!"

"దున్నే వాడిదే భూమట!"

ఇంకా ఏమేమో అనబోయిన కరణంవైపు చూసి "ఆపవయ్యా, ఆపు! ఏడిశారు! వాడూ నీవూ ఈ దొరతనం ఎవరన్నా ఇచ్చిందా! వద్దన్నప్పుడు పోవడానికి"

దొరతనం పోతుందన్న మాట దొరవారి వంట్లో కంపరం పుట్టించింది. కళ్ళల్లో నెత్తురు చిమ్మించింది.

ఇక దొరవారికి వారి మధ్యలో కూర్చోబుద్ధి కాలేదు.

"చూద్దాం! లే! ఇంకా ఎన్ని రోజులు చేస్తారట ఈ సమ్మె!"

"ఈ రోజు తప్పకుండా కాళ్ళబేరానికి రాకమానరు" అంటూ దొరవారు లేచి గదిలోకి నడిచారు.

"అన్నట్లు తమరికో విషయం మనవి చేయాలి — వీళ్ళకు బుద్ధి చెప్పే విధానం నాకు బాగా తెలుసు" అంటూ దొరవారిని అనుసరించాడు కరణం.

* *

అయిదు రోజుల నుండి ఎలోగో పూట గడుపుకొస్తున్న ఆడ

వాళ్ళు ఈ రోజు చేటల్ని జారగిలవేసి, చంటిపిల్లలన్ని కొడ్తున్నారు భర్తల్ని తిడుతున్నారు. ఎవరింట్లో కూడ పొగ రావడంలేదు.

చింతల కింద రంగన్న మాటలు ఎవ్వరూ వినడం లేదు.

"కూలీల సంఘం – వర్ధిల్లాలి"

"రంగన్నకు జై"

అన్నవాళ్ళంతా, ఈ రోజు రంగన్నకు ఎదురుతిరుగుతున్నారు.

అయినా రంగన్నలోని ఓపిక మాత్రం నశించలేదు.

అతనికి తెలుసు. దీనికంతా కారణం "ఆకలి" అని

అంతలోనే కరణంగారి వద్దనుండి కబురొచ్చింది.

కాళుల్లా లేచిపోయారు అందరూ– రంగన్న, మరో నలుగురు తప్ప.

పోయినవారి కోసం దొరవారి గరిసే తెర్చుకుంది. కూలీల గుడిసెల్లో ఆ పూట కూడు ఉడికింది.

రకరకాల ఆలోచనల్తో రాత్రి గడిచింది.

* *

మరునాడు ఊళ్ళోకి పోలీసు వ్యానొచ్చింది.

కళ్ళల్లో దుమ్ము చిమ్ముతున్నా, దాని వెనకాలే పరుగెత్తుతున్నారు బడి పిల్లలు.

వ్యాను గడిముందు ఆగింది.

పోలీసులు కూలీల ఇండ్లు సోదా చేశారు.

వాళ్ళ ఇళ్ళల్లో జొన్నలు చూశారు. ఎస్.ఐ. గారు గరిసెను చూశారు. వగిలిన తాళాల్ని, విరిగిన తలుపుల్ని పరిశీలించారు. క్రిందపడ్డ జొన్నల్ని చేతిలోకి తీసుకున్నారు.

గుడిసెల్లోని జొన్నలు – పోలీసుల చేతుల్లో
గరిసెల్లోని జొన్నలు – యస్.ఐ. గారి చేతుల్లో
రెండిటినీ పోల్చి చూశారు.
మచ్చు కలిసింది.
కూల్లోళ్ళకి ఉచ్చు వచ్చింది.
ఊళ్లో చిచ్చులేచింది.

రాత్రి రంగన్న గరిసెను దోచాడు అతని అనుచరులు గుడిసెల్లోకి జొన్నలు మోశారు.

దొరగారి కుక్కలు మొరిగినవి.
గడిముందు గాడిదలు పరుసెత్తినవి.
ఇంకా...ఎన్నో...ఎన్నో...
సాక్ష్యాలూ......సంతకాలు.

అన్నీ చకాచకా జరిగిపోయినవి. పంచనామా ముగిసింది. రంగన్నను, అతని అనుచరుల్ని పోలీసులు వ్యానులోకి ఎక్కించుకోని పోయారు. వాళ్ళు, వాళ్ళ ఆడవాళ్లు ఏడుస్తూ పెట్టే శాపనార్థాలు, తిట్లూ వినలేక దొరవారు, పంతులుగారు గడిలోకి నడిచారు.

బస్తా బియ్యాన్ని, బండిమీద వేసుకుని, ఖాళీస్థలంలో కట్టెలు నింపుకొని, ఓ మేకపోతుని బండికి కట్టుకొని మస్కూరి, పోలీసు వ్యాను పోయిన తోవను అనుసరించాడు. వెనుక నడుస్తున్న మేక పోతు బెదిరి అరుస్తుంది.

పోలీసులు ఊళ్లోకి వచ్చి, ఇంత మందిని పట్టుకుపోవడానకి కారకులు, కరణం - దొరవారన్న సంగతి, బడిపిల్లలు గ్రహించే

సరికి వాళ్ళ ముఖాలలో ఏవేవో ఆలోచన తరంగాలు కదిలినవి. ఒకరికి వొక ఏమేమో చెప్పుకున్నారు చూపుల్లో ఆవేశం కదలికల్లో ఆందోళన కనిపించింది.

ఈ లోపల బడిగంట మ్రోగింది.

కాని వాళ్లు బడివైపు పోక—

పిడికిళ్లు బిగిస్తూ గడివైపు నడిచారు.

ఎచ్చరిక

బావి దగ్గర నుండి ఎత్తుకొచ్చిన నాగలిని కొట్టంలో దించి తలపాగను సర్దుకుంటూ వస్తున్న పెంటయ్యకు ఏబదేండ్లు. మడత వోసి కట్టిన దొడ్డుధోతి మోకాలును దాటలేదు. రుమాలులో చెక్కిన మ్రాకు చుట్ట పుట్టకొక్కులా కనిపిస్తూ వుంది.

కొట్టందాటి యింటిముందున్న పందిరికింద నిలుచొన్న నర్సిరెడ్డి పటేలు పెంటయ్యనుద్దేశిస్తూ "నీ కొడుకు జీతం వుండను అన్నాడంట, నా బాకీ తీర్చి నీ ఇష్టం ఉన్నతాడికి పొంద్రా" అంటూ తాను కప్పుకున్న దుప్పటిని మలిచి, గోడకు ఆనిచ్చి వుంచిన మంచం పట్టె మీద పెట్టాడు.

"తీర్చుకుంటే తప్పేద్దా పటేల" అంటూ సిక్కి పందిరి మీది పగ్గాన్ని అందుకుని, చుట్టచుట్టి చేతపట్టుకున్నాడు.

"యిది తప్పించుకునే ఎత్తేరా" పెంటయ్య వైపు తిరుగుతూ.

"అట్ల తప్పించుకునే జల్మ కాదు. ఎవరి రుణం ల ఎందుకు పడాలె? దేవుడిచ్చిన రెక్కలున్నయి. తినో తినకో, కడుపు కట్టు కొని అప్పు తీర్చుకుంట" ఎదో బాధ ముక్కుల్లో నుండి బయటికి రాగా కళ్ళల్లో నీళ్ళు తిరిగినవి.

"నీవు తీర్చేంత తీర్పితివి మిగిలింది సీనించి కాదు"

"ఆడు నేను చెప్పంగ యింటలేదాయె! పోతా, పోతా అని ఒక్కటే పాట! యిగ నేను ఎంజెయ్యాలె చెప్పండ్రి"

"యాడికిరా పొయ్యేది! యిక్కడ చేసినా చెయ్యకున్న నడు సుద్ది. కూరుపట్ల బడ్డా, నీడ పట్టుకాసినా దినబత్తెం ఎక్కడబోదు. వుర్కి వుర్కి పాలు తాగిందానికంటే, నిలబడి నీళ్ళు తాగింది మంచిదిర" ఎన్నికల్లో ఓటరుకు, కార్యకర్త తన అభ్యర్థి గూర్చి నచ్చచెప్పినట్టుగ నర్సిరెడ్డి పటేలు తన జీతగాడైన పెంటయ్యకు చెపుతున్నాడు.

మూడు తరాల ముందునుండె పెంటయ్య, వాళ్ళ తాత, తండ్రి నర్సిరెడ్డి పటేలు తాత, తండ్రి దగ్గర వ్యవసాయపు పనులు చేసే వాళ్లు. పెంటయ్యగూడ తన బాల్యంనుండే మొదట పశువుల కాపరిగ వుంటూ తాను ఎదుగుతూ, పొలం పనులన్నీ నేర్చుకున్నాడు. ఆ తర్వాత యిప్పుడు మొత్తం వ్యవసాయాన్నే చేస్తూ, మిగతా తనతోటి వాళ్ళతో పనులు చేయిస్తున్నాడు. పెంటయ్య కొడుకు రాములు చిన్న ప్పటి నుండి తండ్రి, తాతల్లాగే పసుల దగ్గర, ఆ తర్వాత పొలం

పనులు చేస్తూ వస్తూ ఒక్కసారే యికనేను ఈ పనులు చేయను అన్నాడు అంతే యిక పటేలుకు పట్టరానికోపం వచ్చినా, దాన్ని తమాయించుకొని తన అప్పు చెల్లించమంటున్నాడు. అయినా తాత నాడు, తండ్రినాడు లేని ఈ ధైర్యం, యింతటి ఆలోచన వీడికెట్ల వొచ్చిందా అని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు.

"అదిగాదురా! మీ తాత, తండ్రీ దేశాలమీద పోయి బతికిండ్రా? చెప్పెంరా? సప్పుడు చెయ్యవ్?"

"నేనేమి సెప్పను పటేల. మా తాత సెప్పితే మా అయ్య యిన్నడు. మా అయ్య సెప్పితే నేవిన్న. ఈనాటి వరకు మీకాళ్ళ దగ్గరే పడున్న"

"అట్టేనె మరి వానికిగూడ జెర సెప్పర"

"సెప్పి సెప్పె ప్రాణం ముక్కులకొచ్చె, ఏమన్నంటే కయ్యేన లేస్తుండె"

"సరే మీ ఇష్టం అప్పు సెల్లగట్టి పొమ్మను" అంటూ పటేలు యింట్లోకి విసురుగ పెళ్ళాడు.

పెంటయ్య అక్కడి నుండి కదిలి తన గూడెం పోతున్నాడు. మువ్వల చప్పుడుతో కచ్చడం ఎదురొచ్చి ఆగింది. కచ్చడంలో నుండి తొంగిచూస్తూ "ఏంర పెంట బాగున్నావా?" అంటూ అడిగాడు. పట్నంలో చదువుతున్న పటేలు కొడుకు శీన్‌రెడ్డి;

"అ-అ బాగానేవున్న" ఎంతో తృప్తిగ ఏదో పొందిన వాడిలా అన్నాడు పెంటయ్య. కచ్చడం కదిలింది.

తన యింటి వైపు నడుస్తున్న పెంటయ్య తలనిండా ఆలోచనలే. పోరడు ఆనాడు చెపితే వినడాయే—

మనస్సు ఒక్కసారే యిరవై ఏండ్ల ఎనకకుపోయింది. అప్పుడు తాను బలంగా బండెద్దులాగ వుండేవాడు. ఆ రోజు వటేలు ఈలాగే మాట్లాడిండు.

తన కొడుకును బడికి పంపిద్దామనుకుంటే "ఎందుకురా చదివి ఏమెలగబెడతడు? అరె ఈ భూమి, ఈ యవసాయం ఎవరికిర, చేసుకొని మంచిగ బతక్క" అన్నాడు.

పెంటయ్య దొర కళ్ళలోకి చూశాడు. అది గ్రహించిన దొర "నీవు నాకల్ల ఎందుకు చూస్తున్నావో అర్థమైందిర! నా కొడుకుని వద్దంటున్నావు. మరి నీ కొడుకును బడికెందుకు పంపుతున్నావని గదా? వానికి వానితాత సంపాదించింది వుంది. కాబట్టి సదువుతాడు. వద్దనుకున్ననాడు వచ్చి ఇంట్లొ కుకోని తింటడు. యింకా కావాలనుకుంటే ఆయాల్ల రేపు ఓటి వుంది, అందర్కి పనికొచ్చేది, అదే రాజకీయాలు. మరి నీ కొడుకు? మీకు రెక్కాడితేనే గదరా డొక్కాడేది."

పెంటయ్యకు తన పరిస్థితి ఏమిటో అర్థం అయ్యింది. ఆ రోజు అన్నం తినేటప్పుడు భార్యతో చెప్పాడు. ఆమె ఏం మాట్లాడలేదు. ఆమె తొడమీద అప్పటి ఆరేండ్ల రాములు నిద్రపోతున్నాడు వాని చేతిలో కాల్చిన చింతపాలకాయ అలాగే వున్నది. పెంటయ్య చిప్పలోకి గంజివొంచి, ఓ పచ్చిమిరపకాయ అందించింది.

"అయ్యాల్ల అదన్న పిలగాన్ని తప్పక బడికి తోల్తాఅంటే పంపుదునో ఏమో! అప్పటినుంచి సదువుకుంటే యిప్పుడు పెద్ద అమీన్‌సాబో, సదువు పంతులో అయ్యేటోడే"

భోజనం ముగించుకొని, పళ్ళల్లో పుల్లను గుచుకుంటూ పందిట్లొ

అటు, ఇటు తిరుగుతు వీడికి ఈ బుద్ధి ఎలా పుట్టిందా అని ఆలోచిస్తున్నాడు నర్సిరెడ్డి పటేలు. తన ఏబదేండ్ల కాలంలో ఈలాంటి పరిస్థితిని ఎన్నడు చూడలేదు. మూతికి ముండ్ల గోరు కట్టినదూడ, సంకలో పచ్చిగడ్డి మోపుతో రాములు కొట్టుకొచ్చిన బర్రెను చూడగానే తోకాడిస్తూ పరిగెత్తి తన తల్లి పొదుగు దగ్గర మూతి పెట్టింది. మూతికున్న ముళ్ళు గుచ్చుకోగానే దూడను కొమ్ములతో నెట్టేసి గుంజదగ్గరికి వెళ్ళి నిలుచుంది. మోపును బర్రెగాడిలో విప్పేసి దోతికొంగులో కుక్కుకొని తెచ్చిన లేతగడ్డిపోసల్ని దూడముందేసి దాని మూతికున్న ముల్లబుట్టిని విప్పాడు. అది తోకాడిస్తూ గడ్డిపరకల్ని మేస్తూవుంది. దాన్నే దువ్వుతున్న రాములు కళ్ళలో కొత్త మెరుపు, మనస్సులో కొత్త ఆలోచనలు.

యింతకు ముందు బర్రె, దూడను ఎందుకు తన్నింది? దాన్ని పాలు ఎందుకు తాగనీయలేదు? దూడ మూతికి ముల్లగోరు వుంది. ముల్లగోరు ఎవరు కట్టారు? పటేలు.

దూడకు ముల్లగోరు! మా నెత్తిన అప్పుల బరువా!

తప్పించుకుపోయే కోడిపిల్లను గద్ద పొంచిచూసినట్టు రాములునే చూస్తున్న పటేలు "ఏంర జీతం వుండనన్నవట!"

కొట్టంలో నుండి బయటకొస్తున్న రాములు చప్పుడు చెయ్యలేదు.

"నిన్నే, సప్పుడు సెయ్యవ్! పోతేపో. సంచిల దుగ్గాని సల్ల గుంటే సవాలక్షమంది. కాని అప్పుంది సూసినావు! అది సెల్లగట్టి నీవు, నీ అయ్య యిద్దరూ పొండ్రి. అక్కడ అదే ఆ దుబాయిల ఆ మియ్యగాడు కూకోబెట్టి, కట్టలకు కట్టలే ఖజాన పంచి పెడతడు".

రాములు చప్పుడు చెయ్యలేదు. దోతికి అంటుకున్న గడ్డిపోసల్ని ఏరేసుకుంటూ నిలుచున్నాడు. పటేలుతో ఎన్నడు మాట్లాడలేదు రాములు. ఏమైన ఉంటే తన తండ్రికే చెపుతూవుంటాడు.

రాములుకు ఇరవై సంవత్సరాలు దాటినై. సన్నగ, నల్లగ వుంటాడు. పటేలు దోతి కట్టుకుంటే కొంచెం పైకి, తండ్రి దోతి కట్టుకుంటే కొంచెం క్రిందికి అతనికట్టు. తండ్రిలా తలపాగకట్టక పటేలు కొడుకులా క్రాప్ చేయించుకున్నాడు. ఈ మధ్యనే జేబులో ఓ పాత పెన్ను పెట్టుకున్నాడు. ఆ వూరి చదువు పంతులు యింట్లో ఎండుకట్టె షల్లల మోపును ఏస్తు, రాత్రిపూటల్లా అమ్మ—ఆవు, ఒకటి, రెండు. రెండింటిలో ఒకటి తీస్తే ఒకటి అంటున్నాడట!

అప్పుడే బజాన ఆనపకాయతో వచ్చిన పెంటయ్య దగ్గరనుండి దాన్ని తీసుకొని "అరె నీవు పోయి ఆ సాదాని పంతులును తీసుక రాపో ఎనకటి కాగితాలు అల్లకుతప్ప 'యింకొకరికి పల్కవు" అంటూ తాను యింట్లోకి, పెంటయ్య వీధిలోకి నడిచారు.

కొంత సేపయ్యాక పటేలు కాగితాలతోను, పెంటయ్య సాతాని పంతులుతోను తిరిగొచ్చారు.

"రండి పంతులు రండి" అంటూ పిల్చి, పీటవేసి కూర్చోబెట్టి కాగితాలను ముందేశాడు.

"అంతా క్షేమమేగద, ఏమిటి సంగతి పత్రాలు మీ వాడికి అర్థం కావులెండి, వాళ్ళవి ఇంగ్లీసు చదువులుగదా"

"అందుకే మిమ్ములను పిల్సింది— కాస్త సూడండి పంతులు! వీళ్లు లెక్కకు తొందర పెడుతుండ్రు"

"పంద్రపెంటా! ఎందుకు అంత తొందర! లెక్కదగ్గర తొందర

పడొద్దు బిడ్డా!" అంటూ నక్యాన్ని పిలుస్తూ, రాములు వైపు చూస్తు! "ఏంరా వీడు నీ కొడుకా!" ముక్కు తుడుచుకుంటూ అన్నాడు.

అవునన్నట్లు తలవూపాడు పెంటయ్య

పంతులు కాగితాల మడతను విప్పుతున్నాడు. మొదటి రంగు మారి, రాసినరంగు వెలిసి, కదిలిస్తే చినిగేటట్టుందా కాగితం. అది పెంటయ్య తాత, పటేలు తాతగార్కి, తన తండ్రి పెండ్లికి అప్పు తీసుకున్నప్పుడు రాయించిన పత్రం. దాని వయస్సు పెంటయ్య కంటే ఐదేళ్ళెక్కువ. దాన్ని పటేలుకు, పెంటయ్యకు చూపిస్తూ–

"చూసింద్రా అప్పటి కాగితం, అప్పటి సిరా, అంటే అప్పుడు ఈ ఇంకు ఎక్కడిది. ఈ వూల్లల్లో కాసిన్ని బియ్యాన్ని నల్లగ మాడ్చి, పొడిచేసి, నీళ్ళలో కలిపి రాసేది" అంటూ పక్కకు పెట్టాడు.

మరో కాగితం దానికంటే తక్కువ వయస్సుది. అదీ రంగు మారిపోయింది.

యిది పెంటయ్య తండ్రి, పెంటయ్య పెండ్లప్పుడు పటేలు తండ్రి దగ్గర అప్పుతీసుకున్నప్పటి కాగితం. దానిమీద పెంటయ్య వేలి ముద్ర కూడ వుంది.

ఇక మూడవ కాగితం, యిది మాత్రం ఐదేళ్ళకిందటి దిదే! అది పెంటయ్య పెద్దబిడ్డ పెండ్లికి అప్పు తీసుకున్నప్పటిది. అన్నిటిని పూర్తిగ చదివి యినిపించాడు సాతాని పంతులు. ఆ కాగితాలు పెండ్లిలప్పుడు రాసిచ్చినవె అయినా, వాటి వెనకాల చావుకు, నోముకు, పుట్టకలకు, పురుల్లకు తీసుకున్న చిల్లర అప్పులుగూడ

రాసివున్నవి.

అన్నివిన్న పెంటయ్య "మొత్తం ఎంత బాకంటరు?" అతని శరీరంలో ఏదో కంపరం వొచ్చింది. గొంతులో మార్పువొచ్చింది

"చెయ్యి పంతులు, మిత్తి, అసలు ఎంతో లెక్కచెయ్యండ్రి"

పంతులు కాగితాలను మరోసారిచూసి, ఓ కాగితాన్ని తీసి, "ఈ కాగితంలో అప్పు రూ॥ ఇరవైఐదు హాలి, మిత్తి రెండు కుచ్చాలు నెలకు" అంటూ అరవైఏండ్ల నుండి లెక్క కట్టాడు.

"యిది రెండవ కాగితం తీసుకున్న రూపాయలు ఏభై, వాటి మిత్తి పదింటికి పావలా చొప్పున", అంటూ ముప్పై ఏండ్ల నుండి లెక్కకట్టాడు.

"ఈ కాగితం 1977 లోఐది. అప్పు రెండొందలు. మిత్తి నూటికి నెలకు మూడు రూపాయలు", అంటూ మొత్తం లెక్కచేశాడు.

యిగ అన్నీ గుండు గుత్త సేసి సెప్పండ్రీ పంతులు" పటేలు

పంతులు ఒక్కసారి మళ్ళీ నశ్యం పీల్చాడు. పటేలు చుట్ట ముట్టించాడు. పంతులు అన్నికలిపి కూడి, కనుబొమ్మలు ముడేసి, కాగితాన్నిచూసి, పటేలునుచూసి, పెంటయ్య వైపు మళ్ళి "రెండు వందలు తక్కువ, రెండువేల రూపాయలు(రా" అంటూ కాగితాలను ఒకదానిపై ఒకటిపెట్టి వాటిపై పెన్నుంచాడు. పెంటయ్య నోరు తెరిచాడు. రాములు రెప్పవాల్చకుంట కాగితాలవైపు చూస్తున్నాడు. రాములు మదిలో రకరకాల భావాలు కదులుతున్నయ్! కాగితాలు ఇన్నేండ్లు ఎందుకున్నట్టు! ఈ యింటిమీద అనకురవలేదా? ఈ యిల్లు ఎప్పుడు కాలిపోలేదా? పుట్టపెరిగినట్టు పెరిగిన ఈ అప్పును ఎంసక్క యిన్నాల్లు దాసిపెట్టింది. సరే చేసిన అప్పు తీర్చుతం.

మరి మేం చేసిన కష్టం ఎటుపోయినట్టు? పట ఇచ్చే మడిగింపలను అప్పుకిందనే మల్లేసి ఎవ్వుడు తీసుకోలేదని అయ్య సెప్పిందే! మరి బాకీ ఏం తగ్గలేదూ?

అయ్య పెండ్లప్పుడు అమ్మమ్మోల్లు యిచ్చిన ఆవుకట్టి, కోడెనుపెట్టి, పూటకు సర్వేడు పాలిస్తుంటే, "సీకు ఆవెందుకురా! మాకు అమ్మెయ్యి" అని తీసుకున్నడట మరి! దాని బాపతు రూపాయలు ఎటు పోయినట్టు?

నేను యిత్తు పాలకు మేకను సాదితే, నా పాలకు ఒక మేక పోతు పిల్లొస్తే, ఆయాకు, ఈయాకు దానికి మేపి ఏడాదిన్నర సాదితే, దాన్నీ కోసుకునె. దాని పైసలు అప్పుల తగ్గించలేదా?

యిట్ల అన్నిటిని లెక్కకడితే యింకా అప్పు ఎక్కడుంటది? అనుకొని ఓ శ్వాస వదలి మళ్ళీ పీల్చి కాస్త ధైర్యం తెచ్చుకొని "పంతులుగారు? మేము తీసుకున్న అప్పునే లెక్క సేసింద్రు, మరి మేం తీర్చిన రకం గురించి ఏం చెప్పరు?"

"చూడుర కాగితంమీద వున్నది చదివి మీరు విన్నాక లెక్క చేసి చెప్పాను, నేను నా స్వతంగ చెప్పలేదుర" మరొకసారి నశ్యాన్ని పీల్చాడు.

"కాదు పంతులు! మేము మల్లేసుకున్న మడిగానం ఎటుపోయి నట్టు? ఆవునమ్మినయి, మేకిపోతును అమ్మినయి, మా తాతచేసిన కష్టం, మయ్యచేసిన కష్టం, నేనుచేసిన కష్టం, యిప్పటికి మూడు తరాల రెక్కల కష్టం అంతా ఎటుపోయినట్టు? జెర సూడుండ్రి పంతులు! ఏమన్న వాజాత్ పెట్టిందెమొ"

పంతులు మళ్ళీ కాగితాల వెనుక చూశాడు. కొంత ధాన్యం

ఇచ్చినట్టు, వాళ్ళు మళ్ళీ తీసుకున్నట్టు రాసివుంది. అదేచెప్పాడు.

"గల్లమల్లేసినా ఏ షురుడుకో, ఏ పండక్కో, మళ్ళా తీసుకుంటనే వుండిరి. వొజాల్‌దాకా వచ్చినాదీ?" అవు మా దొడ్లెనే ఖేసే ఖూ కోదెకే కట్టె, దాన్ని అలాగ సాదితిర?

తన తండ్రి ఇస్తారి చెప్పిన మాటలు గుర్తొచ్చినవి, పెంటయ్యకు ఈ పటేలు తండ్రి పెద్ద పటేలు, పెండ్లప్పుడు రెండు దున్నలు, ఒక బఱ్ఱె వున్న సంసారం. తనకు గుర్తుతెలిసే వరకే రెండుదొడ్ల పసులు అయి యిప్పుడు మూడుదొడ్ల పసులు, ఇరువై ఎకరాల తరి, ఏబై ఎకరాల చెలకాయె. తాను ముల్లుగర్ర పట్టినాకనె రెండు కొత్త బావులను తవ్వించి కరెంటు పెట్టించె. కరంటు రాక ముందు మోటకొట్టి, కొట్టి నిద్ర అన్నమాట ఎరగమైతిమి.

తండ్రి, తల్లి, తాను, తన భార్యా పిల్లలు అందరూ రాత్రిం పగలు కష్టించి పనిచేసి గంతవున్న ఆస్తిని యింతసేస్తే, యీ నాటికి తన తండ్రి పెండ్లిబాకీ తీరదాయె! అల్లకు ఆస్తి పెరిగితే మాకు అప్పు పెరుగుద్దా? అని నాలుగుసార్లు అనుకున్నా, ఈ మాట ఒక్కసారే బయటికొచ్చింది. "అల్లకు ఆస్తి పెరిగితే మాకు అప్పు పెరుగుద్దా? నేను, రేపు నాకు పుట్టబోయే పిల్లలు, కష్టం చేసిన ఈ అప్పు పెరుగుతూనే వుంటది" అన్నాడు రాములు నేలనుచూస్తూ పటేలుకు, పంతులుకు, వినబడేటట్టే!

అదివిన్న పటేలుకు ఒక్కసారె ఎదరొమ్మున చెయ్యేసి కదిపి నట్టనిపించింది.

"అయితే రెక్కల కష్టం వల్లనే మా ఆస్తి పెరిగిందంటరు" మరి కాకపోతే అన్నట్టు చూశాడు రాములు.

వానికెరుక లేదులే పటేల, అన్నట్టు చూశాడు పెంటయ్య.

"సూస్తున్నవా పంతులు! యీల్ల తమాషా"

"ఏంరా పిల్లగ ఏదైనా పార్టీల జేరినావుర?"

"పూటకు లేనోల్లకు మాకు పార్టీలెందుకు పంతులు" పెంటయ్య

"పార్టీ లేదు_ గిర్టీ లేదు. పీని బిడ్డ మొగుడు దుబాయ్‌కి పోయిండు. యింతో అంతో సంపాయించుకొచ్చిండు, గోసిపోయి పైంటొచ్చింది. సేతికి గడియారం, సంకల రేడియో, అన్ని సూసి ఈడు గోసి సదురుకుంటుండు. దుబ్బను సరిగ దున్ననాయన దుబాయ్‌కి పోతాడట!"

"పోతే పోయె! మనమేమన్న సాదిపెట్టినమా? బాకీ కట్టిపోతే సరి"_ పంతులు.

"ఆదేంమాట పంతులు! మనం సాదందే బతికింద్రా! పంటైనా, పాడి అయినా వాళ్ళు తినంకనే గదా మనిల్లు చేరేది!"

"మరింకేంది! బాకీ తీర్చిపో కాని అక్కడ మనదేశంలో లాగ కాదురా! యిక్కడ యిష్టమున్నది మాట్లాడొచ్చు. యిష్టమున్న చోటికి వెళ్ళి బ్రతకొచ్చు యిష్టమున్న మతం పట్టొచ్చు అక్కడ అంతా తుర్కోల్లేనట" పంతులు.

"ఏ మతమైతే మాకేంది? కష్టం సేస్తేనే కదా కడుపు నిండేది?"

"అంటే యిక్కడ ఆకలితో చస్తున్నాంర!"

"నోటితో సెప్పాలన పంతులు" రాములు.

"సూసింద్రా పంతులు! యిగ మీరే సెప్పుండ్రి న్యాయం!"

"సెప్పేది ఏంది ఆకలటుంచి పెరిగిన అప్పుకనిపిస్త లేదా?"

కొంతసేపు అందరి మధ్య నిశ్శబ్దం.

ఇంట్లోకి తొంగిచూసి "అరె సీన్‌రెడ్డి దొడ్డికాడికి పోయి మన ముసలి పయ్యెద్దును చెలకకు కొట్టుక పోక, నడవదని వదిలిపెట్టి పోయిండ్రట. జెరన్ని నీళ్ళ తాపి, యిన్ని గడ్డిపోసలేసి రాపో" జీతగాళ్ళకు చెప్పలేక తన కొడుకుతో అన్నాడు.

"దాన్నమ్మక యింకెన్నాళ్లు వుంచుతరె" అంటూ చేతిలో పుస్తకంతో వచ్చి, పుస్తకాన్ని మంచంమీద పడేసి దొడ్డివైపు నడిచాడు.

"శామ రాము! నీకేమెరకరా నాయనా! అది ఎంత కష్టం చేసింది!" అంటూ పంతులువైపు మళ్ళి, "ఆ ఎద్దును ఏడేండ్లకింద తొమ్మిదొందలకు కొన్న. పొలాలన్ని దున్నడమే కాకుండా బడిం లాగింది. బంతి తొక్కింది. దానికష్టం వల్ల ఎంతో కల్సొచ్చిదంటే నమ్మ? అందుకే సచ్చిందాక సాది అపెంక బొందపెడతాం, దాన్నిమాత్రం కోతకమ్మను".

"అంతేమరి" పంతులు.

పటేలు మాటలు రాములు తలలోని ఆలోచనలకు కొత్త రూప మిచ్చినవి, పెంటయ్యగూడ ఆలోచనలో పడ్డాడు.

"అయ్య చెపితే యినవు. మన బతుకులు గొడ్డుకన్నా అద్వా న్నం అన్న సంగతి తెల్సుకున్నవా! తొమ్మిదొందలు పెట్టి ఏడేండ్ల కింద కొన్న ఎద్దు ఎంతో కష్టం సేసింది. పంతులువైపు మళ్ళి పంతులుగారు! మీరు గూడ నాయం సెప్పండి! ఎద్దు కష్టం వల్ల ఎంతో కలిసొచ్చింది! కాబట్టి దాన్ని సచ్చేవరకు సాదాలి. మూడుతరాల నుండి మనుషులు కష్టం సేస్తానే వుంటేనేమో అసా మికి కలిసిరాలేదు. మాకు అప్పు పెరుగుతూనేవుంది. రే పొద్దు"

నచ్చినోడు గూడ మల్లి! అప్పెసెయ్యాలే. అంచే ఎద్దుకంచే ఈనమైన బతకన్న మాట మాది"

పంతులు ఆలోచనలో పడ్డాడు.

పెంటయ్య చీకటి బ్రతుకులో ఈ రోజు ప్రొద్దుపొడిచి నట్లయింది. అంతేకాదు తన కొడుకు రాములే ఓ సూర్యుడిలా కనిపించాడు తన కళ్ళకు! ఒక్కసారే శక్తినంతా కూడదీసుకుని-

"మా లెక్క సరిగ తేలిందా సరేసరి"-

"అప్పటి వరకూ పనిలోకి రానేరాం!" అంటూ రాములు, పెంటయ్య అక్కడి నుండి వెళ్ళిపోయారు.

భూకంపమొచ్చి తన యిల్లు, తన భూములు, తన పశువులు అన్నీ అందులో కొట్టుకపోయినట్టు అనిపించిన పటేలుకు, నోట మాట రాక వాళ్ళు పోయినవైపే చూస్తూ బొమ్మలా నిలుచున్నాడు.

గత్తర

''ఊరును తమరేకాపాడాలి పంతులుగారు'' అంటూ రెండుచేతులు జోడిస్తూ అన్న ముసలి పాపన్నను అనుసరించారు ఘడిముందు గుమి గూడిన జనం. అప్పుడే లోపలినుండి వస్తున్న కరణంగారితో -

"అవును దొరా! నిన్న ముగ్గురు, రాత్రి ఐదుగురు. పది మంది దాకా సుడి బడిన్నారింకా'' -యింకొకరు.

''అసలు సంగతేమిట్రా''— తనకేమి తెలియనట్లు అడిగాడు గ్రామ కరణం రంగారావు.

ఎత్తైన విగ్రహం. నుత్తెక్కిన కళ్ళు నల్పును కోల్పోతున్న తల వెంట్రుకలు నలుబై దాటినవని సాక్ష్యం.

"తమరికి తెలియందేముంది, పంతులుగారూ. ఊర్కి గత్తర రొచ్చింది. ఈ గండాన్ని తమరే తప్పియ్యాలి."

"గత్తర! అదెట్లొచ్చె మనూర్కి"— చూపుల్లో తెచ్చిపెట్టుకున్న ఆత్రుత. మాటల్లో అదోరకమైన అమాయకపు శబ్దం,

"ఎట్లొచ్చిందేముంది దొర. మొన్న లచ్చిగాడు పట్నం నుంచొచ్చాడు. వచ్చీరాడంతోనే కక్కుడు మొదలైంది. తెల్లారేవరకు వాడు, మల్ల పొద్దుగూకే వరకు అని పెండ్లాం - యిద్దర్నీ గద్ద తన్నుక పోయినట్టే..."

"మరి నా దగ్గరికొచ్చారేమిరా? సర్పంచ్ దగ్గరి కెళ్ళండి."— కరణంగారి ముఖంలో ఏవో ఎత్తిపొడుపు ముద్రలు కనిపించాయి.

"సర్పంచు డాక్టరిని తీసుకొస్తందుకు సమితికి పోయిండట. ఊర్లో లేడు."

కరణంగారి పెదవుల మధ్య చిరునవ్వు నల్గింది. అతని గుండెలో గూడు కట్టుకున్న విషం కళ్ళలోకి ప్రాకింది. దాన్ని దాయడానికి కాబోలు కళ్ళనొక్కసారి మూసి తెరిచాడు. వీళ్ళందరు గ్రామ పంచాయతీ ఎన్నికలలో తన మాట వినందికూడా గుర్తొచ్చింది.

"మనుష్యులు చచ్చాక డాక్టర్లెందుకురా? అయినా. డాక్టర్లు గత్తరను కట్టినట్లు ఏ పూర్వనైనా విన్నారా?''

''లేద్దొరా—లేదు'' సగానికి పైగా.

''ఎక్కడయిన లేదు'' కొన్ని ముసలిగొంతులు కలసికట్టుగా సాక్ష్యమిచ్చాయి.

''అయినా మన తాత తండ్రులు ఏ డాక్టరిచేత చేయించారు. యివన్నీ నడమంత్రపు చేతలు-'' అన్నాడు కరణం గారి నమ్మిన బంటు.

''గత్తరకు డాక్టరేమి చేస్తాడు. కడితే, మంత్రగాళ్లు కట్టాలిగాని''- పెద్దవాళ్ళ సలహా.

అంతవరకు ధోతి అంచును పరిశీలిస్తూ వింటున్న కరణం గారు- ''అద్గది. మంత్రగాళ్లు కట్టవలసిందే.''

గ్రామ తగాదాలలో తనను ఎదరించి, తన పశువులు చస్తున్నా పట్టించుకోని మంత్రాల మారయ్య మనసులో మెదిలాడు.

''మరి, మన మారయ్య నడగలేక పోయారా!''

''ఆడా। అనికేమి తెలియదన్నాడు పంతులుగారు.''

''తెలియదు! ఎందుకు తెలియదట? ఆ సంగతేదో నేను చూస్త గద.''

మస్కూరి వైపు చూస్తూ-''అరే! నీవె పోయి వాన్ని పట్టా - పంతులు తొందరగా రమ్మంటున్నారని చెప్పు.''

గుంపులో గుసగుసలు.

''అవును. వానిపనే-''

''పుల్ల బెట్టిండు. మెల్లగ గూసుండు.''

''లేకుంటే యిట్లైన్నడన్నా జర్గిందా ?''

నుదుట విభూతి, చేతిలో వెండి అంచులు వేసిన గండ్రగొడ్డలి, భుజాన నల్లగొంగళి. ముంజేతులకు వెండి కడియాలు, చెవులకు బంగారు పోగులు, బుజ్జి మీసాలు, తట్టంత తలపాగాతో గుంపును దాటి కరణం గారి ఎదుటికొచ్చి-

''దండాలు పంతులుగారు'' గొడ్డలితోనే చేతులు జోడించి దండం పెట్టాడు.

''దండం దండం.'' అంటూ నిలవెల్లచూశాడు మారయ్యను.

''మారయ్యగారు....''

''అయ్యా! అయ్యా! దొరలు దొరలు ఎందుకు అంతా నిష్ఠూరం.

''నిష్ఠూరం ఏముందిందులో, నిజం అడగడానికే పిలిపించాం.''

''అడగండయ్యా......''

''నీ అంతటి మంత్రగాళ్లుండగా వూరంతా పీనుగుల పెంటైపోతుం దేందని...''

''దానికి నేనేం చేయను దొరా...''

''నీవు చెయ్యకపోతే మరెవ్వరు చేస్తారేమి! కావలసిన కార్యాలుచేసి ముందు గత్తరను కట్టు.''

''నాకేమి తెలియదు దొరా. ఏదో పసుల కంటే...''

''పసులకంటే-మనుషులకంటవు : మనుషులకంటే పసులకంటవు. అసలు నీ సంగతేమిటాంట.''

''యింటున్నావా? నీ యిష్టం. వాళ్ళను శాంతపరచాలంటే నీవీ గ త్తరను కట్టాలి. కావలసినంత ఖర్చు తీసుకొని అమ్మవారి పండుగ చేయించు, బలులు యిప్పించు. లేదా నీవే బలైపోతావు. నీ యిష్టం. చూస్తు నిల్చుంటే పనికాదు. చేస్తువుంటే అవుద్ది.''

''అరే మస్కూరి! వూళ్ళోని కుల పెద్దలందర్కీ చెప్పు, రాత్రికి అమ్మోరి పండుగని,''

మారయ్య మాట్లాడలేదు.

''పండగైతే కానీ...''అంటూ కరణంగారు ఘనిలోకి పోయాడు.

అమ్మవారి పండగ జోరుగా జరుగుతోంది. నడివూళ్ళో వున్న అమ్మవారి గుడిముందు పందిళ్ళువేసి తోరణాలు కట్టారు. డప్పుల చప్పుళ్ళు మారుమ్రోగుతున్నాయి. కులాల వారిగా కూర్చున్నారందరు త్రాగడం తెలిసిన ప్రతివాడు బాగా త్రాగున్నాడు.

పందిరి క్రింద పసుపు, పిండి, బొగ్గు పొడితో వేసిన పటాలమీద (ముగ్గుల్లాంటివి) అన్నంవండి కుంభం పోశారు. ప్రక్కనే కల్లుకుండలు పొంగుతున్నాయి.

మంత్రాల మారయ్య మూగల నిక్కరు తొడక్కొని, చేతిలో నిమ్మకాయలను గ్రుచ్చివుంచిన నిలువు కత్తి పట్టుకొని అమ్మోరి దండకం చదువుతోన్నాడు. ఉన్నట్టుండి డప్పుల చప్పుడు ఎక్కువైంది. మైశాచ్చి పొగ గప్పున లేచింది. పోతును నరికారు. మేకలను, గొర్రెలను, కోడి పుంజులను ఒక్కొక్క వ్రేటున నరుకుతోన్నారు. మరికొందరు తల లను ఇరపోసుకొని, వేపకొమ్మలను పట్టుకొని ''హుస్...హుస్...'' అంటూ సిగం వూగుతున్నారు.

రాత్రంతా పండగ పేరుమీద జరగవలసినవన్నీ జరిగాయి తాగడం, తినడం, తందనాలాడడం.

తెల్లవారింది.

పొరచుట్టను పీలుస్తూ గడి ఎదుటకొస్తున్న కరణంగారి కెదురుగా కొందరు పెద్దలెల్ల గా-

"సర్పంచ్ గారింకా రాలేదా ?"

"లేదండీ..."

"ఎందుకొస్తాడు. వూరు ఏమైపోతే ఆయనకేం ?"

"ప్రజల బాగొగుల చూడదానికి గదండీ ఆయన్ని ఎన్నుకుందీ..." అన్నాడొక యువకుడు.

"సమితాఫీసు సల్లగుంటే చాలు. వాళ్ళకి ఊరు, ఊర్లోని వాళ్ళ సంగతెందుకు..."

"అయ్యన్న డాక్టరిని తీసుకురావటానికని వెళ్ళి యింకా రాలేదేమి ?"

"ఆయన వస్తడు - డాక్టరును తీసుకొస్తడు, మారయ్యను పిలు..."

"ఆడు మంత్రాలు చదువుతునే వున్నడు. ఒక్కొక్కరు చస్తూనే వున్నారు."

"ఇక వాడిచేత కాదు. వేరే మంత్రగాన్ని పొరుగూరి నుండైన పిలిపించాలి."

''తొందర పడకండి.'' అక్కడికే వస్తున్న మారయ్యా నుద్దేశిస్తూ-

''ఏం మారయ్యా ఎక్కువైందట-''

''నేనేమి చెయ్యను దొర, చెయ్యవలసిన పనులన్నీ చేశాను.''

వేరేవాడెవ్వడో ఎగనూకినట్లుంది.

''ఆ యింకెవ్వడున్నాడు ఎగనూకడానికి.''

''ఏ-యిదంత యీడి పనే''-మందిలో నుండి ఒకడు.

''నా కొడుకు చచ్చాడు''-ఓ తండ్రి.

''నా అయ్య చచ్చాడు''-ఓ కొడుకు.

''నా భర్త-'' ఓ భార్య.

''వింటున్నావా మారయ్యా-యిందరు చస్తుంటే చూస్తు కూర్చు న్నావేం.

ఐదొందలు పెట్టి పండగ చేయించావు. అయినా గత్తర నాపలేక పోయావు. నీ యిష్టం, వీళ్ళంత కోపంలో వున్నారు. ఏం జవాబు చెప్పు తావో చెప్పుకో.

మారయ్య నోటినుండి మాట రావడంలేదు.

''వాడేమి చెప్పుతాడండీ, బొక్కలిరగ తంతేగాని చెప్పడు.''

''వూర్కె, పండ్లూడగొడితే పోద్దసలు.''

''చెప్పరసె చెప్పు. గత్తర కడతానంటవా, లేదా?''

—అంటూ ఓ వ్యక్తి అతన్ని రెక్కపట్టుకొని ఊపాడు.

''తన్ను తన్నుర. సంగీతానికి సింతాకాయలు రాల్తాయా? దెబ్బ పెడితేగాని-''అంటు మరొకడు లేశాడు.

సమయాన్ని గమనించిన కర్ణంగారి కనుబొమ్మలు సైగ చేశాయి. చెంప ఛెల్లుమంది.

వీపున గుద్దాడొకడు.
డొక్కలో తన్నాడింకొకడు.
"అమ్మో" అంటూ నేల కొరిగాడు మారయ్య.
తల రక్తం చిమ్మింది.
గుండె ప్రాణం వదిలింది.

యింతకు ముందే నరికి పడివున్న బలి జీవులలో మారయ్య ఒకడైనాడు.

కరణం పగ తీరింది. కాలి చల్లారిన పొగచుట్టను నేల కొట్టి అందర్ని పిలిచి-

"ఎంతపని చేశార్రా, పోలీసుల కెరుకైతే యిప్పుడేం కావాలి ?"

అందరూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. కళ్ళలో భయం కడుపులో బుగులు. త్రాగిన కైపు దిగింది. చమటపట్టి కాళ్లు చేతులు వణక సాగాయి.

కరణం మరొక చుట్టను వెలిగించి -

"భయపడకండి, నేను చెప్పినట్లు చేయండి. వెంటనే వీన్ని పూడ్చేసి, వీడుకూడా గత్తరలోనే చచ్చాడని చెప్పండి. విషయం బయటకు పొక్కిందో మీరందరూ బోనెక్కాల్సిందే. అంతేకాదు జైలు పాలవుతారు."

అందరూ సరేనన్నారు. కట్టు కట్టేశారు. కట్టు తప్పితే కాలం కూడుద్దన్నారు.

మారయ్యను పూడ్చడం ముగిసింది. గంట గడిచింది.

గుడి దగ్గర నుండి ఘడి వైపు నడుస్తున్న కరణం హఠాత్తుగా ఆగిపోయాడు. కడుపులో తిప్పుతోందని కళ్ళు మూసాడు.

ఆర్. యం. పి. ని పిలవమన్నాడు. వళ్ళు తిరుగుతోంది. కళ్ల బైర్లు కమ్ముతున్నాయి. పట్టణంలో చదువుకుంటున్న తన కొడుకు జ్ఞప్తికి వచ్చాడు. పెళ్ళికాని పెద్దకూతురు గుర్తుకొచ్చింది. పట్టాలు కాకుండా వుండిపోయిన భూములు కళ్ళముందు కదిలాయి. అంతలో జనం వూళ్ళో వస్తున్న అంబులెన్స్ వైపు పరిగెత్తారు.

గద్దలు

కనుచూపుమేరంతా పచ్చని పంట పొలాలు. పాలుతాగుతున్న సద్ద, జొన్నకంకులు. వాటిమీద వాలు తున్న సీతాకోకచిలుకలు, చిన్న చిన్న పిట్టలు. అక్కడక్కడ విరగపూసిన సీతా ఫలాలచెట్లు, ఓమాదిరి మత్తు వాసన వెదజల్లుతుఉన్నాయి. ఆపూల మీద గుంపులు గుంపులుగా వాలు తున్న తేనెటీగలు. నలువైపుల పిల్ల బాటలు. ఒంపు ఉన్న చోట ఈదుల

గుంపులు. బాగా కాసిన పెసరచేను కాయలను వంగి ఏరుతున్న జనం అప్పుడప్పుడు లేచి నడుంకు చేతులు ఆనించుకుని నిలుచుని పలుకరించు కుంటున్నారు. వాళ్ల ముఖాలన్ని ఓ మాదిరి లావెక్కినయి కొందరి నుదిటి బొట్టు చెమటకు తడిసి ముక్కుల్లెమ్మటి, కనుబొమ్మలెమ్మటి కారి ఆరినవి. చేను మధ్యలో ఉన్న బండ మీద కూర్చొని తాటినారను ముందేసుకుని పగ్గాలను పేనుకుంటూ చేను ఏరే వాళ్లకు కాపలాగా ఓజీతగాడు.

''పిల్లతల్లులారా సన్నీయాల్లయింది, పొయ్యి పాలిచ్చిరాండ్రి'' అంటు అందరివైపు చూసింది, ముసలమ్మ.

''అవునమ్మ పొద్దునొస్తే, నా బిడ్డ ఏడుస్తుండొచ్చు.'' గెట్టువైపు నడుస్తూ, పాలు సేపుతున్న రొమ్ములను అరచేతులతో అదుముకుంది ఓ తల్లి.

''తొందరగా పోదాం పదవమ్మ నా రొమ్ములు బిర్రంగ అయిపోయినయి.'' బిడ్డ గుర్తు రాగానే నడకలో వేగాన్ని పెంచింది.

''మా పిల్లకు ఇప్పుడే పండ్లొస్తున్నాయి. పొద్దున పాలిస్తుంటే రొమ్ము కొరిగింది. నొప్పి పెట్టింది.'' ఓసారి తన ఎదను తానే చూసుకుంటూ అన్నదో తల్లి తనకంటె ముందు నడిచేటామెతో.

ఎదురుగ చెరువు కట్ట పక్కమ్మటే ఊరు. ఊళ్లోకి వెళ్లాలంటే కట్టెక్కి కొంత దూరం నడిచితే అవతల ఆ చివరెమ్మటే ఇండ్లు.

తమ తమ పిల్లలను తలుచుకుంటూ కట్టెక్కుతున్న ఆడవాళ్లు ఏదో భయంకర గొంతు విని అట్లానే నిల్చుండిపోయారు.

''సెప్పేది మీకేనే, ఎవ్వరు పాలియ్యపోవద్దు అన్నడు దొర.'' తోవ కడ్డంగ నిలుచొని. రెండు చేతుల మద్యన బరిసెను అటూ ఇటూ

తిప్పుతు అన్నాడు మస్కూరి.

దొర పెసరి చేను ఏరడానికి వచ్చిన ఇరువై మందిలో సగం పిల్లతల్లులే. కొందరు ఎడపిల్లల తల్లులైతే మరికొందరు పసిపిల్లల తల్లులు. బిడ్డలు గుర్తురాగానే ఉబికొచ్చే పాల ధారలు పిల్లలకు కుడిపితేనే కాని వాళ్లకు ఉపశమనం ఉండదు. మస్కూరి మాటలకు బిత్తర పోయి గోడ మీది బొమ్మల్లా ఉండిపోయారు. కొంతసేపు తరువాత తేరుకుని కదులుతూ.

''మేము పోకపోతే మా బిడ్డలు పాలగుండెలవిసి సస్తరు. రొమ్ములు గడ్డకట్టి మేం సస్తం'' కాస్త ధైర్యం చేసుకుని ఓ తల్లి తల్లడిల్లే చూపులతో అంది ఓ చేతిలో మరో చేతి నుంచి నలుపుకుంటు.

''గయ్యన్ని నాకు తెల్వవు. ఒక్కలు గూడ పోవద్దంతే దొర సెప్పిండు ఆఁ''. ఎవరి నోట మాట రాలేదు. అందరి కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి. చలనం లేకుండా గాలి లేనప్పటి చెట్లలా నిలుచున్నారు.

''అగో సేర్‌దార్ వస్తున్నడు అడుగుండ్రి మరి'' అంటూ ఊర్లో నుండి కట్ట మీదికొస్తున్న సేర్‌దార్‌ను చూపించాడు.

''ఏందిరా సంగతి అందరేమో గీడ నిలబడ్డరు'' అడిగాడు.

''అయ్యా ఈల్లు పాలీయపోతారట'' బరిసె తోటే చేతులు జోడిస్తు.

''ఎందుకాపీనవు.''

''దొర తోలియ్యద్దు అన్నడు.''

భుజం మీద ఉత్తరీయాన్ని ఏళ్ల మధ్య పెట్టి ఉంచి రెప్ప వాల్చకుండ అందరివైపు ఒక్కసారి చూశాడు. కొందరు ఏడుస్తు నిలుచుంటే మరికొందరు చేతులు పిసుకుంటు నిలుచున్నారు.

''దొరా ..... పిల్లలు పాలగుండెలవిసి సచ్చి పోతరు. నీ కాళ్లు మొక్కుతం దొర పాలిచ్చి ఎమ్మటే ఉర్కొస్తం.'' అన్నారొక్కసారే

''మమ్ములను పోనీయండి దొర ఎమ్మటే వొస్తం.''

వాళ్లని ... మస్కూరీని మార్చి మార్చి చూసి - ''దొర సంగతి మీకు తెలుసు వద్దంటే వద్దు అంతే'' అంటూ ముందుకు నడువపోయాడు.

అందరు చేతులు జోడించి కళ్లనీళ్లు నింపుకుంటు - ''దొర మా పిల్లలు బతకరు. అక్కడ పాలు లేక నోరెండి ఆల్లు సస్తరు. ఇక్కడ రొమ్ములు బిర్రుగై మేం సస్తం'' అన్నారొక్కసారే మళ్లీ అందరు.

''ఎన్నన్న సేసి ఇడిసి పెట్టుండ్రి. తవరికి తెలవదా. ఇయ్యాల కొత్తా.''

''కొత్తేమీ కాదులేగాని దొర కాదంటె పిట్టలు నీళ్లు తాగవు తెల్వదా.''

''ఇంగెట్ల మరి అక్కడ ఆల్లు ఇక్కడ మేము సావాల్సిందేనా?

''దొర ఉఁ అనుండ్రి, ఉర్కి ఉర్కొస్తం.''

''దండం పెడ్తం దొర జర కనికరం సూపీండ్రి.''

''ఇంత నెనరు లేకుంటే ఎట్లా ఇగ రేపటి నుండి కూలన్నా-''

''మానేంటరు, రాకుండ్రి ఎండి సస్తరు'' మస్కూరి మాటలు.

''అట్ల సచ్చినా అందరు ఒక్కసారె సస్తం''

''సావుండ్రి, దొర ఆజ్ఞ ఆజ్ఞే''

''సూడు నీకు పెండ్లం, పిల్లలున్నరు, నీవు కూడ పాలిస్తే బతికినోనివే.'' అన్నది ఓ స్త్రీ ఉక్రోషంగా.

చెరువులో నీళ్లు తాగుతున్న పశువుల వైపు చూపు మల్లగ అక్కడ ఓలేగ దూడ తన తల్లావు పొదుగును సుతారంగా కుమ్ముతూ పాలు కుడుస్తూ ఉంటే, ఆవు అరమోడ్చిన కళ్లతో నెమరేస్తూ నిలుచుంది. పశువులు కట్టెక్కుతున్న అది కదలడం లేదు. ఆ దృశ్యాన్ని చూసిన శేర్దార్ మనస్సు కరగగ మనిషి కదిలిపోయి మస్కూరివైపు మల్లి, ''ఒరే ఇయ్యాల

ఒక్కరోజు పోనిద్దాంర.'' అన్నాడు.

''దండం పెడ్త దొర ఇయ్యాల్లైతే ఇడువుండ్రి.''

''అరేయ్ అక్కడ వుము ఉంచు, ఇగ వాళ్లను పొమ్మను అది ఆరే లోపల రమ్మను. రానోల్ల పిర్రల మీద సింతబరిగెలు ఆడియ్యి.''

''ఆఁ ఇగ పోండ్రి ఇయ్యాల ఒక్కనాడు'' అంటూ అందరు సూడంగ కట్టమీద ఉమ్మిచ్చి, అక్కడ మస్కూరి నిలుచోగ సేర్దార్ కట్టమీద నడుస్తూ మరోసారి మంది వైపు మల్లి - ''చూడండ్రే దొర కంట్లె పడకుంట పోయిరాండ్రి సుమా లేకుంటే మీకు, నాకు అందర్కి దోసిత్తుల గాషరమే'' అని మరి చెప్పి తన తోవన తాను నడిచాడు.

అందరి ముఖాల్లోను బాధాపూరిత నవ్వు కదలగ ముక్కులను చీదుకుంటు ఊరివైపు నడిచారు.

మస్కూరి తాను వుమ్మిచ్చిన పక్కన బరిసెను దిగేసి నిలుచున్నాడు. పక్కమ్మటే తూర్పువైపు అతని కంటె పొడవుగ అతని నీడ.

••••

నిన్నటి లాగానే చేను ఏరుతూ ఉన్నారు. నిన్న పాలియ్యపోయి, ఆలస్యంగా వచ్చిన నలుగురైదుగురిని చింత బరిగెలతో కొట్టగ పడుకో రాకుంట, కూర్చో రాకుంట అయ్యింది. వంగి చేను ఏరుతూ ఉంటె బరిగెలెమ్మటే చర్మం లేచిపోయిన ఆ వాతల్లో నొప్పిని, ఆ బాధను, భరించడానికి మెల్లమెల్లగా అడుగులేస్తూ ఊపిరి బిగపడుతు ముఖాన్ని విరుచుకుంటువున్నారు. మధ్య మధ్యన ఒకరి దెబ్బలను ఒకరు చూసుకుంటు కన్నీరు కార్చుకుంటు ఉండగా మిగిలిన వాళ్లు ఓదార్చుతున్నారు.. ఈ ఊరికి ఇచ్చినందుకు తల్లితండ్రులను తిట్టుకున్నారు. తమను ఆడవాళ్లుగా పుట్టిచ్చినందుకు దేవున్ని తిట్టారు.

పేదవాళ్ల ఇంట పుట్టినందుకు తమను తాము తిట్టుకున్నారు.

అప్పుడే నిన్న వచ్చి ఈ రోజు రాని ఇద్దరు ఆడవాళ్లు ఊళ్లో నుండి పరిగెత్తుకొని వచ్చి, గెట్టుపీద పడిపోయారు. భయంతో వణికిపోతువున్నారు. బాధగ మూలుగుతున్నారు. అందరు చేను ఏరడం ఆపేసి వాళ్ల చుట్టు మూగారు.

ఒకామె వంటి మీది గుడ్డలు చినిగి ఉన్నాయి. కళ్లలో కన్నీరు ఇంకిపోయి చూపులు తేలగిలపడ్డాయి. కుడిచేతికున్న అయిదు వేళ్లను చూపిస్తూ, ఎడమ చేత్తో నలిగి పోయిన తన శరీరాన్ని చూపిస్తూ ఎక్కి ఎక్కి ఏడవసాగింది. అప్పుడామె గింజలు వల్చిన కంకి లాగుంది. రెండవ ఆమె ఏం జరిగింది చెప్పలేకపోతుంది. కన్నీళ్లు తప్ప నోట మాటలు లేవు. ఎర్ర సిరాతో తడిసిన గుడ్డలా ఆమె చీర, చుట్టూ ఉన్న జనం కళ్లతో అడిగారు. చేతులతో సైగ చేశారు. వరదకు నిండుతున్న గుంటల్లా ఆమె కళ్లు, బాధతో వణుకుతున్న ఆమె పెదాలు ఏదో చెప్పాలని, చెప్పలేని పరిస్థితి. అతి కష్టంగ ఆమె చూపుతో తన సింగులవైపు సైగ చేసింది. అది గమనించిన మరో స్త్రీ ఆమె చింగులను తొలగించగానే అందరూ నోళ్లు తెరిచి, ఒక చేత్తో ఎదను సర్సుకుంటు మరొక చేత్తో నోరు మూసుకున్నారు. బాకు దిగేసి లాగిన గాయంలా ఆమె మర్మావయవం. శరీరంలో రక్తంబొట్టు లేకుండా పోయింది. ఆమె శ్వాస అతి కష్టంగా తీస్తువుంది. ఆమె కళ్లు మెల్లి మెల్లిగా మూసుకోసాగాయి. ఇంకా ఏమో చెప్పాలని ప్రయత్నిస్తుంది నోట మాట రావడంలేదు. అది కష్టంగా కదిలి తల పైకెత్తి - ''ఆయనను ... నేను... నేను...'' అంటూ అందరివైపు చూసింది. అతి కష్టంగా చేతులు జోడించి ''నా బిడ్డను - జర - '' అంటున్నప్పుడు చేతులు పడిపోయినయి. తలపక్కకు వాలింది.

ఏడుపులు, పెడబొబ్బలు. కొందరు చేతులు నలిపారు. మరికొందరు అరికాళ్ళను రుద్దారు. అయినా ఆమె ప్రాణం గాలిలో కలిసింది.

••••

పొద్దు బారెడెక్కింది. ఇంకాస్త అయితే పొలం పనుల కెల్లవలె ఊల్లో డప్పు వాయిస్తు వీధి వీధి తిరుగుతు.

''దొర పొలంలకు కూలికి రావుని ఎవరన్న అంటె ఆల్లని ఊరెల్లగొట్టవల్సొస్తది. అందుకని మనపటోలనే కూలికి రావల్సిందని దొర ఆజ్ఞర్రో.''

మల్లి డప్పు సప్పుడు.

మల్లీ అవే మాటలు.

పెద్దలు ఎక్కడోల్లు అక్కడే నిలుచోని వింటున్నారు. పిల్లలు డప్పువానెమ్మటి తిరుగుతున్నారు. కోళ్ల తలలు పైకెత్తి వింటున్నాయి. పందులు పరుగెత్తుతున్నాయి. ఇంటి పనులు, వంట పనులు చేసుకుంటున్న ఆడవాళ్లల్లో గుబులు మొదలైంది. మొన్న చింత బరెగెలు, నిన్న గడిల ఒక్కదాన్ని ఐదుగురితోటే... అంతేకాదు అటు కూలికి రాను ఇటు పండను అన్నందుకు గొడ్డలి కామను ఊడతీసి ఆడమనిషికి దిగేస్తె ఆ బాధ బరించలేక ఆమె దిక్కులేని సావు గుర్తుకు రాగ గడగడ వణుకుతున్నారు.

ఆగి- ''పిల్ల తల్లులను తమ పిల్లలకు పాలు ఇచ్చేట్టు గూడ సూస్త అని దొర ఆజ్ఞర్రో'' అనగానే వణుకుతున్న దడ తగ్గగ కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ఒక్కొక్కరు ఒక్కొక్క మాట. నలుగురు నాలుగు మాటలు. ఎవరు ఏం మాట్లాడిన దొర మాట దాటలేరు కదా.

నిన్నటి పీనుగను నిన్న పూడిచేశారు. ఎవ్వరు ఏడ్చేది లేదు. ఎక్కడ

చెప్పేదు లేదు. చావుబతుకుల మద్యన కొట్టుకాడుతున్న మరొకరికి మంగలి యాధయ్య దగ్గర మందు ఇప్పిచారు ఆడవాళ్లందరు. కాని వాళ్ల ముందు కళ్లు మూసుకోకపోవడం తప్పడం లేదు. హైదరాబాదు వచ్చిన సాయెబులు, గూండాలు, దాదాలు చుట్టు పట్టు జాగీర్లు ఇంకా సర్కారు ఆఫీసరులు మరెందరో ఆ గడిలోనే ఉంటుంటారు. వాళ్లకు తిండికావాలి, తాగుడు కావాలి, తాగినంక కోరిక తీర్చే ఆడది కావాలి. ఊరంత బాధల బతుకైపోయింది. గడి ఓ జైల ఆయిపోయింది.

రోజులాగె అందరు దొరగారి పొలం పనికి వెళ్లారు. రోజులాగె పాలివ్వ వెళ్లే పిల్లతల్లులు గెట్టు మీదికొస్తున్నారు. పడుతూ లేస్తూ పరుగెత్తుకొస్తున్నాడు మస్కూరి. చేతిలో బరిసె, బుజాన గోనె సంచి గెట్టు మీదకొచ్చి నిలుచున్న వాళ్ల ముందు తాను గోనె సంచిలో తెచ్చిన మ(రాకు డొల్లలను గుమ్మరించగ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. ఎవ్వరికి ఏమీ అర్థం కాలేదు.

మస్కూరి మౌనపు చూపులు.

ఆడవాళ్ల అర్థంకాని అమాయకపు చూపులు.

''హొ (పిల్లతల్లులు తలా ఒక డొల్లి తీసుకోం(డి.''

అందరు బిత్తరబోయి చూస్తువున్నారు.

''మీకేసెప్పేది'' కాస్త కోపంగా, వీడు గడిలో ఎంగిలి తిని బలిసినోడు. వంగి తీసుకున్నారందరు.

''రవికల ముడులు ఇప్పు(రి దొరొస్తుండు'' బరిసెని తలకిందులుగా దిగేస్తు అక్కడి నుండి కాస్త కదులుతూ అన్నాడు.

కొమ్మ గొడ్డలికామై చెట్టును నర్కుతున్న దృశ్యం! ఎటు అర్థంకాని ఆడవాళ్లు చేతుల్లోకి డొల్లలు తీసుకుని రవిక ముడి వేసిన చోట మరో

చేయిని ఉంచి భయం భయంగా నిలుచున్నారు.

''మీకే సెపుతున్న రయికెలు ఇడువుర్రి ఈ డొల్లల్లో -''

''ఆ డొల్లల్లో - ''

''పాలు పిండుర్రి.''

అయితే అన్నట్టు చూశారు అందరు ఒక్కసారె.

''ఆటిని తీసుకుపోయి మీ పిల్లలకు తాపిస్తం గంతె - ఇగ పాలియ్యపొయ్యేది లేదు. మీరు పిల్ల తల్లులో కాదోగూడ, దొర సాయంగ సూస్తడు''.

కాలం కాసేపు ఆగినంత నిశ్శబ్దం.

అందరి ఎదల్లో దుఃఖపు అలలు. చెవుల్లో పిల్లల ఏడుపులు, తమ కళ్లముందే తమ పిల్లలను గొంతు పిసుకుతున్న దృశ్యం. ఇద్దరు కళ్లు తిరిగి పడిపోయారు. మరికొందరు ఒకరి నొకరు పట్టుకొని ఏడుస్తున్నారు.

అప్పుడే ఊళ్లో నుండి ఓకోడి పిల్లను తన్ను కొస్తున్న గద్ద కళ్లల్లో పొడుస్తూ ఉంటే, కోడిపిల్ల 'కియాం కియాం' అని అరుస్తూ వుంది.

•1994

ఆంధ్రప్రభ

ఆగస్టు '95

గొరిల్లు

ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి తమ తమ పార్టీ గుర్తులతో ముమ్మరంగా ప్రచారాన్ని చేసుకుంటున్నారు. ఆ నియోజక వర్గంలో ముఖ్యంగా పోటి యిద్దరి మధ్యన వుంది. ఒకరు రెడ్డి, ఇంకొకరు చౌదరి. ఇరువురు రాజకీయాలలో అరితేరినవారే. ఒకరిని ఓడించాలని మరొకరు.

వీధుల్లో ఊరేగింపులు, వాడల్లో బుర్రకధలు. ఎన్నికల కార్యాలయాలలో ప్రచార రచనలు పుంజుకున్నవి.

పార్టీ జండాలతో, ఎన్నికల గుర్తులతో కార్లు, జీపులు ముఖ్య వీధులగుండా తిరుగుతున్నవి. ఒక పార్టీ జీపు మరో పార్టీ జీపుకు సైడ్ ఇచ్చుకోవడం మానేశారు. ఎప్పుడైన ఒక పార్టీ జీపు మరో పార్టీ జీపు ఎదురొస్తే విడిపోవడానికి ఎంతో శ్రైమ్ పడుతోంది. నిన్న మొన్నటి వరకు కలిసి తిరిగిన కార్యకర్తలు యిపుడు కళ్లెర్ర చేసుకొని కత్తులు దూసుకుంటున్నారు.

ఎంకులు రెడ్డి మనిషి, ఆజానుబాహుడు, బుద్ధి బలంకంటె భుజబలం ఎక్కువఅని అతనికివున్న వళ్లు, అతను పెంచిన మీసాలే చెబుతున్నాయి. ఎపుడు పదిమంది అతని వెంట ఉంటారు. అతనే మోరెడ్డిగారి వెంట ఉంటాడు. అందుకని రెడ్డిగారి ఎన్నికల భారాన్ని తన భుజాలమీద వేసుకున్నాడు.

రంగయ్య చౌదరి మనిషి. బక్కపలుచని మనిషేగాని భలే తెలివైనవాడు. అందరు చౌదరిని నమ్మితే చౌదరి ఒక్క రంగయ్యను మాత్రమే నమ్ముతాడు. కార్యకర్తలతో ఎలా పని తీసుకోవాలో, ఏ గండాన్ని ఎలా గట్టెక్కించాలో అతనికి బాగా తెలుసు.

రెండు వైపుల నుండి యిద్దరు తమ తమ నాయకుల గెలుపుకోసం కృషి చేస్తున్నారు.

ప్రచారపు పద్ధతులు ఆకర్షణీయంగా, ప్రచారపు పాటలు ఆధునికంగా, ఒకరిని మించి మరొకరివి.

పట్టణమంతా అలజడిగా వుంది. సారా డిపోలోని సారా తరిగి నీళ్ల శాతం పెరుగుతోంది. బ్రాంది షాపులలో పాతసరుకంత అయిపోగా

కొత్త సరుకు ధర పెంచుతున్నారు. బార్ల యజమానులు గుమస్తాలకు కౌంటర్స్ అప్పగించి తాము కనపడకుండా తిరుగుతున్నారు. ఉంటె ఉద్దెర యివ్వాలి, కనబడితే కనీసం ఎన్నికల చందా అయినా యివ్వాలి. అందుకే వాళ్ల తప్పకొని రాబోవు నష్టాన్ని తప్పించుకొంటున్నారు. హోటల్స్ పరిస్థితి అంతేవుంది. రుచి తగ్గింది, శుచి తగ్గింది. అయినా ధరలు మాత్రం పెరుగుతూనే వున్నవి.

ఊర్లన్ని తిరిగొచ్చిన రెడ్డి తన కార్యకర్తలతో యిన్ని రోజులు చేసిన ప్రచార కార్యక్రమాల్ని రివ్యూ చేస్తూ కూర్చున్నాడు.

"నా ఏరియా సాలిడ్ సార్!" ఎస్. ఎస్. సి. వరకు చదివి, వ్యవసాయాన్ని పార్టు టైమ్‌గా, రాజకీయాలను ఫుల్‌టైమ్‌గా వెలగబెడుతున్న ఓ యువకుడు

"నా బెల్టుగూడ అంతే సార్ !" ఇంతకుముందు కమూనిష్టు ఇపుడు కాంగ్రెసుగా మారిన మరో వ్యక్తి

"మా గ్రామానికి మాత్రం మరోసారి తమరు రావాలి సార్" క్రితంలో మాలి పటేల్ ప్రస్తుతం సస్పెన్షన్‌లో వున్న వ్యక్తి.

"మా పల్లెకు ఆ కరెంటు కాస్త యిప్పిస్తె - ఒక్క ఓటు పోల్లు పోదనుకోండి" మరొక కార్యకర్త. అందరు అయన్ని పై రవీకార్ అంటారు.

రెడ్డి అందరి మాటలు వింటున్నాడు.

"చౌదరి మనుషులతో మనకు పెద్ద తగదా వచ్చింది" అన్నాడు ఒక వ్యక్తి. అయన అంతకు ముందు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో

చౌదరి మనిషి. ఈ ఎన్నికల్లో రెడ్డి వైపొచ్చాడు. చౌదరి మంచి నాయకుడే కాని అయన చుట్టు అంతా వినాయకులే అని అప్పుడప్పుడు అంటూ రెడ్డి కార్యకర్తలకు దగ్గర అవుతున్నాడు. చౌదరిని, చౌదరి మనుషులను ఎదురుకొనడానికి నీవే గదటయా బాబూ తగిన వాడివి. నీవంటే వాళ్ళకు హడల్'' నవ్వుతూ అన్నాడు రెడ్డి.

''అది నిజమే అనుకొండి, వాడి కీలు కీలు నాకు తెలుసు–''

''అందుకే వాత పెట్ట మంటున్నా - ఇదే అదను -'' కురుక్షేత్ర యుద్ధంలో కృష్ణుడు అర్జునుని చూచిన చూపు. అదెంత పని అన్న చూపు కార్యకర్తది.

''కొయ్యర కొయ్యి'' అన్నారెవరో చిన్నగ గుంపులో

''జరిగే వన్ని జరుగుతూనే వుంటాయి. మనకు సమయం ఎక్కువ లేదు. చివరి రెండ్రోజులలో మనం జనాన్ని ఒక తాటిపై వుంచాలి''

''సార్ చీటీలు పంచేటప్పుడు మిగతావాటిని గూడ ఊరూర పంచాలి.'' ముఖ్య సలహాదారు సలహా.

''అందుకు అన్ని ఏర్పాట్లు చేశాను'' రెడ్డి.

"వాళ్ళది అధికార పార్టీ కాబట్టి డబ్బు బాగా వెదజల్లుతుండ్రు-'' ఓ కార్యకర్త. అందరు అయన్ను ఓట్ల కమీషన్ వ్యాపారి అంటారు.

''చూడు నాయనా అధికారం ఒక్కరి అబ్బసొత్తుకాదు. ఈ రోజు వాడిదైతే రేపు మనది.'' రెడ్డి ఈ మాటలనగానే అందరు ఏదో కొత్త వుత్సాహాన్ని నింపుకున్నారు.

రెడ్డి కళ్లు ఒక సారి మూసి మళ్ళీ తెరుచుకున్నాయి. ఆయన చెస్ట్ భాగం కాస్త పెరిగి యధాస్థానంలోకి వచ్చింది. బహుశ ఆయన గెలచి ఊరేగింపుల్లో పాల్గొన్నట్లు ఫీల్ అయినట్టు వుంది.

ఆ తరువాత కొంత నిశ్శబ్దం. బ్రాంది సీసాలు వూరిపేరు, నోట్ల కట్టలు చోటా నాయకుల పేర, పోల్ చిట్టీలు కార్యకర్తల పేర, వాల్ పోస్టర్స్ పేడ్ కార్యకర్తల పేర పంచబడ్డవి. ఎవ్వరు ఏది తీసుకోవాలో అవి తీసుకున్నారు.

కులాల వారిగా మతాలవారిగా వున్న ప్రతి వీధి వీధిని తాను తన కార్యకర్తలతో తిరుగుతున్నాడు చౌదరి. తాను ప్రజలకు చేసిన మేలును, తన పార్టీ దేశానికి చేసిన సేవలను, మరి గుర్తు చేస్తూ చేతులు జోడించి నడుస్తున్నాడు. చౌదరి గారి బొమ్మ, పార్టీ నినాదాలున్న డోర్ పోస్టర్స్ ప్రతి తలుపుకు అతికిస్తున్నారు కార్యకర్తలు. బడిపిల్లలు, వీధులలో ఆడుకునే చిన్నపిల్లలు బ్యాడ్జీలు ఇవ్వాలన్న ఉద్దేశంతో గుంపులు గుంపులుగా చేరి చౌదరి గారికి సంతోషం, కార్యకర్తలకు ఉత్సాహం కలిగించే నినాదాలు చేస్తున్నారు. వాళ్ళ చేతుల్లోకి కూడ బ్యాడ్జీలు చేరుతున్నవి.

వీధుల్లో బారులుగా నిల్చున్న జనం చౌదరిగారికి ప్రతి నమస్కారం చెపుతూ "తప్పకుండా మా ఓటు మీకే" అంటున్నారు.

"చౌదరిగారికి" ఓ కార్యకర్త.
"జై" జనం

చౌదరిగారు ముసి ముసిగా నవ్వుతూ నడుస్తూవుంటే ఒక్కొక్క వ్యక్తి ఆయన్ని సమీపించి కరచాలనం చేస్తూ, గెలుపు ఖాయం అంటూ

హామీ యిస్తున్నారు. అలా అన్నవారిని చౌదరిగారు కౌగిలించుకొని అప్యాయతగా నిమురుతున్నాడు.

జనం మీద నాయకునికి వున్న ప్రేమ. నాయకుని మీద జనానికి వున్న నమ్మకం, భక్తి, అర్థం కాని బడిపిల్లలు కేకలు వేస్తు గంతు లేస్తున్నారు.

ఆ వీధి దాటిన తరువాత వచ్చిన మరో వీథిలో, విశాలమైన ప్రహారి గోడలున్న ఓ యింట్లో, ఓ చిన్న మీటింగు ఏర్పాటైంది.

వీధిలోని ముఖ్యులు చౌదిరిగార్కి పూలమాలలు వేయగా మరి కొందరు ఆడవాళ్ళు హారతిపట్టి, నుదుట కుంకుమ దిద్దారు. కార్యకర్తలు గూడ నుదుట కుంకుమ ధరించి చౌదరిగార్ని పైకి లేపి తమ తమ మద్ద తును ప్రకటించారు. ఆ తరువాత ఎదురుగా వున్న యింట్లో జరుగుచున్న కార్యకర్తల మీటింగుకు ముఖ్యులు మాత్రమే వెళ్ళారు. చౌదరిగారి ఉపన్యాసం ముగిశాక, ఆ వీధి పెద్దలు మాట్లాడుతూ రెడ్డిగారు చేయించే దౌర్జన్యాన్ని, ఆయన కార్యకర్తలు చేసే గుండాయిజాన్ని గుర్తుకు తెచ్చారు.

''మనం మగాళ్ళమేగా'' చౌదరి

''అవును మనకు గాజుల్లేవు'' ఓ యువ కార్యకర్త.

''దెబ్బకు దెబ్బ-'' మరికొన్ని గొంతులు.

రాజకీయ రహస్యాలు మాట్లాడక రెండు నిండు సారా జాడీలు ప్రక్క గదిలోకి రాగా, చౌదరిగారు మరో మీటింగ్‌లో పాల్గొనడానికి వెళ్లారు.

అందరు చౌదరిగారి గూర్చే మాట్లాడుకుంటున్నారు. అక్కడే వున్న ఒక విద్యార్థికి ఇదంతా అర్థంకాలేదు. నిన్న జరిగిన ఇలాంటి మీటింగ్‌లో రెడ్డిగార్ని గూర్చి ఇలాగే మాట్లాడారు. మొన్న జరిగిన ఇండిపెండెంట్ అభ్యర్థిని తప్పక గెలిపిస్తామన్నది వీళ్లే - అందరికి దండ లేసి, అందరికీ జైకొట్టి, అందరిదగ్గర పుచ్చుకొని, తమకున్న ఒక్క ఓటు ఎవరికిచ్చుకుంటారో. అనుకుంటూ తాను వెళ్లిపోయాడు.

పాతికేండ్ల క్రితము నేను పోటిచేసినప్పుడు ఇన్ని గందరగోళాలు లేవు అంటు వాపోతున్నాడు ఓ మాజీ యం. యల్. ఏ.

• •

రేపటినుండి అన్నిరకాల ప్రచార విధానాలను నిలుపుదల చేయవలసిందిగా అజ్ఞలు జారీ అయినందున ఈ రోజు ప్రచారము ముమ్మరంగా వుంది. బుర్రకథలు, బతకమ్మపాటలు, గోళ్లకథలపార్టి; వాళ్లను మోస్తున్న జీపులు పట్టణమంతా తిరుగుతున్నాయి.

అన్ని పార్టీలవారు తమ తమ అభ్యర్థులతో ఊరేగింపు నడుపుతున్నారు. వెనక ముందు పోలీసు వ్యానుల మధ్యన పార్టి ఊరేగింపు.

ఓ రోడ్డు మలుపులో రెడ్డిగారి ఊరేగింపు జీపుకు చౌదరిగారి జీపు ఎదురైంది. ఇక అంతే. జీపులు ఎదురు ఎదురుగా ఆగినవి. నినాదాలు మారు మ్రోగుతున్నవి. అందరు గొంతు చించుకుంటున్నారు. జీపులు కదలడంలేదు. జీపులను కదలించే ప్రయత్నము చేయబోగా కార్యకర్తలు కదలనివ్వడం లేదు. ఎదుటివాడే రివర్సు వెళ్లాలి, మనం కాదు అంటున్నారు.

నినాదాలు పోయి కేకలుగా మారినవి.

''రెడ్డి'' ఓ గొంతు

''డౌన్ డౌన్'' మరికొన్ని గొంతులు
''చౌదరి'' ఎదుటివారిలో ఓ గొంతు
''డౌన్ డౌన్'' ఎన్నో గొంతులు

కేకలు పోయి తిట్లుగా మారినవి. అంతటితో ఆగక చేతులు కలసినవి. చొక్కాలు చినిగినవి.

పోలీసువాళ్లు నిలుచోని చూస్తున్నారు.

గొడవ ముదిరింది. జండా కర్రలు విరుగుతున్నవి. సైకిలు చైన్స్ గిరగిరా తిరుగుతున్నవి. సోడాబుడ్లు పగులుతున్నవి.

అప్పటివరకు నిలుచోని చూస్తున్న పోలీసు వాళ్లు హారన్ మోతతో అప్పుడే వచ్చి ఆగిన జీప్ దిగుతు చేసిన ఎస్. పి. గారి సైగను గ్రహించి, గాలిలోకి తుపాకుల్ని ప్రేలిచారు. జనం చెదిరిపోయారు.

అక్కడి నేలంతా రక్తపు మరకలతో తడిసింది.
తల పగిలి ఒకరు-
చేతులు విరిగి ఇంకొకరు-
స్పృహ తప్పి ఓ యిద్దరు -
ఎన్నాళ్ళ పగలో, ఎన్నేళ్ళ ఈర్ష్యలో అక్కడ నెత్తురు చిమ్మినవి.
కసి తీర్చుకున్నవి.

• • •

గెలచిన అభ్యర్థిని ఊరేగించడం కోసం అలంకరించిన జీప్ సిద్ధంగావుంది కౌంటింగ్ హాల్ ముందు, దాని చుట్టూర జనం మూగారు.

నుదుట పట్టిన చెమటను భుజంపైవున్న కండువాతో తుడుచ్చ కుంటు '' గ్రామాల్లోని ఓటర్సు పర్వాలేదు, టౌన్ ఓటర్స్ ముంచారు ''

అంటూ కౌంటింగ్ హాలు ఎదురుగా నిల్చున్న చౌదరిని చేరాడు రెడ్డిగారు. అతని రాకను గమనించిన చౌదరి జేబులో నుండి సిగరెట్ ప్యాకట్‌ను తీసి రెడ్డికోటిచ్చి తాను వెలిగించాడు.

సిగరెట్ దమ్ములాగి వదలి, చౌదరి బుజం మీద చేయివేసి కాస్త ప్రక్కకు నడిచి -

" ఈ నాయుడి సంగతి తెలుసా మీకు? ఈయనగారు చిన్నప్పుడు ఇంటింటా న్యూస్‌పేపర్ వేసేవాడట. అందుకని ప్రతివాడికి తెల్సు - పెద్దయ్యాక కొన్నాళ్ళు పూలు అమ్మేవాడట. అందుకని స్త్రీ ఓటర్స్ కూడ తెల్సు. "

" అదేమి అతని గెలుపుకు కారణం కాదు రెడ్డి - అసలు ఓటర్స్ సరియైన తీర్పు యివ్వలేదు ఈసారి "

" అయినా ఈ సన్నాసిగాళ్ళకు రాజకీయాలు తెలిస్తేగదా, పట్టి గొర్రెలమంద ఎటుమొగ్గితే అటే "

గెలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి నాయుడుగారు వచ్చి అలంకరించిన టాప్‌లేని జీపులో నిలుచున్నారు. అభిమానులు పూలమాలలు వేసి జై జై నినాదం చేసి, జీప్ కో టెంకాయ కొట్టారు. జీపు కదిలింది. జనం కదిలారు.

రెడ్డి, చౌదరి చూస్తూ నిలుచున్నారు.

నా మనస్సు మాత్రం హాస్పటల్లో పడివున్న కార్యకర్తల గూర్చి ఆలోచిస్తుంది. వాళ్లు మాత్రం నిజంగా గొర్రె పొట్టేళ్ళే.

చీమలు

ఊరుకు ఫర్లాంగు దూరములో ఓ చెరువు.

ఆ చెరువు ఆ ఊరికి కన్నతల్లి లాంటిది. తల్లి తన బిడ్డకు రెండు రొమ్ములు కుడిపి పెంచినట్టు, చెరువు పూర్తిగ నిండితే రెండు కార్లు ఆ వూరి పొలాల్ని పారించి పండిస్తుంది. వర్షాల్లేక కుంటలు ఇంకిపోయి చెరువులు దగ్గరికయినయి. అందువల్ల ఉన్న నీటిని జాగ్రత్తగా పారించుకోవాల్సి వుంది. కట్టెమ్మటి ఉన్నోళ్ళ పొలాలు, పోను పోను పేదోళ్ళ పొలాలు. భూస్వాములకు తప్ప ఎవరికి పదెకరాలు లేవు. ఈ కారు ఆఖరి వరకు పారటం కష్టం.

పెద్ద భూస్వామి సీతయ్య దగ్గరి కెళ్ళి, "దొర! పేదోల్ల మీద ఓ కన్నుంచాలె" అన్నారు పేద జనం.

పారినంత వరకు పారించడం తప్ప మరో మార్గం లేదన్నాడు సీతయ్య.

రోజు తప్పించి రోజైనా సరె అందరి పొలాలకి నీరందాలని మిగతావాళ్ళ వాదన.

అందరు అలుగు దగ్గరున్న మర్రి చెట్టు కింద మైసమ్మ గుడి ప్రక్కన నిలుచోని చెర్లో నీళ్ళను, ఛెర్వు కింది పొలాలను చూస్తున్నారు.

"ఈ వున్న నీళ్ళను అందరి పొలాలకు పంట చేతికొచ్చే వరకు పారించడం కష్టం" అన్నాడు భూస్వామి సీతయ్య. అందరికంటె అన్ని వున్నవాడు వయసులో అర్వై దాటినవాడు. అప్పులు యిస్తుంటాడు. అందుకని అందరు ఆయన్ను దొర అంటారు. అంతేకాదు ఆయన పుట్టుకతో కూడ వెలమ దొర.

"అట్లెట్లా దొరవారు" అన్నాడు షావుకారు రంగయ్య తన పొలం పారకుండా పోద్దేమోనని.

"ఎట్టేంది స్టాకు లేకున్న పందార ఇస్తవా నీవు" సీతయ్య. రంగయ్య జీవంలేని నవ్వు నవ్వి వూరుకున్నాడు.

'వున్న ఎకరం పారకపోతే యిగ ఎండిల్లే' అన్నాడు వడ్లరి పెంటయ్య.

"నాకు ఇర్వై గుంటలు. అది ఎండి పోతే మా పని వుత్తదే" సంకలోని సంచిని సర్దుకుంటు అన్నాడు మంగలి మల్లయ్య.

"ఇప్పుడు వొక్క ఆన బడితేనా" అంటూ పెదవులను అదిమి వొదిలాడు నీరుడుకాడు శివయ్య. (నీరుడుకాడు

చెరువు నీటిని పొలాలకు పారించే వ్యక్తి)

"సూడండి మొత్తం సెరువు కింద పారుగడి ఆరొందల ఎకరాలు. కట్ట దగ్గర వున్న భూస్వాముల మూడొందల ఎకరాలు పారితే మా ఎక్కువ. యిగ మిగిలిన వాళ్ళు ఆశవొదులుకోవాల్సిందే" అంటూ శివయ్య చిట్టా విప్పుతు అందరి వైపు చూశాడు. అంతేకాదు నేను సెప్పేది నిజం అన్నట్టు కదిలాడు.

"అంటె ఆల్లకె కడుపుంది. ఆల్లె అన్నం తింటరు, మాకన్న మొద్దు" గొండ్ల సిద్దగొని పాపయ్య.

"అట్లని కాదు. ఉన్న నీళ్ళు మొత్తం పొలమైతె పారదు" - ఈసారి శివయ్య గొంతు తగ్గి చూపులు తడబడ్డాయి.

"అంటె" బంటోల్ల పిట్టెల రాములు

"దినం తప్పించి దినం పెట్టినా మీది పొలం పారి కింది పొలం సగం గూడ పారదు. నేను వున్నది వున్నట్టు చెపుతున్నా" అన్నట్టు చూశాడు శివయ్య.

"అట్లెందుకు మీది పొలం వదిలి కింది పొలమే పారిస్తే" కురుమ బీరప్ప సలహా.

సీతయ్య బీరప్ప వైపు అదో మాదిరిగా చూశాడు.

"బీరప్ప అంత అలకగ మాట్లాడకు. కింది పొలం వాళ్ళు కిరాయికి దున్నిచ్చి మొలక చల్లినోల్లే. ఒగందుకు వాళ్ళు వోర్చుకోవాల్సిందే గాని, మీది పొలం వాళ్ళందరు గొడ్డు, గోద వున్నోళ్ళు. ఆ పొలం పారితే గింజలొదిలి పెట్టు, గడ్డన్న

దక్కాలి గద, లేకపోతే ఆ నోరులేని పసులు బతికేది ఎట్లా''
అని మట్టారెడ్డి అనగానే -

''అవునవును మేము పసులకంటె ఈనమాయె'' చింతకింది అయిలయ్య అందుకున్నాడు.

''మనం మనం తగాద పడేదెందుకు అందరం కల్సి ఎమ్మార్వోకి దరఖాస్తు పెడదాం. వాళ్ళు ఎట్లా సెప్పితే అట్లా'' సీతయ్య.

''సర్కారోళ్ళు పేదల నోళ్ళు గొట్టి పెద్దోల్లకు పెట్టేటోల్లాయె. ఆల్లేమి సెపుతరు, మన ఊరు సంగతి మనమే తేల్చుకోవాలె'' బీరప్ప.

''అదిగో సర్పంచ్ గూడ వొస్తున్నాడు. ఆయన ఏమంటాడో యిందాం'' మట్టారెడ్డి. సీతయ్య తరువాత ఆ వూర్లో మంచి ఆస్తిపరుడు రెడ్డియే. అంతేకాదు ఆయన రాజకీయాల్లో గూడ తిరుగుతువుంటాడు.

''సర్పంజి మాట మీరింటారా. ఆయన మావోలెనె పూటకు లేనోడాయె'' అయిలయ్య.

మోకాలి వరకు ముతకదోతి, అంగట్లో కొన్న తెల్ల అంగి. సగం నెరసిన జుత్తు. బుజం మీద ఎరుపు తెలుపు గీతల కండవ. చదువు చాయల్లేని అమాయకపు చూపులు.

''వున్నా లేకున్నా మీరంతా ఎన్నుకున్న సర్పంచ్ గదా!'' మట్టారెడ్డి.

ఆ వూరి సర్పంచ్ స్థానం ఎస్.టి.ది. అతను వుండే

విధానం, మాట తీరుని బట్టి 'ఎరుకలి సాయన్నె' అంటారు గాని 'సర్పంచ్'గారని ఎవరు పిలవరు. కులవృత్తి తప్ప ఆయన మరోపని గూడ చేయలేడు. ఈ మధ్యనే సంతకం చేయనేర్చుకున్నాడు. సర్పంచ్ అందరి మధ్యకొచ్చి సీతయ్యకు, మట్టారెడ్డికి నమస్కరించి నిలుచున్నాడు.

చెరువులోని నీరు గూర్చి, పారవల్సిన పొలం గూర్చి తలా ఓ మాట అంటువుంటె అన్ని వింటు నిలుచున్నాడు.

"మట్టి తవ్వినోడు. కట్ట పోసినోడు కనపడకుంటాయె" అంటు శివయ్య వచ్చి సాయన్న పక్కన నిలుసోని ఏమి చెపుతాడో వినాలని చూస్తున్నాడు. సీతయ్యను, మట్టారెడ్డిని, చెరువును, చెరువు కింది పొలాలను అక్కడ నిల్చున్న పెద్ద-చిన్న రైతులందరిని చూస్తూవున్నాడు సర్పంచ్ సాయన్నగారు.

"సర్పంచ్ చెపితే మాకు సమ్మతమే" అన్నాడు మట్టారెడ్డి. సర్పంచ్‌గ సాయన్న పేరును సూచించింది తానె కనుక తన మనిషి అన్న నమ్మకం.

"అంతే గద" అన్నాడు సీతయ్య. తన పొలం తరువాతె మట్టారెడ్డిది. ఆయన తన పొలం పారె పతకం ఎలాగో వేస్తాడన్న నమ్మకం.

"యిక యినందెవరు మేమేనా" అన్నారు అయిలయ్య, బీరయ్య, పాపయ్య ఒక్కసారె!

"నేను సెప్పేది ఏమున్నది అందరం ఎట్లా అనుకుంటె అట్లనె" సర్పంచ్.

"ఊరు సర్‌పంచ్‌వి, నీవు ఏది సెప్పినా దానికి విలువ వుంటుంది" మట్టారెడ్డి.

"అందునా నీకా చెర్వు కింద పొలం లేదు తన మన అనుకోవడానికి. కాబట్టి నీ మాట సెల్లుతుంది" సీతయ్య.

"నా వొక్కని మాట ఎందుకు? నలుగురు ఎట్టా అంటె అట్లానె" సర్‌పంచ్.

"గందుకె నీకు తోసింది నలుగురికి నచ్చేది సెప్పు" బీరప్ప.

"నచ్చుతదో నచ్చదో నీకు తోసింది నీవు సెప్పు" శివయ్య.

అందరివైపు మరోసారి చూసి, ఎందుకో చివరి పొలం వైపు చూశాడు. ఆ తరువాత తూము దగ్గరి పొలాల వైపు చూశాడు. ముదురు పచ్చగ తలలూపుతున్నవి. సరిగా నీరందని చివరి పొలాలు కొసలు మాడి బెల్లం రంగులో వున్నవి. మొత్తం చెరువు కింద పొలాన్నంత చూస్తున్నాడు.

"ఈ వున్న కొన్ని నీళ్ళు అంతట పారవన్న సంగతి గూడ ఆలోచించు" సీతయ్య.

"ఏదో ఓటి చెప్పు" మట్టారెడ్డి.

"ఎలచ్చన్ల ఎక్కువ ఓట్లు వస్తే గెలిచినట్టు, ఎక్కువ మంది ఏదంటె అదె" అన్నాడు. అప్పుడు ఆయన ఎవరి వైపు చూడలేదు.

ఆ మాట అనగానె సీతయ్య ముఖం చిన్నపోయింది. మట్టారెడ్డికి మాట రాలేదు.

చెర్లో నీళ్ళున్ని మీది పొలం పోకుండా కాలువగుండా పోయి కింది పొలం పారుతున్నట్టు, పై పొలాలు ఎండిపోతున్నట్టు అనిపించగానె వెంటనే మాట మారుస్తూ "ఇదంత ఎందుకు, సర్కారోల్లు ఎట్ల సెప్పితె అట్టనె. పాపం సాయన్నను ఎందుకు ఇరకాటంలో పెట్టాలె" మట్టారెడ్డి.

సర్పంచ్‌ని చెప్పమని, ఆయన చెప్పింది వినకుండా మాట మారుస్తున్నందుకు, "ఊరు, ఊరికి ఓ పంచాయితి బోర్డు ఉన్నంక సర్కారు దగ్గర్కెందుకు? యిక్కన్నె తెంపుకోవాలె" అన్నాడు అయిలయ్య.

"అంతే మరి" బీరప్ప గొంగడిని ఎగేస్తు, గొడ్డలిని నేలకు పొడుస్తూ అన్నాడు.

"ఆ సంగతి వొదిలేయి. యిప్పుడు కింది పొలం వొదిలేసినంక రేపో మాపో అనొచ్చి చెరువు నిండితే, ఎండిన పొలం మల్ల సేతికొస్తద?" అని సర్పంచ్‌గారు అనగానే అంతె అన్నట్టు కింది పొలాల వాళ్ళు తలలూపారు!

పై పొలాల వాళ్ళు మౌనంగా అక్కడి నుండి కదిలారు. వాళ్ళ వెనకాల అందరు.

* * *

ప్రభుత్వం సారా వద్దన్నా గడీలల్లో సారా కాగుతూనే వుంది. మట్టారెడ్డి పటేలు గడిలో అందరూ కూడి కాపుసార తాగుతూ కూర్చున్నారు. సేవకపు రాములు అందరికి

సారాయి పంచుతు చిట్టుల్వలను, కారపు శనిగలను ఆకులలో అందిస్తున్నాడు.

మట్టారెడ్డి తల నిండా ఆలోచనలే! సీతయ్య మట్టారెడ్డి మనస్సులో మంటను రాజేస్తున్నాడు.

"సాయిలును నమ్మితే లాభం లేదు. ఏదో ఒకటి అనేసినంక దాన్నే నలుగురు సయి అన్నంక తొలగటానికి వీలుండదు" దూరంగ దర్వాజ దగ్గర గోడ నీడన కూర్చున్న శివయ్యను దగ్గర్కి రమ్మని సైగ చేస్తు తాను బంకుల్ల నుండి బయటి దర్వాజ వైపు నడిచాడు. మిగతా వాళ్ళు సారాను మింగుతు పొంకనాలు కొడుతున్నారు.

"దొరల పొలాలు పండితె నాలుగు రోజుల కూలైన దొరుకుతుంది" అన్న మట్టారెడ్డి మాటలు మరి మరి గుర్తుచేసుకుంటు –

"కూలోని దగ్గర్కి కూలీకి పోకూడదట, పాలోని దగ్గర్కి పనికి పోకూడదట. ఆకరి పొలాలు పారినా మనకే మొరుగుతుంది" అంటు నవ్వుకుంటున్నారు.

సీతయ్య, మట్టారెడ్డి మాట్లాడుకున్నారు.

సాయన్న కోసం కబురుపంపి, ఆయన ఊళ్ళో లేదు, పట్నంపోయి వెళ్ళాడని, రెండు మూడు రోజుల దాకా రాడని కూడ తెలుసుకున్నారు.

కూలి చేసుకునే అందరికి ఆ రాత్రి కూలి దొరికింది. గొడ్డల్లు నూరుకుని ఊరు చుట్టు నాలుగు వైపుల నడిచారు.

మరునాడు సర్పంచ్ భార్య ఎంకమ్మ, సీతయ్య దొర ఇంటి ముందు నెత్తి కొట్టుకుంటూ నిలుచోంది. దొర ఊళ్ళో లేడని, తిరపతికి పోయిండని సేవకపు రాములు చెప్పాడు. మట్టారెడ్డి ఇంటి ముందు రొమ్ము బాదుకుని మొత్తుకుంది. ఆయన ఏదో పార్టీ సభని పట్టణంలో ఉన్నాడన్నారు. దిక్కు తోచని స్థితిలో ఊరంతా తిరుగుతు ఏడుస్తూ వుంది.

సాయిలుకున్న సర్పంచ్‌గిరి వద్దని చెపుతు వాడ వాడ తిరిగింది, మనిషి మనిషికి చెప్పింది.

ఆమె స్థితిని చూసి సాటి ఆడవాళ్ళు అంగలార్పుతు ఆ రోజు చెట్లు నరకడానికి వెళ్ళిన తమ తమ మొగలను, ఎనక ముందు ఎరగని ఎర్రోల్లని, తమ చేతులని తామే నరుక్కునే మూర్ఖులని తిట్టిపోసారు. ఆ రోజు తెల్లవార్లు గొడ్డళ్ళ చప్పుడు చెట్లు కూలుతున్న శబ్దం గుర్తొచ్చి, అన్యాయం అంటె అన్యాయం అన్నారు.

అడవిలో అర్ధనగ్నంగా తిరుగుతున్న సాయిలు నర్కివేయబడ్డ ఈతచెట్లను చూస్తువున్నాడు. చేతిలో కొడవలి. చెదలు పట్టిన ఈత మట్టలను చూస్తూ మూగగా ఏడ్చాడు.

మళ్ళీ ఓ చెట్టు పుట్టి మట్ట పెరగడానికి ఎన్నేండ్లు కావాలి? అప్పటి వరకు తాను ఏంచేసి బతకాలి? మరోపని ఏదీ రాదు. మడి మాన్యాలు లేవు. తాత, తండ్రి ఇదే పని చేస్తు వచ్చారు. తాను ఇదె పని. ఈత చెట్లె తమ ధనం, ధాన్యం. ఈత చెట్లె బతుకు! తన బతుకులో ఎందుకు నిప్పులు పోసిండ్రో

సాయిలుకు అర్థం కాలేదు. సర్‌పంచ్ కావటమే నేరమైపోయి నట్టుంది. యింతకు ముందు సీతయ్యదొర సర్‌పంచ్ సేస్తే సర్‌పంచ్ దొరన్నారు. సర్కారుగాలికి తనను సర్‌పంచ్ చేసి అతి కష్టంగా సాయన్న అన్నారేగాని, సర్‌పంచ్ సాయిలు అని గూడ ఎవరు పిలవరైరి. పిలవకుంటె పిలవకపోయిరి, తన నోట్లో మన్ను ఎందుకు పోసినట్టు?

"కాపు సార మత్తులో ఈత చెట్లన్ని నర్కేసింగ్రు కాని ఈ వూరోల్లకు కల్లు కరువొద్దని మర్సింగ్రు" అని తెల్లారి ఓ పండు ముదుసలి గుర్తు చేసేసరికి అందరు నోరు తెరిచారు.

"తట్టలు - తడికెలు, గంపలు - గుమ్ములు ఏం బెట్టి అల్లుతరు, పరాయి ఊరే గతి. అయినా ఏం పోయే కాలమిది? కూలికి యిసం తాగటం అంటె గిదేనేమో?" అంటూ ఆడవాళ్ళు నోళ్ళ మీద చేతులేసుకున్నారు. అంతేగాదు "తాగిన నోరు ఆముదాలు బుక్కిందట" అంటు మగవాళ్ళకు చురకలు వేసారు. చేసిన పనికి లెంపలేసుకున్నారు. పటేలోని పన్నాగానికి పళ్ళు కొరికారు. దొరోని మోసానికి బుసలు కొట్టారు. సాయిలు, సాయిలు భార్య ఎంకమ్మ ప్రాతం ఊరొదిలిపోయారు.

* * *

నాలుగు రోజుల తరువాత -

ఓ గుంపు ఆవేశంలో రక రకాలుగ మాట్లాడుతు వొచ్చారు.

క్రితంలో వాళ్ళు -

"అయ్యా నీ బాంచలం"

"తండ్రీ నీ కాల్ మొక్కుతం"

"మహాతండ్రీ నీ గులాపోల్లం"

"కల్లాలు చల్లగుండాలె, తమ రాసులు పెరగాలె, సాలెడు గింజలు సెప్పుండ్రి" అంటు కాళ్ళ వేళ్ళ పడె అర్ధనగ్నపు మగవాళ్ళు గుంపుగ మట్టారెడ్డి గడి ముందు నిల్చున్నారు. వాళ్ళ, వాళ్ళ చేతుల్లో వాళ్ళ వాళ్ళ పనిముట్లున్నాయి. వాళ్ళ వెంటవున్న వాళ్ళ కుక్కలు తమ తమ యజమానుల ఆందోళనను పసిగట్టి గడి వైపు చూస్తు మొరుగుతున్నాయి. గడి లోపల అరిచే కుక్క చప్పుడు ఊరంతా వినిపిస్తుంది. ఆ చప్పుడు మన ఊరకుక్క చప్పుడున్నట్లు లేదు.

అడవి జెంతువు గాండ్రించినట్టుంది.

"పటేలు బయటికి రావాలి "...... ఒకడు

"ఈత చెట్లను ఎందుకు నరికేసిండ్రో సెప్పాలి ...." మరొకడు.

"భూమాత యిచ్చిన చెట్లును గీసుకొని కల్లో, నీల్లో అమ్ముకొని బతికేటోల్లం. ఇగ ఇప్పుడెట్ల బతకాలె" అంటు గీత పనివాళ్ళ ఆందోళన.

అన్నీ వింటూ అనుకోని ఈ తిరుగుబాటుకు ఖంగుతిన్న మట్టారెడ్డి ఎటూ తోయక దిడ్డి దర్వాజ గుండా తన మనిషిని సీతయ్య ఇంటికి పంపించాడు.

కొంత సేపటి తర్వాత అతను తిరిగొచ్చి వణుకుతున్న గొంతుతో

"అక్కడి పరిస్థితి ఇంకా గందరగోళంగా వుంది. అక్కడంత ఆడోల్ల గుంపు'

"అమ్మా బుక్కెడు సలి బువ్వ"

"తల్లీ ఓ పాత చీర"

"ఈ సాపలో ఏ సాప కావాలో సూడుం(డి తల్లి" అంటూ, అందరి వాకిల్లలో, అల్లుకొచ్చిన ఈత సాపలను పరిచి, వాళ్ళిచ్చింది తీసుకొనేటోల్లు - ఈయల్ల వాళ్ళ మాటలే మారిపోయినయి.

"అదె మేం బతుకొద్దా, దొరలు, పటేండ్లే బతుకుతర" ఒకరు.

"ఆల్లకు ఎకరాల కొద్ది పొలాలు, సెలుకలున్నయి" మరొకరు.

"మాకేముంది, రెక్కాడితే డొక్కాడె" ఈతాకుతో చాపను అల్లుతు ఓ (స్త్రీ.

"ఈతాకు మా బువ్వ, ఈతాకు మా బట్ట" మరో (స్త్రీ.

ఆమె చేతిలో ఈతాకులు, అంతకు ముందు అల్లిన చాప చుట్ట చేతికి వేలాడుతుంది.

వాళ్ళ మధ్యన నడుం కట్టుకుని వాళ్లు అనే మాటలను బలపరుచుతు, అనవల్సిన మాటల నందిస్తు నిలుచుంది ఎంకమ్మ. ఇల్లు ఎల్లని దొరసానులు జరుగుతున్నదేందో

"పురుడునాడు పెట్టిన పేరు నారాయణ.
పెరుగుతువుంటె పిలుస్తున్న పేరు నారిగ
ఇపుడు ఆ రెండు పేర్లు ఆరిపోయినయి"

"వూరి దొర ఏమంటుండో" గుంపులోని ఓ పెద్దమనిషి ప్రశ్న

"చిన్నపుడు తల్లి ఆకిలి ఊకుతుంటె, ఆకిలి చివర్న పేడను కూడేసేది. కాస్త పెరిగినంక రేల ఆకును నోట్లో పెట్టుకుని ఈల వేస్తు మా గొర్రెలను, మేకలను మలుపుతు వాటి పిల్లలకు పాలు కుడుపేది. పెద్దయినంక తండ్రి అరక ఎనక వాని అరకను నడిపేది. బండి కడితే కోడెలను దౌడు తీయించేది. వాడు మా దగ్గర పెరిగినోడే. ఈయల్ల పాము కరిసిందని బయట పెడితిమా పోలీసు కేసయితదని అంటున్నాడు దొర" అప్పుడే అక్కడికొచ్చిన సర్పంచ్ సమాధానం. సర్పంచ్ దొర పంజరంలోని చిలుక.

అదే మాట వాకిళ్ళు దాటింది. వాడలు దాటింది. పొద్దు బారెడెక్కే వరకు ఊరంతా పాకింది.

నారాయణకు పేళ్ళీడు వచ్చినా దొర అప్పు ఇవ్వ లేదు. ఇచ్చినా యియ్యకున్నా ఈ ఏడు కొడుకు పెళ్ళి ఎట్లనన్న సెయ్యాల్సిందే అని ఈ మధ్య తండ్రి రాజయ్య అంటువుండె

"పోలీసుకేసయితే పీనుగను పగలజీరవల్సి వస్తది" గ్రామాధికారి ప్రకటన.

"సచ్చినోడైతే రాడు గదా, నవిసే సచ్చిండు నా కొడుకు"

అడిగిన వాళ్ళతో అన్నాడు రాజయ్య.

మాల వాడంతా నోరుమూసుకున్నా, కళ్ళు మాత్రం కన్నీటిని కారుస్తునే వున్నాయి. రాజయ్య కొడుకును తలచుకొని తలచుకొని ఏడుస్తున్నాడు. తల్లి చచ్చినంక తను కంటికి రెప్పలగా కాపాడుకొన్నది చెప్పుకొని చెప్పుకొని ఏడుస్తున్నాడు "సెయ్యెత్తు కొడుకు సాటంత సాతీ" అంటు రొమ్ము కొట్టుకుంటు వున్నొక్కడు పోగ అన్ని శక్తులు ఉడిగిపోయి కుప్పకూలి పోయిండు రాజయ్య.

★ ★ ★

అది దొర భవంతిలోని మధ్యహాలు. అందులో అంతకంటె ముందు తరం వాళ్ళు చేయించిన నగిసీలు చెక్కిన కుర్చీలు వేసి వున్నాయి. వాటికి ఎదురుగ టీ పాయ్ వున్నది. ఆ హాల్లోని గోడలకు వాళ్ళ వంశస్థుల ఫోటోలు వున్నాయి.

సాయంత్రం వేళ....

భవంతి చుట్టువున్న రకరకాల చెట్లు, పూలు, అవి వెదజల్లే పరిమళాలు. పెద్ద దొరసాని మల్లెలను మాలగ అల్లుతు ఓ కుర్చీలో కూర్చున్నది. పని మనిషి ఓ పల్లెంలో మామిడి పండ్లు తెచ్చి టీ పాయ్ మీద పెట్టి దొరసాని మాట కోసం చెవులుంచి, సైగ కోసం కళ్ళుంచి నిలుచుంది.

"రామి, పంతులు వస్తున్నాడేమో చూడు" అల్లుతున్న పూలవైపు చూస్తు అన్నది. పని మనిషి అక్కడి నుండి కదిలి

భాష కందని శబ్దం చేస్తూ అందిన చోటును అందుకున్నాయి. క్షణంలో టైగర్ ఊర కుక్క నోళ్ళల్ల రక్తం వొడుస్తున్న మాంసం ముద్దలుగ మారిపోయింది.

మట్టారెడ్డి నోరు తెరిచి చూస్తుండిపోయాడు.

ఏప్రిల్ 1995 రచన

ఆవూరు రోడ్డుమీద లేదు. అయినా అక్కడ బస్సు స్టేజి వుంది. బస్సు ఆగింది.

ఆ రోజుకాక మరునాడు దీపావళి పండుగ. ఆ వూరి ఆడపడుచులందరూ తమతమ పిల్లలతోటి, భర్తలతో బస్సు దిగుతున్నారు.

ఊరు రోడ్డుకు ఆరేడు కిలోమీటర్ల దూరంలో వుంది. అక్కడినుండి ఊళ్ళోకి గుర్రపు బండ్లు నడుస్తాయి. అప్పుడే బస్సుదిగి యశోద తన పాపను ఓ చేతిలో పట్టుకొని బస్సుదిగింది. వెనకాల ఆమె భర్త రెండు చేతుల్లో లగేజీతో దిగాడు. బస్సు కదిలింది.

గుర్రపు బండివాడు "రండమ్మగారు రండి. పోయిన దీపావళికొచ్చిపోతే మళ్ళీ ఈ రోజు గుర్తొచ్చిందా మా ఊరు" అంటూ యశోద భర్త చేతిలోని లగేజీ తాను తీసుకొని తన బండివైపు నడిచాడు.

భార్యాభర్తలిద్దరు నవ్వుతూ అతన్ని అనుసరించి బండెక్కి కూర్చున్నారు. గుర్రం కదిలి పరుగులాంటి నడక సాగించింది.

పాప తల్లి ఒళ్ళో నుండి లేచి వెళ్ళి తండ్రి తొడమీద కూర్చొని నడుస్తున్న, కదులుతున్న గుర్రపు తోకను చూస్తూవుంది. మధ్యమధ్యన ఎడమచేత్తో తన జుట్టును దువ్వుకుంటూ తనలాంటి తోకే గుర్రానికి వుందే అనుకుంటుంది.



"ఇప్పుడే వూళ్ళో వుంటున్రమ్మగారు."

"గుంటూరులో."

"చాలా దూరమే."

"దూరమే" అంటూ భర్తవైపు చూసింది. అతను ఏం చేస్తాం మన రాత అన్నట్టు చూశాడు.

తల్లి తండ్రి యిద్దరు వొకరినొకరు చూసుకోవడం, చూసి పాప తన నాలుకను బయటకు చాచి కళ్ళను మూస్తూ, తెరుస్తూ వెక్కిరించింది.

"అసలు మనిషి పుట్టి పెరిగిన వూరొదిలితేనే బాగుపడతరు"- రాజయ్య.

"నిజమా?" యశోద.

"అవును యశోదమ్మగారు! ఈ వూరొదిలి యింకే వూరు పోయిన ఈ కష్టానికి కడుపునిండా బువ్వ వుండేది, కంటికి నిద్రుండేది. ఈ వూళ్ళో కరువైనవి." యశోద వింటోంది.

వున్నట్టుండి పాప "అగ్గో-అగ్గో" అంటూ తన చూపుడు వేలుతో తాడిచెట్టు ఎక్కుతున్న వ్యక్తిని చూపెస్తుంది. పాప మాటలు ఎవరూ పట్టించుకున్నట్టు లేదు. పాప అటువైపే చూస్తోంది.

రాజయ్య చెపుతూనే వున్నాడు.

"నీ పెండ్లికి ఈ బండి మీదే చుట్టాలను తోలుకొచ్చిన గుర్తుందా? అంతకు ముందే పదేండ్లనుండి ఈ బండిని తోలుతున్న."

"రోజు ఓ పది యిరవై దొరకవా?" యశోద.

"అమ్మా యిరవై! ఏదో పండగల పబ్బాలకు తప్ప మిగతా రోజుల్లో పది పన్నెండే. వాటిల్లోనే గుర్రంగడ్డి, మాతిండి, ఈ పనె ఇంత, యిండ్ల మోపం లేదు, కర్తిలేని పని కష్టమే తప్ప-"

"అవును. రోడ్డుమీద చిన్న పాకలో మిరపకాయ బజ్జీలు, పకోడీలు అమ్మిన వెంకయ్య తాత ఈ రోజు భోజన హోటల్ పెట్టాడు, భవంతి కట్టాడు" యశోద.

"అంతెందుకు కల్లు మండవాల పొంటె కారపు శనగలు, చుట్లు అమ్మిన జబ్బార్ ఈయాల్ల లారీలకొద్ది దోసకాయల బేరం చేస్తున్నాడు."

"అక్కడవున్న రాసులు అతనివేనా?" యశోద.

"ఆ రైతుల దగ్గరకొని రాసులు పోసి వుంచుతాడు. బెజవాడ నుండి హైద్రాబాద్ నుండి వొచ్చి లారీలకు లారీలే కొనుక్కు పోతారు. రైతులకు పైసలు గూడ వాళ్ళిచ్చినాకనే యిస్తాడు. మద్యన మంచి గిట్టుబాటే వుంటది."

"నీవు ఏదైనా వ్యాపారం చూడకపోయావా?" అన్నాడు యశోద భర్త కాస్త కదిలి కూర్చుంటు.

వెంటనే యశోద తన భర్త మూతి దగ్గర దోసిలి పట్టింది ఓరగా చూస్తు. ఏమిటన్నట్టు చూశాడు.

"ఏం లేదు. మీరు నోరు విప్పారుకదా ముత్యాలేమన్నా రాలుతాయేమో అని-" అంటూ నవ్వింది.

"ఛల్" అంటూ భార్య నెత్తిమీద సుతారంగా కొట్టాడు. అది చూసిన పాప లేచి మూతి బిగిస్తూ తండ్రిని కొట్టి తల్లి ఒళ్ళోకెళ్ళి కూర్చుంది.

"పరే మళ్ళీ నాదగ్గరకి రావొద్దు. అమ్మదగ్గరే వుండాలి" అంటూ బిడ్డను బెదిరించాడు. తల్లి మెడ చుట్టూ చేతులు వేసి తన ముఖం మీదికి తల్లి ముఖాన్ని వొంచుకొంది పాప.

"నేను బేరం చేద్దామనే చూసిన సారు"

"ఏం బేరం?"

"పొయిల కట్టెలు. ఈ కనిపించే కంప చెట్లను కొట్టేచ్చి, చెలిగిచ్చి లారీలు నింపాలి. కాస్తో కూస్తో గిట్టుబాటు అయితదిగానీ మొదలు కొట్టేటోల్లకు కూల్లు కావాలే. వాళ్ళు ఒక్కరోజు ఆగరు. కట్టెలేమో ఎంటనే అమ్ముడుపోవు. ఊరూరా యిదేనాయే-"

"అవునుగానీ రాజయ్యా రాధ వొచ్చిందా?"

"ఏ రాధమ్మగారు...రామయ్య పటేలు బిడ్డా-"

"ఆ!"

"వొచ్చింది. నిన్ననే వొచ్చింది. నేనే నా బండి మీదనే తీసుకపోయిన."

"ఒక్కటే వొచ్చిందా?"

"ఆ! ఆ! పిల్లలేదు, జెల్లలేదు. ఒక్కటే వొచ్చింద. పెనిమిటి గూడ రాలేదు."

మా ఆయన చూడు. నవ్వొదలడు అన్నట్టు తన భర్తవైపు చూసింది. ఆయనేమో బాటకిరువైపులకున్న చెట్లను చూస్తున్నాడు. పాప మాత్రం గుర్రంపు తోకనే చూస్తుంద.

యశోదకు చిన్నప్పటి జీవితం కళ్ళముందు కొచ్చింది.

** ** **

ఆ రోజుల్లో వాళ్ళ వూళ్ళో నాలుగవ తరగతి వరకే వుండేది. అంతవరకే చదివి వూర్కొంది రాధ. తాను పట్టణంలో వున్న తన మేనమామ దగ్గరికి పోవటంవల్ల కాస్త ఎక్కువ చదవగలిగింది. ఎక్కువగా



కలిసి తిరిగే వాళ్ళు, తెలవు రోజున రేగుపళ్ళు ఏరుకోవ డానికీ, బావి దగ్గర బంతిపూలు తెచ్చుకోవటానికి కలిసి వెళ్ళేవాళ్ళు. బతుకమ్మలను తీర్చుకోవటం అంటే భలే సరదాగా వుండేది.

ఈలోపున గుర్రం బండి యశోద వాళ్ళ తల్లిగా రింటి ముందాగింది. యశోద వెల్లెలొచ్చి పాపనందు కొంది. బండి దిగి యిద్దరూ యింట్లోకి నడిచారు.

"ఆ రాజయ్య ఎంతివ్వమంటావు" యశోద తండ్రి.

రాజయ్య బండిదిగి ఎదురుపోయి "ఎన్నడైనా నేను అడిగిన్నా సాహుకారె తమరెంతిస్తే అంతే" అంటూ చేయి చాపాడు. ఓ రెండు రూపాయిల కాగితం రాజయ్య చేతిలో వాలింది. బండి కదిలింది.

** ** **

సాయంత్రం సూర్యుడు పడమట మునిగిపో తున్నాడు. యశోద తన పాపను నడిపిచ్చుకుంటూ తన వూరి గూర్చి, ఆ వూరి వీథుల్లో కనిపించే బండ్ల గూర్చి, అటు ఇటు తిరిగే మేకల గూర్చి చెప్పుతూ నడిపిస్తుంది. అక్కడక్కడ ముడుచుకొని పడుకున్న కుక్కల చూసి నపుడు మాత్రం పాప తల్లి చేయిని వొదిలి కాళ్ళ నడుమ నక్కిపోతుంది.

రాధ వాళ్లది పెద్ద భవంతి. చుట్టూ ప్రహరీ గోడ, దానికో పెద్ద దర్వాజ, దాన్ని దాటి లోపలికి పోయింది యశోద, చుట్టూ చూస్తు" అమ్మో! యిది ఎవరిల్లు?" వచ్చీరాని మాటలతో.

"ఇదా...నా ఫ్రెండ్ ఇల్లు."

"ఆ! ఈ వూళ్లగూడ నీ ఫ్రెండున్నదా?"

"ఆ! వున్నది. అదిగో ఆ వరండాలో ఆ బంతిపూల రాసి ముందు కూర్చొని పూలు కుడుతుంది చూడు ఆమె."

బంతిపూలను తోరణాల కోసం దారానికి గుచ్చుతూ ఆ పనిలో మునిగిన రాధ అనుకోకుండా బయటి దర్వాజ వైపు చూసింది. అంతే-చేతిలో దారం వున్న సూది,

రచయిత: బోయ జంగయ్య

దానికి ఎదురుగా మరో చేతిలో బంతిపూవు, ఒక్క క్షణం అలాగే వుండిపోయి, వాటిని కిందేసి "యశు" అంటూ లేచి ఎదురెళ్ళి కౌగిలించుకుంది, బుగ్గమ గిల్లింది రాధ. నుదుటిమీద మునివేళ్ళతో కొట్టింది యశోద. జడబట్టి లాగింది రాధ. కొంగుపట్టి గుంజింది యశోద. బిత్తరపోయి చూస్తుంది పాప. సుతారంగా కొట్టు కున్నారు.

మనసారా నవ్వుకున్నారు.

చెదరిన వెంట్రుకలను సవరించుకుంటూ, జారిన కొంగులను సర్దుకుంటు-

"ఎప్పుడొచ్చావే రాధా!"

"నిన్న."

"నీవు?"

"ఈరోజు ఉదయం."

"మరి మీ..."

"వొచ్చారు...మరి..."

'వొస్తారు."

"ఈ జన్మలో చూపిస్తావా?"

"రాధ చూపులు ఎదురుగా బిత్తరపోయి చూస్తున్న పాపమీద నిలిచినవి.

"మమ్మి" అర్థంకాని చూపు.

"ఆ! ఆంటీకి నమస్తే చెప్పు"

"అదేంటే అత్తయ్య అనలేవూ?"

"ఆంటీ అంటే గూడ అత్తయ్యే!"

"ఏదీ అనను అన్నట్టుగా ఓ బెట్టుసరిని ప్రదర్శిస్తూ తల్లిని అతుక్కుపోయింది పాప.

"రావే రా!" అంటూ లాగింది రాధ పాపను.

"హూ" అంటూ గునిసింది పాప.

"అమ్మ బుద్ధులా."

"కాదు తండ్రివే."

"అంటే మా అన్నయ్య అంత."

"అని నేననటం లేదు తల్లి."

"వొచ్చారుగా!"

"రాకుండా ..... వుంటాడా-
మనం లేకుంటే మనోవి పని"

రాధ నవ్వి పాప చేయి పట్టుకొని పూల రాసి వైపు తీసుకెళ్ళి బుల్లి పీటమీద కూర్చోబెట్టింది.

"అత్తయ్య లేదా?"

"వుంది. గారెలు, బూరెలు చేస్తోంది."

"ఏ యింట్లో చూడు అవే! తినలేక చస్తున్నామె."

"ఏదో వూరోళ్ళం, అవి తప్ప మేం ఇంకేం చేసుకోగలం. మీరంటే రకరకాలు తయారు చేసుకుం టారు."

"మామయ్యలేడే? మీ వదిన వాళ్ళ తల్లిగారింటికి వెళ్ళిందా?"

"హొదిన, బిడ్డ వెళ్ళిపోయారు. వాళ్ళ వెనకాలే అన్నయ్య వెళ్ళాడు."

"మరి నీ వెనకాల-"

"వొస్తున్నారు."

"సంక్రాంతికా?"

"కాదు- దీపావళికే."



"ఏమో అమ్మా!"

"ఆయనకి ఎన్నిపనులు...వ్యవసాయం, వ్యాపారం."

"కోళ్ళఫారం లేదా?"

"అదేమిటి?"

"అది ఓ వ్యాపారమే. ఒక్కరోజు వాటిని చూడ కుంటే వంద. మరునాడు రెండొందలు-ఫినిష్."

"అదేం లేదులే. వాస్తారు."

పాప బంతిపూల రాసిమీద పడి పువ్వులన్నింటిని పట్టి చూస్తు మధ్య మధ్యన ఓ పూవును తీసుకొని తలలో తురుముకుంటుంది. కానీ అవి నిలువలేక రాలిపోతున్నవి.

"నీ బిడ్డ ఎంత అందంగుందే. చిన్నప్పుడు దీని చెంపలు లావుగా వుండేవి యిప్పుడు కొంచెం తగ్గి ముద్దొస్తూవుంది."

"పాల బుగ్గలు అంటే, పెరుగుతువుంటే అ... యింతకు నీకు..." అంటూ యశోద రాధ కళ్ళల్లోకి చూసింది.

రాధ నవ్వింది.

యశోద నవ్వలేదు, ఆలోచిస్తోంది. పాప పువ్వులను ఏరుతూనే వుంది.

"ఏమిటే అలా చూస్తున్నావు" రాధ.

అయినా యశోద చూస్తూనే వుంది. రాధ చిన్నప్పటి నుండి చాలా హుషారుగా. ఎంతో ఆరోగ్యంగా, కిలకిల నవ్వుతూ వుండేది. ఇప్పుడు ఆరోగ్యంగా వున్నా! ఆ నవ్వు లేదు, ఆ హుషారు లేదు. తనకు పిల్లలు లేరని బాధ ఆమె ముఖంనిండా. ఐదున్నర అడుగుల పైవే ఎత్తు రాధది. రాగి, బంగారం కలపోసిన రంగు. అజంతా సుందర్ని అచ్చుపోసి తీసిన విగ్రహం. కాటుక పెట్టక పోయినా కనుగుడ్ల చుట్టూ నల్లని కనురెప్పలు, పై పెదవిపైన, కుడి బుగ్గకింది భాగాన పెట్టినట్టే నల్లని పుట్టుమచ్చ.

"చూడు రాధ. ఆలస్యమైనా ఫర్వాలేదు. నీకు నీలాంటి బిడ్డ పుట్టాలి."

"అంటే?"

"ఏం లేదు. ఈసారి మనకు కొడుకు తప్పదు. ఆ తర్వాత నీకు బిడ్డ పుడితే వానికి చేసుకుంటా" సీరియస్ గానే అన్నట్టు అనిపించింది.

రాధ యశోద కడుపువైపు చూస్తూ "మళ్ళీ అప్పుడే" అంటూ నవ్వే రాధ నవ్వుతో యశోద తన నవ్వు కలిపింది.

ఎందుకు నవ్వుతున్నారో తెలుసుకోలేని పాప యిద్దర్ని పూలతో కొడుతోంది. అప్పుడు పాప ముఖంలో ఎంత నిష్టూరం?

"ఏిా ఆయన్ని తీసుకురాలేదే?"

"అబ్బా! వొచ్చినోళ్ళకు పెద్ద మర్యాద చేసినట్టు" దెప్పి పొడిచేటప్పటి కదరికతో "అరె, అవునే అమ్మా... ఓ అమ్మా-యసు వొచ్చిందే" అంటూ లోనికి పోబోయే రాధతో-

"మాడే ఈ చిన్ని కడుపులో యింకేమీ పట్టవు. నీవు ఏం ప్రయత్నం చేయకు. నిన్ను చూస్తే అన్నీ తిన్నట్టేనే."

"అ" అంటూ కుడిచేతి వేళ్ళతో నోటిని మూసు కుని ఎడమ చేత్తో కుడిచేయి మోచేతిని పట్టుకుని వింతగా కనుగుడ్లను తిప్పుతూ చూసింది.

"అమ్మగారు ఈ మామిడాకులు యిక్కడ పెట్టనా?" అంటూ తాను మోసుకొచ్చిన మామిడాకు గోనె సంచిని దించాడు పసులకాసే జీతగాడు.

"రావే యసు వంటింట్లోకి పోదాం. అమ్మ యిప్పట్లో బయటికి రాదు" అంటూ అక్కడినుండి కదిలారు.

"వాళ్ళు తనను రమ్మనకుండానే పోవడం గ్రహించిన పాప మూతిని గుండ్రంగా చేసి "హా నేను న్లాను" అంటు పువ్వులను ఎందర వందరచేసి విసురు తుంది. అది గమనించిన రాధ వెనక్కు మళ్ళి "ఓ తల్లీ రావే, నీకు బూరెలు తినిపిస్తా" అంటూ ఎత్తుకుని బుగ్గపై ముద్దాడి కడుపుపై వేళ్ళతో రాస్తు "కడుపు ఖాళీగా వున్నట్టుందే అమ్మమ్మ ఏం తినిపిచ్చలేదా?"

"ఎందుకు తినిపించలేదు? పొద్దుటినుండి ఒకటే తిండి" అంటూ లోనికి నడిచారు.

దీపావళీ! వేగ రా!



చీకటి రాత్రి రక్కసుని చిందు పసందులు నందు గొందులన్
ప్రాకటమై చెలంగి చెలువారగ జూచిన నిస్సహాయులౌ
లోకులు, వేగ వెల్గుల విరోధి వధింతు వటంచు యెంచి నీ
రాకకు వేచినార లవురా! పటు తేజము జూప వేగ రా!

*** *** ***

మాసిన నల్ల మబ్బు తెర మాదిరి భూమికి, నాకసానికిన్
నేసిన చీకటిన్ తొలగ నేర్చిన జాణ, జనాళి మానసా
కాసపు వీథిలోన తొలు కాడెదు బాధల వోలు చీకటిన్
దోసిట దూసి దోహలపు దొంతర కూర్తువు గాని వేగ రా!

*** *** ***

సంతత మంతరంగమును శాంతిని కూర్చెదు మేటి వెల్గు! అ
శ్రాంతము గుండెకోన మనజాలెదు మాయని మంచి వెల్గు! మా
కింత యొసంగు చాలు! ఫలమేమిటి కల్గిన కాంతిపుంజ మ
త్యంత మనంత మంతకము! తాకిన కాల్చు గుణమ్ము కల్గినన్!

—జోస్యము విద్యాసాగర్



(2)

రాధ అత్తగారి వూరు పెద్ద వూరే. ఆ వూళ్లో రకరకాల వృత్తుల వాళ్లు నివసిస్తున్నారు. వాళ్లలో సీతయ్య పటేలు ఒకడు. ఆయన భూమి ఊరికే ఆనుకొని ఉంది. ఊరికి దూరాన రేగడి కొంత వుంది. మొత్తానికి ఆ ఊరికి ఆయనే పెద్ద భూస్వామి. ఊరు ప్రక్కనే వున్న ఊరబావి ఆయనదే. అది చాలా పెద్ద బావి. దానికి ఆనుకుని ఓ పెద్ద రావి చెట్టు. చెట్టు మొదట మైసమ్మ గుడి. ఆ బావి పదెకరాలను పారిస్తువుంది. వేసవిలో ఆ వూరు జనం త్రాగడానికి ఆ బావినీరే తీసుకెళ్లతారు. ఆ బావి ఎండిపోయినట్టు దాఖలాలు ఏమి లేవు. బావికి పడమర పొలం, తూర్పున దొడ్లు, దొడ్లను ఆనుకొని గడ్డి వాములు, చొప్పకొటార్లు. ఆ తరువాత పశువుల కొట్టాలు ఉన్నాయి. మొదట ఆవూళ్లో బావికి ఆయిల్ ఇంజన్ తెచ్చింది సీతయ్య పటేలే. ఆ తరువాత బావికి ముందుగ కరెంటు మోటారు పెట్టించింది గూడ ఆయనే. పుట్లు పండించేది ఆయనే. ఆ కాలంలో ఎంత వరకు చదువుకున్నాడో తెలియదు. కానీ జీవితాన్ని కాలాన్ని బాగా చదివిన వ్యక్తి. అంతేకాదు అవసరాన్ని బట్టి భారత భాగవతాల్లో నుండి తగు రీతిన ఉదాహరణలిస్తూ ఎంతటి జటిల సమస్యనైనా ఇట్టే తేల్చేస్తాడు. ఊళ్లో వాళ్ళందర్కి ఆయనంటే ఓ సదభిప్రాయం వుంది. దాదాపు ఎనభై ఏండ్లు పై బడ్డప్పటికీ ఆయనలో అంత వయస్సు కన్పించదు. మనిషి సన్నగా గట్టిగా ఉంటాడు. రోజూ ఇంటినుండి బావి దగ్గరికి నడిచే వస్తూ పోతూ ఉంటాడు.

ఒక రోజు సాయంత్రము బావి దగ్గరి కుప్ప ముందు నులక మంచం మీద కూర్చొని వున్న సీతయ్య పటేలుకు ఆయన కుమారుడు పాండయ్య పొగ చుట్ట చుట్టి తంబ్డికిస్తూ నిలుచున్నాడు.

మూడు పదులు నిండిన పాండయ్య మంచి ఆజాను బాహు. ఆరోగ్యవంతుడు. అప్పటి ఏడవ తరగతి వరకు చదువుకున్న ఆయనకు కాస్త ఇంగ్లీషు కూడా తెలుసు కానీ మాట్లాడలేడు.

"రేపు -పొగాకు లారీ నింపుకొని గుంటూర్కు పొయ్యొస్త"

"ధర ఉందంటనా?" సీతయ్య

ఉండకపోద్దా — రోజులు గడిస్తే ఇంకా తగ్గొచ్చు"

"గట్టు జాతర అయినంక పోతే బాగుంటదేమో"

పాండయ్య చప్పుడు చేయలేదు.

"ఏం లేదు— కోడలి పిల్లను దేవుని దగ్గరకు తీసుకెళ్లి ఇంటి దీపారాధన చేయించి, ఓ రోజు నిద్ర చేయిస్తే దాని కడుపున ఓ కాయ కాస్తే చూడాలని వుంది. నా కాలము కావొస్తుంది. ఊరు పొమ్మంటుంది కాడు రమ్మంటుంది."

"దానికి పిల్లలు పుడతారన్న నమ్మకం నాకు లేదు. గట్టుకుపోవాలంటే దాన్నే వెళ్లి రమ్మను"

"ఇద్దరుపోతేనే పుణ్యముంటుందని"

'ఏం పుణ్యమో ఏం పాపమో — పిల్లలు అయ్యేది వుంటే ఒక్కరు పోయిన అవుతారు. యిద్దరు పోయిన అవుతారు. పనిడిచిపెట్టి నేను పోలేను. ఆమెనే పొయ్యి

చిత్రం: యస్. పావన్

రమ్మను" అంతలోనే గట్టి కొటారులనుండి అంబో తును తరుముకొస్తూ సీతయ్య జీతగాడు. ముందు అంబోతు ఆ వెనక జీతగాడు. అది చూసిన సీతయ్య పటేలు "ఎందుకురా దాన్ని అట్లా తరిమి తరిమి కొడుతున్నవ్, మేయనీయరాదు".

"మేయడమా ఇంకేమన్నవా, మేసేది మేసిపోతే బాగనేవుండు, పొద్దున లేస్తే ఆవుల్లనే ఉంటది"

"కోడే ఆవులల్ల ఉండకపోతే యింకెక్కడ వుంటుం దిరా చిత్రంగా చెప్తుతవ్"

"ఉండేదేదో మంచి గుంటే బాగుండు. అన్నిటిని పొడుస్తూ దేన్ని మేయనియ్యదు"

"ఆవుల కేసిన గడ్డంత మేస్తది. కొట్టు దాన్ని అవతలకి కొట్టు" పాండయ్య

"మాదగ్గర దేవుడిచ్చిన గడ్డి దేవుని కోడె మేస్తే మేయనీ. గడ్డి మేసిందే చూస్తిరిగానీ, దాని వల్ల మన దొడ్లల్లో ఎన్ని కోడెలు కలిగినవో చూసింద్రా!"

"నిజమే పొద్దున ఈన్న పుల్లావుకు అచ్చం దీన సుంటి కోడె దూడ పుట్టింది. ఆ వూపిరం ఆ చెవులు అచ్చం యిదే అనుకో."

"నేను పేటకెళ్ళి లారీ మాట్లాడుకొస్త" అంటు పాండయ్యతన సైకిల్ మోటారును స్టార్ట్ చేసుకొని పోయాడు.

ఈ రోపున జీతగాడు దొడ్లోకి వెళ్లి పుల్లావు పెట్టిన కోడె దూడెను ఎత్తుకొచ్చి సీతయ్య ముందుంచాడు.

"అవునేమిర అచ్చం అట్లనే వుందిరా! అందుకేర్రా నేను అనేది, దాని వల్ల మనకు లాభమేర" అంటూ దూడను నిమిరాడు. అది సరిగ్గా నిలువలేక పోతూంది.

"పెద్దగయితే బండికక్కరొస్తది. రేపో మాపో కర్రావు ఈనుతది. అది కోడెను పెట్టినా రెండు ఒక్క జోడి!"

"తీసుకెళ్ళు తల్లి దగ్గర ఒదులు. ఆవు పాలు పిండుకెళ్లి పటేలమ్మకివ్వు. జున్ను కాసుద్ది"

రంగయ్య దూడను ఎత్తుకొని దొడ్ల వైపునడిచాడు. సీతయ్య లేచి ఇంటి వైపు నడిచాడు.

చీకటి పడింది.

సీతయ్య గారిల్లు పెద్ద భవంతి. ముందు పెద్ద వరండా. దాని పక్కనే వెనక వున్న వంటగది వరకు పోయే మరో దిడ్డి దర్వాజా. దిడ్డి దర్వాజా దాటగానే పెద్ద ఖాళీ స్థలం. అందులో పిడకల గూడు. పొయ్యిల కట్టెలు పేర్చి వున్నాయి.

"పటేలమ్మా"

"ఎవరు" ఇంట్లో నుండి ఆ యింటికోడలు రాధమ్మ.

"రంగన్ని"

"వొస్తున్నా" వరుసగా వున్న దర్వాజాలను దాటు తూ వస్తూ వుంటే సన్నగ మొదలైన మెట్టెల చప్పుడు రాను రాను మరింతై వాకిట్లో ఆగినవి. తడిచేతులను కొంగుకు తుడుచుకుంటు రావడం వల్ల గాజులు కాస్త సందడి చేస్తున్నవి.

"పల్లావు ఈన్నది" అంటూ పాలచెంబును ఆమెకు అందించడానికి ప్రయత్నిస్తూ.

"ఎప్పుడ్రా" కొంగును నొంటికి చెక్కుతూ

"ఈయాల్ల అమ్మటాలప్పుడు"

"ఏం దూడ"

"తమరు ఈ యిండ్ల అడుగు పెట్టిన్నుండి కోడెలే కోడెలు"

"తమరి తల్లిగారిచ్చిన కర్రావు గూడ రేపోమాపో యీనుద్ది. అది గూడ కోడెను పెట్టినా యిగనూడు రెండింటిని బండి కట్టొచ్చు" అంటూ రంగడు బావి వైపు, రాధమ్మ యింట్లోకి నడిచారు.

మరునాడు పుదయం బయటి నుండి యింట్లోకి వస్తూనే—

"అమ్మాయి రాధ కన్పడం సిద్ధమౌతుంది". సీతయ్య పటేలు కోడల్ని పిలిచి చెప్పాడు.

"ఆయన పొద్దున్నే గుంటూరు పోయిండ్"

"నాకు తెలుసు లేవమ్మా, వాడు రాడు. నీవేపోయి ఆ దేవునికి దీపారాధన చేసిరా"

"అట్లాగే ఓ ఆవు—దూడను తీసుకుపోయి ఆ దేవుని మెట్లదగ్గర కట్టేసిరా. రంగనికి చెప్పిన. వాటిని కూడ కన్పడం వెనుక కట్టుకొస్తాడు."

రాధమ్మ మాట్లాడలేదు. ఆమె ఆలోచనలు చాలా లోతుల్లోకి వెళ్లాయి. తన కడుపు పండనందుకు చూప

గారికి ఎంతో ముదిగా వున్న సంగతి గ్రహించింది. తన భర్త తనను ఎందుకు గుర్తించడో మాత్రం ఊహించ లేకపోతూంది. పెళ్ళయిన కొత్తలో చాలా మంచిగ మాసేవాడు. రాను రాను తన గుర్చిన ఆలోచనే మర్చిపోయాడు. అనుకుంటూ మౌనంగా నిలిచి వున్న రాధ కళ్లలోని నీళ్ల రెప్పలను తన్నుకొని బుగ్గలను దాటి పడుతున్నాయి. ఆమె చేతిలో చీరకొంగు దారాలు వేరు వేరై పోతున్నాయి.

"ఎన్నో దేవుళ్లకు మొక్కగా మొక్కగా వాడు పుట్టింది, వాడికేమి తెలుసు. వాడు నిన్న మరో పెళ్లి చేసుకుంటా నంటేనే నాగుండె లవిసిపోయినవి. ధాన్యం, ధనము, దొడ్లు, పశులు ఎన్ని వుంటే అంత మంచిదే. వాటి వల్ల ధైర్యం పెరుగుద్ది. గౌరవ మరియా దలు పెరుగుతవి. కానీ ఒక్క పెళ్లం కంటే ఎక్కువ వుంటే మనిషి విలువ తరుగుద్దని మరీ మరీ చెప్పాను."

రాధ ఏడుస్తూనే నిల్చుంది. పాతికేళ్ల వయసు ఆమె ప్రతి అణువులో కనిపిస్తు వుంది. ఏడుస్తువున్న కోడలిని మాస్తు వున్న సీతయ్య కనులు చెమర్చాయి.

"నీవా అత్త వుంటే బాగుండేదమ్మా. నేను ఎన్నడు చేసిన పాపమో ఆమె నాకు దూరమై ఈ ఆస్తి అంతా ఆమె పెంచిందే" తన భార్య గుర్తుకు రాగానే సీతయ్య ముఖంలో మార్పువొచ్చింది.

"దొర కచ్చడం తయ్యార్" రంగడు వాకిట్లోనుండి కేకేసాడు.

"అన్ని సర్దుకుని వెళ్ళు, ఓ పూట నిద్రచేసి వస్తే బాగుంటుంది" అంటూ తాను వాకిట్లోకి నడిచాడు.

3

కచ్చడం బండ్ల బాటన నడుస్తు వుంది. బాటకిరు ప్రక్కల బాగా పెరిగిన కామంచగడ్డి, చెట్లమీద పక్షుల చప్పుడు, నీలి ఆకాశాన ఎగిరిపోతున్న తెల్లని కొంగల గుంపు, దోవకు అడ్డంగ పరుగెడుతున్న ఉడుతలు.

కచ్చడంలో పరచిన పరుపుమీద రాధ కూర్చొని వుంది. రంగడు కచ్చడాన్ని ఒకే మేరలో నడుపు తున్నాడు. కచ్చడం వెనక తాడుతో కట్టిన తెల్లని ఆవు కచ్చడంతోపాటే నడిచి వస్తోంది. దాని మూడు నెలల కోడెదూడ తల్లివెంబడి నడుస్తు మధ్య మధ్యన గంతులు వేస్తూ నడుస్తోంది.

"రంగడూ! ఆ కోడె దూడను కచ్చడంలో వేసు కుంటే? చిన్న ప్రాణం నడవలేకపోతుంది."

"ఆ అది అంతే దాన్ని పట్టుకున్నా ఆగదు."

రాధ దూడవైపు మాస్తూ వుంది. కాటుక పెట్టిన కళ్ళు చిన్న పూపిరం. కుంచెలాంటి తోక ఎంత బావుం దని!" అని అనుకుంది.

"ఈ లేగదూడ కూడా ఆ ఆంబోతుకే పుట్టిం దటర."

"అ, కానీ దీని తల్లి కొంచెం పొట్టిరకం. ఇది కూడా పొట్టిరకమే అయ్యేటట్టుంది."

కమిశ కర్రను గదమకింద పెట్టుకుని వెనుక వస్తున్న ఆవు దూడను మాస్తూ అన్నాడు. రంగడు తన మాపు లను అనుకోకుండా రాధ మీద నిలిపినాడు. పల్లికిలో పెళ్ళి కూతురులా కూర్చుంది. బంగారు బొమ్మకు పట్టుబట్టలు కట్టించినట్టుంది. పటేలమ్మకు కొడుకో, బిడ్డో పుడితే ఎంతబాగుండు అనుకున్నాడు.

బాటలో రాళ్ళు రప్పలు వుండడంవల్ల కచ్చడం కాస్త

కుదించినట్టు కదులుతూ నడుస్తోంది. రాధ దృష్టి రంగని వైపు మళ్ళింది.

రంగడు బలంగా వున్నాడు. కోరమీసాలు, తెల్లని పలువరస, వాడు తొడుకున్న బనియన్ వదలిన దండ రెక్కల కండలు. రాధకు వున్నట్టుండి నవ్వొచ్చింది. వాడు అలా వున్నందుకు కాదు. వాడిని చూడగానే వూళ్ళోని ఆంబోతు గుర్తొచ్చినందుకు.

"రంగ"

"అ"

"పెండ్లెప్పుడు చేసుకుంటావుర!"

రంగడు మౌనంగా నవ్వాడు.

"ఇరువై ఐదేండ్లు లేవు నీకు"

"మా అమ్మ అంటుంది మన వూరి పెద్ద చెరువు తెగిపోయినప్పుడు పుట్టినట. ఉండొచ్చు ఇరువైమూడు, ఇరవై నాలుగు" అంటూ కోడెలను అదిలించాడు.

"అసలు విషయం చెప్పలే".

"పెళ్ళా! పటేలు ఎప్పుడు చేస్తే అప్పుడేచేసుకుంటా"

"అంటే పిల్ల తయారుందన్న మాట" పెదాల మీద చిరునవ్వుతో రంగన్నే చూస్తూ.

"సేసుకోవాలే కాని పిల్లలు కరువా——"

రాధ దృష్టి వాని దండరెక్కకున్న తాయిత మీద ఆగింది.

"ఆ తాయిత దేనికిర"

"ఇదా...ఇది...ఇది......" అంటూ తాను దానినె చూసుకుంటున్నాడు.

"అ...అదే దేనికి"

"కలలు పడకుంట"

"తాయిత కట్టుకుంటే కలలు పడవా?"

"పడవు"

"కలలు పడితే ఏమౌద్దిర"

"కలలు పడితే మనిషి బక్కపడిపోతాడట"

"మరి నేను బక్క పడడం లేదు గదర"

"మీకు కలలు పడతాయా అమ్మగారు" దొరసాని వైపు ఓ మాదిరి సిగ్గుతో చూస్తూ.

"నేను మనిషిని కానా? నాకు మనస్సు లేదా? అసలు కలలు పడడం చాలా మంచిదిర. తీరని కోరికలు అన్నీ కలల్లో కన్పిస్తవి. నాకు రోజు కలలు పడతవి" ముఖంలో తెరలా ఒస్తున్న సిగ్గును కప్పిపుచ్చుకోవడానికి తన గాజులవైపు చూసుకుంటోంది.

"మీకొచ్చే కలలు కాదమకో" ఈ సారి రంగడు ఆమె వైపు చూడక కచ్చడం లాగుతున్న కోడెలవైపు చూస్తున్నాడు.

"అంటే"

"అదే కలల్లో ఆడమనిసి రావద్దట అట్లా వస్తే మొగోడు........"

"ఎవరు చెప్పిర్రా" అంటూ రాధ కిలకిలానవ్వింది. నవ్వువల్ల వచ్చిన కదలికను ఆపుకోవడానికి కాబోలు కచ్చడంలో అమర్చిన మెత్తకు వొర్లి కూర్చుంది. ఆమె నవ్వు వచ్చుడుకు లేగదూడ ఆగి అదో మాదిరి చూసి గంతులేస్తూ నడవసాగింది.

"నిజంగా ఆ కోయదొర చెప్పాడు. ఈ తాయిత ఒట్టెగియ్యాలే ఓ కోడి పుంజును, శేరు బియ్యం"

"ఐదు రూపాయిలు తీసుకొనిచ్చాడు"

"ఆ తవరికెల్ల తెలుసు"

"ఎందుకు తెలువదు. బియ్యం కోడెవున్నాక తాగ డానికి కావద్దు"

"కావచ్చు కానీ దీన్ని కట్టుకుని ఆడోళ్ళను ముట్టు కుంటే చెట్టెక్కుదని గూడ చెప్పిండు"

ఈ సారి చాలాసేపు నవ్వుతూనే వుంది. మూతి కడ్డం పెట్టుకున్న చేతివేళ్ళ సందుల్లో నుండి నవ్వు వరదలా వస్తూ వుంది.

రంగడు కచ్చడాన్నింది లేచి నిలుచుని వెనుక వైపు



చూస్తున్నాడు. రాధ నవ్వును ఆపుకుని ఎడమ చేతితో కళ్ళు తుడుచుకుని "ఏంటీ చూస్తున్నావు" కొంగును భుజంనిండా కప్పుకుంటూ.

"లేగదూడ కనిపించడం లేదు"

అప్పటివరకు ముందుకే చూస్తూ నడుస్తున్న ఆవు వెనక్కి తిరిగి చూసి తన దూడ లేదని గ్రహించింది కాబోలు ఒక్కసారే "అంబో" అని అరిసింది. ఆ అరుపు విన్న దూడ గంతులేస్తూ పరుగెత్తుకొస్తుంది. ఆ దృశ్యాన్ని చూస్తున్న రాధ మనస్సు ఏదేదో అనుభూతు ల్లోకి వెళ్ళింది.

నిజంగా తోటలోని పూలు గాలికి ఊగేటప్పుడు, చేప నీటిలో ఈదేటప్పుడు, దూడ గంతులేస్తూ నడిచే టప్పుడు. పసిపాప బోసినోరు విప్పి నవ్వుతు కేరింతలు కొడుతుంటే ఎంతో అందమైన దృశ్యాలు.

రాధకు ఏటిల్లోని దృశ్యం ఏదో గుర్తువచ్చినట్టుంది. కళ్ళు మూసుకుని దిండుకు వంగింది.

విప్పకుని మొగ్గల్లో ఏవేవో అందాలు దాగున్నట్టు మూసుకున్న కళ్ళల్లో ఏవేవో తీరని కోరికలు.

రంగడు కూర్చుంటు కమెశ క్రరను విదిలించాడు. కచ్చడం కదిలింది దాని వెంట ఆవు దూడ.

రాధ కదరి కూర్చుంటు టిఫెన్ డబ్బా, మర చెంబును దగ్గరికి తీసుకుని డబ్బా మూత తీసి అందు లోని జున్నును కొంచెం నోట్లో పెట్టుకుని మిగిలిన జున్ను డబ్బాను రంగనికిస్తూ......

"రంగడు జున్ను తినర"

"నాకెందుకు తమరే తినాలట"

"ఎవరన్నారు! మా చిన్న పటేలా?"

"కాదు పెద్ద పటేలు"

"ఎందుకో ఆమాట చిన్న పటేలు అంటే బాగుం డును అనిపించింది. కాని ఆ మనిషి అనడు. తన విషయంలో ఆయన కెందుకో ఓ మాదిరి పట్టింపు లేదు. పెళ్ళైన కొత్తలో ఎంతో ప్రేమగా వుండేవారు. రాను రాను ఎందుకిలా తయారౌతున్నాడో అర్థంకాదు. మావయ్య చెప్పినా వినడు. ఈ పొగాకు పండించకున్న పోయేది. ఆయన పట్టణం పోయేది తగ్గేది. పొగాకు పండించే వాళ్ళందరూ, పట్టణాలకెళ్ళే వాళ్ళందరూ భార్యలను సరిగా చూడడంలేదా? అసలు మనిషికి తాగుడు అలవాటు కావొద్దు తాగిన మనిషి ఏదైనా చేస్తాడు. ఈ మనిషికి తాగుడు అలవాటైనాకనే తనకు దూరంగా వుంటున్నాడు. పోనీ తాగి కూడా భార్యలతో హాయిగా వుండేవాళ్ళు లేరా? ఎప్పుడు వరసగా నెల రోజులు ఇంట్లో వుండక నీకు పిల్లలు కారు, గొడ్రాలివి అంటే నేనేమి చేసేది. ఈ బాధ ఎవరికి చెప్పేది. ఎలా చెప్పేది. పాపం మావయ్యా చాలా మంచివాడు. అన్నీ తెలిసిన మహానుభావుడు మామయ్యే లేకపోతే ఆ ఇల్లు ఇట్లా వుండేదా?"

కచ్చడం నడుస్తూనే వుంది. రంగడు ఏదో ఈల పాట పాడుకుంటున్నాడు. ఈలపాట వింటున్న దూడ కచ్చడం ముందుకొచ్చి చెవులు నిక్కపొడిచి వింటూ పరిగెడుతోంది. రాధ తలనిండా ఆలోచనలే! "పిల్లలు పుట్టనంతమాత్రాన ఆడవాళ్ళదే తప్పని ఇట్టే అనేస్తారు.

వాళ్ళది కూడా తప్పుంటుందని ఎందుకనుకోరు? మొగ వాడి అన్ని లోపాలను ఆడది కప్పిపెట్టాలి. ఏ లోపము లేకున్నా ఆడదాన్నే వేలెత్తిచూపుతారు వింతమనుషులు'' అనుకుంటూ ఆలోచనల వలయంలో నుండి తేరు కుంటూ చేతిలోని జున్ను గిన్నెను గుర్తుతెచ్చుకుని.

''ఇంకేమన్నదుర పెద్ద దొర''

''నిన్న ఈనిన ఆవుపాలు పిండేటప్పుడు పాలు ఇంట్లో ఇచ్చి జున్ను కాసి మిమ్మలను తినమను అన్న ప్పుడే అనుకున్న''

''ఏమని?''

''జున్ను తింటే......''

మాట పూర్తయ్యేలోగా రాధకు సిగ్గు ముంచు కొచ్చింది. జేవురించిన ముఖంతో ఉక్కిరిబిక్కిరై గిన్నె లోని జున్నును తీసి రంగని ఛాతిమీద కొట్టింది.

''అమ్మగోరు'' చేతులను అడ్డంగ పెట్టుకుంటు అరిచాడు.

''లేకపోతేంది అందరూ అదేమాట నేను నేను'' అంటూ మోకాళ్ల మధ్యన తలవానించి మౌనంగా ఏడవ సాగింది.

కవ్వడం నడుస్తూనే వుంది.

4

గుడికి కొంచెం దూరంలో కోనేరు, దాని పక్కనే ఓ ధ్వజస్తంభం. పిల్లలు కావలసినవాళ్ళందరు కోనేటిలో మునిగి అక్కడ వున్న చుట్టూర పొర్లుతూ దండాలు పెడుతుంటారు. వాళ్ళకు తప్పక పిల్లలు పుడతారని ఎన్నో ఏండ్ల నుండి వొస్తున్న ఓ నమ్మకం అది.

ఆ నమ్మకాన్నే ఆ వూరి పెద్దలు, అక్కడి పూజార్లు కాపాడుతూ వొస్తున్నారు.

ఆ రోజు మిట్ట మధ్యాహ్నం జనం చాలామందొ చ్చారు. కోనేరు నిండా జనమే. ఆడా మగా అందరూ అదే కోనేరులోనే మునుగుతున్నారు.

పిల్లలు కావలసిన ఆడవాళ్ళందరు తెల్లని ఒంటిపొర కోకను ధరించి, కోక రెండవ కొంగుతో పాలభాగాన్ని కప్పకొని కోనేరులో మునిగి వచ్చి అక్కడ వున్న స్తంభం చుట్టూర పడుకొని పొర్లుతూ, బోర్లపడుకొని సాష్టాంగ నమస్కారం చేస్తూ రెండు చేతులు జోడించి తమతమ కోరికలను దేవునికి విన్నవించుకుంటున్నారు.

తెల్లని తడి చీరలో నుండి కనిపించే ఆ స్త్రీల వంపు సొంపులను ఒక్క పూజార్లే కాదు ఎవరైనా చూడొచ్చు. అందుకోసం చాలామంది మగవాళ్ళు కూడా స్తంభానికి నమస్కరిస్తున్నట్లు చేతులు జోడించి నిలుచున్నారు. వాళ్ళ చూపులు మాత్రం స్తంభం మీదలేవు.

ఆ తరువాత పక్కనే వున్న శివుని గుడిలోనికి వెళ్ళి అక్కడ లింగపూజ జరపాలి. అక్కడ కూర్చున్న పూజారి ఒక్కొక్క స్త్రీ రాగానే ఆ నూనె దీపం వెలుతురులో ఆమె నుదుట అడ్డంగా విభూతి రుద్ది శివలింగం దగ్గరి మల్లెపూవులను తీసుకొని ఒకటి నోట్లోపెట్టి, ఓ చేత్తో నోరు మూసి మరో చేత్తో బొడ్డు దగ్గరి చీరెను కిందికి నెట్టి, బొడ్లో ఓ పూవుంచి ''తప్పక నీ కడుపున ఈ పూవు కాయ కాస్తది'' అంటూ తల నుండి మొల వరకు నిమురుతున్నాడు.

గుడిలోకి తొంగి చూస్తున్న రంగడి జబ్బపై వరిచి ఓ పూజారి ''అక్కడున్నది మీ దొరసానేనా'' అన్నాడు.

''ఆ '' అన్నాడు రంగడు పూజారి వైపు చూస్తూ.

''నా సామిరంగ మీా'' దొరసానీ-

''ఆ బంగారంలాంటి కొడుకే పుట్టాలి''

మేలిమి బంగారమైన రవ్వంతైనా రాగి కలిస్తేనే ఒక అందం'' మరగున పడ్డ సత్యాన్ని శాసనం ద్వారా చాటిచెప్పినట్టు చెప్పాడు. ఇంకేదీ వినపడకుండా అంటూ కనుసైగ చేశాడు. అది అర్థం కాని రంగడు మళ్ళీ గుడిలోకి తొంగి చూశాడు. పూజారి ఏమేమో అడుగుతున్నాడు. రంగడు మాత్రం చేతులు జోడించి నిలుచున్నాడు. పూజారి రాధవైపే చూస్తూ చేయి చాపాడు. రాధ అతని చేతిలో కొన్ని రూపాయిలు వుంచుతోంది. ఇది తరతరాల నుండి వొస్తున్న తంతట. భక్తి వున్నన్నేళ్ళు ఇది బతికి వుండక తప్పదు. గుడిలో నుండి రాధ వొచ్చి ''రంగా నీ వెళ్ళి గోదానం చేయించిరా'' ఇదిగో వాళ్ళకిచ్చే కట్నం అంటూ రంగని చేతిలో కొంత డబ్బుంచింది.

''మంచిది'' అంటూ అక్కడి నుంచి వెళ్ళి పోయాడు.

పూజార్ల చూపులను తప్పించుకొని కొంచెం పక్క నున్న రాతి గోడ కానుకొని నిలుచొని తనను తాను పరిశీలనగా చూసుకుంది. తడిసిన వొంటిపొర చీరెలో తాను నగ్నంగా వున్నట్టు కనిపించగానే వొళ్ళు జలద రించింది. బరువైన శ్వాసను వొదులుతూ తల పైకెత్తి చూసింది. ఎదురుగా వున్న రాతి గోడకు స్పష్టంగా చెక్కిన శృంగార భంగిమ పడకటింటి దృశ్యం. కోవెల కెందుకు చేరిందా అన్న ఆలోచనలు చుట్టుకున్నాయి రాధకు.

కోనేటికి కొంచెం దూరంలో వున్న వేప చెట్టు కింద కవ్వడాన్ని విడిచి, కోడెలను వేప చెట్టు మొదలకు కట్టేసి కవ్వడంలోని పరుపుక్రింద వున్న గడ్డిని తీసి కోడెల కేశాడు. అవి మేస్తూనే వున్నవి.

''రంగా నీవెళ్ళి ఏమన్నా తినిరార'' అంటూ ఐదు రూపాయిల నోటు రంగనికిచ్చింది.

''మరి తమరు''

''నాకు ఆకలిగా లేదురా.''

''అయితే తమరు కవ్వడంలో కూర్చోండి నేను తినొస్త'' నంటూ దుకాణాల వైపు నడిచాడు.

రాధ తన భర్తను తలుచుకుంటూ ఆయన కూడా వొస్తే ఎంత బాగుండు అనుకుంటూ కవ్వడంలో కూర్చుంది.

ఎవరో చదువుకునే కుర్రాళ్ళట్టుంది రెండు మూడు సార్లు ఎంతో పని వున్నట్లు వచ్చి చూసి వెళ్ళారు.

రాధకు నవ్వొచ్చింది. నవ్వుతూనే చుట్టూ చూసింది. చెట్టుకింద జనం వంటలు చేసుకుంటు న్నారు. చిన్నప్పుడు తన తల్లిగారి వూర్లో చెట్ల కిందికి వెళ్ళి ఇలాగే వొండుకునేవాళ్ళు.

పొద్దు పడమరకు వాలింది. వాతావరణం కాస్త చల్లబడింది.

గడ్డి మోపులతో పల్లె పడుచులు:

రాజస్థానీ శైలి చిత్రం: భరద్వాజ శాస్త్రి: గిద్దలూరు

"రంగా అలా వెళ్ళి ఆ దుకాణాలను చూసి వద్దామా"

"పదండి."

రాధ ముందు` నడుస్తూ వుంటే రంగడు వెనుక ఆమెను అనుసరిస్తున్నాడు. ఇద్దరూ ఒక్కొక్క దుకాణాన్ని చూస్తూ నడుస్తున్నారు. తినుబండారపు దుకాణాలు, వాటి ఎదురుగా కొంటున్న జనం, వాటి పక్కన గాజుల, మట్టెల దుకాణాలు, కొనిస్తున్న బావలు, తొడిగిచ్చుకుంటున్న మరదళ్ళు, మట్టెలు పెడుతున్న కంచరి, డబ్బులు కడుతున్న భర్తలు, ఇంకా ముందుకు నడువగా రెండవ వైపు కుంకుమ రాసులు, చేతులకు కట్టుకునే రంగు రంగుల దారాల గుత్తులు, దాని పక్కనే వున్న ఖాళీ స్థలంలో కిర్ కిర్ మనిపిస్తూ గాలి వూదిన రబ్బరు పుగ్గలతో ఒకరు. అతని చుట్టూర అందరూ పిల్లలే! కొనిచ్చే తల్లితండ్రుల విసుగు ముఖాలు, ఇంకొంచెం దూరంలో నిలబెట్టిన డబ్బాలో వైకుంఠాన్ని చూపిస్తూ "బొంబాయి నమునా బి దేఖో" అంటున్నాడు. అక్కడ చాలా జనం మూగి వున్నారు. ఒకరి భుజాన్ని ఒకరు రాసుకుంటున్నారు. ఇదే సందని స్టూడెంట్ కుర్రాళ్ళు నడుచు పిల్లల కాళ్ళు తొక్కుతూ, రాసుకపూసుక తిరుగుతూ, పోలీసోళ్ళు చూసినప్పుడు మాత్రం ఏమి తెలియని బుద్ధిమంతుల్లా తిరుగుతున్నారు. ఆడ పిల్లలూ తిరుగుతున్నారు. కానీ, చాలా జాగ్రత్తగా నడుస్తున్నారు. అక్కడక్కడ కొందరు తప్ప.

నడుస్తున్న రాధ వెనక్కి చూసింది. రంగడు లేదు. వాడింకా వైకుంఠం దగ్గరే నిలుచున్నాడు. ఇంతలో ఎవరో ఒకడు రాధ కాలు తొక్కాడు. అంతే కాదు వెంట ఎవరూ లేరని గమనించి భుజాన్ని కూడా తాకాడు. సరిగ్గా అతనివైపు రాధ చూసేసరికి తప్పుకొని మందిలో కలిశాడు.

ఆమె ముందుకు నడుస్తూ వుంది. ఎదురుగా గుట్ట మీద కెక్కే మెట్లు. అక్కడ అందరూ కుంటి, గుడ్డి, బిక్షగాళ్ళు అడుక్కుతినే అందరు వరసగా కూర్చొని అడుక్కుంటున్నారు. వచ్చే పోయే జనం తమకు తోచినంత వేస్తున్నారు. వాళ్ళందరికి తలా ఓ పావలా ఇస్తూ నిలుచుంది రాధ.

అంతలో రంగడొచ్చాడు. ఇద్దరు కలసి వెనక్కి మళ్ళి కచ్చడం వైపు నడిచారు. వున్నట్టుండి రంగడు ఆగి జేబులో నుండి ఓ రూపాయి తీసి మూడు ఆకులను చూసి ఓ ఆకు మీదుంచాడు. అంతే ఆకులేసేవాడు వెంటనే ఆకును తిప్పి చూపించి "బొమ్మ మీద పెడితే మీకు, లేకుంటే మాకు" అంటూ రూపాయి తాను తీసుకొని ఆకుల కింద పరచిన బస్త పంచి మడతలో పెట్టేసుకున్నాడు. "హు" అంటూ రంగడు అక్కడి నుంచి కదిలి కొంచెం పక్కనే పది పైసలిచ్చి తూకం చూసుకుంటున్న రాధమ్మను చేరాడు. రాధ అక్కడి నుండి కదులుతూ

"పోయినాయా - వచ్చినాయా" అంటూ నడవ సాగింది.

రంగడు "అంతా మోసం."

"శేం దెక్కడ" అదో మాదిరిగా నవ్వుతూ అంది.

గుట్టకు కొంచెం దూరంలో సమంగా వున్న ప్రదేశంలో ఈ తిరుణాలకు వొచ్చే బస్సులు ఆగడం, జనాన్ని ఎక్కించుకొని అక్కడి నుండి బయలుదేరడం జరుగుతుంది. ఆ తిరునాలు జరిగినన్ని రోజులు అదో ఆర్.టి.సి. వాళ్ళ తాత్కాలిక బస్ స్టేజ్ అన్నమాట. దాని పక్కనే ఓ రావి చెట్టు ఓ చింత చెట్టు వున్నవి. వాటి నీడే అక్కడికొచ్చే కొంత జనానికి ఓ ఊరట. కొంచెం దూరం వెళితే ఓ దిగుడు బావి, దాని చుట్టూరా మామిడి చెట్లు, వాటి కింద జనం వంటలు చేసుకుంటూ వుంటారు.

ఉన్నట్టుండి ఓ పెద్ద ఏడుపు వినిపించింది. రాధమ్మ ఒక్కసారే అటు వైపు చూసి అనుకోకుండా అటు వైపు నడిచింది. రంగడు ఆమెగారి వెనకాలే నడుస్తున్నాడు.

ఆ రావి చెట్టు కింద ఓ బాలుని శవం. శవం పక్కన అతని తండ్రి, నాయనమ్మ నెత్తి, నోరు కొట్టుకుంటూ కూర్చున్నారు.

దేవుని గుడి వైపు మళ్ళి తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతుంది తల్లి.

శ్రమ జెండా లెగరేస్తూ

నేనొక చెమట చుక్కనే కావచ్చు
కానీ నా రక్తపు పొదుగులు పితికి
నీకు రెండు రెక్కలు తెచ్చిన దాన్ని
కష్టాల అగ్నుల్లో నడిచి
భీకర తుపానుల్లో నిలిచి
ఉదయాస్తమయాల రంగుల నీడల్లో
నా నరాల వొత్తుల్తో నాగరికతా
దీపాల తోరణాలు కట్టినదాన్ని
జయాపజయాల పడవల్లో ప్రయాణంచేస్తూ
అవమానాల రాస్తాలో
గుండె విడిచిన కాలం విసిరిన
కల్లోలపు అలల్ని దాటుకుంటూ
శ్రమ జెండా లెగరేస్తూ
ఆధునిక యంత్ర యుగపు రేవుకు చేరినదాన్ని
నీ మేధస్సు పరిమళాల్ని మేల్కొల్పి
రోదసీ దిశల్లో విదిలించిన దాన్ని
బాధల్తో మూల్గుతున్నదాన్ని
ఆకల్తో మరణిస్తున్నదాన్ని
నీ కోసం
సంతోషంగా మళ్లీ మళ్లీ ఉదయిస్తున్నదాన్ని
ఆకాశం వోదార్పు విడిచి
భూగోళం కన్నీరు తుడిచి
మానవతా పత్రాల్లో
నగ్నంగా నర్తిస్తున్నదాన్ని
నా శ్వాసను
నీ సౌఖ్యం కోసం దానంచేసిన దాన్ని
నాకోసం ఏమీ మిగుల్చుకోనిదాన్ని
నీకు మాత్రం
పైత్యం పెరిగి తల తిరిగి
సామాన్యుల బ్రతుకు పీల్చుకుతింటున్నావ్
కానీ ఇది నిజం
నేడు చేసిన కష్టం
వాడి కడుపు నింపకపోతే
రేపు నిట్టూర్పుల ఒరల్నుంచి
నీ శిరస్సును భక్షించే
మానవతా ఖడ్గాలు పుట్టుకొస్తాయ్ .
ఈ మహోన్నత మానవ మేధస్సుకి
సృష్టి సంఘర్షణకి, సంచలనానికి
నేను ఏకైక ప్రతినిధిని
కాలం గుండె చిటిలి చిందిన కాంతిలో
శ్రమ జెండా లేగరేస్తూ
సౌఖ్యాల పూదోటకు చేరుకునేదాన్ని

—ముత్యాల ప్రసాద్

"ఓరి దేవుడా — నీ గుడి గుండం కాను."

"వున్నొక్క కొడుకును తీసుకు పోతివేందరో!"

"నీ గుళ్ళో మన్నుపొయ్యా, నా కడుపునే కొడితి వేరో"

"నీ కేమి తక్కువ చేస్తిరా, దీపారాధన సేయిస్తి గదరో"

"జోడు కొబ్బరి కాయలు కొట్టిస్తి గదరో"

"ఏటేటా ఒక్క పొద్దు పొల్లుపోకుండా వుంటి గదరో"

"ముడుపు కట్టుక్కొచ్చిన ముల్లె - నీ గల్లలో ఏస్తి గదరో"

"నీ గుళ్ళో దీపం ఆరిపోను. నా బతుకు చీక టాయరో"

నా కన్నకడుపు వంత బొందల గడ్డపాలు చేస్తివి గదరో" అంటూ ఆమె కడుపంతా కొట్టుకుంటుంది. ఆమె కడుపులో పేగులున్నట్టు కనపడడం లేదు. ఆమె కళ్ళల్లో ఊపిరి కొట్టుమిట్టాడుతున్నట్టు అనిపిస్తుంది. ఆమె బతుకంతా బాధలతోనే గడిచినట్టు ఆమె నలభై ఏండ్లు దాటిన ముఖం చెపుతుంది. ఆమె కన్నీ రెప్పుడో యింకిపోయినట్టుంది. ముక్కులో నుండి వొచ్చే తడిని మాత్రం మధ్య మధ్యన వేళ్ళతో తొలగిస్తుంది.

ఎండ వానల్లో రేయింపగలు కష్టించినట్టు అయినా వాళ్ళ పేదరికం పోనట్టు వాళ్ళు ధరించిన వెలిసిన ముతక గుడ్డలు, రక్తం సరిగా లేక నరాలు తేలి నలుపుపారిన శరీరాలే చెపుతున్నాయి. అయినా, ఆమె ఏడుస్తూనే వుంది. మధ్యమధ్యన కొడుకు శవం మీదపడి కుమిలి కుమిలి ఏడుస్తోంది. చిన్నప్పుడు తన కొడుకు ఆట పాటల్ని గుర్తుచేసుకొని ఏడుస్తోంది. వీడు బతకాలని పడ్డ బాధల్ని గుర్తుచేసుకుని మరీ మరీ ఏడుస్తోంది.

జబ్బుచేసిన తన కొడుకుని ఎంతో మంది నాటు వైద్యులకు చూపించింది. మందులిప్పించింది. సర్కారు దవాఖానాకు తీసుకెళ్ళింది. అయినా రోగం కుదరలేదు. దిక్కులేని వాడికి దేవుడే దిక్కు అని అందరూ అనగా, ఈ దేవుని దగ్గరకొచ్చి గుడి ముందు మూడు వారాల నుండి చేయించిన పూజలను గుర్తుచేసుకొని ఏడుస్తోంది.

డబ్బు అడగలేదు, ధాన్యమడగలేదు ఈ దేవుణ్ని. వున్న ఒక్క కొడుకును బతికిచ్చమని కోరిందంటే తలవైపు కూర్చున్న తండ్రి కొడుకు ముఖం వైపు చూస్తూ మూగగా ఏడుస్తున్నాడు.

ఈ దేవుడు సంతానం ఇవ్వకున్నాసాయె, ఇచ్చి ఎందుకు తీసుకపోయే అంటూ ఆలోచిస్తున్నాడు. రేపు ఛస్తే ముందల ఎవ్వడు నడుస్తాడు అంటు కుమిలికుమిలి ఏడుస్తున్నాడు.

"ఆ దేవుని గుళ్ళో మన్నుపొయ్య, కాటికి కాళ్ళు చాపిన నన్ను చంపుక పోవద్దా, ఏ పాపం ఎరుగని పసి కూన నెందుకు తీసుకపోయె!" అంటూ తెల్లగా నెరసిన తలను బాదుకుంటూ ఏడుస్తున్నప్పుడు పలచగ కారే కన్నీరు ముడతలు పడ్డ చెంపలు దాటి, పళ్ళులేని నోటిలోకి జారుతున్నవి.

మధ్య మధ్యన శవం మీద వాలే ఈగల్ని చేయితో లేనగొడుతోంది.

జనం ఏడుపును విని చుట్టూ చేరారు. ఎవరి నోట మాట రావడం లేదు. వాళ్ళు దేవుణ్ని తిట్టినా, ఎవరూ ఏంమాట్లాడడం లేదు. కళ్ళల్లో తిరిగిన నీరును కొంగుతో అద్దుకుంటూ ఏడిచే తల్లి వైపు చూస్తూ నిలుచుంది రాధమ్మ. ఆమె తల నిండా ఆలోచనలే! ఈ దేవుడు, ఈ దేవుని పేరు మీద జరిగే తంతు అంతా అయోమయం అనిపించింది.

"జరగండి, జరగండి ఏం జరిగింది" అంటూ ఓ పూజారి భుజం మీది సిల్కు వుత్తరీయాన్ని కదిలిస్తూ వొచ్చి నిలుచున్నాడు.

అతన్ని చూసిన తల్లి మళ్ళీ దేవుణ్ని తిట్టడం మొదలు పెట్టింది. ఆ తిట్లు వినలేక ఆ పూజారి "శివ శివ" అంటూ చెవులు, కళ్ళు మూసుకున్నాడు. తల్లి తిడుతూనే వుంది.

"ఇది కర్మ. పూర్వ జన్మ ఫలం భరించ వల్సిందే" ఎవ్వరు మాట్లాడలేదు.

"రోగమొచ్చి ఛస్తే ఎవరేం చేస్తారు. దేవుణ్ని తిడితే ఏమొస్తది" పూజారి.

"మరే దయ్యాన్ని తిట్టమంటారా, దయ్యం చంపుక పోద్దనే దేవుని దగ్గరకొస్తే — "ఎవరో అనే లోపునే

"రోగమొస్తే దేవుడేం చేస్తడు-"

"అయ్యా బాపనయ్య వాళ్ళు మొదలే కడుపు కాలి వుండు - నీవు ఇక్కన్నించి ఎల్లిపో అంటూ అన్నాడో పెద్దమనిషి. పూజారి నోరు మూసుకుని అక్కడి నుండి పోయాడు.

"పద రంగా" అంటూ కచ్చడం వున్న వైపు నడిచారు.

జనం గుంపులు గుంపులుగా కొబ్బరి కాయలతో, అగరొత్తులతో, కుంకుమ పల్లాలతో గుట్టెక్కుతూనే వున్నారు. పై నుండి గంటల చప్పుడు వినిపిస్తూనే వుంది.

5

గుట్ట పక్కనున్న ఓ వేపచెట్టు, దాని పక్కన ఓ డేరా వేసి అందులో పోలీసువాళ్ళు వుంటున్నారు. చెట్టు క్రింద ఓ టేబుల్, కుర్చీ, రెండు బెంచీలు వేసుకుని దాన్నే ఆఫీసులా వాడుకుంటూ ఓ ఎస్.ఐ., ఓ నలుగురు కానిస్టేబుల్స్ వుంటున్నారు.

తిరునాలలో ఏ గొడవ, ఏ దొంగతనం జరక్కుండా చూస్తూ ఆ వారం రోజులు అక్కడే వాళ్ళ క్యాంప్.

హెడ్ రశీద్ ఓ బెంచి మూలన కూర్చొని ఆ రోజు దినపత్రిక చదువుతున్నాడు. ఎస్.ఐ. ఏదో పని మీద టౌన్ కెళ్ళాడు. ఓ కానిస్టేబుల్ వంట దగ్గర వంటచేసే వానికేదో చెబుతూ కోడిని ముక్కలుగా తరుగుతున్నాడు.



మరో కానిస్టేబుల్ ఓ పదుచుదాన్ని, ఓ ప్రౌఢను తీసుకొచ్చి హెడ్ గారి ముందు నిలుచోబెట్టి వాళ్ళను గూర్చి ఉరుదులో ఏదో చెప్పాడు.

"అచ్ఛా" అంటూ హెడ్ దినపత్రికను టేబుల్ మీద వుంచాడు. కాగితం, కలం తీసుకొని "నీ పేరేందే?"

"బాయి"

బాయి అంటే

"బాయో చెరువో పూర్తి పేరు చెప్పు" కానిస్టేబుల్ తన చేతిలోని లాఠీని బెంచి మీద ఆడిస్తూ

"ఎల్లు బాయి"

"గట్ల చెప్పు" హెడ్డు.

"మొగని పేరు"

ఆమె నవ్వింది. ఆమె వెంట వున్నావిడ నవ్వింది.

అప్పుడే వచ్చిన కల్లుకుండను దించడానికి కానిస్టేబుల్ వేపచెట్టు మొదలు వైపు నడిచాడు. పొంగులు పొంగుతున్న కల్లుకుండను చెట్టు మొదట దించాడు. కుండను దించి తల మీద చుట్టగా చుట్టి వున్న కొంగును దులిపి భుజం మీద వేసుకుంది.

కానిస్టేబుల్ వంగి పొంగుతున్న పొంగును వేలితో తీసుకొని ముక్కు దగ్గర పెట్టుకొని వాసన పీల్చి—

"మంచి గుండా, గట్టి కల్లేనా?"

"వాసన చూస్తే ఎట్ల తెలుసుద్ది. ఇంత సై చూడు తెలుసుద్ది" అంటూ నవ్వును పెదాల మీద కదిలిస్తూ వంగి కానిస్టేబుల్ చారలోకి కల్లును వంపింది. మరుగును తొలగించడానికి వూది కానిస్టేబుల్ చారలోని కల్లును ఓ గుటక మింగి మిగతది కింద పోస్తు "బాగుంది" అంటూ కన్ను ఓసారి మూసి తెరిచాడు.

"మేము కల్తీ కల్లు అమ్మనే అమ్మం" అంటూ చేతికి అంటిన మరుగును చెట్టు మొదలకు రాసింది.

"కల్లు బాగానే వుంది గానీ మరి పిల్ల" అంటూ మధ్యలోనే ఆపి ఆమె వైపు చూశాడు.

"పిల్లలు కరువు బోయినారు. తిరువాలేవాయే! అయినా మీ కెరుక లేదా నన్నడుగుతున్నారు గానీ"

"ఎరుకే గానీ మమ్ముల చూసి భయపడతారు"

"భయమ్ లేదు, గియం లేదు. మీరు పైసలియ్యరని ఎవరు రారు?"

"అంతేనా"

"అంతోగింతో గానీ నాకు పైసలిప్పియండి? నేను పోత. ఈయల్లటికి ఐదు రోజులు. ఐదు కుండలు పొద్దటి జాము, మాపటి జామో ఐదు పటవలు. అన్నింటివి యియ్యాల యియ్యండి?"

"యిస్తం సాయంత్రం వొచ్చి లెక్క చూసుకొని పో! ఇప్పుడు హెడ్‌గారు పనిమీదుండ్రు."

చెట్టు దగ్గరి నుండి కదలి "ఆయన్నే తోలుత. అదేంది ఆల్లను తీసుకొచ్చిండ్రుగా ఇంకేంది" అంది హెడ్ ముందు నిల్చున్న యిద్దరాడవాళ్ళను చూపిస్తూ.

"ఆల్ల మీద కేసు బుక్ చేసినం"

"అందుకే రారు"

"అందరి మీద పెడతామా"

"అరే క్యారే వీరయ్య వీళ్ళు మొగని పేరుచెప్ప మంటే నసుగుతున్నారు. బంచోత్" హెడ్.

"ఆల్లకు మొగలుంటర" అంటూ గౌండ్ల స్త్రీ ఆగింది నవ్వుతూ.

"ఆల్లకు లేరు. నీకు లేరు. మొగడు లేంది ఎట్ల వుంటరు. గాజులు, మెట్టెలు వున్నాయి గదా!"

"నా కెందుకు లేదుగానీ" అంటూ తన దృష్టిని వాళ్ళ వైపు మరిపి -

''అల్లకు ఎందుకుంటరు! వాళ్ళు జన్మేకిడిసి నోళ్ళాయే''

''అంటే''

''చెప్పమ్మా గౌండ్లామె. మా సార్ గారికి తెలు వదు''

''అదే ఎందుకు తెలువదు. ఆయనకు తెలువకపోతే మరి నీకు తెలువదా, నీవు చెప్పరాదు''

''నాక్కూడా తెలువదు'' వీరయ్య.

''ఏమని రాయించెంద్రే ఎల్లుబాయి'' అంటూ వాళ్ళవైపు చూస్తూ అడిగింది.

''వున్నదున్నట్టే రాయించినం'' అంది బాయి.

''ఏమి రాయించింద్రు సారు''

''మొగని పేరు చెప్పమంటే దేవుడు అని చెబు తున్నారు. దేవుడు అంటే అల్లా! అరే బద్మాష్ లంజల్ దేవుని పెండ్లాలా మీరు? వీళ్ళ పేర్లు పగలకొట్టు బంచోత్'' వీరయ్య నవ్వు నాపుకుంటూ-

''మొగని పేరు చెప్పమంటే దేవుని, పేరు చెప్పినరే'' వాళ్ళను సమీపించుతూ, ''అంతేగద మరి. వీళ్ళకు మొగలెక్కడ వుంటరు. పెండ్లీడు రాగానే దేవుని పేర వొదిలి పెడతరు. కత్తికి బాసి కట్టి పెండ్లి కూడా చేస్తరు. అందుకనే వాళ్ళు సచ్చేంత వరకు ముత్తైదువగానే వుంటరు. గిట్లనే వూరూరా తిరిగి కాలం గడుపు తుంటరు. తిరునాలగదా ఇక్కడి కొచ్చింద్రు. ప్రతి ఏడు వస్తరు మా దగ్గరే కల్లు కూడా తాగుతరు.

''ఏం కల్లు తాగుతరో పోరగాళ్ళను రెచ్చగొట్టి పాడు చేస్తుంద్రు. ఏ వాగుల చూసిన, ఏ చెట్టు సాటున చూసిన యిట్లే. చూసి చూసి తంగై పట్టుకొచ్చిన''

''పట్టుకొస్తే ఏం లాభం. వాళ్ళ దగ్గర ఏముంది. ఎట్ల బతికేటోళ్ళు అట్ల బతుకుతారు.'' అంటూ గౌండ్ల స్త్రీ తాను చెప్పిన లోప పట్టింది.

''క్యారే వీరయ్యా, గౌండ్లది బాగుందిరే గజ్జం గుర్రం.''

''పైసండిగితే పొద్దాకి రమ్మన్న''

''అన్నవా అయితే ఓ-''

''కానీ మొగుణ్ణి తోల్తె అన్నది సార్.''

''ఆ మా సంగతి చెప్పండి'' హెడ్ ఆడవాళ్ల వైపు మళ్ళుతూ, మా సంగతే ముంది కొత్తగా చెప్పడానికి. మా సంగతి లోకాని కంతా ఎరుకే.''

''కుచ్ నా కుచ్ దేఖే చెలే జావో బోలోరే వీరయ్యా కాంసే లాయేరే కంత్రి-'' వీరయ్య నవ్వు నాపుకుంటూ ''నేనేం చెయ్యను సార్, వీళ్ళంతా న్యూసెన్స్ చేస్తుంటే పట్టుకొచ్చిన వాళ్ళవైపు మళ్ళి-

''ఏమన్న ఇచ్చుకొని ఎల్లిపొంర్డి ముండలార''

''మా దగ్గరేముంది యిస్తందుకు''

ఈసారి తిరునాలు ఒట్టి దండగే. ఏ బాడ్‌కావ్ దగ్గర పది రూపాలే లేవు. మల్ల అందరూ చూసి పండ్లిగిలిస్తొల్లే. పోతూ పోతూ భుజాలు రాసుకునో కాననట్టు కాలు తొక్కో ఏటో చూస్తున్నట్టో చూస్తూ మందిలో నిలబడి పిర్రలకు తాకో, గాజులు, మట్టెలు పెట్టుకునే దగ్గర మా పక్కమ్మటే ఒంగి చెంపలకు చెంపలు ఆనించి, మా పెల్లెలు పాపమనో ఏమో,

దీపావళి శుభాకాంక్షలు

వివాహాది శుభకార్యములకు కావలసిన

కంచి, ధర్మవరం, బనారస్,

చందేరి, పట్టు ఇంకా ఫ్యాన్సీ చీరలకు

కంచి కామాక్షి శారీహౌస్

8వ లైను అరండల్‌పేట గుంటూరు-2

Phone: 31824

రూపాయి చిలకల పేరు కొని మెడల ఏసి "బాగుంధే బాయి" అని రొమ్ములను తాకో, కల్లు పోపిచ్చి, కారాపుట్నాలు పెట్టి కౌగిలించుకొని రాత్రికి వొస్త ఆడ వుంటరనో తప్పించుకు పోతుమ్రు.

ఈ ఏడు మొగళ్ళంతా, ఇంత యిదిగ ఏ తిరునాలు ఎక్కడ జరగలేదు. రోజు వందో, ఏభయో కండ్ల మూసేవాళ్ళం.

ఇదైతే కొత్త పోరి. పోయినేడే కన్నీర్కం పెట్టింర్రు. ఎవ్వడొస్తడు ఓ రూపాయి చేతుల పెట్టి గిచ్చి పోతున్నాడే తప్ప పడుకో పదిస్త అంటుండా!

ఎవడో ఒకడు కొత్తపోరడు ఓ పూటంతా మమ్ములనే చూస్కుంట, మా యెంటే తిరిగి ఎవరు లేనిది చూసి, గడ గడ వణుకుతు "ఒస్తవా" అంటే సరే రానోడు రాకపోయే ఒచ్చినోడే సయి అని పోతే ఆడు అటు ఇటు చూసి రెండు రూపాలే చేతుల బెట్టి! నిలబడే! ఇంక రెండు రూపాలియ్యి నేరిపిస్త అంటే, ఆడు నా దగ్గర గయ్యే వున్నయనే!

గుక్క తిప్పకోకుండా ఎల్లుబాయి మాట్లాడు తుంటే, వీరయ్య గుడ్లప్పగించి చూస్తున్నాడు. తెలుగు సరిగా మాట్లాడ రాకున్నా మాట్లాడుతుంటే తెలుసు కునే హెడ్ రశీద్ సాబ్ గూడా ఆమె మాటలను ఇంట్రెస్టుగా వింటున్నాడు. ఆమె మళ్ళీ మొదలు పెట్టింది.

"ఇక మమ్ముల మామూలు ఎక్కమంచి తెమ్మం టరో చెప్పండ్రి"

మీరు ఒట్టి దండగ మంచులు బంచోత్ అదే బొంబాయిలయితే ఒక్కొక్కటి రోజుకు వేయి కమాయిస్తది"

"అల్ల కొస్తవి. మాకు రావు."

"అల్లు చేసేది అదే పని, మీరు చేసేది అదే—" వీరయ్య

ఎల్లుబాయి ఏడవలేక నవ్వుతూ "దొరారింట్లో కుక్క మనుషుల్లాగే బతుకుద్ది. మరి ఊర్లో తిరిగే కుక్క? గా బతుకే మాది కూడ. పుట్టుకతో రెండు కుక్కలైనా పుట్టిన స్థలాన్ని బట్టి కదా బతుకు బలితేది."

పోలీసులు ఆలోచనలో బడ్డారు.

"ఒకప్పుడు ఈ పని చేయుడం మా హక్కను కున్నాం. మా వొల్లే మా ఆస్థనుకున్నాం. రోజులు మారినయి. పూట గడవకుంటొచ్చినది. రాను రాను మమ్ముల పురుగుల చూసినట్టు చూస్తున్నరు. మేము గూడా ఈ పనిని మానాలనుకుంటున్నం. మా పిల్లలను ఇప్పట్నించి ఇట్ల బతకనీయ... ఏ కూలి నాలయినా చేసి పూట గడుపుకోలేమా" ... మగించిన ఎల్లుబాయి కళ్ళనిండా కన్నీరు!?

మోటారు సైకిల్ ... వినిపించగానే.

"ఎస్.ఐ. గారొ...న్నారు. అటుపక్కకు జరు గుండ్రి" అంటూ బెంచి మీది లాటిని చేతిలోకి తీసుకున్నాడు ఎడ్గారు. లేసి నిలుచొని బెల్ట్ సరిచేసు కొని క్యాప్‌ను సవరించుకున్నాడు.

వాళ్ళిద్దర్ని టెంట్ పక్కకు తప్పకోమని సైగ చేశాడు వీరయ్య.

చిత్రం: లక్ష్మణరంగశేఖర్

కళింగం

అందరి దృష్టి కళింగంమీదే వుంది
అశోకు డొక్కడే తిరోగమించాడు;
అందరూ విజయగర్వంతో ఉన్నత శిరస్కులై
కవాతు చేస్తున్నారు
అశోకు డొక్కడే అవనత శిరస్కుడై మౌనంగా
అనుసరిస్తున్నాడు;
అందరూ హాయిగా నవ్వుతూ తృళ్ళింత
లాడుతున్నారు
అశోకు డొక్కడి చెవుల్లోనే రణిస్తోంది
మరణమృదంగం;
అశోకు డొక్కడే కత్తిదింపాడు
అశోకు డొక్కడే పోరాడుతున్నాడు.

హిందీమూలం: శ్రీకాంతవర్మ

తెలుగు సేత: డాక్టర్ గంటి శ్రీరామమూర్తి

డేరా ఎదురుగ మోటారు సైకిల్‌ను ఆపి స్టాండ్ వేసి డేరాలోకి వొస్తూనే -

"ఆ.. ఏమన్నా కేసులు బుక్ అయ్యాయా" ఎస్.ఐ." పి క్యాప్‌ను తీసి టేబుల్ మీద వుంచుతూ తన కోసం వున్న కుర్చీలో కూర్చున్నాడు.

"జాతర్లో ఏం తప్పులు జరగడం లేదన్నమాట!" ఎస్.ఐ. టేబిల్ మీద వున్న లాఠీని రెండు చేతుల్లో ఆడిస్తూ—

"అ జరక్కొట్ల నద్సుద్ది గానీ అందరూ—" అంటూ తన టోపీని వెనకవైపు నుండి లేపి మళ్ళీ తలకు సర్దుకున్నాడు.

"మరి అన్నీ" అంటూ రెండు చేతుల్లో వున్న లాఠీని కుడి చేతిలోకి తీసుకొని ఓ కొనను పట్టుకొని రెండవ కొనతో టేబుల్ మీద కొడుతూ అడిగాడు ఎస్.ఐ.

"మన 555 పి.సి.ని పంపాను సార్, కొన్నే వసూల్ అయ్యాయి సార్" ఎడమ చేయిని తొడ కానించి కుడిచేతిని కదిలిస్తూ చెప్పాడు హెడ్!

"అంటే-" అంటూ లాఠీని టేబుల్ మీద వొదిలి కుర్చీలో రిలాక్స్ అయినట్టు వెనక్కు వొరిగి కూర్చు న్నాడు.

"మూడు ముక్కలోడు వొచ్చి ఇచ్చి పోతనన్నాడట సార్. శ్రరాఫ్ షావుడు తమర్నే కలుస్తానన్నాడు సార్! సరకస్వోడు సాయంత్రం కలెక్షన్ల తర్వాత ఇస్తానన్నా డట సార్, రంగుల రాట్నపోడు గుమాస్తా నుంచి వొనరు టౌన్ కెళ్లాడట సార్, కొంచె మాగి నేనే వెళ్ళొస్త సార్, పోతే చిల్లర దుకాణపోళ్ళు దాదాపు అందరూ ఇచ్చినట్టే సార్" మరొక సారి బెల్ట్‌ను సరిచేసుకుంటూ అన్నాడు.

"ఎవరిచ్చారో ఎవరియ్యలేదో కానీ సాయంత్రం సి.ఐ. గారొస్తున్నారు. ఆయనెంట ఆయన దోస్తులు అదే ట్రెజరీ వాళ్ళొస్తారట. ఇంత జావ్‌ు, పైన దర్శనం అయన్ని చూడాలి"

"అదేంది సార్! ఆ ట్రెజరోల్లు మన సి.ఐ.గా రెమ్మటి తిరుగుతారు. వాళ్ళకు పని పాట వుండ నటు ్ంది:"

"వాళ్ళకు పనీ పాట లేక గాదు, స్వంతంగా శిఖారు చెయ్యడం రాక. అందుకని వాళ్ళు మనెమ్మటే వుంటరు" అంటూ ముసిముసిగా నవ్వాడు.

6

పొగాకు అమ్మిన తర్వాత లెక్కలు సరిచూసుకొని దాని తాలూకు డబ్బు తీసుకుని అబిడ్స్‌లోని బార్ అండ్ రెస్టారెంట్‌కు చేరేసరికి తొమ్మిదైంది. చేతిలోని క్యాష్ వంకలో సర్దుకుని, బార్‌లోకి వెళ్ళే మెట్లు ఎక్కపోతూ కాసేపు ఆగి అక్కడి బోర్డు మీద అంటించిన ఆనాటి కేబరే బొమ్మలను చూసి అందరూ కొత్తవాళ్ళే అను కుంటూ స్ప్రింగ్ డోర్‌ను నెట్టుకుంటూ లోపలికి నడిచాడు పాండయ్య. ఈయనగారి రాకను గుర్తుపట్టిన స్టివర్డు ఒకడు ఎదురుగా వచ్చి చిరునవ్వు నవ్వి తను సర్వ్ చేసే టేబుల్ దగ్గర కూర్చోబెట్టాడు.

సన్నగా ఇంగ్లీష్ మ్యూజిక్ వినిపిస్తోంది. డాన్స్ చేసే స్టేజీ వెనక వైపు వాయిద్య బృందం కూర్చొని వున్నారు. హాలంతా మంచి గంధపు వాసనే కాదు, నిండివున్న కస్టమర్స్ రాసుకొని వచ్చిన రకరకాల సెంట్ల వాసన కూడా వస్తూనే వుంది.

స్టివర్డు 'మెను' ముందుంచాడు. పాండయ్య సర్దుకుని కూర్చొని తాను ఎప్పుడు తాగే విస్కీ పేరు చెప్పి అంతేకాదు నాకు ఇంగ్లీషు అంతగా రాదు. మెను చూస్తూ కూర్చోలేను. చికెన్‌లో ఈరోజు స్పెషల్ తీసుకురా.

"ప్రాన్స్ ఐటమ్స్ ఏ ముద్దాసార్"

"తర్వాత చూద్దాం"

"సరే సర్" అంటు స్టివర్డు అక్కడినుండి కదిలాడు.

ఈలోపున మ్యూజిక్ మారింది. డప్పు ఒక్కసారే మ్రోగినవి. ఎక్కడనుండో ఓ సీతాకోకచిలు కొచ్చి మ్యూజిక్‌ను అనుసరించి కదలసాగింది. రెప్పవాల్చ కుండా చూస్తూ పాండయ్య బేరర్ తెచ్చిన బాటిల్ గ్లాస్‌ను చూసేటట్టులేడు. గ్లాసులో పెగ్గుపోసి, సోడా కలిపి "ఐస్ వేయమంటారా సార్" అన్నప్పుడుగానీ అతని చూపు టేబుల్ వైపు మళ్ళలేదు.

"వేయండి" అంటూ తాను గ్లాసు అడుగుభాగాన్ని

పట్టుకున్నాడు. బేరర్ టేబుల్ మీదున్న ఐస్‌కిట్‌లో నుండి ఐస్ తీసి గ్లాసులో వేసి తాను అక్కడినుండి తప్పుకున్నాడు. పాండయ్య విస్కీని సిప్ చేసి నాప్‌కిన్‌ను తొడమీద వేసుకొని మళ్ళీ కేబరేట్ వైపే చూడ సాగాడు.

మ్యూజిక్ మోగిపోతూంది. ఆమె మెలికలు తిరిగిపోతూంది. ఉన్నట్టుండి మళ్ళీ డ్రమ్స్ మోగాయి. మరొక కేబరేట్ స్టేజీ మీదకొచ్చి వాలింది. అంతకు ముందున్నావిడ స్టేజీ దిగి కష్టమర్స్ టేబుల్ దగ్గరికి వెళ్ళి పలకరిస్తూ పరాచికాలు ఆడుతోంది. నృత్యం చేసే కేబరేట్ చాలా అందంగా వుంది. వెడల్పయిన కళ్ళతో అందర్నీ అలరిస్తూంది. బిగువైన వక్షస్థలాన్ని కదిలిస్తూ కష్టమర్స్‌కు కన్నుకొడుతూ కన్పిస్తూంది.

మొదటి పెగ్గు అయిపోయింది.

మొదటి క్యాబరేట్ వచ్చి రెండవ పెగ్గు నింపి తన పెదాలకు ఆనించి తీసి పాండయ్య కందించింది. నవ్వుతూ అందుకుని తన ఎడమ చేతితో ఆమెను తాకాడు. ఆమె సుతారంగా అతని చేతిని తొలగించుకుని "యూ సిల్లీ" అంటూ మరో టేబుల్‌ను సమీపించింది.

ఈలోపున మ్యూజిక్ మారింది. రెండవ క్యాబరేట్ గూడ కష్టమర్స్‌ను ఒక్కొక్కర్నే కలుస్తూంది. మ్యూజిక్ బృందం ప్రక్కన ఇంతవరకు కూర్చున్న పాతికేళ్ల పడుచువొచ్చి సినిమా పాటలు పాడుతోంది. ఆమె వొంటినిండా మాత్రం గుడ్డలున్నవి. అలా ఓ అరగంట గడిచింది. ఈలోపున రెండవ క్యాబరేట్ పాండయ్య దగ్గరకొచ్చి పక్క కుర్చీలో కూర్చుంటూ కన్నుకొట్టింది. అతను నవ్వాడు. ఆమె నవ్వింది. యిద్దరూ చేయి చేయి కల్పుకున్నారు. ఆమె అతని గ్లాసు నింపింది. తన చేతితోనే తాపించింది. గ్లాస్ ఖాళైంది "ఒకే" అంటూ గ్లాస్ టేబుల్ మీద పెట్టి అతని వైపు, గ్లాస్‌వైపు, బాటిల్ వైపు చూపింది. అది గమనించిన బేరర్ మరో గ్లాసును తెచ్చి టేబుల్ మీద పెడుతూ పాండయ్యవైపు నవ్వుతూ చూసి తప్పుకున్నాడు. హాలులో చాలామంది వీళ్ళిద్దరివైపు చూస్తున్నారు.

ఈసారి గ్లాస్ పాండయ్య నింపజూస్తే తన మూతిని గుండ్రంగా చేస్తూ "నో-నో అయామ్ హియర్" అంటూ తానే రెండు గ్లాసులు నింపి ఓటి అతని కందించి, మరో గ్లాసును తాను తీసుకుని "ఛీర్స్" అంటూ గ్లాసులు కలిపి తన పెదవులు తడుపుకుంది. అటు చూస్తున్న చాలామంది తన టేబుల్ మీదికొస్తే బాగుండు అనుకుంటున్నారు. "డార్లింగ్" అంటూ అతని చెవిదగ్గర పెదాలు పెట్టి ఏదో గుసగుస-బేరర్ చూస్తూనే వున్నాడు.

మరింత దగ్గరగా జరిగి అతని భుజాలకు తన భుజాలను తాకించింది.

పాండయ్య తన చేయిని ఆమె మొలచుట్టు చుట్టాడు.

అది గమనించిన ఆమె తనకాలితో అతని కాలిని తొక్కిపట్టి పెదవిని కొర్కిపట్టి అతని చేయిని వదిలించుకుంది.

"డార్లింగ్" మళ్ళీ చెవి దగ్గర.

మనిషి విలువ సున్న

మనిషి కన్న పక్షి మిన్న
తన రెక్కల బలంతోడ
వినువీధుల తిరిగి తిరిగి
తన గూటిని కట్టుకొనును
తన మేతను తెచ్చుకొనును
మనిషి కన్న మృగం మిన్న
ఆకలి అయినప్పుడె
ఆహారం తీసుకొనును
అధికంగా మెక్కి మెక్కి
అజీర్తితో బాధపడదు
మనిషి కన్న పాము మిన్న
తన రక్షణ కోసమ్మె
తరిమి తరిమి బుసకొట్టును
కసితో తను చంపువాని
విసపు కోర కెరసేయును

—కనమలూరు వెంకటశివయ్య

Gold Spot Limca Thums Up

రూ. 2,500 మావద్ద డిపాజిట్ చేయండి సంవత్సరం పొడుగునా మా డ్రింక్సు ఉచితంగాపొందండి

ఫ్రీ డ్రింక్ డిపాజిట్ పథకం

మా ఫ్రీ డ్రింక్ డిపాజిట్ పథకంలో చేరి మా గోల్డుస్పాట్, థమ్స్అప్, లిమ్కా, కిస్మత్ పానీయములు ఉచితముగా పొందండి.

మా వద్ద రూ. 3000 లు డిపాజిట్ చేసిన వారికి ప్రతినెల ఒక క్రేట్ (24 బాటిల్సు) పానీయములు ఉచితముగా లభించును. ఈ డిపాజిట్ ఒకటి లేక రెండు లేక మూడు సంవత్సరములకు మా వద్ద డిపాజిట్ చేయవచ్చు. ఆ తరువాత మీ డిపాజిట్ మొత్తమును వాపసు తీసుకొనవచ్చును.

ఈ పథకం నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు అనంతపురం జిల్లాలకు మాత్రమే పరిమితము

వివరములకు ఈ క్రింది అడ్రసుకు సంప్రదించండి

పినాకిని బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్

గుడిపల్లిపాడు-524 314 నెల్లూరు జిల్లా

ఫోన్: 43, 63, 64 చిన్నచెరుకూరు.

"హు" చెప్పు అన్నట్టు చూశాడు.

"నా గదిలో మా అమ్మ వుంది. ఆవిడకు బీరంటే యిష్టం. రెండు బీర్లు, ఓ జింజర్ ఫ్రాన్స్ పంపవూ?" అతని గడ్డాన్ని పట్టి వూపుతోంది. అది గమనించిన బేరర్ ఎదుటికొచ్చి నిలిచాడు. "రెండు బీర్లు ఓ ఫుల్ ఫ్రాన్స్-వీళ్ళ మదర్" అనేలోపలే "యస్ సర్" అంటూ కదిలిపోయాడు.

ఆవిడ అటు ఇటు చూసి అతని బుగ్గను సుతారంగా గిల్లి లేచిపోయింది. లైట్లు వెలిగాయి. అందరూ తిండి వైపు మళ్ళారు.

రకరకాల జోక్స్ వేసుకుంటూ తింటున్నారు టేబుల్ ఫ్రెండ్స్. అరగంట గడిచింది. మళ్ళీ వాయిద్యాలు మోగాయి. లైట్స్ డిమ్ అయ్యాయి. మొదటొచ్చిన కేబరేట్ ఈసారి చాలీ చాలని తక్కువ బట్టలతో వొచ్చింది. లైట్లు వెలుగుతూ ఆరుతూ వున్నవి. డ్రమ్ మ్రోగినప్పుడల్లా ఆమె తన ఒంటిమీద బట్టల్ని ఒక్కటొక్కటే విప్పేస్తూవుంది. జనం ఊపిరి బిగపట్టి ఆమె వైపే చూస్తున్నారు.

ఆమె స్టేజి మీద నగ్నంగా పడి పొర్లింది. ఉడలంతా వూగిపోయింది. పాములా మెలికలు తిరిగింది. డ్రమ్ మోత ఒక్కసారే ఆగింది. ఆమె గ్రీన్ రూంలోకి పరిగెత్తింది. రెండవసారి డ్రమ్ మ్రోగింది. మరో కేబరేట్ నోటిలో సిగరెట్‌తో, మత్తెక్కిన కళ్ళతో స్టేజి మీదకొచ్చింది. అదో మాదిరిగా సిగరెట్‌ను పీల్చి పొగను వలయాకారాలుగా వొదులుతూ నిలుచుంది.

ఆమె ఈసారి పొడవైన గౌన్ ధరించివుంది. అందరి వైపు చూస్తూ సిగరెట్ ఎవర్కి కావాలి అంటూ అడుగుతోంది. చాలామంది చేతులు చాపారు. కానీ ఆమె మాత్రం ఓ బోడుగుండు తాత కందించింది. అతని ఆనందానికి అవధులు లేవు. మ్యూజిక్‌కు అనుగుణంగా కదులుతూ తాను తొడుక్కున్న గౌన్ జిప్‌ను చూపిస్తూ లాగమని సైగ చేసింది. ఓ గడ్డం సాహెబ్ వొచ్చి జిప్ లాగాడు. అటు తిరిగి గౌను కిందికి జారవిడిచింది. ఆవిడ

చిత్రం: యస్. కాత్యాయని

పళ్లంతా కనిపిస్తు వుంటే ఎగురుతూనే వుంది.

ఒక బ్రా సన్నని కట్ డ్రాయర్ మాత్రమే ఆమె ఒంటిమీదున్నవి. వాటి రంగు ఆమె వొంటి రంగులాగే వున్నవి.

ఆమె స్టేజీ నలుమూలలా తిరుగుతూ కేకలేస్తునే బ్రాను తొలగించుకొని తన రెండు చేతులు కప్పుకుంది. అందరూ ఆమెవైపు చూస్తున్నారు. ఆమె పాండయ్య వైపు మళ్ళి చేతులు తొలగించింది. లైట్లు మరీ డిమ్ అయినవి. అంటే ఆమె ఒంటిమీద నూలుపోగు లేదు. అందరు చప్పట్లు కొట్టడం ఆపేశారు.

అక్కడ కోర్కెలు కొట్లాడుతున్నయ్. చూపులు వేలాడుతున్నయ్. మత్తెక్కిన సరసాలు మనుషుల సంస్కారాన్ని మంత్రించి వేస్తున్నవి. ఒక్కసారే డ్రమ్ మ్రోగింది. అంతే వంగి తన గౌనును అందుకొని తన వంటిపై కప్పుకుని గ్రీన్ రూంవైపు పరుగులాంటి నడకలో వెళ్ళింది.

లైట్లు వెలిగినాయి.

స్టివర్డ్సు బిల్స్ టేబుల్స్ మీద వుంచుతున్నారు.

జేబుల్లో వున్న నోట్సు కౌంటర్ చేరుతున్నవి.

చిల్లర నోట్లను వొదులుతూ అందులోని సొంపును తీసుకుంటూ ఒక్కొక్కరే కదిలిపోతున్నారు.

పాండయ్యా కదిలాడు తన బ్యాగ్‌ను చంకన పెట్టుకొని.

(7)

తారురోడ్డుమీద బస్ మెత్తగా నడుస్తోంది. కండక్టర్ టికెట్స్ నెంబర్స్‌తో ఎస్సార్‌ను నింపుకుంటు న్నాడు.

టూ సీటర్ మొదటి సీటులో కూర్చున్న పాండయ్య ఏదో వారపత్రికను తిరగేస్తూవున్నాడు. పత్రిక చివరలో వున్న సినిమా అనుబంధం పేజీలలో రకరకాల సినిమాల గూర్చిన ఫోటోలున్నాయి. వాటిలో జయమాలిని ఫోటో ఒకటి అర్ధనగ్నంగా రంగుల్లో వుంది. దాన్ని చూసేసరికి పాండయ్యకు రాత్రి క్యాబరేట్స్ కళ్ళల్లో కదిలారు. పత్రికను మూసి పట్టుకొని సీటుకు తల ఆనించి కళ్ళు మూసుకొని రాత్రి దృశ్యాలను మరీ మరీ గుర్తుకు తెచ్చుకున్నాడు. స్త్రీ నగ్నంగా వుంటే ఎలా వుంటుందో, ఆ ఆకారం పురుషున్ని ఎంత రెచ్చగొడుతుందో మరీ మరీ గుర్తుచేసుకున్నాడు.

అసలు ఊహ చాలా తీయనిది. నిజ జీవితంలో పొందలేనివన్నీ మనిషి ఊహల్లో పొందుతాడు. ఆకాశం విశాలంగా వున్నట్లే ఊహ చాలా విశాలంగా వుంటుంది. మందులో మత్తున్నట్టే ఊహల్లో మత్తుంటుంది. నిజ జీవితంకంటే ఊహల్లోనే తృప్తి వున్నట్టు ప్రతి మనిషికి



కొన్ని గుర్తులు.

స్త్రీ సీటర్స్‌రోలో లోపలివైపు కూర్చున్న స్త్రీ తనవైపు చూసినట్టనిపిస్తే తాను ఆమెవైపు చూశాడు. కానీ ఆమె బస్సు పరిగెత్తేటప్పుడు కదిలే చెట్లవైపు చూస్తోంది. తాను ఆమెవైపు చూసినట్టు తన పక్కన వున్నవాళ్ళు చూశారా ఏమి అన్నట్టు, తాను అందరివైపు చూసి ఏమితెలియనట్టు మళ్ళీ వారపత్రికను తెరచి పేజీలను తిప్పసాగాడు. డాక్టర్ సలహాలు అన్నచోట ఆగి చదవసాగాడు.

ప్రశ్న: నాకు పెళ్ళయి రెండేళ్ళు. ఇద్దరం అన్యోన్యంగా వుంటున్నాము. రతి జరిగే టప్పుడు గుడ్డల అడ్డు వుండొద్దు అని నేనంటే ఆమె ఒప్పుకోదు. అప్పుడప్పుడు బొర్లలో స్త్రీలను నగ్నంగా చూసిన నాకు ఇంట్లోకూడా అలాగే చూడాలి అని మనస్సు కోరుతుంది. కానీ ఆమె అంగీకరించదు. ఈ విషయంలో మీ సలహా ఏమిటి? నా కోరిక తప్పా? లేక ఆమె ఒప్పుకోవడం తప్పా?

నాకు సరియైన సలహా ఇస్తారని - ఆర్.యస్.ఆర్. ఏలూరు.

ఈ ప్రశ్న చదివేసరికి పాండయ్యకు ఎంతో హుషార్ అనిపించింది. ఈ ప్రశ్న సరిగ్గా తన మనస్సులో వున్నదే. అసలు ఈ ప్రశ్న తానే వేసిందా అన్నట్టు ఫీలై అటు ఇటు చూశాడు. పక్క సీటులో కూర్చున్న ఆ స్త్రీ తన చేతిలోని పత్రిక పూర్తికాగానే తాను అడుక్కొని చదవాలి అన్నట్టు చూస్తోంది. ఆమె ఎక్కడ అడిగితే యివ్వవలసి వస్తుందో అనుకుంటూ ముందు యిందాకటి ప్రశ్నకు జవాబు ఏం రాసివుందో చదవాలని మళ్ళీ పత్రికను తెరచి చదవసాగాడు.

జవాబు: మీ ప్రశ్నకు యింతకు ముందు వీక్లీలో జవాబు దొరుకుద్ది. అయినా ఈ విషయంలో నేను చెప్పేది భర్త భార్యను ఆవిధంగా కోరటం నేరం కాదు. భార్య అందుకు సహకరించక తప్పదు. పడకగదిలో వున్నప్పుడు భర్త భార్యను ఎలాంటి భంగిమనైనా కోరవచ్చు. అంతేగాకుండా భర్తేకాదు భార్యకూడా తనకు తృప్తికలిగే పద్ధతిలో భర్త వుండాలి అని కోరడమూ నేరం కాదు. ఈ విషయంలో ఒకరి సహకారం మరొకరికి

R.M.P. డాక్టరు కండి!

హోమియోపతి పోస్టల్ కోచింగ్ ద్వారా చదివి 6 నెలల్లో R.M.P. డాక్టరు కండి.

10వ తరగతి చదివినవారు అర్హులు

ఇండియాలో ఎక్కడైనను ప్రాక్టీసు చేసుకొనవచ్చును.

రూ. 10/-లు M.O. ద్వారా పంపిన వారికి ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారం పంపగలము.

డాక్టర్ ఎస్. ప్రభాకరరావు

పూలబావి వీధి, విజయవాడ - 1

SHAH ADS

అవసరం. ఒకప్పుడు దీపం ఆర్పి సెక్స్ చేసుకునేవారట. ఈరోజుల్లో అందుకు భిన్నంగా వుంది. ఏది ఏమైనా ఈ రతికార్యక్రమం యిద్దరికి తృప్తినిచ్చేదిగా వుండాలి. గుడ్డలు విప్పేయడానికి యిష్టపడని భార్యకు తన కోరికలను తెలియజేసి అందుకు సహకరించవల్సిందిగా వార్కి నచ్చచెప్పాలి. అక్కడికీ వినవప్పుడు భర్తే ఆమెను వివస్త్రగా చేసి ఆమెను ఈలోకాన్ని మరచేటట్టు చేయాలి. పురుషునికున్నటువంటి కోరికలే స్త్రీకి వుంటవి.

కానీ ఆమె బయట పట్టదు. కానీ ఆమె ముఖంలో, చూపులో, కదలికల్లో కనిపెట్టవచ్చు. అలా కనిపెట్టినడు చుకునేవారి సంసారం ఒక పూవు రెండు కాయలు. జవాబును రెండుమూడుసార్లు చదివాడు పాండయ్య. తన భార్య రాధ కళ్ళల్లో కదిలింది. తనూ తన భార్యతో యిదే కోరిక కోరాలి. తనతో సహకరించవల్సిందిగా నచ్చచెప్పాలి. ఎప్పుడు అంతగా తాను ఆమెతో మాట్లాడ లేదు. ఏదో యాంత్రికంగా నడుస్తుంది సంసారం. కానీ ఈరోజునుండి అలా కాదు. కొంత మార్పు రావాలి.

అసలు ఈ విషయాన్ని తాను మొదలుపెడితే తనను అవహేళన చేయదు గదా? అలా చేస్తే వొళ్ళు శుద్ధికాదు. మళ్ళీ ఈ అహంకారం ఆగదు. ఇలాంటి అహంకారంతోనే ఇన్నాళ్ళా తన భార్యతో మనసు విప్పి మాట్లాడలేక పోతున్నాడు. ఆమెతో సన్నిహితంగా వుండలేక పోతున్నాడు. రాత్రి అడక్కముందే ముద్దాడిన కాబరేట్ గుర్తొచ్చింది. ఆ ముద్దులో ఎంత ఆనందం! మరి ఇంట్లో భార్య ముద్దు పెట్టుకోదేం? అంతేకాదు తాను ముద్దు పెట్టుకున్నట్టు గుర్తులేదు. పెండ్లైన కొత్తలో ఓసారి యింట్లో ఎవరు లేనిది చూసి తాను తన భార్య బుగ్గను కొరికినప్పుడు "ఛీ ఎంత మొరటోడివి" అన్నమాటలు యింకా గుర్తున్నవి.

ఆనాటి నుండి ఆమెను మరెప్పుడు అలా చెయ్య లేదు. మరి ఈరోజు గుడ్డలిప్పుతుంటే ఏమంటుందో పోగానే ముందు ముద్దు పెట్టుకోవాలి, ఆ తర్వాత...కండ క్టర్ బెల్ కొట్టాడు.

బస్సు ఆగింది. పాండయ్య దిగి ఊరితోవ నడిచి యిల్లు చేరేసరికి మిట్ట మధ్యాహ్నం అయింది. నాయన గారు బాయిదగ్గరున్నట్టుంది. అందుకే ముందున్న పెద్ద దర్వాజ తలుపులు దగ్గరకేసి వున్నవి. తలుపులను నెట్టు కొని యింట్లోకెళ్ళి చూస్తే చడీ చప్పుడు లేదు. క్యాష్ బ్యాగ్‌ను అలమారలో పెట్టి తాళం వేసుకుని వంటగది వైపు చూశాడు. పాలదాడిలో పాలు కాగుతున్న ట్టున్నవి.

మెల్లగా యింటి వెనక పెరట్లోకెళ్ళి చూశాడు. మూలకున్న జాలరిలో తడికల చాటున గుమ్మరించుకుం టున్న చప్పుడు. ఆమె వొళ్ళు రాసుకుంటున్నట్లుంది. గాజుల చప్పుడు వినిపిస్తుంది. అందువల్ల తన రాకను గమనించినట్టు లేదు. బావి మీదున్న గంగాళంలోని నీళ్ళతో తాను కాళ్ళు కడుక్కున్నప్పుడు అయిన శబ్దానికి "ఎవరు" అంటూ తడిక మీదున్న చీరెను లాక్కొని తన ఒంటిమీద కప్పుకుంది. "ఆ! నేనే" అన్నాడు పాండయ్య.

భర్త వొచ్చినది గమనించిన రాధ గబగబ పొడి బట్టను చుట్టుకొని యింట్లోకి వొస్తూ భర్తను చూసి మరీ బిగపట్టుకుని నడుస్తూ "ఎప్పుడొచ్చారు"

"ఇప్పుడే నాయన బావి దగ్గరున్నాడా" అంటూ అడుగుతూ ఆమె పాదాల ముద్రల తడి గుర్తుల్లో అడుగేస్తూ నడుస్తున్నాడు.

"ఆ!" తలవెంట్రుకల తడి నార పెట్టుకుంటూ.

పాండయ్యకు భార్య ఈరోజు చాలా అందంగా కనిపిస్తూవుంది. ఇంతకు ముందు లేని ఆకర్షణ ఆమె నిలువెత్తున కదలాడుతూంది. ఇన్ని రోజులు తాను నిర్లక్ష్యం చేసినందుకు తాను ఎంతో బాధపడ్డాడు.

"గోదానం చేయించావా?"

"ఆ" వెంట్రుకల చివర ముడేస్తూ తన భర్తవైపు చూస్తూ అంది.

తన భర్త అంత తీరికగా తనతో మాట్లాడుతున్నం దులకు ఓ నవ్వుతెర పెదాలమీద కదిలింది.

"వెనక దిడ్డి దర్వాజ గొళ్ళెం పెట్టివుంది కదూ?"

"పెట్టేవుంది ఎందుకు" చీరె సింగులు పోసు కుంటూ జాకెట్ వేసుకోవడానికి తన గదిలోకి వెళుతూ అంది.

"పెద్ద దర్వాజ గొళ్ళెం నేను లోపలికి వొచ్చేటప్పుడే పెట్టొచ్చిన" ఆమెను వెంబడిస్తూ

ఏదో కొత్తదనం చోటుచేసుకున్నట్టనిపిస్తే వెనక్కు చూసింది రాధ. ఆయన తన వెంటనే వస్తున్నది చూసి తనలో తానే తియ్యగా నవ్వుకుంది.

8

"రాధమ్మగారు-ఓ రాధమ్మగారు" అంటూ తల్పును తోసుకుంటు, భుజానికి తగిలించుకున్న మూటను సర్దుకుంటూ వరండాలోకి వచ్చి నిల్చుంది చాకలి మంగమ్మ. ఉంకంత ఇంట్లో ఒక్కటే. ఎట్లుం టదో ఏమో అనుకుంటూ మూటను పక్కనే వున్న బల్లపీట మీదుంచుతూ మళ్ళీ పిలిచింది.

"ఆ వొస్తున్నా-" అంటూ కొంగుకు చేతులను తుడుచుకుంటు వొంటింటిలో నుంచి వరండాలోకి వచ్చింది రాధమ్మ.

"బట్టలు తెచ్చానమ్మా జెర సూసుకుంటే నేను పోత యియ్యాల పొయ్యిగూడ రాజెయ్యలేదు. తమరే మన్న పెడితే తిండి లేకుంటే ఎండిల్లా" అంటూ మూట విప్పి శాల్తీల సరిగ పేర్చి చూపిస్తుంది.

"ఎనకట సొడు పెట్టే వుతికేది. ఇప్పుడు సబ్బు లాయే నెరి మీ ఇంటి బట్టలంటే మాకు మా భయం. తమరు ఇస్త్రీ కిచ్చిన చీర చూసిండ్రా. నన్ను లనేరు తల్లీ మీ దగ్గర అయినట్టుంది అంటు పట్టు చీరను విప్పి చూపించింది.

"ఏమైందే"

"ఏం కాలేదు జెర పోగులు లేసినయి"

"నిజంగానా" అంటూ పరిశీలనగా చూసింది. అవును పయిట కొంగుకు కొంచం పక్క అన్ని పోగులు లేసి వున్నవి.

రాధకు ఒక్కసారే ఏదో జ్ఞాపక మొచ్చింది. చిరు చెమటలు చిమ్మినవి. అతి కష్టంగా జ్ఞాపకాల్ని అణుచు కుంది.

"ఇలా ఇవ్వు. నేను జాతరకు పోయినప్పుడు స్నానం చేసి ఏనుగు మీద ఆరేసిన. తీసేటప్పుడు కంపకు తగిలినట్టుంది" అంటూ మడత చేసి మిగతా బట్టల్లో కలిపేసింది.

చాకలి మంగమ్మకు ఎందుకో నవ్వు వొస్తుంది. పట్టు చీరెతో స్నానం చేయడం ఏమిటి! దాన్ని ఏనుగు మీద ఆరెయ్యడం ఏమిటి? ఏటు అర్థం గాక, ఏదో అర్థం అయినట్టు చూస్తు ముసి ముసిగ నవ్వింది.

"ఏమే మంగి నవ్వుతున్నావ్"

"ఆ ఏం లేదు దొరసాని నాకేదో మతికొచ్చి నవ్వుతున్న"

"ఏం మతికొచ్చింది"

''ఆ నేను గూడ పిల్లల కోసం అని దేవుని దగ్గర్కి, అదీ మీరు పోయిన కాడికి పోయి వుంటే'' ఏవో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు.

''మరి నీకు పోతెనే అయింద్రా?''

అవును అన్నట్టు తల వూపుతూ పెదవులను బిగపట్టి వొదిలింది.

''అంటే''

''అంటేందా దొరసాని. ఇగ అక్కడికి పోతే అయినట్టే లెక్కా?''

''ఇంకెక్కడికన్నా పోయినవా?''

''మంగమ్మ కెందుకో సిగ్గు ముంచుకొచ్చినట్టై దొరసాని కళ్ళలోకి చూడలేక తన చేతి గాజులను కదిలిస్తూ పదేండ్ల కింద తాను జాతరకు పోయింది గుర్తుకు తెచ్చుకోసాగింది.

''ఏమోనే మామగారు వెళ్ళి దీపారాధన చేసి రమ్మంటే చేసొచ్చిన కానీ, కాకపోతే మన చేతిలో ఏముందే''

మంగమ్మ మళ్ళీ నవ్వి ''అంతా దేవుని చేతిలోనే. వుందంటారా''

''కాకపోతే''

''మనుషుల చేతిలో ఏమి లేదా?''

ఈసారి రాధమ్మ మౌనంగా చూస్తు నిలుచుంది.

''గాలికి దీపం పెట్టి దేవుడో అంటే ఏం లాభం దొరసాని మనిషికి పిల్లలు అయ్యే పాలు వుండాలే గానీ. మొగోని లోపల యిత్తనం వుండాలే గానీ దేవుని దగ్గరకి పోవాలనా''

''మరి నీ వెందుకు పోయిననే''

''మా వోనికి కారని నాకు తెల్సు''

''ఆ రోజుల్లో నీ కెట్ల తెలిసిందే''

''ఎందుకు తెలవదు ఐదేండ్లు కాపురం చేసినా పూవు లేదు పిందే లేదు''

''అయితే మరి ఇప్పడెట్లా అయిరి''

''అయింద్రు అంటే!''

రాధమ్మ ఎటు అర్థం కానట్టు అనిపిస్తే దాన్నే ఆలోచిస్తు వెళ్ళి బట్టల మూట పక్కమ్మట్టే కూర్చుంటు-

''దేవుని దగ్గరకు పోతే పిల్లలైతరా మనిషికి యిత్తనం వుండాలంటేవి మా వోనికి లేదంటేవి మరెట్ల కంటేవి''

ఈసారి మంగమ్మ పడి పడి నవ్వింది. నవ్వి నవ్వి కళ్ళల్లో తిరిగిన నీరును చేతి వేళ్ళతో తుడ్చుకుంటూ ''అంతా మాయ దొరసాని.మనిషి బతుకే మాయ, ఈ సంసారం మాయ, ఈ పిల్లలు మాయ''

అర్థం కానట్టు చూసింది రాధమ్మ.

''అవును దొరసాని ఆడదాని బతుకు అరటి ఆకు లాంటిది. అందుకే కొన్ని చెప్పేయి వుంటయి కొన్ని చెప్పనివి వుంటయి'' అంటు పక్కనే వున్న మొగరానికి ఆనుకుంటు రాధమ్మ కళ్ళల్లోకి చూసింది. రాధమ్మ ఎంతో ఆసక్తిగా వింటూ మంగమ్మనే చూస్తుంది.

''మీరెవరికి చెప్పనంటే చెపుతా'' అంటు బయటి దర్వాజా వైపు ఓసారి చూసి మళ్ళీ రాధ వైపు చూస్తు నిలుచుంది.

''ఛీ, నేనెందుకు చెపుతానే, అయినా నేను ఎవరి దగ్గర్కి పోతనని''

''నా మొగనికి తెలిస్తే యిగ నా సంసారం-''

''నాకు సంసారానికొచ్చిన ఐదారేండ్ల దాక పిల్లలు కాలేదు. ఒకవాడు మా మేనత్త ఒచ్చి ఒరే పెంటయ్య పిల్లను నా ఎంట తోలియ్యరా! తిరునాళ్ళకు తీసుకెళ్ళి దేవునికి దీపారాధన చేయించి తోలుకొస్త అట్టనన్న దానికి ఓ కాయ కాస్తదేమో'' అంది.

"ఆయన సరేనన్నాడు. కానీ తను రాలేదు. తిరువాలకు పోయి పూజ చేయించి, కొబ్బరి కాయలు కొట్టిచ్చి, అంత చేసినంక పొద్దుగూకే యాళ్లకు మా అత్త కొడుకు, మా బావ గూడ తిరువాలకు వచ్చిండు. నాకు గాజులు, మట్టెలు ఆయనే పెట్టిచ్చిండు. ఆ రాత్రి అక్కడే గుట్ట మీదనే బండల మీద పండుకున్నాము.

మా అత్త బాగా గుర్రు కొడుతూ నిద్ర పోయింది. ఇక ఏం చెప్పను. మజ్య రాతిరి కాడ మా బావ "చెప్పడం ఆపి-సిగ్గు ముంచుక రాగ బొటన వేలితో నేలను రాస్తు, ఆ రాస్తున్నప్పుడు పడుతున్న గీతలనే చూస్తు వుంది. ఎంతో శ్రద్ధగా వింటున్న రాధమ్మ

"ఆ మీ బావ" అంటు కదిలించింది.

"మా బావ నన్ను" అంటు ఆమె కళ్ళల్లోకి చూసింది. ఆ చూపులో తనను ఏమనుకుంటుందో అన్న భావం కదిలింది.

"ఏమ్ను"

"నన్ను, నన్ను-ఏమో చేసిండు"

"అట్ల చేస్తుంటే నీవేమనలేదా?"

"ఏమంట ఏమనాలని సియ్యలేదు. మీద ఒరిగినోన్ని నూకేద్దామనుకుంటుండగానే పూర్తిగా నన్ను కదలకుండా చేసిండు. ఆ తర్వాత నూకేసినా ఏం లాభం" అంటు చెప్పడం ఆగింది.

రాధ మాత్రం కదలకుండా కూర్చుంది. కానీ ఆమె మనస్సు ఆ తిరువాళ్ళలో బండల మీద తిరుగుతోంది. ఫలానా బండ మీద కావొచ్చు. ఫలానా మాదిరిగా వాళ్ళు- అన్న దృశ్యాలు ఆమెలో మెదలుతున్నవి. ఆ తిరువాళ్ళు ఆ వాతావరణం గుర్తుకు రాగానే ఆమెలో ఏదో ఏదో ఓ అలలా ఓ దృశ్యం కదిలింది.

"ఇక అప్పుడే నెల తప్పిన. మా పెద్దోడు పుట్టిండు. ఆ తిరువాలకు పోతే పుట్టిండు కాబట్టే ఆ దేవుని పేరే పెట్టిండు మా ఆయన"

ఈసారి రాధ నవ్వింది.

"ఏటేటా ఆ తిరువాలకు పొయ్యేదాన్ని ఈ ఏడే పోలేదు"

"పోయినప్పుడల్లా మీ బావ-"

ఈసారి మంగమ్మ చప్పుడు చెయ్యలేదు నవ్వింది అంతే.

"అంటే తిరువాళ్ళలో యిట్ల జరుగుద్దన్నమాట. అందుకేనా నా చీర కొంగు పోగులు లేసినయి అన్నవ్. నీకున్నట్టు నాకో బావుండనుకున్నావా ఏంది ముండా?" అంటూ లేసి ఇంట్లోకి నడుస్తు వుంటే "అంత మాట అంటవా దొరసాని అదే మా దొరకేమయింది ఆయనకు పిల్ల లెందుకు కారు-అయితరు"

"ఏమైతరో ఏమో"

"ఇప్పుడు డాక్టర్లు చెపుతారట కదమ్మా పిల్లలైతందుకు మందులు యిస్తరట"

"చూద్దాం-చూద్దాం యింకో ఏడు పోనీ-"

"తెండమ్మగారు యింత అన్నం యింత పచ్చడ" అంటూ తాను వెంట తెచ్చుకున్న గుల్లలో సద్ది గుడ్డను సరి చేసుకుంది.



రాధమ్మ వంటింట్లోకి వెళ్ళి అన్నం పచ్చడ తెచ్చి మంగమ్మ గుల్లలోని గుడ్డలో వేసింది.

ఖాళీ గిన్నెలను చేత పట్టుకొని ఎందుకో మంగమ్మను చూస్తు నవ్వసాగింది.

"ఏం దొరసాని అట్ల నవ్వుతవు చెప్పకుంటేనేమో చెప్పే చెప్పే అంటిరి. చెప్పినంక నేమో నవ్వితిరి. ఎట్ల?"

"నీ సంగతి చెప్పినందుకు కాదే నేను నవ్వేది. మనిషి ఇత్తనం లేక వూకనే ఎట్ల పుడతారన్నందుకు" అంటూ ఇంట్లోకి నడిచింది.

తానూ నవ్వుకుంటూ మంగమ్మ బయటకి నడిచింది.

౨

బావిగడ్డ మీద రావి చెట్టు కింద నులక మంచం మీద కూర్చున్నాడు సీతయ్య పటేలు. అప్పటి వరకు పేల్చిన చుట్టను మంచం కాలుకు నత్తి చల్లారుపుతూ "మీరే చెప్పండి ఎంతి వ్వమంటరో" అంటు ఎదురుగా నిలుచున్న గుంపు వైపు చూసాడు. దాదాపు పాతిక మంది ఆడవాళ్ళు కొడవళ్ళను చేత పట్టుకొని నిలుచున్నారు.

"ఇయ్యాల ఒక్కనాడే కోస్తున్నామా ఏట మీ పొలం మండే మొదలైద్ది కూలీ తమరే-" మారెమ్మ కొడవలి పదును వేలితో తాకి చూస్తు. మారెమ్మ అటు ముసలిది కాదు, ఇటు వయస్సుది కాదు తన కంటే పెద్ద వయస్సు వాళ్ళు తమకు మాట్లాడరాదని కూళ్ళ దగ్గర గుత్త పెట్టుకునే దగ్గర మారెమ్మనే మాట్లాడమంటూ వుంటారు. ఆమె ఎంతకు మాట్లాడితే అంతకు చప్పుడు చేయకుండా అందరూ పనికి వంగవల్సిందే. ఆమె కుదిరిచ్చే ఒప్పందంలో నిజాయితి వుంటుం దని తన వాళ్ళకే కాదు వూళ్ళో వాళ్ళకూ తెలుసు.

మారెమ్మ కూడా చాలా తెలివిగా మాట్లాడుతుద్దీ. ఆమె ఆ వూరు ఆడ పడుచు కాదు. కన్యగ వొచ్చిన ఏ యింటి కోడలూ కాదు. మధ్యన వచ్చిన మారు మనువు. అయినా ఎవ్వరు ఆమెను అలా చూడరు. కారణం ఆమెకున్న సహజ తెలివి తేటలే!

"తలా ఎనిమిది శేర్లు ఏస్తపాండ్రి" అన్నాడు సీతయ్య పటేలు.

ఎనిమిది శేర్లు ఎండ పోస్తే ఎన్నైతవి. వాటిని దంచితే ఎన్నైతవి" అంది మారెమ్మ.

"పోయినేడు అంతే ఇచ్చినట్టు గుర్తు"

"పోయినేడు కూళ్లేందుకాయే గుత్తకు కొస్తిమి"

"అయితే ఇప్పుడు గుత్తకే తీసుకొండ్రదే"

"ఏదో ఒకటి తొందరగా తేల్చండి కోతకు వొంగొచ్చు పొద్దెక్కి పోతనే వుంది. అన్నట్లు మిగతా ఆడవాళ్ళందరూ పటేలు వైపు మారెమ్మ వైపు చూస్తున్నారు.

"సూడు పటేలు-కోసి, కట్టి, పట్టి యిస్తం. ఎకరమొకంటికి పుట్టడొడ్లు యియ్యండ్రి" మారెమ్మ అనగానే అంటే అన్నట్టు అందరూ వొకరిని వొకరు చూసుకున్నారు.

"ఎకరానికి నాకెన్ని పుట్లు అవుతాయని మీకు పుట్టెడియ్యాలి. అంటే మొత్తం పదెకరాల పొలానికి పది పుట్లు కావాలి ఒహ్"

"కూళ్లే అయితే ఇంకా ఎక్కువ అవుతవి లెక్క చేసుకొండ్రి" అంది మారెమ్మ. సీతయ్య పటేలు ఆలోచనలో పడ్డాడు. వ్యవసాయం ఎంత పరొకొచ్చిందో కళ్ళ ముందు తిరగసాగింది.

"పడదు పటేలా"

"ఏం పడదు వెనకట ఈ కూళ్ళున్నయా రాజమ్మ" అంటూ ముసలి రాజమ్మ వైపు చూశాడు.

"అప్పుడు సావుశేరు అమ్మితే యింట్లోకి కావలసిన వన్ని ఎచ్చాలు వొచ్చేది మరి యిప్పుడు? మూడు సేర్లు వడ్లకు వోసేరొచ్చేది యిప్పుడు!

సెరొడ్లు అమ్మితే రూపాయి. రూపాయికేమొస్తదో చెప్పండ్రి. తమరికి తెలియనిది ఏముంది. మరో ముసలి స్త్రీ.

"అయినా అప్పుడు ఇంత పంటెక్కడిది. ఎకరానికి పుట్టే పండుం అయితే మహా ఎక్కువ" మరో స్త్రీ.

"కూలి గింజల కోసం కొసిజ్ చేయకండ్రి. రాళ్ళ వానొచ్చేటట్టుంది. కోసి సాతం చేసి యిల్లు చేరుస్తం" మారెమ్మ.

వాళ్ళు వాన అనేసరికి సీతయ్యకు అంతకు ముందేడు జరిగిన సంఘటన గుర్తొచ్చింది. పుత్తగ నోటి కాడి కొచ్చిన పంట రాళ్ళ వర్షం కురిసి సర్వనాశనమై పోయి చివరికి గడ్డి గూడ మురిగి పోయి ఏదీ చేతికి రాకుండా పోయింది. అది గుర్తొచ్చేసరికి ఒక్కసారి ఒళ్ళు జలదరించింది.

"మంచిది సాండ్రదే తొందరగా కానియ్యండ్రి నాలుగైదు రోజుల్లో పూర్తి సొగై యిల్లు చేరాలి"

"గుత్తకు తీసుకున్నంక కూసుంటాం దొర. సూస్తనే

వుంటరు గద-" అంటూ తన వాళ్ళ వైపు మళ్ళీ యింటుం(డా పటేలు ఏమంటున్నడో జ(రా రెక్కలా డిచ్చి పని చెయ్యాలే అంటూ అందర్ని లెక్క పెట్టుకొం టూనే అందర్ని పొలంలోకి నడవ మంటూ సైగ చేసింది. అందరూ ఆమె సైగను పాటిస్తు' గోనులు పోసుకుంటు మళ్ళల్లోకెళ్ళి కోతకు వంగారు.

పొలం కోస్తున్న ఆడవాళ్ళను చూస్తున్న సీతయ్య పటేలుకు గత కాలం కళ్ళ ముందు తిరగసాగింది. తన వయస్సులో వరి కోతలప్పుడు వొరం మీద నిలుచొని వరికోసే జనంతో పరాచికాలు ఆడుకుంటూ వరి కోయించేది.

అప్పుడు ఓ మూడెకరాలు పెడితే మహా ఎక్కువ. మానెడు కూలీ అప్పుడు ఆడవాళ్ళతో పాటే మగవాళ్ళు కూడా వరి కోసేది. మగవాళ్ళకు మూడు తువ్వలు- ఇప్పుడు మగవాళ్ళేరి? అందరూ బొంబాయికో, దుబాయ్‌కో పోయి చేరిం(డు. ఆడవాళ్ళేమో మొగుళ్ళు పంపే డబ్బును తినుకుంటు కూలీ నాలీని మానేస్తున్నారు. 'ఇలా అయితే ఒహ!'- ఆ రోజుల్లో జనం ఊరు ఊరంతా తరిలొస్తే ఆపేది కష్టం వుండే ఎంత మార్పు? కాలం యిక మునుముందు ఏం కానుందో అనుకుంటూ కోసే జనం వైపు చూస్తూ కూర్చున్నాడు.

మంచెంబులో మజ్జిగ తీసుకొని కోడలు రాధ



అక్కడికి వొచ్చి నిలుచుంది.

"ఎమ్మా నీ వొచ్చానవు, వాడు ఒచ్చేటప్పుడు పట్టుక రాలేకపోయిండా?"

"ఆయనగారు భా? సందులను సరి చేయిస్తున్నాడు మామయ్య"

"అట్లనే ఆ గరిసెని, గుమ్మాలను దులిపించవ ల్సింది"

"వాటిని నిన్ననే చేయించాం" అంటూ నిలుచున్న కోడలి వైపు చూశాడు. ఆమె వరి కోస్తున్న ఆడవాళ్ళ వైపు చూస్తోంది. బంతి పూవులాంటి తన కోడలుకు ఇంతవరకు పిల్లా జెల్లా కానందుకు ఎంతో బాధ పడి పోతూ, తన వంశం ఇంతటితో ఆగుతుందా! లేదు లేదు భగవంతుడు తప్పక తనింట్లో పసిపాపల బోసినవ్వులు వినిపిస్తాడు- -అంటూ ఓ దీర్ఘమైన శ్వాస వదిలాడు. వరి కోస్తున్న జనం ఒక్కసారే నిలుచొని బావిగడ్డ వైపు చూస్తున్నారు. మారెమ్మ మా(తం రాధను రమ్మని సైగ చేస్తూ చేయి వూపుతోంది. అందరూ రమ్మన్న ట్లుగా యిటువైపే చూస్తున్నారు.

అది గమనించిన మామగారు "పోయిరా పో-అల్లం' దరూ చూడటానికి పిలుస్తున్నారు."

బావి గడ్డ దిగి, కాలువ దాటి, వొరి కోస్తున్న మడి వొరం మీద నిలుచుంది.

"ఏం రాధమ్మగారు. అక్కన్నించే పోతున్నావు. ఇందాక వొచ్చేది లేదా?"

"నేనూ వొద్దాం అనుకుంటునే వున్నా. ఇంతలోనే పిలిచారు" పంటచేను వున్నంత లెక్కన తన దృష్టిని. పోనిస్తూ అంది.

అందరూ కోతనాపి రాధను, ఆమె వట్టుకున్న

చీరను, పెట్టుకున్న గాజుల్ని చూస్తున్నారు. ఆమె ఒంటి రాయి ముక్కు పుడక మీద పడ్డ సూర్య కిరణాలు తళుక్కుమని వెలుతురులో కలిసిపోతున్నవి.

"దేవునికి దీపారాధన చేసి వొచ్చినవట కద. తప్పక కొడుకు పుడతాడు" అంటూ ఓ చేతిలో కొడవలి, మరొక చేత వారికర్రలను పట్టుకొని నిల్చున్న మారెమ్మ రాధమ్మ ముఖంలోకి చూస్తూ అంది.

రాధమ్మ మారెమ్మ వైపు చూస్తు, సిగ్గు పడి నవ్వుతోంది. మారెమ్మను చూడగానే తాను దేవాలయం గోడకు చూసిన శిల్పం గుర్తొచ్చింది. ఆ శిల్పం అచ్చం ఈమె లాగుంది. బలిష్టమైన శరీరం, సన్నని నడుముకు గుండ్రని పిరుదలు, ఎత్తైన రొమ్ములు, వాటి లావును కొలుస్తున్నట్టుగా అమెను కౌగలించుకున్న మొగవాడి చెయ్యి, మరొక చెయ్యి ఆమె లోతైన బొడ్డు కింద భాగాన్ని, ఆరమోడ్పు కనులతో ఆమె అతని కౌగిలిలో యిమిడి, అతని విశాలమైన ఎదపై తలవుంచి, అతని పెదాలకు తన పెదాలను ఆనించి, వొకరి తొడలకు మరొకరి తొడలు అతుక్కుపోయి- అబ్బా అసలు ఆ శిల్పాన్ని ఆ దేవాలయం గోడకు ఎందుకు చెక్కారో అనుకుంటూ నిలుచున్న రాధమ్మ మారెమ్మ మాటలతో ఈ లోకంలో కొచ్చింది.

"కొయ్యండ్రి, కొయ్యండ్రి ఎండెక్కిపోతుంది!" అంటూ వొంగినప్పుడు జ్ఞాపకాలు చెదిరిపోయినవి.

10

ఆ రాత్రి ఆ వూరు నిద్రపోలేదు. ఆ రాత్రేకాదు అంతకు ముందు మూడు రోజుల నుంచి గూడా సరిగా ఎవరికి నిద్రలు లేవు. జనం అంతా ఒకటే తాగుడు. ఆ ఊరిలో వొడిసినకల్లంతా తాగారు. ఊరికొచ్చిన సారంతా తాగారు. ఆడవాళ్ళు తాగారు. పిల్లలకు తాగించారు. తాగి అందరూ భయాన్ని మరిచే ప్రయత్నం చేస్తున్నారు. తాగినప్పటి మత్తుకునుకు తప్ప ఎవ్వర్కి నిద్రరావడం లేదు. పెద్దల ముఖంలో భయం, పిల్లల కళ్లల్లో భయం.

తెల్లవారంగ ఆ ఊరు, వాడల్లోని కాస్త విశాలంగా వున్న స్థలాల్లో గుమిగూడి, ఒకే ఆలోచన, ఒకటే చర్చ అదే భయం గూర్చి.

నడివయస్సు దాటిన వాళ్ళ చుట్టలు ముట్టించుకొని ఒక్కొక్కరు సీతయ్యపటేలు ఇంటి వాకిట్లో గుమిగూడుతున్నారు. అంతకుముందే సీతయ్య పటేలు తెల్లవారు జామున మరికొంత మంది ఇంటి చుట్టుప్రక్కల వాళ్లనులేపి తన పందిట్లో ఓ కుంపటి వెలిగించి కూర్చున్నారు, అందరి తలల్లో అదే ఆలోచన అందరి గుండెల్లోను దాని గూర్చిన గుబులే!

ఇంతకు ముందు రోజులలో ఇలాంటి దెప్పుడైనా పడి వుండొచ్చునా అంటూ అడుగుతూ సీతయ్య పటేలు వైపు చూశాడు గౌండ్ల మల్లయ్య.

"ఏదోయే, నా ఎరుకల ఇదే - నేను చూడలేదు. వినలేదు"

"అంటే ఈ పడేది ఎందన్నట్టుచుక్కజారిపడతదా! మొగులు ఇరిగి పడతదా!! లేకుంటే సూర్యుడు నిమ్మ నిప్పులు రాల్చతదా? ఆఖర్కి ఏది పడదన్నట్టు? అది పడంగానే ఆమెదల కొద్దీ మసి అయిపోద్దిలే?" అంటూ అడిగాడు గ్రామ మస్కూరి శివలింగం. శివలింగం రాత్రనకా, పగలనకా ఊళ్లో తిరుగుతూనే వుంటాడు. అతని చేతికర్రకు బరిసే బిగిచ్చి వుంటుంది. అది వున్నందుకు అతన్నిఎవరు ఏమీఅనరు. అది వున్నందుకు అతను తన చేతిలో ఆయుధం వుంది అని తృప్తిగా నిర్భయంగా తిరుగుతాడు.

అందరు ఆలోచనల్లో మునిగివున్నారు. ఎవ్వరు విని పించుకునేటట్టులేరు. అప్పుడే ఇంట్లో నుంచి వొస్తున్న పాండయ్య తండ్రికి కొంచెం దూరంగా అర్గుమీద కూర్చుంటు శివలింగం మాటలు విన్నట్టుంది జవాబుగ "అది చుక్క పడడంకాదు. అది భూమి మీదినుంచి మన మనుషులు పంపిన ఓ ప్రయోగశాల, దాన్ని స్కైలాబ్ అంటారు. అనుకున్న పనులు అయినాక అది అసలు సముద్రంలోనే దిగేటట్టు ఏర్పాటు చేశారట. కాని మరి ఏం జరిగిందో ఏమో అది సముద్రం మీద దిగక వూర్లమీద పడతదని అంటున్నారు" అన్నాడు.

"ఏదో బిసతప్పినట్టుంది. మన ప్రాణాలు తీస్తుంది" అంటూ ఓ బరువైన శ్వాస తీశాడు మల్లయ్య.

"ఈ నాలుగైదు రోజుల నుంచి ఊరంతా తిరిగి చూస్తున్నా ఎవరి మొఖాల మీదగింత కళలేదు. నెరీ విన్నటి నుంచి అందరి మొఖాల మీద సావుకళ కని పిస్తుంది" అంటు తలను మొకాళ్ల మీద ఆనించి భయంగా బాధగా శ్వాస ఒదిలాడు మస్కూరిశివలింగం. ఈ రోజెందుకో శివలింగం మీసాలు వాడిపోయిన కొతిమీరలా వున్నాయి. వాటిని మెలేసి ఏడిచే చంటిపిల్లల నోరు మూయించే వాడు. బడికి పోనని ఏడిచే వాళ్లను క్లాసుల్లోకి వెళ్ళే వరకు వురికిచ్చేవాడు. దానికి ఫలితం వాళ్ల తల్లి తండ్రుల నుంచి ఇంత పొగాకు లేదా బీడి.

"ఎన్నడైనా చావుతప్పదు. అదిగాక ఒకరు చస్తే ఒకరు బతికుంటే వున్నోళ్లకు బాధ. అందరం చస్తనే వున్నాం. కాబట్టిఎవరికి ఏబాధ వుండొద్దుభయపడొద్దు" అన్నాడు సీతయ్య పటేలు.

"భయపడి చేసేదేముంది" మల్లయ్య.

"అందుకే నిన్నటి నుంచే జనం ఒకటే తిండి! ఒకటే తాగుడు? ఈయాల్ల పొద్దూకే వరకు వూళ్ళో ఒక్క కోడిమిగలదు" శివలింగం.

"కోళ్లేంది - యాటలు! ఎన్ని తెగుతున్నాయి అను కుంటుండ్రు" మల్లయ్య

"కల్లు, సారా, చాలకబీరు, బ్రాంది, విస్కీ తెచ్చుకుని తాగుతున్నారు" అంటూ పాండయ్య తండ్రి వైపు చూశాడు. తాను ఇప్పుడు కూడ తాగే వున్నాడు. అందుకే ఎవరుపసిగట్టకుండా దూరంగా కూర్చున్నాడు.

ఏదో కాస్త తీసుకుంటే ధైర్యంగా వుండొచ్చు అని, ఈ బతికిన రెండ్రోజులైన తిని తాగాలని అందరూ "సీతయ్య పటేలు మాట పూర్తికాకముందే - ఆ చావు పండగ చేసుకుంటుండ్రు అంటు శివలింగం తన జేబులోని సారా సీసాను తడిమిచూసుకున్నాడు. సీతయ్య పటేలు కూర్చున్న అరుగు పక్కనే వాళ్ల పెంపుడు కుక్క ముందరి కాళ్లను చాచి వాటిమీద తలను ఆనించి అప్పుడప్పుడు అదోమాదిరిగా కలతగా కుదులుతూ ఆయాసంగా గొనుగుతూ అందరి మొఖాలను చదువు



తున్నట్టుగ పడుకుని చూస్తుంది. దాని చూపులో మాత్రం ఏదో బెదురు వుంది. అదీ మనుషుల భయాన్ని పసిగట్టినట్టుంది. అది ఆందోళన పడుతుంది అక్కడికి కొద్ది దూరాన వున్న కంప చెట్టు మొదట మరొక బక్క చిక్కిన కుక్క పడుకుని వుంది. మధ్య మధ్య అవి ఒక దానిని మరొకటి చూసుకుంటు కుయ్, కుయ్, మని మూల్గినట్టుగ శబ్దం చేస్తున్నవి.

పూర్తిగా తెల్లవారి తూర్పున సూర్యుడు భూమి మీద నుంచి ఆకాశానికి ఎక్కి వొస్తున్నాడు. రంగడు చిన్న బిందెనిండా పాలు ...కుని రాధమ్మ గార్ని పిలుస్తు ఇంట్లోకి వెళ్లాడు. అంత వరకు అక్కడ కూర్చున్న వాళ్ళు లేచి చావిడి వైపు నడిచారు.

ఊకి పల్లడంఆపి ఆడవాళ్లు గుసగుసలుగా మాట్లాడు కుంటున్నారు. "అది నాశనం కాను సరిగా మన ఊర్లమీదనేపడతదట. అది పడ్డ చుట్టు పక్కల ఎన్నో ఆమడల దూరం మసి అయి గడ్డికూడ మొలవదట" అంది ఓ నడివయస్కురాలు. కుడిచేతిని కడుపుచుట్టూరా పెట్టి ఎడమ చెయ్యిని గదమకింద ఆనించి కళ్లల్లో, ముఖ కవలికల్లో భయాన్ని, ఆశ్చర్యాన్ని ప్రదర్శిస్తూ.

పశువులను అడవి వైపు ఒదిలి పసులకాడి పిల్లలు బజార్లో బీడీలు కాలుస్తు ఆనాడు రాబోయే చావు గురించే మాట్లాడుకుంటున్నారు. పసుల వెంట పేడ కోసం వెళ్లి తిరిగొస్తున్న ముదుసలి ఆడవాళ్లలో చేతుల్ల పేడతట్టలతో తిరిగొస్తున్న తొమ్మిది, పదేళ్ల ఆడపిల్లలు అవ్వల్ని అడుగుతున్నారు. అందరం ఈయాల్ల రాత్రి సస్తాంకదూ అంటూ కాలాన్ని చూసి చావుకు దగ్గరైన ముసలివాళ్లు సస్తే ఏంది అంటున్నారే కానీ అడిగే పిల్లల బంగారు బతుకుల గూర్చి ఆలోచించినట్టు కనిపించడం లేదు.

కొందరు ఆరోజు పశువులను, మేకలను అడవికి ఒదలడం మానేశారు. కోళ్లను గూటినుంచి వొదలడం లేదు. స్కైలాబ్ పడుద్దో లేదో మనుషులు చస్తారో లేదో కానీ ఆ రోజు మాత్రం తప్పకుండా ఆ కోళ్ల తలలు తెగడం ఖాయం. అందుకే వాటిని ఒదలకుండా గూళ్లల్లోనే కమ్మి వుంచారు. అక్కడెక్కడో వూరవతల కాలువ పక్కన ఓ పంది చావు అరుపు. బజార్లలో గాడిదలు మాత్రం ఒకదాన్ని మరొకటి తరుముకుంటు సరిగెత్తుతూ ఓండ్రు పెడుతూనే వున్నాయి. ఊరి మొదటి ఇంటి వెనుక రోడ్డు పక్కన వున్న పెంట కుప్పలో అప్పుడప్పుడే వస్తున్న తన కొమ్ములతో కుమ్మి పెంట దిబ్బను చిమ్మితే మన్నంటిన ముఖాన్ని లేత ఎండను పరచుతున్న సూర్యుని వైపువుంచి నాలిక చాచి నోరు తెరచి మూసకొడుతుంది ఓ దున్న. ఆరోజంతా పూజలు చెయ్యాలి. సొకలు పెట్టాలి అని దప్పు చాటింపు చేశారు. కులాల వారిగా ఆ వూరి వాడలో వాళ్ల వాళ్ల దేవుళ్లకు పూజలు మొదలైనాయి. గొల్లలు మల్లన్న దేవునికి, కురుమలు బీరప్పదేవునికి, గౌండ్ల వాండ్లు కాటమయ్యకు, అరిజనులు ఎల్లమ్మ దేవతకు ఏటలను, కోళ్ళను కోస్తున్నారు. కల్లుకుండలను ఆర పోస్తున్నారు. ఊరంతా దప్పు చప్పుళ్లతో భాజా భజంత్రీలతో మారు మ్రోగిపోతుంది. ఒక్క ఆ వూరే కాదు. చుట్టు పక్క

పసి వెన్నెల

నఖచిత్రం: కాళీపట్నపు కృష్ణారావు, మురపాక

వూర్లలో కూడా అంతే భయం పండగ జరుగుతుంది. మనకున్న దేవతలందర్కి సీతయ్య పటేలు రామాలయం దగ్గర అర్చన చేయిస్తున్నాడు. పాండయ్య పూజారులకు కావలసిన పూజా సామాను సమకూర్చడంలో నిమగ్నమై వున్నాడు.

రాధమ్మ, పూజారి భార్య సావిత్రమ్మ ఇద్దరు గంధం తీస్తు కూర్చున్నారు. మైకులో పూజారి చదివే శ్లోకాలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి.

"మా వారు శ్లోకాలు చదివితే దేవుడు ప్రసన్నుడై వూరిని సుభిక్షంగా వుంచుతాడు" అంది రాధవైపు చూస్తు.

రాధమ్మ మాట్లాడలేదు. రాసిన గంధాన్ని గిన్నెలోకి ఎత్తుతూ వుంది. అసలు పూజారులంటేనే రాధమ్మకు వంటి మీద జెర్రులు పాకినట్టైతవి. పూజలు, వాళ్ళునడిపే తంతులు అన్నీ ఆమెకు ఓ వికారాన్ని పుట్టిస్తవి.

"ఈ వూరులంతో ఇంతోఓ మాదిరిగాసురక్షితంగా వుందంటే మావారి పూజా ఫలమే" అంది సావిత్రమ్మ చూపుల్లో ఓ మాదిరి గర్వాన్ని విసురుతు.

రాధమ్మ ఓ మాదిరిగా మౌనంగా నవ్వింది.

"ఈ అరిష్టం రానున్నదన్ని మావారు ముందే కని పెట్టారు. వారం రోజుల క్రితమే మా మేనమామగారు కూడా వచ్చి పంచాంగం అవన్నీ చూసి అవున్రా మీ వూర్ల మీదికి పెద్ద అరిష్టం రాబోతుంది అన్నారు మా వారితో. నేను అప్పుడే అనుకున్నా-"

"పంచాంగంలో ఈ స్కైలాబ్ పడనున్నదని వుందంటారా?" అంత వరకు మౌనంగా వున్న రాధమ్మ అంది.

"ఆ వుండదు. వుంటుంది. మా మావగారు ఈ వూరికి శాంతి చేకూర్చుటకు ఏదో మా వారికి మరి మరి చెప్పి వెళ్ళారు. ఆ రోజుపూజలు జరుగుతున్నాయి. మనిషి తాను బతకడంకోసం రాయిని పూజిస్తున్నాడు. పామును పూజిస్తున్నాడు. పందిని పూజిస్తున్నాడు. గాలిని పూజిస్తున్నాడు. నిప్పును పూజిస్తున్నాడు. నీటిని పూజి స్తున్నాడు. ఈ పూజలకు కారణం భయం. మనిషిలో భయం వున్నంత వరకు ఈ పూజలు తప్పవు.

"మీ తల్లిగారిదే వూరన్నారు" ఆ విషయంలో ఎక్కువగా మాట్లాడం ఇష్టంలేే రాధ మాట మార్చింది.

"రాజమండ్రి" అంటు రాధ ముఖంలోకి చూస్తూ గంధపు చెక్కను సానకు రాయడం ఆపి అంది.

"పిల్లలెందరు"

ఆమె చప్పుడు చేయలేదు.



ముప్పై ఐదేళ్ల ప్రౌఢకి ఇంతవరకు పిల్లలు కానందుకు రాధకు కొంచెం ఆశ్చర్యం కలిగించింది. పెద్ద పెద్ద కనుగుడ్లు చుట్టూర కాటుకదిద్దిన కళ్లు ఇత్తడి కరిగించి పోత పోసిన బొమ్మలాంటి విగ్రహం. వొదులుగ ముడి వేసిన తలవెంట్రుకల కొనలు. రవికకు, చీరకట్టిన మధ్యన ఖాళీ స్థలాన్ని కానరాకుండా పరచుకున్నాయి.

"పంతులు గారు అదృష్టవంతులే" అంది రాధమ్మ ముసి ముసిగానవ్వుతు.

"ఎందుకు" అంటురాధకళ్లల్లోకి చూసింది పూజారి భార్య.

రాధమ్మ మళ్లీ చిలిపిగ నవ్వింది. సావిత్రమ్మలో అనుకోని సిగ్గు ఆవరించగ వక్షస్థలం మీది కొంగును సరిచేసుకుంది.

"మీది ఈ వూరేగదా! మీ వూరి పూజారి గారి మొదటి భార్యకు కూడా పిల్లలు కాలేదటగ" రాధ మాట్లాడలేదు.

"పిల్లలు కావడం గూడ స్త్రీకి ఓ వరం" అంది సావిత్రమ్మ.

"మీ పంతులు గారు రాబోయే అరిష్టాన్ని ఆపుతారు అన్నారు, మరి తనకు పిల్లలు..." అంటు మధ్యనే ఆపేసింది.

పూజారి భార్య మౌనంగానుదుటికి పట్టిన చెమటను ఎడమ భుజంమీదికొంగుతో అద్దుకుంది. అప్పుడెందుకో



ఆమె కళ్లల్లో కాంతి తగ్గి కనురెప్పలు కాస్తవాలినట్టు కనిపించాయి.

"చెట్టు వల్ల మరో చెట్టు పుట్టినట్టే, జంతువువల్ల మరో జంతువు పుట్టినట్టే, మనిషి వల్ల మరో మనిషి పుడతాడు గాని - మంత్రాలకు, పూజలకు పుట్టరను

కుంటు" అంది రాధ గంధం తీయడం ఆపి పూజారి భార్యవైపు చూస్తూ గంభీరంగా.

అంతవరకు తన భర్తను గూర్చి, భర్త చదివే శ్లోకాల గూర్చి, చేసే పూజల గూర్చి గొప్పగ చెప్పిన తాను ఏం మాట్లాడాలో తోచక "మీకూ పిల్లలు కాలేదటగ" తలవంచుకొని అంది.

అవును అన్నట్టు తలవూపింది రాధమ్మ.

"నేనుభారత భాగవతాలు చదివాను"

"నేను విన్నాను"

"ఈ పిల్లలు కాకపోవడం ఈనాటిసమస్యే మాత్రం కాదు. ఏనాటినుండో వొస్తుంది."

"అవును"

"పాండవుల పుట్టుక"

రాధ మాట్లాడలేదు.

"కుంతి కూడ కర్ణుణ్ణి - "

రాధ నవ్వింది.

"వున్న మాట అంటే నవ్వుతావెందుకే పిల్లా" అంటు రాధ బుగ్గను గంధం చేతితోనే గిల్లింది.

"వాళ్లందరు పూజలందుకుంటున్నారీ వాడు"

"ఎందుకందుకోరు. ఏండ్లు గడిస్తే దయ్యం దేవుడౌతాటీలోకంలో"

"రాధమ్మగారూ! పటేలు రమ్మంటున్నారు" అంటు దర్వాజకు కొంచెం దూరంలో నిలుచుని అన్నాడు



రంగడు.

రంగనివైపు చూసినసావిత్రమ్మ మనస్సులో "దున్నపోతులాగున్నాడు" అనుకొంటూ" మీ పాలేరా" అంది.

అవునన్నట్టు తలవూపి లేచినిల్చుంది రాధమ్మ.

"పొదువుగానీ ఈ రాత్రి ఎట్లాగడుస్తుద్దో ఏమో పాడై. ఇద్దరం మొద్దుల్లా చావాలి. మా ఆయన గుర్రు పెట్టుకుంటు పడుకుంటాడు. నాకేమో నిద్రపట్టదు.

రాధమ్మ మౌనంగానే చూస్తూ నిల్చుంది.

సావిత్రమ్మ రాధమ్మ చెవి దగ్గరకొచ్చి "చూడు రాధమ్మ మీమామగారికి చెప్పి ఈ మీ పాలేరును రాత్రికి మా ఇంటికి పంపేయి. కాస్త తోడుంటాడు ఎక్కడైనా వచ్చేదే కదా వస్తే అందరం కలిసి వస్తాం బతికితే అందరం కలిసి" అంటు మధ్యలోనే ఆపి రంగని వైపు చూసింది.

"మా మామగార్ని మీ పంతులుగారితో అడిగించి పిలిపించుకోండి" అంటు నవ్వుతూ కదిలింది రాధమ్మ.

"కొంటే పిల్లా నవ్వుతా వెందుకు బతికితే రేపు ఈ వూరికి పూజారి వుండొద్దా?" అనేలోపే అక్కడిమంచి రాధమ్మ పోయింది.

గుడిలో మంగళ వాయిద్యాల చప్పుడెక్కువైంది. "అమ్మగారూ! అయ్యగారు గంధం తెమ్మంటున్నారు" అంటు ఓ కుర్రాడొచ్చి గంధపు గిన్నెను అందుకుని వొచ్చినంత వేగంగా వెళ్లాడు.

సావిత్రమ్మ గర్భగుడివైపు నడిచింది. ఆమెకళ్లనిండా కోరిక కాంతులు, వంటినిండా శృంగారపు తరంగాలు. రోజంతా పూజలు జరిగాయి. సాకలు పెట్టారు బలులు ఇచ్చారు, తాగారు, తిన్నారు, ఆడారు, పాడారు ఏదో మొండి ధైర్యం అందరి భయాన్నిన అణిచి పెడుతోంది. చీకటి పడుతోంది.

భయంతో ఆందోళనతో, అతిభయంకరంగా రాత్రి అతికష్టంగా గడిచి తెల్లారింది. సూర్యుడు ఎప్పటిలాగే ఉదయించాడు. ఊరు ఎప్పటిలాగే బాగానే వుంది. కాని ఏ ఇల్లు తలుపు తెరచుకోలేదు. కనీసం తెల్లారుతుంది అని తెలియ పరచడానికి ఆ వూళ్లో ఒక్క కోడిపుంజైనా బతికి వుంటేగదా!

స్కైలాబ్ పడింది. కానీ ఆ వూళ్ల మీద కాదు. ఏ వూరికీ హాని జరగని చోట సముద్రంలోనే పడింది. స్కైలాబ్ పడడానికి ఆ వూళ్లలో జరిగిన పూజలకు ఏ సంబంధం లేదు. తెల్లారివాక మా పూజ వల్లనే మన వూర్ల మీద పడకుండా పోయిందని అన్నా అనవచ్చు. వాళ్ల పూజలందుకోవచ్చు. పచ్చి అజ్ఞానం వున్నోన్నేళ్ళ మోసం బతుకునే వుంటుంది. మొత్తంమీద అది పడుతుందన్న భయంతోఆ నాలుగురోజులు వాళ్లు చేసిన కార్యక్రమాల వల్ల ఆ చుట్టు పట్ల వూళ్ల పదేండ్ల అభివృద్ధి పట్టు తప్పింది.

మొత్తం మీద ఆలస్యంగ ఆ వూరు నిద్రలేచింది.

11

ఓనాడు తెల్లవారు జామున బాలసంత వాని చప్పుడు. తెంపులేస్తుండా వొస్తుంది. మధ్యమధ్యలో శంఖు ఊదిన శబ్దం. శంఖు ఊదినప్పుడల్లా కుక్కలు అరుస్తున్నాయి.

బుజ్జగింపు

నఖచిత్రం: కాళీపట్నపు కృష్ణారావు, మురపాక

శంఖు శబ్దానికో కుక్కల అరుపులకో గానీ సీతయ్య పటేలుకు మెలుకువొచ్చింది. లేచి మంచం మీద కూర్చొని చుట్టను వెలిగించాడు. అతని తలనిండా గడచిన తన జీవిత గాథలుకదిలాయి. రాబోవు బాధలు మెదిలాయి. తన తరువాత ఈ ఆస్తి తన కొడుక్కి, ఆ తరువాత నో ? -

ఎందుకో సీతయ్య పటేలుకు కళ్లల్లో నీళ్ల నిండినవి. గుండెలో చేయి పెట్టి కదిపినట్టనిపించింది. తనకొడుకు కూడ అనుకున్నంత ప్రయోజకుడు కానట్టుంది. ఇంకా నయం ఈ మధ్యకోడలి పిల్లతో కాస్త మంచిగ మసలుతూ ఇంటి పట్టున వుంటున్నాడు అదే మహాభాగ్యం. అదో ధర్మతల్లి ఈ ఇంటి లక్ష్మి. సంసారంలో అత్తను మించినదని పిచ్చుకుంటది. దాన్ని కన్నతల్లి కడుపు సల్లగుండ! అది ఇంట్లో తిరగుతుంటే దీపం నడిచినట్టుంది. లక్ష్మి దేవి కదలినట్టుంది.

ఈలోపున బాలసంతవాడు ఇంటి ముందుకొచ్చి తన వంశాన్ని ఆ వంశానికి వున్న ధర్మగుణాన్ని పొగుడుతున్నాడు. ఇంటి వెనక వరండా పక్క మల్లెపందిరి కింద పడుకున్న రాధమ్మను బాలసంతవాని గంట చప్పుడు లేపింది.

ఆమె కళ్లు తెరచి పక్కకు చూసింది. గుర్రుపెడుతూ గాఢనిద్రలో ఆమె భర్త. మంచం మీద నుంచి లేవబోయి మళ్ళీ ఒంగి భజంపట్టి గుంజిన భర్తవైపు చూసింది. అతను గుర్రు పెడుతూనే వున్నాడు. ఆమె కొంగు మాత్రం అతని భుజం కింద వుంది. మెల్లగ అతన్ని జరిపి తన కొంగును లాక్కొని లేచి ఇంట్లోకి నడిచి దూలానికి వేలాడుతున్న కందిలి బత్తిని పెంచింది. ఇల్లంత వెలుతురు పులుముకుంది.

బాలసంతవాడు పొగడుతూనే వున్నాడు. రాధమ్మ తల్లితండ్రిని గుర్తు చేస్తున్నాడు. వాళ్లమ్మ ఎంతటి ధర్మతల్లో చెపుతున్నాడు. ఆమె చాటతో చాటెడు పెట్టే భిక్షాన్ని గుర్తుచేస్తున్నాడు.

రాధమ్మ చాట తీసుకుంది. అందులో వడ్లను తీసుకుంది. బయటి దర్వాజ దగ్గరకు నడిచివెళ్ళి తలుపు తెరచి ఎదురుగ నిలుచున్న బాలసంతవాడి జోలెలోపోసింది.

గంట చప్పుడు ఆగింది.

"నల్లని తల్లి కలకాలం బ్రతకాలి. కడుపు నిండా కనుక్కొని కోటికి పడగెత్తాలి. మీ అత్తదేవకమ్మ సచ్చి స్వర్గాన వుంది గాని ఆమెది మహా దొడ్డచెయ్యి" అంటూ మళ్ళీ గంటను కదిలించాడు. శంఖును ఊదుతూ కదిలిపోయాడు. తలుపు గడియవేసుకుని లోనికి నడుస్తూ పక్క వరండాలో మంచంమీద కూర్చున్న మామగార్ని చూసి ఆగి "ఏమిటి మామయ్యా ఏదో ఆలోచిస్తున్నారు" అంటూ కొంగును కప్పుకొని నిలుచుంది.

"ఏం లేదమ్మా ఏదో వాడు మీ అత్తయ్యను గుర్తుచేస్తే..." అన్నాడు కాలుతున్న చుట్టను మంచం కాలుకు వొత్తి ఆర్పేస్తూ.

నేను దురదృష్టవంతురాలిని. కనీసం ఆమెను చూసే భాగ్యం కూడా లేదాయే. ఆమె వుంటే ఈ ఇల్లు కళే వేరుగా వుంటూ వుండేది."

"ఏదీ మనం అనుకున్నట్టు కాదమ్మా అంతా వాడిలీల" అన్నప్పుడు రాధమ్మ చాటతో నేలను తాకుతూ నిలుచుంది.

"వెళ్ళి పడుకోమ్మా"

మౌనంగా నిలుచుంది.

ఎక్కడో కోడిపుంజు కూసిన శబ్దం.

"మామయ్య ఓ వారం రోజులు మా అమ్మ వాళ్ల ఇంటికి పోయి రావాలనివుంది"

"మీ అమ్మనే పిలిపించుకుంటేపోలే"

రాధ మాట్లాడలేదు.

"వాన్ని అడిగావా"

"ఇంకా ఆయన్ని అడగలేదు"

"వానికి గూడ చెప్పి పోయిరా"

"పని మనిషి వచ్చి పాచిపనులు చేసి పోద్ది... ఇక వొంట కొచ్చింది- "

"ఆ అదేం లేదు. మన పక్కింటి జానకమ్మ వుందిగ, వాళ్లు వండి పంపిస్తారులే. పచ్చళ్ళు అవీ వున్నాయిగా ఏదో సర్దుకుంటాంలే"

"అయితే నేను రెండు రోజుల్లోనే తిరిగొస్తా" అంటూ లోనికి నడిచింది.

12

పెద్ద దర్వాజను దాటి లోపలికొస్తున్న రాధను చూసిన ఐదేళ్ళ జ్యోతి "అత్తయ్యొచ్చే అత్తయ్యొచ్చే" అంటూ లోపలికి పరిగెత్తి యింట్లో తల్లికి నాయనమ్మకు చెప్పి వెళ్ళినంత వేగంగ వొచ్చి మళ్ళి అత్తయ్యను కలుసుకొని వేలు పట్టుకుని యింట్లోకి నడిపించుకొస్తువుంది.



వెనకాల లగేజీతో
గుర్రపు బండి రాజయ్య.

రాధ తల్లి అనసూయమ్మ ఎదురొచ్చి బిడ్డ తలను ముఖాన్ని రెండు చేతులతో నిమిరి "నా తల్లె రా" అంటూ యింటి వెనక్కు తీసుకెడుతు "జ్యోతి అత్తయ్య కాళ్ళు కడిగించుకురా" అని చిన్నదానికి చెప్పి వంటింట్లోకి తొంగిచూసి అన్నం వార్చుతున్న కోడలి నుద్దేసించి "సావిత్రి, రాధమ్మ వొచ్చిందే"

"వొచ్చిందా వస్తున్నా" అంటూ అన్ని సర్ది బయటికొచ్చింది.

కాళ్ళు చేతులు కడుక్కొని వొస్తున్న అత్త కోడళ్ళను చూసి " యిప్పటినుండే అత్తగారికి సేవలా" సావిత్రి బిడ్డవైపు చూస్తు.

"ఎవరికోసం" అంది అనసూయమ్మ మనవరాలి వైపు తృప్తిగా చూస్తు.

"ముందు ముందు ఎలాగో చేయడం కుదరదు. ఇప్పుడు చేసిందే దక్కేది"

జ్యోతికే అర్థం కాలేదు.

రాధ జ్యోతి తలను నిమురుతు నిలుచుంది.

"అత్తయ్య నీ బిడ్డ ఈసారి కాస్త వొళ్ళు చేసిన ట్లుం ది. కాస్త బుగ్గలు గూడా లావెక్కినయి" అంటూ కవ్వింపుగ రాధ కళ్ళల్లోకి చూసింది సావిత్రి. "మీరు అమ్మాయికి యిన్ని పాలో, చాయో యిచ్చి తీరిగ్గా మాట్లాడుకోండి" అంటూ అక్కడినుండి వెళ్ళిపో తుంటే "నేనొత్త" జ్యోతి పరుగెత్తింది. రాధ సావిత్రి యిద్దరు వంటింట్లోకి పోయి, పీట వాల్చి రాధమ్మను కూర్చోమంటూ సైగచేసి తాను చాయ్ వెయ్యడం మొదలు పెట్టింది.

"ఆ చెప్పమ్మా ఏమన్నుందా లేదా" అంటూ కాగే పాలల్లోనే టీ పొడి వేస్తూ అడిగింది.

రాధ మాట్లాడలేదు. కానీ కళ్ళల్లో ఏదో కొత్తకాంతి.

అది గమనించిన సావిత్రి పొయ్యిలో కట్టెలను కదిలిస్తు" ఎన్నెల్లాయే కాక"

మూడు వేళ్ళను చూపించింది మౌనంగానే.

"మరి మాకు ఉత్తరమన్నా రాయలేదు"

"నేనే రావాలనుకున్న కాబట్టి"

" మామయ్య అత్తయ్యతో అంటూవుంటే విన్న"

"ఏమని"

కాగిన చాయ్‌ని స్టీల్ గ్లాసుల్లో వడపోస్తు "అమ్మాయి దీపారాధన చేయడానికి దేవుని దగ్గర్కి పోయింద"ని ఓ గ్లాసును రాధకు అందిస్తూ తానూ ఓగ్లాసును తీసుకుంటు అంది.

రాధ మౌనంగా టీ వైపు చూస్తుంది.

సావిత్రి ఖాళీ గ్లాసు వేడిని తప్పించుకోవడానికి తన కొంగును గ్లాసు కింద వుంచింది.

"తాగవు"

"ఎందుకో వదినా, ఏది యిష్టం వుండదు"

"మొదట్లో అలాగే వుంటుందిలే కానీ ఐదారు నెలలప్పుడు టీ తప్పక తాగాలి"

"అలాగే అన్నట్టు చూసింది రాధమ్మ"

సావిత్రి దేవుని దగ్గరకి పోయినవట గద, అనే సరికి వొళ్ళు జలదరించినట్లైంది.

"ఏమిటాలోచిస్తున్నావ్" రాధ దగ్గరినుండి ఖాళీ గ్లాసును అందుకుంటు ఏమి లేదన్నట్టు మౌనంగా పెదవిని కదిపి తలను అడ్డంగా తిప్పింది.

"అయ్యో యిట్లయితే ఎట్లా చాలా ఉషారుగ వుండాలి. ఆడదానికి తల్లి కావడమంటే ఎంత యిదనుకున్నావ్ బతుకు పండినట్టేసుమా!" అంటూ లేచి యిద్దరు

వసారాలోకి వొచ్చారు.

"నాయినా, అన్నయ్యలు లేరు?"

"కొత్త బావి దగ్గర కరంటు మోటారు పెడుతున్నా రట. అక్కడే వున్నారు"

"అవును- సీతయ్య పెదనాయిన బాగుండా- చాలా మంచోడు" అవునన్నట్టు చూసింది.

"మరి మా పాండన్నయ్య"

మౌనంగా నవ్వినా, పెదాలు సాగి, బుగ్గలు కదిలి కళ్ళు మెరిసాయి.

"పోయిన సారొచ్చినపుడు మంచోడు కాదని గోల చేస్తివే"

మాట్లాడలేదు.

"మా అన్నయ్య ఓహో మొన్నది చేస్త, యిది చేస్త అని మీసాలు దువ్వె"

"అప్పుడాయన ప్రవర్తన అట్ల వుండె".

"చూడు రాధ- సంసారంలో సమస్యలు ఎన్నో వస్తా పోతుంటవి. మనం ఎన్నిటినో మరచిపోవాలి. అంతేగానీ, ప్రతి దాన్ని పట్టింపుగా తీసుకుంటే కుదరదు. నీకు పిల్లలు కావటం లేదు. వొదిలి పెడతం అన్నట్టుగా కూడ మాకు తెలిసింది. అయినా మామయ్యగానీ, అత్తమ్మగానీ మీ అత్తగార్ని పల్లెత్తు మాట అనలేదు."

ఇలాగే రకరకాల ముచ్చట్లతో రెండు రోజులు గడిచినాయి. మూడవ రోజు అందరూ ఏవేవో పనుల్లో మునిగిపోయారు. ఇల్లంతా శుభ్రంగా అలికి ముగ్గులు పెట్టారు.

"వొదినా"

"వంటింట్లో వుంది" అనసూయమ్మ.

"ఏం చేస్తుంది?"

"పిండొంటలు. ఏం కావాలమ్మా" అంటూ వసారాలోని బల్లపీట దగ్గర కొచ్చి, చేతిలోని బెల్లపు ముద్దను పరిశీలనగా చూసి, ఆ చీమలు పట్టిన బెల్లపు ముద్దను ఎండలో పెట్టింది. ఎండ వేడికి చీమలు వచ్చిపోయి, బెల్లం నుండి వేరై కింద పడిపోయినవి.

"అ ఏం లేదు. బయటి నుండి వొచ్చేసరికి ఎవ్వరి జాడ కనిపించకపోయె" రాధ కూర్చున్న బల్లపీట వైపు మళ్ళి-

"మీ చిన్నాయనోళ్ళింటికి, మీ మేనత్తోళ్ళింటికి పోతివా?"

"అందరింటికి పోయిన. ఎక్కడికి పోయినా వొక్కటే గోల."

"ఏం గోల?"

"కాకి గోల. అత్తమ్మైతే మరీనూ" అంటూ పీట పక్క గోడకు జరిగి కూర్చుంది.

"ఏమందే" బెల్లపు ముద్దను చేతిలోకి తీసుకుంటు.

"అప్పుడే ఆమెకెవరు చెప్పిండే?"

"ఎన్నో నెల, ఎన్నాళ్ళకు నీళ్ళు పోసుకుంటివే." కడుపును దువ్వి చూస్తుంది నా కోపమొచ్చింది."

"నిన్న నేనే చెప్పిన."

"కోపమెందుకు? ఏదో పెద్దావిడాయె. మీ నాయన గార్కి అక్కాయె. మేనకోడలయితవి, సంబరపడి

గంప కూలి

నఖచిత్రం: కాశీపట్నపు కృష్ణారావు, మురపాక

వుంటుంది."

"అదట్ట పోని. నీ కొడుకులు అందరూ పెద్దోళ్లైరి, నీయీడు సరిపోను కొడుకుంటే, నన్ను వేరే పోనిద్దునా! నాయింటి ముందే వుండేదానివి" అంది.

"అట్లనా". అంటూ చిన్నగా నవ్వింది తల్లి.

"గ్లాసుడు పాలు యిచ్చి ఒక్కటే సోదంటే సోది, దెబ్బకే లేసొచ్చిన."

"కోడండ్లు లేరు?"

"ఉన్నారు, పోగానే కాస్త మాట్లాడి వాళ్ళ పనులు వాళ్ళు చేసుకుంటున్నారు. ఈవిడ నన్ను దొంటం లేదు."

"గంట తర్వాత అందరు వొస్తరట."

"రానీ, రమ్మని నిన్ననే చెప్పొస్తిగద."

"జ్యోతి ఏదే?"

"నిద్ర పోతుంది."

"అమ్మా!"

"ఆ!"

"నేను అత్తయ్యావాళ్ళ యింటినుండి వొస్తుంటే మైసమ్మ గుడి వుందిగద, ఆ గుడి ముందట వెట్టుకింద చాలామంది కూర్చున్నారు. ఎవరో ఒకామె చేసిందట ఎర్రగా కాల్చిన గడ్డ పారను రెండు చేతులతో దుయ్య మంటున్నారు."

"వుండొచ్చు. రెండు మూడు రోజులైంది. ఆ పంచాయతి మసలపట్టి మీ నాయన గూడ అక్కడే వుండొచ్చు."

"వుండొచ్చు ఏంది. ఉన్నడు- ఆయనేమీ మాట్లా డటం లేదు. వేరేవాళ్ళే ఒకరి మీద ఒకరు పడి మాట్లాడుతున్నారు."

"నాకు తెలియక అడుగుతున్న- వాళ్ళ చెప్పినాని, కాలే గడ్డపారను ఎవరు పట్టుకున్నా కాలుద్దే అమ్మా."

"తప్పయి చేస్తేనే కాలుతది. తప్పు చేయకుంటే ఎందుకు కాలుతది?"

"నాయన చెప్పిండా?"

"నాయన చెప్పేదేంది. ఎప్పటి నుండో వొస్తున్న పద్ధతి యిది. లేకుంటే మరి ఆమె, అదే తప్పు చేసినామే, పక్కింటోనెమ్మటి పోయిందట. అది మొగనికి తెలిసింది. అదేమో 'కాదు నాకు, అనికి ఏం సంబంధం లేదు' అంటుందట. 'వుంది' అని మొగ డంటు ఎడడు."

"అయితే ఏంది?"

"ఏం లేదు. ఏదో ఒటి తేల్చడానికి ఆ గడ్డపార దుయ్యడం."

"ఇదైతే తప్పు. కాలే గడ్డపారను ఎవ్వరు తాకినా కాలుతుంది. తప్పుకు, దానికి ఏం సంబంధం లేదు."

"మరి ఆనాడు సీత అగ్నిలో దూకి తాను తప్పు చేయలేదని రుజువు చేయలే."

"చేసింది. ఆమె నిప్పుల్లో దూకగానే భూమి బద్దలై, భూదేవి ప్రత్యక్షమై- 'బిడ్డా నీకు ఎన్ని కష్టాలొచ్చే' అని గూడ అనలే."

అంతలోనె తండ్రి రామయ్య కండవాను సవరించు కుంటు లోనికొస్తూ "ఏందిరా తల్లి బిడ్డలు ఏమో తర్కించుకుంటున్నారు."

"అదే యియ్యాల్ల మీరు జరిపే పంచాయతి గూర్చి తప్పు చేసినా, చేయకున్నా కాలే గడ్డపారను తాకితే కాలు తుందటున్న నాన్నా" తల్లివైపు చూస్తూ రాధ.

"నిప్పు కాలకుంటే ఎలా వుంటుందమ్మా. చెపితే ఏంటేనా! దాని మామ అయితే మరీ! పోలీసుల కెళ్ళి తెచ్చిండో- వొచ్చి దాన్ని, వాన్ని, వాని తండ్రిని- అందర్ని తీసుకపోయిండ్రు."

వాళ్ళు కేసు పెడితే కోర్టు చుట్టు తిరిగితే అప్పుడు బుద్దొస్తది."

"తిరగని మస్తి అనుగుద్ది. అవును, అన్నయ్య యింకా రాలేదా?"

"రాలేదు. ఆయన వున్నారో లేదో, సాయంత్రం యిద్దరం కలిసి పోదాం అంటే వున్నాడో, మామయ్య. రారు: మామయ్య రావాలంటే ఈయన ఇంటి దగ్గ రుండాలి."

"ఆ దొర గూడ వొస్తడో రాడో- ఎన్నడు పిలిస్తే సక్కంగ వచ్చిండని" అంటూ అనసూయమ్మ లోపలికి నడిచింది.

"ఆ చీర నీకు నచ్చింది గదమ్మా. మిగతావి వాపసు ఇచ్చి అలాగే ఆ దర్జీవాని దగ్గర కెళ్ళొస్త" అంటూ రామయ్య పటేలు బయటికి నడిచాడు.

"రామయ్య రాధమ్మొచ్చిందట- వుందా లోపల" అంటూ రామయ్య.

చిన్నాయన భార్య ఎదురుగా వొచ్చింది, కర్ర సహాయంతో మెల్ల మెల్లగ అడుగులేస్తూ.

''ఆ వొచ్చింది- మాట్లాడు ఫో'' అంటూ వెళ్ళి పోయాడు. ముసలమ్మ లోపలికొచ్చి రాధ పక్కనే కూర్చుంటు ''అమ్మా రాధి'' అంది క్రరను గోడ కానిస్తూ.

''చెప్పు తల్లి! యిందాక నీ బిడ్డతోటి వొచ్చిన్నా యిక తమరు'' అని చిన్నగా గొనిగి-

''ఆ! ఏంది నాయనమ్మా, బాగున్నావా?''

''బాగానే వున్నా'' ఆవిడకు చెవులు వినపడని సంగతి తెలుసుకాబట్టి గట్టిగా అంది.

''నువ్వే చెడిపోయినవట గద, అవ్వ!''

రాధకు ఒక్కసారే పాములు, జెర్రులు పాకినట్టనిపించింది. నా ప్రాణం మీదికొచ్చింది. ఎక్కడినుండొచ్చినవే తల్లి అని అనుకుంటూ లేవబోయింది.

''కూకో-కూకో'' అంటూ రెక్కపట్టి లాగి కూర్చొపెట్టి-

''తప్పకుండా నాలాంటి బిడ్డ పుడతది లే'' అంటూ తన్మయత్వాన్ని ప్రదర్శించింది.

''ఏందే అమ్మమ్మ, ఏమో అంటున్నావ్'' తాంబాళంలో తెచ్చిన పిండినీళ్ళను కుడితి తొట్టిలో పోస్తూ అడిగింది.

''ఏందో వొదిన ఏమో చెడిపోయినవ్. అది యిది అంటుంది ముసలమ్మ.''

''మరి నీళ్ళు పోసుకున్నంక చెడిపోకుంటే అట్లనే బొమ్మలాగుంటదా! సంద్లు జారవు రేపు.''

''అమ్మా నీకో దండం- యిగ ఆపు'' అంటూ లోపలికి వెడుతున్న వొదినను సమీపించి, ఆమె కొంగును ముడివేస్తూ వెట వెంట నడుస్తూ-

''నీవు, అమ్మా కలిసి వూరంతా చెప్పకపోయిండ్రా'' అంది.

''కొంచెం ఆగు. ఈ కాస్తపని తీరినంక చెప్తాస్తం. ఎట్టున్న పేరంటానికి పిలిచేటప్పటికి అందర్కి చేప్పేదే కద. అయినా యిదేం సిగ్గమ్మా, తల్లివైనందుకు సంతోష పడాలిగానీ'' ఆమె వంటింట్లోకి పోయింది.

రాధ మెట్లెక్కి మిద్దె మీదికి వెళ్ళి నిలుచుని, వూరునంతా కలియ చూసింది. తను చదువుకున్న బడి, ఆడుకునే చింతచెట్లు, యశోద వాళ్ల యిల్లు అన్నిటిని వరసగా చూస్తూ తన బాల్యాన్ని గుర్తుకు తెచ్చుకొని కొన్ని గడియలు ఆనందంతో మునిగి తేలింది. కనుకొలుకులు తడైనవి.

''ఛీ! ఆడపిల్ల జీవితం ఏంది. యిష్టమున్నంత చదవనీయరు. ఇష్టమున్నవాన్ని చేసుకోనివ్వరు. భర్త వాళ్ల కుటుంబం వాళ్ళతో తప్ప వేరేవాళ్ళతో మాట్లా డొద్దు. పోగా భార్యని పెట్టుకొని గూడా మరో స్త్రీ కోసం తిరగటం, వొళ్ళు తూలే వరకు తాగి వొచ్చినా సేవలు చేసి పడుకోబెట్టాలి,

పిల్లల కనాలి, పెంచాలి, పెద్ద చేయాలి, పిల్లలు కాకుంటే ఆడదాని లోపమే'' అనుకుంటూనే రాధ కళ్ళు తిరిగేసరికి, కూర్చొని కళ్ళు మూసుకుంది.

ఒక్కసారే చెమటలు పోసి మనిషి కుప్పకూలినట్లై కొన్ని క్షణాల తర్వాత తేరుకుంది.

తనకు పిల్లలు కాలేరు.

దీపారాధన చేసి రమ్మన్నారు మామయ్య. ఆయన గారు రాలేదు. రంగడు గోదానం చేయించి వొచ్చాడు.

తాను గుండంలో మునిగింది. స్తంభం ముందు పొర్లుతూ దండాలు పెట్టింది.

''అందుకే గర్భవతి అయ్యింది'' అంటాడు మామయ్య.

''దీపారాధన చేస్తే తప్పక పిల్లలు పుడతారు'' వూరి జనం, మరి చాకలి మంగి!?

సైకిల్ మోటారు శబ్దం అయ్యి, ఆగినట్టనిపిస్తే, కిందికి దిగి వొచ్చి బయటి దర్వాజ వైపు నడిచింది.

13

బస్సు దిగి రాధ తనకోసం సిద్ధంగా వున్న కచ్చడంలో కూర్చుంది. కచ్చడం వూరి తోవ పట్టింది. రంగడు ఊలపాట పాడుతున్నాడు.

''ఏంరా చాలా వుశారుగా వున్నావు ఈ రోజు'' గాలికి చెదిరే వెంట్రుకలను సవరించుకుంటూ అంది.

''నేను చెప్పలేదమ్మగారు తిరునాళ్లకు పోతే తప్పక—'' అంటూ మళ్ళీ ఊలపాటలో పడ్డాడు.



రాధ జాలిగా నవ్వి కళ్ళు మూసుకుని మెత్తకు వొరిగింది.

జాతర్లో జరిగిన సంఘటనలు గుర్తుకు రాసాగినవి.

ఆ రోజు గుట్టమీద అన్ని కార్యక్రమాలు అయినాక అందరితోపాటు దిగడానికి ప్రయత్నిస్తున్న రాధను ఆగమని సైగచేసాడు పూజారి.

''హరికథ అయిపోయిందిగద, యిక నేను వెడతానండి పూజారిగారు.''

''వెలుదువు గానీ ఉండమ్మా! నేనూ కిందికి వొస్తగా. గుళ్లోకెళ్లి కొబ్బరకాయ పట్టుకొస్త'' అంటూ గుళ్లో కెళ్ళాడు. అందరూ సద్దుమణిగారు. కొద్ది సేపట్లో పూజారి పూలదండతో, కొబ్బరికాయతో వొచ్చాడు.

''పద గుట్ట దిగుదాం. మా జీతగాడు బండి దగ్గర వున్నాడో, లేకపోతే వూరేగపోయాడో'' అంటూ మెట్ల వైపు నడిచాడు. తానూ అతన్ని అనుసరించింది. కొన్ని మెట్లు దిగినాక పూజారి ఆగి —

''ఈ పూలు తల్లో పెట్టుకో'' అంటూ యిచ్చాడు. అతను తెచ్చిన దండ తాను తీసుకొని తల్లో పెట్టుకుంది.

ఒక్కసారే పూజారి తనను ఎగాదిగా చూసి—''నీకు తప్పక కొడుకు పుడతాడు'' అన్నప్పుడు తాను నవ్వింది. అతనూ నవ్వాడు.

మళ్ళీ నడక సాగిస్తూ అప్పటి వరకు తన నడుముకు ఉన్న ఉత్తరీయాన్ని విప్పి భుజాన వేసుకున్నాడు. అప్పటి వరకు అర్ధనగ్నంగా వున్న అతని ఒంటిపై ఉత్తరీయం హుందాగానే వుంది. పూజార్లు ఒక్క పట్టుధోతి మాత్రమే కట్టుకొని, మిగతా ఎద భాగాన్ని వొదిలేస్తారు. అప్పుడు వాళ్ల వయస్సు, అందం, ఆరోగ్యాన్ని అన్నీ తెలుసుకోవచ్చు.

చేతిలో కొబ్బరికాయ అలాగే వుంది. నడుస్తూ నడుస్తూ ఆగి, మసక మసక వెన్నెల్లో కనిపించే గుడిని, గుట్టని, గుట్ట చుట్టు బండల మీద పడుకున్న జనాన్ని చూపించాడు. గుట్ట చుట్టూరా ఎన్నో చూడలేని దృశ్యాలు. ఎందరో జంటలు సరసాలు ఆడుకుంటు న్నారు. తన భర్త గుర్తొచ్చి మనస్సు విప్పుకున్నుంది. సరిగ్గా అప్పుడే ఫూశాడు పూజారి తన ముఖంలోకి.

''ఏమీ మీవారు గుర్తొచ్చారా?'' అని అన్నప్పుడు ఎంత సిగ్గు అనిపించింది. పూజారి చూపించిన మరో దృశ్యం—ఒహ్! ఎంత బైరంగంగా— ''యిది పూర్వం నుండి వొస్తున్నదే'' అంటూ, యిందాక హరికథలో చెప్పిన శ్రీకృష్ణుని చేష్టలు గుర్తుచేశాడు.

ఇలా ఈ బండ మీద కుర్చుందామా, కాళ్లు లాగుతున్నాయి అన్నప్పుడే అనుకున్నా కాని, పూజారి కదా అని నమ్మాను.

కూర్చున్నాం. అతని చేతిలో కొబ్బరికాయ అలాగే వుంది. గుడిలో దేవుని దగ్గర పూజకు కూర్చున్నట్టునా

ఎదురుగా పూజారి.
"మీ కిష్టమైతే మన్మధపూజ చేస్తాను. అందుకే ఓ కొబ్బెరకాయ తెచ్చాను."
"అంటే" కొంచెం తికమక చెందుతూ అంది.
"ఏం లేదు. మంత్రాలు చదివి మన్మధుడ్ని రప్పిస్తాను. అప్పుడు మన్మధునితో నీవు మాట్లాడొచ్చు"
"అదెట్లా సాధ్యం?"
"సాధ్యమే. ముప్పై ఏళ్ల నుండి నేనే పూజారి పని చేస్తున్నాను. ఇరవై ఏళ్ల వయసులో ఈ గుట్ట మీద కొచ్చాను. ఎంతోమందికి మన్మధ పూజ చేసాను" అంటూ ధీమాగా చెప్పాడు.
నమ్మాలా, వద్దా అని ఆలోచిస్తున్నాను.
"చూడు—దేవుని దగ్గర కొచ్చాక దేవుని మీద భారమెయ్యాలి" అంటూ అతను తెచ్చిన కొబ్బెరికాయను తన దోసెటిలో వుంచాడు.
"కళ్ళు మూసుకోండి. నేను చెప్పినట్టు చెయ్యండి, అడిగిన ప్రశ్నలకు జవాబు యివ్వండి, కళ్ళు తెరిచావో వ్రతభంగమౌద్ది—పిల్లలు కారు"
సరేనని కళ్ళుమూసుకున్నాను. దోసిట్లో కొబ్బెరి కాయ.
"మన్మధుడు చాలా అందగాడు, ఎత్తైన విగ్రహం. అందమైన ముఖ వర్చస్సు, కోరికలను రేకెత్తించే చూపులు. వస్తున్నాడు! నీ దగ్గరికి వస్తున్నాడు!! వచ్చి నీ ముందు నిలిచి నవ్వుతున్నాడు, కవ్విస్తున్నాడు. ఆ కళ్ల నిండా అతని రూపమే— అవునా?" అతని ప్రశ్న.
"అవును" అనుకోకుండా జవాబు.
"నీ పక్కనే కూర్చున్నాడు"
" ——"
"నీ వక్షస్థలాన్ని తాకుతున్నాడు"
"——తున్నాడు "
"నిన్ను, నిన్ను కౌగలించు——"
"హు"
అపుడు నాలో నేను లేను. నా పెదాలు వణక సాగాయి. శబ్దం మాయమైంది. నేను పూర్తిగా అతని స్వాధీనంలో వున్నాను.
నన్ను— నన్ను— ఓహ్! ఎంత సేపు అలా— నాకు గుర్తు లేదు— కళ్లు తెరిచే సరికి పూజారి—
నా చేతిలోని కొబ్బెరికాయ ఎప్పుడు జారిపోయిందో అది కొద్ది దూరంలో వుంది. దాన్ని తీసుకొని చుట్టూ తిరిగి దండం పెట్టి నేలమీద కొట్టాడు. అది రెండుగా పగిలిపోగా, అందులోనుండి నీళ్లు చల్లాడు. నా ముఖం మీద ఆ నీరు పడగానే ఈలోకంలోకి వొచ్చి, చెదిరిన చీరను సరిచేసు కొని, దబాదబా మెట్లు దిగి వచ్చాను. నా వెంటనే వస్తున్న పూజారి నేను కచ్చడాన్ని చేరగానే తాను వెనక్కి మళ్లిపోయాడు.
ఒక మనిషి అవసరం మీద మరో మనిషి ఎప్పుడు వల విసురుతూనే వున్నాడు.
రంగడు కచ్చడం దగ్గర లేడు.
"అవును. నేను కచ్చడం దగ్గర కొచ్చేసరికి నీవు కచ్చడం దగ్గర లేవేమి రంగ" గతంలో నుండి తేరుకొని సరిగా కూర్చుంటూ.



"నేను భాగోతులు ఆడుతుంటే అక్కడ కూర్చున్న. ఆ ఆట తెల్లారిందాక నడిసింది. గుట్టమీద కూడా తెల్లా రిందాక చెపుతారేమో అప్పటి వరకు వొచ్చి మిమ్మలను తీసుకురావచ్చు అనుకున్న."
"అనుకుని"
"గోరుకొయ్యల పొడవంగ వొచ్చి సూర్దునుగదా తమ రొచ్చి నిద్రపోతుండ్రు. నేను అట్ల గడ్ల అడ్డం వొరిగిన"
ఆ తర్వాత నాకు మెలకువ వొచ్చింది. లేచి చూస్తే నీవు బాగా నిద్రలో వున్నావు. నీ చేతికి తాయిత వుంది.
రంగడు దండ రెక్క వైపు చూసుకుని
"ఏదీ లేదుగ" అంటూ ఎడమ చేయితో అది లేచిపోయినాక చెదిరిన హద్దును రుద్దుతూ తనలో తను నవ్వుకొంటూ.

కాపరి
నఖచిత్రం: కాళీపట్నపు కృష్ణారావు, మురపాక

"కొయ్యదొర చెప్పింది"
"నిజమైందిర"
"ఆ.. మంత్రిచ్చి యిచ్చిందాయే!"
"అదే లేసిపోయిందంటవు"
రంగడు రాత్రి తాను తిరిగిన తిరుగుడు, ఆడిన సరసాలు గుర్తుకు తెచ్చుకుంటున్నాడు. అందుకే రాధ మాటలు విన్నట్టు లేదు.
అయితే రాత్రి నీ కలలో ఆడది వొచ్చిందా లేక పోతే—"
వాడు కోడెల తోకలను కదిలించాడు. కచ్చడం పరుగు పెరిగింది.
"చెప్పేంరా"
"ఏం చెప్పనమ్మగారు. మంత్రాల్లో ఎంత మాయ వుంది చూడు. అన్నట్టే ఆడదాన్ని ముట్టుకుంటే లేసిపోద్దన్నడు. అట్టనే అయింది. లేకుంటే ఎన్నేండ్ల నుండి నా వొంటి మీదుండే అది..."
రాధకు నవ్వొచ్చింది.
మూఢ నమ్మకాలు మనిషిని గుడ్డివాడ్ని, ఎడ్డివాడ్ని చేస్తున్నందుకు వాటిని ప్రచారం చేసేవాళ్ల మీద కోపం వచ్చింది. రంగని వైపు జాలిగా చూస్తూ—
"రంగ! నీ చేతి తాయితను ఆరోజు తెల్లారేటప్పుడు నీకు మెలకువ వొచ్చిందన్న చూడు అప్పుడు నేనే రెక్క నుండి యిడిచిండ్రు"
"నేను నమ్మను"
"నమ్మవా — యిటు ఈ కచ్చడం కప్పువైపు చూడు. అదిగో ఆ వెదురు తడిక కింద ఆ వొంచిన వెదురుకర్ర మధ్యన చెక్కిన తీసి చూసుకో" అంటూ.
రంగడు లేచి తాయితును తీసి చూస్తు ఏం మాట్లాడ లేక కుప్ప కూలినట్టు కూర్చున్నాడు.
కచ్చడం నడుస్తూనే వుంది.
రాధకు వున్నట్టుండి చాకలి మంగి గుర్తొచ్చింది. ఆమె అన్నమాటలు గుర్తొచ్చినవి. తన పోగులు లేసిన పట్టు చీర గుర్తొచ్చింది. మంగి మాటలు జీవిత సత్యాలు! మామయ్య మాటలు మూఢనమ్మకాలు! ఒక్క మామయ్య మాటలే కాదు యింకా చుట్టూర వున్న ఎంతోమందివిగూడ—!?
కచ్చడం ఉళ్లో కొచ్చి సీతయ్య పటేలు యింటివైపు మళ్లింది.
రాధమ్మ ఆలోచనల నుండి తేరుకొని, తలనిండా కొంగును కప్పుకొని సర్దుకొని కూర్చుంది.

— సమాప్తం —



తుపాకులు

భువనగిరి వెళ్ళే బస్సు నార్కట్‌పల్లిలో స్టార్ట్ అయి రోడ్డెక్కింది. కండక్టర్ వెనుక సీట్ల దగ్గరికి వెళ్ళి టికెట్స్ యిస్తు వస్తు ముందు సీటు దగ్గర ఆగి -

''అవ్మా ఎక్కడికి పోవాలె, టికెట్'' అన్నాడు ఏదో ఆలోచిస్తూ కూర్చున్న ఓ నడివయస్సు స్త్రీని వుద్దేశిస్తు.

''ఏట్లోకి'' అంటు కండక్టర్‌ను ఎగాదిగా చూసింది. ఆమె ముఖం

గుంజాకపోయి వుంది. కాని చురుకైన చూపులు, పుల్లవిరుపు మాటలు.

"అయితే ఇంకో బస్సు ఎక్కు" అన్నాడు తనలో తాను నవ్వుకుంటు. పొద్దున్నే ఎవరి ముఖంరా నాయన చూసింది. రోజు ఏదో ఓ వాదన, మరేదో గొడవ. ఈ కండక్టర్ నౌకరంత పరేషాన్ నౌకరి మరోటి వుండదనుకుంట, ఎంత మంచిగ ఎంత నిదానంగా వుందామన్నా ఏదో ఓ రాద్ధాంతం.

"టికెట్ తీసుకో" ఈసారి మాటలో కాఠిన్యం ధ్వనించింది. చూపులో తీవ్రత కదలాడింది. తీసుకోకుంటే ఏం జేస్తవు అన్నట్లు చూసింది. కోపం, వ్యతిరేకత ఎండవాన కల్సి వొచ్చినట్టు వొచ్చాయి ఆమె ముఖంలో.

"టికెట్ తీసుకుంటవా దింపెయ్యమంటావా?" అన్నాడు చేసేది లేక తను తీసుకోబోయే ఆఖరు చర్యను ప్రకటిస్తు.

"ఏది దింపేయి సూస్త" గుడ్లురిమి, ముక్కు పుటలను కదిలిస్తు అంది. అప్పుడు బస్సులోని సగానికి పైగ ఆమె వైపు అదోమాదిరిగ చూస్తు విషయం ఏమిటా అని ఆసక్తిగ వింటు వున్నారు.

కండక్టర్ బెల్ కొట్టాడు బస్సు పక్కకు ఆగింది.

"దిగమ్మ" అంటు కండక్టర్ ఎడమ చేత్తో బస్సు డోర్ తెరిచి, కుడిచేతిలో వున్న టికెట్ పంచ్ ప్లెయర్‌తో దిగమని సైగ చేశాడు.

"నేను దిగను" అంటు ముందు సీటు వైపును గట్టిగ పట్టుకొని, తన మొండితనాన్ని ప్రదర్శించింది.

అందరు ఆమె వైపు చూస్తు ఎందుకట్ల అని ఆలోచిస్తువున్నారు. ఆమె తీక్షణంగా బస్సు కిటికిలో నుండి బయటికి చూస్తూవుంది. ఎన్ని రోజుల కింది తలంటుకుందో నెత్తంతా దుమ్ము పట్టివుంది.

కాని ఏదో పరేశానిలో పడి సరిగ తినకనేమో ముఖం గుంజాక పోయినట్లుంది. ఆమె నుదురు భాగంలో ఏదో బాధ గూడుకట్టుకున్న గుర్తులు.

''చూడమ్మా నీవు టికెట్ అన్నా తీసుకో లేదా దిగనన్న దిగు'' ఈ సారి కండక్టర్ ఓపిగ్గానే అన్నాడు. ఈమెతో గట్టిగ మాట్లాడితే బెడుస్తుందని.

''దిగనంటె దిగను'' అన్నది ఆమె.

''బస్సు యిక్కడ ఆపేస్త'' అన్నాడు.

''అమ్మా టికెట్ తీసుకో'' అన్నారెవరో వెనుకనుండి బస్సు ఆగితే మళ్ళి ఎపుడు స్టార్ట్ అవుద్దోనన్న అనుమానంతో.

''సర్కారు బస్సు టికెట్ తీసుకోకపోతే ఎట్టా'' అన్నాడు మరొక ప్రయాణికుడు.

''సర్కారు బస్సు కనుకనే టికెట్ తీసుకోను'' అంది తాపిగ కిటికీలోనుండి బయటకు చూస్తు.

''చెకింగ్ అయితే కండక్టర్ నౌకరు పోద్ది'' మరో ప్రయాణికుడు.

''పోని'' అంది.

''పిచ్చా, చాదస్తామా'' అన్నాడో ప్రయాణికుడు

''ఏంది పిచ్చా? నీకు పిచ్చి, నీ అమ్మకు పిచ్చి, నీఅయ్యకు పిచ్చి, మీ అందర్కి పిచ్చి, పిచ్చి'' అని ఎగపోస్తు అంది. ముందు పిచ్చా అన్న వ్యక్తి వైపు చూస్తు నిజంగా పిచ్చి పట్టినట్టే అరిచింది. అది విన్న ఆ వ్యక్తి చేసేది లేక నోరు మూసుకున్నాడు.

ఆమె వెనుక సీటులో కూర్చున్న సత్యం ''ఆమె వాదనను బట్టి ఏదో బాధలో వున్నట్టుంది'' పక్కన్నే కూర్చున్న మూర్తితో అన్నాడు.

వాళ్ల యిద్దరి వయసు దాదాపు వొకటె. వాళ్లిద్దరిలో సత్యం టీచర్, మూర్తి రెవిన్యూలో క్లర్క్. కళారూపాలను అభిమానిస్తు, సాహిత్యాన్ని ఉపాసిస్తు. అలాంటి అంశలు ఎవరిలోనైన కనిపిస్తే ప్రోత్సాహిస్తు వుంటారు. అందువల్ల ఎదుటివ్యక్తి మాటల్లోని ద్వనిని బట్టి, చూపులను బట్టి అసలు విషయాన్ని యిట్టే గ్రహిస్తారు సత్యం, మూర్తి గూడ.

''ఆమెకు వలిగొండ టికెట్ యివ్వండి'' అంటు డబ్బులిచ్చాడు సత్యం. కండక్టర్ టికెట్ పంచ్‌చేసి ఆయనకే యిచ్చి బెల్ కొట్టాడు. బస్సు కదిలింది. అందులో కూర్చున్న జనం అంతా ఒక్కసారి గాలి పీల్చుకున్నారు.

కండక్టర్ వైపు గుడ్లురిమి చూస్తూ ''ఇపుడు నీవు బస్సును అట్లనే ఆపితె, ఇక్కన్నే బస్సుకు అగ్గిపెడుదును'' అంది.

'' తగల బెట్టన్ మరీ నీ తాత సొమ్మాయే'' అన్నాడు కండక్టర్ యస్సార్ నింపుతూ కాస్త గట్టిగానే.

''యిప్పటి వరకు తగుల బెట్టిన బస్సులన్ని వాళ్ల తాత సొమ్మనే తగుల బెట్టింద్రా'' గొంతు తీవ్రతను పెంచుతు అంది.

''ఇగ చెప్పు '' అన్నారెవరో వెనక.

''అమెను రెచ్చగొట్టకండి '' అన్నాడు సత్యం చుట్టు చూస్తు

''బస్సు కాలినా మీ జీతాలైతే పిట్టలు మెయ్యవుగ, కాలె బస్సుల కాలుతువున్నా మీ జీతాలు పెరుగుతూనే వుండె అంది.

'' ఆ నీయింట్ల కెల్లి యిస్తుంటివి'' అన్నాడు కండక్టర్ రాసుకుంటునే.

అది విని ఆమె పెద్దగా నవ్వింది.

అందరు ఆమె వైపే చూస్తువున్నారు.

''అయ్యల్లార యిప్పుడు బస్సులో కూర్చున్న వాళ్లందరు యిచ్చిన

పైసలు వాళ్ల వాళ్లయి కావా'' అంది.

''నీవైతె యివ్వలేదు గద'' అన్నాడు కండక్టర్ కాస్త వ్యంగ్యంగా ఆమె వైపు చూస్తు.

''కండక్టర్ సాబ్ ఎవరొస్తె ఏమి అమె టికెట్ పైసలు వొచ్చినయి గద అన్నాడు మూర్తి.

''ఏం సారు మీరు ఆమెని సపోర్ట్ చేస్తరు. ఆమె ఎట్లా మాట్లాడుతుంది''.

అంటు వెనక్కు మళ్లి చూసాడు. మంటలో పొగ కలిసొచ్చినట్లు ఆయన చూపుల్లో ఈసడింపు - కోసం.

''కాస్త నిదానం'' ఆమె మాటలకు పట్టిచ్చుకోకు అన్నట్టు సైగ చేశాడు సత్యం టీచర్.

ఏమోనండి అన్నట్టు పెదాలను బిగపట్టి వదులుతు తదనుగునంగా, కళ్లను కదలిస్తు చూసి, చూపులను క్యాష్‌బ్యాగ్ వైపు తిప్పుకుని టికెట్ పంచ్‌చేసే ప్లైమర్‌ను క్యాష్‌బ్యాగులో వేసుకున్నాడు.

ఆమె మాత్రం తనలో తానె గులుగుతూనే వుంది. ఆమె ఎదలో ఏబాధకదులుతుందో.

''చూడడానికి మంచి ఆరోగ్యంగానే కనిపిస్తువుంది. ఎందుకు అట్ల మాట్లాడుతుందో'' అన్నాడు సత్యం వాళ్ల వెనక సీట్లో కూర్చున్న ఓపెద్దమనిషి. అది విన్నమూర్తి వెనక్కు మళ్లి-

''మనిషి ఆరోగ్యంగా వున్నా మనస్సు వుండొద్దా'' అన్నాడు మూర్తి. అయన మనుషుల గూర్చి తెలుసుకోవడానికే పుస్తకాలు చదువుతాడు. చదివి మనుషుల గూర్చి ఆలోచిస్తాడు.

''అంతె అంటారా'' అన్నాడు ఆపెద్ద మనిషి.

''ఆమె ఏదో భాధలో వుంది. లేకపోతే అట్లా మాట్లాడదు'' అన్నాడు సత్యం.

ఈ లోపు బస్సు చిట్యాలలో ఆగింది. అక్కడ ఓ ఖద్దరు బట్టల రాజకీయ నాయకుడు బస్సెక్కాడు. బస్సు ఫుల్ అయి ఒక్క సీటు కూడా ఖాళీ లేదు.

కండక్టర్ లేచి తన సీటిచ్చాడాయనకు . అది చూసి ఆమె మళ్లి మొదలు పెట్టింది, దొంగను చూసినట్టు చూస్తు -

''ఈ దేశంలో బతకాలంటే ఏషం మంచిదేసుకోవాలె'' అంది.

ఖద్దరు వాలా ఆమె వైపు చూసి, జేబులో నుండి డబ్బు తీసి కండక్టర్‌కిస్తూ

''రామన్న పేట'' అన్నాడు. కండక్టర్ టికెట్ మిగతా చిల్లర తిరిగిచ్చాడు.

''పోరాటమపుడు ఆయుదాలు పట్టుకున్నోల్ల మంట్ల గలిసింట్రు. స్వరాజ్యంవొచ్చినంక మాయ మాటలు జెప్పి పదవులను పంచుకొని ప్రజానాయకులం అని బతుకుతుంట్రు'' అంది కిటికీలో నుండి బయటికి చూస్తు ఆ మాటల్లో వెటకారం, నిష్టూరం కదిలాడింది.

''ఏమిటి సంగతి'' అన్నట్టు చూశాడు ఖద్దర్ వాలా కండక్టర్ వైపు.

ఏమో సార్ అన్నట్టు పెదవిని విరిచి భుజాలను కదిలించాడు. అప్పుడు చెవిలో వున్నపెన్సిల్ కింద పడగ దాన్ని అందుకోవడానికి వంగి, ''బస్సెక్కినప్పటినుండి వొకటే గోల'' అన్నాడు మెల్లగా.

అట్లనా అన్నట్టు చూశాడు ఖద్దరువాలా.

''ఈమెను ఎక్కడో చూసినట్టుంది'' అన్నాడు ఖద్దర్‌వాలా.

''ఎక్కడ చూసింట్రో ఏమో మెదడు తినేస్తుంది'' అన్నాడు కండక్టర్

అమెకు వినపడకుండా. ఉన్నట్టుండి అమె మౌనంగా ఏడుస్తూవుంది. బస్సంతా నిట్టూరుస్తూ ఆమె వైపు చూస్తు వున్నారు. కండక్టర్ మాత్రం అమె వైపు చూడకుండ బస్సులోని జనాన్ని లెక్క పెట్టి, ఇచ్చిన టికెట్లను లెక్క చూసుకుంటు ''అందరు టికెట్స్ తీసుకున్నట్టె కద'', అని జనాన్ని మళ్లి లెక్కపెట్టి ఎవరో టికెట్ తీసుకోలేదు'' అంటు చికాకుగ చూసి, ఓ పిల్ల తల్లిని ఉద్దేశించి ''అమ్మా అ పిల్లకి టికెట్ తీసుకున్నావా ?'' అంటు వెనుక సీటు వైపు నడుస్తు అడిగాడు.

''గీమెకు టికెటెందుకు మూడేండ్లు కూడ లేవు'' అంది తన బిడ్డను పొదివి పట్టుకుంటు.

''ఆరేండ్ల పిల్లను పట్టుకుని మూడేండ్లంటవు ఎట్లనమ్మ, తే, తియి తియి పైసలు తియ్యి'' అంటు అమె దగ్గరే నిలుచున్నాడు.

అ సంభాషణ విన్నపాప, ''అవును నాకు ఆరేండ్లు ఒకటో తరగతి చదువుతున్న'' అంది కండక్టర్‌వైపు నిక్కి చూస్తు.

''మంచి పాపవు. తీయమ్మ పైసలు తీయి'' అంటు ఆఫ్ టికెట్ ఇష్యూ చేసాడు. తల్లి పైసలు యివ్వక తప్పలేదు. ''దీన్ని చదవిస్తే వున్న మతి పోతుంది'' అంది బిడ్డ వైపు కోపంగ చూస్తు.

ఖద్దర్‌వాలా దుఃఖిస్తున్నామెవైపు పరిశీలగా చూస్తువున్నాడు. ఆమె చేతులకు గోట్లున్నాయి. నుదుట బొట్టు లేదు. అమె పోరాటపు రోజులు గుర్తు చేసినందుకు ఒక్కసారె అతని మనస్సు పాతకేండ్ల వెనక్కు పరుగెత్తింది.

••••

నిజాం గద్దె దిగాలని ప్రతి వ్యక్తి ఆయుధం అందుకొని పోరాడుతున్న రోజులు. పోరాట యోధులు గెరిల్లా దళాలుగా ఏర్పడి

రజాకార్ల మీద మెరుపు దాడి చేస్తూవున్నారు. వలిగొండ నుండి మోత్కూర్‌వైపు వెళ్లె ఏరియా దళ నాయకుడు వలిగొండ బ్రిడ్జిని ఓకంట కనిపెడుతు వున్నాడు. రజాకార్లు గెరిల్లాల గాలింపు చర్యను ముమ్మరం చేశారు. దళ నాయకుల చిరునామాలు తెలుసుకొని, వాళ్ల కుటుంబ సభ్యులను నానా హింసకు గురిచేస్తు, ఎవరెవరు ఎక్కడున్నది చెప్పమని బాధించేవారు. అ రోజులు తలుచుకుంటె గుండె చెరువవుతుంది. మౌనంగా ఏడుస్తున్న ఆమెకు సరిగ్గా అపుడె చూపులకు అడ్డంగా కన్నీటి తెరలు. ఓ రోజు పొయ్యి మీద ఎసరుపెట్టి తన ఆరునెలల కొడుకుకు పాలిస్తు, ఎన్నో నెలల నుండి యింటికి రాని భర్తను తలుచుకుంటు చాటలో బియ్యంలోని రాల్లు ఏరుతువుంది ఓ స్త్రి. మధ్య మధ్య పాప పాలు తాగడం ఆపి, కాళ్లు చేతులు అడిస్తు బోసినవ్వులతో తల్లి వైపు చూస్తున్నాడు. పాల ధార అగిపోయి కన్నీటి చుక్కలు చాటలో రాలగానే ఉలిక్కిపడి, బాబు ముఖంలోకి సూసింది. ఒక్కసారె దుఖం మాయ మైంది. అచ్చం తన భర్త నాగన్న వుుఖవేు. ఎపుడన్న తీరిగ్గా పరాచికాలాడినపుడు ఆయున నవ్వు ఇట్లనే వుండేది. వురొకసారి కొడుకును తనివి తీరా ముద్దాడింది. అప్పటి వరకు తన మనస్సులో వున్న తన భర్త ఎడబాటు జ్ఞాపకాలు అ ముద్దుతో కాసేపు కనుమరుగు అయినయి.

అంతలోనే ఎవరో వస్తున్న చప్పుడైంది. అది విని బిడ్డను గుండెల కదుముకుంది లేచి నిలుచుంది.

''నిమ్మకాయలు'' అన్నాడు ఓవ్యక్తి దర్వాజా దగ్గర నిలుచోని. ఆయున ఓ భుజాన నిమ్మకాయలున్న గోనెసంచి, వురో భుజాన వేలాడుతున్న కండువలో ఒకవైపు సజ్జలు వున్నాయి. తన భర్త వెళ్లేటప్పుడు

చెప్పిన గుర్తులకు ఈ వచ్చిన మనిషి పోలికలు కలిశాయి. అంతెకాదు ''నిమ్మకాయలు'' అనే రహస్యపు సంకేతపదం గుర్తు గుర్తొచ్చింది.

''అక్కా నిమ్మకాయలు కావాల్న'' అన్నాడు.

ఏదో ఉత్సాహం వంటి నిండా నిండుకోగ లోపలకి రమ్మని సైగ చేసింది.

''నీవే రా అక్క దరువాజ దాటలేను'' అన్నాడు. బాబును రొండిన ఏసుకోని తానె వచ్చింది. తన భుజాని కున్న మూటను దించుకుని చుట్టు ఓసారి చూసి, వంగుతు ''ఏరుకో అక్క నీ యిష్టమెచ్చినవి ఏరుకో'' అని ''నాగన్న రేప్పొద్దున వేములకొండ జాతరకు వస్తుండు. జాతరల కుంకుమను కుప్పలు పోసుకొని అమ్ముకుంట కూర్చుంటడు. నీవు బాబును ఎత్తుకుని వచ్చి కూర్చోని ఏంమాట్లాడకు, కుంకుమను కొనుక్కుని పైసలచ్చిరా. అప్పుడు మాత్రం నాగన్నకు బాబు కనపడేట్టు ఎత్తుకో'' అంటు అక్కడికి ఎవరో వచ్చేది చూసి ''ఎన్నని ఏరువతమ్మ కానియ్యి, కానియ్యి యింకా ఊరంతా తిరగాలి ''అన్నాడు ఆవచ్చినవాడు తనదారిన తాను పోయాడు.

''అక్క అకలైతుంది అన్నవుందా'' అన్నాడు. ఆవె అతని అంటుకపోయిన డొక్కవైపు చూసింది. అప్పుడు ఆమెగుండె తరుక్కపోయింది.

''ఇంక వండలేదు. ఎసరు కాగుతుంది కాసేపు ఆగితె- అంది భాధగ బయట తిరిగే ఈయనె యిట్లా వుంటె తన భర్త అని తలుసుకోగానే కన్నీళ్లు తన్నుకొచ్చాయి. కుక్కలు మొరిగిన చప్పుడు. ఎవరో వస్తున్నట్టు మూటలు సర్దుకుని లేస్తు-

''అన్నం ఉడికిందాక వుండలేను'' అని మూటలను భుజాన వేసుకుని

నిమ్మకాయలు'' అంటులేచి అక్కడినుండి కదలినాడు. అతను సందు మల్లే వరకు చూసి, బాబును ముద్దాడుతు, నిమ్మకాయలను వడిలోవేసి, రొండికి చెక్కుకుని బాబును రెండు చేతుల్లో ఎత్తుకుని ఉయ్యాల ఊపినట్టు ఊపుతు మురిసింది. ఎసరు కాగి పొంగి పొయ్యి చల్లారుతున్న చప్పుడు.

ఇక రాత్రంత కంటికి నిద్రే లేదు. మంచం మీద ముదుసలి మామ గుర్రుపెడుతు పడుకున్నాడు. పందిట్లో కుక్క పడుకొని మధ్య మధ్య గునుసుతు వుంది. రెండు మూడు సార్లు తలుపు చపుడైనట్టు అనిపిస్తే లేచి కూర్చోని కాసేపు చెవులటుంచి ఎవరు రాలేదని నిట్టూర్చి బాబుని పొట్టలోకి చేర్చుకుంటు ''ఓరె నా తండ్రి రేపు మీనాన్న నిన్ను సూస్తారు. సూసి ముద్దులతో ముంచెత్తుతాడుర. అచ్చం నాలాగే వుండని మురిసి పోతాడుర కన్న'' అంటు పసి వాని ముఖంలోకి చూసింది. నిద్రలో అనవ్వు ముఖాన్ని చూసి ఓ సారి నిద్రాభంగం కాకుండా ముద్దు పెట్టుకుంది.

తెల్లారి వేములకొండ జాతరలో కుంకుమ కుప్పలను వెతుకుతు వుంది. ఆమె భుజాన పసివాడు. వాని తలకు కుచ్చుల కుల్ల. చేతులకు తెల్లనిరాల్లు పొదిగిన నల్లని పూసలు కుచ్చి కట్టింది. నుదుట, బుగ్గమీద నల్లని కాటుక బొట్టు పెట్టింది. కాళ్లకు రాగి వెండి కలిపి చేసిన కడియాలు తొడిగింది. మెడలో వెండికత్తి. బిల్లను వేసింది. మొలకు నల్లని దారం కట్టింది.

జాతరంతా తిరిగి చూసింది. అక్కడక్కడ కుంకుమ కుప్పలున్నా ఆయనలేడు. కళ్లు దివిటీలై వెతుకుతున్నాయి. మనస్సు వేయికళ్లు చేసుకొని వెతుకుతు వుంది. ఆయన మాత్రం కనబడలేదు. కాసేపైనాక

వస్తుండొచ్చు). ఈ లోపల గాజులన్న వేయించుకుందాం అని గాజుల దుకాణం ముందు కూర్చుంది. గాజులను చూస్తు ఆయనకు ఏరంగు గాజులైతే యిష్టమొ ఎన్నడు చెప్పలేదు. ఏనాడైన తీరిగ్గా యింటిపట్టు వుంటేకదా అనుకొని ''ఆ ఎర్ర గాజులు తొడుగు'' అని గాజు మలారం ముందు కూర్చుంది. భుజం మీద కొడుకు వాని నోట్లో బొటిమన వేలు. ఆదుకాణం వాడు గాజులను చూపిస్తు ధర చెప్పాడు. ఆమె సరే అంది. ''పాత గాజులు తీసియ్యమంటావా అన్నాడు ''అమ్మో వద్దు వాటిని అట్టనే వుంచి కొత్తయి తొడుగు'' అంటు గాజులు ఎక్కియ్యడానికి చేయి యిచ్చింది. అతను సరె అని గాజులను జత జతగ గలిపి ఎక్కిస్తువుంటె అవి చిట్లిపోతువున్నాయి. అతనూ ముఖం చిట్లించుకుంటూ వున్నాడు.

చంకలోని బాబు ముందుకు మల్లి రంగురంగుల గాజుల వైపు చూస్తు హు కొడుతు వున్నాడు. అప్పుడప్పుడు వంగి గాజులను అందుకోవాలని ప్రయత్నం చేస్తువున్నాడు. ''అమ్మా అట్ల బిగపట్టినట్టు రెక్క పెడితె గాజులెక్కవు'' అన్నాడు తన పళ్లు బిగుస్తు చికాకుగ గాజులవాడు.

ఆమె కదిలి కూర్చుంటు ఓసారి కుంకుమ కుప్పల వైపు చూసింది. ఆయన రాలేదు. కాని ఆయన గురించి పక్క దుకాణంలో అనుకుంటున్న మాటలు చెవిలో పడగానె భూమిగిర్రున తిరిగినట్టు అనిపించింది. కళ్లు మూతలు పడ్డాయి. వేములకొండ మీది దేవుడు గుట్ట మీదినుండి కిందజారి పడ్డట్టు అనిపించింది. గుట్టమీది గుండం అంత ఎర్రగై మనిషి రక్తంలా మారినట్టు అనిపించింది. సంకలోని బాబుజారి ఏడుస్తువున్నాడు ఆ ఏడుపువిని ఈ లోకంలోకి వస్తు బాబును ఎదమీదికి ఎగేసుకుంటు లేస్తు, ''నాకు గాజులొద్దు అన్న'' అంది అప్పుడామె గొంతు పూడకపోయినట్టు పలికింది. కళ్ల నిండా నీళ్లు, గుండె నిండా దుఃఖం.

ఆమె అక్కడినుండి కదిలి వచ్చిన దారివైపు నడుస్తు వుంటె జనం ఆరోజుతెల్లవారుజామున వలిగొండ దగ్గర రజాకార్ల కుంకుమ సంచులతో వస్తున్న 'నాగన్న'ను తుపాకితో కాల్చి చంపింద్రు'' అని అనుకుంటున్నది విని శోకమూర్తిగా మారింది.

••••

రామన్నపేటలో బస్సు ఆగింది. ఖద్దరువాలా దిగిపోయాడు.

ఇద్దరు పోలీసులు బస్సెక్కారు. చేతుల్లో తుపాకులు. కండక్టర్ టికెట్ అడగలేదు వాళ్ళేదో కాగితాన్ని చూపించారు. అది చూసి మళ్లి ఆమె మాట్లాడసాగింది. ఈ సారి ఆమె ముఖ కదలికలు మారిపోయినాయి. దుఃఖం పోయి రోషం చోటుచేసుకుంది. తుపాకుల వైపు వాటిని పట్టుకుని కూర్చున్న పోలీసులవైపు తీక్షణంగా చూస్తువుంది. అపుడామె కళ్ళు ఎరుపు ఎక్కుతూ వున్నాయి. గుండెలో నుండి గతం తన్నుకొస్తువుంది.

''ముందు ఉద్యోగుల జీతాలు పెరగాలని సమ్మె సేసింద్రా?

పెరగలేదు.

ఈ ప్రభుత్వాన్ని పడగొడదాం అన్నారా?

ఉద్యోగులంతా ఏకమై ఊరేగింపు తీసి, సభలు చేసి, ధర్నాలు సేసింద్రా?

ప్రభుత్వం పడిపోయిందా? కాకపోతె నడిపేవాళ్ళు మారింద్రు.

విద్యార్థులను రెచ్చగొట్టింద్రా? స్కూల్స్, కాలేజీలను మూయించింద్రా? ప్రభుత్వ ఆస్తులకు నిప్పు బెట్టింద్రా? బస్సులను తగులబెట్టింద్రా? టెలిఫోన్ తీగెలను తెంపించింద్రా? చివరికి మహాతెలంగాణాకు అన్యాయం జరుగుతుంది. వేరే రాష్ట్రం కావాలన్నరా?

అవును ఆ మాటలతో నాయకులు మఱ్ఱి వృక్షమంత ఎదిగారు. విద్యార్థి లోకం జూలు విదిలించి మళ్ళీ గర్జించారు. ఊళ్ళకు ఊళ్ళు కదిలొచ్చాయి. పట్టణాలన్ని ఉరుకులు పరుగులు. విద్యుత్ శక్తికి అంతరాయం, హైద్రాబాద్ నగరం అంతా చిమ్మ చీకటైపోయింది. రాత్రికి రాత్రి భారత ప్రధాని నగరానికొచ్చి పరిస్థితులు సమీక్షించి వెళ్లినా, పరిస్థితులు యధాతథం, అల్లకల్లోలం.

రైళ్లను ఆపేశారు. రాష్ట్రాన్నంతా అతలాకుతలం చేశారు. జైళ్లన్ని ప్రత్యేక తెలంగాణ పోరాట కార్యకర్తలతో నిండి పోయాయి.

రాజకీయనాయకులు విద్యార్థి నాయకులు కలసి పోరాటాన్ని మరి ఉధృతం చేశారు.

ఊరేగింపులు హద్దులు దాటాయి. నినాదాలు ఆకాశాన్ని అంటాయి. అంతా అల్లకల్లోలం. ఎన్నో కుటుంబాలను కంటికి నిద్రలేదు. నిన్నటివరకు కలసి తిరిగినవాళ్ళు యిక తప్పుక తిరుగసాగారు. మాట్లాడకూడనంత మౌనం మనిషి మనిషి మధ్య పెరిగిపోయి అలజడి హద్దులు దాటింది. లూటీలు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం స్తంభించి పోయింది. అయినా తెలంగాణా నాయకుని చేతికర్ర కదిలి కదలి జనాన్ని కదిలిస్తూనేవుంది.

ప్రభుత్వం ప్రజల మధ్య పోరు పెచ్చరిల్లిపోయింది! అది చూసిన ప్రభుత్వం తుపాకులను ఎక్కు పెట్టింది! ఎన్ని చోట్ల లాఠీ చార్జీలు! టియర్ గ్యాసులు, మరెన్నో చోట్ల ఫైరింగులు-

ఎందరు నేలకొరిగారు-

సరిగ్గా అప్పుడే ''అమ్మా'' అని అరిచినపుడు పేగు గదిలింది. గుర్తొచ్చిందేమో ఆమె పెదవులు అదిరినయి. అప్పటివరకు మౌనంగ

ఆలోచిస్తున్న ఆమె ఒక్కసారె గట్టిగ అరిచి ఏడవసాగింది. పక్కనున్న ఆడవాళ్ళు ఆమె భుజాలమీద చేతులేసి ఓదార్చి కూర్చోబెట్టారు. అయినా ఆమె తలెత్తి - ''అగో అదే పోలీసు! అయే తుపాకులు నాఒక్కగానొక్క కొడుకును నిలువున కాల్చేసిరి. నావొక్క కొడుకే కాదు ఎందరి కొడుకులనో పొట్టన పెట్టుకుంట్రు. మాశోకం వూకేపోదు. తప్పక తగులతది''.

బస్సంత కలియజూసి ''మరి తెలంగాణ వచ్చిందా? మనిషిమనిషి మధ్య పరాయితనం పెరిగింది కదా. యింత జరిగినా అంతా మరిచిపోయి మల్ల వాళ్ళకే ఓటేసి గెలిపిస్తుంట్రా? ఇప్పుడు వాళ్ళు మంత్రులు! ముఖ్యమంత్రులు!''

బస్సు వలిగొండ బ్రిడ్జిమీదనుండి పోతువుంది. బ్రిడ్జ్ దాటగానే వేములకొండకు వెళ్ళే రోడ్డు కనపడింది. ''బస్సాపు'' అని అరిచింది సీటునుండి లేస్తు ఆమె.

ఇంత విని గూడ కండక్టర్ బెల్ కొట్టలేదు.

డ్రైవర్ గేర్ మార్చి బస్సు ఆపి, ఆ తరువాత వెనక్కు మళ్ళి, ఆ దిగుతున్న ఆమె వైపు చూశాడు.

ఆమె దిగుతూ దిగుతు పోలీసుల వైపు, తుపాకుల వైపు చూస్తు తనలొ తానె ఏదో గునుగుతునే దిగింది. మూర్తి లేచి వెళ్ళి ఆమె దిగేవరకు మెట్ల వరకు వెళ్ళి నిలుచున్నాడు.

''ఏంది సార్, మీరట్లనే'' కండక్టర్

కండక్టర్ వైపు చూస్తు

''ఆమె పిచ్చిదానిలాగ కనిపిస్తుంది కదా నీకు'' అన్నాడు మూర్తి కండక్టర్ పక్కన ఆగి.

''అయ్యొ ఆమె గూర్చి నాకెరుకే. ఆమె ఎన్నోసార్లు ఇక్కడ దిగడం చూశాను. బ్రిడ్జ్ దగ్గరికి రాగానే శోకమూర్తిగ మారిపోతుంది'' అన్నాడు డ్రైవర్.

''ఆమెకు మిగిలింది అదే కదా'' అన్నాడు మూర్తి డ్రైవర్ వైపు చూస్తు.

''గతం తెలుసుకోక గుర్రుమండుండు పిల్లడు'' అన్నాడు సత్యం తన సహజదోరణిలో. బస్సు కదిలి పరుగందుకుంది.

మూర్తి కండక్టర్‌నుద్దేశిస్తూ-

''క్లాసు పుస్తకాలు చదివితివి, పాసై ఉద్యోగం కొట్టేస్తివి. ఇంకా వేరే పుస్తకాలు గూడ చదువు, లోకం సంగతి తెలుస్తది'' అన్నాడు మూర్తి.

కండక్టర్ నోట్లను పేర్చుకుంటు విన్నాడే కాని మాట్లాడలేదు.

''గోర్కి రాసిన 'అమ్మా' అని ఓ పుస్తకం వుంది, చదువు. అది చదివితె యిప్పుడు పోయినామె పిచ్చిదో, మంచిదో తెలుస్తుంది.'' అంటు వెళ్ళి తన సీట్లో కూర్చున్నాడు.

ఆమె పిచ్చి ఈనకొచ్చినట్టుంది అని అనుకున్నాడే కాని బయటకు అనలేకపోయాడు కండక్టర్.

వలిగొండ వచ్చింది. బస్సు ఆగింది.

• 1998

దున్న

ఊళ్ళోని జనం అటూ ఇటూ పరిగెడుతున్నారు. కొందరు ఇళ్ళల్లో చేరి తలుపులు వేసుకుంటున్నారు, కుర్రకారు వేపచెట్లను, చింతచెట్లను ఎక్కి, మిద్దెలున్న వాళ్ళు మిద్దెలెక్కి చూస్తున్నారు కొన్ని తాటాకు దడులు పడిపోతున్నవి మరికొన్ని ఈతాకు పందిళ్ళు కూలిపోతున్నవి, కుక్కలు వెనక్కు వెనక్కు పరిగెడుతూనే మొరుగుతున్నవి. పందులు కంప చెట్లలో నక్కుతున్నవి. దున్న పోతు మాత్రం తోక పైకెత్తి ముట్టినివిరిచి పట్టి బుస కొడుతూ ఇష్టం వచ్చినట్టు పరుగులు పెడుతున్నది దాని వెనకాల కొందరు యువకులు కర్రలతో చింతల తోపువైపు గెదిమే ప్రయత్నం చేస్తునారు.

అప్పుడప్పుడు ఆ దున్నపోతు చెవులు నిక్కబొడిచి వాళ్ళ అలికిడినే వింటూ కనుగుడ్లను ఓరగ పెట్టి వాళ్ళ కదలికలనే చూస్తోంది. బాగా బలిసి నున్నగా నల్లగా నిగనిగలాడుతూ దృఢమైన కొమ్ములతో భయంకరంగా ఉంది. ఆ దున్నపోతు వట్టి దున్నపోతు కాదు అది అమ్మవారి దున్నపోతు. ఊళ్ళో వాళ్లకు ఏ రోగాలు రావద్దని, పంటలు బాగా పండాలని, రెండేళ్ళ క్రితం రెండేళ్ళ దూడను వదిలితే, అది ఆ చేను ఈ చేను మేసి బాగా బలిసి తిన్నది అరగక అప్పుడప్పుడు పరుగులు పెడుతూ ఉంటుంది. దాన్ని ఎవరైనా ఏమైనా అంటే పగబట్టి వాళ్ళ

పని పడుతుందట. ఓ సారి ఓ పశువులకాపరి కర్రచూపి విదిలించునందుకు వాడిని తన కొమ్ములతో లేపి ఎనుగులో ఎత్తేసిందట. మరోసారి మంచె మీది నుండి పిట్టలు రాకుండా వడిసెలతో రాళ్ళు రువ్వితే ఓ రాయి దానికి తగిలితె, మంచె దిగిందాక మాటుకాచి అతని పక్క టెముకలు విరిగే వరకు పొడిచిందట. ఇలాంటివే ఇంకా ఎన్నెన్నో—

అది పచ్చని చేను మేసినా, పండిన చేను తొక్కినా దాన్ని కొట్టొద్దు! ఎవరూ కొట్టరు!! ఎనుగు, విరగదొక్కినా దొడ్డిని పాడు చేసినా, ఎవరూ ఏమీ అనవద్దు! అనరు!! ఏమన్నా అంటె అమ్మవారికి కోపమొస్తుంది. "అమ్మవారికి కోపమొస్తె ఊరికి అపద వస్తుందని'' కరణంగారు మరీ మరీ చెబుతుంటారు. అలా చెప్పింది వినకుంటే కరణంగారికే కోపం వస్తుందట. కరణానికి కోపమొస్తె ఇక చెప్పేదేముంది? కానీ ఈ రోజు దాన్ని కర్రలతో తరుముతున్నారు. అంటే కరణం ఊళ్ళో లేడన్నమాట. కరణం ఊళ్ళో లేక పదిరోజులు కావస్తుంది. ఆయన ఊరుని ఇన్నిరోజులు వదిలి ఉండడం ఇదే మొదటిసారి. కరణీకాలను రద్దుచేసినట్లు రేడియో వార్తల్లో విని జిల్లా కెళ్ళి మరునాడు అదే వార్త వివరంగా ఉన్న దిన పత్రికను చంకలో పెట్టుకొని వచ్చి మళ్ళీ అదే సాయంత్రం వెళ్ళాడంతే తిరిగి ఊరి మొహం చూడలేదు.

ఊళ్ళోకి జీపు వస్తున్న శబ్దం వినగానే దున్నపోతు

బెదరి ఊరవతలికి పరుగుతీసింది. జీపు ఊళ్ళోకొచ్చి ఊరి మధ్యన ఉన్న గుడివైపు దూసుకుపోయింది. అది చూసిన మస్కూరి దాని వెనకాల పరిగెత్తాడు.

"అవునూ! కర్ణపోడు ఇంకా దస్తరం ఒప్పజెప్పలేదట కద!" ఊళ్ళోకి వెళుతున్న జీపు వైపు చూస్తూ ఓ ముదుసలి అన్నాడు.

"అవునట" ఆ రోజు దినపత్రికను చదవడంలో మునిగివున్న నడీవయస్కుడు.

"దేశమంత ఇయ్యంగలేనిది ఊనికేమొచ్చిందో. ఇంకెన్నేళ్ళు ఏలుదామనకుంటుండో ఊరిని" నిష్ఠూరాన్ని వ్యక్తపరుస్తూ మరో వ్యక్తి.

"ఉన్నదంత దోసుకునే! ఏ మున్నదింక ఏలటానికి"-

అందరుకలిసి హైకోర్టుకు పోయింర్డట. ఏమైద్దో ఏమో యాడాతె" పత్రిక చదువుతున్న వ్యక్తి.

"ఏమయ్యేది లేదు. వాల్ల పని తీరినట్టే. మాలిపటేల్, పోలీస్ పటేల్ ఇచ్చినట్టుగ, ఈయన కూడా కాయితాలొప్పజెప్పి నలుగురితో నారాయణ అనాలె అంతే!" ఇంతకు ముందు నిష్ఠూరాన్ని వ్యక్తపరిచిన వ్యక్తి తన నిర్ణయాన్ని తెలిపాడు.

"ఈనిది అనికి అనిది ఈనికి పెట్టి, నడుమ కైలాటకం పెట్టె. ఆబట్టేబాజీ చేతలు ఇగసాగవు"

పేపరు చదివే వ్యక్తికి టీ గ్లాసు అందిస్తూ అన్నాడు తన కడుపులోని కసిని కక్కుతూ టీకొట్టు సాహెబ్. అక్కడ జరిగే చర్చల నిర్ణయాన్ని ప్రకటించే అధ్యక్షుని లాంటి పాత్ర ఆతనిది. అయినా ఈడు, కాయితాలను ఎందుకిస్తలేడో" చదివిన పేపర్‌ను మరో వ్యక్తికిస్తూ.

"దాంట్లోనే ఉంది కిటుకు ఇంతకు ముందు సూడలే ఆ దున్నపోతుని బాగ తినమరిగి'' అన్నాడు హోటల్ సాహెబ్.

ఊరి మొదట్లో ఉన్న టీకొట్లో ఇలా జరుగుతోం . సంభాషణ.

పటేలు పట్వారి వ్యవస్థను రద్దు చేసిన తర్వాత చాలా మంది తమ తమ రికార్డులను ప్రభుత్వానికి సమర్పించారు. ఇవ్వని వాళ్ళల్లో ఈ ఊరి కరణం ఒకరు. ఈయన పేరు రంగా రావు. రాంగ్‌రావ్' అని కొంటె పేరుతో పిలుస్తారు కొద్ది ఇంగ్లీషు నేర్చిన పదో తరగతి ఫేలయిన కుర్రకారు. ఈయన తహసీల్ ఆఫీసులో పిల్లి, ఊళ్ళో పులి.

ఆ ఊరికి రెండు పెద్ద చెరువులున్నాయి. అందుకని వరి పంట ఎక్కువే చేపలూ పుష్కలం. ఆ ఊరి చుట్టూరా పెద్ద తాటి వనం ఉంది. కాబట్టి కల్లు కావడం ఎక్కువే కాపులకు కర్నాలకు వచ్చే వారికి పొయ్యేవారికి పోను నాలుగైదు పట్టణాలకు ఇక్కడ నుండే లారీలతో సరాఫరా కూడా జరుగుతుంది. ఇక ఊరి రాబడి మనం ఊహించవచ్చు. అందుకని రంగారావు ప్రభుత్వానికి కాయితాలు అప్పజెప్పకుండా తిరుగుతున్నాడు. ఆందుకే అతనికి పెట్టిన రాంగ్‌రావు పేరు సరిపోతుందని పిస్తుంది.

ఆ రోజు మాత్రం కొత్తగా నియమించబడ్డ విలేజి అసిస్టెంట్ గార్కి చార్జి విప్పించడానికి ఆర్ ఐ గారు వచ్చారు. మస్కూరి ముందు నడవగా గుడిని అనుకొని ఉన్న కార్యాలయపు గదిని చేరారు. తాళం విరగొట్టి చూశారు. అందులో ఏమీ లేవు, రెండు ఖాళీ ఆయిల్‌పీపాలు, మరో రెండు గడ్డ కట్టిన సిమెంటు బస్తాలు తప్ప.

రంగారావు ఇంటిని సోదా చేయడానికి వెళ్ళారన్న వార్త ఊరంతా పాకింది జనం గుంపులు గుంపులుగా రంగారావు ఇంటి చుట్టూ మూగారు. రెండు ఎకరాల ఖాళీ స్థలంలో నిర్మించిన ఆ భవనం నగిషీలు చెక్కిన పెద్ద పెద్ద దర్వాజాలతో నవాబు గారి దేవిడీలా ఉంది. రంగారావుగారికి వచ్చే జీతం పందల్లో ఐనా వేలు సంపాదించే వ్యక్తి ఇల్లులా ఉంది. ఆ ఇల్లుచూసి ఆయన ఆదాయాన్ని అంచనా వెయ్యొచ్చు.

గుమిగూడిన జనంలో రకరకాల మాటలు. ఆ ఇల్లు నిర్మాణం మూడేళ్ళు జరిగిందట. ఈ వూరి రైతులు కొట్టిచ్చిన బండ్ల కొద్దీ తుమ్మచెట్లతో ఇటుకల బట్టీలను కాల్చారట. అంతే కాదు జాగీరు భూములను హరిజనులకు పంచగా వాళ్ళ తోటల్లో ఉన్న పెద్ద పెద్ద చింత, మామిడి, చెట్లను నరికి సున్నం కాల్పించారట కూలి లేకుండానే కులాల వారీగా పనిచేసి ఆ భవనాన్ని నిర్మించారట. ఈ పనులు జరిగినన్ని రోజులు గౌండ్ల వాళ్ళు వంతులువారీగా కుండలకొద్దీ కల్లు పంపేవారట. ఎందరో అధికారులు విస్కీని తలదన్నే ఈ ఊరి గట్టి కల్లుని తాగి ఈ భవనంలోనే విశ్రాంతి తీసుకునేవారట. అటువంటి ఇంటినిసోదా చేస్తామంటే ఆ ఇంటి ఆడవాళ్ళు, పిల్లలు అందరు ఒక్కసారే బిత్తరపోయి చూస్తునిలుచున్నారు.

మగవాళ్ళు ఊళ్ళో లేరు కాబట్టి ఇంటినిసోదా జరపడానికి వీల్లేదని కరణం భార్య అడ్డు చెప్పింది. అంతేకాదు తాళాలు తియ్యొద్దుని అడ్డంకూడ నిలుచుంది. అయినా సోదజరగడం ఆగలేదు. చుట్టూరా ఉన్న జనం రంగారావు ఇల్లు సోదా జరుగుతుంటే చిరునవ్వుతో చూస్తున్నారు. ఎంతోమంది మగ వాళ్ళను బానిసల కంటే హీనంగా భావించి వాళ్ళ వాళ్ళ ఆడవాళ్ళ ముందే బూతులుతిడుతుంటే తలొంచుకొని నిలుచున్న వాళ్ళందరూ కరణం పరువు బజారులో ముక్కికి కాలువలై పారుటూ ఉంటే కసిగా చూస్తున్నారు. ఇల్లంతా వెదికినా ఎలాంటి కాయితాలు బయటపడలేదు. ఆర్ ఐ కి అర్థంకాక మస్కూరి వైపు చూశాడు. మస్కూరి వెంటయ్య తన ఉద్యోగ రీత్యా కరణం అడుగులకి

మడుగులొత్తినా లోలోపల అతనంటే ఎంతో కోపం పగఉన్నాయి. అతనికి అలా పగ ఉండటానికి కారణం అతనికి ఇస్తానన్న పోరంబోకు భూమిని మరొకరికి పట్టా చేయించడమే!

ఆ రోజు పెంటయ్య కళ్ళ ముందు తిరిగింది....

"పంతులుగారు పోరంబోకు చెల్కగుడ్డం నాకిస్తనంటిరి. మరిగ పట్ట జేయిస్తే తమరి పేరు చెప్పుకొని బతుకుత"

"చూద్దాం చూద్దాం" కరణం

"సూద్దాం అనకుండ్రి! మొదటి సంది తమరి కాళదగ్గరే పడివుంటున్న-గులాపోన్ని కాస్త నా పేర్న జేయిస్తే"

"చేయిస్తరా"

"గట్ల అనుండ్రి కాల్మొక్త" అంటూ చేతికర్రను ఎదమీద వొదిలి రెండు చేతులు జోడించి నమస్కారించాడు.

కరణం ఓ చిరునవ్వు నవిలేసి—

"ఎవర్రా! యింతకు ముందు కర్రలు పట్టుకొని ఉరుకుతూ వుండ్రూ?"

"అల్లా? పందిని కొడుతుండ్రు పంతులు"

''ఎవన్నడిగి కొడుతుంద్రు''!

"ఆల్లపందే అది''

"అవ్నా! ఆల్ల పందే కనీసం నిన్నన్న అడిగింద్రా?"

"యింగ అడిగినట్టే అనుకోంద్రి. ఏదో నాగ్వాడ యింత'' మాటలను మింగుతూ అన్నాడు.

"గింత కాదు, మరింత కావాలను. అది కూడా మంచి వాల్లే కావాలను. అర్థమైందా?" పెంటయ్య కదిలాడు.

"అవేయ్" కరణం

'ఆ' అంటూ ఆగాడు

"అట్లనే పెద్దగౌడ్ కాడికి పోయి, ఆ వాగుదగ్గర వంక తాడు లేదు? దానికి ఎల్లిందంత పంపమను. నీల్ల సుక్క కల్వొద్దు సుమా!'

'అయ్య'

,,ఆల్లు చింతలకిందనే దిగినట్టున్నరు'' గొంతు చిన్నగ జేసి అడుగుతు, పెంటయ్య దగ్గరికి వచ్చి ఏదో చెప్పబోయాడు.

''తమరు చెప్పాల్నా-''

''అవును వాల్లు ఎన్నాళ్లంటరట ఇక్కడ"

''నేను అడగలేదయ్యా''

''గుడిసెలు వున్నాయి. మందిఏదరు"

''ఒక గుడిసెలో మునలోల్లుంటరు. ఇంకోదాంట్ల అనిబిడ్డ వుంటది"

''ఆ వయసుది అనిబిడ్డేనా?''

''ఆ''

"దూరంగ జూసిన''

"అమ్మో పసుగ్గొమ్మ'

''మొగడు లేడా?''

'యిడిసి పెట్టిండంట. వడుసుపోరగాల్లందరు వూరికే దానినే సూసుకుంట తిరుగుతుండ్రు. అదేమో పొద్దుకూకులు పందుల మేపుకొచ్చి రాతిరేల్ల గుడిసెల వడతది''

'అంటే'

మనూర్కారి నవ్వాడు. నవ్వుతూనే అక్కణ్నుంచి కదిలాడు

రాత్రి బాగా చీకటయ్యింది. అపుడపుడూ వాన చినుకులు రాలుతున్నవి. చింతచెట్టు మొదట మొదటి గుడిసె దగ్గర, ఓ మండుతున్న కుంపటి, దాని చుట్టురా కూర్చుని కల్లు తాగుతున్న వాళ్ళతోనే పెంటయ్యా ఉన్నాడు.

గొడుగుపట్టుకొని, ధోవతిని పూర్తి మోకాళ్ళ వరకు మడిచి పట్టుకొని, మూడవ గుడిసె ముందుకొచ్చి ఒకసారి అటూ ఇటూ చూసి లోపలికివెళ్ళి తెచ్చిన గొడుగును విప్పిగుడిసె ద్వారానికి అడ్డంగ పెట్టాడు కరణం.

అంతవరకు పడుకొని ఉన్న స్త్రీ లేచి కూర్చొన్నట్టుగుంది పిరుపుల చప్పుడు, గాజుల గలగలల శబ్దం ఒకేసారి వినిపించాయి. అప్పుడు ఆమె కొంగు బుజంపై నుండి ఒడిలోకి జారి ఆగింది ఆమె వంగి నిండు కల్లు పటువను వంచి గ్లాసులను నింపగ, అంచులనుదాటి పొరలి నేలన ఇంకిపోతున్నట్లు ఓ మాదిరిబుసబుస శబ్దం.

బాగా కాలిన పంది వార్ల మీద మిరియాలపొడి చల్లి గిన్నె నిండ తెచ్చి గుడిసెకు అడ్డంగ ఉన్న గొడుగును జరిపి, గిన్నెను లోపలికి నెట్టి మళ్ళీ గొడుగు సరిచేసి పోతూ "గిన్నె లోపలికి తీస్కొని, ముక్కలను తినుపించుకుంట దొరను కుసీచేసి, యింత సినగని వస్త్రం అడుక్కో" అంటూ వచ్చినంత వేగంగా చింత చెట్టు మొదలు వైపు నడిచింది. గుడిసెలో ఉన్న యువతి తల్లి.

కరణం ఎంతో ఇష్టంగా ఆమె అందిస్తున్న మాంసపు ముక్కలను తినసాగడు. ఆమె తినిపిస్తూ, తాపిస్తూ, నవ్వుతూ నవ్విస్తూంది.

"పంది కూర మీరు కూడా తింటర పంతులూ!" విస్తుపోతూ అడిగింది ఆమె.

"పంది పరమాత్ముని స్వరూపం ఇష్టంగా భోంచేస్తాం"

కల్లు పటువ ఖాళీ అవుతుంది, మాంసం ముక్కలు మాయం అవుతున్నవి.

"నా యేలు కొరికేవు" అంది మాంసముక్క నోట్ల పెడుతూ కవ్వింపుగా.

కొరికితే ఏమవుద్ది అన్నట్టు చూసి, తినిపిస్తున్న ఆమెచేతిని తనచేతితో ఓసారి వొక్కి వదిలి' రవిక ముడి విప్పాడు. ఆ తర్వాత ఒకరి వీపున మరొకరి చేతులు. పాతికేళ్ళ పరువం కరణం కళ్ళల్లో ఇమిడి పోయింది,

కోడి కూసింది. మసూ్కరి మైకంకాస్త దిగింది. తెల్లా రితే అందరూ చూస్తారు. అందుకని కరణాన్ని లేవడానికి మూడవగుడిసె ముందుకొచ్చాడు. మత్తుగ నవ్వులు వినిపిస్తు న్నాయి లోపల నుంచి.

"నీ సిగ తరగ! ఎంత జాణవే నువ్వు. ఎంతటి సుఖాన్ని ఇచ్చావు. దొమ్మరింట్ల పుట్టినా దొరసాన్ని మించినవు"

"హు" అంటూ ఆతని ఎదమీద తనముఖాన్ని ఆనించి-

"అయితే నేను ఈ ఊర్లనే ఉండిపోనా!"

"వుండిపో కానీ ఈ విషయం...."

"ఎవ్వరికి తెల్వకుంట వుంచుతకానీ...." అంటూ ఎద మీద నుండి లేచి అతని కళ్ళల్లోకి చూసింది. అప్పుడు ఆమె కళ్ళ చుట్టుకరిగిన కాటుక మరీ వెడల్పు అయి, రాత్రంతా నిదుర కరువైనట్లు ఓ మాదరి అలసటను సూచిస్తుంది.

"కానీ"

"నాకింత సినగని వస్త్రం ఇప్పిస్తే" అంటూ అతని ధోతిని సరిచేసింది.

"అంటే" అంటూ ఆమె ఎత్తైన రొమ్ముల మధ్య చూపును నిలిపాడు.

అది గమనించిన ఆమె ఓసారి గట్టిగా కౌగిలించుకొని వదిలి కరణం కళ్ళల్లోకి చూస్తూ-

'తెలవదా' అంటూ అతని చెవి దగ్గరికి ముఖాన్ని పోనిచ్చి

నపుడు రాత్రి తలలోనలిగిన పూలు రాలికిందపడ్డాయి.

తెలవదు అన్నట్టు తలూపాడు

ఆమె నవ్వుతూ చెవిలో ఏదో చెప్పింది.

అంతే! తనకిస్తనన్న పోరంబోకు భూమి ఆమె పేర్న పట్టా చేయించాడు కరణం. అది గుర్తొచ్చేసరికి మస్కూరి పగకు పదునొచ్చింది. కసిగ పళ్లుకొరికి తుపుక్కున ఉమ్మి, లోలోపల తిడుతూ ఆర్ ఐ వైపు చూశాడు. కాయితాలు ఎక్కడ దాచింది చూపిస్తరండని సైగ చేశాడు. తను ముందు, ఆర్ ఐ వెనక నడవగా ఇద్దరూ పిడకల గూడు వరకూ వచ్చారు. పెంటయ్య తన చేతిలోని కర్రతో పిడుకల గూడుని కూలదోసాడు గూడు మధ్య తెల్లనిగుడ్డలమూట బయటపడింది. పెంటయ్య విప్పి చూసి అర్ ఐకి చూపించాడు. ఆర్ ఐ అన్ని తిరగేసి చూశాడు. ఒకరి భూమి మరొకరు కొన్నట్టు కొన్ని దస్త్రాపేజులు, చిట్టాను పట్టి చూస్తే వసూలు చేసిన రకం అంతా ఖజానాలో జమ చేసినట్లు చాలనుల నమోదు దాఖలాలు ఏమీలేవు. మాఫి అయిన కొర్లకు రకము వసూల్ చేసినటు కచ్చాచిట్టాలు కనిపించాయి. చౌఫస్ల, షహణీలను చూడగ అన్ని మార్పులు జమాబందీలో అమలులేవు. రజాకార్ల తర్వాత పాకిస్తాను పెళ్ళిన వాళ్ళ భూములు మరొకరు కొన్నట్టు దస్త్రాపేజులు ఉన్నాయి. కరువు కాలంలో ప్రభుత్వం మంజూరు చేసిన గడ్డిని ఎప్పుడూ పంచ లేదు. అసలు అలాంటి గడ్డి ఊళ్ళో కెప్పుడూ రానేలేదట. కానీ

ఒచ్చినట్టుగ, రైతులకు పంచినట్టుగ కాగితాలపై వేలిముద్రలు!

అతనికున్న చెలుకలు, బావులు, సీలింగ్‌లో పోకుండా చుట్టాల పేర్నకొంత, తోటలు పెంచి కొంత కాపాడుకుంటూ వచ్చాడు ఎంతో మంది రైతుల పట్టా కాయితాలు కరణం దగ్గరే ఉన్నాయి

ఆర్ ఐ కాగితాలను వివరంగా చదివి వాటిని వేరుచేసి, వాటిల్లోని పట్టాలు ఎవరెవరి పేరుమీద ఉన్నవో వాళ్ళకుఇచ్చాడు తరతరాల ఊరి గుట్టు పట్వారీ పందిరి దాటి ప్రజల్లో కొచ్చింది. మందిని వరసలో నిలిపి "పటేల్ ఒప్పజెప్పినట్టు ఈ కర్నపోడు ఊకే కాయిలతాను వొప్పజెప్పక ఏందన్న! ఈ బాగోతం అంటూ మళ్ళీవున్న చోటికే వచ్చి తనచేతి కర్రను సంక కింద ఆస రాగ పెట్టుకుని నిలుచున్నాడు పెంటయ్య.

''ఏం మస్కూరన్నా రాంగ్‌రావు ఈ ఊరికి రానేరాడ" అక్కడున్న కుర్రాళ్ళల్లో ఒకడడిగాడు.

''వస్తడో సస్తడో ఎట్లసెప్పుతం'' ఎడమచేతిని ఓమాది రిగా తిప్పుతూ ఏసారినట్టుగా చెప్పాడు పెంటయ్య.

"మీ మీ శిస్తులు సకాలంలో చెల్లించి వీటిల్లో నమోదు చేయుంచుకోవాలి, మీ భూమి హద్దుల మీద మీకేమైనా అనూమానాలుంటే తిరిగి కొలత వేయించుకోండి'' అని చెప్పాడు

విలేజి అసిస్టెంట్.

అపుడేకాలేజీ నుండి వచ్చిన ఉడుకురక్తం కాబట్టి జరిగిన అన్యాయాల్ని చూస్తూఉంటే అతని వళ్ళు మండిపోయి కళ్ళు ఎర్రపడ్డవి. అందువల్ల అతను ఉద్రేకంతో కరణం పన్నిన కుట్రలన్నీ విప్పి చెపుతూవుంటే ఆఊరి ఆడ జనం ముక్కుమీద వేలేసుకుంటున్నారు. మగవాళ్ళు కళ్ళెర్ర జేస్తున్నారు. కాగితాల మీదున్న విషయాలకు జనం చెబుతున్న విషయాలకు ఎక్కడా పొంతన లేకుండాపోయింది. కసితో కోపంతో అక్కడవున్న జనం పిడికిళ్ళు బిగుస్తూవున్నవి. వేడిశ్వాసలను వదులుతూ అందరూ ఒక్కసారే కరణం ఇంటి వైపు చూస్తున్నారు. ఏదో ప్రళయం రానున్నది గ్రహించిన ఆర్ ఐ వాళ్ళని వారించే ప్రయత్నంచేశాడు. అయినా జనం వినలేదు. పోలీసుకు రిపోర్టిస్తానన్నాడు. ఎవ్వరూ పట్టించుకోలేదు. కరణానికి ఇంతవరకు నీడలా ఉన్న మస్కూరి ఈ రోజు విలేజి అసిస్టెంట్ వెంట ఉన్నాడు. అందరూ కరణం ఇంటిని చుట్టు ముట్టారు. జనం నానారకాలుగా తిట్టారు "ఈ ఊరిని తన జాగీరుఅనుకునే, అందిన కాడిల్ల అందరినీ దోసుకునె! ఎదురుతిరిగి నోల్లవి ఏదో కేసులో ఇరికించి పోలీస్నోల చుట్టు కోర్టులచుట్టు తిప్పిచ్చె, కట్టెకమ్మగిట్ల తెచ్చుకుంటే కట్టేసి కొట్టిచ్చె. ఎవ్వలన్న ఆకలిగొని దూపగొని కల్లుగట్ట దొంగతనంగ తాగితే గుండు కొట్టిచ్చి గాడిద మీద ఊరేగిచ్చె. మరి ఈడు ఇన్ని తప్పులుచేస్తే మరి ఈన్నెందుకు వొదలాలె? ఈ దస్త్రాలను మార్చడం, జనాన్ని మోకచేయడం, కల్లూ కట్టెల దొంగతనం

కంటే ఎక్కువ గద! ఊరికి తగిన సిగిచ్చి సెయ్యాలె. ఎన్నాళ్లు దాసుకొని తిరుగుతడు" అన్నాడు ఆవేశంగా మస్కూరి పెంటయ్య. కరణం నౌకరి ఊడి, తన నౌకరి ఉన్నందుకు మురిసిపోతూ కనిపించిన వాళ్ళందరనీ పలుకరిస్తున్నాడు. రకరకాల వ్యక్తుల రకరకాల మాటలు. ఒక్కొక్కని కళ్ళనుండి ఎప్పటి కోపమో నిస్సాలై దూకుతున్నవి.

వీళ్ళరాకను గమనించిన కరణం భార్య పిల్లలు వరండాక పరకు వచ్చి భయంభయంగా చూస్తున్నారు.

మీరంతా కరణం వచ్చేవరకు ఆగాలి. అంతే కాదు మీకు జరిగిన అన్యాయాలను ప్రభుత్వానికి తెలియపరుచుకొని న్యాయం జరిగేటట్టు చూసుకోవాలి. లేదా కోర్టుకు వెళ్ళాలి. ఏదిచేసినా చట్టప్రకారంగా చేయాలి కానీ ఇతని ఇంటిమీదపడి ఏవో పాత పగలను తీర్చుకుందామనుకునే మీ ధోరని సరైనది కాదు" అని అన్నాడు ఆర్ ఐ.

"ఆయన వొచ్చినాక ఓ మీటింగ్ పెట్టి అన్ని విషయాలు అడుగుదాం వదలొద్దు. అన్యాయాన్ని ఎదిరించవలసిందే కాబట్టి మీరందరూ దయచేసి వెళ్ళవలసిందిగా కోరుతున్నాను'' అని పిడి అసిస్టెంట్ అనగానే తమలో తామే గొణుక్కుంటూ అందరూ అతికష్టంగా అక్కడించి కదిలారు. వినగూడని మాటలను వొదిలారు.

◆ ◆ ◆

ఊళ్ళోకి బస్ వచ్చి పోతుంది కాబట్టి అన్ని డిపార్టుమెంటల వాళ్లు వస్తూవున్నారు. వ్యవసాయ శాఖవాళ్లు, ఆరోగ్యశాఖవాళ్ళు సినిమా చూపించే వాళ్ళు రోజు ఎవరో ఒకరు వచ్చి పోతూనే ఉన్నారు. అన్ని శాఖల వాళ్ళు వచ్చినట్లుగానే ఆరోజు పశు వైద్యశాఖవాళ్లు వచ్చారు. ఊళ్ళో దున్నపోతు సృష్టిస్తున్న దుస్థితిని విన్నారు. గ్రామంలో కొంత మంది బాధితులు దాని ఆగడాలనూ, అరాచకాలను అరికట్టాలన్నారు. ఊరికి మేలు జరిగే మాట అటుంచి దానివల్ల జరిగే కీడుని భరించడం కష్టమైందన్నారు, ప్రజలు ఫిర్యాదుల మేరకు పశువైద్యశాఖాధికారులు పగ్గాలను విసిరారు. కాళ్ళుకదలకుండాకట్టేసి కొమ్ములను నేలకు అనగపట్టి సంభందిత పరికరంతో విత్తు కొట్టారు కొన్ని రోజులు ఆ చెట్టు నీడన ఈ చెట్టునీడన పడుకొని ఆ తర్వాత అది పుట్టిన దొడ్డివైపు పోయిందా దున్న అంతే కాదు అది మళ్ళి ఎన్నడూ పరుగులు పెట్టలేదు. ఊరి జనం అది ఇదని గాని గివా తర్వాత ఎవరూ పట్టించుకోలేదు.

వారం తర్వాత ఓ రోజు సాయత్రం మాజీ కరణంగారు బస్సు దిగి తన ఇంటివైపు వెలుతూవుంటే ఎవరూ పలుకరించ లేదు.నడిబజార్లో పడుకొని ఉన్నఅమ్మవారి దున్న కరణాన్ని చూడగానే లేచి ఓ మాదిరి దీనమైన శబ్దం చేసింది. దున్న పోతుని ఆ ఆకారంలో చూడగానే కరణానికి కళ్ళు తిరిగినట్లైముసిరిన ఆలోచనలతో ఇంటివైపు నడిచాడు.

ఆరేడువందల వరకు గడపలు వున్న ఆ వూళ్ళో ఎక్కువ మంది కూలి నాలి మీద ఆధారపడి బ్రతుకుతున్నవారే. నిజాము పాలన ఎన్నో ఏండ్ల క్రితం అంతమైనా వాళ్ళ ప్రతినిధులు, రామిరెడ్డి పటేలు, రంగారావు దొర ఇంకా బ్రతికే వున్నారు.

దేవుని భూమి



ప్రభుత్వం మిగులు భూములను హరిజనులకు పంచాలంటుంది. ఆ వూళ్ళో ముప్పది ఎకరాల బంచరాయి రోడ్డు ప్రక్కమ్మటే ఉంది. దాని మరో ప్రక్కన పాడుపడ్డ దేవాలయము. చుట్టూర తాడి చెట్లు. "ఆ భూమి దున్నుకుంటాము" అంటున్నారు ఆ గ్రామ హరిజనులు. "అబ్బె–వీలులేదు అంటున్నారు" దొర. పటేలు. ఇతర భూస్వాములు.

"ఏదో ఓట్లకోసం కాని లేకపోతే వాళ్ళకెందు కివ్వాలంట" పటేలు.

"భూమినిస్తే ఓట్లు వేస్తారా! ఎవరు ఆరోజు కల్లు.సారకిస్తే వానికే" దొర.

"అయినా బంగారంలాంటి ఈ భూమిని వాళ్లకు ఇవ్వడం ఏమిటి. ఏ సౌవుళ్ళో చూపిస్తే పోలే" పటేలు.

"సొల్లు లేపు. వల్లకాడు లేదు. అసలు వాళ్ళకు భూమెందుకంటా. గొడ్డుగోదా లేని సన్నాసులూ. వాళ్ళేమి పండించి చస్తారూ? ఒక వేళ ప్రభుత్వం ఇచ్చినా. ఎన్నాళ్లా! మళ్ళీ ఏ నొప్పికో. ఏ రోగానికో లేదా పెళ్ళికో-కాకుంటే తాగుడుకో కుదువ పెట్టరూ. ఆ తర్వాత తీసుకున్న డబ్బు కట్టలేక మళ్ళీ మనకు అనటగట్ట మానరు"

ఎంతో పెద్ద గుడిని కట్టించగలిగిన ఆ పెద్దమనుషులు బడిని గురించి పట్టించుకోకపోవడం వల్ల ఆ వూరికి హైస్కూలు కూడ రాలేకపోయింది. అందుకనే ఆ వూరి బాలురు ఏడవ తరగతి కంటే ఎక్కువ చదవలేక పోతున్నారు. రావుగారి పిల్లలు. పటేలు పిల్లలు మాత్రమే పట్టణంలో చదువుతున్నారు.

రహదారి నుంచి వూళ్ళోకి రోడ్డులేదు. బస్సు రాదు. వున్న బండ్లబాట కూడ సరిగ లేని కారణాన ప్రభుత్వ అధికారు లెవ్వరు ఆ వూరికి రానేరారు.

బంచరాయి చెలకలో హరిజనులు చెట్లు కొడుతున్నారని తెలిసి ఆపడానికి వెళుతున్నారీ మహానుభావులు. వారి వెనక వూళ్ళో జనాన్ని కులాలవారిగా లేపుకొస్తున్నాడు మస్కూరి మాదన్న.

"భూమిలేని పేదవాళ్ళకు మిగులుభూమిని పంచాలి అనే కదా ప్రభుత్వము ప్రకటించింది. పేదవాళ్ళు అన్ని కులాలలోనూ ఉన్నారు. మరి వాళ్ళ మాటేమటి. వీళ్ళకూ భూమి కావాలి". రామిరెడ్డి చెపుతూ పోతున్నాడు. రంగారావు హఠాత్తుగ ఆగి. రామిరెడ్డిని రెక్కపట్టి దగ్గరకి లాక్కొని "ఈ మాట అక్కడ

వాళ్ళ ముందు అనేవుగట్ట. వాళ్ళూ మాకూ కావాలని కూర్చొంటారు."

"అందరికి కాస్త కాస్త యిప్పిస్తే రేపు పంచాయతీ ఎన్నికల్లో నాకు తప్పక ఓటు వేస్తారూ అని-" రామిరెడ్డి.

"నీ ఓటు పాడుగాను. నీకు ఎన్ని ఓట్లు కావాలో నా మీద వదిలిపెట్టు నేను చూసుకుంటా. ముందు ఈ భూమిని ఎవ్వరి పాలు కాకుండా చూడు. రోడ్డుప్రక్కల భూమి ముందు ముందు

ధర పలుకుద్ది. రేపు మన పిల్లలకు ఏ ఉద్యోగము దొరక్కపోతే ఏదైనా ఇండస్ట్రీ. ఆఖరికి కోళ్ళఫారమైనా పెట్టొచ్చు. లేదా కొన్నాళ్ళాగి ప్లాట్స్ చేసి అమ్మితే పైసలే పైసలు" కర్ణం తన ప్లాను బయటపెట్టక తప్పలేదు.

"ఇదిగో రామిరెడ్డీ, ఎన్నికల్లో నిన్ను గెలిపించే భారం నాది ఈ విషయంలో నా మాట వినను. నేను అన్నీ చూసుకుంటా."

"సరేపదా" అంటూ ఇద్దరూ బంచరాయి చెలకవైపు నడిచారు.

అప్పటివరకే ఇంటికో మనిషి చొప్పున దాదాపు అరవై మందిదాక హరిజనులు చెట్లు కొడుతున్నారు. వాళ్ళ పిల్లలు, ముసలి వాండ్లు ఆ చెత్తనంత ఒక్కచోటికి చేస్తున్నారు. వాళ్ళ ఆడ వాళ్ళు సద్ది గంపలతో వచ్చి, వాటిని గెట్లమీద పెట్టి చెత్త కుప్ప లకు నిప్పంటిస్తున్నారు.

కరణం, రామిరెడ్డి ఇద్దరు గెట్టు చేరేసరికి మస్కూరి వూరందరిని లేపుకొచ్చాడు. అందరు గెట్టుమీద నిలుచున్నారు. అంతవరకు చెత్తను కూడేస్తున్న ముసలివాళ్ళు కరణానికి, రామి రెడ్డికి నెత్తి రుమాళ్ళుతీసి దోసిలి పట్టుకొని వంగి దండంపెట్టారు.

"ఏం పాపిగ, ఎవరిని అడిగి ఈ భూమిలో చెట్లు గొడుతుండ్రు" దొర.

"అదేంది దొర, అందరి కెరుకనాయె. రామిరెడ్డి పటేలు గూడ దున్నుకొమ్మనే."

"మా గోపాల్-అదే రాజిగాని కొడుకు పట్నంలో హాస్టల్లో చదువుకుంటాడు. ఆడు తహశీలు దొరను అడిగి వచ్చిండట" అంటూ అందరిలోకెల్ల పెద్దవాడు మల్లయ్య నసిగాడు.

"పటేలు దున్నుకొమ్మనడం, మీరు దున్నటం, మరి ఆ తహశీలు దొరేమన్న పట్టా యిచ్చిండ, ముందు అందర్ని పని ఆపి ఇక్కడకు రమ్మను."

"మంచిది దొర, అరే ఓరి లింగయ్యా, రంగయ్యా, లచ్చయ్యా, ఆ పూర్రి వాని పని ఆపుర్రి. అందరు యిటు రార్రి. దొర ఏదో చెపుతాడట" అని అందరినిపిలిచాడు మల్లయ్య.

అందరు వచ్చాక "ఏడి ఆ రాజిగాడి కొడుకెక్కడ" కరణం.

"ఆడు సమితి ప్రెసిడెంటును కలిసొస్తానని పోయిండు. యింకా రాలేదు" మల్లయ్య.

"ఆ ప్రెసిడెంటు మిమ్మల్ని, ఈ వూర్ని అమ్మే బాపతు. ఆయన మీకేమి ఒరగ పెడతాడ్రా సన్నాసుల్లార. రేపు ఎల క్షన్స్ వస్తున్నాయని ఓ ఎత్తు వేశాడంతే" దొర.

"అయినా తరతరాలనుండి ఈ గడ్డంతా ఎవ్వడు సాగు పెట్టలేదు. కొండ్ర ఎయ్యనూలేము. ఇయ్యాల్లా మీరు గొసిపెట్టి నారి దీన్ని దున్నడానికి".

కుడిచేత్తో కొంగుపట్టుకుని ఎడమచేతితో వాళ్ళను, భూమిని చూపిస్తూ వెటకారం నిండిన గొంతుతో అంటున్నాడు దొర.

"మంత్రులొచ్చినప్పుడు ఏదో మాట్లాడుతుంటారు. మన వాళ్ళు వాళ్ళ తోక పట్టుకుని గోదావరి ఈదుతాం అంటారు" రామిరెడ్డి.

"చెప్పరేమిరా-మీ వూరందరికి ఇష్టమేనా వీళ్ళు దీనిని దున్నుకోవడానికి" కరణం అందరిని గద్దిస్తూ ప్రశ్నించాడు. నెత్తిన వున్న గొంగళిని పంకలోకి మార్చుకొని పొడుగాటి కర్రను ఆసరాగ పెట్టుకొని" గొర్రె జీవాలు అటుఇటు తిరి గొచ్చి కాస్త నిలబడకుండా ఊరి పక్కన వున్న ఈ కాసింత భూమిని మీరు దున్నుకుంటే ఎట్లైతది మరి మేమెటు పోవాలి" అంటూ అడిగాడు వూరి పెద్దగొల్ల బీరప్ప.

"అవును — అవును ఈ మాట నిజం. పొలం తిరిగొచ్చి పశువులు పొద్దుగూకంగ కాసింత సేపు నిలబడడానికి జాగ లేక పోతే ఎట్లా" అన్నారు రైతులు.

చాకలి చౌడు కోసం, కుమ్మరి మన్ను కోసం ఊరన్న

మూలం

ప్రమదను

ప్రమిదంటే ఏం పోయింది?

వత్తివేసి వెలిగిస్తే

దీపమౌతుంది గనక!



దాన్నుండి ఎన్నెన్నో దీపాల తరాలు

పుట్టుకొస్తాయి గనక!!

దీపమేకదా మూలం

దీపం ముట్టించేందుకైనా

వెలుగిచ్చేందుకైనా

వేడి పుట్టించేందుకైనా

ప్రతి యింటి భారతంలో

చిచ్చు పెట్టేందుకైనా.

—దేవరాజు కృష్ణ



వ్వుడు కొంత భూమన్నా ఖాళీగా ఉండాలన్నారు.

అప్పుడెవొచ్చిన ఆ ఊరి పూజారి.

"ఇక దేవాలయం ఎన్నాళ్ళు అలా పాడుపడి వుంటుంది. దానికి మోక్షంలేదా! ఏదో ఆ దేవుడి పేర ఈ భూమిని పటా చేయిసే ఎవ్వరన్నా మహానుభావులు సేవియ్యం చేసిపెడితే. గ్రామ ప్రజల తరపున ఇంత దీపారాధన చెయ్యొచ్చు. ఈవిషయం కూడ కాస్త ఆలోచించండి" అని ఓ దమ్ము సళ్యం పీల్చి. నళ్యం అంటిన వేళ్ళను త్తరీయానికి తుడుచుకొన్నాడు.

అన్నీ విన్న కిరణం. పటేలు గుస గుస మాట్లాడుకొని

"ఏది ఏమైనా పూజారి చెప్పినది వినదగ్గది. మనమందరం తగు ఏర్పాట్లు చెయ్యవలిసింది గూడ. ఏమంటారు" అందరి వైపు చూస్తూ.

"మేము మాత్రం ఎలా కాదంటాము. దేవుడికి దీపారాధన వద్దంటామా" అన్నారు అందరు.

హరిజనులు తప్ప మిగతా కులాలవాళ్ళు అందరు సరేనని. ఆ భూమిని దున్నవద్దని హరిజనులకు మరి మరి చెప్పి వెళ్ళిపోయారు.

ఏంచేయాలో తట్టక కాలుతున్న కువ్వలను. వాటిని ఎగదోస్తున్న పిల్లలను చూస్తూ నిలుచున్నారు.

* * *

హరిజనులు భూమిని దున్నారు.

హరిజనులు దున్నిన నాగలి చాలులో ఓ దేవుడి విగ్రహం బయటపడింది.

ఆ విగ్రహం దగ్గర పూనకం వచ్చిన స్త్రీ కొలుపు చెప్పుతోంది. ఆమె చుట్టూరా జనం.

"ఈ భూమి దేవుడిదని. అందుకని తరతరాల నుండి దీన్ని ఎవ్వర్రూ ఆక్రమించలేకపోయారని. ఒకవేళ ఎవ్వరైనా అలాంటి ప్రయత్నం చేస్తే దానిఫలితం తీవ్రంగావుంటుంది" అని పూనకం వచ్చిన అమ్మవారు చెప్పింది. ఆ మాటలనే దొరగారు పూరంత చాటింపు చేయించాడు.

రకరకాల మాటలమధ్య అంతుపట్టని అనుమానాల మధ్య ఆ దినం గడిచింది.

అర్ధరాత్రి దాటాక హరిజనవాడ తగలబడుతున్న మంటలు. తట్ట. బుట్ట చంటి పిల్లల్ని చంకనెత్తుకొని. ముదుసలి వాళ్ల రెక్కలు పట్టుకుని గుడిసెల్లో నుండి బయటపడి తమ సర్వస్వం మంటల పాలై పోతుంటే చూస్తూ ఏడుస్తున్నారు.

అన్నీ పూరి గుడిసెలే. అందరు నిద్ర నుంచి లేచి. తాడు. బొక్కెన అనేలోపలనే మంటలు అంటుకున్నవి.

ఎన్ని ప్రయత్నాలు చేసినా మంటలు అదుపులోకి రావటం లేదు.

కోడి పిల్లలు. మేక పిల్లలు మొదలైన వాళ్ళ ఆస్తి అంతా క్షణంలో బూడిద అయింది. పూళ్ళో వాళ్ళందరు మంటల్ని ఆపే ప్రయత్నం ఎంతో చేశారు కాని ఆపలేకపోయారు.

హరిజనవాడ పూర్తిగా తగలబడిపోయింది! దొర పటేలు కర్మ సిద్ధాంతాన్ని విప్పి చెప్పుతున్నాడు. దేవుడు భూమిని. దేవతా విగ్రహాన్ని కదల దున్నినందుకే హరిజనవాడ తగలబడ్డదని పూజారి అన్నప్పుడు "ఔను" అన్నాడు దొర "నిన్న కొలుపులో చెప్పినది నిజమైనది" అన్నాడు పటేలు.

"కాదు అంతా అబద్ధం" గోపాలం అరిచినప్పుడు జనం అంతా అతనివైపు. అతని చూపుడువేలు వైపు చూస్తున్నారు. ●

దొరసాని

ఆ వూరు పక్కమ్మటి పాడుబడ్డ దేవాలయం. దానికి కొంత దూరంలో వరుసగా మూడు గదులున్న పెంకుటిల్లు. మధ్య గదినే ముందుకు పెంకులతో పొడిగించబడ్డ వరండా వాకిట్లో ఓ వేప చెట్టు. మూడు వైపుల కాంపౌండ్ గోడ.

వరండాలో వాలుకుర్చీలో రామయ్య పంతులు, పక్కన్న భార్య సీతమ్మ. భర్త ఉత్తరాన్ని చదువుతూ వుంటే, వింటూ మధ్య మధ్యన బరువుగ నిట్టూరుస్తువుంది.

"మమ్మలిని యింతవరకు చదివించారు చాలు, మా పెళ్ళిల్ల గురించి బాధ పడకండి" ఈ వాక్యంతో, చదువుతున్న రామయ్య కళ్ళల్లోను, వింటున్న సీతమ్మ కళ్ళల్లోను నీళ్ళు తిరిగాయి.

"ఓ ప్రైవేట్ స్కూల్లో చిన్న ఉద్యోగం దొరికింది. మరో మంచి ఉద్యోగం గురించి ప్రయత్నం చేస్తువున్న"

- మీ కూతురు,

మానస.

ఉత్తరం మడిచి పక్కన పెట్టి రెండు చేతులను తలకింద పెట్టుకొని వాసాల వైపు చూస్తూ వున్నాడు.

"ఉన్న కాస్త ఆస్తి చదువులకే ఊడ్చుకుపాయె పై చదువులు వద్దంటే వినరైతిరి" అంటు బాగా అరిగిపోయిన కాలి మట్టెలను అటు యిటు తిప్పుతూ వేళ్ళకు పడ్డ గంట్లను రాస్తూ అన్నది.

"జరగాల్సినదాన్ని గూర్చి చెప్పు".

"పంతులమ్మ గారు, ఓ పంతులమ్మ గారు" అంటు దర్వాజా దాటి లోనికి వొచ్చి ఓ ఆనపకాయను మొగరానికి ఆనించి -

"మా పందిరి మీద కాసింది" రైతు కూలీ వెంకన్న.

"నీ పేరు ఎంకడు కదా ! చూడు పటేలును అడిగి కొబ్బరి కాయలు కోసుకొచ్చి యిచ్చిపో. రేపు శనివారం కదా" అంటూ కుర్చీలో వొర్గుతున్నప్పుడు ఎంతో వాత్సల్యం లాంటి కదలిక, వెంకన్న" సరేఅన్నట్టు తల వూపుతూ బయటికి నడిచాడు.

"చూశావా ఈ పంతులు గారిని ఎవరూ పస్తులు పండనివ్వరు" బుజం మీది జంద్యాన్ని చేతులతో జరుపుకుంటు అన్నాడు.

"యిదేమన్న కొత్తా" అంటూ సొరకాయతో యింట్లోకి

నడిచింది. "రామచంద్రా" అంటు కుర్చీలో వొరిగి కాసేపు కళ్ళు మూసుకున్నాడు. అరవై ఏళ్ళ జీవితాన్ని అద్దంలో చూసుకున్నట్టు గతం కళ్ళ ముందుకొచ్చింది.

వెనకట ఏ ఊరి బ్రహ్మలు ఆ వూరిలో పంచాంగాన్ని అనుసరించి తిథి - నక్షత్రాలను చూసి, పెళ్ళిళ్ళు, తద్దినాలు, భూమి పూజలు నిర్ణయించే వాళ్ళు, రోజుకు ఒకటి వచ్చేటట్టు సర్దుబాటు చేసుకోవడం వల్ల తిండి బట్టకు లోటుండేది కాదు. యిండ్లల్లో పెండ్లిండ్లు అయితే ఏది అడిగినా తెచ్చిపెట్టేవాళ్ళు.... యిప్పుడు పట్టణాలకు పెండ్లి సామాన్లకు వెళ్ళినపుడు అక్కడే లగ్న నిర్ణయం. అన్ని లగ్గాలు ఒక్కరోజే ఫంక్షన్ హాళ్లల్లో! ఒకటడిగితే ఒకటుండదు. ఆ పూటే పెళ్ళి, ఆ పూటే విందు మరో గంటకు హాలు ఖాళీ. యిక తద్దినాల మాట దాదాపు మర్చిపోయినట్టే, పోతే భూమి పూజలు మేస్త్రీ ఒక కొబ్బరి కాయ కొట్టేస్తె చాలు. ఏం కాలమొచ్చెరా నాయనా ! యింకా ఎలాంటి కాలం రానున్నదో" ! !

* * *

రామయ్య పంతులు భోజనం ముందు కూర్చుంటూ "చూడు మన కష్టాలు గట్టెక్కినట్టే, చిన్నోనికి స్టేట్ ఎక్సైజ్ ఉద్యోగం. చిన్నదానికి కమర్షియల్ టాక్స్‌లో ఉద్యోగం. తాను ఎం.ఏ చేస్తుందట. అమ్మాయి ఉత్తరంలో రాసింది." అని ముద్దను నోట్లో పెట్టుకున్నాడు. ఉత్తరంతో పాటు పంపిన ఫోటోనే చూస్తూ కూర్చున్న తల్లి "చాల లావైంది బిడ్డ. ఆ పెద్ద

పెద్ద కళ్ళు, పొడవైన జడ, తెల్లని పలువరుస అచ్చం నేను వయస్సులో వున్నప్పుడున్నట్టే వుంది కదండీ" అంటు ఫొటోను ముద్దు పెట్టుకుంది.

*　　*　　*

ఆ తరువాత రామయ్య పంతులు యింటికి పోస్టుమెన్ రాకపోకలు పెరిగాయి. ఇంట్లో టివి, బయట లూనా, డెకోలం మంచాలు, వెండి కంచాలు. ఊరంతా రామయ్య పంతులుగారి కుటుంబానికి పట్టిన అదృష్టం గురించి చెప్పుకోవడం మొదలు పెట్టారు. యిల్లు కళే మారింది. యింతకుముందు ఓ బాప నాయనా అని పిలిచిన వాళ్ళే నాలిక కర్చుకొని "పంతులు గారూ" అని పిలుస్తున్నారు.

ఉద్యోగం చేసే అమ్మాయికి పెళ్ళిచూపులొస్తే పెద్దమ్మాయికి పెళ్ళి అవ్వాలంటున్నారు. పెద్దమ్మాయి సిటీకెళ్ళి నాలుగేండ్లు కావస్తున్నది. ఒక్కసారి కూడ ఆమె యింటికి రాలేదు. ఎవ్వరిని సిటికి రమ్మనలేదు. అక్కడే కూర్చుని అన్ని నడిపిస్తువుంది.

*　　*　　*

న గరంలో -

"ఈరోజు మనం డా॥ బి.ఆర్. అంబేద్కర్‌గారి జయంతోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సభకు అధ్యక్షత వహించవలసినదిగ మన జిల్లా కలెక్టర్ బి.యన్.కె. రావు

గారిని కోరుతు, వారు అధ్యక్షస్థానాన్ని అలంకరించవలసినదిగా మనవి కరతాళధ్వనుల మధ్య కలెక్టర్‌గారు వేదిక నధిష్టించగా, వారి మెడలో పూలమాల.

"ఈనాటి ఈ సభకు ముఖ్య అతిధిగా శ్రీమతి కలెక్టర్ గారిని తమ ప్రత్యేక స్థానంపై ఆసీనులు కావలసిందిగ ప్రార్థన". శ్రీమతి కలెక్టరు గారు వేదికను అలంకరించగ ఆమెకు పుష్ప గుచ్ఛాన్ని అందించారు.

మొదట కలెక్టరు గారి తొలిపలుకులు -

"పేదవాడు పైకి రావాలంటే అంబేద్కర్‌ను అనుసరించాలి. ఆయనలాగ కష్టపడి చదవాలి. చదువు బతుకును మారుస్తుంది. ఈరోజు ఈ స్థాయిలో నేనున్నానంటే - దానికి కారణం చదువు! చదవు!! చదువుకొని పైకొచ్చినాక మీ ఊరిని మీరొచ్చిన పేదవాడలను మరిచిపోకండి" కొందరు చప్పట్లు కొట్టారు. మరికొందరు ఏదో గుసగుసలు, అది గమనించిన కలెక్టరుగారు ఉపన్యాసం ముగించి కూర్చున్నారు. "తమరు మార్చినట్లే వుంది" జనంలో ఓ గొంతు "యిప్పుడు శ్రీమతి కలెక్టర్‌గారు పేదలకు నూతన వస్త్రాలను పంచిపెడతారు" అంటూ మరో అధికారి లిస్ట్ చదువుతువున్నాడు.

బట్టలు తీసుకోవడానికి తీసుకురాబడిన కుంటి, గుడ్డి, ముదుసలి వాళ్ళంతా ఆ పట్టణానికి చెందిన వాళ్ళే, అధికారి పేర్లు చదువుతుండగ ఒక్కొక్కరే వచ్చి ఆడవాళ్ళు చీరెలను మొగవాళ్ళు దోతులను తీసుకున్నారు.

ఆ తరువాత "యిప్పుడు శ్రీమతి కలెక్టర్‌గారు తమ సందేశమిస్తారు" అని ప్రకటించాడు అధికారి.

జనంగోల ఎక్కువైంది, ఎవరూ దేనిని వినిపించుకుంన్నట్లు లేదు.

"మన కలెక్టర్‌గారు చదువు బ్రతుకును మార్చేస్తుంది. అన్నాడు. అది నిజం, వారి స్వాఅనుభవం కూడ, వారు అంబేద్కర్‌లాగ ఎన్నో అవమానాలకు గురి అయ్యారు. పట్టుదలతో చదివి పేదరికాన్ని వదిలించుకున్నారు. ఆయన అంబేద్కర్‌కు అక్షరాల వారసుడు. ఒక్కరిద్దరు బాగుపడగానే పేదరికం పోయిందనలేము. అంతేకాదు ఎవ్వరు కూర్చొని తినకూడదు".

"కూర్చొని తినేది ఎవరంటా" జనంలో నుండి ఓ కేక "అదే ఆలోచించవలసి వుంది అలాంటి వాళ్ళకు శ్రమించడం నేర్పవలసి వుంది అందుకోసం అందరం కృషి చేస్తేనే ఈ మార్పు జరుగుతుంది. జై భీమ్" అంటు సభకు నమస్కరిస్తూ కూర్చుంది.

ఆ తరువాత జనగణమన-

కలెక్టర్ కారు వైపు నడిచాడు వెనకాల అమ్మగారు "అలంకరించిన బ్యూటీ పార్లర్ చెప్పుకోదగ్గదే! ఆ విగ్రహానికి తగ్గట్టు ఆమె వేషధారణ" అంటు వెనకనే నడుస్తున్న మరొకడు "కాదు" అంటు గుంపులో నుండి ఓ అజ్ఞాత గొంతు

యిద్దరు కారులో కూర్చొగానే కారు కదిలి రోడ్డెక్కింది.

కథా నిలయం
694
శ్రీకాకుళం

విన్నారుకదా సూటిపోటి మాటలు" అంటూ కలెక్టర్ ముఖంలోకి చూసింది మానస.

"కొత్తేం కాదు కదా"

"వీళ్ళెన్నడు బాగుపడుతారో" మానస

"అందరు చదువుకున్ననాడు"

" ఏం చదువో ఏంటో కాని నేను కలెక్టర్ భార్యను కానట"

"విని ఊరుకున్నారే"

మౌనంగా మానస వైపు చూశాడు. అపపడు ఆమె ముఖం ఎరుపెక్కి అవమానంతో అతలాంకుతలాంగ కనిపించింది.

కాసేపు మౌనం తరువాత ఓ బరువైన శ్వాస వదిలి కర్చీఫ్‌తో నుదురును అద్దుకుంది.

"ఒకసారి సొంత విషయాన్ని మరొకరు నలుగురిలో నవ్వులాటగా మాట్లాడొద్దన్న విషయం వీళ్ళింకెప్పుడు తెలుసుకుంటారో"

"మనం చెప్పగా చెప్పగా"

"మరి కాలేజీల్లో ఏమి నేర్చుకుంటునట్టు"

"రొట్టె, బట్టా ఎలా సంపాదించుకోవాలనే విషయం"

వీళ్ళ సంభాషణ వింటూ డ్రైవర్ కారు నెమ్మదిగా నడుపుతున్నాడు.

"మీరు వాళ్ళనే సపోర్టు చేస్తున్నట్టు వుంది" అంటూ కలెక్టర్ కళ్ళలోకి చూసింది. అప్పుడామె కళ్ళలో నిష్టూరం కదిలికలో జాణతనం కనిపించగానే రావు గారి చూపులు

మానస మీద ఆగాయి.

కారు కలెక్టర్ బంగళాముందు ఆపి డ్రైవర్ డోరు తెరవగానే దిగి యింట్లోకి నడిచారు; పనివాళ్ళు బయటికి నడిచారు. అప్పటి వరకు లైట్స్ మాత్రమే వెలుగుతున్న యింట్లో ఫ్యాన్లు కూడ తిరగసాగాయి. గదిలో నిలువుటద్దం ముందు నిలుచోని రావుగారు కోటు బటన్ తీయగానే, వెనకనుండి వచ్చిన మానస కోటు నందుకొని హేంగర్‌కు వేసి, ముదు కొచ్చి నిలుచోని టై ముడి విప్పసాగింది. అప్పుడు రావుగారు రెప్పవాల్చకుండ అద్దంవైపే చూస్తున్నాడు. "ఏమిటలా చూస్తున్నారు" అంటూ షర్ట్ బటన్స్ విప్పుతూ. ఆఫీసు గదిలో టెలిఫోన్ మోగింది, రావుగారు ఫోన్ వైపు నడిచారు. మానస అల్మారా వైపు నడిచి నైటీని తీసుకుంది.

★ ★ ★

తిరుమలేశునికి దర్శనానికి వేలమంది క్యూలో నిలుచున్నారు. అధికారులెదురొచ్చి రామయ్య పంతులును, సీతమ్మను ప్రత్యేక మార్గం గుండా గర్భగుడిలోకి తీసుకెళ్ళి దర్శనంగావించి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదాలను యిప్పించి, ఓ కాటేజిలో బస ఏర్పాటు చేశారు.

"యిది కలా నిజమా!"

"కొంచమాగండి" అంటూ భర్తను సమీపించి అతని భుజాన్ని గిల్లింది.

"వుండవే నిజమేను". అంటూ గిచ్చిన చోట చేత్తో రుద్దుకుంటు తమను దిగబెట్టి కదిలిపోయె కారువైపు చూస్తు నిలుచున్నాడు.

"ఇది ఎవరి పని అంటారు. చిన్నోడు చేయించాచ్చా, లేక చిన్నదా?

"పెద్దదాని పనే, ఎం.ఏ సంస్కృతం పాసైంది కదా యిక్కడే దేవస్థానంలో ఏదో పెద్ద వుద్యోగం దొరికిందేమో!" అంటు అప్పుడే వచ్చిన దేవస్థానం ఉద్యోగి వైపు మళ్ళి -

"నాయనా ఈ దేవస్థానం అధికారి ఎవరు" అంటు జంద్యాన్ని ఓ సారి బయటికి లాగి మళ్ళీ లోపలికి నెట్టుతూ అడిగాడు. ట్రేలోని పాల గ్లాసులను టేబుల్ మీదుంచుతు ఎందుకు అన్నట్టు చూశాడు.

"ఆఁ ఏ కులంవాడు అని" జంకుతునే అడిగాడు.

"యస్.సి"

"అలాగ" అంటు విస్తుబోతుండగ

"ఏం- ఎస్సీ వుండకూడదా"? చూపుల్లో ఓ మాదిరి కసిని కలబోస్తూ అడిగాడు.

"ఆఁ దానికేం యిప్పుడు వాళ్ళుకూడ అర్చకులుగా వున్నారు కదా"

"తమరెవరండి"

"ఎవరైతే ఏముంది, బ్రహ్మంగారుఅన్నట్టువర్ణసంకరణ జరిగి పోతూనే వుంది "నీ వెవరు నాయనా"

"నేను యస్సీనే" అంటు వెళ్ళిపోయాడు.

"ఏమండి ఆ పాలను పారపోయండి"

రెండు గ్లాసులను తీసికెళ్ళి వాష్ బేసిన్లో పోస్తూ "కృష్ణార్పణం" అన్నాడు.

"అవి అంటుబడ్డ పాలు, కృష్ణార్పణం అంటున్నారేమిటి?"

"పాపం క్షమించుగాక, సర్వార్పితం" అన్నాడు చెంపలు వేసుకుంటు.

మరునాడు ఉదయం దేవస్థాన ఉన్నత ఉద్యోగి వొచ్చి - "తమరు రామయ్య గారే కథా?"

"చిత్తం" అంటూ చేతులు జోడించి నిలుచున్నాడు.

"యిదిగో మీ ఊరి దేవాలయానికి మూడు లక్షల రూపాయలను దేవస్థానం వారు మంజూరి చేశారు. మీరు మీ ఊరెళ్ళి ఓ కమిటీని వేసి ఆ కమిటి ద్వారా ఈ గ్రాంటును ఖర్చు చేయించండి". అన్నాడు ఆ ఉద్యోగి

ఏమిటో అర్థంకాని చూపులతో వినయంగా ఆ కాగితాన్ని అందుకున్నాడు.

"పోతే మీ దంపతులెకు నూతన వస్త్రాలు", అంటు రెండు అట్టపెట్టెలను అందించాడు. ఈ సారి నోరు తెరచి కళ్ళప్పగించి చూస్తు "అమ్మా ఇదంతా ఎవరి దయ"అని అడిగాడు.

"అంతా వెంకన్న దయ, యిక మాకు శెలవు యిప్పించండి, కారు సిద్ధంగా వుంది వెళ్ళిరండి, ఉంటాం" అంటూ వెళ్ళిపోయాడు.

దంపతులు గుడివైపు చేతులు జోడించి కాసేపు నిలుచోని ఆ తరువాత కారులో కూర్చున్నారు.

కారు కదిలింది.

★ ★ ★

అది మరో ఊరు. వచ్చేపోయే బస్సులు, ఆగే చావడి అది. ఆ పక్కనే వున్న పేటకు వెళ్లడానికి నలుగురైదుగురు నిలుచున్నారు. వాళ్ళల్లో ఊరి మోతుబరి రైతు చంద్రారెడ్డి, పెద్ద గౌడ్ బాలయ్య, ఊళ్ళోని హరిజన వాడ వైపు నుండి వస్తున్న జీపును ఆపాలని చేయి ఊపాడు చంద్రారెడ్డి. అది ఆగకుండా దుమ్ము లేపుతూ వెళ్ళిపోయింది.

"ఎక్కడిదీ జీపు" రెడ్డి

"చదువు వెలుగని రాసి వుంది" గౌడ్

"అట్లనా హరిజనవాడ నుండి వస్తుంటే మన నాగయ్య కొడుకు పోతుండేమో అనుకున్న" రెడ్డి

"ఎవరు కొండయ్య, ఆయనెందుకొస్తడు, రాక ఎన్నేండ్లాయె"

"ఆయన కలెక్టరైండని ఎంత మురిసినం, ఈ ఊరును బాగుచేస్తాడని తల్లితండ్రులను సుఖపెడతాడని" రెడ్డి

"ఊరు బాగు సేయకుంటమాయె తల్లి తండ్రులకు కష్టం తప్పదాయె యింకా కూలి బతుకే! అదేపూరిల్లు, తాటాకుల పందిరి!!

అవును మొదట ఏమిలేనపుడు మేన పిల్లను చేసుకునే యిన్నే అన్నే యిస్తే ఆటిని ఖర్చుపెట్టే నౌకరి సంపాయించె.

యిప్పుడేమో దానికి చదువురాదు, నల్లగుంది మోటుముండ అంటు న్నాడట.

"స్వంత చెల్లె పిల్లలతో పాటుపోతే మాట్లాడనేలేదట, ఓ సారి అన్నపోతే బర్లను యిప్పిస్తే అమ్ముకుంటివి, కోళ్ళనిప్పిస్తే చావగొడితివి. ఏం చేసి బతుకుతవు అన్నాడట, తమ్ముణ్నేమో కాలేజీలో చేర్పించి హాస్టల్లో వుండమన్నాడట" రెడ్డి.

"యింకా ఈ సంగతి తెలవదేమో. తల్లి తండ్రి వెళ్ళి కోడలిని నీ వెంట వుంచుకొని, మా కింత పంపితే పూట గడుసుద్దని అంటే అసలు మీరెందుకొచ్చింౡ్రని ఆ రాత్రి ఎక్కన్నే వుంచి మరునాడు పంపిచ్చిండట" అప్పటి వరకు వాళ్ళ సంభాషణ వింటున్న మరో పెద్ద మనిషి.

"నాగయ్య కొడుకు సంగతా మాట్లాడేది" దారంతో కట్టిన కళ్ళద్దాలనుండి చూస్తూ అడిగాడు.

అవునన్నటు ఇద్దరు తలాడించారు.

"పేరు గూడ మార్చుకుండట, మొన్న మామను పిలిపించి ఎ బిడ్డకు విడాకులివ్వాలి అనుకుంటున్న ఎంత కావాలి అన్నాడట. భోరున ఏడుస్తూ వద్దు తండ్రీ, సచ్చినా బతికినా నీ దగ్గరే పడివుంటది. ముద్ద పెట్టు చాలు అంటు కాళ్ళు పట్టుకున్నా కాదంటే కాదన్నాడట" పెద్ద మనిషి.

"కుటుంబమంతా కూలిచేసి పండగలు మాని పస్తులుండి సదివిస్తే ఆఫీసర్ అయినంక ఆడు చేసే పనియిదా?" రెడ్డి

"నీకు యింత పెద్ద నౌకరొచ్చింది యిగ మా పేదరికం

పోతుందనుకున్నం అని అంటె-

ఒక్కసారే ఎవ్వరి పేదరికం పోదన్నాడట"

"నా బిడ్డను కాదని మరొకరితో సంసారం చేయడం అన్యాయం, అంటే - నీ బిడ్డకు డబ్బు పంపుతునే వున్న కదా, ఏ మాత్రం గోల చేసినా అదీ బందు అవుద్ది" అని పంపించిండట.

* * *

"ఎక్కువ చదివించడం నాదే బుద్ధి తక్కువ"

"మీరేమకుంటున్నారు"

"మరి నీవు చేసిన పనేమిటి"

"మరో మార్గం కనిపించలేదు"

"అంటే"-

"మన పస్తులు పోవాలి, తమ్మునికి చెల్లెకు ఉద్యోగం రావాలి"

"ఉద్యోగమే వచ్చింది చూశావు. కాని యిపుడు దాన్ని ఎవరు చేసుకుంటరు"

"మరో ఆఫీసర్"

"ఆఫీసర్‌కు ఎంతకట్నం కావాలనుకుంటున్నవ్"

"నేను చూసుకుంటాను కదా"

"అంటె దాన్ని నీలాగే"

"కాదు తగిన వరుణ్ణి చూసి పెళ్ళి చేస్తాను"

"చేస్తావు, చేస్తావు, యస్సీ కలెక్టర్ బంధువులుగా వీళ్ళు యస్సీలని సర్టిఫికెట్ కూడ తీస్తావు"

ఈ సంభాషణ జరిగినంతసేపు వొకరి ముఖం ఒకరు చూసుకోకుండ వెనుతిరిగి నిలుచున్నారు.

"మన ఆర్థిక నేపథ్యం గురించి కూడ ఆలోచించవల్సి వుంది"

"అయితే ముందు మా చావు చేయించు"

"నాన్నా-" ఒకేసారి ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు. కలెక్టర్ బంగళాముందు లాన్స్‌లో ఈ సంభాషణ.

"లోనికి పదండి-" అంటు అనుకోకుండ తన్నుకొచ్చిన కన్నీరును తుడుచుకుంటు తండ్రి చేతులు పట్టుకుంది. రామయ్య మౌనంగా కదలకుండా నాటిన విగ్రహంలా నిలుచున్నాడు. ముక్కు పుటలు రోషంగా కదులుతున్నాయి. నుదుటి విభూది తడిసిపోతుంది.

"కాలాన్ని బట్టి పట్టు విడుపులుండాలి నాన్న"

"నా కడుపున పుట్టి నాకు పాఠాలు నేర్పుతున్నావు" కోపంతో పెదాలు వొనుకుతున్నాయి.

"అంతమాట అనకునాన్నా. మనస్సు మార్చుకుంటే బాగుంటది అంటున్న".

"వేదపారాయణుడు, నిష్టాగరిష్ఠుడైన ఈ రామయ్య పంతులు రేపు ఛండాలునికి పుట్టే సంతానాన్ని తన ఎదమీద ఎత్తుకొని తిరగాలి, వేలుబట్టి నడక నేర్పాలి, అంతేకదా" అన్నపుడు ఆయన కళ్ళు మరి ఎరుపెక్కాయి.

"మరో జన్మ అంటూవుంటే కడజాతిలోనే జన్మిస్తాను అన్న

మహాత్ముని మాటలు మీరు చదవలేదా"

"అవన్నీ రాజకీయ ఉపన్యాసాలు. వశిష్ఠ వంశానికి చెందిన ఈ. సీతారామయ్య పంచములతో బతుకు పంచుకోవడమా!"

"మరి వశిష్ఠుడు - అరుంధతీ సంబంధం"

"అవి కట్టు కథలు"

"భారతం కట్టు కథేనా"

"సంస్కృతం చదవడం వల్ల నీకు తెలివి ఎక్కువైంది"

"మీరే అనేది కదా నాన్న, మానస నన్ను మించిన పండితురాలు అవుతుందనిని, చిన్నపుడు నా తర్కం విని"

"అదే యిప్పుడు నా కొంపకు చేటు తెచ్చింది"

"యింతకి అమ్మ బాగుందా నాన్నా"

"ఏడుస్తుంది, ఈ కులం కాని కూడుకన్న, వస్తులే మేలంటుంది ఊరుకోడై కూస్తుంటే ఎలా తలెత్తుకు తిరగాలి"

యిద్దరి మధ్య కొన్ని క్షణాలు మౌనం.

"ప్రస్తుతానికి ఊరొదిలి అమ్మ చెల్లె దగ్గర, మీరు తమ్ముని దగ్గర ఉండుండి. మిగతా విషయాలు తరువాత ఆలోచిద్దాం".

"ఆలోచించింది చాలు" అంటు వెనుదిరిగి గేటువైపు నడుస్తు జారిన భుజంమీది జరీ అంచు శాలువను సరి చేసుకున్నాడు.

"నాన్నగారు, నాన్నగారు"

తిరిగి చూడలేదు, ఆగి మాట్లాడలేదు.

లాన్సులో నీళ్ళు పట్టిస్తున్న మాలి వెళ్ళి ఆపుదామని అనుకున్నాడు. ఎందుకో ఆపలేకపోయాడు. పెండ్లికాని పిల్ల పెండ్లి అయిన వాడితో తిరుగుతుంటే యిన్నాళ్ళు ఏంచేసిండో? అని తనలోతాను అనుకున్నాడు. కనపడకుండా పోయేంతవరకు తండ్రి వైపే చూస్తున్న మానస చూపులు ఎదురుగ వున్న పూల చెట్ల మీద ఆగినయి.

మొన్నటి వరకు చెట్లనిండా కనిపించిన పూలు ఈ రోజు లేవు! తనలో కలిగిన సంచలనాన్ని అణుచుకోడానికి మానస లాన్సునుండి గేటువైపు నడుస్తువుంది. గేటు దగ్గర గ్రామీణులిద్దరు కలెక్టరు గారి కోసమని నిలుచున్నట్లుంది. మానస గేటును సమీపించి మూసివున్న గేటు మీద చేతులుంచి, వాళ్ళను పరిశీలనగా చూడ సాగింది.

ఆ దుమ్ము బారిన పాదాలు ఏఏ కోరికలను గమ్యాన్ని చేర్చాలని మెసుకొస్తున్నాయో! ఆ బిక్కు బిక్కుమనే చూపులు ఏ ఆశల్ని దాచుకొస్తున్నాయో! కలెక్టర్ గారుంటే బాగుండు.

అరవై ఏండ్ల పల్లెవాసి, బుర్రమీసాలు, తలపాగ, చెవికి వేలాడుతున్న పోగు, సరిగ్గా ఆయన వయస్సులో సగం వున్న స్త్రీ మెడల పసుపుతాడు, చేతులకు మామూలు గాజులు, రంగువెలసిన నూలుచీర. ముఖాన పైసంత కుంకుమ బొట్టు, తెల్లని పలువరుస, ఎండవానల్లో రంగుమారిన ఓ మాదిరి శరీర ఛాయ.

"ఏం కావాలి"

"కలెక్టరయ్య గార్ని కలవాలి"

"దరఖాస్తు ఏమన్నా తెచ్చారా, దొర వూర్లో లేరు"

"ఎప్పుడొస్తాడు"

"రెండు రోజుల తరువాత"

"తమరు"

"యిక్కడే పని చేస్తుంటాను, చెప్పండి"

అయితే యిది అది కాదన్నమాట అనుకుంటూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు.

"ఏమీ లేదు ఒక మాట అడుగుదామని వచ్చినం. నేను ఆయన మేనమామను,

ఆమాట విన్న మానస మనస్సు కలుక్కుమంది.

బహుశ ఈవిడే ఆమె అయివుంటుంది. విన్న పోలికలు కలుస్తున్నాయి.

"లోపలికి రండి మాట్లాడుదాం"

"లోపలికి వస్తే ఏముంది - అసలోల్లు లేంది-"

"నా సమితి కనబడితే జుట్టు బట్టి కొట్టిపోదు" అంటూ కోపంతో ఊగింది.

ఈ సారి మానసకు ఒళ్ళు జల్లుమంది. ఆయన లేందే మంచిదైంది. అనుకుంది.

"ఆమె కూడ ఎమ్మెటే పోద్దా అమ్మా" అని అడిగాడు.

"ఉంచుకున్నదే ఊరేగేటందుకాయె!" కళ్ళలో కసి, మాట పలకడంలో ఏవగింపు కొట్టొచ్చినట్టు కనిపించాయి.

మానస మౌనంగా చూస్తూ నిలుచుంది. ఎడమ చేతికి కాల చక్రం, కుడి చేతికి బంగారు గాజులు, ఎదలో ఏముందో కనపడకుండ మెడనిండా కప్పుకున్న కొంగు!

ఆ తరువాత వాళ్ళు రోడ్డువైపు, మానస బంగ్లాలోకి నడిచారు. బి.యన్.కే రావు I.A.S. గేటు పిల్లరుకు వేలాడుతున్నాడు.

తరతరాల తర్వాత వొచ్చిన అవకాశం అందవల్సిన వాళ్లకు అందకుండా పోతుంది, చెందవల్సిన వాళ్లకు చెందకుండా పోతుంది" అనుకుంటూ, మాలి, ఎండుటాకులను ఏరుతువున్నాడు.

జూన్ 1993

బంచరాయి

ఆరేడొందల వరకు కడపలు వున్న ఆ వూళ్లో ఎక్కువ మంది కూలి నాలి మీద ఆధారపడి బ్రతుకుతున్న వారే. నిజాముల పాలన ఎన్నో ఏండ్ల క్రితం అంతమైనా వాళ్ల ప్రతినిధులు రామిరెడ్డి పటేలు రంగారావు దొర ఇంకా బ్రతికేవున్నారు.

ఎంతో పెద్ద గుడిని కట్టించగలిగిన ఆ పెద్ద మనుషులు బడిని గురించి పట్టించుకోకపోవడం వల్ల ఆ వూరికి హైస్కూలు కూడ రాలేక పోయింది. అందుకనే ఆ వూరి బాలురు ఏడవ తరగతి కంటే ఎక్కువ

చదవలేకపోతున్నారు. రావు గారి పిల్లలు, పటేలు పిల్లలు మాత్రమే పట్టణంలో చదువుతున్నారు.

రహదారి నుండి వూళ్లోకి రోడ్డులేదు. బస్సు రాదు. ఉన్న బండ్ల బాట కూడ సరిగలేని కారణాన ప్రభుత్వ అధికారులెవ్వరు ఆ వూరికి రానేరారు.

ప్రభుత్వం మిగులు భూములను హరిజనులకు పంచాలంటుంది. ఆ ఊళ్ళో ముప్పది ఎకరాల బంచరాయి రోడ్డు ప్రక్కమ్మటే ఉంది. దాని మరో ప్రక్కన పడావు పడ్డ దేవాలయము, చుట్టూర తాటిచెట్లు. ''ఆ భూమి దున్నుకుంటాము'' అంటున్నారు ఆ గ్రామ హరిజనులు. ''అబ్బె వీలులేదు'' అంటున్నారు దొర, పటేలు, మరి ఇతర భూస్వాములు.

''ఏదో ఓట్ల కోసం కాని, లేకపోతే వాళ్ల కెందుకివ్వాలంట?'' పటేలు.

''భూమినిస్తే ఓట్లు వేస్తారా ? ఎవడు ఆ రోజు కల్లు సారకిస్తే వానికే!'' దొర.

''అయినా బంగారంలాంటి ఈ భూమిని వాళ్లకు ఇవ్వటం ఏమిటి, ఏ సవుళ్ళో చూపిస్తే పోవ'' పటేలు.

''సౌళ్లలేవు, వల్లకాడు లేదు అసలు వాళ్లకు భూ మెందుకంటా? గొడ్డు గోదా లేని సన్నాసులు, వాళ్లేమి పండించి చస్తారు? ఒక వేళ ప్రభుత్వం ఇచ్చినా ఎన్నాళ్లు ! మళ్లీ ఏ నొప్పికో, ఏ రోగానికో లేదా పెళ్లికో కాకుంటే తాగుడుకో కుదువ పెట్టరూ? ఆ తర్వాత తీసుకున్న డబ్బు కట్టలేక మనకు అంటకట్టక మానరు''.

బంచరాయి చెలకలో హరిజనులు చెట్టుకొడుతున్నారని తెలిసి ఆప డానికి వెళ్ళుతున్నారా మహానుభావులు. వారి వెనక ఊళ్ళో జనాన్ని కులాల వారిగా లేపు కొస్తున్నాడు మస్కూరి మాదన్న.

''భూమిలేని పేదవాళ్లకు మిగులు భూమిని పంచాలి అన్నే కథా ప్రభుత్వం ప్రకటించింది. పేద వాళ్లు అన్ని కులాలలోనూ ఉన్నారు. మరి వాళ్ల మాటేమిటి, వీళ్లకు భూమి కావాలి-'' రామిరెడ్డి చెపుతూ పోతున్నాడు. కరణం హఠాత్తుగ ఆగి, రామిరెడ్డిని రెక్క పట్టి దగ్గర లాక్కొని ''ఈ మాట అక్కడ వాళ్ల ముందు అనేవుగట్టు. వాళ్లూ మాకు కావాలని కూర్చొంటారు.''

''అందరికీ కాస్త కాస్త యిప్పిస్తే రేపు పంచాయతీ ఎన్నికల్లో నాకు తప్పక ఓటు వేస్తారు అని-'' రామిరెడ్డి.

''నీ ఓటు పాడుగాను, నీకు ఎన్ని ఓట్లు కావాలో నా మీద వదలి పెట్టు. నేను చూసుకుంటా. ముందు ఈ భూమిని ఎవ్వరిపాలు కాకుండా చూడు. రోడ్డు ప్రక్కల భూమి. ముందు ముందు ధర పలుకుద్ది. రేపు మన పిల్లలకు ఏ ఉద్యోగము దొరకక్కపోతే, ఏదైనా ఇండస్ట్రీ, ఆఖరికి ఓ కోళ్ల ఫారమైనా పెట్టొచ్చు. లేదా కొన్నాళ్లాగి ప్లాట్స్ చేసి అమ్మితే పైసలే పైసలు.'' కర్ణం తన ప్లాను బయట పెట్టక తప్పలేదు.

''ఇదిగో రామిరెడ్డి, ఎన్నికల్లో నిన్ను గెలిపించే భారం నాది. ఈ విషయంలో మాత్రం నా మాట వినను, నేను అన్ని చూసుకుంటా'' ''సరే పదా'' అంటూ ఇద్దరూ బంచరాయి చెలుక వైపు నడిచారు.

అప్పటివరకే ఇంటికో మనిషి చొప్పున దాదాపు అరవై మంది దాక హరిజనులు చెట్టు కొడుతున్నారు. వాళ్ల పిల్లలు, ముసలివాండ్లు

ఆ చెత్త నంతా ఒక్క చోటికి చేరుస్తున్నారు. వాళ్ళ ఆడవాళ్లు సద్ది గంపలతో వచ్చి, వాటిని గెట్ల మీద పెట్టి చెత్త కుప్పలకు నిప్పంటిస్తు న్నారు.

కరణం, రామిరెడ్డి ఇద్దరు గెట్టు చేరేసరికి మస్కూరి వూరందరిని లేపుకొచ్చాడు. అందరు గెట్టు మీద నిలుచున్నారు. అంతవరకు చెత్తను కూడేస్తున్న ముసలి వాళ్ల కరణానికి, రామిరెడ్డికి నెత్తి రుమాళ్లు తీసి దోసిలి పట్టుకొని వంగి దండం పెట్టారు.

''ఏం పాపిగా, ఎవరిని అడిగి ఈ భూమిలో చెట్టుగొడుతుండ్రురా''

''అదేంది దొరా అందరి కెరుకనాయె, రామిరెడ్డి పటేలు గూడ దున్నుకొమ్మనే.''

''మా గోపాల్-అదే రాజిగాని కొడుకు పట్నంలో హాస్టల్లో చదువు కుంటుండు. అడు తహశీలు దొరను అడిగి వచ్చిండట'' అందరిలోకెల్ల పెద్దవాడు మల్లయ్య నసిగాడు.

''పటేలు దున్నుకొమ్మనడం, మీరు దున్నటం, మరి తహశీలు దొరేమన్న పట్టా యిచ్చిండ ? ముందు అందర్ని పని ఆపి ఇక్కడకు రమ్మను''

''మంచిది దొర! అరే ఓరి లింగయ్య, రంగయ్య, లచ్చయ్య. ఆ పుర్రి వాని పని ఆ పుర్రి. అందరు యిటు రార్రి. దొర ఏదో చెపు తాడట'' అని అందరిని పిలిచాడు మల్లయ్య.

అందరు వచ్చాక ''ఏడి ఆ రాజిగాని కొడుకెక్కడ ?'' కరణం.

''అడు సమితి ప్రసిడెంటును కలిసొస్తానని పోయిండు, యింకా రాలేదు.'' మల్లయ్య.

''ఆ ప్రసిడెంటు మిమ్ముల్ని ఈ వూర్ని అమ్మేబాపతు. ఆయన మీకేమి ఒరగ పెడతార్రా సన్నాసుల్లార. రేపు ఎలక్షన్స్ వస్తున్నయని ఓ ఎత్తు వేశాడంతే.'' దొర.

''అయినా తరతరాల నుండి ఈ గూడెంలో ఎప్పుడు సాలు పెట్ట లేదు. కొంద్ర ఎయ్యను లేదు. ఇయ్యాల్ల మీరుగొసి పెట్టినార్ర దీన్ని దున్నడానికి.''

కుడిచేత్తో దోతి కొంగు పట్టుకుని ఎడమ చేతితో వాళ్ళను, భూమీని చూపిస్తూ, వెటకారం నిండిన గొంతుతో అంటున్నాడు దొర.

''మంత్రులొచ్చినప్పుడు ఏదో మాట్లాడుతుంటారు. మనవాళ్లు వాళ్ళ తోక పట్టుకుని గోదావరి ఈదుతాం అంటారు'' రామిరెడ్డి.

''చెప్పరేమిరా- మీ వూరందరికి యిష్టమేనా వీళ్ల దీనిని దున్ను కోవడానికి?'' కరణం అందరిని గద్దిస్తూ ప్రశ్నించారు. నెత్తి నవున్న గొంగళిని సంకలోకి కూర్చుకొని, పొడగాటి కర్రను అసరాగ పెట్టుకొని గొర్ల జీవాలు, అటు ఇటు తిరిగొచ్చి కాస్త నిలబడకుండ ఊరి ప్రక్కన వున్న ఈ కాసింత భూమిని మీరు దున్నుకుంటే ఎట్టద్ది - మరి మేమెటు పోవాలె'' అంటు అడిగాడు వూరి పెద్ద గొల్ల బీరప్ప.

''అవును, అవును. ఈ మాట నిజం. పొలం తిరిగొచ్చి పశువులు పొద్దుగూకంగ కాసింత సేపు నిలబడడానికి జాగలేకపోతే ఎట్లా?'' అన్నారు రైతులు.

చాకలి చౌడుకోసం, కుమ్మరి మన్ను కోసం, ఊరన్నప్పుడు కొంత భూమన్న కాలిగా ఉండాలన్నారు.

అప్పుడేవచ్చినఆవూరిపూజారి-

''ఇక దేవాలయం ఎన్నాళ్లు అలా పాడుపడి వుంటుంది, దానికి మోక్షం లేదా ? ఏదో ఆ దేవుడి పేర ఈ భూమిని పట్టా చేయిస్తే ఎవరన్న మహానుభావులు సేద్యం చేసి పెడితే, గ్రామప్రజల తరఫున ఇంత దీపారాధన చెయ్యొచ్చు. ఈ విషయంగూడ కాస్త ఆలోచించండి'' అని ఓ దమ్ము నశ్యం పీల్చి నశ్యం అంటిన వేళ్ళనుత్తరీయానికి తుడుచుకొన్నాడు.

అన్ని విన్న కరణం, పటేలు గుస గుస మాట్లాడుకొని "ఏది ఏమైనా పూజారి చెప్పినది వినదగ్గది. మనమందరం తగు ఏర్పాట్లు చెయ్యవల్సింది గూడ. ఏ మంటారు?'' అందరివైపు చూస్తు.

''మేము మాత్రం ఎలా కాదంటాము? దేవుడికి దీపారాధన వద్దంటామా?'' అన్నారు అందరు.

హరిజనులు తప్ప మిగతా కులాలవాళ్లు అందరు సరేనని, ఆ భూమిని దున్న వద్దని హరిజనులకు మరిమరి చెప్పి వెళ్లిపోయారు.

ఏం చేయాలా తట్టక కాలుతున్న కుప్పలను వాటిని ఎగేస్తున్న పిల్లలను చూస్తు నిలుచున్నారు.

• • •

హరిజనులు భూమిని దున్నారు.

హరిజనులు దున్నిన నాగలి చాలులో ఓ దేవుడి విగ్రహం బయట పడింది. ఆ విగ్రహం దగ్గర పూనకం వచ్చిన స్త్రీ కొల్పు చెప్పతోంది. ఆమె చుట్టూరా జనం.

''ఈ భూమి దేవుడిది, అందుకని తరతరాల నుండి దీన్ని ఎవ్వరు ఆక్రమించలేక పోయారు. ఒకవేళ ఎవ్వరైనా అలాంటి ప్రయత్నంచేస్తే దాని ఫలితం తీవ్రంగా వుంటుంది'' అని పూనకం వచ్చిన అమ్మవారు చెప్పింది. ఆ మాటలనే దొరగారు పూరంత చాటింపు చేయించాడు.

రకరకాల మాటల మధ్య అంతు పట్టని అనుమానాల మధ్య ఆ దినం గడిచింది.

అర్ధరాత్రి దాటినాక హరిజన వాడ తగులబడుతున్న మంటలు. తట్ట, బుట్ట, చంటి పిల్లల్ని చంకనెత్తుకొని, ముదుసలి వాళ్ళ రెక్క పట్టుకుని గుడిసెల్లో నుండి బయట పడి, తమ సర్వస్వం మంటల పాలై పోతుంటే చూస్తు ఏడుస్తున్నారు.

అన్ని పూరి గుడిసెలే. అందరు నిద్రనుండి లేసి, తాడు, బొక్కెన అనే లోపలనే మంటలు అంటుకున్నవి.

ఎన్ని ప్రయత్నాలు చేసిన మంటలేమి అదుపులోకి రావటంలేదు. కోడిపిల్లలు, మేక పిల్లలు మొదలగు వాళ్ళ ఆస్తి అంత క్షణంలో బూడిద అయింది. వూళ్ళో వాళ్ళందరు మంటల్ని ఆపే ప్రయత్నం ఎంతో చేశారు. కాని ఆపలేక పోయారు.

హరిజనవాడ పూర్తిగా తగలబడి పోయినది.

దొర, పటేలు కర్మ సిద్ధాంతాన్ని విప్పి చెప్పుతున్నారు. దేవుడి భూమిని, దేవతా విగ్రహాన్ని కదుల మన్నినందుకే హరిజన వాడ తగల బడ్డదని పూజారి అన్నప్పుడు "ఔను" అన్నాడు. దొర "నిన్న కొలుపులో చెప్పినది నిజమైనది!" అన్నాడు పటేలు

"కాదు - అంతా అబద్ధం" అని గోపాలం అరిచినప్పుడు జనం అంతా అతని చూపులవైపు, చూపుడువేలు వైపు చూస్తున్నారు.

బొందలగడ్డ

ఆ ఊరు రోడ్డు పక్కమ్మటె వుంది. ఊరెమ్మటి ఓ పూడిపోయిన చెరువు. అందువల్లా ఈ మధ్య ఊరు చెరువువైపు పెరుగుతు వుంది. దట్టంగా పెరిగిన సర్కారు కంప చెట్ల మధ్య ఇండ్ల పై కప్పులు మాత్రమే కనిపిస్తూ వున్నాయి. కాస్త పైకి వున్న దేవుని గుడి శిఖరం, దాని రథశాల బాగానే కనిపిస్తున్నాయి. ఊరి చివరి ఇళ్ళ నుండి కింది బాగానా రోడ్డు వైపు పాతిక ఎకరాల ఖాళీ స్థలం వుంది. ఆ స్థలం చెరువు శిఖం. దానిని ఆలయానికి చెందెటట్టుగ ఆ మధ్య ఊరు తీర్మానించింది. అందువల్లా ఆలయాన్ని అంటి పెట్టుకుని వున్న పూజారులు ఆ భూమిలో కాలం అయితె శెనగలు, పెసళ్ళు పండించుకుంటు వస్తువున్నారు పశువులు, పక్షులు తినగా మిగిలిన వాటిని పూజారులు పోగుచేసుకుంటువున్నారు. ఎప్పటి నుండో నెయ్యి, ముద్దపప్పు తింటు వస్తున్నవాళ్ళకు రాను రాను నెయ్యి కరిగి పోయినా శిఖం వల్ల పప్పు గింజలకు పరవాలేదు.

ప్రభుత్వం దళితులకు ఇతర బలహీన వర్గాలకు ఇల్లు కట్టించడం భూములు కొని ఇవ్వడం చేస్తువున్న సంగతి అందర్కి తెలిసిందే. ఆ ఊరి దళితులకు కూడ పక్కా ఇళ్ళు కట్టించడానికి ఊరిచుట్టూరవున్న ఖాళి స్థల సేకరణ చేయవల్సి వుంది. ఒక వైపు రోడ్డే తరువాత దాన్ని దాటడం కష్టమౌతుంది. ఇంకో వైపు వరిపొలాలు, వెనకవైపు పెద్దవాగు, వర్షాకాలంలో ఆ వాగు ఓ సమస్య అయిపోతుంది. ఇక మిగిలింది చెరువు అడుగె ఊరి అంచున వుంది, దానిని ప్రతిపాదించడానికి గ్రామ కార్యదర్శిని కాలు ముందుకు కదపనివ్వటం లేదు. ఆ గ్రామ దళిత యువకుల ప్రయత్నం మీద యం.ఆర్.ఓ. వచ్చి చూసి వెళ్ళాడు. యం.ఆర్.ఓ. రాక గొర్రెల మందలో కర్ర విసిరినట్టయింది. గ్రామ కార్యదర్శి ఎప్పటికప్పుడు ఊళ్లో జరిగే సంగతులను ప్రభుత్వానికి చేరవేస్తూనేవున్నాడు

ఒక రోజు సాయంత్రం గుడిలో గంట 'గణగణ' మోగింది.

వర్షాకాలంలో ఉసిళ్ళు చేరినట్లు దళితులు మినహా ఊరి జనమంతా రామాలయం చేరారు. అందరు భక్తిగా కూర్చోని భజనచేసారు. హారతి పళ్లెంలోని కర్పూరపు మంటను చేతులతో తాకి కళ్ళకద్దుకోవడం ముగిసినంకా, ఆలయ పూజారి గర్భగుడివైపు దండం పెట్టి, ఎదురుగ కూర్చున్న జనంవైపు

మళ్ళీ-

"భక్తులారా ఈ కలికాలంలో కని విని సంఘటనలు తలెత్తుతున్నాయి. మనం జాగరూకతో గమనించి వాటిని ఎదురుకొనవలసివుంది. రామచంద్రప్రభు రాతిరి నా స్వప్నంలోకొచ్చి, ' ఊరికి అరిష్టం వచ్చింది తనను తన ఆస్తులను కాపాడమని కోరాడు'. అందుకే ఈ సభ ఏర్పాటు ఎవరిమటుకు వారు దేవుని గురించి ఆలోచించవల్సిందిగా కోరుతున్నాను". పూజారి అన్నాడు.

వొకరి ముఖాలు మరొకరు చూసుకుంటు కొందరు మధ్య మధ్య చెంపలేసుకుంటూ, అందరు ఆసక్తిగా వింటువున్నారు. మరొకవైపు స్త్రీలు బాల బాలికలు గర్భ గుడి ముందు నిలుచోని దండం పెట్టుకుని పోతువున్నారు.

"విశ్వకర్మలు, విజ్ఞతతో వ్యవరించవల్సివుంది. దైవసేవ చేసే చాకలి-మంగలి అందరు తమ వంతు పనులు తాను నిర్వహించవల్సివుంది". అనగానే సంబంధిత వ్యక్తుల్లో కొత్త శక్తి ఆవరించినట్టు అనిపించగ, మనదేవున్ని మనం కాపాడుకోవాలన్నట్టు చూస్తువున్నారు. గౌడ్లు, యాదవులు పూజారికంటె ముందె పూనకం వచ్చినట్లు ఊగిపోతువున్నారు. అది గమనించిన సర్పంచ్, 'అంత పైసల మహిమ' అనుకున్నాడు.

"మీరు భూములను అమ్ముకుంటువుంటె వాళ్లు కొంటున్నారు. బోరులు వేపయిస్తున్నారు. రెండు కారులు పండిస్తున్నారు. కొన్నాళ్ల తరువాత చూడండి ఉరికాముందు వాళ్లల్లోనుండె అవుతారు. ఎవరి దగ్గర పైసలుంటె వారి దగ్గరికే పదవి చేరుతుంది సుమా" అన్నాడు పూజారి సర్పంచ్ ముఖకవలికలను గమనిస్తు.

పూజారి ఎంతో నిగూఢంగా, మరెంతో లౌకికంగా గీతోపదేశం చేస్తుంటే అక్కడ చేరిన వారి నరాలలో ఏదో మత్తు ఎక్కుతువుంది.

"మనలను మన ఊరిని కాపాడుతున్న ఈ గుడిని, గుడి చుట్టు భూమిని మనం కాపాడుకోవాలి. గవర్నమెంటువాళ్లు ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలనుంటువున్నారట. దానిని ఊరంతా కలసి కట్టుగ ఎదిరించవల్సి వుంది. అందుకు సిద్ధం కావాల్సిందిగ దైవాజ్ఞ" అంటు ముగించాడు. అరవై ఏళ్ల అర్థ నగ్నపు పూజారి బుజం నుండి జారుతున్న ఉత్తరీయాన్ని యదాస్థానంలోకి సర్దుకుంటూ.

"అట్లా జరగడానికి వీలులేదు" అన్నాడు మల్లన్న గౌడు.

"అది జరిగే పనే కాదు" అన్నాడు బీరప్ప యాదవ్.

వాళ్లిద్దరి వైపు పూజారి అభినందనీయముగా చూస్తూ 'అసలు వ్యక్తులకు చురుకంటుకుంది చాలు ఇంక లంకాదహనం కావల్సిందె' అని లోలోన అనుకుంటు వాళ్ళ వైపు ఆశీర్వదించినట్టు చూసాడు.

'అందరు శ్రమించి సంపాదిస్తె వీళ్ళు నీళ్లతో సంపాదిస్తున్నారు. ఏదైనా జరగకూడనిది జరిగితె ఎదురు తిరిగి శక్తే వీళ్లకే వుంది మరి'. అని అనుకుంటూ కుడి చేతివేలితో కింది పెదిమను రాసుకున్నాడు.

'ఊరి మీది ఉట్టి పుణ్యానికి సంపాదించేది ఎంతైనా ఖర్చు పెట్టగలరు. హుకానీయండి దైవం మీ వైపె వుంటుంది'. అంటు చెయ్యెత్తి ఆశీర్వదించాడు పూజారి. రొమ్ము విరుచుకుంటు అక్కడి నుండి కదిలారు భీరప్ప యాదవ్, మల్లన్న గౌడు. వాళ్లను చూసి మిగతావాళ్లు కూడ తమ నడకలో కొంత మార్పు తెచ్చుకున్నారు. "మన దేవున్ని మనం కాపాడుకోకపోతె ఎట్టా" అనుకున్నారు తమలో తాము

0 0 0

కందిరీగ తెట్టెను కదిలించినట్టయింది. ఆ రోజు నుండి దళిత వాడవైపు కన్నెర్ర చేసి చూస్తు వున్నారు ఇతర కులాలవాళ్లు. దళితులంతా ఆఫీసులు తిరుగుతునే వున్నారు. 'తమకు ఇండ్ల స్థలం ఇప్పించమని' అర్జీలు పెడుతునె వున్నారు. యం.ఆర్.ఓ. చెరువు పక్క భూమి తప్ప దగ్గరలో మరో ఖాళి భూమి లేదని నివేదిక పంపాడు. మిగతా రెవిన్యూ ఉన్నతాధికారులంతా వచ్చి 'అవును' అంటు వెళుతువున్నారు. 'ఆ భూమిని సేకరించక తప్పదు' అని కూడ అనిపోతున్నారు.

మాకు ఇండ్ల స్థలాలు తప్పక కావాలని దళితులు కోరుతు, 'ఒకప్పుడు గుడిసెకిద్దరం, మొగుడు పెళ్లాం ఉండేటోల్లం. ఇప్పుడు పిల్లా పాపలతో కొడుకు కోడండ్లతో ఇంటికి పది మందిమై, పందులకు మాకు తేడా లేకుండ వుంటున్నం, అందుకే మాకు ఇండ్లు కావాలి. కనుక తమరు ఓ నిర్ణయం తీసుకోండి. ఇండ్ల భూమిని పంచండి'. అని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

ఆ భూమిని 'ఇవ్వడానికి వీలులేదని' ఊరి జనం, అది తప్ప వేరే భూమి లేదని దళితులు ఎవరి వాదన వారు చేస్తూనే వున్నారు.

ఈ సారి వినాయకచవితి పండుగకు పెద్ద విగ్రహాన్ని ట్రాక్టర్లో తెచ్చి నడి ఊళ్ళో ప్రతిష్టించారు. రోజు అర్ధరాత్రి వరకు భక్తి పాటలతో ఊరంతా

అదరకొడుతువున్నారు. మిగతా కులాలందరు భక్తితో భజనలు చేస్తూనే వున్నారు. వారం రోజులు దళితులు మాత్రం ఆ దరిదాపుల్లోకి రాలేదు. గ్రామ పెద్దలు ఏదో ఓ కారణంగా దళితులను బెదిరిస్తె తమ ప్రయత్నాలను మానుకుంటారన్న ఉద్దేశంతో ఎదిరి చూస్తువున్నారు.

వాళ్ళు పసిరికా పాముల్లాంటి వాళ్లు తమ వాడల్లో తాము మామూలుగా వుంటు వస్తున్నారు. వాళ్ళకు తెలుసు ఊరొక్కటైతే తాము నిలవలేమని నిలవాలంటె ఘర్షణకు దిగాలని, ఘర్షణకు దిగితే చాకిరి కులాలు, బహుజనులు నినాదాల వరకే కాని తమవైపు నిలవరని, పోగ వాళ్ళే తమపై ముందుగ దాడి చేస్తారని ఘర్షణ ఎవరికి క్షేమం కాదనుకుంటు వస్తువున్నారు.

ప్రభుత్వం ఊరి ప్రక్కమ్మటి భూమిని స్వాదీనం చేసుకుని దళితులకు పంచాలని నిర్ణయించింది. ఆ మేరకు ఓ పత్రికలో ఓ ప్రకటన కూడ వచ్చింది. ఆ వార్త చూసిన ఊరి అగ్రవర్ణం వాళ్లు చిర్రెత్తి పోతున్నారు. శూద్ర కులాల వాళ్ళను దళితులపై ఉసిగొలిపి తగాదాలు పెడుతువున్నారు. చేను దగ్గర, గెట్టు దగ్గర 'అమీ-తుమీ' అనుకుంటూనే వున్నారు. మీకే కావాలనా ఇండ్లు అని మంగలి అంటున్నాడు. వున్న ఇండ్లు చాలవా అని చాకలి అంటున్నాడు.

మరునాడు వినాయకుని నిమజ్జనం. తమకు ఇళ్ల భూమిని ఇవ్వనివ్వటంలేదని తెలుసుకున్న దళితులు, నిమజ్జనం ఊరేగింపుకు డప్పులు కొట్టడానికి రాలేదు. అది గ్రహించిన గ్రామ పెద్దలు పక్క ఊరినుండి సన్నాయి మేళాన్ని తెప్పించుకొని ఊరేగింపు మొదలు పెట్టారు. మొదట సజావుగానే సాగింది. తలలకు కాషాయపు రంగు గడ్డలు కట్టుకొని యువకులు ఊగిపోతు గంతులేస్తు వున్నారు. మెల్లగా సాగుతుంది ఊరేగింపు. ఊరి చివరి దళితవాడకు వచ్చేసరికి కలకలం మొదలైంది.

"డప్పు ఎందుకు కొడతలేరని" అని నిలదీస్తె.

"అది మా యిష్టం" అన్నారు అంతే స్థాయిలో దళితులు.

"ఊరన్నప్పుడు ఎవరు చేసే పనులు వాళ్లు చేయాలికద" అన్నాడు సరపంచ్. దళితులు ఎన్నికలపుడు ఏడు చెర్ల నీళ్ళు తాగింది గుర్తుకొచ్చింది సర్పంచ్‌కు.

"మరి ఊరన్నాక అందర్కి ఇండ్లూ ఉండాలికద" అని అడిగారు దళితులు.

"సరె వాటికోసం అందరం ప్రయత్నం చేస్తాం గద అన్నాడు పై మాటకు సర్పంచ్.

ఇరు పక్షాలలో ద్వేషం రగులుకుంది. అంతే మనుషులు గోర్రె పొట్లెలైనారు. రక్తం చిందింది. పోలీసులు వచ్చి దళితులను తరిమి తరిమి కొట్టారు. యాదవ్‌కు నచ్చ చెప్పారు. గౌడ్‌ను కాకపట్టి మొత్తం మీద వినాయకుడున్న ట్రాక్టరును రోడ్డెక్కించారు. అది రాచకాలువ వైపు మళ్లింది. బాగా తాగి వున్న ఓ యువకుడు పట్టు తప్పి జారికింద పడగ పక్కటెముకలు విరిగి కుప్పకూలిపోయాడు. ఆ తరువాత ఆయన్ను అదే ట్రాక్టర్లో దవాఖానకు తీసుకెళ్లారు. మైకం మనిషిని నిర్వీర్యం చేస్తుంది.

0 0 0

'ఆ రాత్రి గుడిలో రామాయణగాథ పఠనం జరుగుతూ వుంది. రాముడు చాటుగ వాలిని వదించాడు. ఆ తరువాత హనుమాన్‌ను రామునికి తోడుగ పంపాడు సుగ్రీవుడు. హనుమాన్ లంక చేరుతాడు! లంకేయులు తోకకు నిప్పంటిస్తారు. మండే తోకతో లంకంతా గంతులు వేస్తాడు. లంకకు నిప్పంటుకుంటుంది'. సరిగ్గా అదే సమయాన దళితవాడలో మంటలు లేచాయి. నిద్రలో వున్న జనం తేరుకుని కుండలందుకుని చల్లార్చుకున్నారు. "ఎవరు పెట్టారు ఈ నిప్పు?" అని రాత్రంతా ఆలోచిస్తు కూర్చున్నారు. ఆ రాత్రి ఆ వాడకు నిద్రలేదు.

గ్రామ కార్యదర్శి రిపోర్టును అందుకుని–

"ఎట్లా తగులబడ్డయి" పోలీసులు ఆరా.

" రాత్రి అందరం రామాయణం వింటు గుళ్లోనే వున్నాం". అన్నారు ఊరివాళ్ళు.

"సరిగ్గా లంకాదహనం జరిగెటపుడే అక్కడ మంటలు లేచాయట"!

"అవునట" అన్నారు గ్రామస్తులు.

"లంకలో హనుమంతుడు నిప్పు పెట్టాడు, మరి ఇక్కడా"? అడిగారు పోలీసులు.

"ఇక్కడ ఆయనే పెట్టి వుండవచ్చు" అన్నాడు పూజారి.

"ఏం మాట్లాడుతున్నావయ్యా" పోలీసు దబాయించాడు.

"ఎక్కడ పాపం పెరిగితే అక్కడ" అంటూ ఆగిపోయాడు.

ఇంతలోనే "నాకు తెలుసు" అన్నాడో వ్యక్తి, తన పేరు దాసని, నిజంగా మధ్యానికి దాసుడైనాడు. అతను తాగిన మైకంలో వున్నాడు. ముఖం ఉడికిన

వంకాయ లాగుంది. కాళ్లు భూమ్మీద నిలవడం లేదు. కనురెప్పలను అతి కష్టంగా కదిలిస్తున్నాడు.

"చెప్పు చూస్తె చెప్పూ" గద్దించాడు ఎడ్‌కానిస్టేబుల్ ఓ చేతిలోని లాఠిని మరోచేతిలోకి తీసుకుంటు

"చెప్పుత చెప్పుత" అంటూ ఓ సారి చుట్టు చూసి, ముందుకు తూలి నేలను చూస్తు మునివేళ్ళతో భూమిని తొక్కిపడుతు.

"దానికోసమే" అంటు చేతులు జోడించాడు. అప్పుడతని మూతి మూడు వంకర్లు పోతు వుంది.

"దేనికోసం" అంటు తీక్షణంగా చూశాడు. ఎడ్.

చుట్టు వున్నవాళ్ళంతా ఊపిరి బిగపట్టి చూస్తున్నారు. 'ఏం చెపుతాడో, ఎవరిమీద చెపుతాడో' పిచ్చివాని చేతిలో రాయి తాగిన వాని నోటిలోని మాట ఎవరిమీద పడుతుందో వూహించడం కష్టం అనుకుంటు

ఎడ్‌కు వచ్చే కోపాన్ని ఆపుకుంటు "చెప్పర బాబు చెప్పూ" కాస్త బతిమిలాడినట్టు అన్నాడు.

"చెబుతనన్నవ్ చెప్పు లేకపోతె బొక్కలోకి పోతావ్" అన్నాడు పక్కన్నే నిలుచున్నపోలీసు.

ఒక్కసారె తల ఇటు ఇటు తిప్పి "అదె సారకోసం" అన్నాడు.

"అక్కడ సారా?" అని ఎడ్ ఆశ్చర్యంగా చూశాడు.

"తెలియదా. అక్కడ సార అమ్ముతరు. నేను రాతిరినుండి అక్కడే తాగుతువున్న" అన్నాడు దాసు.

"ఎవరి కాచిన సారా" అన్నాడు ఎడ్ ఈసారి ప్రాదేయపడ్డట్టు.

"అదెసార్ మీకు తెలియంది నాకు తెల్సింది. వాళ్లు దొంగసార కాస్తున్నరు సార్" పడబోయి నిలతొక్కుకుంటు అన్నాడు దాసు.

చుట్టు వున్న వాళ్లు అప్పటివరకు బిగపట్టిన ఊపిరిని ఒక్కసారె వదిలారు.

"చూపిద్దువు పద" అంటు అతన్ని లాఠితో నెట్టాడు. అతను కదిలి ఎడ్ వైపు బిత్తరగ చూసాడు. "ఏం బుర్రర నీది పోలీసును మించిన బుర్ర. ఎవర్రనీకీ ఐడియా ఇచ్చింది". అని అడిగాడు నవ్వుతు.

"ముందు ఈ ఫిర్యాదు రాసుకోండి" అంటు ఆగాడు.

"అతను చెపుతున్నాడుగ రాసుకుండి" అని జనం అనగానె పోలీసులు

అన్న వాళ్ళ వైపు చూసారు.

"తాగిన వాడు ఎపుడు తప్పు చెప్పడు సార్" అన్నాడు ఇంకో వ్యక్తి.

"అట్లనా సరె" అంటు ఓ ఇంటి అరుగుమీద కూర్చోని రాసుకోసాగాడు ఎడ్ చుట్టూర జనం.

దళితవాడలో దొంగసార కాస్తున్నప్పుడు అదుపు తప్పిన మంటలు గుడిసెను అంటుకున్నట్టు, అట్లాగె ఆ పక్క ఇండ్లకు అంటుకున్నట్టు సార కాయడానికి వాడె కుండలు, గురుగులు మైసమ్మ గుడి దగ్గర దొరికినట్టు పోలీసులు కేసు రాసుకున్నారు. అంతేకాదు అనుమానం వచ్చినవాళ్లను పట్టుకెళ్లారు. 'సార తాగేది వాస్తవమే కాని సార కాచేది తాము కాదన్న విషయం ఆ దేవునికి మాత్రం తెలియదా అంటు గుడివైపు అమాయకంగా చూసారు. గుడిలోని దేవుడు నమ్మాడో లేదో తెలియదు కాని పోలీసులు నమ్మడానికి సాక్ష్యం వుందికదా!

దాసు చెప్పనైతె చెప్పాడు కాని ఆ తరువాత కడుపులో బుగులు మొదలయింది. దాసు పటేలు ఇంటికి వెళ్ళి "పటేలా నేను నిజమె చెప్పిన గద" అన్నాడు రెండు చేతులు జోడించి.

గుడి దగ్గర పూజారికి ఎదురుబోయి "నేను నిజమె చెప్పినగద అయ్యగారు" అన్నాడు తూలుతు చెంపలేసుకుంటు.

భీరప్ప యాదవ్ బావి దగ్గరికి పోయి నేను ఉన్నది ఉన్నట్టు చెప్పితిగ" అన్నాడు.

మల్లన్న గౌడ్ వాకిట్లో నిలుచొని లోపలికి తొంగి చూస్తూ" సార కాసేది నీవె కదా. అగో ఆ పాడు బడ్డ ఇంట్లనె కదా నీవు బట్టీలు పెట్టేది వాళ్ళు కాస్తున్నారని అబద్దాలు చెప్పిస్తివి, నీవు, యాదవ్ చెప్పినట్టే నేను చెపితి" అన్నాడు మళ్ళీ తానే.

"అవన్నీ నీకెందుకుర నీకు పావు కావాలంతేగ" అంటు లోపలికి చూస్తు ఏదో సైగ చేసాడు. ఓ వ్యక్తి గ్లాసులో సార తెచ్చి దాసుకిచ్చాడు. దాసు ఒక్క గుటుకలో దానిని మింగేసి ముఖాన్ని చిట్లిస్తు మూతిని తుడ్చుకున్నాడు.

"అయితె నేను ఆయల్ల పోలీసులతో నిజమె చెప్పిన" అనగానె నిజమే చెప్పినవో అబద్దమే చెప్పినవో ఆయె-పాయె ఆసంగతులు ఇప్పుడెందుకు? నీవు ఇట్లనే వర్లుతు వుంటె అసలు సంగతి అల్లకు తెలిసేనా నీ పని అయితది. నోరు మూస్కోని పో" అని గద్దించాడు గౌడ్.

"ఛీ నోరంతా కంపువాసన. నా కొడుకు కల్తి చేసినట్టుంది" అనుకుంటు దాసు నోరు మూసుకుని అక్కడి నుండి కదిలాడు.

చాలా రోజుల వరకు దళితులు పోలీసు స్టేషన్ చుట్టు తిరిగారు. కోళ్లను మేకలను అమ్ముకోక తప్పలేదు. వట్టిగ వచ్చిన జబ్బు డబ్బు ఖర్చు పెట్టించిపోయినట్టు తప్పుడు కేసైనా ఖర్చులు తప్పలేదు. కేసుకుపోతే కూలిపోయి అప్పులాయె అంటు అంగలార్చారు" 'పేదోల్లకో దేవుడు పెద్దల్లోకో దేవుడా'? అనుకుంటు తమకు కలిగిన బాదను దిగమింగారు.

0 0 0

ఊళ్లో ఈ ఇండ్ల భూమి సమస్య పెద్ద చిచ్చేలేపింది. దళితులను చూసి మిగతా కులాల వాళ్లు మిగతా కులాల వాళ్ళను చూసి దళితులు ముఖాలు తిప్పుకోవడం, కోపతాపాలు ప్రదర్శించుకోవడం జరుగుతూ వుంది. ప్రభుత్వ అధికారులు ఆ భూమిని ఎలాగైన ఇళ్ల స్థలాలకింద తీసుకోవాలన్న నిర్ణయం జరిగింది. అది ఊరివాళ్లకు మింగుడు పడడంలేదు. ఎత్తుకు పై ఎత్తు ఆలోచిస్తున్నారు.

ఆ రోజు రాత్రి గుడిలో రామాయణం కథ ముగిసింది అని ప్రకటించారు. భక్తులలోనుండి ఒకరు లేచి "దేవుడైన రాముడు మామూలు మనిషి అయిన శంభూకుని శిరస్సు ఖండించకూడదు కదా?" అని అడిగాడు.

"అది అంతె వాడు గత జన్మలో చేసుకున్న కర్మవల్లా" అంటూ కూర్చొమ్మని చేత్తో సైగ చేశాడు కథకుడు.

ఊరి చావట్లో గొడవ మొదలైంది. చావడి దగ్గరి నుండి వెలుతున్న ఓ దళిత యువకున్ని ఆపి కొట్టారట. అతను తమ వాడకు వెళ్లి అందర్కి తన తలకు అయిన గాయాన్ని కారుతున్న రక్తాన్ని చూపించాడు. అది చూసిన జనం కత్తులు, 'గొడ్డండ్లు' కర్రలందుకుని చావడికి చేరుకున్నారు. ఇరు పక్షాలు ఒకరికొకరు ఎదురై అమి తుమి అనుకున్నారట శర్మా గారు" అంటు గుడిలోకి వస్తు అన్నాడు సరపంచ్.

"మన యాదవ్‌కు ఇశార చేస్తే చాలు" అన్నాడు మళ్ళీ తానె.

"మన వాళ్ళెవరు జైల్ పాలుకాకుంట కార్యక్రమం నడపాలి". అన్నాడు శర్మ.

"అంటె"

"చూస్తారు కద" అన్నాడు శర్మ. కాని పరిస్థితి ఎవరి చేతుల్లో లేకుండా

మారిపోయింది.

జనం ఉరుకు-పరుగులకు వీధుల్లోని కుక్కలు భయం భయంగా అరుస్తూ సందుల్లోకి పరుగెత్తుతున్నాయి.

పరిస్థితిని గమనించిన కొందరు ఇళ్లల్లో జొరబడి తలుపులు బిగించుకున్నారు. ఇంట్లో జొరపడడానికి పరుగెత్తె ఓ వ్యక్తిమీద గొడ్డలి వేటుపడింది. అతను మొదలు నరికిన చెట్టులాగ నేలకొరిగాడు. అది చూసిన జనం పరుగెపరుగు. ఒక మనిషి నేలకొరిగినట్టు గుడి దగ్గరికి వార్త చేరింది. భజన బందుచేసి సందుల్లో నుండి గొందుల్లో నుండి అందరు తమ తమ ఇండ్లకు చేరుతు ఉన్నారు. చావట్లో పడి ఉన్నది ఎవరైంది చూసే దిక్కులేదు. ఎవరి భయం వారిది. తెలిసిన వాళ్ళు ఎదురైనా తేరిపార చూస్తు తప్పుకొని వెళుతూ వున్నారు.

రామాయణంలో శంభూకున్ని రాముడు చంపిన విషయ ప్రస్తావన చెపుతున్నప్పుడే వూళ్లో మరో తల తెగిపడిందే! ఎవరు చంపినట్టు?

"చచ్చిపడి ఉన్నది శూద్రుడే!"

దళితులు చంపారా?

"కాదు"

"మరీ"

"వాని గత జన్మకర్మ ఫలం"

"చంపిందెవరు"

"వాళ్లె చంపుకున్నరు. వాళ్లె చంపి ఆ కేసు దళితుల మీద మోపి, వాళ్లను నానా బాదలు పెడదామని వాళ్ల వ్యక్తిని వాళ్లె చంపుకున్నారని ఎందుకు అనుకోకూడదు" అన్నాడు గ్రామ కార్యదర్శి" గ్రామ రాజకీయాలు ఎట్లా వుంటాయో? ఎవర్ని ఎవరు ఎట్లా ఇరికిస్తారో ఆయనకు బాగా తెలుసు! "కాదు వాళ్లకు వ్యతిరేక సాక్ష్యం చెప్పాడుగా వాళ్లె చంపొచ్చు" అన్నాడు గ్రామ పెద్ద. "మొత్తం మీద ఎవరో ఒకరు చంపారు. ఈ ఊళ్లో హత్య జరిగిందని ముందు పోలీసులకు తెలియపరచాలి" అంటు కదిలాడు గ్రామకార్యదర్శి.

'మొన్న రామాయణం కథ గుడిలో చెప్పిన్నాడు లంకాదహనం జరిగిన గట్టమప్పుడు దళితవాడ తగలబడ్డది. రాత్రి శంభూకుని తల నర్కిన సంఘటన వివరణపుడు చావట్లో ఓ మనిషి తల తెగింది. ఏంటబ్బా అంటు' ఆలోచిస్తూ

గ్రామకార్యదర్శి అదే విషయాన్ని పోలీసులకు తెలియపరచాడు.

తెల్లవారంగా పోలీసు జీపు రానేవచ్చింది. వెంట కుక్కను తెచ్చారు. చావట్లో చచ్చిపడి వున్నది మొన్న సాక్ష్యమిచ్చిన దాసు. ఊరంతా ఉడికిపోతుంది. పరిస్థితిని గమనించిన పోలీసులు 144 సెక్షన్ విధించారు. మనుషుల కదలికల మీద నిఘా వుంచారు. కుక్క దాని పని అది చేస్తూనే వుంది.

"మొన్న వాళ్ళకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినందుకు ఈ పని వాళ్లే చేశారు." అని గ్రామ పెద్దలు చెప్పారు.

"మేమెవరిని చంపలేదని" దళితులన్నారు.

కుక్క దళితవాడ వైపు పోనేలేదు. అది చావడినుండి చక్కగ గుడివైపు నడిచింది. వెంట పోలీసులు, ఆ వెనకా జనం ఆసక్తి కనపరుస్తు నడుస్తు వున్నారు.

కుక్క గుడి ఆవరణలోకి వెళ్లింది.

"ఆ నరికి చంపిన ఆయుదాన్ని గుడిలోకి విసిరేసి ఆ కేసు గుడి వాళ్ల వైపు పడాలని ఇట్లా చేసి వుంటరు"అని పూజారి పోలీసు ఆఫీసర్‌తో అన్నాడు. అది విన్న పోలీసు ఆఫీసర్ నొదురు చిట్లిస్తూ చూసాడు.

గ్రామ పెద్దలు "అంతెకదా, వుండొచ్చు లేకపోతె మా మనిషిని మేమే చంపుకుంటమా!?" అన్నారు.

కుక్క ఆవరణ దాటి, ధ్వజస్థంభాన్ని దాటి గర్భగుడిలోకి వెలుతుంది.

పూజారి నోట్లో తడి ఆరిపోయింది.

గ్రామపెద్దలలో వనుకు పుట్టింది.

పోలీసు ఆఫీసర్ వెనక్కు మళ్లి "గుడి గేటును మూసేయండి. ఎవరు బయటికి వెళ్లొద్దు" అన్నాడు.

పూజారికి మాత్రం మనస్సులో భశ్మాసురుడు మెదలగ ఓ సారి ఎదను అదిముకుని వదిలాడు. కళ్లు మూసి రామున్ని తలచుకుని చెంపలేసుకున్నాడు. వెంటనే పోలీసులు గేటు మూసేసి, కాపలవున్నారు.

కుక్క గర్భగుడిలోకి వెళ్లింది.

అందరు అవాక్కై చూస్తు వున్నారు.

సీతారాముల విగ్రహాల వెనక వున్న ఎండిన రక్తపు మరకలతో వుత్తరీయంలో చుట్టి వున్న గండ్ర గొడ్డలిని నోటితో పట్టుకొచ్చి పోలీసు ఆఫీసర్

ముందుంచుంది. జనంలోని ఎవరో ఒకరు గుడిగంట కొట్టారు. జనం పూజారి వైపు చూస్తు వున్నారు. జనంలోనుండి ఎవరో "అంత కర్మఫలం" అన్నారు. అందరు అతని వైపు ఎవరా అని చూసారు. అతను ఎవరో కాదు రాత్రి 'రాముడు శంభూకుని ఎందుకు చంపినట్టు?' అని ప్రశ్నించిన వ్యక్తే!

"రామచంద్ర ప్రభో ఇంతటి పాపం నేను చేయగలనా" అని అరిచాడు పూజారి జనం ఒక్కసారె అటు చూసారు.

కుక్క బయటికి నడిచింది. జనం దాని వెనకాలె నడుస్తూ వున్నారు. అది నడి వీధిలో నుండి పరుగెత్తి ఓ ఇంటి ముందాగింది.

"ఆ ఇల్లు ఎవరిది" అని అడిగాడు పోలీస్ ఆఫీసర్.

"మల్లన్నయాదవ్‌ది" అన్నాడు గ్రామ కార్యదర్శి.

"పిలవండి" అన్నాడు పోలీసు ఆఫీసర్.

"లేదు బాయికాడికి బోయిండు" అంది ఆయన భార్య

పోలీసు కుక్క మల్లన్న యాదవ్ బావి వైపు నడిచింది. దాని వెనకాల పోలీసులు, వాళ్ళ వెనకాల గుంపులు గుంపులుగా జనం.

000

పోస్టుమార్టం తరువాత శవాన్ని తిరిగి ఊరికి తీసుకొచ్చారు. రాత్రి పొద్దుపోయినంకా బొందపెట్టారు.

తెల్లారి చూస్తె ఎక్కడ పెట్టారు బొంద?

అదే ఇళ్ల స్థలం కోసం కేటాయించిన భూమి మధ్య!

ఆ భూమి ఇప్పుడు బొందలగడ్డ!

సెప్టెంబరు, 2003.

రక్తపు మరకలు

మధ్యాహ్నం రెండు కావస్తుంది.

జాతీయ రహదారి మీద పరుగెడుతున్న వ్యాన్ స్లో అయింది. ఎదురుగా రోడ్డుకు పర్లాంగు దూరంలో ఓ బోడు. దాని మీద తేనె పట్టుకు వాలిన తేనె టీగల్లాగ జనం. పూనకంతో ఊగుతున్న వాళ్లు కొందరైతే డోల్‌వాయిస్తు తాళాలను వేస్తు కొందరు.

మధ్యన ఓ గుండ్రని రాయిపై పసుపు కుంకుమ చల్లబడివుంది. దాని ఎదురుగ లెక్కపెట్ట లేనన్ని దీపాల ప్రమిదలు, అగరొత్తు పొగలు. చుట్టూర కళ్లు తెరిచి, నాలుక బయటికి వేలాడే గొర్రెల, మేకల తెగిపడ్డ తలకాయలు, మేడి చెట్టు క్రింద రాలిన మేడి పండ్లు లాగ అక్కడంతా పర్చుకొని వున్నాయి.

అక్కడి నేలంతా నెత్తురు చిత్తడి, రక్తం వాసన, దగ్గరికిరాగానే " ఆపు" అన్నాడు టీచర్. వ్యాన్‌ఆగింది.

అందరు వ్యాన్ దిగి, చుట్టు చూశారు. ఎటూ కనుచూపుమేర జనమే జనం. ఎడ్ల బళ్ళు బారులు తీరివున్నాయి. బళ్ళ ప్రక్కనే వంట చేసుకొనే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొయ్యిలు రాజుతునే వున్నాయి. ఆడవాళ్ళు బిందెలతో నీళ్ళ తెస్తున్నారు. మగవాళ్ళు మాంసాన్ని ముక్కలు చేస్తూవున్నారు. రోడ్డు ప్రక్కనే కొత్త కుండలు అమ్ముతున్న కుమ్మరితో సంభాషణ సాగించాడు టీచర్. "యిక్కడ ఏం జరుగుతూవుంది" టీచర్ ప్రశ్నించాడు.

" జాతర" ఇక్కడ రెండేండ్ల కొకసారి పెద్ద జాతర జరుగుతూంది. దీన్ని గట్టు జాతర అంటారు. దీనిని మొదట యాదవులే జరిపేదట. ఇప్పుడు అందరు వస్తూంటరు అన్నాడు కుమ్మరి.

" అట్లానా" టీచర్ తలవూపుతూ అన్నాడు.

" సార్ ఎంత రక్తం?" ఒక విద్యార్థి ఆశ్చర్యంగా అన్నాడు.

" అన్ని యాటల నర్కినంక యిగ రక్తముండదా" కుమ్మరి అన్నాడు.

అందరు బోడు వైపు చూస్తు నిలుచున్నారు.

అక్కడ డోల్ చప్పుడు మారు మ్రోగుతోంది. దానికి తోడు వున్న తాళాల చప్పుడు. కల్లు - సారల, సాకలు బోడు మీద నుండి చిన్న చిన్న పాయలుగా కిందికి జారుతున్నవి. తాగిన మత్తులో జనం వూగుతున్నారు. ఆడా మగా తేడాలేదు. పూనకం వచ్చి వందల మంది వంటి మీద గుడ్డల సోయి లేకుండా వూగుతున్నారు.

వంటిమీదంతా పసుపు -కుంకుమ, నడుముల చుట్టు మువ్వలు. పాదాల నుండి మోకాల్ల వరకు మువ్వలు గల పట్టీలను కట్టుకున్నారు.

" ఇదొక అజ్ఞానపు ఆనందం, దేవుని పేరుతో జరిగే మూఢాచారపు బలి" అన్నాడు టీచర్ నిరసనగా.

"సార్ ఎంత జనమొచ్చారో చూడండి" చుట్టూ చూస్తూ అన్నాడు మూర్తి.

" ఆరక్తాన్ని చూస్తే కళ్లు తిర్గుతున్నాయి సార్" అన్నాడు శర్మ.

" ఈ గొర్రెల మాంసానంతా తింటారాసార్" అన్నాడు మూర్తి.

"అదిగో వంటలు జరుగుతూనే వున్నాయి" అంటూ చుట్టూర మండుతున్న పొయ్యిలను చూపించాడు కుమ్మరి.

" వీళ్లంతా చదువుకుంటే బాగుండు, యిలా చేయకపోదురు" శర్మ.

అవును అన్నట్టు తల ఆడించాడు టీచర్. అక్కడక్కడా పోలీసువాళ్లు చెట్లకింద నిలుని చోద్యం చూస్తున్నారు.

ఉన్నట్టుండి శర్మ టీచర్ ముందుకొచ్చి "ఇంత అజ్ఞానంగా యింత బీభత్సంగా జంతుబలి జరగకుండా ప్రభుత్వము చర్యతీసుకొవాలి గదా సార్" అన్నాడు.

" పేపర్లో చూడలేదూ? ఆ పని చేస్తునే వున్నారనుకో! అయినా జనం చేస్తున్నది తప్పు అని వాళ్లు తెలుసుకుంటేనే ఆగుతుంది తప్పా; చట్టాలతో మాయమయ్యే ఆచారాలు కావు." అన్నాడు టీచర్.

"అట్లా గూడ చేసి చూసింద్రయా" అంటూ కుమ్మరి టీచర్వైపు మళ్ళి చెప్ప సాగాడు.

"ప్రభుత్వం జంతుబలిని నిషేధించింది జంతుబలి ఇవ్వకూడదని ఎంతో ప్రచారం చేశారు. గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సందేళ జాతర మొదలైంది. పోలీసులు ఎవ్వరు కూడ మేకలను, గొర్రెలను నర్కొద్దు అని మైక్పెట్టి చెప్తూనే వున్నారు. సరే అని బోనాలు పెట్టి కల్లు - సారాను ఆరపోస్తం అని సోకలు పెడుతు వున్నారు.

రాత్రి పదైంది, పదకొండు అయ్యింది. వొట్టి బోనాలు నే కదా1 "హమ్మయ్య" అని పోలీసులు టోపీలను చేతుల్లోకి తీసుకొని, లాఠీలను కింద పడేసి అక్కడ అక్కడ కూర్చున్నారు. ఆపేటందుకు వొచ్చిన సర్కారు ఆఫీసర్లు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు.

పన్నెండు అయ్యింది.

బోడు మీద ఒక్కసారే డోల్దెబ్బ మోగింది.

అంతట "ఓలింగ" అంటూ కేకలు అరుపులు.

రెప్పపాటు జీవాలను ఎత్తుకొని మిడతల్లాగ జనం బోడు చుట్టు చేరారు.

ఈ సారి బోడు మీద " ఓ లింగా" అని అరుపు.

అంతే " అంబా, అంబా" అని వేలాది జీవాల అరుపు.

అక్కడ భూమి, చెట్టు పుట్ట అంతా ఎరుపే ఎరుపు.

పోలీసులు టోపి పెట్టుకుని లాఠీ అందుకునే లోపే అంతా జర్గిపోయింది.

ఆపాలని వొచ్చిన ఆఫీసర్లంతా రెప్పకొట్టకుండా చూస్తూ నిలుచున్నారు.

" ఇంత జీవ హింస ఏ దేవుడు కోరుతాడు సార్" శర్మ.

" దేవునికి కోరికలుంటాయా ఏమన్నా! మనిషి కోరికలే దేవుని పేరుతో చేస్తూవుంటారు."

టీచర్ వ్యాన్‌వైపు నడువగా, అందరు ఆయనను అనుసరించారు.

" బుద్ధుని భూతదయ, గాంధి అహింస" అని మూర్తి అనే లోపే --

"అవన్నీ క్లాస్‌రూమ్ పాఠాలు"

" పోనీ" అన్నాడు టీచర్.

వ్యాన్ కదిలింది.

విద్యార్థులు మాత్రం కదలకుండా కూర్చున్నారు కాని వాళ్ల బుర్రలనిండా కదిలే ఆలోచనలే.

కథా నిలయం
689
శ్రీకాకుళం

హింస

సుధాకర్ సుస్తుగ స్కూల్‌వైపు నడుస్తున్నాడు. వెనకాల వెంకట్ సుధాకర్ ఉదాసీనతను గమనిస్తు వున్నాడు. వడివడిగ నడిచి సుధాకర్‌ను కలిశాడు.

"సుధా ఎందుకట్ల విచారంగా వున్నావు"

"ఏం లేదు"

"లేదు ! ఏదో వుంది"

ఏం లేదన్నట్టు చూశాడు.

"రాత్రి నిద్రసరిగపోలేదా. కళ్లు ఎర్రగ వున్నాయి".

వెంకట్ అట్లా అడగగానే సుధాకర్‌కెందుకో ఏడుపొచ్చినట్టు అయ్యింది. ఏదో చెప్పబోయి ఆగిపోయాడు.

"చెప్పుఆగినవు, చెప్పు" అని సుధాకర్ రెక్కపట్టుకొని ఆపి, తాను ఆగిపోయాడు.

సుధాకర్ కళ్లనిండ నీరు తిరిగింది.

"మానాన్న మా అమ్మను"

"ఆఁ అమ్మను"

"రోజు తాగొచ్చి కొడతాడుర"

"రాత్రి కొట్టాడ"

"ఆ" అన్నాడు. అప్పుడు కళ్లలోని నీరు చెంపలమీదికి జారినయి. మౌనంగ వెంకట్ ఆ నీటిని తనచేత్తో తుడిచాడు. అప్పుడు వాళ్ల ఇద్దరి మనస్సులు ఎంతో దగ్గరైనాయి.

"ఆయన తెచ్చే కూలి డబ్బులు తాగుడుకే. ఇంకా అమ్మను డబ్బులివ్వమంటాడు. నేను మధ్యన పోతే, నన్ను తిట్టి నీవు ఏదైన పనికిపోర. నీవు చదివి ఏం సాధిస్తావు" అంటాడు.

అలాగ అన్నట్టు చూశాడు వెంకట్.

"పొద్దంతా పనికిపోయి వచ్చిన అమ్మ పొద్దూకంగ తన్నులు తినడం. నోరు విప్పకుండ పడివుండడం, నాకు చాల బాధేస్తుందిర. భరించలేక పోతున్న"

"తప్పదుర" అంటు సుధా వీపున చేయి వుంచాడు.

"అసలె చాలి చాలని తిండి. చదువు సాగటం లేదు. ఏడవతరగతి బోర్డు పరీక్ష ఎటు తోయటం లేదు." సుధా.

"ఏది ఏమైనా కాని చదువు బాగా చదవాలి. ఓ పనిచేయి నీవు మాయింటికిరా, కలిసి చదువుకుందాం".

సరె అన్నట్టు తలాడించాడు.

ఆరోజునుండి రోజు సాయంత్రం వెంకట్ యింటికి వెళ్లి చదువుకుంటువున్నాడు. ఒకరోజు చాలపొద్దుబోయి వచ్చాడు.

"ఈరోజు ఆలస్యం ఎందుకైంది" అని అడిగాడు వెంకట్.

"ఏంలేదు నాన్న రోజు కొట్టినట్టే ఈ రోజు జుట్టు బట్టి" ఆగాడు.

"కొట్టబోయాడు"

"అయితే"

"అమ్మ జుట్టువొదిలించుకుని, గుడ్లు ఉరిమి నాన్న జుట్టు పట్టుకుని -"

"పట్టుకొని -" అప్పుడెందుకో వెంకట్ ముఖంలో కాంతి కనిపించింది.

"నిలదీసింది. మరొకసారి నామీద చేయివేసావో నా సంగతి చూపిస్త" అని ఈడ్చుకపోయి నీళ్ల గోలెంలో తలను నాలుగుసార్లు పొదిగిన కోడిని ముంచినట్లు ముంచి వదిలింది. అప్పుడు అమ్మను చూస్తుంటే నాకు భయమేసింది.

చుట్టు పక్కల ఇండ్ల వాళ్లు, ఆడవెంగ అమ్మనే మెచ్చుకున్నారు.

"ఎన్నాళ్లని తన్నులు తింటది బాగ చేసింది" అన్నారు.

చేయనైతే చేసింది గాని అమ్మ మళ్లి ఏడుస్తు కూర్చుంది.

"నీవు బాగచదివి, పైకొస్తేనే ఆమె బాధలు తప్పుతాయి." అన్నాడు వెంకట్.

"ఎట్లనో అట్ల ఓపికపట్టు. ఈ ఏడవతరగతి పూర్తికాగానే చెప్పచెయ్యకుండ వెళ్లి హాస్టల్లో చేరిపోదాం. ఆ తరువాత ఎంతైనా చదవొచ్చు."

"అదె చెయ్యాలె"

"చేద్దాం, నేను గూడవస్తకదా" అంటూ బడివైపు నడిచారు.

తల్లి, తండ్రి కంటె ఎక్కువ పనిచేస్తుంది. ఇంటిల్లి పాదికి చాకిరిచేస్తుంది. సంతానాన్ని పెంచి పెద్దచేస్తుంది. మామూలుగ బతకడానికి సంపాదించే తండ్రి తల్లిమీద, యింత సాగించడం ఎందుకో ఏ ఇంట్లో నైనా ఆ ఇంటి వ్యక్తి తన భార్యమీద ఏదోరకంగా సాధిస్తునే వుంటాడు. దానికి ఒకటె మందు. ఆమె సంతానం పెరిగి పెద్దవాళ్లయి విద్యాబుద్ధులు నేర్చుకుని, సంపాదించి అష్టకష్టాలపాలైన తల్లిని సుఖపెట్టటమే. అది తప్ప వాళ్లకు మోక్షం లేదు అనుకుంటు బడిగేట్లోకి అడుగు పెట్టారు. అప్పుడే ప్రార్థన గంట అయింది. వెళ్లి వరుసలో నిలుచున్నారు. అతని మనస్సు ప్రేయర్ మీద లేదు. 'భార్య-భర్తలు ఇద్దరు మనుషులే. ఇద్దరు సమానులే. మరి భార్య మీద భర్త పెత్తనం ఏమిటి ? ఎందుకు" అనుకున్నాడు.

రక్తపు మరకలు

మధ్యాహ్నం రెండు కావస్తుంది.

జాతీయ రహదారి మీద పరుగెడుతున్న వ్యాన్ స్లో అయింది. ఎదురుగా రోడ్డుకు పర్లాంగు దూరంలో ఓ బోడు. దాని మీద తేనె పట్టుకు వాలిన తేనె టీగల్లాగ జనం. పూనకంతో ఊగుతున్న వాళ్లు కొందరైతే డోల్‌వాయిస్తు తాళాలను వేస్తు కొందరు.

మధ్యన ఓ గుండ్రని రాయిపై పసుపు కుంకుమ చల్లబడివుంది. దాని ఎదురుగ లెక్కపెట్ట లేనన్ని దీపాల ప్రమిదలు, అగరొత్తు పొగలు. చుట్టూర కళ్లు తెరిచి, నాలుక బయటికి వేలాడే గొర్రెల, మేకల తెగిపడ్డ తలకాయలు, మేడి చెట్టు క్రింద రాలిన మేడి పండ్లు లాగ అక్కడంతా పర్చుకొని వున్నాయి.

అక్కడి నేలంతా నెత్తురు చిత్తడి, రక్తం వాసన, దగ్గరికిరాగానే " ఆపు" అన్నాడు టీచర్. వ్యాన్‌ఆగింది.

అందరు వ్యాన్ దిగి, చుట్టు చూశారు. ఎటూ కనుచూపుమేర జనమే జనం. ఎడ్ల బళ్ళు బారులు తీరివున్నాయి. బళ్ళ ప్రక్కనే వంట చేసుకొనే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొయ్యిలు రాజుతునే వున్నాయి. ఆడవాళ్ళు బిందెలతో నీళ్ళ తెస్తున్నారు. మగవాళ్ళు మాంసాన్ని ముక్కలు చేస్తూవున్నారు. రోడ్డు ప్రక్కనే కొత్త కుండలు అమ్ముతున్న కుమ్మరితో సంభాషణ సాగించాడు టీచర్. "యిక్కడ ఏం జరుగుతూవుంది" టీచర్ ప్రశ్నించాడు.

" జాతర" ఇక్కడ రెండేండ్ల కొకసారి పెద్ద జాతర జరుగుతూంది. దీన్ని గట్టు జాతర అంటారు. దీనిని మొదట యాదవులే జరిపేదట. ఇప్పుడు అందరు వస్తూంటరు అన్నాడు కుమ్మరి.

" అట్లానా" టీచర్ తలవూపుతూ అన్నాడు.
" సార్ ఎంత రక్తం?" ఒక విద్యార్థి ఆశ్చర్యంగా అన్నాడు.
" అన్ని యాటల నర్కినంక యిగ రక్తముండదా" కుమ్మరి అన్నాడు.
అందరు బోడు వైపు చూస్తు నిలుచున్నారు.
అక్కడ డోల్ చప్పుడు మారు మ్రోగుతోంది. దానికి తోడు వున్న తాళాల చప్పుడు. కల్లు - సారల, సాకలు బోడు మీద నుండి చిన్న చిన్న పాయలుగా కిందికి జారుతున్నవి. తాగిన మత్తులో జనం వూగుతున్నారు. ఆడా మగా తేడాలేదు. పూనకం వచ్చి వందల మంది వంటి మీద గుడ్డల సోయి లేకుండా వూగుతున్నారు.
వంటిమీదంతా పసుపు -కుంకుమ, నడుముల చుట్టు మువ్వలు. పాదాల నుండి మోకాల్ల వరకు మువ్వలు గల పట్టీలను కట్టుకున్నారు.
" ఇదొక అజ్ఞానపు ఆనందం, దేవుని పేరుతో జరిగే మూఢాచారపు బలి" అన్నాడు టీచర్ నిరసనగా.
"సార్ ఎంత జనమొచ్చారో చూడండి" చుట్టూ చూస్తూ అన్నాడు మూర్తి.
" ఆరక్తాన్ని చూస్తే కళ్లు తిర్గుతున్నాయి సార్" అన్నాడు శర్మ.
" ఈ గొర్రెల మాంసానంతా తింటారాసార్" అన్నాడు మూర్తి.
"అదిగో వంటలు జరుగుతూనే వున్నాయి" అంటూ చుట్టూర మండుతున్న పొయ్యిలను చూపించాడు కుమ్మరి.
" వీళ్లంతా చదువుకుంటే బాగుండు, యిలా చేయకపోదురు" శర్మ.
అవును అన్నట్టు తల ఆడించాడు టీచర్. అక్కడక్కడా పోలీసువాళ్లు చెట్లకింద నిలుని చోద్యం చూస్తున్నారు.
ఉన్నట్టుండి శర్మ టీచర్ ముందుకొచ్చి "ఇంత అజ్ఞానంగా యింత బీభత్సంగా జంతుబలి జరగకుండా ప్రభుత్వము చర్యతీసుకొవాలి గదా సార్" అన్నాడు.

"పేపర్లో చూడలేదూ? ఆ పని చేస్తునే వున్నారనుకో! అయినా జనం చేస్తున్నది తప్పు అని వాళ్లు తెలుసుకుంటేనే ఆగుతుంది తప్పా; చట్టాలతో మాయమయ్యే ఆచారాలు కావు." అన్నాడు టీచర్.

"అట్లా గూడ చేసి చూసింర్డయా" అంటూ కుమ్మరి టీచర్వైపు మళ్ళీ చెప్ప సాగాడు.

"ప్రభుత్వం జంతుబలిని నిషేధించింది జంతుబలి ఇవ్వకూడదని ఎంతో ప్రచారం చేశారు. గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సందేళ జాతర మొదలైంది. పోలీసులు ఎవ్వరు కూడ మేకలను, గొర్రెలను నర్కొద్దు అని మైక్పెట్టి చెప్తునే వున్నారు. సరే అని బోనాలు పెట్టి కల్లు - సారాను ఆరపోస్తం అని సోకలు పెడుతు వున్నారు.

రాత్రి పదైంది, పదకొండు అయ్యింది. వొట్టి బోనాలు నే కదా1 "హమ్మయ్య" అని పోలీసులు టోపీలను చేతుల్లోకి తీసుకొని, లాఠీలను కింద పడేసి అక్కడ అక్కడ కూర్చున్నారు. ఆపేటందుకు వొచ్చిన సర్కారు ఆఫీసర్లు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు.

పన్నెండు అయ్యింది.

బోడు మీద ఒక్కసారే డోల్దెబ్బ మోగింది.

అంతట "ఓలింగ" అంటూ కేకలు అరుపులు.

రెప్పపాటు జీవాలను ఎత్తుకొని మిడతల్లాగ జనం బోడు చుట్టు చేరారు.

ఈ సారి బోడు మీద " ఓ లింగా" అని అరుపు.

అంతే " అంబా, అంబా" అని వేలాది జీవాల అరుపు.

అక్కడ భూమి, చెట్టు పుట్ట అంతా ఎరుపే ఎరుపు.

పోలీసులు టోపి పెట్టుకుని లాఠీ అందుకునే లోపే అంతా జర్గిపోయింది.

ఆపాలని వొచ్చిన ఆఫీసర్లంతా రెప్పకొట్టకుండా చూస్తూ నిలుచున్నారు.

" ఇంత జీవ హింస ఏ దేవుడు కోరుతాడు సార్" శర్మ.

" దేవునికి కోరికలుంటాయా ఏమన్నా! మనిషి కోరికలే దేవుని పేరుతో చేస్తూవుంటారు."

టీచర్ వ్యాన్‌వైపు నడువగా, అందరు ఆయనను అనుసరించారు.

" బుద్ధుని భూతదయ, గాంధి అహింస" అని మూర్తి అనే లోపే --

"అవన్నీ క్లాస్‌రూమ్ పాఠాలు"

" పోనీ" అన్నాడు టీచర్.

వ్యాన్ కదిలింది.

విద్యార్థులు మాత్రం కదలకుండా కూర్చున్నారు కాని వాళ్ల బుర్రలనిండా కదిలే ఆలోచనలే.

కథా నిలయం
689
శ్రీకాకుళం

హింస

సుధాకర్ సుస్తుగ స్కూల్‌వైపు నడుస్తున్నాడు. వెనకాల వెంకట్ సుధాకర్ ఉదాసీనతను గమనిస్తు వున్నాడు. వడివడిగ నడిచి సుధాకర్‌ను కలిశాడు.

"సుధా ఎందుకట్ల విచారంగా వున్నావు"

"ఏం లేదు"

"లేదు ! ఏదో వుంది"

ఏం లేదన్నట్టు చూశాడు.

"రాత్రి నిద్రసరిగపోలేదా. కళ్లు ఎర్రగ వున్నాయి".

వెంకట్ అట్లా అడగగానే సుధాకర్‌కెందుకో ఏడుపొచ్చినట్టు అయ్యింది. ఏదో చెప్పబోయి ఆగిపోయాడు.

"చెప్పుఆగినవు, చెప్పు" అని సుధాకర్ రెక్కపట్టుకొని ఆపి, తాను ఆగిపోయాడు.

సుధాకర్ కళ్లనిండ నీరు తిరిగింది.

"మానాన్న మా అమ్మను"

"ఆఁ అమ్మను"

"రోజు తాగొచ్చి కొడతాడుర"

"రాత్రి కొట్టాడ"

"ఆ" అన్నాడు. అప్పుడు కళ్లలోని నీరు చెంపలమీదికి జారినయి. మౌనంగ వెంకట్ ఆ నీటిని తనచేత్తో తుడిచాడు. అప్పుడు వాళ్ల ఇద్దరి మనస్సులు ఎంతో దగ్గరైనాయి.

"ఆయన తెచ్చే కూలి డబ్బులు తాగుడుకే. ఇంకా అమ్మను డబ్బులివ్వమంటాడు. నేను మధ్యన పోతే, నన్ను తిట్టి నీవు ఏదైన పనికిపోర. నీవు చదివి ఏం సాధిస్తావు" అంటాడు.

అలాగ అన్నట్టు చూశాడు వెంకట్.

"పొద్దంతా పనికిపోయి వచ్చిన అమ్మ పొద్దూకంగ తన్నులు తినడం. నోరు విప్పకుండ పడివుండడం, నాకు చాల బాధేస్తుందిర. భరించలేక పోతున్న"

"తప్పదుర" అంటు సుధా వీపున చేయి వుంచాడు.

"అసలె చాలి చాలని తిండి. చదువు సాగటం లేదు. ఏడవతరగతి బోర్డు పరీక్ష ఎటు తోయటం లేదు." సుధా.

"ఏది ఏమైనా కాని చదువు బాగా చదవాలి. ఓ పనిచేయి నీవు మాయింటికిరా, కలిసి చదువుకుందాం".

సరె అన్నట్టు తలాడించాడు.

ఆరోజునుండి రోజు సాయంత్రం వెంకట్ యింటికి వెళ్లి చదువుకుంటువున్నాడు. ఒకరోజు చాలపొద్దుబోయి వచ్చాడు.

"ఈరోజు ఆలస్యం ఎందుకైంది" అని అడిగాడు వెంకట్.

"ఏంలేదు నాన్న రోజు కొట్టినట్టే ఈ రోజు జుట్టు బట్టి" ఆగాడు.

"కొట్టబోయాడు"

"అయితే"

"అమ్మ జుట్టువొదిలించుకుని, గుడ్లు ఉరిమి నాన్న జుట్టు పట్టుకుని -"

"పట్టుకొని -" అప్పుడెందుకో వెంకట్ ముఖంలో కాంతి కనిపించింది.

"నిలదీసింది. మరొకసారి నామీద చేయివేసావో నా సంగతి చూపిస్త" అని ఈడ్చుకపోయి నీళ్ల గోలెంలో తలను నాలుగుసార్లు పొదిగిన కోడిని ముంచినట్టు ముంచి వదిలింది. అప్పుడు అమ్మను చూస్తుంటే నాకు భయమేసింది.

చుట్టు పక్కల ఇండ్ల వాళ్లు, ఆడమొగ అమ్మనే మెచ్చుకున్నారు.

"ఎన్నాళ్లని తన్నులు తింటది బాగ చేసింది" అన్నారు.

చేయనైతే చేసింది గాని అమ్మ మళ్లి ఏడుస్తు కూర్చుంది.

"నీవు బాగచదివి, పైకొస్తేనే ఆమె బాధలు తప్పుతాయి." అన్నాడు వెంకట్.

"ఎట్లనో అట్ల ఓపికపట్టు. ఈ ఏడవతరగతి పూర్తికాగానే చెప్పచెయ్యకుండ వెళ్లి హాస్టల్లో చేరిపోదాం. ఆ తరువాత ఎంతైనా చదవొచ్చు."

"అదె చెయ్యాలె"

"చేద్దాం, నేను గూడవస్తకదా" అంటూ బడివైపు నడిచారు.

తల్లి, తండ్రి కంటె ఎక్కువ పనిచేస్తుంది. ఇంటిల్లి పాదికి చాకిరిచేస్తుంది. సంతానాన్ని పెంచి పెద్దచేస్తుంది. మామూలుగ బతకడానికి సంపాదించే తండ్రి తల్లిమీద, యింత సాగించడం ఎందుకో ఏ ఇంట్లో నైనా ఆ ఇంటి వ్యక్తి తన భార్యమీద ఏదోరకంగా సాధిస్తునే వుంటాడు. దానికి ఒకటె మందు. ఆమె సంతానం పెరిగి పెద్దవాళ్లయి విద్యాబుద్ధులు నేర్చుకుని, సంపాదించి అష్టకష్టాలపాలైన తల్లిని సుఖపెట్టటమే. అది తప్ప వాళ్లకు మోక్షం లేదు అనుకుంటు బడిగేట్లోకి అడుగు పెట్టారు. అప్పుడే ప్రార్థన గంట అయింది. వెళ్లి వరుసలో నిలుచున్నారు. అతని మనస్సు ప్రేయర్ మీద లేదు. 'భార్య-భర్తలు ఇద్దరు మనుషులే. ఇద్దరు సమానులే. మరి భార్య మీద భర్త పెత్తనం ఏమిటి ? ఎందుకు" అనుకున్నాడు.

●